శ్రీ

కందుకూరి వీరేశలింగ కవిక్యృత గ్రంథమ్ములు.

ఆంధ్ర సంపుటము - స్త్రీలకుపయోగించు పుస్తకములు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10471

కూర్చు

Dr. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10471

కులు :

హితకారిణీ సమాజము

రాజమహేంద్రవరము

1951

కాపీరైట్]

[వెల **6-0-0**

894.8274
VEE

KIRORI MAL COLLEGE
LIBRARY

రాజహేంద్రవరమున

గౌడాభ్యుదయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

A0UA102B106.

విషయసూచిక

	పుట
1. శ్రీవిక్టోరియా మహారాజ్ఞి చరిత్ర	1
2. సతీహిత బోధిని	99
3. పత్నీహిత సూచని	213
4. స్త్రీనీతిదీపిక	307
5. సత్యద్రౌపదీసంవాదము	327
మాతృపూజ పిత్రృపూజ	
6. నీతికథామంజరి ప్రథమభాగము	341
7. డిటో ద్వితీయభాగము	437
8. దేహారోగ్య ధర్మబోధిని	547

పీఠిక

ఈ సంపుటము శ్రీ కందుకూరి వీరేశలింగవిరచిత గ్రంథసంపుటములలో అఱవది. ఇందలి గ్రంథము లన్నియు ప్రత్యేకముగా స్త్రీలనిమిత్తము వ్రాయబడినవే; స్త్రీజనోపయుక్తములయినవే. శ్రీ వీరేశలింగముపంతులుగారు తమకాలమునాఁటి స్త్రీలపరిస్థితి కెంతయో పరితాపమునుపొంది వారినుద్ధరించుటకై అనేకవిధములఁ గృషిచేసిరి. ఆధునికకాలమున స్త్రీజనోద్ధరణమున కత్యంతకృషి కావించిన యాంధ్రులలో శ్రీ వీరేశలింగము పంతులుగారు ప్రప్రథములును, ప్రథమగణ్యులు కూడను. శ్రీ పంతులవారికి స్త్రీవిద్య యత్యంతాభిమానపాత్రమైన విషయము. శ్రీ పంతులుగారి స్త్రీజనోద్ధరణ కార్యకలాపములో వితంతువివాహసంస్కరణమును, స్త్రీవిద్యాప్రబోధమును ప్రాధాన్యమున నొకదానికొకటి తీసిపోని రెండుముఖ్యాంగములు. శ్రీ పంతులవారు తమజీవితమునంతను ప్రధానముగ నీరెండువిషయములకే ధారవోసిరి. అయన ఆనాఁటి స్త్రీలదుస్థితిని నివారింపను, వారినుద్ధరింప అవతరించిన దివ్యాంశసంభూతుఁడన్న నది యతిశయోక్తికాదు. సంఘమన్నది ఎంతప్రయత్నించినను కదపఁగారాని మహాభారమయిన స్థాణువు వంటిది; సహస్రబాహువులతో, సహస్రపాదములతోనున్న ఒకమహాశక్తి యది. అన్నిబాహువులును, అన్నిపాదములును కదలి క్రియాతత్పరములు కావలెనన్న అది యొక్కనాఁడగు విషయము కాదు; ఒకవ్యక్తిప్రేరణమున నగుపనియు గాదు. ఒకొక్కవిషయమున నొక్కొక్క మహాపురుషుఁడు పూనుకొని యలసట పాటింపని పట్టుదలతో నఖండకృషి చేసిననేకాని, యధికప్రబోధము కావించిననే కాని సంఘమునకు విజ్ఞానచైతన్యము కలిగి యది పురోభివృద్ధిమార్గమున నడుగిడనేరదు. అట్టి మనసంఘమున స్త్రీలవిషయమున పరంపరగ, గతానుగతికముగ వచ్చుచుండిన యభిప్రాయములు మారి, కదలిక

కలిగి యది ప్రగతిశీలమయినదన్న అందులకు శ్రీ వీరేశలింగముపం తులుగారి విశ్రాంతియెఱుఁగని కార్యదీక్షయే కారణము. శ్రీ పంతు లుగారు కార్యవాదులును ఖడ్గవాదులు నై యనేకశతాబ్దులలోఁ జరు గవలసినపనిని జాలవఱకు తమజీవితకాలములోనే సాధించి కృతకృత్యు లయినారు. శ్రీ పంతులుగారి కాలమునాఁటికి ఆంధ్రమహిళాలోకము పూర్వపు విజ్ఞాన వైభవ తేజములను గోల్పోయి యజ్ఞానాంధకారమున మునిఁగినది. మనదేశములో పూర్వమొకప్పుడు గార్గి, మైత్రేయిలవం టి విదుషీమణు లుండినట్లు తెలియుచున్నను కొన్నిశతాబ్దులనుండి ఏకారణముననో యటువంటి విఖ్యాతహిందూసుందరు లుదయింపలేదు. ఓరుగంటి కాకతీయ సామ్రాజ్యమును బరిపాలించిన రుద్రమదేవి మహా రాజ్ఞి, మొల్ల, తరిగొండ వేంగమాంబలవంటి ప్రఖ్యాతనారీమణులు కొందఱుచరిత్రాకాశమున ధృవతారలవలె మెఱయుచున్నను అట్టివారి సంఖ్య కడుంగడునల్పము. ఇందుకు మనకు చాలకాలమునుండి స్వాతం త్ర్యస్వపరిపాలనములు లేకపోవుటమాఱు యఱులుండ నత్యంతముఖ్య కారణము స్త్రీలకు విద్యాగంధము లేకపోవుటయేయని తోచుచున్నది. మనకు స్వాతంత్ర్య మున్నంతకాలము, రాచఱికమున్నంతవఱకు మన సంఘమున ఉన్నతవర్ణములలోనిస్త్రీలు, అనఁగా బ్రాహ్మణస్త్రీలును, క్షత్రియాంగనలును ఏకొద్దిగనైన విద్యనభ్యసించుచుండిరనుట కవకా శమున్నదికాని స్త్రీజనసామాన్యము చదువను వ్రాయను నేర్చుచుండి రనుట కాధారములు లేవు. ప్రాయికముగ నీదుస్థితి ముస్లిము దండ యాత్రలవలనను, ముస్లిముపరిపాలనమువలనను గలిగియుండవచ్చును. ముస్లిముపరిపాలనమున పురుషులు తమధర్మమును గాపాడుకొని జీవన ము గడపుకొనుటయే కష్టముగ నుండెను. ఇక స్త్రీలు తమశీలమును దమమానమునుగాపాడకొనుటకే యధికముగ కృషి చేయవలసివ చ్చెను. అదియునుగాక చిరసహవాసఫలముగ కొన్నిముస్లిముల యా

చారములు తెనుఁగువారికిని సంక్రమించుచు వచ్చినవి; కేవల మట్టి యాచారములు సంక్రమింపకపోయినను వానిప్రభావమున హిందువుల యాచారవ్యవహారములలో గొప్పమార్పు కలిగినది. స్త్రీ పురుషునికి హిందూధర్మశాస్త్రములప్రకారమెట్టిదైనను వ్యవహారమునమాత్రము ధనధాన్యాదికములవలెనేయొకయాస్తివంటిదై, కేవలభోగోపచారము లనిమిత్తమేయైన దాసిరీతినది. పురుషుఁడు సర్వాధికారి. అతఁడెట్లు చెప్పిన స్త్రీయట్లు చేయవలసినదే కాని యాతనియాన నతిక్రమించి యేవిషయమునఁగాని స్వతంత్రముగఁ బ్రవర్తించుట కామె కెట్టిస్వేచ్ఛ యును లేదు. యథార్థలోకవ్యవహారమున స్త్రీ పురుషునికి బానిసయే. శ్రీ వీరేశలింగముపంతులుగారే తమకాలమునాఁటి హిందూసుందరుల 'ప్రస్తుతస్థితి'నిగుఱించి యిట్లువ్రాసియున్నారు.

"జ్ఞానమూలమయిన విద్యానిక్షేప మేహేతువుచేతనో క్రమక్రమముగా మనదేశపుస్త్రీలను విడిచిపోయినది. ఆవిద్యాధనముతోనే వారికిఁగల సమస్తలాభములును సమస్తస్వాతంత్ర్యములును క్రమక్రమముగా నశించుచువచ్చినవి. కడపట స్త్రీలకు విద్యకావలయునా యని సంశయపడునంతటి దురవస్థ మనదేశమున కిప్పుడు పట్టినది. స్త్రీలు విద్యావిహీనురాండ్రగుటచే మూఢత్వములో మునిఁగియుండి సంసారభారము చక్కఁగా నిర్వహించుటలో మును పటివలె పురుషులకు సహాయురాండ్రు కాఁజాలకున్నారు. అందుచేత పురుషులకు స్త్రీలయందు పూర్వకాలమునం దుండెడుగౌరవమంతయు తగ్గిపోయినది; ఏవిషయమునందయినను స్త్రీల నాలోచన యడుగుటయే యసర్థదాయకమని సామాన్యముగా పురుషులిప్పుడు భావించుచున్నారు. అందుచేత పురుషు లనేకులు స్త్రీలయొక్క యభిప్రాయమునుగాని యంగీకారమునుగాని పొందకయే వారిని వివాహ మనుమిషమీఁద సంగహీనులకును వృద్ధులకునుగూడఁ గట్టిపెట్టుచున్నారు.

మానవదేహమున కలంకారమయిన విద్యాభూషణము వారికిలేకుండఁ
జేసి లోహపునగలనుమాత్రము పెట్టి తమవేడుకనిమిత్తమయి వారిని
తోలుబొమ్మలవలెఁ జేయుచున్నారు. వారిని గృహయజమానురాండ్రనుగాఁ జూడక తమయుపచారమునిమిత్తమయి దాసులనుగా
జేయుచున్నారు. పురుషులు స్త్రీలవిషయమునఁచేసిన యిట్టియన్యాయములవలన స్త్రీలను మూఢురాండ్రుగాఁజేసి చెడఁగొట్టుటయేకాక
తామును వారితోడిపాటుగా మూఢశిరోమణులయి చెడిపోవుచున్నారు. అందుచేత పురుషులలోఁగూడ నిజమయిన యీశ్వరభక్తియు, సద్వర్తనమును బోయి మూఢభక్తియు, నీతిరాహిత్యమును వర్ధిల్లుచున్నవి. దానినిబట్టి నిజమయిన సౌఖ్యమును సంతోషమునులేక యనేకులకు భూతలస్వర్గముగా నుండవలసిన గృహము
మహారణ్యమువలె నగుచున్నది; ఏయింటఁజూచినను నైకమత్యమునకుమాఱుగా కలహములును మనస్తాపములును పెరుగుచున్నవి.
ఈస్థితియంతయు పురుషుల లోపమువలనను, స్వప్రయోజనపరత్వమువలనను గలుగుచున్నదేకాని స్త్రీలదోషమువలన నణుమాత్రమును
గాదు.:.....స్త్రీల యభివృద్ధినిమిత్తమయి యక్కడక్కడ
నుత్తమపురుషులు చేయుప్రయత్నములకు మూఢతాపిశాచావేశము
చేత స్త్రీలే ప్రతిబంధకారిణులగుచున్నారు. ఇంటివద్ద స్త్రీలసాహాయ్యమున్నంగాని కులాచార మతాచార విషయములందు పూర్వాచారములకు విరుద్ధములయిన నూతన సదాచారములను నెలకొల్పుట
పురుషులకు సాధ్యముకాదు. ఏకాలమునందును ఏదేశమునందును
తమస్త్రీలను మంచిదశకు తీసికొనిరాక తాముబాగుపడిన పురుషులు
లేరు."

(శ్రీ పంతులుగారి స్త్రీజనోద్ధరణ కార్యకలాపమునకుఁగల కీలకము వారి 'స్వీయచరిత్రము' లోని యీ క్రింది పంక్తులవలన విశదమగుచున్నది.

"నాకు స్త్రీవిద్యయందును స్త్రీలయభివృద్ధియందును విశేషాభి
మానము. స్త్రీల దురవస్థకుఁ బలుమాఱుపరితపించి వారిదుస్థితిని
దొలఁగింపఁ బ్రయత్నింపవలయుననియు, స్త్రీలను ప్రస్తుతస్థితిలోనే
యుంచి తాము పైకిలేచుట పురుషులకెన్నఁడును సాధ్యముకాదనియు,
తాము బాగుపడవలెనన్నచో వారినిగూడ విద్యావివేకాదులయందు
మంచిస్థితిలోనికిఁదెచ్చి వారితోఁగలిసి యున్నతపదవికి లేవవలయు
ననియు, తాముమాత్రమే వృద్ధినొంది వారిని నిజమైనమైత్రి కనర్హా
మైన దాస్యమునందే యుంచఁదలఁచినపక్షమునఁ దెలియకయే, దిన
దినక్రమమునఁ దామున్నతపదము నారోహించుచువచ్చుటకుమాఱుగా
నొకొక్కమెట్టు దిగుచువచ్చి కడపట వారితోఁగూడ నడుగంటుట
యనివార్యమనియు నేను దలఁచుచుండెడువాఁడను."

ఈగాఢవిశ్వాసమువలననే శ్రీ పంతులుగారు స్త్రీవిద్యాభివృద్ధి
సంస్కరణమునకు నెడతెగక పాటుపడిరి. స్త్రీలభ్యుదయమునొందవలె
నన్న వారికి ముఖ్యముగా విద్యనేర్పింపవలెనని పంతులుగారు పత్రిక
లకు వ్రాసియు, ఉపన్యాసములుచేసియు బాలికాపాఠశాలలనుబెట్టిం
చియు అనేకవిధములఁ గృషిచేసిరి. శ్రీ పంతులవారి కృషిని తెగడుచు
స్త్రీవిద్యను నిరసించుచు, బాలికాపాఠశాలలు కూడవని నిరోధించుచు
ఆనాఁడు మహాపురుషు లనిచెప్పఁదగినవారే యెందఱో ప్రతిఘటించుట
వలననే నాఁటిసంఘము నైతికముగ నెంతటి పతనమునొందెనో తెలి
యఁగలదు. ఆనాఁడు స్త్రీలకు విద్యకూడదని వాదించుపత్రికలుకొన్ని;
స్త్రీలకు విద్యగఱపనిచో జాతి యభ్యుదయమునొందదని స్త్రీవిద్యాని
షేధవాదులతోఁగత్తిదూసి పోరాడుచువచ్చినపత్రికలుకొన్ని. ఆనాఁటి
దొకమహాసంగ్రామము; కత్తికటారులులేని పోరాటము. కలములే
కత్తులు; పత్రికలే యుద్ధరంగములు. శ్రీ పంతులుగారు ఈవిధమైన
పోరాటమునముందఱజవేసి స్త్రీవిద్యావాదులకునాయకులై తాము

నమ్మినవిషయమునఅకుంఠితమైన దీక్షతోను శక్తియుక్తులతోను పోరాడినఅతిరథులు; మహాధీరులు. (శ్రీ) పంతులవారికృషివలననే మొట్టమొదటిమాఱు 1874 వ సంవత్సరమున ఒకబాలికాపాఠశాల స్థాపితమైనది. ఈ "బాలికాపాఠశాల తరువాత స్థానికసంఘమువారి సంరక్షణమునకుఁ బాత్రమయి యిప్పటికి నవిచ్ఛిన్నముగాఁ జరుగుచున్నది." దీనినిగుఱించి (శ్రీ) పంతులువారిట్లు వ్రాయుచున్నారు: "పురుషులలోసహితము విద్యయత్యల్పముగానుండిన యాకాలములో నొకచిన్న గ్రామములోనివారు చందాలువేసికొని పాఠశాలను స్థాపించిరనుట కొంతవింతగానే తోఁచవచ్చునుగాని సత్కృత్యప్రభావమును దలఁచిన ప్పుడసాధ్యమేదియులేదు."

(శ్రీ) పంతులువారు స్త్రీలనిమిత్తము రచియించిన రచనలను పరిశీలించినచో స్త్రీజనాభ్యుదయమునకుఁ జక్కనిపథకమువేసికొని యథాక్రమముగఁ బనిచేసినట్లు స్పష్టముకాగలదు. దేశములో ముందెటువంటిస్త్రీలు తయారుకావలెనని ఆయన యభిలషించెనో యందుకుఁదగినట్లే ఆయన రచనలను సాగించెను. ఒకవంక స్త్రీలకు విద్యకావలెనని వేదికలమీఁది కెక్కి యుపన్యాసములు చేయుచు, స్త్రీవిద్యానిషేధవాదులు పత్రికలలో వ్రాయువ్రాతలను వేఱొకవంకఖండించుచు, ఇంకొకవైపునఁ దనకాలమునాఁటి స్త్రీలలోఁగల దురభ్యాసములను, చెడునలవాటులను తెగడుచుఁ బ్రత్యేక మొకపత్రిక పెట్టి వారికి హితముపదేశించుచు, ఇట్లనేకవిధముల (శ్రీ) పంతులుగారు కృషి చేసినారు. 'సతీహితబోధిని' యనుపత్రిక వారు హిందూసుందరులనిమిత్తము పెట్టినదే. స్త్రీలలోని లోపములను దురభ్యాసములను దొలఁగించుటకు పంతులుగారు పెట్టిన పత్రికయిది. దీనిలోని వ్యాసములను బరిశీలనతోఁ జదివినచో చరిత్రకారుఁ డానాఁటి స్త్రీల సాంఘికజీవితమును జక్కగ పునర్నిర్మింపఁగలఁడు. 'చదువెఱుఁగని

స్త్రీలు తమబిడ్డలకు శత్రువులు', 'పతివ్రతాధర్మము', అత్తగారి కోడండ్రికము', 'బాలశిక్షణము', 'మితవ్యయము', 'దేహారోగ్యము', 'స్త్రీలు చదువవలసిన విషయములు', 'సుగుణదుర్గుణములు', తగవులమాటితనము', 'పరులమీది దోషములు చెప్పుకొనుట', 'గృహిణీధర్మము', 'దేహమనస్సౌందర్యములు', 'ఆభరణములు', 'గర్వము', 'బిడ్డల నాజ్ఞలోనుంచుట', 'కొండెములు చెప్పుట', 'సహనమును ధైర్యమును'; 'భూతదయ'—— ఇట్టివి ఒకటికాదు, రెండుకాదు, స్త్రీలుప్రత్యేకముగా జదువవలసిన వ్యాసములు 'సతీహితబోధిని'లో బడినవెన్నియోకలవు. ఈవ్యాసముల నన్నిటిని శ్రీ పంతులుగారు 1889 లో ప్రత్యేకగ్రంథముగా దీసిప్రకటించిరి. ప్రతివ్యాసమును జాలసులభమైన శైలిలో మనోహరమైన రచనలోనున్నది. చెప్పినవిషయము బాగుగా మనస్సునకు నాటుటకు శ్రీ పంతులుగారు చిన్నచిన్న పిట్టకథలవంటి కథలను గూడ వ్యాసములలో అందందు దెలుపుచువచ్చిరి. ఈకారణమున నీవ్యాసములుచదువుటకు మిక్కియు నింపుగొలుపుచుండును. శ్రీ పంతులు గారినాటికి నిప్పటికిని సంఘము మాఱుటచేత నీవ్యాసములలోని కొన్నివిషయము లిప్పటికి వర్తింపకపోవచ్చును; కాని స్త్రీలకు హితముపదేశించునవగుటచేత అప్పటికేకాదు, అవి యిప్పటికి నెప్పటికిని స్త్రీలకుం బరమయోగ్యములే.

ఈసంపుటములోని మఱియొకగ్రంథము 'స్త్రీ నీతిదీపిక' ఇది సత్యము, విద్య, పతిభక్తి, సుగుణములు మితవ్యయము, ధైర్యము, అహింస, కోపము, శరీరారోగ్యము, బాలశిక్షణముమొదలైన 'సతీహితబోధిని' లోఁ జెప్పిన విషయములనుగుఱించియే బాలికలు చదివి కంఠస్థముచేయుట కనుకూలముగ నుండునట్లు తేటతెల్లమగు సులభశైలిలో తేటగీతలలోను ఆటవెలందులలోను రచియింపఁబడిన పద్యగ్రంథము మచ్చుకీక్రిందపద్యముచూడుఁడు.

ఇద్దఱొక్కచోట నేకాంత మాడంగఁ
బొంచివినఁగరాదు మించుబోఁడి !
వినుచునున్నయపుడు కనిరేనివారలు
కలహమెందవుజుమ్ము కలువకంటి !

ఇట్లే యిందలిప్రతిపద్యమును సరళమైనధారతో హృద్యముగ నున్నది.

ఇటువంటిదే యీసంపుటములోని మఱియొక చిన్నపొత్తము 'సత్యా ద్రౌపదీసంవాదము', దీనిని స్త్రీలుపాడుకొనుట కనువుగా శ్రీ పంతులుగారు ఏకపాదవృత్తముగా రచియించినారు; ప్రతిచరణ మును ద్విపదపాదమే. ఇట్లు మాతృపూజ, పితృపూజలనుగూడించి కూడ ద్విపదలోప్రవాసిరి. స్త్రీనీతిదీపిక, సత్యా ద్రౌపదీ సంవాద ములు 1889 కి పూర్వమే ప్రకటితములయినవి.

1889 వ సంవత్సరములోఁ బ్రకటితమయి ఈసంపుటములోఁ జేర్పబడిన మఱియొకగ్రంథము 'దేహారోగ్య ధర్మబోధిని' దేహా రోగ్యధర్మములను బోధించుగ్రంథములు శ్రీ పంతులుగారినాఁటికే కాదు, ఇప్పటికిని దెనుఁగుభాషలో నంతగాలేవు. 'శరీరమాద్యంఖలు ధర్మసాధన' మ్మని యార్యోక్తి. శరీర మారోగ్యముగానున్ననే మనము చతుర్విధపురుషార్థములను సాధింపఁగలుగుట. ఆరోగ్యము కొఱవడిననాఁడు మనమేపనియు సాధింపఁజాలమునరికదా, మనకు మనమే భారమగుదుము. దేహారోగ్యమును గాపాడుకొనుటకు వాయువు, జలము, భోజనము, దేహగేహపరిశుద్ధతలు, దేహ పరి శ్రమ విశ్రాంతులు ప్రధానసాధనములు. వీనిలో నేవి యుండవలసిన రీతి నుండకపోయినను మనకారోగ్యభంగము కాఁగలదు. ఇవి సామాన్యములయిన విషయములగుటచేత వీనినిగుఱించి మనకశ్రద్ధ మెండు. అందువలన నెల్లరును వీనినిగుఱించి తెలిసికొనవలసిన

యావశ్యకమెంతేనికలదు. శ్రీ పంతులుగారు ఈగ్రంథమును ప్రత్యేకముగా స్త్రీలనిమిత్తమేవ్రాసినను పురుషులకు సహితమిది యవశ్యపఠనీయమైనగ్రంథము. దీనిని బాలికలకు పఠనీయగ్రంథముగాఁ బెట్టుటమేలు.

ఉత్తములైనస్త్రీల, పురుషుల జీవితచరిత్రములు బాల బాలికలకును యువకులకును అత్యంతోపకారకములయినవి. అవి మనకెన్నియో గుణపాఠములనునేర్పి మనలను సత్కార్యకరణమునకుఁ బ్రోత్సహించును. ఈవిషయమును బాగుగా నెఱిఁగినవారుగనుకనే శ్రీ పంతులుగారు బాలికలకు మంచిగుణము లలవఱచుటకును, వారు సత్ప్రవర్తన మలవర్చుకొని యుత్తమురాండ్రగుటకును ఉత్తమస్త్రీ చరితములనురచియించి వారి ముందుంచిరి. అట్టిచరితములలో ఈ సంపుటములోని విక్టోరియామహారాజ్ఞి జీవితమొకటి. దీనిని శ్రీ పంతులు గారు మొదటిమాఱు 1897 వ సంవత్సరములోఁ బ్రకటించిరి. శ్రీ పంతులువారికి విక్టోరియామహారాజ్ఞి యన్న భక్త్యభిమానము లత్యధికము. శ్రీ పంతులుగారినాఁ డీచరిత్రకన్నగణ్యత మాఱిపోయిన నేటిపరిస్థితులలో లేకపోయినను మహాపురుషుల జీవితముల వలెనే ఉత్తమస్త్రీజీవితము లేకాలపువైనను, ఏదేశపువైనను ఎల్లరకును సమాదరణీయములే. అందునను శ్రీ పంతులుగారు కేవలము జీవితాంశములను సంఘటనలనుమాత్రమేకాక సద్వర్తనమునకు సంబంధించిన యనేకవిషయములను దెలియఁజెప్పి తన్మూలమున మహారాజ్ఞి యెంతగొప్పదో, ఆవిడజీవితమునుజదివి మనము తెలిసికొనవలసిన గొప్పవిషయములెట్టివో నిరూపించుటకే ప్రయత్నించి వ్రాసినందున ఈగ్రంథము నేటిబాలికలకుకూడ నవశ్యపఠనీయమైనది.

సతీహితబోధినిలో స్త్రీలు పోగొట్టుకొనవలసిన దురభ్యాసము లను దురాచారములను, విక్టోరియామహారాజ్ఞి చరిత్రములో నేర్చు కొనవలసిన గుణపాఠములను వివరించి, శ్రీ పంతులుగారు స్త్రీలెట్లు తమ యారోగ్యమును గాపాడుకొనవలెనో, బాలికగా నున్ననాఁటి నుంచి మాతగా మార్పునొందువఱకు స్త్రీశరీరమునఁగలుగు పరి ణామమెట్టిదో, స్త్రీలకుసంభవించు వ్యాధిబాధలెట్టివో, అందుకు స్త్రీలు తీసికొనవలసిన జాగ్రతలెట్టివో వివరముగాఁ దెలుపుచు 1896 వ సంవత్సరమున 'పత్నీహితసూచని' అనుపేరుతో నొక యుత్తమగ్రంథమును రచియించిరి. అదికూడ నీసంపుటమునందలి గ్రంథములలోనొకటి. ఇటువంటి గ్రంథములలో ఆంధ్రమున నిదియే మొదటిదని నాయూహ. ఎల్లరకును సుబోధమగునట్లు గ్రంథమంతయు సులభశైలిలోనున్నది. ఇది స్త్రీలు తప్పక చదువవలసినగ్రంథము.

ఇఁక నీసంపుటములోని మఱియొకగ్రంథము 'నీతికథామంజరి' ఇది రెండుభాగములుగా నున్నది. ఈరెండుభాగములలోని కథలును నీతిని బోధించునవే. దీనిని శ్రీ పంతులుగారు 1893 వ సంవత్సర ములో మొదటిమాఱు ప్రకటించినట్లు వారి 'స్వీయచరిత్ర' వలనఁ దెలియుచున్నది. శ్రీ పంతులుగారే ఈగ్రంథమునుగుఱించి తమ 'స్వీయచరిత్ర' రెండవభాగములో నిట్లు వ్రాసియున్నారు.

"ఈపుస్తక మించ్గ్లీషులోనున్న యీసపుకథల ననుసరించి చేయఁబడినది. ఈకథలు మిక్కిలి మనోహరములుగాను, నీతిబోధక ములుగాను నుండును. ప్రతికథయొక్క యంతమునందును కథవలన నేర్చుకోవలసిన నీతిని దెలిపెడు పద్యమొకటి చేర్పఁబడియున్నది."

అట్టి పద్యములనుగూడఁ గొన్నిటిని పంతులుగా రందుదాహ రించియున్నారు. (చూడుఁడు, పుటలు 206—208) ఈసపు అను నతనినిగుఱించి మనకెక్కువ తెలియదు. ఇతఁడు క్రీస్తుకుపూర్వ

మాఅవ శతాబ్దిలోనుండినట్లు చెప్పుదురు. ఆసియామైనరులోని ఫ్రిజియాదేశీయుఁడనియు, మొదట బానిసగనుండి తరువాత దాస్య విమోచనమునుపొంది గ్రీసుదేశమునకరిగెననియుఁ జెప్పుదురు. ఈసపు నీతికథలు మొదట గ్రీకుభాషలోనుండెను. తరువాత నవి ఇంగ్లీషు భాషలోనికి పరివర్తితములయినవి. మన వాఙ్మయములోని వేమన పద్యములవలెనే ఈసపుకథలసంఖ్యకూడఁ గ్రమక్రమముగఁ బెరిగి పోవుచువచ్చినది. ఇటువంటికథలు ఎవరురచియించినను ఈసపుకంటఁ గట్టుట యాచారమయినది.

ఆంగ్లవిద్య మనదేశమున వ్యాపించిన తొలుతటికాలములో ఈసపుకథలకు జనాదర మెక్కువగనుండెను. ఆదినములలో ఇంగ్లీషు విద్య నభ్యసించుచుండిన యేహిందూవిద్యార్థికాని ఈకథలను జదువనివాఁ డరుదుగానుండెను. విద్యార్థులలో వానికిఁగల యాదరమును జూచియే పంతులుగారు వానిని తెలుఁగులోనికిఁ దీసికొనివచ్చిరి.

ఇవి మనపిట్టకథలవంటివి. చాలకాలముక్రిందట (శ్రీ) వేమూరి విశ్వనాథశర్మగారు నారదపత్రికలోనో మఱియేపత్రికలోనో మన పిట్టకథలు అసలు 'పిటకకథ' లై యుండవచ్చునని తెలుపుచు నొక భావగర్భితమైనవ్యాసమును వ్రాసిరి. 'పిటకకథ' యే వ్యవహారమునఁ బిట్టకథయైనదనియు, ఈకథలు చాలవఱకు 'పిటకము'ల లోనివి కావచ్చుననియు వారి యభిప్రాయము. వారియూహ సరియైనదే కావచ్చును. ఇది పరిశోధింపఁదగినవిషయము. వినయపిటకము, సుత్త పిటకము, అభిధమ్మపిటకము అని బౌద్ధవేదములుమూఁడు. ఈమూఁటిలో నొకటయిన సుత్తపిటకములో శాక్యముని పూర్వజన్మ వృత్తాంతములకు సంబంధించినకథలుకలవు. వీనికి జాతకకథలనిపేరు. ఈజాతికకథలలోని పాత్రలన్నియు సాధారణముగ మృగపశుపక్ష్యాదులే. ఈకారణముచేత మనదేశమున వాడుకలోనున్న పిట్టకథలు

పిటకకథలైనఁ గావచ్చును. మనదేశములోని నీతికథావాఙ్మయములో నీపిటకకథలే అత్యంత ప్రాచీనములైనవి. వీటితరువాతవచ్చినవి 'పంచతంత్ర' కథలు. 'పంచతంత్రమే' తరువాతికాలమున ఇంచుక రూపాంతరమునుపొంది 'హితోపదేశ' మనుపేర ప్రసిద్ధమయినది. ఒకయితివృత్తమున కనుబంధించి యీకథలు సందర్భానుసారముగా నందుఁ జెప్పఁబడినవి.


ఈసపునీతికథలను బౌద్ధజాతకకథలను ఒండొంటితోఁబోల్చి పరిశీలించినచో ననేకకథ లించుమించుగా నొకటిగానే కనఁబడును. యూరోపు, హిందూదేశములలోని నీతికథలను బరస్పరముపోల్చి పరిశోధించిన పరిశోధకపండితులు ఈసపునీతికథలలో ననేకములు హిందూదేశమునుంచి యూరోపుకు వెళ్ళినవేయని నిర్ధరించియున్నారు. అవిధముగా ఉభయవాఙ్మయములలో ఒకటేమాదిరి కథలు కనఁబడుట కవి మనహిందూదేశమునుండి గ్రీసుదేశమున కేదోయొకదారని, ఏదోయొకరూపమున వెళ్ళియుండవలెననుట తప్పిన నందుకు మఱియొక కారణము కనిపింపదు. అయితే ఈవిషయము శ్రీ పంతులుగారికిఁ దరువాతికాలమునసే పరిశోధనవలనఁ దేలినది. ఇట్టికథలంతకుఁ బూర్వమునుండియున్నను అవి సంస్కృతభాషలోనో, తెలుఁగునఁ బద్యకావ్యములలోనో యుండుటవలన బాలబాలికల కందుబాటులో లేకపోయెను. జనాదరపాత్రములు కాఁజాలకపోయెను. శ్రీ పంతులుగారు ఈసపు నీతికథలను దెనిఁగించి బాలబాలికలకు నీతిని లోకజ్ఞతను బోధించుటయేకాక వారికి కథావాఙ్మయమన్న నభిరుచి కలుగునట్లుచేసిరి. స్త్రీల కుపయోగించు గ్రంథముల సంపుటమున నీగ్రంథమును జేర్చినను ఇది బాలురుకూడ తప్పకచదివి యానందించుటయేకాదు. వివేకము నార్జింపవలసిన గ్రథము.

ఈవిధమున నీసంపుటము ముఖ్యముగా స్త్రీల కత్యంతోప
యుక్తమయినది. స్త్రీలకు విద్యవలదనువారుకాని, వితంతువివాహము
కూడదని వాదించువారుకాని యిప్పుడెవ్వరునులేరు. శ్రీ పంతులు
గారికృషి సఫలమయినదనుట కింతకంటె దారాకాణ మేమి
కావలెను? శ్రీ పంతులుగారిబోధ లాంధ్రసంఘమునకు బాగుగా
నొంటఁబట్టినవి. వారుబోధించిన విషయములను సంఘము బాగుగ
జీర్ణముచేసికొని పుష్టినొందినది. పొడుచెదిగిన వింధ్యాద్రివలె
శ్రీ పంతులుగారు ఆనాటిసంఘము తలదన్ని యెన్నియో మడుంగు
లున్నతముగనుండిరి. వారి సంతతకృషిప్రభావమున నేఁ డాంధ్ర
సంఘమున నందఱును వారి యంతయె త్తెదిగినారు. ఇదియే
శ్రీ పంతులుగారి నిష్కామకర్మవలన నాంధ్రలోకముననుఁ గలిగిన
మేలు. ఏయాంధ్రునిహృదయమును జీల్చిచూచినను నేఁ డందు
శ్రీ పంతులుగారి బోధనప్రభావమే గోచరించును. ఆధ్యాత్మికముగా
శ్రీ పంతులుగారు నేటి యాంధ్రసంఘమున నంతర్లీనమయినారు.
వారిని మనము విస్మరించవచ్చును; కాని నేటి మనపురోభివృద్ధికి
బాటలువేసినవారు వారు; నేటి మన యున్నతికి నభ్యుదయమునకు
వారి కార్యదీక్షయే కారణము. ఒక్కవీరేశలింగముపంతు లంతర్హితుఁ
డయినాఁడు; కాని నేఁ డాంధ్రులలో నందఱును వీరేశలింగములే.
శ్రీ వీరేశలింగముపంతు లమరజీవి. ఆయనకు నాభక్త్యంజలి.

ఇట్లు,

మల్లంపల్లి సోమశేఖరశర్మ.

మద్రాసు,
జనవరి 1951.



Late Rao Bahadur Kandukuri Veeresalingam Pantulu

శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి

చరిత్రము

1

శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రము.

మొదటి ప్రకరణము

బాల్యావస్థ.

స్త్రీశిశువు పుట్టినప్పటికంటె పుత్రజననముకలిగినపుడెల్లవారును నధికానందమును బొందుచుందురు. అందులోను మూర్ధాభిషిక్తుడయిన మహారాజునకు పుత్రోదయ మయినప్పుడు ప్రజలుకూడ దేశమునం దంతటను మహోత్సవములు చేయుదురు. స్త్రీలు రాజ్యమునకువచ్చుట దేశానర్థదాయకమని భావించికొన్ని దేశములవారు స్త్రీలకురాజ్యార్హత లేకుండ నియమములను సహితము చేసికొనియున్నారు. జనాభిప్రాయ మిట్లుండఁగా నిజముగా బురుషులు రాజ్యముచేయునప్పటికంటెస్త్రీల రాజ్యపరిపాలనములోనే ప్రజాసౌఖ్య మధికముగా నున్నదని లోకానుభవము సహస్రముఖముల ఘోషించుచున్నది. శ్రీయెలిజబెత్ రాణి రాజ్యభారము వహించి యుండినకాలములో నింగ్లండు దేశము మహోన్నతదశయందుండినది. ఆకాలమునం దామెసేన లెల్లయెడలనువిజయ మునొందుచు నింగ్లండు దేశము ననన్యభేద్యమునుగాఁజేసెను;ఆకాలము నందునాటకాలంకార సాహిత్యాదులునుబ్రకృతిశాస్త్రాదులునుబూర్వ మెన్నఁడును లేనినిరుపమానదశకువచ్చినవి. ఇప్పుడీవిక్టోరియామహారాజ్ఞి గారియేలుబడిలో దేశ మెట్టిస్థితికి వచ్చినదో యీచరిత్రముకొంతవఱ కుఁదెలుపవచ్చును. స్త్రీలనుసగౌరవముగాఁజూచెడియన్య దేశములమా ట యటుండఁగా స్త్రీలను చిన్నచూపునఁ జూచెడి యీదేశమునందు సహితము స్త్రీలురాజ్యపాలనము చేయఁదటస్థించు భాగ్యము పట్టినప్ప

డెల్లను దేశమధికసుభిక్షముగానుండుచు వచ్చెననియు బ్రజలధికసుఖ వంతులయి యుండుచువచ్చిరనియు జరిత్రములు మొఱపెట్టుచున్నవి.



శ్రీ విక్టోరియా మహారాజ్ఞి.

గణపతి దేవమహారాజుభార్యయైనరుద్రమదేవి త్రిలింగదేశపరిపాలనము నుబూని యున్నప్పు డీదేశము పూర్వ మేగజపతులకాలములోనులేని

యున్నతదశనొందియుండెననియు జనులత్యంతసంతుష్టులైయుండిరనియు
నాకాలమునందీ దేశమునకువచ్చిన విదేశీయయాత్రాపరులామెపాలన
మును మెచ్చుకొనియున్నారు. సత్పరిపాలనమునందుమాత్రమేకాక స్త్రీ
రాజ్యాధికారులుకాదని కలహకారులయి రాజ్యవిఘాతముచేయఁబ్రయ
త్నించిన రాజబంధువుల కుతంత్రముల నడఁచివేయుటయందును నస
మాన సామర్థ్యమును ధైర్యమును జూపి యామె పురుషులుసిగ్గుపడ
వలసినట్లు ప్రవర్తించినది. ఈమెవలెనే యహల్యాబాయియుమంత్రుల
కుటిలోపాయములుసాగనీయకయుసాధారణపౌరుషమునుజూపిరాజ్యభా
రమును వహించి యెల్లవారును వేనోళ్ళఁ గొనియాడునట్లుగాస్వరాజ్య
పరిపాలనముచేసినవార్తజగత్ప్రసిద్ధముకదా. ఆమెకుఁ బూర్వమునందా
రాజ్యము నేలినహోల్కారు లెవ్వరంత చక్కఁగాఁ బ్రజాసంరక్షణము
చేసిరి? ఈయంశము నింతట నిలిపి యిఁక గథాంశమునకు వత్తము.

రాణిగారిచరిత్రమునారంభింపకముందామెతండ్రితాతలనుగూర్చి
కొంచెము చెప్పవలసియున్నది. రాణిగారి పితామహుఁడగు మూడవ
జార్జి 1760 వ సంవత్సరమునంను రాజ్యమునకువచ్చి దాదాపుగానఱు
వదిసంవత్సరములుప్రభుత్వముచేసి యెనుబదిరెండేండ్లు బ్రతికి 1820 వ
సంవత్సరమునందుఁగాలధర్మమునొందెను. రాణిగారివలెనే యితఁడును
జిరకాలజీవియుఁ జిరకాలరాజ్యపాలకుఁడు నయినను, ఈమెకుఁగల గుణ
సంపద యీయనకులేదు. అతఁడురాజ్యభారమును వహించినప్పుడు తం
డ్రిచేసినయప్పులఁదీర్పకయెగవేసెను;ఈమెరాజ్యమునకురాఁగానేతండ్రి
చేసినఋణమునుదీర్చెను.అతఁడు యువరాజపట్టమునుబట్టిజ్యేష్ఠపుత్రుఁ
డనుభవింపవలసినయాదాయమును సహితముతానేయపహరించియను
భవింపసాగెను; ఈమె తనకుఁ బుత్రోదయముకాగానే యీయాదాయ
మునుదానుగైకొనకవేఱుగానుంచి వృద్ధిపఱిచెను.మూడవజార్జికిసంతా
నముపదునేనుగురు కలిగిరి. వారిలో శ్రీమహారాజ్ఞిగారిజనకుఁడును కెంటు

ప్రభువు నయిన యెడ్వర్డ్డు నాలవవాఁడు. ప్రథమపుత్రుఁడయిన నాలవ



కెంటుప్రభువు — రాణిగారితండ్రి.

జార్జికి చార్లొట్టిప్రభ్వియను నేకపుత్రికకలిగెను. ఆరాజపుత్రినివిక్టోరియా రాణిగారిమేనమామయైన లియోపాల్డుప్రభువునకిచ్చివివాహముచేసిరి. తండ్రితాతలయనంతరమునం దాచిన్నదియేయింగ్లాండు దేశముయొక్క భవిష్యద్రాజ్ఞి యగునట్లప్పటికిఁ గనఁబడుచుండెను. మనుష్యుఁడొకటిత లఁచిన దైవమింకొకటితలఁచునుఁగదా? ఇట్లుండఁగానారాజపుత్రియాక

స్మికముగా 1817వ సంవత్సరమునందు లోకాంతరగతురాలగుట తట
స్థించెను. ఆమెమరణముతోనేతద్భర్తయైనలియోపాల్డు ప్రభువుయొక్క
యాశలన్నియువిఫలములయిపోయెను. ఆమె మరణమునాఁటికి మూడవ
జార్జియొక్కకుమారులలోనొక్కరికీనిసంతానము లేదు. అందుచేతరాజు
తొందరపడితనయితరపుత్రులకువివాహములుచేయఁబూనెను. వారిలో
మూడవపుత్రుఁడయి క్లేరెన్సు ప్రభువయిన విల్లియమునకును, నాలవ
పుత్రుఁడయి కెంటుప్రభువయినఎడ్వర్డ్సునకును, ఏకదినముననే 1818
వ సంవత్సరము జూన్ నెల 03వ తేదిని వివాహములుజరిగెను. క్లేరెన్సు
ప్రభువువివాహమూడినకాంతయుడిలెయిడ్ ప్రభ్వి; కెంటుప్రభువువివాహ
మూడినకాంత విక్టోరియా మేరీలూయిసా ప్రభ్వి. ఈప్రభ్విగారికిది పున
ర్వివాహము; ఈమెమొదటలెయినిఁజిన్ ప్రభువుగారిని వివాహమూడి
యాయనవలన నిద్దఱుబిడ్డలనుగనెను; ఈమెజర్మనీదేశములోని శాక్సుకో
బర్గు ప్రభువుగారి కూఁతురు; చార్లొట్టిప్రభ్వికి భర్తయైనలియోపాల్డు
ప్రభువుగారితోఁబుట్టువు. ఈమెయేతనద్వితీయభర్తయైన కెంటుప్రభువు
గారివలన 1819వ సంవత్సరము మెయినెల 24వ తేదిన తెల్లవాఱుజా
మునాఁటిగంటలవేళ(మనచక్రవర్తినియైన) శ్రీవిక్టోరియామహారాజ్ఞి
గారినిగనెను. మన మెవ్వరిని మాతృభావముతోగౌరవించుచునత్యంత
ప్రభుభక్తితోసేవించుచున్నామో ఎవ్వరికీభరతఖండమునందలిరాజాధి
రాజులును బరమవిధేయులయియరియర్పణములుచేయుచున్నారో యా
విక్టోరియామహారాజ్ఞి హిందూ ధర్మశాస్త్రములనుబట్టి పునర్భూపుత్రి
వితంతువివాహము లాచరణీయములనివాదించెడి సాంఘికసంస్కర
తత్పరుల కీయంశము కొంత ప్రోత్సాహకరముగా నుండకపోదు.


రాణిగారితల్లి గర్భవతియై భర్తతో బవేరియా దేశమునందలి
యమర్బాకులోనుండఁగాఁదనకుఁగలుగఁబోవుప్రథనుసంతానమున్వ్యదేశ
మయిన యింగ్లాండులోనే జనన మొందవలెనని చెప్పి యొడఁబఱిచి రాణి



కెంటుపత్నీ:—రాణిగారితల్లి

గారితండ్రియైన కెంటుప్రభువు నిండుచూలాలయి యున్న తనభార్యను వెంటఁగొని, మెట్టను బ్రయాణము చేసినంతవఱకు బండిగుఱ్ఱములను దానేతోలుచు నామెనుసురక్షితముగా నేప్రిల్ నెలమొదట కెన్సింగ్టన్ నగరమునకుఁ జేర్చెను. కెన్సింగ్టన్ నగరములండన్ రాజధానిలో రాజదర్శనులుగాక రాజకుటుంబములోనిఇతరులువాసముచేసెడిరాజమందిరము.

రాణిగారు జనన మొందినదియీ కెన్సింగ్టన సగరములోనే. ఈమెకునాలవ.



• ముద్రణ (పటము: — ఎ మిల్ సబ్బిందిపై ఎక్స్ చక్కని

వెలలోటీకాలువేయించిరి. రాజకుటుంబములోని శిశువులలో మొట్ట మొదట టీకాలువేయించినదీమె కే. ఈశిశువునందు జనకునికిగల ప్రేమ మింతంతయని చెప్పుటకు శక్యముగాదు. అతడు తన ముద్దులకూతును జూడవచ్చిన యాప్తులతో మహారాజ్ఞిని జూచితిరాయనిమహాసంతోష ముతోబ్రసంగించుచుండును. జననకాలమునందాచిన్నదిభవిష్యద్రాజ్ఞి యగునని యూహించుటకుదగిన సూచనలేవియులేవు. కెంటుప్రభువు రాజయిన మూడవజార్జికి నాలవపుత్రుడు. మొదటిముగ్గురును సంతాన హీనులై మృతినొందినంగాని యీమెరాణియగుటతటస్థింపదు.అప్పుడు సహితమీమెకుదమ్ములు కలుగకుండవలెను. ఈచిన్నరాణి పుట్టిన సంవత్సరమత్తమంచిదియుగాదు.ఆసంవత్సరమునసేపీటిర్లూహత్యలను పేరసంఘహత్యలుజరిగినవి. అప్పుడుజనులుదరిద్రులుగానుండిరి;పన్నులు ప్రజలకు దుర్భరములైయుండెను; వాణిజ్యము హీనదశయుంచుండెను; కాపులు రాజుమీద తిరుగబడి సంక్షోభము కలిగించుచుండిరి. ఇట్టి దుస్థాలములందుజనన మొందియు మహానుభావురాలయిన రాణియొక్క సత్ప్రవర్తనమునుబట్టి జన్మకాలమునకును భావియోగ్యతకును సంబంధ ముండదని యెల్లవారును దెలిసికోవచ్చును. వసంతకాలమునందుఁ బుట్టిన యీచక్కనిశిశువునుజూచిబంధువులీమెను వసంతకుసుమమనిపిలుచుచు వచ్చిరట. రషియాచక్రవర్తిపేరునుతల్లిపేరునుగలిపియీచిన్నదానికల గాండ్రినా విక్టోరియా యని నామకరణము చేయబడెను. ఈచిన్నది తండ్రికిబహిఃప్రాణమనియీవల కే చెప్పియున్నాను. ఒకమతాచార్యుఁ డుసంతానవంతుడయినందున కాతనినభినందించుచు నాశిశువు పుత్రిక గాక పుత్రుడయినయెడల మఱింత సంతోషకరముగానుండుననిపల్కిం చినప్పుడు కెంటుప్రభువు "బుద్ధియు దీశ్వరుడు మనుష్యునికంటెసర్వ శ్రేష్ఠుడు. అట్టి యీశ్వరుఁ డేసంతానమును బ్రసాదించునో యదియే సర్వోత్తమమయినది" అని యుత్తరము చెప్పినట! రాణిగారికాలు

నెలల ప్రాయమప్పుడు తల్లిదండ్రులామెను సిడ్నీకూత్తు గ్రామమునకుఁ
కొనిపోయిరి. సిడ్నీకూత్తు గ్రామ మింగ్లండు దేశములో దక్షిణసముద్ర
తీరమునందున్న మనోహరమైన స్థలము. ఇక్కడనున్నప్పుడు రాణిగారికి
మొదటిగండము తప్పెను. ఒకనాఁడు దాది శిశువు నెత్తుకొనియాడించు
చుండఁగా నొకబాలుఁడు పిట్టలను గొట్టుటకయి కాల్చినతుపాకి గుఱి
తప్పిపోయి గుండ్లు గవాక్షములోనుండివచ్చి సరిగాశిశువు నెత్తిమీఁది
నుండిపోయెను. సేవకులప్పుడేపరుగెత్తుకొనిపోయితుపాకికాల్చినబాలుని
బట్టుకొనికెంటుప్రభువువద్దకీడ్చుకొనిరాఁగా నతఁడు దయాళుఁడగుటచేత
దండనము నిమిత్తము వానిని రాజభటులకొప్పగింపక యిఁకముందెప్పు
డును ప్రాణాపాయకరమయిన యటువంటిచోట్ల తుపాకి కాల్చవద్దని
మందలించిబుద్ధిచెప్పి విడిచిపుచ్చెను. ఈగండము గడచినయల్పకాలము
లోనే యాకుటుంబమునకొక గొప్పయాపదసంభవించెను. కెంటుప్రభు
వొకనాఁడు విహారార్థమై యూరివెలుపలికిఁ బోయివచ్చునప్పటికి పాద
రక్షలును బట్టలును తడిసెను. అతఁడిల్లుచేరునప్పటికి వాకిటదాదిచేతు
లలో కూఁతురు కనబడెను. కొమారితమీఁది ప్రేమాతిశయముచేత
నాతఁడులోపలికిఁబోయితడిబట్టలువిడిచిరాకయేకూఁతునెత్తుకొనిముద్దు
లాడుచుఁ గొంతసేపుగడపెను. అందుచేతనాతనికి శైత్యముచేజ్వరము
వచ్చి శ్వాసకోశములుచెడి యాజ్వరముతోనే యతఁడు. 1820 వ
సంవత్సరము జనేవరి నెల 23 వ తేదిని మృతినొందెను. మంచివారికి
మరణమే సాధ్యమన్నలోకోక్తి సర్వత్ర కాకపోయినను, ఇప్పుడితని
యెడల సత్యమయినది. మూడవజార్జియొక్క కుమారులలో నెల్లనితఁడు
మంచివాఁడు. ఇతఁడు మంచివాఁడేయైనను జననీజనకులకుఁ బ్రియ
పుత్రుఁడుకానందునఁ దఱుచుగా వారికిదూరమునందుండుట తటస్థించు
చువచ్చెను. అందుచేత రాజాస్థానమునందుండుముఖస్తుతులును శిష్ట్య
ములును భోగపరాయణత్వమునుసీతనినంటిచెఱుపఁగలిగినవికావు. ఇతఁ

డెల్లవారిచేతను మిగులగౌరవింపఁబడుచుండెను; స్వార్థపరత్వము లేని వాఁడయి సమస్తవ్యవహారములలోను న్యాయదృష్టిగలవాఁడయియుండెను. సేనలోనాయకత్వమును వహించియున్నప్పుడుం దనేకసంస్కారములు చేసెను; దండులోఁ గొలువు విడిచివచ్చినతరువాత సమస్తలోకోపకారకార్యములయందును నాదరముచూపుచు ముఖ్యముగా ననాథకాంతా శిశురక్షణమునం దత్యంతశ్రద్ధ వహించుచుండెను. అతిదయాళుఁడును దానశీలుఁడనగుచేత దీనపోషణమునకై ఋణములపాలై పలుమాఱుకష్టములనుదెచ్చుకొనుచుండెను. పరోపకారకార్యముల నిమిత్తము స్థాపింపఁబడిన యఱువదిరెండు సమాజములలో నితఁడు సామాజికుఁడుగా నుండెను. సత్స్వభావమునకును సద్వర్తనమునకును దోడీతనికిదృఢచిత్తతయుగలిగియుండెను. ఇటువంటిభర్తపోఁగానేకెంటు ప్రభ్వివిదేశములోనెనిమిదినెలలశిశువుతోనిరాధారురాలయ్యెను. ఈమె కప్పటికింగ్లీషుభాషసహితమురాదు. అట్లయ్యునుభర్తవలెనేఈమెయు సద్వర్తనమును మనోదార్ఢ్యమును గలదగుటచేతఁ బుట్టినింటికిఁ బోకయింగ్లండులోనేయుండనిశ్చయించుకొనెను. అప్పుడామెసోదరుఁడయిన లియోపాల్డుప్రభువు భర్తృమరణదుఃఖితయయియున్నతోఁ బుట్టువును మేనకోడలిని వెంటఁబెట్టుకొని మఱఁదిపోయినమూడవనాఁడేబైలుదేఱి కెన్సింగ్టన్‌నగరమునకుఁ గొనివచ్చివిడిచి సర్వవిధములవారికి సాయము చేయుచుండెను. భర్త లోకాంతరగతుఁడగునప్పటి కామెకు విశేషవిత్తము లేకపోవుటయేకాక భర్తచేసినఋణములుసహితము మీఁదఁబడెను. పార్లమెంటువారామెకిచ్చెడుజీవనాంశము తనస్థితికిఁదగినగౌరవముతోజీవనముచేయుటకేచాలకున్నందునసహోదరుఁడైనలియోపాల్డుప్రభువుతనసొంతసొమ్ములోనుండికొంత యామెకుఁబంపుచు నప్పుడప్పుడు తనవద్దకుగ్లేర్‌మనగరమునకుఁగొనిపోయి యాదరించుచుబహువిధముల నామెను బిడ్డలనుగని పెట్టుచుండెను. ఇట్టిస్థితిలోనామెయప్పలనెట్లుతీర్చఁ

గలుగును? యిట్లుండఁగారాణిగారు తండ్రికాలముచేసి లండన్ నగర మునందడుగిడినదినమునే 1820వ సంవత్సరముజనవరి నెల 29వ తేదిని నింగ్లండునకురాజును రాణిగారి పితామహుఁడునగు మూడవజార్జి లో కాంతరగతుఁడగుటసంభవించెను. అపదలెప్పుడో కానియొంటిగారావు. ఒక యాపద వచ్చినప్పుడే యింకొక యాపదయుఁ దఱుచుగా వచ్చు చుండును. అప్పుడు రాణిగారి మొదటిపెదతండ్రి నాలవజార్జియను పేర సింహాసనమునకువచ్చి పదిసంవత్సరములు రాజ్యపాలనముచేసి 1830 వ సంవత్సరమునఁ గాలధర్మము నొందెను. రాణిగారి రెండవపెదతండ్రి యయిన యార్కు-ప్రభు వన్నగారి రాజ్యకాలములోనే 1827 వ సంవత్సరమునందు మృతినొందినందున మూడవపెదతండ్రియయిన క్లేరెన్సు ప్రభువు నాలవ విల్లియమను పేర రాజ్యమునకువచ్చి యేడేండ్లు ప్రభుత్వముచేసి 1837 వ సంవత్సరమునఁ బరలోకయాత్రకుఁ బోయెను. ఈతనికెడిలెయిడ్ రాణివలన నిద్దఱుబిడ్డలు కలిగిరిగాని వారు పసితనములోనేపరమపదిము నొందిరి. మరణమునాటి కీతనికి జారజులేకాని యుత్తరాధికారులుకాఁదగిన యూరసపుత్రులు లేనందున శ్రీవిక్టోరియా మహారాజ్ఞియే రాజ్యమునకు తదనంతరాధికారిణియయ్యెను. ఈనాలవ విల్లియము వివాహముకాకముందు మిస్సెస్ జార్డననెడి యొకయాట కత్తె నిరువదిసంవత్సరములకంటె నధికకాలముంచుకొని దానివలనఁ బదువురుబిడ్డలను గనెను. మఱఁదలిని పరామర్శ చేయవచ్చినప్పుడు తండ్రిని బోలియుండుటనుబట్టి రెండవ పెదతండ్రియయిన యార్కు-ప్రభువునుజూచి తనతండ్రియనుకొని శిశువై యున్నరాణిగారు చేతులు చాచుకొని యాతనిమీఁదఁబడెను. అప్పటినుండియు నతఁడు తమ్ముని కూఁతునం దత్యంత ప్రేమముగలవాఁడయి యామెను పుత్రికావాత్సల్యముతో నాదరించుచుండెను.

తక్కిన బావలును మఱఁదులును మంచివారు కాకపోపుటచేత కెంటుప్రభ్వికినివారికిని మొదటినుండియు సరిపడకుండెను. ఇట్లుండుటయే

రాణిగారి విద్యాబుద్ధుల కెంతోయనుకూలపడెను. రాజాస్థానమునందు వసించకపోవుటచేత రాజనందనుల కనివార్యముగా నుండెడి యతిభోగములును వైభవములును స్తోత్రపాఠకులతోడి సావాసమును రాజోపచారములును నామెకు మిక్కిలి దూరములయ్యెను. ఈమెయే రాణి యగునన్న నిశ్చయముకూడ బ్రారంభదశలో లేకపోవుటయు గొంత యనుకూలమయ్యెను. ఈచిన్నరాణిని పెంచుటలోను విద్యాబుద్ధులు చెప్పించుటలోను జనని మొదటినుండియు నెంతో శ్రద్ధవహించుచుండెను. ఈదేశములో ధనికులయినవారిబిడ్డలకు సాధారణముగా రెండనర్థములుండును. తల్లిదండ్రులు గారాబముచేత మధురాహారములు మొదలయినవానిని బిడ్డలడిగినవాని నెల్ల నిచ్చి తిననిత్తురు. అందుచేత ధనికులబిడ్డలెక్కడనోకాని యారోగ్యదశయందుండరు. అంతేకాక ధనికులు తమ బిడ్డలవిషయమునం దగినంత శ్రద్ధవహింపక వారిని నీచసేవకులవశమున విడిచిపెట్టి యూరకుందురు. అందుచేత బిడ్డలు వారితోడి చెడుసాహవాసముచేత చెడుమాటలను చెడునడతలను నేర్చుకొందురు. కెంటుప్రభ్వి తనకొమారితను సేవకులవశమునవిడిచి యూరకుండక యన్నపానాది విషయమునను చిఱుతిండివిషయమునను నడతవిషయమునకు తానేమెంతోజాగరూకతతోవిచారించుచుండెను. మూడేండ్లప్రాయమప్పుడు రాణిగారికింకొక గొప్పగండముతప్పినది. దాది యామె నొక్కగుఱ్ఱపుబండిలో నెక్కించుకొని నిర్మలవాయుసేవకయి విహారార్థముకొనిపోయినప్పుడు గుఱ్ఱము పరుగెత్తుచుండగా నొకకుక్క దాని కాళ్ళసందునకు వచ్చెను. అప్పుడు గుఱ్ఱము బెదరి గంతువేయగా బండిలోనున్నచిన్నది రెండుచక్రములనడుమను తలక్రిందుగాబడెను. ఆసమయమున దాపుననున్న సైనికుడొకడు తొడగుకొన్న బట్ట పట్టుకొని చిన్నదానిని తక్షణమే పైకిలేవనెత్తబట్టిగాని లేకపోయినయెడలబండిచక్రము పిల్లదానివీపుదినుండిపోయి ప్రాణాపాయము సంభవించి

యుండును. ఇంతకాల మింతశ్లాఘ్యముగా రాజ్యపాలనము చేయువల
సినయోగ్యత యున్నప్పు డీశ్వరానుగ్రహమువలన నిట్టిగండములు
గడచుట వింతకాదు.

శరీర సౌందర్య మెంతయున్నను మన స్సౌందర్యములేక దానికి
శోభకలుగదు. పుష్పమునకు సౌరభమువలె రూపమునకు వన్నె తెచ్చు
నది విద్య. విద్యాకల్పలతకుముఖ్యఫలము సద్వర్తనము. ఈసత్యములను
మనస్సునందుంచుకొని కెంటుప్రభ్వి తనకుమారికకు విద్యయందువలెనే
సద్వర్తనమును కుదురుపఱుచుటయందునుదనశక్తినంతనుధారపోసెను.
ఇతర బాలురవలెను బాలికలవలెను ప్రారంభదశలోమనరాణిగారును
గొంత యలసభావమునునవిధేయతను గనఁబఱుచుచువచ్చిరికానిక్రమ
శిక్షచేతఁగ్రమక్రమముగా నాగుణము లామెనువదలిపోయినవి. ఆమెకు
విద్య చెప్పుటకై డాక్టరు డేవిస్‌దొరగారును, విద్యకు తోడు సంరక్షణ
మునువిచారించుటకై బేరనెస్ లెహిజ్ దొరసానిగారును, నియమింప
బడిరి. ఈయిరువురును విద్య చెప్పుటయందునైపుణ్యమును నీతినిబోధిం
చుటయందును వర్తనమునుదిద్దుటయందును బరమసామర్థ్యమునుగల
వారయి యుండిరి. స్వభావముచేతను వారిశిక్షచేతను రాణిగారు పసి
తనములోనేసత్యప్రియత్వముగలవారైరి. ఒకనాడు లెహిజ్ దొరసాని
గారు పాఠమును జెప్పుచుండఁగా దానియందుదృష్టియుంచకచిన్నరాణి
కొంచె మవిధేయురాలయి యా యుపాధ్యాయినికి శ్రమ కలుగఁజేయు
చుండెను. అప్పుడామెమాతయయిన కెంటుప్రభ్వియక్కడకువచ్చి "యీ
బాలిక యెట్లుప్రవర్తించుచున్నది?" అని యుపాధ్యాయినడిగెను.
"ఇంత కాలమునకొక్కసారినేఁడీచిన్నదిదుడుకుతనముచూపుచున్నది"
అని లెహిజెన్ దొరసానియుత్తరమిచ్చెను. ఆరాజపుత్రియామెమీఁదఁ
జేయివేసి "కాదు. ఇది రెండవసారి నీవు మఱచిపోయినావా?" అని
వెంటనే సత్యమును జెప్పెను.

మితవ్యయము చేయవలెననియు, అప్పులు చేయఁగూడదనియు తనయొద్దనున్నదానికంటె నెక్కువ మొత్తమున కదువుగా వస్తువులను కొనఁగూడదనియు, గుదువు లామెకు బోధించి పసితనమునుండియుఁ దదనుసారముగా నడపించిరి. అందుచేత నాచిన్నది యంగడికిఁ బోయినప్పు డెన్నియోసారులు చేత సొమ్ము లేకపోవుటచేతఁ దాను మక్కువపడిన యాటవస్తువు లదువుగొనక మరలి రావలసినదయ్యెను. ఒకసారి యంగడికిఁ బోయినప్పు డొక్క యాటవస్తువును గొనవలెనని యెంతో యాశపడియుఁ జేత సొమ్ములేనందునఁ గొనక, "నాచేతికి సొమ్మురాఁగానేవచ్చికొనెదను. అంతవఱకునునీవీవస్తువునునానిమిత్తము వేఱుగా నుంచిపెట్టెము" అని యంగడివానిని బ్రార్థించి యొడఁబఱిచి పోయి, సొమ్మందిన నాఁడు ప్రాతఃకాలమునకే యంగడి తెఱచునప్పటి కెల్లను గుఱ్ఱమునెక్కియక్కడకుఁబోయి వెలయిచ్చి యావస్తువునుగొని తెచ్చుకొనెనట. కొంతకాలము 3 నెలలకొకసారి యింతయనియు కొంతకాలము నెలకొకసారియింతయనియు కొంత సొమ్మామెకుమనసువచ్చినట్లు వెచ్చపెట్టుకొనుటకయి యియ్యఁబడుచుండెను. ఇట్టిస్థితిలోనింకొకసారి యామెతనయుపాధ్యాయితోడఁగూడియంగడికిఁబోయితనచెలుల కిచ్చునిమిత్తమాటవస్తువులను గొన్నప్పుడామె యొక చెలికత్తె మాట మఱచిపోయి తరువాతస్మరణకురాఁగా రూపాయి నాలుగణాలు వెలవేసియున్న యొక పెట్టెనుగొనఁగోరెను. అంగడివాండ్రాపెట్టెనుతక్కిన వస్తువులతోడఁ గూడఁజేర్చి కట్టఁబోవుచుండిరి. ఉపాధ్యాయి వారిని వారించి "యాపెట్టెనుదీసివేయుఁడు. దానిని గొనుటకిప్పుడీరాచకొమా రెవద్ద సొమ్ములేదు" అని చెప్పి యాపెట్టెను దీసివేయించెను. చేతికి సొమ్ము వచ్చినతరువాత రాణి మరల నంగడికివచ్చి యాపెట్టెను గొని పోయి తనచెలికత్తెకుబహుమానముచేసెను. ఇటువంటికథలనేకములు న్నను, ఇంకొకదానినిమాత్రమే యిందు వివరించెదను. రాణి స్వభావ

ముచేత నేమి క్రిలిదయూరసముగలదిఆ పై నిబీదలు మొదలై నవారియెడల దయచూపుటయవశ్యకృత్య మని తల్లియు గురువులునుగూడనామెకు మొదటినుండియు నుపదేశించుచువచ్చిరి.

ధాణిగారికి శైశవమునందు బొమ్మలయందాసక్తియెక్కువ.ఒక నాఁడామె తల్లితోబండిలోఁ బోవుచుండఁగానొకయంగడిలోనికిటికిలో సుందరమయిన బొమ్మయొకటి కనఁబడెను.అప్పుడాచిన్నది తల్లినిజూచి "అమ్మా! దానిని నాకుఁ గొనిపెట్టవా?" అనియడిగెను. "ఈనెలలో నీకిచ్చినసొమ్మంతయు నీవీవఱకే కర్చు పెట్టుకొన్నావు. ఇఁకఁబఱ్ఱుముదన ములకుఁగాని నీకు పై నెల సొమ్మురాదు."అనితల్లియుత్తరముచెప్పెను. అప్పుడాచిన్నది మొగము చిన్నపుచ్చుకొని క్షణకాలమాలోచించితల్లి వంకఁజూచి "అమ్మా! నేనుబోయి యంగడివాఁ డ్రాబొమ్మనుపదున్నైదు దినములు నానిమిత్తము నిలిపియుంచుదురేమో యడిగిరావచ్చునా?" అని మరల నడిగెను. తల్లి క్షణకాల మాలోచించి "నీవాపని చేయ వచ్చును" అని పలికెను. అంతట నామె బండిదిగి యంగడికిఁ బోయి యతఁగఁగా,వాఁడ్రాచిన్నదియెవ్వరోయెఱిఁగినవారయినందునమాసాం తమునఱకును బొమ్మ నితఁడులకు విక్రయింపక నిలిపియుంచుట కొప్పు కొనిరి. వెంటనే యాబాలిక సంతోషముతో మరలివచ్చి బండియెక్క తల్లితో నింటికిఁబోయెను. గడవ పదునేను దినములునుగడచిపోయెను. నూతన మాసారంభమునానాబాలికయాయుషిల్లింగులను జేతఁబట్టుకొని తిన్నఁగా నంగడికిబోయి బొమ్మను గొనితెచ్చుకొని మెల్లుదిగఁబోవు చుండఁగావీధిలోనెదుటశుష్కించియతిదీనదశలోనున్న యొకమనుష్య రూప మామెకంటఁబడెను. మందభాగ్యుఁడయిన యాపురుషుఁ డేమో వేఁడఁబోవునట్లాబాలికవంక దృష్టిపఱిపి పెదవులు వడఁక నాలుకతడఁ బడ మాటరాక నిలిచియుండెను. ఆ కన్నెరాణి పోక నిలిచి "నాతో నేమైన మాటాడఁ గోరెదవా!" అని వాని నడిగెను. "నేనాఁకలిగొని

యున్నాను. అంకలి బాధదుస్సహము కానియెడల నేను సాయమడిగి యుండను.'' అనివాఁడు చెప్పెను. ''నాచేతిలో సొమ్ము లేకపోయినం దునకువిచారముగానున్నది. సొమ్మున్నయెడల''—అనుచుండగావాఁడు ''అమ్మా! నమస్కారము'' అనిపలికి రూపొందిన శ్యామదేవతవలెఁదన దారిని మరలెను. అప్పు డామెమనస్సు కరఁగినదై ''ఒక నిమిషము నిలువుము'' అని కన్నులనీరు గ్రమ్మ గద్గదస్వరముతోఁ బలికి, మరల నంగడిలోనికినడిచి ''ఈబొమ్మనుమరలఁ దీసికొనిమఱినాలుగుదివములు నానిమి త్తముంచఁగలవా?''అనియంగడివానినడిగెను.అట్లేయుంచెదను సొమ్ములమరలనిచ్చివేయవలెనా?''అనివాఁడడిగెను.''దయచేసియిమ్ము'' అనిపలికి యామె యాసొమ్ములపుచ్చుకొని వేగముగావీధిలోనికివచ్చియం తయు నాబీదవానిచేతిలో వేసెను. హాడద్భుతపడితనకృతజ్ఞ తను దెలు పుటకు నోట మాటరాక పిడుగడఁచిన వానివలె నిలువఁడైను. వాఁడు తనజన్మమధ్యమున నంతసొమ్మొక్కసారిగాఁ దనచేతిలోఁ జూచినవాడు కానందునవాని పాలిటికా 3 రూపాయలసొమ్మును పెన్నిధిగానుండెను. అంతట వాఁడు తనసంతోషమును దెలుపుచుఁబెదవులుతడఁబడనేమో యనఁబోవుచుండఁగా''శీఘ్రముగాఁబోయిమేమైననుగొనితినుము''అని యాచిన్నదిత్వరపెట్టెను. ఎంతోకష్టముమీఁదమాట తెచ్చుకొనివాఁడు ''అమ్మాయీ! అట్లేచేసెదను. దేవుఁడు నీకు శుభములు ప్రసాదించును గాక దేవుఁడునిన్ను మహారాజ్ఞినిగాఁ జేసిననునీయోగ్యతకది యెక్కు నదికాదు—''అని గొణుగుచుండఁగానే మాబాలిక యిఁకనక్కడనిలు వక వెడలిపోయెను. ఇంటికిఁబోయితల్లితో జరగినకథ చెప్పుచుండినప్పు డామెయేమియు మాటుపలుకకకొమారితవంకగంభీరముగాఁ జూచుచు వినుచుండెను. అదిచూచి కూఁతురు తల్లివంకఁజూచి ''అమ్మా! అంత సొమ్మును వానికిచ్చుటమంచిపనికాదా?'' అనియడిగెను. ''అమ్మాయీ! నీవు చేసినది మంచిపనియే నీయుత్తరాత్మ బోధించినమార్గమున నము

చుచు వచ్చినపట్టుమున నీవెప్పుడో గాని తప్పుదారి పట్టవు. రాజవం
శమునఁబుట్టినవారెప్పుడును రాజవర్తనముఁజూపవలెను." అని తల్లిపలి
కెను. "అన్నా నేనువచ్చుచున్నప్పుడు బీదవాఁడు దేవుడునన్ను రాణినిగాఁ
జేసినపట్టుమున నాయోగ్యత కది యెక్కువదికాదని నాతో నన్నాఁడు.
నీకేమని తోఁచుచున్నది?" అనికుమారికమరలజననినడిగెను. అప్పుడు
తల్లికొమారితను జేరఁదీసి కౌఁగిలించుకొని "ఓప్రియకుమారీ! అది
యేమోవింతమాటగానున్నది నీవెప్పుడైనరాణివయ్యెడుపట్టుమున, నీవు
మిక్కిలి మంచిదానవు కావలెనుసుమా." అనివీఁపుతట్టుచుఁ బలికెను.
"రాణినైనను గాకపోయిననుగూడ నేను సర్వదా మంచిదాననగుటకుఁ
బ్రయత్నించెదను. నేనురాణినగుట సంభవనీయమగునా?" అనియా
చిన్నదిమరలఁబలికెను. "కాదని నేనుజెప్పఁజాలనుగాని యింత చిన్నతన
ములోనీతోనట్టివిషయముముచ్చటించుట నాకిష్టములేదు. నీవింగ్లండున
కొకవేళరాణివగుటయేసంభవించెఁబట్టుమున, కష్టకాలమునందునీవలని
యాదరమును సహాయమును నపేక్షించువారీబీదవానివంటివారనేకు
లుందురు." అని పలికి తల్లి యాప్రసంగము నంతటితోఁ జాలించెను.

కెంటుప్రభ్వ్గారు తనకొమారితను బెంచుటలో ముఖ్యముగాఁ
బాటించుచువచ్చినవి మూడంశములు—అనారోగ్యకరములయిన భోగ
పదార్థములను పెట్టకుండుట, సమస్తకార్యములకును గాలనియమమేర్ప
అచుట, ఎప్పుడును చిత్తోద్రేకము కలుగనీయకుండుట. రాణిగారిభోజ
నాదికమునకును విద్యాభ్యాసమునకునుసమస్తేతర కార్యములకును ప్రతి
దినమును సరియైనవేళలేర్పఱుపఁబడెను. కాల్యకృత్యములుతీఱిన వెనుక
కెంటుప్రభ్వ్గారు వేసవికాలములోప్రాతఃకాలమున నెనిమిదిగంటలవేళ
ప్రథమభోజనము చేయుచుండిరి. అప్పుడే యామెప్రక్కనొకచిన్నబల్ల
వేయఁబడిదానిమీఁద రాణిగారికి రొట్టెయు పాలును ఫలములునుబెట్టఁ
బడుచుండును. అదిశీతలదేశమగుటచేత నచ్చటివారుకొంత ప్రొద్దెక్కిన

తరువాతనే పడకనుండి లేతురు. ప్రాతఃకాలభోజనమయినపిమ్మటతల్లి యును కూతురును కాలినడకనుగానిబండిమీఁదగాని యొకగంటసేపు విహారమువెడలిపత్తురు. పదిగంటలు మొదలుకొని పండ్రెండు గంటల వఱకును చదువుకొన్నతరువాతఁ గూతురు గదిలో నీడను గంతులు వేయుచఁగాని బొమ్మలుముందుపెట్టుకొనికూరుచుండిగానియాడుకొనును మధ్యాహ్నము రెండుగంటలవేళ తల్లి లఘ్వాహారమును గైకొనునప్పు డాచిన్నది యామెచెంతఁ గూరుచుండిభోజనముచేయును. మధ్యాహ్న భోజనము కాఁగానే మరల నాలుగుగంటలవఱకు నుపాధ్యాయునివద్దఁ బాఠములు నేర్చుకొనవలెను. అటుతరువాతమిత్రబృందమును సందర్శించుటకుఁగాని విహారార్థముగాఁగాని తల్లిబిడ్డలు బండిమీఁదఁ బోవుట యాచారము. ఈదేశమునందువలెగాకయింగ్లాండుదేశమునందు స్త్రీలును పురుషులవలెనే స్వతంత్రముగాఁ దమ మిత్రులవద్దకుఁబోయి సంభాషించివచ్చుచుఁ గొంతవఱకు యథేచ్ఛముగాసంచరింతురు. ఎంతగొప్పయింటిస్త్రీలును మనదేశమునం దిప్పుడు జరగుచున్నట్లుగా వీధిమొగమెఱుగకయంతఃపురములలోమూలమూసిపెట్టబడియుండరు. యూరపుఖండమునందువలెనేయున్నతదశయందుండిన పూర్వకాలమునం దీదేశమునందును సుందరులు తమభర్తలతోఁగలిసి సభలకువచ్చుచు రాణివాసములేక యథేష్టవిహారములు సలుపుచుండిరి. సీత రామునితోడఁగూడి సభలోనికివచ్చి బహిరంగముగాసింహాసనముమీఁదఁ గూరుచుండుచువచ్చుట, చంద్రమతి మొదలగుసతులు పతులతోఁగలిసి వేఁటలకుఁబోవుట, సత్యభామలోనగువారుపతులవెంట యుద్ధరంగముల కరుగుట మొదలయిన విషయములను పురాణాదులం దెల్లవారును జదివియు వినియు నుందురు. యూరపుఖండమునందలిస్త్రీ లన్యోన్యసాంగత్యము వలనను, పరస్పరసల్లాపములవలనను, బయలమంచిగాలిలోవిహరించుట వలనను మనయిప్పటి స్త్రీలకంటె నధిక ప్రజ్ఞావతులు గాను, అధిక

వాక్పాటిమగలవారుగాను, అధికారోగ్యవంతులుగాను, ఉందురు. అందు చేత వారిబిడ్డలు సహిత మధికారోగ్యవంతులయి చిరకాలజీవు లగు చున్నారు. విత్రదర్శనార్థమయి పోయినతల్లితో దిరిగివచ్చినతరువాత గొంతసేపు రాణిగారొంటిగాబుష్పవనమునందు విహరించుటయోయసు శ్వాకోహణముచేసి స్వారివెడలుటయో వాడుకగానుండెను. చిన్ననీళ్ళ బిందెను చేతబట్టుకొని పూలచెట్లనుదడుపుచు నుద్యానవనవిహారము చేయుటయందు జిన్నతనములో రాణిగారికధికాసక్తి. ఆమెయాకాల మునందు ధరించుకొను వస్త్రములు విలువగలవి కాకపోయినను శుచి యయి యారోగ్యమోగ్యము లయినవిగా నుండును; భుజించెడియాహా రమును సామాన్యమయి యారోగ్యప్రదమయినదిగా నుండును. రాణి రాత్రి తల్లి భోజనముచేయునప్పు డామెప్రక్కనే వేయడిన వేఱు బల్లమీద దానును భోజనము చేయుచుండును. సాయంకాలభోజన మైనతరువాత గొంతసేపు దాదితోనాడుకొనివచ్చి, తల్లితోనుమిత్రుల తోను జేరి సంభాషించుచు, ఆమెరాత్రి తొమ్మిదిగంటలుకాగానేతల్లి మంచముప్రక్కను వేయబడియుండు పాన్పునకు శయనింపబోవును. ఈప్రకారముగా నాచిన్నది తల్లివద్దనై ననుపాలకురాలునునుపాధ్యాయి యు నయిన బారనెస్ లెహూజక్ దొరసానివద్దనై నను సదా కాలము గడపు చుండును.

ఆమెకయిదుసంవత్సరములప్రాయమువచ్చినప్పుడు పార్లమెంటు సభవా రామె విద్యనిమిత్తమయిసంవత్సరమునకాఱువేలపౌనులనగా నఱువదివేలరూపాయి లిచ్చున ట్లేర్పఱిచిరి. ఆమె సూక్ష్మబుద్ధియు నభి రుచియుఁ గలదయి యల్పకాలములోనే యనేకవిద్యలు నేర్చుకొనెను. డాక్టరు జేవిస్ దొరగారామెకు తప్పక ప్రతిదినమునుమతబోధచేయుచు బైబిలును జదివించుచుండిరి. కొంతకాలములోనామెకులాటిన్ భాషలో మంచిపాండిత్యము కుదిరెను. ఇక్కడిదేశభాషలకు సంస్కృతమెట్టిదో

యక్కడిదేశభాషలకు లాటినట్టిదయి మాతృభాషగాఁ బరిగణింపఁబడు చుండును. గణితశాస్త్రము మిక్కిలి కఠినమయినను దానియం దామె మంచిసామర్థ్యము కలదయ్యెను; స్వదేశచరిత్రమును, ధర్మశాస్త్రము లను, స్వభాషాసాహిత్యగ్రంథములను బాగుగఁ జదివెను; సంగీతము నందును చిత్రలేఖనమునందునుధనుర్విద్యయందును ననమానకౌశలము గలదయ్యెను; కుట్టుపనిలోఁ బ్రవీణురాలయ్యెను; నాట్యవిద్యయందును నిపుణురా లయ్యెను. ఆమె యనేకపాఠ్యశాస్త్రముల నభ్యసించినను వానిలోనెల్ల వృక్షశాస్త్రమా మెకభిమానవిద్య. ఆమెకిటాలియాభాష లోను గ్రీకుభాషలోను గొంత ప్రవేశముకలదుగాని ఫ్రెంచిభాషలోను జర్మనీభాషలోనుమాత్రముధారాళముగామాటాడఁగ శక్తికలిగెను. ఆమె విద్యాభ్యాస మారంభించినయా ఱుసంవత్సరములలోనిన్ని విషయములు



పదియవ సంవత్సరమున విక్టోరియారాణి.

నేర్చుకొనెను. ఈమె ప్రతిదినమును జేసెను విద్యాభివృద్ధిని దినచర్య వ్రాసి బారనెస్ లెహిజ్ దొరసానిగారు నెలకొకపర్యాయము రాణి గారి మేనమామయగు లియోపాల్డుప్రభువుగారికిఁబంపుచుండిరి. లియో

పాల్డు ప్రభువుగారు తన మేనకోడలివిద్యాభివృద్ధినిగూర్చి తఱుచుగా
విమర్శించుచు నాలోచన చెప్పుచుండుటయే కాక స్వదేశమునందుఁదన
యున్నకొమారుఁడయిన యాల్బర్టుప్రభువుయొక్కవిద్యాబుద్ధులవిషయ
మునను నిరంతర శ్రద్ధవహించికృషిచేయుచుండెను. శాక్సికోబర్గ్రప్రభువు
యొక్కద్వితీయపుత్రుఁడయిన యీయాల్బర్టురాజకుమారుఁడు 1819వ
సంవత్సరము ఆగష్టునెల 26వ తేదిననఁగా రాణిగారు పుట్టిన మూఁడు
నెలలకు జననమొందెను. తన యున్నకొమారుఁడయినయాల్బర్టునుమేన
కోడలయిన విక్టోరియా రాజపుత్రియు రూపగుణవిద్యాదులచేతనొండొం
రులకుఁ దగినవారని భావించి యేలాగునైన వారిదాంపత్యము నొడఁ
గూర్పవలయునని లియోపాల్డుప్రభువు మొదటినుండియు నెదలోఁదలఁచి
యుండెను. ఈదాంపత్యమునకు రాణిగారి పెదతండ్రులుప్రతికూలురుగా
నుండినను భవగదనుగ్రహమువలన గడపటి లియోపాల్డుప్రభువు
యొక్కయభీష్టమే సిద్ధిపొందినది. ఈబాలరాజ్ఞివలెనే యామెభవిష్య
ద్భర్తయువిద్యలయందేగాక సుగుణజాలమునందును సంపన్నుఁడై యుం
డెను. ఎన్నివిద్యలలోఁ బాండిత్యము సంపాదించిననుపాండిత్యానుగుణ
మైన వర్తనములేకపోయినచోవిద్యసఫలముకాదు. సద్వర్తనముతోడఁ
గూడినదే నిజమయినవిద్య. వల్లనవేసి చదివిశాస్త్రపరీక్షలయందుఁగృ
తార్థుఁడయినను దానికిఁ దగినసద్వర్తనము లేకపోయినచోనట్టిపండిత
బ్రువుఁడు విద్వాంసనామమున కర్హుఁడు గాక కేవలవిద్యాభారవాహి
యగును. విద్యాగర్వమునుబరవంచనకౌశలమును మిథ్యావాదనమును
గూడఁగలవాఁడయినచోనట్టివాఁడు సాక్షరరాక్షసుఁడనఁజనును.విద్య
కుక్షిని బట్టినచోమనుని దేవసమానునిగాఁ జేయవలెనుగదా:

తండ్రియు తాతయు మరణము నొందినప్పుడజ్ఞానదశయగుట
చేత విక్టోరియారాజపుత్రి వారికయి దుఃఖపడుట యెఱుఁగదు.ఆమెకుఁ
గొంచెమజ్ఞానమువచ్చినతరువాత 1827వ సంవత్సరమునందు రెండవ

పెదతండ్రియైన యార్కు-ప్రభువు కాలముచేసినప్పుడు మొట్టమొదట దుఃఖ మాచిన్న దానిమనస్సున నాటుకొనెను. అప్పటి కామె కెనిమిదవ యేఁడు. రాజకుటుంబములోనెల్లనుబుద్ధులలో రెండవ పెదతండ్రియైన యీయార్కు-ప్రభువును స్త్రీలలో మూడవ పెదతల్లియుఁ దరువాత రాణియునైన యెడిలెయిడ్ పరిభ్వయు నిద్దఱునుమాత్రమాచిన్న దాని యందత్యంతప్రేమము గలవారయి యుండిరి. ఈచిన్న రాణి ప్రతిదిన మును తోఁటలోనికిఁబోయి పుష్పములుకోసి బంతిగాఁగట్టితీసికొనివచ్చి యీపెదతండ్రి కిచ్చుచుండును. నాఁటిదిన మాబాలిక తెచ్చి యిచ్చిన పూలబంతి యవసాన సమయమునం దాతనికెంతోసంతోషము కలిగిం చెను. పెదతండ్రి మరణమువలనఁ దానుసింహాసనమునకొక మెట్టుచేరువ యగుచున్నానన్నసంగతి యప్పుడాచిన్న దానికిఁ దెలియదు. ఇంగ్లాండు నకు రాణి గాఁదగిననూచన లున్నవని తెలిసినచోగర్వముకలుగునేమో యని తల్లి మొదలయినవా రాచిన్న దాని కెంతమాత్రమును దెలియ నీయక దాఁచిరి. ఎడిలెయిడ్ రాణియుఁదనపుత్రిక లిద్దఱును శైశవము ననే మృతినొందినప్పుడు తనబిడ్డలమీఁదిప్రేమమునంతను దనమఱది కూఁతురయినవిక్టోరియా రాజపుత్రిమీఁదికి మరలించెను. రాణికిఁ దగిన యటువంటిసత్స్వభావముకలదికాకయుండినపక్షమున ఎడిలెయిడ్ ప్రభ్వి రాజ్యమునకు రాఁదగినతనబిడ్డలు పోయి రాజ్యముపరులపాలుకాఁదగిన గతి పట్టినప్పుడు మఱఁదికొమారితయం దామెయసూయచూపియుం డును. ఆయిల్లా లట్టియసూయ చూపకపోవుటయేకాక తనరెండవకూఁ తురు కాలముచేసినప్పుడు "నాబిడ్డలుమృతులయిరి;నీబిడ్డబ్రతికియున్నది. మనయిద్దఱికి నదియేబిడ్డ" అని తోడికోడలి కుత్తరము వ్రాసెను. ఈరెండుమూడు చిన్నవాక్యములే యామెయోగ్యతను బూర్ణముగాఁ దెలుపుచున్నవి. తన భర్తనాలవ విల్లియమనుపేర రాజ్యమునకువచ్చి తాను రాణియైనతరువాత 1831వ సంవత్సరమున రాజప్రస్థానోత్స

వమునగరిముండఅనుండి పోవుచుండినప్పు డెడిలెయిడ్ రాజ్ఞి తనమఱఁది కోమారితనుముండుంచుకొనిగవాక్షములోనుండిచూచుచుండెను. అప్పు డాయుత్సవముతోఁ బోవుప్రజలు రాణినిజూచి యభినందింపసాఁగఁగా నామె తనచూటను మఱచి తనవద్దనున్నచిన్నరాణినిబయికెత్తి గవాక్షములో నెక్కించి సంతోషభరితులయి యున్నప్రజలకుఁ జూపెను. ఈప్రకారముగానే యనేకపర్యాయము లెడిలెయిడ్ రాజ్ఞి యా చిన్న దానియెడలఁ దనయుదారభావమును బుత్రికావాత్సల్యమును జూపుచు వచ్చెను.

1830 వ సంవత్సరమునందు నాలవ విల్లియమ్ రాజయినతరు వాత నాతఁడు వృద్ధుఁడగుటచేత సంతానహీనుఁడయి మృతినొందుట సంభవించినపక్షమున రాజ్యభారమును వహించుటకు విక్టోరియారాజ పుత్రికి యుక్తవయస్సువచ్చువఱకును బ్రతినిధి నేర్పఱచుటకయి పార్ల మెంటు మహాసభలో నిర్ధారణీయశాసన మొకటి తేఁబడెను. అట్టిసమ యమునందు స్వస్థితిని ముదుగా నాచిన్నరాణికిఁగొంత తెలుపుటయుచి తమని తలి మొదలయినవారు తలఁచిరి. ఆచిన్నదాని కప్పటికిఁ బండ్రెండు వత్సరములే వచ్చినది. ఆమెకీవిషయమును దెలిపినక్రమమునుగూర్చి రెండు కథలు చెప్పఁబడుచున్నవి. అందొకటి యంతగా విశ్వాసార్హమయినది కానందున నిశ్చయముగా సత్యమని తెలిసిన దానిని మాత్రమే యిం దుదాహరించు చున్నాను.

తల్లితో నాలోచించి యామె యనుమతిమీఁద నుపాధ్యాయి యైన బారనెస్ లెహెర్జ దొరసాని రాజకుటుంబమువొక్క యప్పటి వంశవృక్షము నొకకాగితముమీఁద వ్రాసి దానిని రాజపుత్రిచదివెడు చరిత్రగంథములోఁబెట్టెను. ఆచిన్నది వాడుకప్రకారముగాఁ చదువు కొనుట కాపుస్తకమును దెఱచియందున్న కాగితమునుజూచిచదువుకొని "యిది నేనీవఱ కెన్నఁడును జూచియుండలేదే!" అనిపలికెను. "రాజ



పంద్రండేండ్లప్రాయమున విక్టోరియా గాజ్ఞి.

పుత్రీ! ఇదినీవీవఱకుఁ జూచుట యావశ్యకమని తలఁపఁబడలేదు.'' అని లెహిజ్ఞ దొరసానియు త్తరముచెప్పెను.''నేననుకొన్నదానికంటెసింహాసనమునకునేనుసమీపస్థురాలనయినట్టుదీనివలనఁగనఁబడుచున్నది''అని యూచిన్నదనెను.''అమ్మా!అవును. అట్లేయున్నావు''అనియుపాధ్యాయి పలికెను. అంతట రాజకుమారికకొంతసేపాలోచించి''చిన్నవారనేకులు గర్వపడవచ్చునుగాని వారుకష్టము నెఱుగరు. ఇందు వైభవముసే షముగా నుండునుగాని యుత్తరవాదిత్వభార మంతకంటె నధికముగా నుండును'' అని పలుకుచు కుడిచేయిమొక్కచూపుమ్రేలినిపయికెత్తి

'నేను మంచిదానినుగా నుండెదను. లాటిన్ భాషను సహితము చదువు మని నీవుననన్నంతప్రోత్సాహ మేలచేయుచుంటివో యిప్పుడు గ్రహించి నాను.''అనియామెచేతిలోఁజేయివైచి''నేనుమంచిదానినుగానుండెద'' నని మరలఁబలికెను.'నీవెదతల్లియెడిలెయిడ్ రాణి యింకనువయసుచెల్లి నదికాదు. ఆమెకు సంతానముకలుగవచ్చును. అప్పుడు విల్లియమ్‌రాజు గారిబిడ్డలయినందున జనకునియనంతరమున రాజ్యమునకు వారువత్తురు గాని నీవురావు', అనిలెహిజన్‌దొంసాని చెప్పెను. విక్టోరియారాజ పుత్రి వెంటనే''అట్లయినపక్షమున నేనెప్పుడును జింతనొందను. నాపెద్ద తల్లి యెడిలెయిడ్ రాణికినాయందుఁగలప్రేమనుబట్టి యామెకుబిడ్డలన్న నెంతయిష్టమో నేనెఱుఁగుదును.'' అనియుత్తరముచెప్పెను. ఈవిష యములను స్మరణకుఁ దెచ్చుచు బారలెస్ లెహిజన్‌దొరసానియేరాణి గారికి 1867 వ సంవత్సరాంతమున ప్రాసియుండుటచేతను, రాణిగారే యాయుత్తరమును బహిరంగపఱిచి యుండుటచేతను, ఈకథ వాస్తవ మైనదనుటకు లేశమాత్రమునుసందేహము లేదు. తరువాతఁగొన్నిమాస ములకు నిర్ధారణీయశాసనము స్థిరపడి శాసనమైనపిమ్మట పార్లమెంటు సభవారు విక్టోరియా రాచకొమారితయొక్కవిద్యనిమిత్తమును పోషణ ము నిమిత్తమును గౌరవనిమిత్తమును సంవత్సరమునకు మఱి పది వేలపౌను లిచ్చునట్లేర్పాటుచేసిరి.

1832 వ సంవత్సరమునందు కెంటు ప్రభ్వీగారు తన కొమారి తకు దేశమునందలిముఖ్యవాణిజ్యస్థానములనుకర్మనిలయములను ప్రసిద్ధ స్థలములను జూపుట యుక్తమనిభావించి కొమార్తెను వెంటఁబెట్టుకొని యింగ్లాండు దేశములోను వేల్సు దేశములోను యాత్రచేసెను. ప్రజలు వారుపోయినస్థలములలో నెల్లనువారినెదుర్కొనియుత్సవములుచేసి యభి నందనపత్రికలను జదివి తమ యానందమును వెల్లడిపఱచిరి. 1833 వ సంవత్సరమునందుతల్లియుకూఁతురునువైటుద్వీపమునకుఁబోయియందు

గొంతకాలముండిరి. అక్కడనున్న కాలములో నోడనెక్కి తూర్పుతీర మును జూచిమరలవైటుద్వీపమునకుఁబోవుచున్నప్పుడు రాణిగారికింకొక గండముతప్పెను. ఓడపోవుచుండఁగాగాలిచేత తెరచాపకొయ్యయొరిగి పెళపెళలాడఁ జొచ్చెను. కర్ణధారుఁడయిన సాండర్సుదొరయదికనిపెట్టి మెఱుముమెఱసినట్లు మనోవేగమునఁ బైకురికి రాణిగారినెత్తుకొని సురక్షితమయిన స్థానమునకుఁ జేర్చెను. అయుత్తర క్షణముననేకొయ్యపెళ్లున విఱిగి యంతకుముందు రాణికూరుచుండినచోటనే సరిగా పడెను. కర్ణధారుఁడట్లామె నాస్థలమునుండితప్పించుటలోక్షణకాలము జాగుచేసి యుండినయెడల నారాజపుత్రి నలిగిపోయియుండును. ఆసమయమునం దాచిన్నది శాంతతతోనేయుండెనుగానితనకు సంభవింపనుండిన యుపద్రవము స్పష్టపడినతరువాత బాయున నేడ్చి తన ప్రాణసంరక్షకుఁడయిన యాకర్ణధారునికిఁ గృతజ్ఞతాభిసూచకవందనము లర్పించెను. ఆమెరాజ్యమునకు వచ్చినతరువాతనాకర్ణధారునికి గొప్పయుద్యోగమునిచ్చుటయే కాక, వానిని దనయాస్థానమునకు బిలిపించియాదరించి వానిమరణానంతరమున వానిభార్యకును బిడ్డలకును జీవనాధారమునేర్పఱిచెను.

1836 వ సంవత్సరము మెయినెలలో రాణిగారి పెద్ద మేనమామయగు కోబర్గుప్రభువును, ఆయనపుత్రులయిన యెర్నెస్టు ప్రభువును ఆల్బర్టుప్రభువును వచ్చి కెన్సింగ్టన్ నగరములో కెంటుప్రభ్వియొద్ద నాలుగువారములవఱకునుండిరి. రాణిగారి భవిష్యద్భర్తయైనయాల్బర్టు రాజపుత్రునకును విక్టోరియా రాజపుత్రికిని సిదియే ప్రథమదర్శనము. రాజబంధువు లిచ్చటఁ గొంతకాలముండి రాజుచేతనాతిథేయసత్కారములు నంది యింగ్లండుదేశములోని దర్శనీయములైన ముఖ్యస్థలముల నెల్లఁజూచిస్వదేశమునకుఁబోయిరి. వీరిక్కడనున్నకాలములోనేమనభవిద్యాద్రాజ్ఞికిని తద్భవిష్యద్భర్తకును మనస్సులలోనొండొరులమీఁదనను రాగలతాబీజమంకురించి చిగురుపెట్టనారంభించెను. ఇదివఱనువిద్యా

వయోరూపగుణములచేత నొండొరులకుఁ దగియుండిరి. విక్టోరియారాజ పుత్రి సౌందర్యరాశి కాకపోయిననుజక్కనివారిలోఁబరిగణింపఁబడదగి విశాలములైన కాటుకకన్నులతోను నవ్వుమొగముతోను నేత్రానంద కరముగానుండెనని యాకాలమునందామెను జూచినవారందఱును జెప్పు చున్నారు. ఆమె కొంత పొట్టిదయినందునఁ బెద్ద పెరిగినతరువాతసహిత మయిదడుగులరెండంగుళములపొడవే యుండెను.

1837 వ సంవత్సరము మెయినెల 24 వ తేదీతో నామెకుఁ బదునెనిమిదేండ్లునిండియు క్రవయస్సువచ్చెను. ఈపుట్టినదినమునగొప్ప పండుగ జరిగెను. నాఁడు లండన్ నగరమునందలిసమస్తకార్యస్థానము లును పార్లమెంటుసభయు మూయఁబడి యందఱికిని సెలవియ్యబడెను. దొరతనమువారి వ్యయముతోగొప్పవిందు చేయఁబడెను. ఈపండొమ్మిది దవ జన్మదినోత్సవమున మనభవిష్యద్రాజ్ఞికిఁ బంపఁబడిన కానుకలకు లెక్కలేదు. రాణిగారి పెదతండ్రియు నింగ్లండురాజునయిన నాలవవిల్లి యముగారు తనతమ్మునితనయ కాదినమున రెండువేలరూపాయలువెల చేయు సంగీతపేటికను(పియానాను)బహుమానముగాఁ బంపిరి.

రెండవ ప్రకరణము

సంసారదశ.

1837 వ సంవత్సరము మెయి నెల24 వ తేదీతో పదునెనిమిది సంవత్సరములు నిండినంమన, విక్టోరియా రాణిగారికి బాల్యదశపోయి ప్రాజ్ఞతవచ్చి యా దేశశాసనానుసారముగా వ్యవహారయోగ్యత కలిగె నని యింతకుముందే చెప్పఁబడెను. ఇట్లామెకు వ్యవహారార్హతకలిగిన నెలదినములలోపలనె 1837 వ సంనత్సరము జూన్ నెల 20 వ తేదీని రాణిగారి పెదతండ్రియు రాజ్యపాలకుఁడునయిననాలవవిల్లియమ్‌లో కాం తరగతుఁడగుట సంభవించెను. అందుచేతఁ బదునెనిమిదిసంవత్సరముల పిన్నవయసుననే రాణిగారు రాజ్యభారమునువహింపవలసినవారయిరి. ఆమె రాజ్యభార నిర్వహణవిషయము నింకొక ప్రకరణమునకుఁ విడిచి పెట్టి ముందుగా సంసారభార నిర్వహణమును గూర్చియిప్పుడు ప్రస్తావిం తము. రాణిగారి పెద్దమేనమామకుమారుఁడును భవిష్యద్భర్తయునైన యాల్బర్టుప్రభువు 1836 వ సంవత్సరమునందింగ్లండునకు వచ్చినకథయుఁ గొంత చెప్పఁబడెను. అప్పుడామేనత్తమేనమామబిడ్డలహృదయముల లో ననురాగలతాబీజ మంకురించి తల చూపిననుజక్కఁగాఁ బల్లవించి కొనలుసాగలేదు. ఇట్లుండఁగా విక్టోరియారాజపుత్రి సింహాసనమెక్కఁ గానే యామె నభినందించుచు నామె యనుఁగుమఱఁదియైనయాల్బర్టు ప్రభువు స్వదేశమునందుండి యిట్లువ్రాసియున్నాఁడు—

"ఓప్రియురాలా! నీజీవనదశయందిప్పుడుసంభవించిన మహో
న్నతస్థితికిహృదయపూర్వకముగానభినందించుచుఁ గొన్నిపంక్తులు వ్రా
యవలసియున్నది. యూరపుఖండములోనెల్ల బలిష్ఠమైన దేశమునకురాణి
వయినందున, లక్షలకొలఁదిజనులయొక్కసుఖమిప్పుడునీచేతిలోనున్నది.
ఈదుష్కరమైనయుత్తమ కార్యనిర్వహణమునఁదీశ్వరుఁడునీకుసహాయుఁ
డయి తనబలమును ప్రసాదించును గాక! నీ పరిపాలనము దీర్ఘమై
సుఖప్రదమయి కీర్తికరమయినది కావలెననియు, నీ ప్రయత్నములునీ
ప్రజలయొక్క కృతజ్ఞతానురాగరూప ప్రతిఫలమునుబొందునవికావలె
ననియు, అభిలషించుచున్నాను. అప్పుడప్పు డిక్కడ బానునగరమునం
దున్న నీమేనమామకుమారుఁనును దలఁచుకొను చుండవలెననియు వారి
యందింతవఱకును జూపుచుండినప్రేమమునే యిఁక ముందును జూపు
చుండవలెననియునేను ప్రార్థింపవచ్చునా? మాహృదయము లెప్పుడును
నీమీఁదనే యుండుననిదృఢముగానమ్ముము. అధికముగాప్రాసి నీకాల
మును వ్యర్థపుచ్చెడియవివేకమును బూనను. నీవిశ్వాసపాత్రుఁడయిన
విధేయ సేవకునిగా నన్నెల్లప్పుడును బరిగణింపుము.—అల్బర్టు"

ఈయిద్దఱకునుదాంపత్యము సంఘటింపఁజేయవలెననిమొదటి
నుండియు రాణిగారి చిన్ననేనమామయైన లియోపాల్డుప్రభువు కృషి
చేయుచుండెను. ఈమేనమామయందు రాణిగారికిని బిత్రృప్రేమమును
గౌరవమును గలిగియుండెను. ఇతఁడుమాత్రమేగాక యీవివాహవిష
యమున బారన్‌స్టాక్‌మా రనునతఁడును సంధానకర్తయైయుండెను.
ఇతఁడు లియోపాల్డుప్రభువునకుఁ బరమమిత్రుఁ డయి రాణిగారిమాత
యగు కెంటుప్రభ్వికి భ్రాతృసమానుఁడయి మంత్రివలెనామెకు సమస్త
వ్యవహారములలోను హితోపదేష్టయై యుండెను. అతనియాలోచనను
గొనక కెంటుప్రభ్వి యే ముఖ్యవిషయమునను స్వతంత్రించి పనిచేయ
కుండెను. రాజ్యాభిషిక్తురాలయిన పిమ్మటఁ దనమేనకోడలికిలియోపాల్డు

ప్రభువు వివాహవిషయమును సూచించుచు ప్రాసినప్పుడెల్ల నామెతన కిరువదియైదేండ్లు వచ్చువఱకును వివాహమాడనిచ్చ లేనట్లుసూచించు చుఁ బ్రత్యుత్తరము ప్రాయుచువచ్చెను.

ఇట్లుత్తరప్రత్యుత్తరములు జరుగుచుండినకాలములో1839 వ సంవత్సరము అక్టోబరునెల 10 న తేదిని తనయన్నతోడఁ గూడియా ల్బర్టుప్రభువు మరలనిగ్లండునకువచ్చెను. ఈసారియతఁడు తొంటికన్నను బహుగుణము లధికసౌందర్యశాలిగాఁ గనఁబడుచుండెను. మొదటిసారి యతఁ డిక్కడకు వచ్చినప్పుడుపదునేడుసంవత్సరములప్రాయమువాఁడే యయినందున నాతని కప్పటికి సమస్తావయవములును సంపూర్ణదశకు రాలేదు. ఇప్పుడాతనికిరువదయేండ్లుదాఁటిసమస్తావయవపరిపూర్తిగలిగి లావణ్యాతిశయము మించి యుండుటచే నవయౌవనవిరాజితుఁ డయి యున్న యారాజపుత్రుఁడు సుందరులకు నేత్రపర్వముగా నుండి హృద యాకర్షకుఁడగుచుండెను. సౌందర్యమునకువన్నె దెచ్చెడు గుణసంపదయు నాతని కమూల్యాలంకారముగా నుండెను. అతఁడుచిన్ననాఁటనుండియు నిష్కళంకమయిన పరిశుద్ధవర్తనముగలవాఁడు. రూపగుణసంపదలకు రెంటికిని మెఱుఁగిడుచు నాగరికముద్రతలచూపియాతనిసరసవాక్పా ఢిమయుసమ్మోహజనకముగానుండెను. అట్టిరసికాగ్రగణ్యునితోలెక్క నాలుగుదినములుసహవాసము చేయునప్పటికి రాణియంతటిదానిమనసు కరఁగి యామె తానావఱకుఁ జేసికొన్న నిశ్చయమును గిశ్చయమును మఱచి యాతనిని వరించెదనని మనసుబయలఁబెట్టెను. తనకిరువదియై దేండ్లు వచ్చువఱకును వివాహమును నిలుపుట కంతకుమున్ను చెప్పిన యుక్తులన్నియు నాతని ముఖదర్శనమబ్బినయుత్తరక్షణముననే పూర్వ పక్షములయ్యెను. హృదయములో నాలుగేండ్లక్రిందటనంకురించి శీఘ్ర ముగా కొనలు సాగ కున్నయనురాగలత యాతనిముఖచంద్రకాంతి ప్రసారమువలననొక్కసారిగాననలెత్తిబయలుప్రాఁకి ఫలించెను.అందు



రాణిగారిభర్తయగు నాల్బర్టుప్రభువుయొక్క పెండ్లినాటిరూపము.

చేత నానెల పదవతేదీని సందిగ్ధహృదయుఁడయియింగ్లండునందడుగిడిన రాజకుమారుఁడుపదునేనవతేదినాఁటికి తద్దేశమేలుచుండిన మహారాజ్ఞికి ప్రధానము చేయఁబడిన భర్తయయ్యెను. ఆదేశమునందు సాధారణముగా వరుఁడుముందుగాఁదనకోరికను వధువుతోఁ దెలుపుట యాచా

రము. శ్రీవిక్టోరియా రాజ్ఞివిషయములోనీక్రమము తాఅమాఅయివధువే
ప్రథమమున దన యభిమతమునువరునకుదెలుపుటసంభవించెను. వీరి
దాంపత్యమునకుబంధుబృందమెల్లనామోదించెను. తానాతనినివివాహ
మాడెదనని వాగ్దానముచేసిన దినముననే యాశుభవార్తను విక్టోరియా
రాణిగారు తనయాప్తమిత్రుడయిన స్టాక్మారుగారికిని ప్రియమాతులు
డయిన లియోపాల్డురాజుగారికిని దెలుపుచు లేఖలను వ్రాసెను. శ్రీ
విక్టోరియారాజపుత్రియింగ్లండునకు రాణియగుటకుముందే లియోపాల్డు
ప్రభువు బెల్జియము దేశమునకు రాజయ్యెను. ఈయిరువురకును వ్రాసిన
లేఖలలోని కొన్ని వాక్యములను విన్నచో రాణిగారికి తనమేనమామ
కొమారునిమీద గలిగినగాఢానురాగము తేటపడకపోదు. ఆమె స్టా
క్మారుగారిపేర వ్రాసినలేఖలో "ఆల్బర్టు సంపూర్ణముగా నాహృదయ
మును దనవశము చేసికొన్నాడు. మాయుభయులమధ్యను సర్వమును
నేటియుదయమున నిర్ధారణమైనది. అతడునన్నత్యంతసుఖురాలినిగా
జేయునని నాకు దృఢవిశ్వాసము కలిగియున్నది.....
.....నేనును నాతని సంతసుఖునిగా జేసితినని నిశ్చయముగాజెప్ప
గలుగుదునుగాక! నాశక్తివంచనలేక నేను ప్రయత్నించెదను." అను
వాక్యములు కనబడుచున్నవి. లియోపాల్డుప్రభువుగారిపేర వ్రాసిన
లేఖలోను "నేను మనస్సు నిశ్చయముచేసికొన్నాను. నేనునాయీప్సిత
మును నాటియుదయకాలము నాల్బర్టునకు జెప్పివేసినాను. నాహృద
యమును దెలిసికొన్నతరుదాత నతడుచూపిన యవ్యాజాదరమునన్ను
బరమానందభరితురాలినిగా జేసినది. అతడు సుగుణప్రపూర్ణుడుగా
గనబడుచున్నాడు. మహాసుఖవంతురాల నయ్యెడు భాగ్యము నాకు
ముందు పట్టునని తలచెదను. అతనియెడలనాకుగల యనురాగమును
మాటలతోడ దెలుపుటకు శక్యముకాదు. నానిమిత్తమతడు పొందిన
కష్టములు తోచకుండునట్లు చేయుటకయి నాచేతనైనవఱకు సర్వవిధ

ములఁ బ్రయత్నము చేసెదను.....
కడచిన కొన్నిదినములును నాకు స్వప్నావస్థలోనివివఁ నున్నవి. నా
మనస్సు నావశములో లేనందుననాకిప్పుడేమిప్రాయుటకును తోఁచకు
న్నది.అయిననునేననిర్వాచ్యసంతోషరసమగ్నురాలనయియున్నాను''
అని యనురాగద్యోతకము లయినయిట్టివాక్యములు కనఁబడుచున్నవి.
అల్బర్టుప్రభువు తనహితుఁడయినస్టాక్మారునకు ప్రాసినలేఖలో ''విక్టో
రియా యుత్తమసతీమణి యయి నాయెడలనత్యంతానుగ్రహముచూపి
యున్నది. ఆమెయనురాగమునకునేనాస్పదుఁడనన్నమేలివార్తనుచిత్త
సంభ్రమముచేత నేను పలుమాఱు నమ్మఁజాలకున్నాను.....
నేనిప్పుడువిశేషముగాప్రాయలేను. ఈనిమిషమునసాస్వాంతముసంభ్ర
మాక్రాంత మయియున్నది.'' అని సంతృప్తముగాఁదన ధన్యతనుదెలిపి
యున్నాఁడు. ఇట్టి యనురాగ విశేషముగల వధూవరులు వివాహదిన
నిమిత్తమై యెంతకాలమువిలంబాసహిష్ణులయి వేచియుందురో చెప్పఁట
కన్న నూహించుకొనుటసులభము. వివాహమునకుముందుపార్లమెంటు
సభవారికిఁ దెలుపవలెను. ఆమహాసభ జనవరినెలలోఁగానిసమావేశము
కాదు. అనాయికానాయకుల కీకోపల దిన మొకయుగముగా తోఁచి
యుండవలెను. ఆమహాసభ కూడులోపల రాణిగారు 1839 వ సంవ
త్సరము నవంబరునెల 23 వ తేదిని తనయభిమతమును బ్రకటించుట
కయి మంత్రుల సభకూర్చెను. రాష్ట్రములోనెల్లప్రముఖులుగానుండు
మంత్రివరులముందఆమహాసభలోనిలిచియిరువదివత్సరములప్రాయము
గల యువతి తనవివాహవిషయమున ముచ్చటించుట కెంతోసంకోచ
పడియుండవలెను. అయినను సభవారి కది వెల్లడింపక తీఱదు. ఆమె
యేమిచెప్పునో వినవలెనని యప్పుడెనుబదినుఁది సభికపురుషులచ్చటఁ
జేరిరి. అంతట నామె తన మనోనాయకునిప్రతిబింబము గల పతకము
ధరించుకొని తలుపుతీసికొని మెల్లగా నడిచివచ్చిసభాభవనముచొచ్చి

తాను వ్రాసికొనివచ్చిన కాగితమునుచేతులువడఁకఁదలవంచుకొని విస్ప
ష్టమయిన మృదుమధురకంఠస్వరముతోఁ జదివి మరల లోపలికి పోఁ
బోవుచుండెను. అప్పుడొకప్రభువు ముందుకువచ్చి యాపత్రికను బ్రక
టించుటకు సెలవువేఁడఁగా వినమ్రయయి కాగితమునాతనిచేతిలోఁబెట్టి
యంగీకారసూచకముగా తలయూఁచి లోపలికిఁ బోయెను. ఈవిషయ
మునుగూర్చి తనదినచర్యపుస్తకములో రాణిగారి రిట్లు వ్రాసికొనిరి—
"సరిగా రెండుగంటలకు నేను సభలో ప్రవేశించితి అప్పటికిసభనిండి
యుండెను. అక్కడ నెవ్వరెవ్వరుండిరోనాకుఁదెలియలేదు.....తరు
వాత నాచిన్నప్రకటనను జదివితిని. అప్పుడుచేతులు వడకఁజొచ్చెను
గాని నేనొక్కమాట యైన తప్పుగాఁ జదువలేదు. అది ముగిసినప్పుడు
నేను ధన్యురాలనైనట్లు సంతోషించితిని....అంతట నేను సభవిడిచి
యావలఁబడితిని. ఇదియంతయు రెండుమూడునిమిషములలోపలనె పరి
సమాప్తినొందినది....నాపతకములోఁ జిత్రింప బడియున్న నాప్రియుని
విగ్రహమే సభలో నాకైర్యమును గలిగించినట్లు తోఁచుచున్నది."

అటుతరువాత 1840వ సంవత్సరము ఫిబ్రవరినెల 10వ తేదిని
వారివివాహము జరిగెను. వివాహమునకుపూర్వమునందాల్బర్టుప్రభువు
తా నింగ్లాండు దేశపు కాపుగా నగుట కొప్పుకొని, రాణిగారియధికార
మునకు లోఁబడినప్రజలలోఁ దాను నొకఁడయిప్రభుభక్తికలవాఁడయి
యుండునట్లు ప్రమాణము చేసెను. వివాహదినమునఁ బ్రాతఃకాలము
ననే వధూవరులు క్రైస్తవాలయమునకుఁ బోయిరి. వివాహమహో
త్సవమును జూచుటకయి వేలకొలఁది జనులక్కడఁ జేరిరి. పాణిగ్రహణ
సమయమునందు "సమస్తవిషయములలోనునీకులోబడి నడుచుకొనెద"
నని వరునిగూర్చి వధువుచేతఁ జెప్పించువిషయమయి మతాచార్యులలో
ధర్మసందేహ మొకటికలిగెను. వధువు దేశపరిపాలకురాలైనరాణివరుఁడు
రాణికాజ్ఞావిధేయుఁడుకావలసినప్రకృతివర్గములోనివాఁడు. ప్రభువుతన



రాణిగారియొక్క వివాహమునాటి రూపము.

ప్రజలలోనొకరికిలోబడుదుననుటపొసగనేరదు. ఈవిషయముననొకింత గుజగుజలు పోయినపిమ్మటప్రధానాచార్యుడు రాణిగారినిజేరి వివాహ కాండములోని "విధేయురాలనయ్యెద" నన్న వాక్యమును విడిచిపెట్ట వలెనని దేవిగారియభీష్టమా యని యడిగెనట! ఆప్రశ్నకామె "ఏవా

క్యమును విడిచిపెట్టనక్కఱలేదు. ఇతరస్త్రీలకువలెనే సమస్తవివాహ విధులును నడవవలెననియే నాయభీష్టము. రాజ్ఞీత్వముచేతఁగాకపోయి నప్పటికిని భార్యాత్వముచేత నేను సమస్తగృహిణీధర్మములకును బద్ధురాలనయి భృత్యురాలనయి వర్తించెదను." అని యుత్తరము చెప్పెనఁట! అప్పుడు రాణిగారి పినతండ్రులలో నొకరగు సక్సెనీకు ప్రభువుగారామెను కన్యాదానముచేసిరి. అసమయమునందుజయజయధ్వనులతో "ఈశ్వరుఁ డీవధూవరుల సుఖములను జేయునుగాక!" అన్నయాశీర్వాద నినాదములు మిన్నంటెను. అంతటఁ బ్రధానాచార్యుఁడు లేచి "ఓవిక్టోరియా! ఆల్బర్టును వివాహితభర్తను గాఁ జేకొని, భగవదాజ్ఞారూపమయిన పవిత్ర వివాహబంధానుసారముగాఁగలిసివర్తించెదవా? నీవీత్రినికిలోఁబడి, సేవించుచు, ప్రేమించుచు, గౌరవించుచు, ఆరోగ్యదశలోను వ్యాధిదశలోనుగూడ ననుసరించి, మీరిరువురునుజీవించి యున్నంతవఱకితరము సర్వము విడిచి నిన్నీతనికర్పించుకొనెదవా?"అనిప్రశ్నవేసెను. "తప్పక వర్తించెదను. ఆత్మార్పణముచేసెదను." అనియామె వివాహభవనమునందున్న వారికండఱికినివినఁబడునట్లుగాశ్రావ్యమయినమృదుస్వరముతో స్పష్టముగా నుత్తరము చెప్పి, తలయెత్తి భర్తమొగమువంక దృష్టినిగిడించెను.ఆచూపామెవాక్యములు హృదయాంతరాళమునుండి వచ్చినవిగాని నాలుకచివరనుండివచ్చినవికావనియెల్లవారికినిసమ్మకము కలిగించెను. అసమయమునం దామె కిరీటమును ధరింపక రత్నహారమును స్వర్ణాభరణములునుదాల్చిస్వర్ణాంబరముతోమేలిముసుఁగువేసికొనియుండెను. ఆమెయప్పుడుధరించుకొనియున్న వస్త్రాలంకారాదులమూల్యములయినవని వేఱుగఁజెప్పనక్కఱలేదు.ఆమెధరించినయొక్కమొహమలుబట్టకువేసినసరిగవెలయేవేయిపౌనులనగా10వేలరూపాయలకంటెహెచ్చుగానుండెను. పెండ్లితంతంతయు యథావిధిగా నడిచినతరువాత వధూవరులు వివాహవేదికను విడిచివచ్చిబంధువులకునుపెద్ద

లకును నమస్కరించి వారిదీవనలను గైకొనిరి. వధూవరులుశకటారో
హణమునకుఁ బోవునప్పు డారాజదంపతులనుజూచుటకయివచ్చినప్రజ
తో నిరువది రెండుమైళ్ళ పొడుగునను వీధులునిండి క్రిక్కిరిసిపోయెను.

ఆ నెల 28 వ తేదీని రాణిగారిమామగారు కుమారు నక్కడ
విడిచిస్వదేశమునకుఁబోయెను. జనకునినెడఁబాయునప్పుడాల్బిడ్డకన్నుల
నీరు పెట్టుకొని యెంతో దుఃఖపడెను. నాఁటిదినచర్యయందు రాణిగా
రిట్లుప్రవాసికొనిరి. "నీవెప్పుడునుతండ్రినెడఁగియుండనందున, నాకుఁగల
పితృవియోగదుఃఖమును నీవు విసికోఁజాలవనియాల్బట్టినాతోనన్నను.
ఆతనిబాల్యదశ యత్యంతసంతోషకరముగాఁ గడచెను. 'నాకుప్రేమా
స్పదు లయినవారిలో నా చిన్ననాఁటియాప్తబంధువులలోనెల్ల నొక్క
యెర్నెస్టుమాత్ర మిప్పుడిక్కడ నున్నాఁడు; నీయప్పటిప్రేమనే యెల్ల
కాలమును నీవునామీఁదఁజూపుచుందువేని, నేనప్పుడు వారినందఱిని
మఱువఁగలుగుదును' అనియుఁ బలికెను. ఈనివిషయందు నాప్రియ
తముఁడైన పురుషరత్నమునుగూర్చి నాకెంతో జాలికలుఁగుచున్నది.
నానిమిత్తము తండ్రిని, సోదరుని, మిత్రులను, దేశమును,సమస్తమును
విడిచిపెట్టెను. ఈశ్వరుఁడు నన్ను ధన్యురాలినిగాఁ జేయునుగాక! ఈ
ప్రియతముఁడైనపుణ్యశ్లోకుని సుఖునిగాను సంతుష్టునిగాను జేయుటచే
నన్ను ధన్యతమురాలినిజేయునుగాక! ఈతని సుఖునిగాఁ జేయుటకయి
నాశక్తిలోఁ గలదంతయుఁ జేసెదను."

ఈవాక్యములు యథార్థములగునట్లుగా నీపతివ్రతామణి తన
సౌఖ్యలోపమునకై నను సహించి యావజ్జీవమును భర్తృసౌఖ్యమును
బెంపొందించుటకయి సర్వవిధములఁ బాటుపడెను. తనరాష్ట్రములో
నెల్ల రాణియైనతనకుఁ దరువాత తనభర్తకేయెక్కువగౌరవముకలుగు
నట్లామె యేర్పాటుచేసెను. ఈదంపతులకుఁ గలయన్యోన్యాను రాగము
నిర్వ్యాజ మయినది. లోకములో సామాన్యముగా దంపతులకుఁ

గల యనురాగము మొదటనున్నంత తరువాత నుండదు. ఈరాజదంపతుల కట్లుగాక యేండ్లుగడచినకొలఁదిని వారివయస్సుతో ననురాగమును దినదినాభివృద్ధినొందెను. భార్యాభర్తృసంబంధమన్న నిట్లుగదాయుండవలెను. దేహములు వేఱయినను మనస్సు లొక్కటిగాఁగలిసియిట్లున్నప్పుడే భార్యకర్ధాంగియన్ననామము సార్థక మగును. చిరకాలము కాపురముచేసి సంతానముగాంచిన తరువాత నొక్కసారి భర్త తన్నువిడిచి కొన్నిదినములు ప్రవాసముచేయఁదటస్థించినప్పుడు రాణిగారొకరికిట్లువ్రాసిరి—"నాకిది యెంతమనోవేదనకలిగించినదో, అతఁడు నన్నెడఁబాసియున్నప్పుడు నేనెంతనిరాశ్రయతాదశను బొందియుందునో. అతఁడు వచ్చి మరల నాకంటఁబడువఱకును గడియ లెట్లు లెక్కపెట్టుకొనుచుందునో నీవూహింపఁజాలవు. అతఁడుదూరముగానున్నప్పుడింతమంది బిడ్డలును బిడ్డలుగా తోఁచరు;గృహమువెలిక్కియుకుటుంబమువెలిక్కియు ప్రాణము వెడలియున్నట్లు కనఁబడును."

ఆదంపతు లెప్పుడునుగలిసి యిద్దఱును బండివీఁధఁ బోవుచుందురు; ఇద్దఱును విహారార్థము నడుచుచుందురు; ఇద్దఱునుపాడుచుందురు; ఇద్దఱునుఆడుచుందురు; ఇద్దఱునుచిత్రములు వ్రాయుచుందురు; ఇద్దఱును నొకరుచదువుచుండిన నొకరు వినుచుందురు. ఇట్లన్యోన్యము సదా కలిసియుండుటచేత రాజకార్యములనామె యణుమాత్రమునుపేక్షించుచురాలేదు. రాజ్యతంత్రవిషయములయం దామె తొంటికంటె నెక్కువశ్రద్ధవహించినదయి యధికజాగరూకతతోఁగార్యనిర్వహణము చేయఁ జొచ్చెను. అతఁడు రాజ్యాంగమర్మములను శ్రద్ధాళువయి కృషిచేసి మంత్రివలెనామెకుసర్వవిధములఁదోడుపడుచుండెను. అతఁడు సర్వదా ప్రజాక్షేమమునేతనదృష్టియందుంచుకొనుచువచ్చెనుగాని యెప్పుడును స్వార్థపరుఁడయి యేపనియుఁ జేయలేదు. ఇట్టి సుగుణసంపదగలవాఁడగుటచేతనే వివాహసమయమునం దనేకుల కాదరణీయుఁడు

కాకపోయినను శీఘ్రకాలములోనే యెల్లవారికిని విశ్వాసపాత్రుఁడయి ప్రజానురంజకుఁడయ్యెను. మహారాజ్ఞి గర్భవతియైయుండినప్పుడేదయిన నై పరీత్యము కలిగెడిచో శిశువునకు సంరక్షకుఁడును ప్రతినిధియు నయి యుండి రాజ్యపాలనము చేయుటకై రాణిగారిపినతండ్రులలో నెవ్వరిని నియమింపక పార్లమెంటు సభవారీతినిని నియమించుటయే యాతని యోగ్యతను సహస్రముఖముల ఘోషించు చున్నది.

1840 వ సంవత్సరము నవంబరు నెల 21 తేదిననఁగా వివాహ మయిన తొమ్మిదినెలల పదునొకండుదినములకు రాణిగారికి ప్రథమ పుత్రికాజననము కలిగినది. వివాహమయిననాలుగుమాసముల కీశిశువు గర్భస్థురాలైయుండఁగా 1840వ సంవత్సరము జూన్ నెల 10 వ తేదీని రాణిగారునుభర్తయుఁగలిసినాలుగుగుఱ్ఱములబండినెక్కి బక్కింఘాము రాజభవనమునుండిఉద్యానవనమార్గమునవిహారమునకువెడలిరి. బండి కిముందిద్దఱు గుఱ్ఱపురౌతులుండిరి; వెనుకప్రక్కనిద్ద ఱశ్వపాలకులు నడుచుచుండిరి.ఇట్లు రాజశకటమొకగుట్టవద్దకుఁ బోవునప్పటికి సాయం కాల మాఱుగంటలసమయమయినది. అప్పుడు పడుచువాఁడొకఁడు జనోద్యానము వైపునుండి రాణిగారిమోఁదికి గుఱి పెట్టి చేతితుపాకిని కాల్చెను.దానిధ్వనివిని యాల్బర్టుప్రభువు తలయెత్తి యాధ్వని వచ్చిన వైపునకు దృష్టినిగిడించెను; ఆక్షణమునందే రాణిగారును లేచి పయికి జరగఁబోయెనుగాని భర్త వెంటనే యామెను క్రిందికి మరలఁ దిగిచి తన ప్రక్కకుఁ జేర్చుకొనెను. ఆయుత్తరక్షణమునసే యాదుష్టుఁడు తనవద్ద నున్న వేఱొక చేతితుపాకినిదీసిగుఱిచూచి రాణిగారిమోఁద కాల్చెను. అంతట మనుష్యు లన్నిప్రక్కలనుండియు పడుగెత్తుకొనివచ్చి వానిని బట్టుకొనిరి. వాఁడెంతమాత్రమును జడియక తుపాకులను కాల్చినది తానే యని యొప్పుకొని రాజభటులవెంటనిర్భయముగా నారక్షకస్థాన మునకు నడచెను. ఆ ఘాతకునిపేరు ఎడ్వర్డ్ ఆక్స్‌ఫోర్డ్. మొగము

కొంచెము వెలవెలపాఱుటచక్క రాణిగారివర్తనమునందప్పుడు భయచిహ్నము లేవియుంగనబడలేదు. ఈవార్త తెలిసినప్పుడు కెంటుప్రభ్వాదిమి భయాకులతనొందునో యని చూరాజదంపతులు సిన్నగా తమబండినామె నివాసమునకుం దోలించి తమక్షేమవార్తను దెలిపి యందుం గొంతసేపుండి మరల బైలుదేఱి జనోద్యానమార్గమున రాజమందిరమునకుం బోవ వెడలిరి. అంతకుముందే యీవార్త పుర మెల్లను వ్యాపించినందున మితిమీఱిన జనసంఘము జనోద్యానవనమునఁజేరి జయ జయ ధ్వనులతో వారి నభినందుచు స్త్రీలును పురుషులును రాజదంపతులబండివెంట బక్కింఘామునగరమువఱకునుబోయిరి. ఈయపాయవిముక్తికలిగినందునకయి జనులపారసంతోషమునొంది వార్తాపత్రికలమూలమునను తదితరమార్గములను దమ రాజభక్తినత్యధికముగా వెల్లడించిరి. అట్టిపిమ్మట దుష్టుఁడయిన యాక్సఫోర్డ్ రాజద్రోహిగా విమర్శచేయఁబడి చెఱసాలయందుఁబెట్టఁబడెను. వాఁడు ముప్పదిరైదు సంవత్సరములు కారాగృహవాసశిక్ష ననుభవించిన తరువాత నింగ్లాండును విడిచిపోవు పద్ధతిమీఁది విడిచిపెట్టఁబడియాస్ట్రేలియాద్వీపములో మొన్న మొన్నటివఱకును గృహములకు వర్ణము వేయువృత్తిని గైకొని జీవనము చేయుచుండెనఁట. వాఁడు రాణిగారినిజంప నుద్యమించుటకుఁ దన్మూలమునఁదానుబ్రిస్టండనగుదునన్నకోరికదక్కవానికి మఱియొక యుద్దేశ మేదియు లేదఁట! ఈఘాతుకకృత్యమునకుఁబూనినప్పుడు వానికి వయస్సుపదునేడుసంవత్సరములు. రాణిగారు ధైర్యవంతురాలగుటచేతఁ దనకు దైవికముగాతప్పిపోయినప్రాణాపాయమునుబట్టిభయపడి యింటఁగూరుచుండకవింతకార్యమేదియుజరగనట్లేమఱునాఁటినుండియుయథాపరికారముగా బండిలో విహారమునకు వెడలుచుండెను.

1. పైని జెప్పినట్లు 1840 వ సంవత్సరము నవంబరునెల 21వ తేదీన జనన మొందిన జ్యేష్ఠపుత్రికకుఁ దనవివాహ ప్రథమసంవత్సరో

త్సవమునాఁడనఁగా 1841 వ సంవత్సరము ఫిబ్రవరినెల 10వ తేదిని
విక్టోరియా ఎడిలెయిడ్ మేరీ లూయిసా యని తల్లిదండ్రులు నామకర
ణముచేసిరి. ఈనామకరణమహోత్సవముజరిగిన రెండవదినమున రాణి
గారిభర్తగారికొకగొప్పవిపత్తుతప్పిపోయెను. భార్యాపరివారసహితము
గానతఁడు నాఁటిదిన ముద్యాననవిహారముచేయుచు,క్రీడాసరోవరము
మీఁది మంచుపయి నినుపపాదుకలు తొడుగుకొని వినోదక్రీడ సలుపు
చుండెను. ఇట్లు క్రీడించుచున్న సమయమునం దాకస్మికముగా పయి
పిమావరణము విఱిగిపడి యతఁడు లోఁతునీటిలోఁగూలెను. ఏమియుఁ
దోఁచక యటచుచుసేవకులందఱును కళవళపడి క్రొక్కులాడుచుండిన
యాసమయమున శ్రీవిక్టోరియామహారాజ్ఞి సమయోచితబుద్ధిస్ఫురణము
కలదయి యాతని రక్షణోపాయమును వెంటనే ప్రయోగించియుండని
యెడలఁ గొన్ని నిమిషములనుండి యగాధజలములోనీఁదులాడుచు కొట్టు
కొనుచుండినయతఁడు నీటిగండముచేప్రాణాపాయము నొందియుండును.
ఇంగ్లాండు మొదలయినశీతలదేశములలో శీతకాలమునందు నదులు సర
స్సులు మొదలయినవానినీఁది జలము పేరుకొని పై భాగముగడ్డకట్టిన
మంచునీఁద జను లినుపపాదరక్షలు తొడుగుకొని జాఱుచు లేచుచు
వినోదార్థముగా నాటలాడుచుందురు. కొంచెము ధనవంతులు కాఁగానే
పాలదాదులనుబెట్టిస్వశిశువులనిమిత్తమయియీశ్వరుఁడుద్దేశించిన న స్తం
న్యము నెండఁగట్టియీశ్వరవచనమునుశిశుద్రోహమునుజేసెనుగొప్ప
యింటిస్త్రీలవలెఁగాక రాణిగా శీప్రథమశిశువునకును దదువాతఁబుట్టిన
యితర శిశువులకును దామే పాలిచ్చి పెంచుచువచ్చిరి. అయిననురాజ
కుటుంబాచారానుసారముగా శిశువులకు పాలదాదులను బెట్టుటమాన
లేదు. ఈ పెద్దకూఁతునిమిత్తము పెట్టిన పాలదాది కేనూఱు పౌను
లనఁగా నైదువేలరూపాయలియ్యఁబడెను. తల్లియొక్కనిరంతరసంర క్ష
ణముచేత నారోగ్యవంతురాలయి యూచిన్నదిదినదినాభివృద్ధిఁ జెందు

చుండెను. శైశవదశలో నీబాలిక తనతల్లియాడుకొన్న యాటవస్తువుల తోనే యాడుకొనుచు నామెవలెనే యుల్లాసముతో గంతులు వేయుచు నవ్వుచు త్రుళ్ళుచు నిర్విచారముగా గాలము గడుపుచువచ్చెను. తల్లి మహారాజ్యభారము నిర్వహించుచున్నదయినను బ్రతిదినమును గొంత యవకాశముచేసికొని కూతునకు దానుబాఠములు చెప్పుచునాచిన్న దాని విద్యాబుద్ధుల విషయమయి యెంతోశ్రద్ధ వహించుచుండెను. ఇట్లు పెరుగుచుండినయాచిన్న దానికి బదునైదుసంవత్సరములప్రాయము వచ్చినప్పుడు పర్షియాదేశపురాజు తన జ్యేష్ఠకుమారుడైన విలియమ్ ఫ్రెడరిక్కుతోడగూడ నింగ్లండునకువచ్చెను. అప్పుడాచిన్నదానిరూప గుణసంపదలను జూచి యారాజకుమారుడాకన్యను కామించెను. ఆ రాజపుత్రిక యు నారాజకుమారునిపై మనసు నిలిపెను. వధూవరుల తల్లిదండ్రు లిరువురును వారి దాంపత్యమున కంగీకరించిరి. అయినను దన కుమారికకు యుక్తవయస్సు వచ్చి తన యంగీకారమును దెలుపు వఱకును వివాహనిశ్చయము చేయుటకు రాణిగారిష్టపడనందున, రాజ పుత్రికకుఁ బదునాఱవ సంవత్సరము వచ్చినతరువాత ప్రధానముచేయఁ బడి పదునెనిమిదవ సంవత్సరము వచ్చినపిమ్మట 1858 వసంవత్సరము జనేవరి 25 వ తేదిని వివాహముచేయఁబడెను. వివాహసమయము నందుపార్ల మెంటుసభవారీచిన్న దానికినలువది వేలపౌనులసంగా నాలుగు లక్షలరూపాయలరణమిచ్చుటయేకాకసంవత్సరమున కెనిమిది వేలపౌను లు(ఎనుబది వేలరూపాయలు)ఇచ్చుచుండుట కేర్పాటుచేసిరి.ఈవధూవరు లకుఁ గల పరస్పరానురాగమునకు పరిమితిలేదు. అతఁడు తనభార్య యంతటిసమర్థురాలుయూరపుఖండములోమఱియొక తెలేదనియునామె తనపాలిటిభాగ్యదేవత యనియు పలుమాఱు చెప్పుచుండెను. ఇతఁడు తనతండ్రియనంతరము జర్మనీచక్రవర్తియయియల్పకాలము రాజ్యము చేసి 1888 వ సంవత్సరమున లోకాంతరగతుఁడయ్యెను. ఈదంప

తుల కెనమండ్రు సంతానము కలిగిరికాని వారిలో 1897లోఅయిగురు మాత్రమె సజీవులయియున్నారు. ఈరాజదంపతులకు 1859 వ సంవత్సరము జనేవరి 27 వ తేదిని జనించిన ప్రథమపుత్రుడే యిప్పుడు రెండవ విల్లియమునుపేర జర్మనీచక్రవర్తిగానున్నాడు. ఇట్లునలువది రెండు సంవత్సరములప్రాయము వచ్చునప్పటికి విక్టోరియారాణిగారికి దౌహిత్రలాభము కలిగినది. ఇప్పు డీ కొమారితవలనఁబెక్కండ్రుమునిమనుమలును మనుమరాండ్రునుగూడఁ గలిగియున్నారు. రాణిగారి పెద్ద కొమార్తెయుఁ దన తల్లిందండ్రులవలెనే తనబిడ్డలవిద్యాబుద్ధులవిషయమున దాను శ్రద్ధవహించుచు, వారు పాఠములు చదువునప్పుడు తాను దాపుననుండి చూచుచు వారినిప్రోత్సాహపఱుచుచుండెను. ఆమెతల్లివలె నిగర్వచూడామణియై వేషభాషలయందు దంభమెఱుఁగకదాను స్వయముగా పనిపాటులు చేయఁగూడదను దురభిమానము లేనిదయియుండెను. ఆమె యొకనాఁడు సేవకురాలిని బిలువవలసివచ్చుననికుర్చీని తానే గదిలోనుండి తెచ్చుకొనుచుండఁగా సేవకురాలదిచూచిపరుగెత్తుకొనిరాఁగా, "నాతల్లియింగ్లండునకురాణియనినీవెఱుఁగియుండవచ్చును. ఆమె తనబిడ్డలకు వేయుటకు రెండుచేతులలోను రెండుకుర్చీలనుమోచితెచ్చుచుండఁగా నేను జూచినాను ; అప్పుడప్పుడు వారి మైలబట్టలను సహిత మామె తీసుకొనిపోయి దూరముగావైచుచుండును." అనియా రాచకూఁతురు పరిచారికతోనన్నది. ఆమెతనబిడ్డలకందఱికినుపయుక్తములయినపనులను నేర్పెను. ఇప్పుడుజర్మనీచక్రవర్తి గానున్నయామె జ్యేష్ఠపుత్రుఁడు పుస్తకముల కట్టలుకట్టుపనిని నేర్చుకొనెను. ఆమెభర్త సహితము ముద్రాక్షరములను గూర్చుటయు నచ్చువేయుటయు నభ్యసించెను.

2. పెద్దకొమారితపుట్టిన సంవత్సరములోపలనే రాణిగారికి 1841 వ సంవత్సరము నవంబరునెల తొమ్మిదవతేదిని ప్రథమపుత్రో

దయము కలిగినది. ఇట్లు పుత్రలాభము కలిగినందునకై జననీజనకులకుఁ గలిగిన యపారసంతోషనుటుండఁగా, రాజ్యమునకు త్తరాధికారికలిగె నని రాష్ట్రమంతయు నపరిమితానందమొందెను. ఈసారిపాలదాదిమొద లయినవారికిచ్చెడు బహుమానములు మొడటిసారికంటె రెట్టింపుచేయఁ బడినవి. ఒక్క పాలదాదికే పదివేలరూపాయ లీయఁబడినవి. ఈతని నామకరణ మహోత్సవమునందు జరిగిన వేడుకలకయి యిరువదిలక్షల రూపాయలు వ్యయపెట్టఁబడినవి. ఈశిశువున కాల్బర్ట్ ఎడ్వర్డని నామ కరణము చేయఁబడినది. ఇఁదాల్బర్టను మొదటిది రాణిగారిభర్తపేరు ఎడ్వర్డను రెండవది రాణిగారితండ్రిపేరు. ప్రథమపుత్రలాభముకలిగిన యల్పకాలమునకే రాణిగారు తమమేనమామయగులియోపాల్డుప్రభు వున కుత్తరమువ్రాయుచుశిశువునుగూర్చియిట్లువ్రాసిరి.—"మాయీ చిన్నపాప యెవరిని బోలియుండునో యని నాకు వింతగానున్నది. గుణ ములయందును రూపమునందును సర్వవిధములచేతను తండ్రిని బోలి యుండవలెనని నేను నిరంతరము నీశ్వరునిఁ బ్రార్థింతునని నీవెఱుఁగు దువు." తమ బిడ్డలను మంచివర్తనము కలవారినిగాఁ జేయుటకయి మొదటినుండియు రాణిగారును తద్భర్తగారును సర్వవిధములఁ బాటుపడు చుండిరి. ముఖస్తుతిపరాయణులు చుట్టును జేరిగొప్పవారిబిడ్డలనుముఖ్య ముగా రాజకుటుంబములోని బిడ్డలను తమ స్తోత్రపాఠములచేఁ దఱు చుగాఁ జెడఁగొట్టుచుందురు ; అందుచేత వారు గర్విష్ఠులును స్వేచ్ఛా విహారులును నగుదురు ; పాటుపడుటయం దిష్టములేనివారయి యలసు లగుదురు ; ఇంకనునవేకములయినదుర భ్యాసములకులోనగుదురు. చిన్న తనములో పట్టుపడిన దురభ్యాసము లెంతోపట్టుపట్టి పనిచేసినఁగాని తరువాత వదలవు. ఈసత్యములను మనస్సునందుంచుకొని రాజదం పతు లెప్పుడును సద్వర్తముగలవారినే తమ పరిచారకులఁగాను బరి చారికలఁగాను నియమించుకొనుటకయి సాధ్యమయినంత కృషిచేయు

చుండిరి. రాణిగారి కొమారితకును కొమారునకును విద్య చెప్పుటకయి
సమర్థులయినవారిని సద్వర్తనముగలవారిని పలువుర నేర్పఱిచియున్నను
తల్లిదండ్రు లుపేక్ష చేసి యూరకుండక పయినుండి తామునుగనుఁగొను
చుండిరి. వారిలో నాల్గవట్టిప్రభువు తనబిడ్డలెట్లు చదువుచున్నారోగనువు
లెట్లు బోధించుచున్నారోనిత్యమును దానువిచారించుచుండెను. పిల్లల
చేతఁ జదివించుట కుద్దేశింపఁబడిన పుస్తకము నెల్ల ముందుగా నతఁడు
చదివిచూచి యది మంచిదని తోఁచినపిమ్మటనే వారిచేతులలోఁ బెట్టు
చుండును. ఈప్రకారముగానే రాణిగారు తానును బలుమాఱుపాఠశా
లకుఁబోయి చూచుచు నప్పుడప్పుడు తానే యుపాధ్యాయయయి పాఠ
ములు బోధించుచుండును. అబిడ్డలకు శిక్షకురాలుగానుండిన యొకకై
స్తవమతాచార్యునికూఁతురు తనతల్లి వ్యాధిబాధితయయియుండినప్పు
డామె కుపచారముచేయునిమిత్తమయి తన పనిని మానుకోఁగోరఁగా
రాణిగారు సమ్మతింపక "ఇప్పుడు నీవింటికిఁబోయి యావశ్యకమైనంత
కాలము నీతల్లివద్దనుండి తరువాతరమ్ము. ఈలోపల నేనునుదండ్రియుపిల్ల
లకుపాఠములనుబోధించుచుందుము. ఈవిషయమునసీమనసునాయాస
పెట్టుకోకు." అని సదయవాక్యములు పలికి యామెకు సెలవిచ్చి
పంపిరి. పెద్దకూఁతురు గర్భములో నున్నప్పుడు తప్పిపోయినట్లే యీ
కుమారుఁడు పుట్టిన యాఱుమాసములకుఁ దరువాత నొకఘాతుకపురు
షునివలనియాపద మఱియొకటి రాణిగారికి తప్పిపోయెను. 1842 వ
సంవత్సరము మెయినెల 29 వ తేదీని సాయంకాలము రాణిగారును
భర్తయుఁ గలిసికై స్తవాలయమునకుఁబోయి యుపాసనానంతరమున
తిరిగి యింటికివచ్చుచుండఁగా నొక దుష్టుఁడు గుంపులోనుండిముందుకు
నడిచినచ్చి వారిబండికి రెండుబారలదూరములో నిలిచి తనచేతి తుపా
కిని వారివంక గుఱిపెట్టి తుపాకి గుట్టమును లాగెనుగాని దైవికముగా
నిప్పంటుకొనక తుపాకి పేలలేదు. ఇంతలో వారిబండి ముందుకు సాగి

పోయెను. ఈక్రూరప్రయత్నమును తానొక్కడు తక్క మఱియెవ్వరును జూడలేన ట్లాల్బర్టు ప్రభు వనుకొనెనుగాని యొకముసలివాడును బాలుడమునుగూడ జూచి వారిలో బాలుడు మఱునాడువచ్చి తాను జూచినసంగతిని రాజమందిరమునజెప్పెను. మఱునాడు బాలుడువచ్చి చెప్పకమునుపేయారాత్రిదారిలోనే భర్త రాణిగారికిదానుజూచినదాని నిజెప్పెను. వారుమఱునాటియుదయమున రక్షకశాఖవారి కాహార్తను జెప్పిపుచ్చిరి. ఆరాజదంపతు లెంతధైర్యస్థైర్యములు గలవారయినను వారి మనస్సులు కొంత సంచలింపకపోలేదు. అయినను వారంతటితో వాహ్యాళి వెడలుట మానక యాఘాతుకుడు యథేచ్ఛముగా దిరుగుచున్నాడని యెఱిగినవారయ్యును మఱునాడు సాయంకాల మెప్పటియట్ల బండిలో విహారమునకు వెడలిరి. నాటిదినమున వారుతమతో వాడుకగావచ్చెడిముఖ్యపరిచారికనుబండిలో నెక్కించుకొనకపోవుటయే కాకగుఱ్ఱములను వేగముగాదోలవలసినదనిసారథికాజ్ఞయిచ్చిరి. ప్రయాణమునకు సంసిద్ధురా లయి వచ్చిన యాగౌరవపరిచారిక తన్ను వారు బండిలో నెక్కవలదనుటచే మొగము చిన్నపుచ్చుకొని వెనుకకు మరలిపోయెను. బండిముందిద్దఱు సవాదులంగరక్షకులుగా గుఱ్ఱములమీద బోవుచుండిరి. బండిజనోద్యానవనసమీపమునకువచ్చునప్పటికి బూర్వమాక్సఫోర్డ్తుపాకినిగాల్చిన స్థలమునకుదాపుననే బండి కయిదుబారల దూరములో నిలిచి యొక దురాత్ముడు మరలవారిమీద చేతితుపాకిని కాల్చెను. ఆగుండు వారికి దగులక బండిమీదినుండియో క్రిందినుండియో పోయెను. వాడు తత్క్షణమే పట్టుకోబడి రాజభటుల కప్పగింపబడెను గతదినము తమపైని తుపాకికాల్పు యత్నించిన ఘాతుకుడే వాడని యాల్బర్టుప్రభువు వానిని జక్కగా గుఱుతుపట్టెను. వానిపేరు జాన్ ఫ్రాన్సిస్. వానిని బట్టుకొని శోధించి యింకనువేడిగానున్నచేతి తుపాకిని మఱియొక గుండును మందును వానియొద్దనుండి లాగుకొనిరి.

ఎంతయడిగినను వాఁడు తానేల రాణిని జంపఁబూనెనో చెప్పలేదు. నాఁటి సాయంకాలమునందు భోజనసమయమున రాణిగారుతన గౌరవ పరిచారికనుజూచి "నేటిసాయంకాలము నిన్ను మూబండిలోనెక్కించు కొని పోనందునకు నీకాశ్చర్యము కలిగియుండును. నిన్న రాత్రి మేమూల యమునుండి వచ్చుచుండఁగా నొకపురుషుఁడుమూబండి గవాక్షమునకు గుఱిపెట్టి తుపాకిని గాల్చి, మేము విభ్రాంతిగొనియున్న సమయములో తప్పించుకొనిపోయెను.అందుచేతనాకేదో కీడుమూడనున్నదని యెఱిఁగిసదానన్నై,నాప్రాణమునకుఁదక్కు మఱియొకరిప్రాణమున కపాయము రాకుండఁ జేయవలెనని నేను నిశ్చయము చేసికొన్నాను." అని కారణమును వివరించిచెప్పెను. తరువాతరాజహంతయైన ఫ్రాన్సిస్సుధర్మాధికారులవద్ద విమరర్శింపఁబడి జూన్ నెల 17 వ తేదిని మరణదండనము నొందునట్లు విధింపఁబడెను. అశిక్షను వినఁగానే వాఁడు మూర్ఛపోయి నేలఁబడి యాస్థితిలోనే ధర్మస్థానమునుండి యావలికిఁ గొనిపోఁబడెను. రాణిగారావార్తనువిని జాలినొంది వానినిమరణదండనమునుండి విముక్తునిగాఁజేసి యాశిక్షను యావజ్జీవద్వీపాంతరవాసశిక్షకు మార్పించి టూప్నానియాకుఁ బంపించి వేసిరి. ఆమె దయాగుణమెంతయైనశ్లాఘింప దగినదిగదా! 'తన ప్రాణముల కెగ్గు తలఁచిన దుష్ప్రయత్నమున కణు మాత్రమును భీతిల్లక యాప్రయత్నము జరిగిననాటిరాత్రియే యామె భర్తతోడఁగూడి యొక నాటకమును జూడఁబోయెను. తమ యేలిక సానియొక్క ధైర్యసాహసములకు జను లత్యద్భుతరసాక్రాంతు లయి నాటకరంగమునం దామెను భర్తనుగరతాళములును జయజయధ్వను లును మిన్నుముట్ట బహుభంగుల నభినందించిరి; మేనమామయు నామె ను మహాధైర్యశాలిని యని పేర్కొనెను. ఇట్లొకదుర్దినమొడదయ దలఁచిన మఱునాఁడే జూలయి నెల మూడవతేదిని మఱియొక దుర్దినుఁడు బయలువెడలి రాజకీయకైస్తవాలయమునకుఁబోవుచుండఁగా

రాణిగారిపయిని తుపాకికాల్చుటకుఁ బ్రయత్నించెను. ఈసారి యామె తోఁడగూడ బండిలో భర్త లేక మేనమామయుండెను. కుబ్జుఁడయిన జాన్ విల్లియమ్‌బీన్ అనువాఁడు రాణిగారిమీఁద తుపాకిగాల్చెనుగాని దైవవశమున మందంటుకొనలేదు. అంతకుఁబూర్వమాదుష్టుఁడు 'కేవల దుష్కార్యము కాకపోయినను నేనొకసాహసికకార్యమునుజేయనుద్దేశించియున్నందున మరల నిన్నెప్పుడును జూడఁబోను' అని తనతండ్రికొకయుత్తరము వ్రాసియుండెను. ఈసారి సహితము రాణిగారుభయచిహ్నములను జూపక రాజద్రోహము తలపెట్టువారికి ప్రాణాంతశిక్ష విధించు ప్రస్తుత శిక్షాస్మృతినిమార్చుకొండువఱకును నిట్టియత్నములు జరుగుచునేయుండునని ప్రధానమంత్రితోఁ దెలిపి దానిని సంస్కరింపఁగోరెను. వెంటనే పార్లమెంటు సభవారు రాజద్రోహముచేయఁబ్రయత్నించువారికి రేఁపుసంవత్సరముల ద్వీపాంతరవాసశిక్షకుఁగాని బహిరంగముగా మూఁడుసారులకు మించకుండ దెబ్బలు కొట్టఁబఱుపట కర్హుఁడయి మూఁడుసంవత్సరములు కారాగృహవాసశిక్షకుఁగానిపాత్రుడగుననినిర్ధారణీయశాసనమును దెచ్చి నాల్గుదినములలోదానిని రాజశాసనముచేసిరి. ఈనూతన శాసనప్రకారముగా విమర్శింపఁబడి జార్జ్ విల్లియమ్ బీను పదునెనిమిదినూఁసములు కారాగృహవాస శిక్షనుబొందెను. యువరాజయిన రాణిగారి యాజ్యేష్ఠపుత్రుఁడు కొంతకాలమింటఁజదువుకొన్న తరువాత వయసుగా ఎడింబర్గ నగరోన్నతపాఠశాలలలోను, ఆక్సఫోర్డు శాస్త్రపాఠశాలలలోను, కేంబ్రిడ్జిశాస్త్రపాఠశాలలలోను, కొంతకాలం చదివెను. 1861వ సంవత్సరమునందు యువరాజుగారు కేంబ్రిడ్జిసర్వకలాశాలలోఁ బ్రవేశపరీక్షయందుఁ గృతార్థులయిరి. ఇతఁడు 1863 వ సంవత్సరము మార్చినెల 10 తేదిని డెన్మార్కు రాజకూఁతురైన అలెగ్జాండ్రా రాజపుత్రినివాహమాడియామెవలన నిద్దఱుకుమారులను ముగ్గురుకుమారికలను గాంచెను. ఈతని జ్యేష్ఠపుత్రుఁడయినయాల్బర్ట్

విక్టరనునతఁడు 1864 వ సంవత్సరమున జనేవరి నెల 8 వ తేదీని, ద్వితీయపుత్రుండయినజార్జి ఫ్రిడరి క్రనునతఁడు 1865 వ సంవత్సరము జూన్ నెల 3 వ తేదీని జనన మొందిరి. ఇట్లు రాణిగారికి నలువది యైదవయేట మొదటిపుత్రుండు కలిగెను. 1872 వ సంవత్సరాంతమున మనయువరాజుగారికి విషజ్వరముతగిలి ప్రాణాంతోపద్రవదశ వచ్చినట్లు కనఁబడినను, ఈశ్వరానుగ్రహమువలన నతఁడు స్వస్థుఁడయి మరలఁ బ్రజలలోఁబడెను. ఆతనికి రోగశాంతిఁయైనందున కీశ్వరునికిఁ గృతజ్ఞతాభివందనము సమర్పించుటకయి యొక్కలండన్ నగరదేవా



వేల్సురాజకుమారుఁడు—రాణిగారి ప్రథమ పుత్రుఁడు.

లయములోనే 13000 జనులుచేరిరి. యువరాజువారి రూపమీప్రక్క-
పుటయందలి పటములో చూపబడియున్నది.



వెల్నాప్రభ్వ—రాణీగారి పెద్దకొడలు.

ఈయువరాజుగారు 1875 వ సంవత్సరము అక్టోబరు నెలలో నింగ్లండు నుండి బైలుదేఱిమనభరతఖండమునకువచ్చి యిచ్చటఁగొన్నిమాసము లుండి యిందు దర్శనీయములైనస్థలములనెల్ల సందర్శించి 1876 వ సంవత్సరమున మరల స్వదేశమునకు విజయంచేసిరి. ఈయనహిందూ దేశమునందుండినకాలములో నిందలిప్రజలుకనఁబఱుచినరాజభక్తియు సంతోషమును నెల్లవారునుస్వానుభవముచేతనేయెఱిఁగియుందురుగాన నిందువివరింపవలసిన యావశ్యకములేదు. ఇతఁడుసంక్రింఘూముసంస్థాన మును గొని యందువ్యవసాయము పెట్టి పశుజాతియొక్కవంగసమును బాగుచేయుటకై యెంతో పనిచేసెను. ఇతఁడు లండనునగరమునం దొక మహాప్రదర్శనాలయమునుస్థాపించి యందు బ్రిటిషుద్వీపముల లోను బ్రిటానియారాజ్యమునకులోఁబడిన సమస్తదేశములలోనుచేయు బడుశిల్పములయొక్కయునుత్పన్నములగుధాన్యాదులయొక్కయు మా దిరుల నుంచుటకేర్పాటుచేసెను. ఈయేర్పాటువలననే దేశమునందేయే వస్తువిశేషములున్నవో తెలిసికొని వానినిదెప్పించుకొనుటకు జనులకవ కాశముకలిగి తన్మూలమున వాణిజ్యాభివృద్ధికలుగును. ఇతఁడుతనకుమా రుల విద్యాభివృద్ధివిషయమునను దనతండ్రివలెనే యధికశ్రద్ధను జూ పెను; బాల్యదశయందుండఁగానే వారి నొకయుపాధ్యాయునివశమున నొప్పగించి ప్రపంచముచుట్టును దిరిగివచ్చుటకయియోడలోఁబంపెను; వారి నటుతరువాత నోడలో నావికులనుగాఁ బెట్టి యోడనడుపువారు చేయుపనులనెల్ల వారికి నేర్పించెను. వీరిలోపెద్దవాఁడయిన యాల్బర్టు విక్టరు రాజకుమారుఁడు 1960 వ సంవత్సరమున మన హిందూదేశ మునకువచ్చెను; ఇతఁడుగుఱ్ఱపుసేనలోనొకనాయకుఁడుగా నియమింపఁ బడెను. రెండవవాఁడయిన జార్జి ఫ్రెడరిక్కు నావికసేనానాయకుఁడు గా నియమింపఁబడి యప్పు డొకయుద్ధనౌక కధికారిగా నున్నవాఁడు. మన యువరాజుగారి జ్యేష్ఠపుత్రుఁడును ఫ్లేరెన్సుప్రభువునైనయాల్బర్టు

రాజపుత్రుఁడు 1896 వ సంవత్సరమునందు లోకాంతరగతుఁడగుట సంభవించెను. యువరాజుగారి ద్వితీయపుత్రుఁడును యార్కుప్రభువు వయినజార్జిఫ్రిడరిక్కునకు 1893 వ సంవత్సరమునందు వివాహము చేయఁబడియాతనివలన 1894 వ సంవత్సరమునందురాణిగారికి మొదటి పౌత్రుఁడు కలిగెను.

3. కుమారుఁడు పుట్టినసంవత్సరమునాఁద నైదుమాసముల కనఁగా 1843 వ సంవత్సరము ఏప్రిల్ నెల 25 వ తేదిని రాణీగారికి మరలకూఁతుకలిగెను. ఈరాజపుత్రిపేరు ఆలిస్. ఈమె చిన్నతన ములోఁ గొంత పరిహాసప్రియురాలుగాను వ్యాయామ నిరతురాలు గాను నుండినను, ఏంట్లుగడచినకొలఁదిని దూరదృష్టియు వివేకమును గలదయి పరోపకారిపారీణురాలు కాఁజొచ్చెను. 1861 వ సంవత్సర మునందుఁ దండ్రివ్యాధిగ్రస్తుఁడయియుండినకాలములో నీమెయే సదా యాతనివద్దగనిపెట్టుకొనియుండిసమస్తోపచారములనుజేసెను. 1862 వ సంవ్సరముజూలయి నెల 1వ తేదీనిజర్మనీలోని హెస్సీదేశపులూయిస్ రాజకుమార్తకీమెనిచ్చివివాహముచేసిరి. వివాహసమయమునందీమెకు పార్లమెంటుసభవారు ముప్పదివేలపౌనులు(మూడులక్షలరూపాయలు) అరణమును, ఆఁబదివేలపౌనులు (ఆఱువదివేలరూపాయలు)సాంవత్సరిక స్త్రీధనమును, ఇచ్చుటకేర్పఱిచిరి. ఈమె తల్లివలెనే తనబిడ్డలనుదానే స్వయముగాఁబెంచుచు వారికి బట్టలు తానే కుట్టుచుండెను.తల్లివలెనే యీమెయుబీదలకుటీరములకుఁ బోయిచూచుచు వారికిఁదగినసాయము చేయుచుండెను. క్రైంచివారికిని జర్మన్ దేశస్థులకును యుద్ధముజరగు చుండినకాలములో నీమె గాయపడినసైనికుల సంరక్షణమునిమిత్తము దాదులను నియమించుటయేకాక వైద్యశాలలలోఁ గోగులను దిన్నఁగాఁ జూచుచున్నారో లేదో పరీక్షించుటకుఁ దాను వైద్యశాలలకుఁ బలు మారులు పోవుచువచ్చెను. ఈమె యొకసారి స్త్రీవైద్యశాలకుఁ బోయి

నప్పు డావైద్యశాలాధికారిణి 'మీరానిమి త్తముశ్రమచేయుచున్నయీమె యెవరో యెఱుగుదురా' యని యచ్చటి వ్యాధిబాధితలతోఁదన్నుఁ గూర్చి చెప్పఁబోఁగా వారించి యీమె "వలదు. నేనిచ్చటికిరోగపీడిత లయిన స్త్రీలక్షేమమును విచారించునిమి త్త మొకసోదరినిగా వచ్చి నాను," అని పలికెనఁట. ఇట్టిపరోపకారగుణముచేత నీమెకీర్తనకొఱకుఁ గాక లోకముకొఱకుద్భవించినట్లు కనఁబడెను. అందుచేత దేశములోని గొప్పవారును కొలఁదివారును గూడ నేకరీతిగా నీమెయెడల గౌరవానురాగములు గలవారయి యుండిరి. లోకములో నెంతమంచివారికిని కష్టములు రాకమానవు. 1873 వ సంవత్సరమునం దీమెయిద్దఱుకుమారులలో ద్వితీయుఁడు మేడగవాకిలిలోనుండి క్రిందఁబడి యీమెకన్నుల యెదురనే ప్రాణములు విడిచెను. 1878 వ సంవత్సరమునందొక్కసారిగా నీమెభర్తకును బిడ్డలయిదుగురికిని నపాయకరమయినవ్యాధి వచ్చి యీమెయొక్క నిరంతరోపచార పోషణమువలన నొకశిశువు దక్క తక్కినవారందఱును స్వస్థత నొందినను, ఆవ్యాధియీమెనుబట్టుకొని క్రుమ్మివేసెను. రాణిగారి కిదియే మొదటి కడుపుశోకము.

4. ఈకొమారిత తరువాత సంవత్సరముమీఁద నాలుగుమాసములకు 1844 వ సంవత్సరము ఆగష్టునెల 4 వ తేదీని రాణిగారికి మఱియొక కుమారుఁడు కలిగెను. ఈతనిపేరు ఆల్ఫ్రెడ్డు. ఇతఁడునావిక సేనాధికారిగా నుండి భూమధ్యసముద్రనావికసైన్యమునకుఁ బ్రధాన సేనానాయకుఁడుగానున్నవాఁడు. ఈతనినిజంపుటకయియొక క్రూరుఁడు 1868 వ సంవత్సరమున నడుముపైని తుపాకిని గాల్చెనుగాని లోపల దూఱిన గుండును దీసి చికిత్సచేయఁగా బ్రతికెను. 1869-70 వ సంవత్సరములలోనితఁడుహిందూదేశమునకువచ్చిచూచిపోయెను. 1874 వ సంవత్సరమునం దితఁడు పూర్వపు రషియాచక్రవర్తి కొమారితయు నిప్పటిచక్రవర్తితోఁబుట్టువునయిన మేరీయను నామెను వివాహమాడి

యామెవలన నొక కుమారుని నలుగురు కూఁతులను గనెను. ఇత డెడిం
బర్గు ప్రభువనఁబడుచున్నాఁడు.




ఎడింబర్గుప్రభువు—రాణీగారి ద్వితీయ పుత్రుఁడు

5. ఈకొడుకు తరువాత 1846 వ సంవత్సరము మెయి నెల
2వ వ తేదిని రాణిగారికికొమారితపుట్టెను. ఈమె పేరు హేలినా. పిల్లల



ఎడింబర్గ్ ప్రభ్వు—రాణిగారి కొండపై కోటలు.

యోగ్యమునకు జనాకీర్ణములైనపురములకంటె జనపదము లధికాను
కూలములుగానుండునని యెంచి వైటుద్వీపమునందు ఆస్బోర ననునారా
మక్షేత్రమునుగొని రాణిగారందు సువిశాలమైననూతనమందిరమునొక




ఆస్బోర్న్ ఆరామగృహము.

దానిని గట్టి చిరి. ఈయారామస్థలమును గొనుటకును గృహాదులను గట్టుటకును నిరువదిలక్షలరూపాయలయినవి. రాణిగారుమితవ్యయము చేసును ధనభూములను చక్కగాఁ జూచుకొని యమర్చుకొనుచుండుట చేతను ఋణముచేయవలసిన యావశ్యకములేకయింతమొత్తమునుదన సొంత యాదాయమునుండి మిగుల్చుకోఁగలిగెను. ఈయారామగృహమునకు చుట్టును ప్రమదవనములు నిర్మించి యందు బహువిధఫలపుష్ప వృక్షములను నాటించుటయేకాక యూల్బట్ ప్రభువుగారందందుఁజక్కని విహారప్రదేశముల నేర్పఱిచిరి. ఈయుద్యానవనవాటికలోఁ బరిశుద్ధ

వాయుపనుభవించుచుమనసువచ్చినట్లుపిల్లలు విహారముసలుపవచ్చును.
ఇందొకచోటబాలికాబాలకులనిమిత్తమొక యాశ్రమకుటీరమునిర్మింప
బడి దానిముందొక్కొక్కరి కొక్కొక్క చిన్నపూలతోటయు వేయఁ
బడెను. వనపాలకుని నియోగానుసారముగాఁ బ్రతిశిశువును బ్రతిదినము
ను రెండుమూడుగంటలసేపు తనతోటలో పనిచేయవలెను. వారివారి
పేరులు వ్రాయఁబడి పత్తివత్సకునుతనతనతోటలో పనిచేసికొనుటకై
ప్రత్యేకముగా పనిముట్లియ్యఁబడెను. ఆబాలురనిమిత్తమొకచిన్నకర్మ
శాలకూడ నిర్మింపఁబడితండ్రియొక్క నిదేశప్రకారముగా బాలురందు
వడ్రపుఁబని మొదలయినవి నేర్చుకొనియుండుటను జేరి తామేయొకచిన్న
కోటను గట్టిరి. దానిగోడలకుఁ గావలసిన యిటుకను సహాత మూరాజ
కుమారులు స్వయముగాఁ జేసిరి. ఆయాశ్రమకుటీరములో బాలికల
నిమిత్తమొకచోట పాకశాలయొకటి యేర్పాటుచేయఁబడెను. అవంట
యింట బాలికలు పాకముచేయ నభ్యసించుచు తాముకాపించినకాయ
లతో కూరలు వండుటకును, తూముగాయలు పెట్టుటకును, ఫలములను
కాపాడుటకును, వివిధములయిన సామాన్యభక్ష్యములు చేయుటకును
నేర్చుకొనిరి. ఈబాలిక లప్పుడప్పుడు తామువేసినవంటను దామే భుజిం
చుచు, గొన్నిసమయములయందు జననీజనకులను భ్రాతలనుగూడవిందు
లకుఁబిలుచుచుండినను సాధారణముగా వారు చేసినవంట బీదలకుఁబంచి
పెట్టఁబడుచుండెను. ఈప్రకారముగా రాజగారిబిడ్డలకెల్లను విద్యామా
త్రమే కాక యుపయుక్తములయిన వృత్తులు సహితము బాల్యమునుండి
యు నేర్పఁబడుచువచ్చెను. ఈహేలినా రాచకూఁతునకిరువదిసంవత్సర
ములప్రాయము వచ్చినతరువాతక్రిస్టియన్ అను పేరుగల అగస్టస్ బర్గ్
రాజపుత్రునితోడ వివాహాముజరిగెను. ఈమెకుఁగలిగిన సంతానములో
నిప్పుడు కొడుకు లిద్దఱును కూఁతు లిద్దఱును జీవించియున్నారు.

6. 1848 వ సంవత్సరము మార్చినెల 21వ తేదిని రాణి

గారికి మరలనొకకూఁతురు జననమొందెను. ఈమె పేరులూయిసీ. ఈమె జననమొందిన సంవత్సరములోనే రాణిగారు స్కాట్లాండు దేశములోని యున్నతపదీదేశమునందు బాల్మోరల్ అనుగిరిదుర్గమునకుఁ గొనిరి.



బాల్మోరల్ కోట. 88 వ పుటను చూడుము.

దీనియావరణ మేడుమైళ్ళసొడుగును నాలుగుమైళ్ళ వెడల్పును గలదిగా నున్నది. ఈకోట యొక యేటియొడ్డుననుండి చుట్టును రమణీయప్రదేశ మును గలదిగానున్నది. ఇందు వాయువు శుద్ధమయి యుత్సాహజనక ముగానుండును. ఇక్కడ బిడ్డలు గుట్టలకెగబ్రాకుచు, సెలయేళ్ళను దాటుచు, అడవిపువ్వులనుగోయుచు, కొండలపయి దుముకులాడు జింక లనుజూచుచు, వినోదింపవచ్చును; ఏదో కొండకోలకు ప్రక్కను జన సంఘమునకు దృగ్గోచరము కాకుండ వనభోజనములుచేసి యూనందింప వచ్చును. ఇక్కడనున్న కాలములో రాణిగారును భర్తయు బీదలగుడిసె లకుబోయి చూచుచు, పనిలేనివారికి పనికల్పించుచు, అత్యావశ్యక మయినప్పు డొకపశువును మేపుకొనుటకో యొకచిన్నతోట వేసికొను టకోకొంచెముభూమియిచ్చి యాదరించుచు, పేదవారి నెన్నోవిధములఁ గనిపెట్టుచుండిరి. వారక్కడిబడులకుఁబోయిపిల్లలపాటలను బాఠములను విని వారికి బహుమానములిచ్చుచుందురు. రాణిగారు తా మొక్కడును గూడ బీదలగుడిసెలలోనికిఁ బోయి వారిక్షేమమును విచారించుచు, అరమరికలేక వారితోఁ గలిసికూడుచుండి పలుకులాడుచు, పిల్లలకాట వస్తువులనిచ్చుచు, వృద్ధులకును రోగులకును బట్టలు మందులు మొద లయినవి యిచ్చుచు, సర్వనిధముల వారిసుఖసంతోషములకు సహాయ పడుచుందురు. ఇట్టిపనులతోఁ గాలముగడపుచు రాణిగారు రాజకీయ వ్యవహారముల నుపేక్షచేసియుందురనికొందఅనుకోవచ్చును. ఈమెకుఁ బూర్వులైనరాజు లెవ్వరును రాజ్యతంత్రములలో నీమెయంత శ్రద్ధ చేయుచువచ్చినవారులేరు. ప్రతికార్యమునకునుగాలనియమమేర్పఱుచు కొని సరిగా నాయాకాలములో నాయాపనిని నిత్యమును దప్పక నిర్వ హించుచుండుటచేత నీమెయెంతపనినైనను జేయఁగలుగుచుండెను. ఈమెసూర్యోదయముతో నేనిద్రనుండిలేచును;తొమ్మిదిగంటలవేళ భర్త తోఁగలిసి ప్రాతఃకాలభోజనముచేయుట; కొంతసేపు విహరించి వచ్చిన

తదువాత సొంతపనిచేసికొనును; రెండుగంటలకు ఫలాహార మయినతరు వాత మంత్రులతోఁ గలిసి సాయంకాల మైదుగంటలవఱకు రాజ్యాంగ వ్యవహారములను జక్కఁబెట్టును; తదువాత గంటసేపు భర్తతోనో యతఁడు రానప్పుడు తల్లితోనో కలిసి బంధిలో విహారమునకుఁ బోయి వచ్చి సంగీతాదివినోదములతోను గ్రంథపఠనముతోను గొంతసేపు గడపి రాత్రి యెనిమిదిగంటలవేళ సకుటుంబపరివారముగా భోజనము చేయును. ఆదంపతు లత్యల్పభోగాసక్తులుగాక సామాన్యములయిన పదార్థములనే భుజించుచుందురు. బాల్మోరల్ దుర్గమున నుండినప్పుడు రాణి గారప్పుడప్పుడుకొండలెక్కుచుండుటయుఁ గలదు. 1849 వ సంవత్సరము మెయినెల 19 వ తేదిని విహారమునకుఁ బోయినప్పుడు విల్లియమ్ హామిల్టన్ అనువాఁడు రాణిగారి బండివ్రేఁద చేతితుపాకిని గాల్చెను. వాఁడు వెంటనే పట్టుకోఁబడి విమర్శవ్రేఁద నేడుసంవత్సరములద్వీపాంతరవాసశిక్షనుబొందెను. లూయిసీ రాజపుత్రి 1871 వ సంవత్సరమునందు లోర్న ప్రభువును వివాహమాడెనుగాని యీమెకు సంతానము కలుగలేదు.

7. 1850 వ సంవత్సరము మెయినెల 1 వ తేదిని రాణిగారికి తృతీయపుత్రజనన మయినది. ఈతని కార్థరనుపేరు పెట్టఁబడినది. ఇతఁడే కెన్నాటుప్రభువు. ఇతఁడు పుట్టి నెలదినములయినతరువాత రాణి గారు వ్యాధిబాధితుఁడయియుండిన తనపినతండ్రినిజూచియీవలికివచ్చి నప్పుడు లెప్టెనెంటుస్లేట్ అనునతఁడుముందుకువచ్చి యీమె నెత్తివ్రేఁద తనచేతికట్టితో సత్తువకొలఁదినిగొట్టెను. శిరస్సువ్రేఁదనున్నటోపీవలన గొంతదెబ్బ యాగినను రాణిగారినోసటనుగాయమయినది. విమర్శింపఁ బడినప్పుడతనిపక్షమునఁ జిత్తచాంచల్యమని వాదింపఁబడెనుగాని ధర్మాధికారు లావాదము నంగీకరింపక యేడుసంవత్సరము లాతని ద్వీపాంతరమునకుఁ బంపిరి, 1851 వ సంవత్సరమునందు రాణిగారి భర్తయైన

యాల్బర్టుప్రభువువారి పర్యత్నములవలన లండన్ నగరములోని జన్తో
ద్యానములో నొకమహాప్రదర్శనము జరిగినది. లోకములోఁగలసమస్త
విశేషవస్తువులు నొకచోట సమకూర్చుటయు సమస్తదేశములవారును
నొకచోట సమావేశమగుటయు నందుమూలమునఁ బరస్పరైకమత్స్య
మును వాణిజ్యాభివృద్ధియుగలుగుట నీపర్యదర్శనముయొక్క ముఖ్యో
ద్దేశములు. ఇందు నిమిత్తమయి జన్తోద్యానవనములో నిరువదిమైదు
వేలజనులు ధారాళముగాపట్టుదగిన విశాలభవనము కట్టఁబడినది. ఈ
ప్రదర్శనము మెయినెల 1 వ తేది మొదలుకొని మైదుమాసములపదు
నైదుదినములు జరిగినది. మొదటిదినమున రాణిగారుభర్తతోను దన
పెద్దకొమారునితోనుకొమారితతోను గలిసి ప్రదర్శనమందిరమునుబ్ర
వేశించినప్పుడు లోపలనున్నయిరువదిమైదువేలునుగాక వెలుపల నేడుల
క్షలజనులుగూడిరాజదంపతులనభినందించిరి. ఈపర్యదర్శనముజరిగినకా ల
ములోచూడవచ్చినవారిసంఖ్య యఱువదిరెండులక్షలు; వారివలనపోగ
యినసొమ్ము మొత్తమయిదులక్షలపౌనులనగానేఁబదిలక్షలరూపాయలు.
కెన్నాటుప్రభువు 1879 వ సంవత్సరమున ప్రష్యాదేశపు రాజపుత్రి
మైన లూయిసీకాంతను వివాహమాడి యామెవలన నొకకుమారుని
నిద్దఱు కుమారికలను గనెను. ఇతఁడు కొంతకాలము మనహిందూదేశ
మందుండిబొంబయిరాజధానిలోని సేనకెల్లను ముఖ్యసేనానాయకుఁడు
గా నుండెను.

8. రాణిగారికి 1853 వ సంవత్సరము ఏప్రిల్ నెల 7 వ తేదిని
నాలవ పుత్రుఁడయిన లియోపాల్డు పుట్టెను. ఇతఁడాల్బనీప్రభువుగాఁ
జేయఁబడెను. ఇతఁడు బాల్యమునుండియు దుర్బలుఁడయియుండినను,
విద్యావిశేషముచేతనుగుణసంపత్తిచేతను దండ్రినిబోలినవాఁడు. ఈతఁడు
1882 వ సంవత్సరమునందు హెలినా రాజపుత్రిని పరిణయమయి
యామెవలన నొకపుత్రికను గని 1884 వ సంవత్సరమున లోకాంతర

గతుఁడయ్యెను. అంతకుమున్ను గర్భవతియై యుండిన యీతనిభార్య యీతని మరణానంతరమున నొకచిన్నకొమారుని గనెను.

9. రాణిగారికి 1857 వ సంవత్సరము ఏప్రిల్ నెల 7 వ తేదిని మరల నొకకొమారితకలిగెను. ఈమెయే రాణిగారి కడపటిపుత్రి. ఈ రాజపుత్రికపేరు బీట్రిస్. పెద్దతనములో తల్లికిఁ బ్రాపుగానుండవలెనన్న యుద్దేశముతో నీమె యిరువదియేనిమిదేండ్లు వచ్చువఱకును వివాహ మాడకుండెనుగాని తదువాత 1885వ సంవత్సరమునందు బాటెన్‌బర్గ్ రాజపుత్రుఁడైన హెన్రీయను నాతనిని వివాహమాడి భర్తతోఁగూడ వేఱుగా తల్లి యొక్క రాజభవనమునందేవసించుచుండెను. ఈమెవివా హమునాఁటికే రాణిగారికి మనుమలును మనుమరాండ్రును ముప్పది నలుగురు కలిగి వారిలో నిరువదితొమ్మండ్రిప్పుడునుజీవించియున్నారు. ఈమెభర్తయాఫ్రికాఖండమునకు సేనానాయకత్వమును వహించిపోవు చు మార్గములో సముద్రముమీఁద 1896 వ సంవత్సరారంభమున విషజ్వరముచేత దేహవియోగము నొందెను. ఈమెకుముగ్గురు కొమా ళ్ళును నొకకొమారితయుఁ గలిగిరి.

నిరుపేదలకు వలెనే మహారాజులకును కష్టములుండును. బీదలకు లేని దుఃఖములును సంపన్నులకనేకములుకలుగుచుండును. ఈవఱకెన్ని సారులు దురాత్మలురాణిగారిప్రాణములకెగ్గుతలఁచిరోచదువరులెఱిఁగి యున్నారుగదా. బయటనెన్ని దుష్ప్రయత్నములు జరుగుచుండినను గృహమునఁగష్టములురానందున రాణిగారికిఁ బూర్ణమయినమనశ్శాంతి కలిగియుండెను. దినము లెల్ల కాలము నేకరీతిగా జరగవు. ఇట్లుసంపూర్ణ సౌఖ్యము ననుభవించుచుండిన కాలములో 1861 వ సంవత్సరమున విపత్పరంపర ప్రారంభమయ్యెను. ఆసంవత్సరముమార్చినెలలో రాణి గారిప్రియమాతయైన కెంటుప్రభ్వీలోకాంతరగతురాలయ్యెను. తండ్రి పోయినపసిబిడ్డను పెంచి పెద్దదానిని జేసినప్రాణసమానురాలయిన

జననియొక్కమరణమున కేపరితపించుచుండినరాణిగారికాసంవత్సరాంత
మునగోరుచుట్టుపయిరోకటిపోవువలెఁ బ్రాణాధికుఁడయినభర్తయొక్క
మరణముకూడ సంభవించెను. మృత్యుదేవతయొక్క చరిత్రము మహా
విచిత్రమైనది. మృత్యువు చావు కావలెనని కోరువారిచెంతకురాక
బ్రతుకనలెనని యపేక్షపడువారిని జేరితఱుచుగావారినిమ్రింగివేయును.
ఒక్కవారమెడఁబాయవలసివచ్చినప్పుడుల్లముత్తల్లడిల్లఁజింతిల్లెడియా
దంపతులయొక్క నిరంతరపరస్పరానురాగము నొక్కింత తలఁపుననిలి
పినవా రామెకు శాశ్వతపతివియోగముమెంతదుర్భరవేదననుగలిగించి
యుండునో కొంత తెలిసికోవచ్చును. అల్బట్టప్రభు యొక్కసారిభార్యను
విడిచి రెండుదినములు లివర్పూలు పట్టణమునకుఁ బోయినప్పుడు "నా
ప్రియతముఁడైనప్రాణవల్లభుఁడింటలేక నేనత్యం తాసహాయురాలనయి
యున్నాను. ఇతరదంపతులు పలుమా ర్లొండొరులనువిడిచియుందురని
నేనెఱిఁగినదాననయ్యును అట్టివియోగమునకు నేనెన్నఁడు నలవడఁగలు
గుదుననుకోను.....అతఁడులేక నాకేదియు నింపుగ నుండదు. ఆతని
నుండి యెడఁబాసియుండుట రెండుదినములయినను నాకడెల్లప్పుడును
భయంకరవేదనను గలిగించును. అతని యనంతరమున నన్ను బ్రతికింప
కుండుటకయి దేవునిఁ బ్రార్థించుచున్నాను. అతఁడు నాకన్నులయెదుర
నుండి నన్నుఁబ్రబేమించుచుండుటయే నాభాగ్యము."అని ప్లూక్కారుదొర
పేరవ్రాసినరాణిగారికిఁ బతిశోకము దుస్సహ మగుననని వేఱుగఁ జెప్ప
వలసినపనియుండదు. రేపురాఁబోవునది నేఁడు తెలియదు.తమ కల్పకా
లములోనే కలుగనున్న స్థిరవియోగకష్టమును లేశమైనను దెలిసికోలేక
యారాజదంపతు లాసంవత్సర మెంతోసంతోషముతోఁదమయిరువది
యొకటవయేటి పెండ్లిదినపు పండుగ చేసికొనిరి. వివాహదినోత్సవము
చేసికొన్న మఱునాడు రాణిగారు తన మేనమామయగు లియోపాల్డు
రాజుగారికి—"నిజముగా సుఖప్రదములైన వివాహబంధములవలనఁ

గలుగు సంపూర్ణమైత్రిని దయను ప్రేమమునుమాత్రమేకాకతమపైని భర్తలువివాహారంభదశలో ననురాగవిశేష మెంతచూపిరోయంతయి ప్పుడును జూపుచున్నారని యిరువదియొక్కయేండ్లకుఁ దరువాతనావలె జెప్పఁగలుగువారు మిక్కిలి తక్కువగా నుందురు.'' అనిప్రాసిరి. గుణవంతుఁడగు కాంతుఁడు లోకాంతరగతుఁడయినప్పుడు కాంత కాతని సుగుణసంపద యెల్లుమఱపునకువచ్చును;అల్బర్టుప్రభువుగుణవంతులలో నగ్రగణ్యుఁడు; సదా పరోపకారచింతగలవాఁడు. అట్లగుటచే వివాహ బంధమూలమునఁదానుస్వస్థలమునుగాఁ జేసికొన్న యింగ్లాండుదేశము యొక్క ప్రజల సౌఖ్యాభివృద్ధికిఁ దోడుపడవలెనన్న పరిశుద్ధచింతతో నతఁడు వివాహమయినది మొదలుకొని యింగ్లీషుభాషాజ్ఞానమునువృద్ధి చేసికొని,ఆంగ్లేయులయాచార వ్యవహారములను రాజ్యాంగపద్ధతులను ధర్మశాస్త్రములనువివిధవ్యాపారములనుబూర్ణముగా గ్రహించుటకయి యావచ్ఛక్తినిబాటుపడఁజొచ్చెను. 1840 వ సంవత్సరమునందింగ్లీషు భాషలో నతఁడు మొట్టమొదటఁజేసిన ప్రసంగము బానిసవ్యాపారము మాన్పుట యావశ్యకమని. బీదలమేలునకయి తాను జేయఁగలిగిన దెల్లఁజేయుటకును దేశోపకారకమయిన యేపనిలోనయినను తోడుపడుటకును నతఁడు సర్వదా సంసిద్ధుఁడగుచుండెను. ఇవంటిభర్తమృతుఁడయినతరువాత రాణిగారు బహుసంవత్సరములవఱకును వెలుపలికి రాలేదు. అయినను దాను దుఃఖసముద్రములో మునిఁగియుండియుఁ దన ప్రజలదుఃఖమునకుపరితాపపడుచుతన్ని వారణమునకయియామె యెన్న డును బ్రయత్నముచేయకయూరకుండుటలేదు. పెనిమిటిపోయిన నెలదిన ములలోపల బొగ్గుగని యొకటి కూలి యందినూఱుగురుమనుష్యులు ప్రాణములతో పూడిపోవుటతటస్థించెను. ఆమహావిపత్తును వినఁగానే శ్రీవిక్టోరియారాజ్ఞి తన సంతాపమును మఱచి యా మృతులపత్నుల కొఱకునుమాత్రలకొఱకునుసంతాపపడుచువారిదుఃఖోపశమనార్థముగా

తంత్రీముఖమున ననునయవాక్యములను దెలిపి వారి సాయమునకయి
యిన్నూరుపౌనులను (రెండువేలరూపాయలను) బంపెను. 1863వ
సంవత్సరమునందు యువరాజయిన తన జ్యేష్ఠపుత్రుని వివాహమహో
త్సవముజరిగినప్పుడామె దేవాలయములో నొకమూలనొంటిగాఁ దలవం
చుకొనికూరుచుండిచూచివెడలిపోయెను. ఇట్లామె చిరకాలముసభలు
మొదలయినవానికి వేనికిని రాక యేకాంతచర్యను కాలముగడుపుచుండి
నను రాజకార్యములమాత్ర మెప్పుడును పేక్షచేయక యథాప్రకారము
గానే యప్పుడును నిర్వహించుచుండెను. 1862వ సంవత్సరము డిసెం
బరునెల 14వ తేదిని భర్తయొక్కసాంవత్సరికమునాఁడుతనబిడ్డలతోఁ
గలిసి రాణిగారు నూతనముగాఁ గట్టఁబడిన వెనిమిటియొక్క సమాధివ
ద్దకుఁ బోయిరి. ఈసమాధిమందిరమును గట్టుటకయి యిరువదిలక్షల
రూపాయలను రాణిగారు దమసొంతసొమ్ములోనుండియే పెట్టుకొనిరి.
ఇంతసొమ్మును రాణిగారొక్కసంవత్సరములో నెట్లు తేఁ గలిగిరని
కొంద ఱడుగవచ్చును. 1852వ సంవత్సరమునందు న్యాయవాది
యొకఁడు తన మరణశాసనములో తనకుఁగల యిరువదిమైదులక్షల
రూపాయలసొత్తును రాణిగారికిఁ జెందవలెనని వ్రాసియిచ్చెను. అతనికి
బంధువు లున్నయెడలఁ దానావిత్తమును గైకొనరాదని మొదట రాణి
గారు నిరాకరించినను బంధువులు లేరని తెలిసినపిమ్మట స్వీకరించిరి.
ఇప్పుడు వ్యయపెట్టిన సొమ్మిదియే కాదు.

ఇద్ద ఱల్లుంద్రును నొక్కకొమార్తయు నొక్కకొమారుఁడును
యుక్తవయస్సునవచ్చిన పౌత్రుఁడొకఁడునుపరలోకగతులయి రాణిగారికి
మనోవ్యథను గలిగించినవార్త యీవఱకే చెప్పఁబడినది. 1865వ
సంవత్సరము డిసెంబరునెల 9వ తేదిని రాణిగారి ప్రియమాతులుఁడైన
లియోపాల్డుప్రభువులోకాంతరగతుఁడయ్యెను. ఇతఁడు డెబ్బదియాఱు
సంవత్సరములు బ్రతికి వార్ధకదశలోనే స్వర్గస్థుఁడైనను, భర్తకును జనని

కిని తరువాత రాణిగా రీమేనమామనుగూర్చియే యధికదుఃఖమునొం
దిరి. రాణిగారు జననమొందినది మొదలుకొని యీతఁడామెకేమాభి
వృద్ధులయందు శ్రద్ధచేసి సింహాసనమునకువచ్చినతరువాతఁ బ్రధానాంశ
ములయందెల్ల నామె కాలోచనచెప్పుచు నాంతరంగికమంత్రియునా ప్త
బంధుఁడును ప్రాణమిత్రుఁడునై యుండెను. ఇటీవలరాణిగారి ప్రాణము
లఁగొనుటకయిమఱిరెండుయత్నములుచేయఁబడినవి. రాణిగారి జ్యేష్ఠ
పుత్రుఁడైనయువరాజుగారికిప్రాణముమీఁదికివచ్చి నిమ్మళించినతరువాత
గొన్నిదినములకామెనిహారమునకువెడలివచ్చి రాజభవనావరణములోఁ
బ్రవేశింపఁగానే పదునేడుసంవత్సరముల యీడుగల ఆర్థర్ ఓకాన్నర్
అనెడియైరిష్ వాఁడొకఁడు కుడిచేతిలోనొకచేతితుపాకియు నెడమచేతిలో
నొకవిజ్ఞానపత్రమును బట్టుకొనివచ్చి తుపాకిని రాణిగారిమీఁద గుఱి
పెట్టి చేయి చాచెను. రాణిగారిపరివారములో ముఖ్యుఁడయిన జాన్
బ్రౌననునతఁడు వెనుకనుండివచ్చి వానినిబట్టుకొని శోధింపఁగా, తుపాకి
లోవట్టిమందేకాని గుండులేకపోయెనుగాని వానియొద్దనొకకత్తికూడఁ
గనఁబడెను. వాఁడునిమిర్శింపఁబడి దెబ్బలశిక్షయునొకయేఁడుకారాగృహ
వాసశిక్షయు నొందెను. 1882వ సంవత్సరము మార్చినెల 2వ
తేదీనిరాణిగారు లండన్ నగరమునుండివచ్చుచువిండ్సర్ నగరమొచ్చు
చుండఁగా రోజర్ మెక్లీనువాఁడుబండిమీఁద తుపాకిని గాల్చెనుగాని
ప్రాణికముగా నెవ్వరునుగాయపడలేదు వాఁడువిమర్శింపఁబడి పిచ్చివాఁ
డయినట్లు స్పష్టపడినందున రాణిగారియిచ్చవచ్చినంతకాలము చెఱసాల
లోనుండునట్లు విధింపఁబడెను. రాణిగా రిరువదియొక్కసంవత్సరములు
కన్యాత్వదశలోనుండియిరువదియొక్కసంవత్సరములువై వాహికసౌఖ్య
ముననుభవించి యిప్పుడియాఁబదిసంవత్సరములనుండి వైధవ్యావస్థనుబూ
నియిప్పటికి డెబ్బదియెనిమిదియేండ్లప్రాయముగలవారయియున్నారు.

ముఖవపక్రమణము

పరిభూత్వదశ

రాణిగారిరాజ్యపరిపాలనమునుగూర్చి వివరించుటకైయీ మెను డెబ్బదిరెండనిమిదేండ్లు వార్ధక్యదశనుండి పదునెనిమిదేండ్లు బాలప్రాయమునకు మరలఁ దీసికొనిరావలెను. 1833వ సంవత్సరమునందు డెబ్బదినేండ్లరాజు రాజ్యమునువిడిచి స్వర్గస్థుఁడుకాఁగాఁ బదునెనిమిదేండ్లయబలత్రాజ్యభారమునువహించుటతటస్థమయ్యెను. జూన్ నెల 20వ తేదిని వెల్లవాఱుజామున రెండుగంటలు దాటినతరువాత రాజు విగతజీవుఁడుకాఁగానే కాంటర్ బెకే ప్రధానమతాచార్యుఁడును కానింఘాము ప్రభువునువిండ్సర్ రాజభవనమునువిడిచిరాణిగారి కాదుఃఖవార్తనువిన్నవించుటకై కెన్సింగ్టనగరికిఁబోయిరి. వారారాచనగరు చేరునప్పటికి దుగంటలసమయమయ్యెను. అక్కడనందఱునుగాఢనిద్రలోనున్నందున నగరు నిశ్శబ్దమయియుండెను. వారు గంటవాయించివాయించియెంతోసేపుతలుపుతట్టఁగాఁతట్టఁగాదుదకులోపలినుండివచ్చినపరిచారికతోఁదామొక ముఖ్యకార్యమునుగూర్చి ముచ్చటించుటకయి దర్శనార్థము వచ్చితిమని రాజపుత్రితో మనవిచేయుమనిచెప్పఁగా నాసేవకురాలురాచకొమారితమంచినిద్రలోనున్నందునఁదానామెకునిద్రాభంగముచేయసాహసింపఁజాలననియుత్తరముచెప్పెను. ఆపయినివారు "మేమిప్పుడురాజకార్యముమీఁదరాణివద్దకువచ్చినాము; ఆమెనిద్రసహితముదానికెడమియ్యవలెను" అనిపలికిరి. పరిచారిక లోపలికిఁబోయిన కొన్ని నిమిషముల కెల్లను రాత్రి కట్టిన పడకబట్టతోనే తన దీర్ఘశిరోజములు

వీపున జీరాడు గన్నుల నీరుగ్రమ్మ రాజపుత్రివాహన్న గదిలోనికినడచి వచ్చెను. వాడు తామువచ్చినసమాచారమునువిన్నవింపుగానేయామె యాప్రథానాచార్యుని నుద్దేశించి "నాకొఱకీశ్వరునిఁ బ్రార్థింపుము" అనిప్రథమవాక్యముపలికెను. అప్పుడు వారందఱును మోకారించుకొని యామె భావిగారవపదమునకు వలయుబుద్ధిని బలమును బ్రసాదింపవలయునని దేవునిఁబ్రార్థించిరి. ఆమెరాజ్యపాలనమిట్లుప్రారంభమయ్యెను. అటుతరువాత నామె వెంటనే తన పెదతండ్రిభార్యయైనయడిలెయిడ్ రాణిపేర పిత్రృవ్యమరణమునుగూర్చి తనవ్యసనమునుదెలుపుచునొకోప శమనలేఖవ్రాసి యాయుత్తరమును మడిచి పై పేరు 'మహారాజ్ఞి గారి' కని వ్రాయఁగాఁజూచినగ్గఱనున్న చనవరియొకడు 'గతమహారాజ్ఞి గారి' కని చిరునామ వ్రాయవలెనని హెచ్చరించిరి. 'ఆమెకుఁగలిగినమాట్లు నేనెఱుఁగుదును; అయినను దాని నామెకు స్మరణకుఁ దెచ్చుటకు నేను మొదటిదాననుగానుండను' అనిచెప్పియట్లేయాయుత్తరమునామె పెదతల్లికిఁ బంపివేసెను. ఈయొక్కసంగతియే యామెయొక్క యుదారభావమును సౌజన్యమును సహస్రముఖములఁ బ్రకటించుచున్నది.

తరువాత నామె తల్లియొద్దకుఁబోయి కొంతసేపామెతోఁ గడపెను. తొమ్మిదిగంటలనప్పటికిప్రథానమంత్రియైన మెల్బోర్నన్ ప్రభువు రాణిగారి దర్శనమునకు వచ్చి నాఁటిదినము పదునొకండుగంటల కాంతరంగికసభ కూడుననియు నామె విజయంచేసి సభ్యుల యభివాదనము లంగీకరించి స్వాభిప్రాయప్రకటనము చేయవలయుననియు విజ్ఞాపనము చేసెను. ఆమెయాశ్చౌచమును సూచించువస్త్రములుధరించి సరిగాపదునొకండుగంటలకు సభామందిరమును బ్రవేశించి తనపినతండ్రులెదురేగి తోడ్కొనిరాఁగా ముందుకువచ్చి వినమ్రయై పీఠమును స్వీకరించి విస్పష్టమయిన మధురస్వనముతో నిర్భయముగాఁ దన ప్రకటనము నిచ్చుచదివెను.—

"నాప్రియపిత్రవ్యుడైన రాజుగారిమరణం వలన దేశమునకుసంభవించినయాపద, నాకొప్పగించినది. ఇంతవఱకుయేకష్టభారమింతయాకస్మికముగా నింతపిన్నవయస్సులో నామీఁదఁ బడినందున నన్నీపనికి నియమించిన యీశ్వరుఁడు దీనిని నిర్వహించుటకుఁ గావలసినబలమును నాకుఁ బ్రసాదింపక పోడనియు, అనేకనయపరిపాకమును సంధికాకాసభవ మును గలవారికి సామాన్యముగానుండునాచారములను సాధనములను నాకు నాపరిసుద్ధచింతలును నాప్రజాక్షేమకరమైనసాహసమునుగలిగింపక పోవనియు, నాకుఁగలయాశ యవలంబనమై నన్నుఁ బైకి లేవదీయుకున్న యెడల నేనీభారముక్రింద క్రుంగవలసినదాననని తోఁచుచున్నది.

పార్లమెంటు మహాసభవారి బుద్ధివిశేషమునందును నాప్రజల ప్రభుభక్త్యనురాగములయందును నే నత్యంతవిశ్వాసము కలదానను యున్నాను. * * * * * * నాప్రజలయొక్క స్వాతంత్ర్యములను సర్వదా కాపాడుచు, అన్నిచరగతులవారియొక్క సౌఖ్యమును వృద్ధిపఱుచుచును నా యావచ్ఛక్తిని జూపి వృద్ధి పఱిచెదను."

ఈప్రకటనచదువఁబడినతరువాతప్రభుసంఘమువారొక్కొక్కరే వచ్చియోకాళ్ళమీఁద బ్రణమిల్లి కిరీటమును ముట్టి ప్రభుభక్తినిజూపి ప్రమాణములుచేసి పోదొడఁగిరి. వారిలో ముందుగా వృద్ధులయిన యామెపినతండ్రులు కంబర్లండు ప్రభువును సస్సెక్సుప్రభువును వచ్చి నప్పుడామెపరిత్యక్తస్థానముచేసిదూరమొకనినమువారు మోకాళ్ళమీఁద బడి మ్రొక్కి చేయి ముద్దిడి రాజభక్తిగలవారమని ప్రమాణముచేసి నప్పుడామె మేను పులకరించెను. బంధుధర్మమునుబట్టి తాను మ్రొక్కవలసినవారు రాజధర్మమునబట్టి తనకు మ్రొక్కవలసినవారగుటయుఁ మె మనస్సును కొంత కలఁత పఱిచియుండును. ఆమె పీఠమునుండి లేచి పినతండ్రుల నిద్దఱిని ముద్దుపెట్టుకొని గౌరవించెను. ఈయిరువురు పిన



పట్టాభిషేకోత్సవ వస్త్రాభరణములు ధరించిన విక్టోరియారాజ్ఞి.

తండ్రులగు కంబర్లండుప్రభు విప్పుడు హానోవరు దేశమునకు రాజయ్యెను. నాలవవిల్లియమునొక్క యనంతరమున హానోవరురాజ్యము

కూడ రాణిగారి కేరావలసియుండెనను స్త్రీలురాజ్యభారమును వహింప
గూడదని యూదేశమునందు విధియేర్పడియున్నందున నారాజ్యమూ మె
పినతండ్రియధీనమయ్యెను.సభ్యులందఱునొకరితరువాత నొకరుగావచ్చి
పీఠమువీడ్రాలి రాజభక్తికలవారమనిప్రమాణముచేసి పోయిరి.
ఆదినమక్కడకువచ్చినవారందఱునురాణిగారిసౌమ్యతకుసంతోషించిరి.

ఆమె యాదినమునసే నిజముగా రాజ్యపదము నొందినను మఱు
నాఁడు యథావిధిగాఁ బ్రకటనచేయఁబడినది. ఉత్సవమునకు నియమిత
మైనకాలమునకు ముందుగానే రాజభవనము ముందఱఁగల వీధులును
తోరణములును వృక్షములును గవాక్షములుసుసమస్తాన్న ప్రదేశములును
వేడుకచూడవచ్చినజనసంఘముతోనిండిపోయెను. రాణిగారుతమస్థాన
మునకురాఁగానేగౌరవచిహ్నములయినఫిరంగులుకాల్పఁబడెను. చెవులు
చిల్లులువోవునట్లుగా జనులు కరతాళములతోజయజయధ్వనులుచేసిరి.
రాజు మృతినొందుటయు నాతనిస్థానమున రాణి సింహాసన మధిష్ఠించు
టయుఁబ్రకటింపఁబడినతరువాత దేశాచారానురూపముగా నడవవలసిన
కృత్యములన్నియు క్రమముగాజరగెను. నడుమనడుమ విరామములేక
యాకాశము ప్రీలునట్లు జనులు జయఘోషములు చేయునప్పు డామె
కన్నులనుండి బాష్పములు బొటబొటపడజొచ్చెను. ఆమె మనస్సులో
గలిగినసంభ్రమోద్రేకము నెట్లోయడచుకొని తంతంతయు ముగియు
వఱకు నోపికచేసియుండి యుత్సవము ముగియఁగానే తోబుపాటుతో
వేవేగ తల్లియున్న గదిలోనికినడిచి యామెనుకౌగిలించుకొనియొక్క
సారిగ నేత్రములనుండి బాష్పప్రవాహములు వఱపెను. తల్లిబుజ్జగించి
యూరార్చినపిమ్మట విక్టోరియారాజ్ఞి తల్లినిజూచి యిట్లనెను.

'అమ్మా! ఇంగ్లండునకు రాణినని నేను నమ్మలేకున్నాను. నిజ
ముగా నేను రాణినై ననుకొనియెదను; కాలేదా ?'

'బిడ్డా! రాణివయినట్టినీవేయెఱుంగుదువు. నీవిప్పుడువిడిచివచ్చిన యుత్సవస్థలమే నీకాసత్యమును నిస్సందేహముగా దెలిపియుండవలెను.'

'ఇంక గొంతకాలములో నేనీమూతనావస్థ కలవాటుపడుదును. ఇది నిశ్చయ మగుటచేతను నీచిన్నముద్దులకూతు రీగొప్ప దేశమునకు రాణియని నీవు తలఁచుటచేతను, రాజ్ఞిధర్మమునుబట్టి నేఁజేసికొనెడి యీప్రథమపార్థనను జెల్లించెదవా? ఓప్రియజననీ! రెండుగంటలసేపు ననొంటిగా విడువఁగోరెదను.'

ఆమెయొంటిగానుండగోరినకారణమేమో చెప్పకయే తెలిసికొన వచ్చును.ఆకాలములో నామె యీశ్వరునికిఁ దన మనోగతమునుదెలిపి తనకృత్యమును యుక్తముగా నిర్వహించుటకుఁ దగినబలము ననుగ్ర హింప వేఁడుకొని తన మనస్సులోని భారమును తొలఁగించుకొనెను.

శ్రీవిక్టోరియారాజ్ఞిసింహాసనమునకు వచ్చిన యల్పకాలములోనే మంత్రులలో నొకరగు విల్లింగ్టన్ ప్రభు వొకసైనికునికి విధించినమరణ దండనమునుగూర్చిన యనుజ్ఞాపత్రమును సంతకమునిమిత్తము బల్ల మీఁదబెట్టెను. రాణి యదిచూచి కన్నులనీరుగార్చుచు "వీని కను కూలముగా మీరు చెప్పఁదగినదేదియు లేదా?" అని యడిగెను.

"ఏమియులేదు. వీఁడు మూఁడుసారులు సేవనువిడిచి పాఱిపోయి నాఁడు." అని యతఁడు పలికెను.

"ఓ ప్రభువా! మరల నాలోచించి స్మరణకుఁ దెచ్చుకొమ్ము." అని యామె మరలఁ జెప్పెను.

"ఓ దేవీ! వీఁడుసైనికధర్మమునఁ గ్రమముగానడవకపోయినను సత్ప్రివర్తనము గలవాఁడని సాక్ష్యులు చెప్పుచున్నారు. ఇందుకు విరుద్ధముగా నా కేమియుఁ దెలియకానందున వీఁడు మంచివాఁడే యయి యుండవచ్చును." అని యతఁడుత్తరమిచ్చెను.

"మీకు వేయివందసములు" అని పలుకుచు నాయధికార పత్రమునిమ్మంద"కుమింపఁబడెను." అనిప్రాసిచేప్రాలుచేసి కాగితమును చేయివడఁక మెల్లఁగా నాతనిపైపునకుఁ ద్రోచెను.

పూర్వపురాజులకువలె తండ్రినుండి సొత్తేదియు రానందునను హీనోవరు రాజ్యమువలనియాదాయము పోయినందునను పార్లమెంటు సభవారు రాణిగారికి వ్యయములక్రింద సంవత్సరమునకు 385000 ల పౌనులనఁగా ముప్పదియెనిమిదిలక్షల యేఁబదివేలరూపాయల నేర్పాటు చేసిరి. ఈమొత్తములో 60000 పౌను లామె నిలువచేసుకొనునిమిత్తమును, 131260 పౌనులు పరివారముయొక్క జీతములనిమిత్తమును, 172500 పౌనులు భోజనవస్త్రాలంకారాది వ్యయములనిమిత్తమును, 13200 పౌనులు దానధర్మాదులనిమిత్తమును, 8040 పౌనులితరవ్యయముల నిమిత్తమును, ఉద్దేశింపఁబడినవి.

రాణిగారు ప్రధానమంత్రి తనవద్దకుఁ దెచ్చినవిషయములలో నెల్లవివరములనువిచారించి తెలిసికొనుచుండిరి కానిసాధకబాధకములను బూర్ణముగావిమర్శించి తెలిసికోక యొక్కయంశములోనుముందు బెట్టిన కాగితమునిమ్మంద చేప్రాలు చేయలేదు. అది చూచి యామె మొదటి ప్రధానమంత్రియైన మెల్బోర్నన్ ప్రభువు "ఒక్కరాణిదగ్గఱ పనిచేయుటకంటె పదుగురురాజులయొద్ద పనిచేయుట సులభము" అని పలికినట్లు చెప్పుచున్నారు. ఆమె తనవద్దకు తేఁబడిన కాగితములవిషయములలో నెల్ల ననేకప్రశ్నలు వేయుచుండుటయేకాక మంత్రులు చెప్పినయుత్తరములుత్సాహికరముగాతోఁచనిపక్షమునమరలనాలోచించిగాని చేప్రాలు చేయనని పట్టుమాఱునిరాకరించుచు వచ్చెను. ప్రధానమంత్రియొకప్పుడొకరాజశాసనము నామెయంగీకారనిమిత్తము తెచ్చి, కార్యసౌలభ్యమునుబట్టి దాని నంగీకరింపవలెనని యేమేమో చెప్పఁబోవుచుండఁగా నామె యాతనిమాట కడ్డమువచ్చి "ఓప్రభువా! తప్పాయొప్పాయని

విమర్శించుటకు నేను మొదటినుండియు నేర్చుకొన్నాను. కార్య 'సౌలభ్య'మన్నది వినుటకునుగ్రహించుటకును నాకిష్టములేనిమాట." అని పలికెను. అత డంతటితో నూరకుండక తనచేత నెంత బలము తోను నేర్పుతోను వాదించిదానిమీద సంతకముచేయుట రాజకార్య మునకత్యంతావశ్యకమనియతడునొక్కి చెప్పెను. "నేనుబూర్ణముగా తృప్తినొందని కాగితముమీద సంతకముచేయకుండుట నాకార్యమున కంతకంటె నత్యావశ్యకము." అని యామె బదులుచెప్పి చేవ్రాలు చేయక నిరాకరించెను. ఇది యిట్లున్నను రాణి యాప్రధానమంత్రిని మిక్కిలిగారవముతోనుమైత్రితోను జూచి యాతనియెడనత్యంతాదర మును విశ్వాసమును గలదిగానే యుండెను.

రాణిగారు రాజ్యభారమునువహించి వ్యవహరించుచుండినను తరువాత నొక సంవత్సరమునకుగానిపట్టాభిషేకమహోత్సవముజరగ లేదు. పూర్వపు రాజులు ధరించెడు కిరీటము మిక్కిలి బరువైన దగుట వలన మరల కొత్తగా కిరీటము చేయవలసి వచ్చుటచేతను మఱి కొన్ని యితరకారణములచేతను 1838 వ సంవత్సరము జూన్ నెల 28 వ తేది వఱకును రాజ్యాభిషేకోత్సవము నిలుపుచేయఁబడి యా దినమున మహావైభవముతో నడపఁబడినది. నాటిదినము పగలు పది గంటలవేళ నిరువది ఫిరంగులు కాల్పఁబడి నగరివాకిట రాజపతాక యెత్తఁబడినతోడనే రాణి బక్కింఘాము నగరు వెలువడినదని జనులు తెలిసికొనిరి. ఆమె పోవు మార్గముపొడుగునను లక్షలకొలఁది జను లావఱకే గుమికూడి క్రిక్కిఱిసియుండి, యెనిమిదిగుఱ్ఱములను బూన్చిన రాజశకటములో నెక్కిపోవుచుండినమహారాజ్ఞినివెస్టుమిన్ స్టరు దేవాల యము చేరువఱకు నొక్కరీతిగా జయజయశబ్దములతో నభినందింపఁ జొచ్చిరి. ఆ యాలయములో నాసమయమునందుఁ గూరుచుండి వేడుక చూచుటకయిస్థానమునుసంపాదించుకోగోరినవారొక్కరొక్కరినూఱాతేసి

రూపాయలు పెట్టి ప్రవేశార్హా పత్రికలుకొనవలసివచ్చెను. అసమయము నందు జరగనలసిన తంతంతయు యథావిధిగా జరిగినపిమ్మట ప్రధాన మతాచార్యుడు కిరీటమును దెచ్చి రాణిగారిశిరస్సుమీద నుంచెను.



పట్టాభిషేక మహోత్సవసమయమున ప్రధానమతాచార్యుడు కిరీటమును రాణిగారి శిరస్సుపై నుంచుట.

అప్పుడు జయఘోషములతో "ఈశ్వరుడు రాణిని రక్షించునుగాక" యను నాశీర్వాదనినాదము లొక్కపెట్టి మిన్నుముట్టెను. ఆ మెఱపరించిన కిరీటమునందు జెక్కబడినరత్నములవెలయే పదునొక్కలక్షలముప్పది వేలరూపాయలుండెను. అందు దేదీప్యమానములై నవబ్రహ్మలే 1463 చెక్కబడియుండెను. ఈపట్టాభిషేకమహోత్సవమునకు దాదాపుగా నేడులక్షలరూపాయలయినవి.

అప్పుడధికారంలోనున్న మంత్రివర్గము తాము తెచ్చినశాసనము జనప్రతినిధిసంఘములో బహుజనాంగీకారమును బడయక నిరాకరింపఁ బడినందునఁదమపనులనుమానుకోవలసినవారైరి. అందుచేమెల్బోర్న ప్రభువు ప్రధానమంత్రి పదమునువిడువఁగా నెనుటిపక్షమునకు నాయకుఁడైన సర్ రాబర్టపీలుదొరప్రధానమంత్రిత్వమును వహించెను. పార్లమెంటు మహాసభలో రెండు ప్రధానపక్షములవారుందురు. అందొకరికి స్థితిపాలనపరులనియు, రెండవవారినివృద్ధికరణపరులనియు, చెప్పవచ్చును. ఇంచు మొదటిపక్షమువా రెంతో యావశ్యకము కలిగినప్పుడుగాని పూర్వమున్నదానిని మార్చుకోఁగూడదనువారు; రెండవపక్షమువారు కాలానుగుణముగా పూర్వమున్నదానిని తఱుచుగామార్చుకొనుచుండవలె ననువారు. ఈయుభయపక్షములవారు సాధారణముగా ననేక విషయములలో భిన్నాభిప్రాయములుకలవారుగా నుందురు. జనప్రతినిధిసంఘములో నేపక్షమువారిసంఖ్య యధికముగా నుండునో వారధికారమునకువచ్చి వారిలోనివారే మంత్రులుగా నేర్పడుదురు. అధికారములోనున్నపక్షమువారికి రెండవపక్షమువా రెప్పుడును ప్రతిపక్షులుగానుండి వారు పూనినకార్యములకుఁ బ్రతికూలముగాఁ బనిచేయు చుందురు. అయినను రెండుపక్షములలోనుగలదేశాభిమాను లెప్పుడును దేశక్షేమమునే ముఖ్యముగా మనస్సునందుంచుకొనిసమయమువచ్చినప్పుడుప్రతిపక్షులతో సహిత మేకీభవించి పనిచేయుచుందురు. ఏపక్షమువా రధి

VARLA MEMORIAL LIBRARY
V.R.NARLA & SONS
D.P.R.I.
ACC. No.

మూడవ ప్రకరణము

కారములో నుందురో యాపక్షములోని ప్రభువుల భార్యలు వందలు గారవార్థముగా రాజపరివారములో జేరియుందురు. సర్ ఆలీబర్టపీల్ తాను ప్రధానమంత్రికాగానే యట్టి స్త్రీలనని ప్రత్యేకమూడవపక్షక పరివారమునుదీసివేసిక్రొత్తవారినినియమింపవలెననిరాణిగారికిక్రొత్తము వ్రాసెను. ఆపనిచేయుట కామెయంగీకరింపలేదు. అందుచేత మంత్రుల కును రాణిగారికిని కొంతవివాదము జరగెను. మంత్రివర్గములోనివారు కొందఱు పోయి యామెతో మాట్లాడిచూచిరి. దృఢనిశ్చయురాలైన యారాణిముందఱు వారియాటలు సాగినవికావు. ఈవిషయమునుగూర్చి రాణిగారు పూర్వపు ప్రధానమంత్రి యైన మెల్బోర్న ప్రభువునకు "నేనుచిత్తస్వాస్థ్యముచెడిశాంతివిడనాడి ఉన్నా ననితలఁపవలదు. వారిప్పుడునాపరివారమును దీసివేయఁజూచుచున్నారు; తేపు నాసేవకురాండ్రను సైరంధ్రులనుగూడఁ దొలగింపఁ జూతురు. వారు నన్నుపిల్లదానివలెనాడింపఁజూచుచున్నారు; నేనింగ్లండు దేశపు రాణినని వారికిఁజూపెదను." అని యుత్తరమువ్రాసెను. గౌరవపరివార మును మాత్రము తొలఁగింపవలయునని మంత్రివర్గము వినయముతో నామెకు మొదటనేవ్రాసియుండినయెడల నిట్టిచిక్కేకలుగకపోయియుం డును. ఇటువంటియసౌకర్యములు సంభవించునప్పుడాలోచనయు ధైర్య మునుజెప్పినిరంతరసహచరుఁడైయుండియుత్సాహముపుట్టించి చనవుచే నర్వామార్గమున నడిపింప స్వాతంత్ర్యముగల ప్రియతమునితోడ్పా టవశ్యాభ్యర్థనీయనుని తెలిసికొని రాణిగారుసాధ్యమైనంత శీఘ్రముగా నట్టి మహనీయుని చెట్టఁబట్ట నిశ్చయించుకొనెను. ఆమెదృష్టియందాల్బ ర్టరాజపుత్రుఁడట్టియోగ్యపురుషుఁడుగాఁగనఁబడుటయు నామెయాత నిని వరించుటయు నింతకుముందేవివరింపఁబడెను. వివాహానంతరమున పార్లమెంటుమహాసభవారాల్బర్టప్రభువునకుసంవత్సరమునకు ముప్పది వేలపౌనులు (మూడులక్షలరూపాయలు)ఇచ్చుటకేర్పఱిచిరి. రాణిగారు

తమయధికారమునుబట్టి తమభర్తకే తమరాష్ట్రములో నెల్లవారికంటె నధికగౌరవము జరగవలయునట్లు విధించిరి. ఆల్బర్టుప్రభువు 1840 వ సంవత్సరము సెప్టెంబరు నెల 11 వ తేదిని రాణిగారి యాంతరంగిక సభలో సుభ్యుడుగా జేర్చుకొనఁబడెను.

రాణిగారి చిరకాలరాజ్యపాలనమునుగూర్చిన వివరముల నిందు వ్రాయఁబూనక కొన్నిముఖ్యాంశములనుమాత్రము సూచించి యీమె రాజ్యకాలములో దేశమునకుఁ గలిగిన యభివృద్ధిని గొంత తెలుపుచున్నాను. 1848వసంవత్సరమునందుయూరపుఖండము నందంతటను రాజులను దీసివేసి ప్రజాపరిపాలన మేర్పఱుపవలెనన్న ప్రయత్నముచేత గొప్పసంక్షోభము కలిగినది. ఫ్రాన్సుదేశమునందుఁబుట్టిన మహాసంక్షోభములో జరిగిన క్రూరకృత్యములకు భయపడి యెట్లో ప్రాణములు దక్కించుకొనిపారీసునగరమునుండిపాఱిపోయి రాజు తనకుటుంబముతో స్నేత్తను మాఱుసేరితోవచ్చి యింగ్లాండు దేశమునఁ బ్రచ్ఛన్నవృత్తిని బ్రవేశించెను. అతఁడింగ్లండునకుఁ జేరక పూర్వము రాణిగారు తన మేనమామయైన లియోపాల్డు ప్రభువుపేర వ్రాసిన యుత్తరములో "(ఫ్రాన్సుదేశపు) రాజుయెక్కయు రాణియెక్కయు గతియేమైనదో యీఁకను దెలియదు. పరితాపకరమైన స్థితికివచ్చినయీకుటుంబవిషయమున మనచేతనైన దంతయుఁ జేయుదము. అయినను మనమీతని పక్షమవలంబించి ఫ్రాన్సుదేశమునందునడచుచున్న నూతనపథకమునకు విరోధముగా ధ్వజమెత్తఁజాలము. అక్కడికార్యములతో సంబంధము కలుగఁజేసికోకమనముతటస్థులమయియుందుము. ప్రజలకభిమతమయిన పాలనపద్ధతి యేర్పడినపక్షమున, మనకు ప్రధానములైన యిప్పుడున్న యెడంబడికలను దేశక్షేమమును కాపాడునిమిత్తమై వారినిహద్దులలో నుంచుటకొఱకు మనము దానినంగీకరింతము. ఇట్లుచేయుట యింపుగానుండదుకాని మనస్వప్రయోజనమునకంటెఁ బ్రజాక్షేమమునుయూరపు

ఖండముయొక్కకుశలమును మనమెక్కువగాఁ జూచుకొనవలెను."అని ప్రాసెను. రాజ్యపదభ్రష్టుఁడయి శరణార్థియయివచ్చిన లూయిస్ ఫిలిప్పును ప్రేంచిచక్రవర్తినిరాణిగారత్యంతప్రేమముతోనాదరించిగౌరవించిరి. ఇట్టి ప్రజాసంక్షోభము స్పెయిన్, ప్రష్షియా, ఆస్ట్రియా మొదలైన బహుదేశములయందుఁగలిగెనుగాని బెల్జియము దేశములోలియో పాల్డు ప్రభువుగారి సత్పరిపాలనమువలన జనులకు రాజుపైకోపోద్దీపనము కలిగించుటకుఁ జేసినప్రయత్నములన్నియు విఫలములయ్యెను. యూరపు ఖండమందంతటను ప్రజాసంరంభము కలిగిన యీ సంవత్సరములో నన్యదేశ రాజ్యాంగములనుగూర్చి యుత్తరప్రత్యుత్తరరూపముననిరు వదివేల రాజలేఖ్యములను భర్తతోను గార్యదర్శితోను నాలోచించి పంపునంతటి శ్రమ రాజుగారికిఁ గలిగెను.

1844వ సంవత్సరమునందు రషియాచక్రవర్తియైన నికాలస్ ఇంగ్లాండునకువచ్చికొంతకాలమురాణిగారినగరునందుండి యామెసత్కారమునుబొంది మరల స్వదేశమునకుఁబోయెను. అతఁడింగ్లండులోనున్న కాలములోరాణిగారితోనుతత్కాలమునందామెమంత్రులుగానుండిన పీల్ ప్రభువు, ఆబర్డీన్ ప్రభువు మొదలైన వారితోను క్రూరుఁడైన తుర్కీ సుల్తాను తన ప్రజలయిన క్రైస్తవులను బెట్టుచున్న బాధలను గూర్చి ముచ్చటించి వారి కామహమ్మదీయచక్రవర్తిమీఁదఁ గొంత దురభిప్రాయమునుగలిగించెను. ఇట్లుండఁగాఁగొంతకాలమునకాబర్డీన్ ప్రభువు రాణిగారికిఁబ్రధానమంత్రియయ్యెను. అప్పుడు రషియాచక్రవర్తి యింగ్లండురాణియు నామె ప్రధానమంత్రియు, దనపక్షమున నుందురనియు, వారొకవేళఁ బ్రతికూలురుగానున్నను వారికిజడియవలసినపనిలేదనియు, ఇంగ్లండుదేశము తనతో యుద్ధముచేయుటకు సాహసింపఁజాలదనియు, భావించి 1853వ సంవత్సరమునందు తురుష్కదేశముమీఁద దండెత్తెను. అయిననుజక్కఁగా నాలోచించినమీఁదట

రషియాచక్రవర్తి తురుష్కులబాధలనుండి క్రైస్తవులనువిముక్తులను జేయు మిషమీఁద దండయాత్రవెడలినను నిజమైన యాతనియుద్దేశ మీ నెపమున టర్కీదేశమును తద్రాజధానియైన కాన్స్టాంటునోపిల్ నగరమును స్వాధీనముచేసికొని తన్మూలమునఁగృష్ణ భూమధ్యసముద్ర ములమీఁద నధికారము వహించి తాను జిరకాలమునుండి కన్నువేసి యుండినయిండియామీఁద గట్టికడపటఁబడవలెనన్న దురాశయైనట్టు తేట పడినందున 1854వ సంవత్సరము మార్చినెలలో రాణిగారురషియా దేశముతోడి యుద్ధమును ఘోషించిరి. ఈక్రిమియాయుద్ధముసం దిం గ్లీషువారికి క్రైంచివారును దోడుపడిరి. అన్నిరాష్ట్రములవారికంటెరషి యావారికి బలిష్ఠమైన మెట్టసేనయధికముగానుండినను, మంత్రులయు సేనానాయకులయు లోపమువలన నింగ్లీషుసేనచే యుద్ధ మంతతృప్తి కరముగా నడపఁబడకపోయినను, ప్రతియుద్ధమునందును రషియావారే యోడఁ గొట్టఁబడుచు వచ్చిరి. ఇట్లు యుద్ధము ఘోరముగా నడుచు చుండఁగా 1855వ సంవత్సరము మార్చినెల 2వ తేదిని రషియా చక్రవర్తి పరమపదమునొందెను. ఆతనిమరణ మపజయమువలనఁ గలి గిన బెంగచేతనే సంభవించినట్టుకొందఱాకాలమున భావించిరి. సిబాస్ట పూల్ యుద్ధమునం దోడిపోయినతరువాత రషియావారుపరాభవము నొంది సంధిచేసికొని టర్కీదేశమును విడిచిపోవలసినవారైరి. ఈయుద్ధ మునందు జరిగిన స్త్రోత్రపాత్రమయినయంశము ఫ్లోరెన్స్ నైటింగేలను మహనీయురాలు కేవలపరోపకారచింతతో యుద్ధమునగాయపడినవారి సంరక్షణము జేయుటకయితనతోనింగ్లీషు స్త్రీలను పలువురను వెంటఁ బెట్టుకొనిపోయి వైద్యశాలలయందుగాయములతోఁబడియున్ననూఁటుల కొలఁదీ సైనికుల కుపకారముచేయుట ఆమెయొక్క ప్రోత్సాహము చేతను వర్తనముచేతనుధాత్రులుగానామె వెంటవచ్చినకాంతలందఱును వికలాంగులయినవీరభటులనుకన్నబిడ్డలనుతల్లులాదరించినట్లాదరించిరి.

అందుచేత దయాశూన్యుడైనమూర్ఖభటుడు సహితముమాత్మభ్రు
తో హృదయాంతరాళమున ప్లోరెన్సునైటింగేలుయొక్కనామమును
స్మరింపజొచ్చెను. ఆభటులలో నొకడు "ఆమె కొందఱితోశాంతవా
క్కులు పలుకును ; అంతకంటె నెక్కువమందికడమందహాసముచేసిశిర
కంపముచేయును ; ఆమె యందఱియెడ నిటువర్తించుటశక్యముకాదు-
మేమక్కడ నూఱులకొలదిగ బడియున్నాము-మే మామెనీడ మా
మీద పోకినను ముద్దుపెట్టుకొని మరల దిండ్లమీద మాతలలుచేర్చు
కొని తృప్తినొందెడువారము." అని యామెనుగూర్చియొకయధికారి
తో జెప్పెను. పురుషజన్మమెత్తినను స్త్రీజన్మమెత్తిననులోకోపకార
చింత యిట్లుగదా యుండవలెను. స్వసౌఖ్యమునుపేక్షించియన్యదేశ
ములో నగతికులయియుండినవారియుపచారమునకయి తనదేహమును
శక్తిని ధారపోసిన నైటింగేలు దొరసాని స్వదేశమునదిగినప్పుతత్సన్మ
ముచేసి గౌరవముతో నింటికిగొనిపోవ నచ్చటివారుయత్నించిరిగాని
యామెయంగీకరింపక యోడదిగియొంటిగా నింటికిబోయెను. భటులు
మొదలయినవారయిదులక్షలరూపాయలనామెపేరనిధిగానేర్పఱుచుట
కుపోగుచేసి యాధవమునామెకోరికప్రకారముగాదోసులకుపచారములు
చేయనేర్చుకొనుధాత్రులకొఱకొకవైద్యవిద్యాశాలకిచ్చిరి. ధైర్యశాలు
లైనసైనికుల విషయమునజేసినయుపకారమునకై, కృతజ్ఞతాగౌరవ
సూచకముగా సియ్యబడినదని చిత్రించిన వజ్రాలపతకమునొకదానిని
రాణిగా రామెకు బహుమానము చేసిరి.

1857వ సంవత్సరమునందు బంగాళా సిపాయీలుదొరతనము
వారిమీద తిరుగబడి యింగ్లీషువారినేకులనుసంహరించుటయుఖట్లు
తిరుగబడిన సైనికులను ప్రోత్సాహపఱిచి నానాసాహేబు కొందఱు
దుష్టులనుగూడి యనేకకూరకృత్యములను జేయుటయు, అల్పకాలము
లోనే యింగ్లండునుండి సేనలువచ్చి కలహకాండలనడచి మరల దేశ

మున నాజ్ఞను స్థాపించుటయు, ఎల్లవారును కనియు వినియునుందురు. కలహమడఁచినతరువాత జను లీకమునుం దెప్పుడును మరల నిట్టికలహములకుఁ జొరకుండ బుద్ధి తెచ్చుకొనునట్లుగా కఠినచర్యజరపవలయునని యింగ్లీషువారనేకులభిప్రాయపడిననురాణిగారు ప్రజలయెడలక్రౌర్యమును జూపక దయకనఁబఱచవలెనన్నయు త్తమపద్ధతినవలంబించియప్పటి హిందూదేశపు ముఖ్యపరిపాలకులైన కాన్నింగుప్రభువుగారి యభిప్రాయముతో నేకీభవించియాయనకుఁదగినంతయుత్సాహమునుగలిగించిరి ఇట్లు సామోపాయమును బ్రయోగించిన యాపరిపాలకాగ్రణికప్పటి యాంగ్లేయులచే "సదయప్రభు" వని పరిహాసార్థముగాఁబెట్టఁబడినయా పేరే యిప్పుడు సార్థకమయి గౌరవసంజ్ఞగాఁగొనియాడఁబడుచున్నది. రాజద్రోహకార్యమునందుఁగాని స్త్రీలవిషయమునను శిశువులవిషయమునను ఘోరకృత్యములను జరుపుటయందుగాని దోషులని స్థాపింపబడిన వారినందఱిని శిక్షాస్మృతి ననుసరించి కఠినముగాదండించుటయావశ్యకమని మీయభిప్రాయముతో నేకీభవించుచు, ఇప్పుడు హిందూదేశమునందున్న యాంగ్లేయులలో నత్యధిక సంఖ్యాకులు సామాన్యముగా స్వదేశస్థులందఱిమీఁదను బగదీర్చుకోవలెననిమరాగ్రహావేశముచేత చేయుచున్న యుపద్రవములకుఁ బ్రతికూలముగా ధైర్యముతో మీరాచరించుచున్నదృఢప్రయత్నమునుబలపరుచుచున్నానని రాణిగారు కాన్నింగుప్రభువుగారికి వ్రాసిరి. ఈసైనికసంక్షోభము శాంతిపొందినపిమ్మట హిందూదేశరాజ్యపాలనము తూర్పిండియావాణిజ్యసంఘమువారినుండితొలఁగించి తామస్వయముగాఁ జేకొన్నప్పుడుచేయనుద్దేశించిన ప్రకటనముయొక్కచిత్తు రాణిగారికి ప్రధానమంత్రియైన డెర్బీప్రభువుగారిచేబంపబడి, నూతనముగావివాహముచేయఁబడిప్రస్తావదేశములోనున్న పెద్దకుమారితను మొదటిసారిచూడఁబోవఁబ్రయాణసన్నాహములోనున్న సమయమునం దందెను. అప్పు డాచిత్తుకాగితము

నామెచదివి యది భావమునందుఁగాని, భాషయందుఁగాని సమయము నకుఁ దగినదిగా నుండలేదని భావించి, తన యాక్షేపణముల నన్నిటిని బూర్ణముగా నప్పుడు సన్నిధానమునందుండిన మంత్రియయిన మాల్మెస్ బెరీప్రభువుతో వివరించి చెప్పి, ప్రధానమంత్రి కీక్రిందరీతిని ఉత్తరమును వ్రాసెను.—

"హిందూదేశ ప్రకటనమునుగూర్చినతనయాక్షేపములను డెర్బీ ప్రభువుతో వివరముగాఁ దెలుపుటకు రాణి మాల్మెస్ బేరీప్రభువును కోరినది. తమకొక్కపరిపాలనమును స్వయముగా వహించుసప్పుడు పదికోట్లకంటె నెక్కువసంఖ్యగల ప్రాగ్దేశప్రజలకు ఘోరమైన ప్రకృతి క్షోభానంతరమున తనభవిష్యత్పరిపాలనము చెల్లింపవలసిన ప్రతిజ్ఞలను జేయుచు తనపరిపాలనముయొక్క మూలతత్వములను వివరించుచు వచించుకాంత ప్రకృతికోమలయైన మహారాజ్ఞియని మనసునందుంచుకొని, డెర్బీప్రభువుగారు తమ సరసభాషతో దీనిని స్వయముగా వ్రాసెడుపత్రమున రాణి యెంతో సంతోషించును. అటువంటి లేఖ్యము ఉదారభావమును దయాళుత్వమును పరమతద్వేషరాహిత్యమును వెల్లడించుచు, బ్రిటిష్ రాజ్యములోని ప్రజలతోడి సమస్థితియం దుంచఁబడుటచేత హిందువులు పొందెడు స్వాతంత్ర్యములను నాగరికతకు ఫలముగాఁ గలిగెడు సుఖసంపదలను డెలుపవలెను."

కాన్నింగుప్రభువు హిందూదేశ ప్రధానపరిపాలకుఁడును రాజ ప్రతినిధియునై యుండినకాలములో 1858 వ సంవత్సరము నవంబరు నెల 1 వ తేదిన రాణిగారు స్వయముగా హిందూదేశ రాజ్యభారమును గైకొన్న ప్రకటనము సమస్తప్రదేశములయందును బహిరంగముగాఁ జదువఁబడినది. ఆప్రకటనమునుండి రెండుమూడువాక్యముల నిందుదాహరించుట యనావశ్యకముకాదనియెంచి యట్లుచేయుచున్నాను—

"క్రైస్తవమతమునొక్క సత్యమును మేము దృఢముగా నమ్మిన వార మయి మతమువలన గలిగెడుచిత్తశాంతిని మేము కృతజ్ఞతతో నొప్పుకొనుచున్నవార మయ్యును, మావిశ్వాసములను మాప్రజలలో నెవరిమీదను నిర్బంధించుకోరికగాని స్వాతంత్ర్యము గాని మాకులేదని చెప్పుచున్నాము. తమతమ మతవిశ్వాసములనుబట్టి గాని యాచారములనుబట్టిగాని యెవ్వరు నేవిధముగాను మావలన నిగ్రహమునుగాని యనుగ్రహమునుగాని పొందక యందఱును సమానముగా ధర్మశాసనములవలని సంరక్షణమును నిష్పక్షపాత ముగా బొందవలయుట మా యభిమతమును మాకు సంతోషకర మునునని మేము ఘోషించుచున్నాము. మాప్రజలలో నెవ్వరి యొక్క మతవిశ్వాసములతోను పూజావిధానములతోను తా మేవిధ మైనసంబంధమును మాక్రిందియధికారు లెవ్వరును కలుగఁజేసికోఁ గూడదనియుఁ, గలుగఁజేసికొన్నయెడల మాయాగ్రహమున కట్టి వారు పాత్రులగుచురనియు మేము దృఢముగా విధించుచున్నాము.

మాప్రజలయినంతవఱకు వా రేజాతివార యినను ఏ తెగవార యినను సరే విద్యవలనను సామర్థ్యమువలనను సద్వర్తనమువలనను దాము చక్కఁగా నిర్వహించుట కర్హులయినవారు మాప్రభుత్వము లోనిపనులకు యథేచ్ఛముగాను నిష్పాక్షికముగాను చేర్చుకొనఁబడ వలయుట మాచిత్తమయియున్నది.

* * * * *

ఈశ్వరానుగ్రహమువలన దేశములో స్వస్థత మరల కలిగిఁపఁ బడినప్పుడు హిందూదేశముయొక్క నెమ్మదియైనకర్మలను బ్రోత్సాహ పఱచుటయు జనోపయుక్తములును వృద్ధికరములునైనపనులను పెంపు చెందించుటయు దేశములో నున్న సర్వ ప్రజలయొక్కలాభకొఱకు పరిపాలనము జరపుటయు మాయత్యంతాభిలాషయై యున్నది. మా


బలమువారిసంపదలోను, మాక్షేమమువారిత్రస్తిలోను,మాయుత్తమ
ప్రతిఫలమువారికృతజ్ఞతలోనుండును. సర్వశక్తుడయినయీశ్వరుడు
మాకును మాక్రింది నధికారములోనుండువారికిని మాయాయభీష్టము
లను ప్రజలమేలుకొఱకు కొనసాగించుటకు శక్తిని బ్రసాదించునుగాక!''

FROM PHOTO : HUGHES AND MULLINS.

పంచాదశవత్సర రాజ్యపాలనోత్సవమునాటి రాణిగారి రూపము.

1877 వ సంవత్సరము జనేవరు నెల 1 వ తేదిని రాణిగారు హిందూదేశ చక్రవర్తినీ బిరుదమును వహించినట్లు డిల్లీనగరమునందు జేయఁబడినమహాసభలో నప్పటిరాజప్రతినిధి యగు లిట్టన్ ప్రభువు గారిచేఁబ్రకటింపఁబడెను. ఈమహాసభకీ భరతఖండమునందుఁగలమహా రాజులును రాజులును నితరప్రముఖులునుబోయి యానందించిరి. ఇంత గొప్పసభ మనహిందూస్థానమున నూర్వమెప్పుడును జరిగియుండలేదు.

1887 వ సంవత్సరము ఫిబ్రవరినెల 16 వ తేదిని రాణిగారి పంచాదశ్వత్సర రాజ్యపాలనోత్సవముడఫ్రిన్ ప్రభువుగారు మనదేశము నకు రాజప్రతినిధిగానుండినప్పుపదిసంవత్సరములక్రిందటమహాపై భవ ముతో హిందూదేశమునందంతటను జరపఁబడినది. ఆసమయమునం దిచ్చటిప్రజలు రాణిగారిపేర జనోపయుక్తము లయినధర్మకార్యము లనేకములు చేసి తమయవ్యాజరాజభక్తిని వెల్లడించిరి. ఆమహో త్సవ సమయము నందిచ్చటనుండిన రాజప్రతినిధి డఫ్రిన్ ప్రభువుగారి రూపమీక్రిందిపటమున జూపఁబడియున్నది—



ఈయన హిందూదేశమునకుఁ బ్రధానపరిపాలకుఁడుగా నియమింపఁబడి పంపఁబడునప్పుడు శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి యనపత్నీతిలకమును

దమయొద్దకు రప్పించుకొని యామెతో హిందూదేశస్త్రీలవిషయమయి చేతనయినంతమేలు చేయవలసిన దని సెలవిచ్చిరి. ఆమెయు రాణిగారి యాజ్ఞ శిరసావహించి హిందూదేశమునకు రాగానే డఫ్రిన్ ప్రభ్వి నిధి యను పేర నిప్పుడు పరగుచున్ననిధిని స్థాపించెను. ఆనిధియొక్క



FROM PHOTO RUSSELL AND SONS

షష్టిసంవత్సర రాజ్యపాలనోత్సవమునాటి రాణిగారి రూపము.

సాహాయ్యమున స్త్రీలకొఱకు వైద్యశాలలు పెట్టుటయు వైద్యరాం
ద్రను ధాత్రులను నియమించుటయు మొదలయినపనులు జరుగుచున్నవి.
కొంతకాలముకిందట పునానగరమునందుండిన యొకరాణియొక్కదీర్ఘ
వ్యాధిని కుదిర్చిన యొకయింగ్లీషువైద్యురా లింగ్లండునకుఁ బోయి
నప్పుడు శ్రీవిక్టోరియా మహారాజ్ఞి గారిని సందర్శించి, హిందూదేశస్త్రీల
యవస్థనుగూర్చి యారాణిశ్రీమహారాజ్ఞి గారితోనిన్నవింపుమన్నసందేశ
మును నివేదించుటచే మనదేశమున కీమహోపకారము కలిగినది. ఆ
సందేశమునునివేదింపఁగానేశ్రీమహారాజ్ఞి గారుపునారాణికిసాదరలేఖను
బంపుటయే కాక "హిందూదేశస్త్రీలయొక్క సంతాపకర మైనస్థితిని
తొలఁగించుటకుఁ జేయఁబడుప్రతిప్రయత్నమును మాకు సంతోషకర
మని సర్వత్ర తెలియ నభిలషించుచున్నాము." అని తెలిపిచ్చిరి.

ఈ 1897 వ సంవత్సరమున రాణిగారి రాజ్యపాలనమునకుషష్టి
పూర్తియైనందున జూన్ నెల 21వ తేదిని వజ్రోత్సవమునుపేరహిందూ
దేశమునందెల్లయెడలను మహోత్సాహముతోను మహావైభవము
తోను కన్నులపండువుగా నుత్సవములు చేయఁబడినవి. ఈయుత్సవ
సమయమునందు ప్రభుభక్తిని దెలియఁజేయుటకయి యనేకసంస్థానాధి
పతులును ధనికులును రాణిగారిపేర పెక్కు ధర్మకార్యములను జేసిరి.
అంతేకాక యీసంతోషసమయమునందు కారాగృహవాసులలోసద్వ-
ర్తనముకలవారు నూఱులకొలఁదిబంధవిముక్తులుఁగాఁజేయఁబడిరి.మఱి
యు నూఱురూపాయలకు మించని చిన్నమొత్తములను తీర్చలేక వాని
నిమిత్తమయి ఋణప్రదాతలచే చెఱసాలలయందుఁ బెట్టింపఁబడినఋణ
గ్రస్తులయప్పులను దొరతనమువారు తీర్చి వారి నందఱను విడిపించిరి.
ఈయుత్సవసమయమునాఁటి రాణిగారిరూపమిందలిపటమున జూపబడి
యున్నది. ఈరూపమునకును పదిసంవత్సరముల క్రిందట జరిగిన పంచా
దశ్వత్సర రాజ్యపాలనోత్సవమునాఁటి రూపమునకునుముఖమునఁదెంతో

వ్యత్యాసము కనఁబడుచున్నది. ఇప్పటి రూపమునందు వార్ధక్యచిహ్నములు మఱింతస్పష్టముగాఁ గానఁబడుచున్నవని వేఱుగఁ జెప్పవలసిన యక్కఱలేకయే దృష్టివాతి)ముచేతనే యెల్లవారికి గోచరమగును. ఈవజ్రోత్సవకాలములోను మనకిప్పుడు రాజప్రతినిధిగా నున్న యెల్జిజ ప్రభువుగారే హిందూదేశ ప్రధానపరిపాలకులుగానుండిరి. ఈయెల్జిజ ప్రభువుగారి రూప మీపటమునఁ బ్రదర్శింపబడినది—



రాజభక్తిని వెల్లడించుటకయి సిమ్లానగరమునఁ జేయఁబడినమహా సభయందు రాజులు మొదలయినప్రముఖులసమక్షమునం దీయనరాణి

గారిపరిపాలనమునుగూర్చి మంచి ప్రసంగమును జేసియున్నారు. ప్రజల క్షేమాభివృద్ధులకొఱకు సత్పరిపాలనచేయుచు రాణిగా రింకను జిర కాలము వరిలుదురుగాక!

ఇతరస్థలములయందప్పుడప్పుడక్కడక్కడయుద్ధములుజరుగుచు వచ్చినను విక్టోరియారాజ్ఞి గారిపరిపాలనములో స్వదేశమునందు యుద్ధ ములులేక నెమ్మదిగలిగియున్నందున దేశమత్యంతాభివృద్ధికి వచ్చినది. ఈమె రాజ్యమునకువచ్చిన 1837 వ సంవత్సరమున బ్రిటిషుద్వీపముల లోని జనులసంఖ్య 26000000 లు; ఇప్పుడదియుచుమించుగాద్విగుణ మయి దాదాపుగా 40000000 వఱకు వచ్చినది. ఈమెకాలములో జయింపఁబడినక్రొత్తరాజ్య మే యూరపుఖండ మంతయుఁ గలిసిన దానికంటె నాఱవపాలు పెద్దదిగా నున్నది. ఇప్పు డీమెరాజ్యము 11399316 చదరపుమైళ్లువిస్తీర్ణమయి ప్రపంచములోని భూభాగము లో నైదవపాలుకంటె హెచ్చుగా నున్నది. ఇప్పు డీమె పరిపాలనము క్రిందనున్న దేశములయొక్క జనసంఖ్య 402514000 లయి లోకము లోని జనసంఖ్యలో నాలవవంతుకంటె నెక్కువయియున్నది, శ్రీవిక్టో రియామహారాజ్ఞి సింహాసనమునకువచ్చిన సంవత్సరమున హిందూదేశ ములో నింగ్లీషువారిస్వాధీనములో నున్న భాగముయొక్కవైశాల్యము 560000 చదరపుమైళ్లు; ఇప్పుడు 1068000 చదరపుమైళ్ళు. అప్పుడీ హిందూదేశముయొక్క జనసంఖ్య 100000000 లు; ఇప్పుడది త్రిగుణ మయి రక్షితసంస్థానముల దానితోడఁ గలుపుకొని 300000000 లయి నది. రాణిగారు రాజ్యమునకువచ్చిన సంవత్సరమున సన్నూట డెబ్బది లక్షుల పౌనులుగానుండిన బ్రిటిషుద్వీపములవలనియాదాయ మిప్పుడు వేయిలక్షులపౌనులయినది. 1840వసంవత్సరమునుండు 120000000 ల పౌనులుగానుండినబ్రిటిషుద్వీపములయొక్కయితరదేశములతోడివాణి జ్యము1890వ సంవత్సరమున 700000000 ల పౌనులయిదుకోట్లు

పెరిగినది. 1837 వ సంవత్సరమునందు పందొమ్మిదికోట్ల రూపాయలు గానుండిన హిందూదేశముయొక్క యితరదేశములతోడి వాణిజ్యము 1895 వ సంవత్సరమునాటి కిన్నూరుకోట్లరూపాయలకు వృద్ధి పొందినది. 1837 వ సంవత్సరమునందు హిందూదేశముయొక్క యెగుమతి దిగుమతులు రెండుకోట్ల పదిలక్షలపౌనులు; 1897 వ సంవత్సరమునందు పదునాఱుకోట్లపౌనులు. రాణిగారు ప్రభుత్వమునకువచ్చిన సంవత్సరమునం దింగ్లీషువారి సేనయంతయుఁ గలిసి 101580 ది సైనికులను గలదిగానుండెను; అప్పుడాసేనలో 19000 లు హిందూదేశములోను, 20000 ఐర్లండులోను, ఉండెను. ఇప్పుడింగ్లీషువారి రాణువ 690000 ల సైనికులను గలదిగా నున్నది. క్రమమైన యాసేనగాకయాయుధవిద్యయందు శిక్షితులైనవారు స్వేచ్ఛాసైనికులుతొమ్మిదిలక్షలు వలసినచో యుద్ధసమయములయందు స్వరాష్ట్రరక్షణార్థముగా వత్తురు. రాణిగారు రాజ్యమునకువచ్చినసంవత్సరమునందునిప్పుపుల్లలు మొట్టమొదట చేయఁబడినవి. ఈమెరాజ్యారంభకాలమునకుఁ గొంతముందే విద్యుచ్ఛక్తికనిపెట్టఁబడినను, వైద్యుతదీపములు, వైద్యుత తంత్రులు మొదలయినవి యీమెరాజ్యకాలముననే స్థాపింపఁబడియిప్పుడు తంత్రీవార్తలు ప్రపంచముయొక్క నానాముఖములఁ బంపఁబడుచున్నవి. 1837 వ సంవత్సరము జూన్ నెల 20 వ తేదిని సింహాసన మెక్కినరాణిగారి రాజ్యభారవహనవార్తను హిందూదేశములోని రాజకీయవ్యవహారపత్రికలో అగష్టునెల 25 వ తేదిలోపలఁ బ్రచురించుట కవకాశము చిక్కనియీకాలము పోయి విద్యుచ్ఛక్తిసాహాయ్యమున నీసంవత్సర మింగ్లండులోని యీమె షష్టిపూర్తిపరిపాలనోత్సవవార్తనాదినమునసే తంత్రీముఖమున హిందూదేశములోని వార్తాపత్రికలలోఁ బ్రకటించుటకవకాశముకలిగినది. రాణిగారు సింహాసనమారోహించిననాఁటికిఁ బ్రపంచమునం దంతటను 1600 మైళ్ళ పొడుగుననే

యుండినయయోమూర్ధమిప్పుడు 420000 మైళ్ళపొడుగునకువ్యాపించి
నది. ఆకాలమునం దావిరిబండ్లు గంట కిరువదిమైళ్ళపోవుటయేయధిక
వేగమని జనులాశ్చర్యపడుచుండినను, అప్పటివారేమప్పుడనేకులుపొగ
బండ్లు సాధారణముగా గంట కిఱువదిమైళ్ళచొప్పునఁ బోవుచుండినను
వింతపడకుండుట కలవడియున్నారు.

ఇఁక మన హిందూదేశమున కీమెరాజ్యకాలములోఁ గలిగిన
లాభములను మాత్రము కొన్నిటిని దెలిపి యీచరిత్రము నింతటితో
ముగించుచున్నాను.

1. ఈమె రాజ్యకాలములో హిందూదేశమునందువ్యవసాయ
మెంతో యభివృద్ధిగొందినది నదులకానకట్టలుకట్టి వృథాగాజలమును
సముద్రగామి కాకుండ నిలిపి సస్యములు మొదలయినవాని కుపయోగ
పడునట్లుచేయుటచేఁబూర్వకాలమునం దుప్పుపట్టిలుగాను గహనములు
గాను నుండు పనికిమాలినచేల లిప్పుడు పంటభూము లయినవి. ఈ
నదులనుండి యిప్పుడు తొమ్మిదివేలమైళ్ళు పెద్దకాలువలును, నిరువదివేల
మైళ్ళు పంటకాలువలును ప్రవ్వఁబడి జలము సస్యక్షేత్రములకుఁ బ్రవ
హింపఁ జేయఁబడుచున్నది. మన దేశమునం దిప్పుడు జనసంఖ్య పూర్వ
మునకంటెమూడురెట్లు హెచ్చయినను, ఇచ్చటిపంట జనులకు చాలఁగా
మిగిలినది సంవత్సరమున కెనిమిదికోట్లరూపాయల ధాన్యాదులితర దేశ
ములకు విక్రయింపఁబడు చున్నవి. ఈధాన్యాదు లితరదేశముల కెగు
మతిచేయఁబడకయీదేశమునందే నిలువయుంచఁబడెడుపక్షమున వాని
తో మతి యేఁబదిమైదులక్షలజనులు బ్రతుకవచ్చును. ఇట్లయ్యును
పురాణములలో వర్ణింపబడినట్లు ద్వాదశవర్షక్షామములు లేక పోయి
నను వర్షాభావముచేత మనదేశమునందప్పుడప్పుడు కాటకములు సంభ
వించుచునేయున్నవి. అయినను బూర్వకాలపు కఱవునకును నిప్పటికా
లపుకఱవునకును నెంతో వ్యత్యాసమున్నది. 1770వ సంవత్సరమునందు

బంగాళమునకు క్షామమువచ్చినప్పుడునూటికి ముప్పదిముగ్గురువంతునఁ
జచ్చిరి.1877వసంవత్సరమున కఱవువచ్చినప్పుడుపస్తువలననువ్యాధుల
వలనను మృతినొందిన వారునూటికై దుగురికంటె హెచ్చుగాలేరు. ఈ
సంవత్సరమున వచ్చినమహాక్షామమునఁ జచ్చువారిసంఖ్యయంతసహిత
ముండదు. బూర్వపుక్షామములోజనులాకులనుగడ్డినికొన్ని చోట్లశవము
లనుసహితముతినిరి;ఇప్పుడట్టిదుస్థితియెంతటికఱవులోనుబట్టదు. ఇప్పు
డు పంటభూములయొక్కవెలలు పూర్వమునకంటెబదిరెట్లు హెచ్చుచు
నని. పూర్వకాలమునందు సేద్యముచేయబడునేలయిప్పటికంటెనెంతో
తక్కువగానుండినను మొగలాయిచక్రవర్తుల రాజ్యకాలములోభూమి
పన్ను 1655 మొదలుకొన్ని 1761 వసంవత్సరమువఱకును మొత్త
ముమీఁద సంవత్సరమునకు ముప్పదిరెండుకోట్లరూపాయలు గైకొనఁ
బడెను; ఇప్పుడింత యెక్కువనేల సేవ్యముచేయఁబడు చున్నను భూమి
పన్ను సంవత్సరమున కిరువది కోట్లరూపాయలకంటె హెచ్చుగావచ్చు
చుండలేదు. ఇతర మహమ్మదీయప్రభువులకాలములోను స్వదేశప్రభు
వులకాలములోను భూమిపన్నుకు పరిమితిలేకపోయినను మహమ్మదీయ
చక్రవర్తులందఱలోను మహాధర్మాత్ముఁడని పేరుపడిన అక్బరుచక్రవర్తి
కాలములో 1587వసంవత్సరమునకు తోడర్‌మాలేర్పఱిచినభూమిపన్ను
పంటలో నూటికి ముప్పదిమూడువంతున నుండెను; ఇప్పుడింగ్లీషువాడు
గైకొనుభూమిపన్ను దానిలోనాలవపాలుకంటె హెచ్చుగాలేదు.

2 ఇప్పుడు ప్రయాణమున కెక్కువ సదుపాయము లేర్పడి
యున్నందున వాణిజ్య మంతకంతకు హెచ్చుచున్నది. విక్టోరియాచక్ర
వర్తిని రాజ్యమునకువచ్చినకాలమునకుమనదేశములోకంకరవేసిచక్క
పఱచిన బాటలేలేవు; ఇప్పుడు లక్ష్మైళ్ళ నిడుపుగల మంచిబాటలు
దేశమునందంతటను వేయఁబడియున్నవి. అప్పుడీదేశములో నయో
మార్గమన్నపేరే తెలియదు; ఇప్పుడు దాదాపుగా నిరువదివేలమైళ్ళ

పొడుగున నినుపదారి వేయఁబడి యున్నది. కాశికిఁ బోయినవాఁడును గాటికిబోయినవాఁడునుసమానుఁడన్న లోకోక్తి యిప్పటికినివాడుకలో నున్నను, ఇప్పుడు కాశీయాత్రయనఁ బొడుగూరికిఁ బోయివచ్చుటతో సమానమయినది. ఇప్పుడు గంగ, యమున మొదలయిన నదులకనేక ములకు వంతెనలుకట్టఁబడివానిపయినుండిబండ్లునిరాటంకముగానడపఁ బడుచున్నవి. ఈదేశమునందలి సముద్రతీరపట్టణముల కెల్లను పొగ యోడలు వారవారమునువచ్చి యాత్రాపణులను వాణిజ్యవస్తువులను మహావేగముతో నొకదేవునుండి యొకదేవున కవలీలగాఁ గొనిపోవు చున్నవి. ఈయన్నిమార్గములచేతను వాణిజ్యమభివృద్ధియయి దేశము ధనసంపన్నమగుచున్నది. 1850వసంవత్సరమునాటికి పదిలక్షలరూపా యల జనపనారకంటె నెక్కువగానెగుమతిచేయఁబడనిఈదేశమునందు 1887 వసంవత్సరమునాటి కఱువది రెట్లనఁగానాఱుకోట్లరూపాయల జనపనార యితరదేశముల కెగుమతిచేయునంతటిమంచిదశ వచ్చినది. 1850 వ సంవత్సరమునాటి కీదేశమునందు కోటిముప్పదిలక్షరూపా యలప్రత్తికంటె నెక్కువగా నెగుమతిచేయఁబడుదుండలేదు. 1865 వ సంవత్సరము నాటికి ముప్పదిరెట్లెక్కువ యనఁగాముప్పదికోట్లడెబ్బది రైదులక్షల రూపాయలప్రత్తి యెగుమతచేయఁబడు మంచిస్థితిసంభ వించినది. 1865 వ సంవత్సరములోమనదేశమునుండి యఱువదతో మ్మిదికోట్లరూపాయలసరకులన్యదేశములకెగుమతిచేయబడినవి.1887 వ సంవత్సరమునాఁటి కెగుమతిచేయఁబడుసరకులవెల యెనుబదియెనిమిది కోట్లరూపాయలకు హెచ్చినది. ఈకడపటిసంవత్సరమునఁబూర్వకాల మునం దెన్నడును పైరైనవిననితేయాకు మనదేశమునుండియితరదేశ ముల కైదుకోట్లరూపాయిల వెలగలది యెగుమతిచేయఁబడినది. ఇప్పు డితరదేశములనుండి యీదేశమునకు దిగుమతిచేయఁబడుసరకుల వెల కంటెనీదేశమునుండియితరదేశములకునెగుమతిచేయఁబడుసరకుల వెల

సంవత్సరమున కిరువదియొక్క కోట్లరూపాయలు హెచ్చుగానున్నది. ఈ యిరువదియొక్కకోట్లరూపాయలలో నయోమార్గాదులకొఱకుఁజేయ బడినబుణముల వడ్డికిందను నింగ్లండులోనయ్యెడు వ్యయములక్రిందను బంపఁబడెడుపదునాలుగుకోట్లరూపాయలునుపోఁగామిగిలిన యేడుకోట్ల రూపాయలకును వెండిబంగారము లీదేశమునఁబ్రతిసంవత్సరమును జేరు చున్నవి. పూర్వకాలమునందు పెంకుటిండ్లు చూడఁబడనిపల్లెలయంను సహితముదివ్యభవనములును మేడలును లేచుచుండుట యే దేశముయొక్క యిప్పటిసుభిక్షతను, సంపన్నతను ఘోషించుచున్నది. పూర్వముక అవు దినములలో నొకచోటఁబండినపంట యొకచోటకుగొనిపోవ్రుటయెంతో దుష్కరముగా నుండెను; ఇప్పు డావిరియంత్రములు మొదలైనవాని ద్రోడ్పాటున నొకచోటిపంట నొకదేశమున కతిసులభముగాఁ గొనిపో వచ్చును. 1854 వ సంవత్సరమునందు మొట్టమొదట నావిరిబలము తో బట్టలు నేయుయంత్రము బొంబయినగరమునందు స్థాపింపఁబడినది. ఇప్పుడట్టివినూటనలువదియంత్రములవఱకుమన దేశమునందక్కడక్కడ నెలకొల్పఁబడి వానిలో నూటయేబదివేలమంది పనిచేయుచున్నారు. పూర్వము కాగితముచేయుయంత్రములుహిందూదేశమున లేవు. ఇప్పటి కిని ప్రతిసంవత్సరమును ఏఁబదిలక్షలరూపాయలు వెలచేయు కాగితము లితరదేశములనుండి మనదేశమునకు వచ్చుచున్నవి. 1896వ సంవత్స రాంతమునకు మనదేశమున కాగితములుచేయుయంత్రములుపదిపెట్టఁ బడి వానియంను దాదాపుగానఱువదిలక్షల రూపాయల కాగితములు చేయఁబడుచున్నవి.

ఏ పూర్వకాలమునం దొకరిచేమవార్త నొకఁడు తెలిసికొనుట గ్రామాంతరవాసుల కత్యంతదుర్ఘటముగానుండెను. రాణిగారు రాజ్య మునకు వచ్చినసంవత్సరములో ననఁగా 1837 వ సంవత్సరమునందు హిందూదేశమున మొట్టమొదట పోషణకార్యస్థానములేర్పఱుపఁబడి

నవి. అప్పుడబొంబయినగరమునుండికలకత్తానగరమునకుత్తరముపంప వలెనన్నచో నొకరూపాయయిఖ్యవలసివచ్చుచుండెను. ఇప్పుడరణా తోనో మూడుదమ్మిడీలతోనో యత్యల్పకాలములోనే యొకరిక్షేమవా ర్తనొకడుసేతువ్రమొదలుకొనిహిమాచలమువఱకునుగలప్రతిగ్రామము నకునుబంపవచ్చును. ఒకరూపాయయో యరరూపాయయో వ్యయ పెట్టెడుపక్షమున నాటివార్తను నాడో మఱునాడో యందునట్లుగా నాసేతుహిమాచలాంత మైనభరతఖండమునం దెక్కడకైనను తంత్రీ ముఖమునఁబంపవచ్చును. విద్యుచ్ఛక్తిచేతవర్తమానములనుబంపుటకై యిప్పుడు మనదేశమున లక్షలువదిరూపాయలవేలమెళ్ళు పొడగునతీగెలు వేయఁబడియున్నవి. ఇప్పుడీదేశమునుండిప్రపంచములోని యున్నిముఖ్య దేశములకును తంతిమార్గమున వార్తలను బంపవచ్చును. వార్తాహరణము నిమిత్తమయి యిప్పుడు సముద్రములోసహితము నూటఁడెబ్బది వేలమైళ్ళు పొడుగున నినుపతీగెలు వేయఁబడి యున్నవి.

4 రాణిగారి ప్రభుత్వమారంభమయినతరువాత జనులయొక్క యారోగ్యాభివృద్ధికయి యెన్నోమార్గము లేర్పఱుపఁబడినవి. ప్రధాన పట్టణములయందు వైద్యవిద్యాశాలలు స్థాపింపబడినవి; పట్టణములలో మాత్రమేకాక గొప్పగ్రామములలోసహితము ధర్మార్థముగా మంచు లిచ్చెడు వైద్యశాలలు పెట్టఁబడినవి. గొప్పపట్టణముల కనేకముల కయోనాళమార్గమున శుద్ధజలమువచ్చు సదుపాయమేర్పఱుపఁబడినది; టీకాలువేయుట నిర్బంధముచేయు శాసననిర్మాణమువలన స్ఫోటకము వలని బాధలు తగ్గింపఁబడినవి.

5 విద్యాభివృద్ధికయి యెన్నెన్ని విధములనో ప్రయత్నములు చేయఁబడుచుండుటచేత జనులలో జ్ఞానాభివృద్ధియు దురాచారనివృ త్తియు నంతకంతకు హెచ్చుచున్నవి. 1857 వ సంవత్సరమునం దీదేశ మున మొట్టమొదటమూడుసర్వకళాశాలలుస్థాపింపఁబడినవి. 1887 వ

సంవత్సరమునాఁటి కీదేశమునందలి శాస్త్రపాఠశాలలయొక్కయు నితర పాఠశాలలయొక్కయు సంఖ్య నూట ముప్పదివేలయి యందు మూడు కోట్ల యేఁబదిలక్షల విద్యార్థులువిద్యాభ్యాసము చేయుచుండిరి. ఇప్పుడు విద్యావిషయమున సంవత్సరమునకు రెండుకోట్ల యేఁబదిలక్షలరూపాయలు వ్యయపెట్టఁబడుచున్నవి. రాణిగారు రాజ్యమునకువచ్చినప్పటికీ దేశమునందు స్వదేశీయులచేఁ బ్రచురింపఁబడువృత్తాంతపత్రికలునాలుగై దేయుండెను; ఇప్పుడవిననూన్నూఱువఱకు వృద్ధిపొందినవి. స్త్రీవిద్యాభివృద్ధికి ప్రోత్సాహముకలిగింపఁబడినది; సహగమనము, శిశుహత్యలు, నరబలులుగాలపుసిసులు మొదలయినవి,మాన్పఁబడినవి;వితంతువివాహములు శాస్త్రీయములుగాఁ జేయఁబడినవి; పాశకరులబాధలు రూపుమాపఁబడినవి.ఉత్తరహిందూస్థానమునందుపాశకరులనునొకతెగవారు వణిజులవలెనుయాత్రాపరులవలెను దేశసంచారముచేయుచుమార్గస్థుల మెడల కాకస్మికముగా తమచేతిపాశములను తగిలించి లాగిచంపివారి సొత్తు నపహరించెదువారు.వీరు కాళికోపాసకులు; ఈనరహత్యలు దేవికి ప్రీతికరముగానుండుననివీరునమ్ముదురు. తరములనుండి యీక్రూరవ్యాపారముచేజీవనముచేయుచువీరిలోకొందఱొక్కరొక్కరు నూఱేసిమందిని జంపినవారుసహితముండిరి. రాజ్యాంగవిషయములయందును నెంతోయభివృద్ధికలిగి,మునుపటివలెఁగాకయిప్పుడు ప్రాణములకునుధనమునకును నెక్కువరక్షణముకలిగినది;పూర్వమువలెదొంగతనమొవృత్తిగాఁగలజాతులవారిప్పుడులేరు; బందిపోటుదొంగతనము లించుమించుగారూపుమాసినవి;లంచములుతగ్గినవి; రాజ్యాంగవిషయకములైన స్వాతంత్ర్యములుజనులకు క్రమక్రమముగా నియ్యఁబడుచున్నవి. 1853వ సంవత్సరమున మొట్టమొదటశాసననిర్వాణసభ లేర్పఱుపఁబడినప్పుడందలిసభ్యులందఱును దొరతనమువారికొలుపుమకాంట్రుగానేయుండిరి. 1861 వ సంవత్సరమున దాసభలోరాజకీయోపకోశములు కానివారినిసహితము

చేర్చుకొనున ట్లేర్పాటు జరగుటయేకాక యందు కొందఱుస్వదేశస్థులు సహితము నియమింపఁబడిరి. 1871 వ సంవత్సరమునందు నగరపాలి శుద్ధ్యవిచారణ సంఘములును స్థలనిధి సంఘములును బెట్టఁబడి స్థానిక స్వపరిపాలనము కొంతహిందువులకియ్యనారంభింపఁబడినదికానియప్పటి సభికు లందఱును దొరతనమువారిచే నియమింపఁబడినవారుగా నే యుండిరి. ఆసభికులలోఁ గొందఱినేర్పఱచుకొనుస్వాతంత్ర్యము1883వ సంవత్సరమునఁ ప్రజల కియ్యఁబడినది. 1893 వ సంవత్సరమునందు శాసన నిర్మాణసభలోఁ గొందఱు సభికుల నేర్పఱచుకొనుటకుపురపాలి శుద్ధ్య విచారణ సంఘములకును స్థలనిధి సంఘములకును స్వాతంత్ర్య మియ్యఁబడినది. ప్రజలు ప్రభుభక్తిగలవారయి తా మట్టిస్వాతంత్ర్య ములను బొందుట కర్హులయిసట్లు తమవర్తనమువలనఁ జూపినచో నింకను బెక్కుస్వాతంత్ర్యములు కాలక్రమమున నియ్యఁబడు ననుటకు సందేహములేదు.

ఈచరిత్రమునుజదువఁదటస్థించువారందఱునుసత్యప్రియత్వము పరోపకారచింత, దీనదయాళుత్వము, ఋజువర్తనము, యుక్తకాలకార్య నిర్వహణశీలత, గర్వరాహిత్యము, భృత్యజనానురాగము మొదలైన రాణిగారికిఁ గలసుగుణసంపదల నలవరించుకొనఁబ్రయత్నింతురుగాక !

—:o:—

సతీపితబోధిని

102 93

సతీహితబోధిని

చదువెఱుఁగని స్త్రీలు తమబిడ్డలకు శత్రువులు.

(1883 వ సం॥ మేయి నెల.)

స్త్రీలు చదివి వివేకము గలవారయినపక్షమున తా మెప్పుడును పదుషవాక్యములును తిట్లునునోట రానియ్యక యెవ్వరితోనుకలహము పెట్టుకొనక శాంతత గలవారయి మంచినడవడిక గలవా రయి యుం దురు. తల్లిచాలు పిల్లలకు వచ్చునన్నసామెతప్రకారముగా తల్లి మంచి దగుటవలన బిడ్డలును మంచి నడత గలవారయి, అందఱకునుముద్దుగా నుందురు. చిన్నతనములో మంచిచెడ్డలను విచారించి నడుచుకొనెడి శక్తియుండక బాలురు తమయింట నున్నవా రేపకారముగా నుం దురో వారినిచూచి తామాప్రకారముగా నడుచుచుందురు గనుకతల్లి దండ్రులు చెడ్డవారయినపక్షమున తఱుచుగా బిడ్డలును వారివలెనే చెడ్డ వారయి పొరుగుపిల్లలతో పోట్లాడుచు పెద్దవారికి కూడ కలహములు తెచ్చి పెట్టుదురు. తండ్రి సాధారణముగా బయటపోయి పనిచేయ వలసినవాఁడును తల్లిమాత్రము సదా యింటనే యుండి కాలముగడప వలసినదియుఁ గనుక, తల్లితోనే విస్తారము సహవాసముండి తల్లి గయ్యాళి దయినపక్షమున పిల్లలు మఱింత ముఖ్యముగా పాడగుదురు. తల్లి చదువెఱుఁగని మూఢురా లయినపక్షమున చదువునిమిత్తము తండ్రికూకలువేసినప్పుడును శిక్షించినప్పుడును తల్లికల్పించుకొని యడ్డ ము వచ్చి కొమార్తెచదువుకూడ చెడఁగొట్టివాండ్రను ఎందునకుంబనికి రానివారినిగాఁ జేయును. తల్లి విద్యావతి యయ్యేనేని బిడ్డలచదువును తాను స్వయముగా కనుఁగొని యింటివద్ద పాఠములు చెప్పి చదివించి

Lost
100

వారిని విద్యా బుద్ధులయందుప్రవీణులనుగాదిద్దును. పూర్వకాలమునం
దొక రాజు గ్రామపాఠశాలను పరీక్షించుటకయి వెళ్ళి యందులో
నొక చిన్నవాడు తానడిగినప్రశ్నల కన్నిటికిని మంచి సమాధాన
ములు చెప్పుటచేత ఆశ్చర్యపడి, ఉపాధ్యాయులను పిలిచి యీపిల్లవా
డింత తెలివితో చదువుట కితని విద్యవిషయమయి నీవెక్కువ శ్రద్ధ
పుచ్చుకొనుచున్నావా అని అడిగెను. అయుపాధ్యాయులు తానందఱి
కంటెను ప్రత్యేకముగా ఈబాలునివిషయమయి యెక్కువశ్రద్ధపుచ్చు
కొనలేదనియు, అతనితల్లి చదివిన దగుటచేత ఇంటివద్ద ఆమె శిక్ష
చేతనే యీచిన్నవాడు తనతోడివారికంటె వయస్సునచిన్నవాడయి
నను విద్యయందు వారందఱికంటెను తెలివి గలవాడయ్యె ననియు,
రాజుతో చెప్పెను. ఆమాటలకు రాజు మిక్కిలి సంతోషించి పిల్ల
వానికి మంచి బహుమాన మిచ్చుటయే కాక కొడుకు చదువువిషయ
మయి యంత శ్రద్ధ పుచ్చుకొన్నందునకయి తల్లికి కూడ స్వర్ణమయ
మయిన రత్నాభరణమును బహుమతిగా నంపెను. అందఱు తల్లు
లును ఈప్రకారముగా విద్యావతులయి కొడుకుల విద్యావిషయమయి
శ్రద్ధచేసెడివా రయినయెడల లోకములో బిడ్డ లందఱును విద్యయం
దును బుద్ధియందును పెక్కురెట్లు గణనకెక్కి పెద్దవారయిన తరువాత
సుగుణములుగలవారయి తాము సుఖపడి యితరులను సుఖపెట్టగలుగు
గుదురనుటకు సందేహములేదు.

తల్లులు మూర్ఖురాండ్రయి గయ్యాళిగంపలయినయెడల బిడ్డలు
చదువు తిన్నగారాక మూర్ఖులయి దుర్మార్గులయి చెడిపోయి కడపట
తాము దుఃఖములపాలయి తమవారికికూడ దుఃఖమును తెచ్చిపెట్టు
దురు. పూర్వకాలమునందు మూఢురాలయిన తల్లి తన కొమారుని
పొలములలోకి వెళ్ళి తోటకూర యెత్తుకొనివచ్చితనకిమ్మనిబోధపఱచి
వానిచేత చిన్న దొంగతనములు చేయించుచు, ఎవ్వరైన మీపిల్లవా

డీప్రకారముగా చేసినాఁడుగనుక మందలింపవలసినదని చెప్పవచ్చినచో మాపిల్లవానిమీఁద లేనిపోనినిందలు కట్టెదరా యని వారితో జగడ మాడుచుండెను. ఈవిధముగా వాఁడు తల్లివలన దొంగతనము నేర్చు కొని క్రమక్రమముగా పెద్దదొంగతనములకుదిగి పదియాఱుసంవత్సర ముల ప్రాయమప్పు డొకసారి చెఱసాలలో పెట్టఁబడెను. అప్పుడేఁడ్చుచు చెఱసాలవాకిట నిలుచున్నతల్లి నొక్కమాఱు చూప వలసిన దని అధి కారులను వేఁడుకొని, వా రాప్రకారముగా సెలవిచ్చి పంపినప్పుడు తన కెదురుగావచ్చి కౌఁగిలించుకొని యేడువఁబోయినతల్లినిచూచియూ చిన్నవాఁడు విచారపడక కోపముతో దగ్గరగా వెళ్ళి ముందటిపండ్లతో ముక్కు కటుక్కున కొఱికి ముక్కులూడఁదీసి నెత్తురువఱుదలు వాఱ విరూపినిజేసి చిన్నతనములో త్రోటకూరనాఁడే చెప్పక ఉపేక్షచేసి, తన కిట్టిపాట్లు తెచ్చి పెట్టినందునకయి నీకిది శిక్షయని తల్లితో చెప్పిలోపలికి పోయెను. ఈప్రకారముగానే తమబిడ్డలను ముద్దుచేతను గారాబము చేతను నెత్తిమీఁద నెక్కించుకొని తప్పుచేసినప్పుడు మందలింపకయి రుగుపొరుగులవారేమైన నన్నప్పుడుగయ్యాళితనమున వారితోపోట్లాడి వారిని తిట్టి తమబిడ్డలను చెడఁగొట్టినతల్లులు లెక్క కెక్కువ గా నున్నారు. దీనిని చదివినవా రటువంటిమార్గము నవలంబింపక తమ బిడ్డలను విద్యయందును బుద్ధియందును దిద్ది బాగుపఱుపప్రయత్నింతు రని నమ్ముచున్నాము.

పతివ్రతాధర్మము

(1883 సం॥ జూన్ నెల.)

లోకములో స్త్రీలకుపతివ్రతాధర్మముతోసమానమైనధర్మము మఱియొకటిలేదు. కాఁబట్టి, ఓనారీమణులారా! మనము సమస్త విఘ

ములచేతను పాతివ్రత్యమును కాపాడుకొనుటకయి ప్రయత్నపడ వల
యును. అరకాసుతో పోయిన మాన మాఱువేలవరా లిచ్చినను రా
దన్న సామెతప్రకారముగా,మన మొక్కసారి కోంచెము కక్కూతి
పడినపక్షమున మనయావజ్జీవము విచారించిననుకూడిరాదు.మననడత
నిష్కళంక మయినదయినచోడల మన మెంతకురూపురాండ్ర మయి
ననుమన మెంతనగలులేనివార మయినను యోగ్యులందఱునుమనలను
భగవదర్పిత మైన పుష్పమాలనువలె కన్నులనద్దుకొందురు.మనము చెడు
తిరుగుడు తిరుగుచుంటిమేని మనము రతీదేవివంటి సౌందర్యముకలవార
మైనను దేహమునిండ కనకాభరణములను దిగవేసికొన్ననుు, ఉత్తము
లయినవారందఱును మనలనుస్మశానవాటికయందలిపూలదండలనువలె
దూరమున విడుతురు. మూఱు నోము లొక్కఱుంకుతోపోవు నన్నట్లు
మన నడత తిన్ననిది కానప్పుడు మనము లక్షవ్రతములు పట్టిననుకోటి
దానములుచేసిననుు వానివలన నేమియు ప్రయోజన ముండదు. అగ్ని
సాక్షికముగా వివాహ మాడినప్పటినుండియు భార్యాభర్త లొక్కఱ
దేహమగుదురుగనుక, వారొకరికొకరు ద్రోహముచేసి అన్యత్ర తిరు
గుట మహాపాతకము. మానాభిమానములుగల దంపతులుమఱియేమి
చేసిననుు సహించి యూరకుండఁగలుగుదురుకాని యొండొరుల నతిక్ర
మించి సంచరించుటచూచి యోర్చియుండఁజాలరు. మానభంగమున
కంటె ప్రాణభంగము మేలనియెంచి కొన్నిసమయములయందు తమ
ప్రాణములకును ఎదుటివారి ప్రాణములకునుకూడ తెగింతురు. అందు
చేతనే సదాపురుషులు స్త్రీల పాతివ్రత్యమును రక్షించుటకయి పూర్వ
కాలమునుండియు సర్వప్రయత్నములును చేయుచున్నారు. అయిననుు
ఈపాతివ్రత్యము విద్యాప్రభావమువలనఁ గలిగినవివేకముచేత నిలువ
వలసినదేకాని పురుషులుచేయు నిర్బంధములచేత నిలుచునదికాదు.ఈ
సంగతి నాలోచించియే ధర్మశాస్త్రకారులలోనెల్ల ప్రధానుఁడయిన

మనువు ఈపత్రికాముఖముననుదాహరింపఁబడిన వచనముచేత * పురు షులు స్త్రీలను గదులలోపెట్టి తాళమువేసి కావలియుంచి నిరోధించుట వలన పాతివ్రత్యమునురక్షింపఁజాలరనియు స్త్రీలకు విద్యావివేకాదులు కలిగించి వారియాత్మలను వారు కాపాడుకొనునట్లు చేసిననేపాతివ్రత్య రక్షణము కలుగుననియు స్పష్టముగా కనఁబఱిచియున్నాఁడు. కాఁబట్టి మనము కష్టపడి విద్యాధనమునుసంపాదించి, వివాహబంధమునొక్క-గౌరవస్వభావమును చక్క-ఁగా గ్రహించి, పురుషులవలని భీతియు నిర్బంధములును పనిలేక మనంతటమనమేరూపమునమన్మథులనైననుపరపురుషులను తృణప్రాయముగా చూచి మనమానసము కాపాడుకొనవలయును. మన మెంటిగానున్నప్పుడెప్పుడయిన దుర్బుద్ధిపుట్టవచ్చును గనుక, సాధ్యమయినంతవఱకు గుణవంతురాండ్రను తోడుగా నుంచుకొనుచు, అట్టి యిల్లాండ్రుదొరకరని తోఁచినయెడల సద్గ్రంథకాలక్షేపము చేసికొనుచు మనమనస్సునకు దుర్మార్గపు చింతల కవకాశములేకుండ చేసికొనుటయేకాక మనహృదయమెప్పుడును సన్మార్గముమీఁదికే పోవునట్లు చేయుటకయి జీవదయాపరుఁడయినపరమేశ్వరునినిత్యమును వేఁడుకొనుచుండవలయును.

మనకు భగవంతుఁడీలోకములో ననుగ్రహించిన శ్రేష్ఠపదార్థములలోనెల్లను పతియే యుత్తముఁడు కాఁబట్టిమనము భగవదాజ్ఞకు తరువాత పతియాజ్ఞయే శిరసావహించి, ఆయనయెడల భక్తివిశ్వాసములుంచి, వినయవిధేయతలు గలవారమయి,సమస్తవిషయములయందును పతియాజ్ఞకులోఁబడి నమచుకొనవలెను. మనకు భగవంతుఁడొ

---

* క్వో అరక్షితాగృహే రుద్ధాఃపురుషైరాప్తకారిభిఃఆత్మానమాత్మనా యస్తు రక్షేయుస్తాస్సురక్షితాఃమనువు,9-12

[అర్థము—ఆప్తులైనపురుషులచే గృహమున నిర్బంధింపఁబడుస్త్రీలురక్షితురాండ్రు కారు;ఏస్త్రీలు తమయాత్మను తామే కాపాడుకొందురో వారేసురక్షితురాండ్రు]

కఁడే పతిని మించినప్రభువు. భగవదాజ్ఞకు విరుద్ధముగా నుండనంత వఱకుసమ స్తవిషయములయంచునుమనము పెనిమిటికాజ్ఞానువర్తిసుల మయి భయభక్తులుకలిగిమెలఁగవలయును. ఒకవేళపతియాజ్ఞ భగవదాజ్ఞకు విరుద్ధములగుటవలన దొంగతనము మొదలైనమహాపా త్యములను మనమెన్నఁడును చేయరాదు. మూర్ఖులయిన భర్తలుచెడు కార్యములుచేయ నియమించినప్పుడు మనము వారితో నెదురొడ్డికల హింపక శాంతత యవలంబించి మంచిమాటలచేవారిబుద్ధిమళ్ళించుచు వారిని సన్మార్గులనుగాఁ జేయవలయునని యీశ్వరుని ప్రార్థించుచుండ వలయును. లోకములో నందఱికిని మంచిభర్తలే లభింపవలెనని కోరిక యున్నను పురుషులందఱు మంచివారుగనే యుండుట యెన్నఁడును సంభవింపనేరదు గనుక, అందఱికిని మంచివారేదొరకరు. దైవఘటన చేత మనకు లభించెడు పురుషులొకవేళకుంటివారైనను కుబ్జులయి నను చుట్టులయినను అప్రయోజకులయినను మఱియొట్టివారైనవారు మనకు నాథులేయగుదురు గనుక వారినెంతమాత్రము మనమవమానిం పక గొప్పగా భావించి వారియందు పరిపూర్ణస్నేహ ముంచవలెను. వారిదుర్గుణములను గాని లోపములనుగాని మఱచియైనను పరులతో ప్రస్తావింపరాదు. ఒకానొకప్పుడు భర్తలు మనవికాఁద నన్యాయముగా కోపపడినను, అసమయమునందు వారిమాటకెదిరించి యుత్తరమియ్యక శాంతత యవలంబించి చల్లనిముఖముచూపి కోపము చల్లాఱిన తరు వాత హితవాక్యములు చెప్పి శాంతాత్మలను జేయవలెను. పెద్ద గాలి వీచునప్పుడు వంగి నేల యంటియున్న చెట్లు చెడక తలయెత్తి యెదిర్చి నిలిచినగొప్పవృక్షములే వేళ్ళతో పెల్లగిల్లునట్లుగా, భర్త లకు పట్టరానికోపమువచ్చినప్పుడు మాఱుమాటాడక వంగియున్న భార్య లేయపాయము చెందక సుఖపడుదురు; అట్లుచేయకమగనిమీఁదతిరుగఁ బడి మాటకు మాఱుమాట చెప్పుచు ఎదిరించినవారు తప్పక చెడు

దురు. ఒకవేళ మనము భర్తల కెంతయనుకూలముగా నడుచుకొను చున్నను వారు మనలను బాధించుచు వచ్చినయెడల దానికెల్లను మన మోర్చి భార్యాభర్త లేక దేహమగుట విచారించి ప్రియవచనములచే వారికోపమును మఱపింప జూచియు, ఉపచారవార్తలుచెప్పి శాంతి పఱుప జూచియు ప్రయాస పడవలెనేగాని తొందరపడకూడదు. మన పల్లెయొకానొకప్పుడు మననాలుకను కఱచినచో మన మేమి చేయ వచ్చును?మనము మాత్రము సహనార్థమున నడచుచువచ్చినయెడల మన యోగ్యతనుకనిపెట్టి కాలక్రమమునమననాథులే మనలనుప్రేమింతురు.

మనభర్తలుబయటపనిచేసి యలసి యింటికివచ్చినప్పుడుపొరుగు వారితోడి కలహములనుగాని సంసార దుఃఖములనుగాని చెప్పి వారికి విసుగుపుట్టింపరాదు.వారింటికి వచ్చునప్పటి కిల్లు పరిశుభ్రముగానుంచి తామునుచిగానుండిమంచిమాటలచేతనుమజ్జనభోజనాద్యుపచారముల చేతను వారిని తృప్తిపఱుప వలయును. బుద్ధిహీనురాండ్రయినమూఢ స్త్రీలవలె భాగ్యవంతులు ధరించుకొను వస్త్రాభరణాదులను తెమ్మని పట్టుపట్టి భర్తలను బాధింపక బుద్ధిగలిగిమనకున్నదానితో తృప్తిపొంది యుండవలెను. బాహ్యవేషమున కనుకూలముగానుండు నగలు లేక పోయినను సుగుణములే మన కాభరణములుగానుండును. ఈసంగతు లను సదా మనసునం మంచుకొని పతిభక్తిగలవారమయి ప్రవర్తింతు మేని మనకు సర్వాభీష్టములును కలుగును.

అత్తగారి కోడండ్రికము

(1883 వ సంll జూలయి నెల)

ఏమిపాపమోకాని మనదేశమునందు సాధారణముగా అత్తలు తాము కోడండ్ర నెంతబాధ పెట్టినఁ దమ కంతప్రతిష్ఠగా భావించు

కొను చున్నారు. కోడండ్రుతమతల్లిదండ్రులను బంధువులను వదలిపెట్టి భర్తలయింట సుఖపడవలెనని కొండంతయాశ పెట్టుకొనివచ్చిరనియు, అందుచేత వారికేమియు మనస్తాపము కలుగకుండ బిడలవలెనాదరింప వలయుననియు, తలంపక వారు తప్పిదముచేసినప్పుడును చేయనప్పుడును కూడ నేదోవంక పెట్టి తిట్టుచు చీటికిమాటికి కోపపడుచు, మూర్ఖురాండ్రయిన అత్తలు తామును తినికూరుచుండి యింటిపని యంతయు వారి చేతనే చేయించుచు, తిన్నగా కట్టుకొనుటకుబట్టయును తినుటకన్నము ను పెట్టక సకలవిధముల బాధ పెట్టుదురు. అందుచేత కోడలు అత్త గారిని చూచెనా యెలుక పిల్లికి జడిసినట్లు భయపడుచు, ఈయత్తగా రెప్పుడు చచ్చునా నేనెప్పుడు హాయిగా నుందునా యని గోపల కోటి వేల్పులకు మ్రొక్కుకొనుచుండును. కొన్నికుటుంబములలో అత్తగారి సెలవయినంగానికొడుకునకును కోడలికిని మాటలేలేవు.కొడుకప్రయో జకుడయిజీవనమునిమిత్తము విధవయయిన తల్లినేనమ్మకొనియుండుట తటస్థమయ్యెనా,ఆకుటుంబములో కోడలికి బ్రతుకే లేదు. తిట్లును చీపురుకట్టదెబ్బలును త్రికాలములయందును నిత్యకర్మలుగానే యుండు ను. అత్తగారు కోడలివీఁద కొడుకుతో చెప్పెడినేరములు వ్రాసినచో నిత్యమును నొక్కొక్కపుస్తకమునిండును. ఆనేరములునమ్మి కొడుకు కోడలిని కొట్టునా, ఆదిన మత్తగారికి స్వర్గలోకములో నున్న బంధు వులు లేచివచ్చినంత సంతోషమువచ్చి గొప్పపండువుగా నుండును;ఒక వేళ తన చాడీలను నమ్మి కొట్టకపోయినా నాటిదిన మత్తగారికి ఇంట పీనుఁగు వెడలినంత దుఃఖమువచ్చి నూతిలోనుగోతిలోనుపడఁబోవును. కొన్ని సమయములయం దత్తగారు పెట్టుబాధలు తలఁచుకొన్న, పురు షులకు వివాహ మాడుటకన్న సన్యాసాశ్రమము స్వీకరించి యడవుల పాలగుట యెంతో సుఖకరముగాతోఁచును.తల్లిమాటవిని నిష్కారణ ముగా భార్యను కొట్టుటకు మనసొప్పదు;కొట్టకున్న తల్లియొక్కకోఁత

పడుటకు శక్యముకాదు. ఏమియు నెఱుంగన ట్టూరకున్నచో ప్రతిదిన మునుకలహాములతోనునుర్భాషలతోను గృహాముమహాయుద్ధరంగము వలె నుండును. భార్యనే తిట్టికొట్టుచువచ్చినయెడల లోకనిందమాత్ర మేకాక కొన్ని సమయములయం దెక్కడను సుఖము లేకపోవుటచేత భార్య నూతిలోనో నదిలోనో పడి యాత్మహత్య చేసికొనుటయు సం భవించును; కొంచెము తల్లిమీద కోపపడినయెడల కొమ్మకును కోడ లిని అడలదిట్టుచు గోలయై త్రిమ్మివిడిచి లేచిపోయితనకొడుకు కోడ లిత్రోజేరి తనకు తిండిపెట్టక యిల్లువెడలఁ గొట్టెనని యెల్లచోటుల నల్లరిచేయును. అటువంటి అత్తలు కొందఱు కేమయినను సరే కోడిలి త్రాడు తెగినంజాలునని సంతోషింతురు. విద్యాగంధమును యుక్తా యుక్త వివేకమును లేకపోవుటవలన మనలోనిస్త్రీలుపలువురుప్రత్యక్ష రాక్షసులుగా నున్నారు. కోడండ్రను సుఖపెట్టెడి యత్తలును కొంద ఱుందురుకాని వారును మిక్కిలి తక్కువగా నున్నారు. ఈవిధముగా సకల కష్టములును పడిన కోడండ్రిసహితము తనుకడుపున నొక్క కొడుకు పుట్టి జేనెడుకోడలు వచ్చినతోడనే తమపూర్వావస్థ మఱచి పోయి దానిని కోసిపెట్టుట కారంభించి సిగ్గు లేక తమకాలములలో నున్న కోడండ్రికములో నిప్పుడు నూఱవపాలు లేదని తోడివారితో పరిహాసగా చెప్పుకొనుచుందురు. ఇటువంటి మూఢవనితల కెప్పుడు వివేకము వచ్చునో తెలియఁజాలకున్నాము. దీనింజదువువారందఱును తమ యవివేకమును వదలి చక్కఁగా నాలోచించి తమకు కోడండ్రి వచ్చినప్పుడు వారి నెంతమాత్రమును చిన్నపుచ్చక తమగర్భవాసమున పుట్టిన వారివలెనే యాదరించి సమస్తవిధముల సుఖపెట్టుచుతామును తమకొడుకులును కూడ సుఖపడుచు గృహము భూలోక స్వర్గమువలె నుండునట్లుచేయ ప్రయత్నింతురని నమ్ముచున్నాము.

—:(0):—

బాలశిక్షణము,

(1883 వ సం॥ ఆగష్టు నెల)

—?(0)?—

ఈదేశములో పసితనమునుండియు బాలురనుమంచియదపునం
దుంచి వారికి బుద్ధినేర్పు క్రమము బొత్తిగా తెలియదు.పలువురు బాలు
రను చిన్నతనములో మనసువచ్చినట్లు తిరుగనిచ్చినను పెద్దపెరిగినతరు
వాత వారికే బుద్ధివచ్చునని తలఁతురు. కొందఱు పిల్లలల్లరిపని చేసి
నప్పుడు వారిని శిక్షించుటకుమాఱుగా ముద్దుచేతనవ్వుచు నూరకుండి
ప్రోత్సాహము కలుగఁజేయుదురు. అటువంటిబిడ్డలు భయభక్తులులేక
చెడ్డపనులయం దలవాటుపడి తరువాత తల్లిదండ్రులకేలొంగక చెప్పిన
మాట వినక పాడగుదురు. మొక్కయి వంగనిది మ్రానయివంగునా
యన్న సామెతను జ్ఞాపియందుంచుకొని యెల్లవారును తమబిడ్డలవిష
యమయి పసితనమునుండియు గట్టి శ్రద్ధచేసి చిన్నతనములో వారు
మృదుసంభాషణమును వినయవిధేయతలును మంచినడవడియు నేర్ప
కొనునట్లు చేయవలెను. వారెల్ల కాలమును పిల్లలుగానే యుండెడిపక్ష
మున వారి నడవడివిషయమయి మనమొకవేళ నుపేక్షచేసిననుచేయ
వచ్చునుగాని వారును కొంతకాలములోమనవలెనే పెద్దవారయి లోక
వ్యవహారములయందు మెలఁగ వలసినవారగుటచేత వారినడతవిషయ
మయి మన మెంతమాత్రమును అశ్రద్ధవహింపఁగూడదు. ఈవిషయ
ములో మనము ముఖ్యముగా శ్రద్ధచేసి బాలురను తల్లితండ్రులమాట
కెదురుచెప్పక వారియాజ్ఞకులోఁబడియుండునట్లు చేయవలయును.అట్లు
గాక వారు జననీజనకుల యాజ్ఞల నతిక్రమించి లక్ష్యము చేయనప్పుడు
మనము చూచీ చూడనట్లూరకుందుమేని వారిని సత్ప్రవర్తనమున
దిద్దుటకు మన మెన్నఁడునుశక్తులముకానేరము. కాఁబట్టిమాతాపితలు
సమస్త ప్రయత్నములచేతను తమబిడ్డలకు ఆజ్ఞానువర్తులయి యుండు

గుణమును మొట్ట మొదట నేర్పవలయును. ఈవిషయమయిమాత్రము కొన్ని ముఖ్యాంశముల నిక్కడ చెప్పుచున్నాము. పిల్లలకు విధేయత నేర్పవలెనని వారి నెప్పుడును కొట్టితిట్టుచు సదా భయముచేత వడంకు నట్లు చేయగూడదు; వారుత్సాహముతోనే మనయాజ్ఞలకు మాఱు మాటాడక లోబడునట్లు చేయవలెను. పిల్ల వాండ్రకు హేతువులు చెప్పి వారిని ఒప్పగించి వారిచేత మనము చెప్పినపని చేయించుటయుసుంచి పద్ధతికాదు. పిల్లలు మంచిచెడ్డలను పూర్ణముగా గ్రహించెడి శక్తికల వారు కాఱుగనుక, వారిని ఒప్పించియేపనిచేయుటతఱుచుగాసాధ్యము కాదు. కాబట్టి మనము చేసెడిపనులు వాండ్ర మేలుకొఱకే యని వారు తెలియునట్లు చేయుట యావశ్యకమేయైనను వారియిష్టప్రకార ముగా పనిచేయనిచ్చుట మాత్రము క్రమముకాదు. వారియిష్టమెట్లు న్నను మనము విధించినట్లే చేయుటకు వారినభ్యాస పఱుపవలయును ఇట్టి యభ్యాసము వారికి కలిగించుటకయి వారు లోబడ వలసినదని మన ముద్దేశింపని యాజ్ఞలను వారి కెన్నఁడును ఇయ్యకుండవలెను. ఒకపని చేయవలసినదని వారినాజ్ఞాపించి వారు దానినిచేయనప్పుడు సే యించి యూరకుండుటకంటె వారి కవిధేయతను నేర్పుమార్గము మఱి యొకటి లేదు. ఒక్కసారిమనమాలాగున నుపేక్ష చేసినతోడనే మన మాటను నిర్లక్ష్యము చేయుట వారి కలవాటయి పోవును.

ఆవఱకు ముట్టుకో కూడదని చెప్పిన బల్లమీఁది గాజుపన్నీటి బుడ్డిని పిల్లవాఁడు ముట్టుకొనఁగా చూచినప్పుడు సాధారణముగాదాని నెప్పటి స్థలమున పెట్టుమని మాత్రము చెప్పుదురు. అంతేకాని వాఁ డప్పుడు చేయితీసినను మరలనిమిషమునకుదానిని యథాప్రకారముగా ముట్టుకొన నారంభించినపట్టున చూచీచూడన ట్లూరకుందురుగాని చెప్పినమాటను వినినంచుకు శిక్షింపరు. ఒవేళ వాఁ డాబుడ్డిని తీసి నప్పుడు చెయిజాఱి పగిలిపోయిన యెడల మాత్రము తిట్టరాని తిట్లను

తిట్టి క్రూరముగా కొట్టుదురు. అది పసులక పోయెనా మరల నెప్పటి యట్లు యుపేక్ష చేసి యూరకుందురు. అట్లుచేయుట యెంతమాత్రము సరికాదు. పిల్లవాని తప్పిదము మనయాజ్ఞను మీఱుటలోనున్నదిగాని పగిలిపోనవస్తువులో నెంతమాత్రము లేదు. మనము చెప్పిన మాటకు విరుద్ధముగా పిల్లవాడెప్పుడు నడచెనో యప్పుడే వానిని మన మాతప్పిదమునకయి తప్పక శిక్షింపవలెను. అట్లుచేయక యొక్కసారి యుపేక్షించి యూరకుందుమేని వాడు ముందు మనయాజ్ఞ జలయుదంత లక్ష్యముంచడు. కాబట్టి మన యాజ్ఞను మీఱుటవలన గలిగిన నష్టమును గుఱించి మన మెంతమాత్రమును విచారింపక, అందువలన నష్టము కలిగినను కలుగక పోయిననుకూడ చెప్పినమాట వినినందుకే శిక్షచేయవలెను. వస్తువు చెడిపోయి నష్టము కలిగినదన్న హేతువుచేత వాని నధికముగా శిక్షింపరాదు. వాడు దూరక యాటకొఱకే యీపని చేసియుండునుగానినష్టము కలిగింపవలెనని యెంతమాత్రమును ద్వేషించి యుండడుగదా. ఆజ్ఞను మీఱినప్పుడు మనము సహించి యూరకుండమని వాని మనస్సునకు తెలిసెనేని వాడు ముందు దేవిషయమునందునుమీఱి నడవడు. పిల్లలుపట్టిన మంకుపట్టునుమాత్రమువిడిపించుటలో మెన్నడును గెలువ నియ్యకూడదు. కొందఱు పిల్లలు మంకుపట్టుపట్టి తల్లిదండ్రులకువిక్కి లి ఆయాసముకలుగజేయుదురు. అటువంటిసమయములయందుమనము వారి మనస్సు వచ్చినట్లుగా విడుతుమేని తమపట్టు గెలిచినదనిగర్వపడి ముందు మఱింత పెంకెపట్టు పట్టుచుందురు. కనుక అటువంటిదానిని మనము మొదటనే సాగనియ్యకుండవలెను. ఇందుకు నిదర్శనముగా నొక పుస్తకమునందుదాహరింపబడిన యుదంతము నిక్కడ తెలుపుచున్నాము.

ఒకదొర తనమిత్రులతో కూడుచుండియుండి అయిదేండ్లప్రాయముగల తనకొమారుడు డక్కడనుండి వెళ్ళుచుండగా పిలిచి "బాల

బోధ'' ను తీసి దీనిలో మొదటి యక్షరమేమియని యడిగెను.ఆ చిన్న వాఁ డెందుచేతనో చిరాకుగా నున్నందున తెలిసియుండియు దానిని చెప్పకపోయెను. అప్పుడు తండ్రి బెదరించియు కార్యము లేకపోఁగాపిల్ల వానిని మనసువచ్చినట్లు పోవిడుచుట యుచితముగాదనియెంచి గదిలో నికి తీసికొనివెళ్ళి యొక దెబ్బకొట్టిమరలతీసికొనివచ్చి, ఆయక్షరమేమని యడిగెను. అప్పుడును వాఁడు మోటుపట్టుపట్టి చెప్పకపోయెను.అందు మీఁద తండ్రి వానిని మరల గదిలోనికి తీసికొనిపోయి మఱి రెండు దెబ్బలుకొట్టి తీసికొనివచ్చి, చెప్పుమనియడిగెను. అప్పుడును వాఁడు మూర్ఖత్వమును మానక యథాప్రకారముగానే చేసెను. అపయిని తండ్రి పిల్లవానిని మరల గదిలోనికిఁ గొనిపోయి మనసులో నెంతో ఖేదముగానున్నను విధిలేక దిట్టముగా కొట్టితీసికొనివచ్చియీసారి చెప్పు మని యడిగెను. పిల్లవానికి దేహమునిండను చెమ్మట పట్టినది; దేహ మంతయు భయముచేత కంపమెత్తఁగా వెక్కి వెక్కి యేడ్వసాగెనుగాని, అయక్షరమును మాత్రము చెప్పకపోయెను. అప్పుడు తండ్రికి మిక్కిలి మఃఖమువచ్చి యేమిచేయుటకును తోఁచక బాలుని క్షేమమునుకోరిన యెడల వదలిపెట్టి యూరకుండకూడదని యెఱిఁగి మరల శిక్షించుట కయి నాలవసారి పిల్లవానిని చేయిపట్టుకొని గదిలోనికి తీసికొని వెళ్ళ బోయెను. అప్పు డాచిన్నవాఁడు ''ఏ'' యని మొదటి యక్షరమును చెప్పెను. అటుతరువాతి యక్షర మేమనఁగా ''బీ'' యనియు, దాని పయిది ''సీ'' యనియు, అడిగిన ప్రశ్నకెల్లను ప్రత్యుత్తర మియ్య నారంభించెను. అది మొదలుకొని తానుపట్టుపట్టిన కార్యములేదని తెలిసికొని యాచిన్నవాఁ డెప్పుడును తండ్రియాజ్ఞ నతిక్రమింపలేదు. అది చూచిన యిరుగునున్న తక్కిన పిల్లలుకూడ బుద్ధిగలిగి పెద్దవారి యాజ్ఞకు లోఁబడి నడుచుకొనుచు వచ్చిరి. ఇటియుఁతయు జరుగు చున్నప్పుడు తల్లికూడదగ్గ ఆనేయున్నను పిల్లవాని క్షేమమునుకోరి యూరక

కుండెనేకాని లోపల నెంతవిచారముగా నున్నను కొట్టవలదని మగనితో నొక్కమాట యయినను అన్నదికాదు. అట్టి సమయములయందు మనలోని స్త్రీలు చెంతనున్నపక్షమున వలవలయేడ్చుచుమగని కడ్డమువచ్చి పిల్లవానిని చెఱుపుదురు.

పిల్లవాండ్రను శిక్షించుట సదా దెబ్బలచేతనే కాదు. కొన్ని సమయములయందు కొట్టియు, కొన్ని సమయములయందు వారినాట విడుపుసమయములయందు విడిచి పెట్టకయు, మఱికొన్ని వేళలయందు హారికిచ్చు తినుబడి పదార్థముల నీయకయు, నీవీనేరము చేసినందున కిది శిక్షయని వారితోచెప్పి యాప్రకారముగా చేయవలయును. పొఱ పాటుచేత పిల్లవాఁడేదైనను తప్పిదము చేసినప్పుడు వాని కాసంగతిని చెప్పి శిక్షింపక యూరకుండవలెను. అట్లుచేయకప్రమాదముచేత సంభవించినదానికి కూడ కొట్టుచువచ్చిన యెడల, పిల్లవాడ్రకు బుద్ధిపూర్వకముగా చేసిన యపరాధమునకును ప్రమాదమునకును భేదము తెలియక మిండికెత్తిపోదురు. మనలోస్త్రీలు సాధారణముగాస్వల్ప తప్పిదమునకుఁ గూడ బిడ్డలను నోట పట్టరాని తిట్లను తిట్టి పశువును బాదినట్టుబాదుదురు. ఒకనొకప్పుడు తమకితరులమీఁదకోపమువచ్చినప్పుడు నిష్కారణముగా తమకోపము నంతను నిరపరాధు లయిన బిడ్డలమీఁద చూపి వారిని కొట్టి తిట్టుదురు. అట్లుచేయుటవలనబిడ్డలు చెడిపోవుటయేకాక పాపముకూడ సంభవించును. కాఁబట్టి యీసంగతులను మనసునం దుంచుకొని మనస్త్రీలునిర్హేతుకముగాతమబాలుర నెప్పుడు తిట్టి కొట్టకుందురనియు, వారు నిజమైనతప్పిదము చేసినప్పుడు ప్రేమచేత నూరకుండక తగిన శిక్షనుచేసి తరువాత మన్నింతురనియు కోరుచున్నాము.

భూతదయ

(1883 వ సం॥ సెప్టెంబరు నెల)

ఒక్క మనుష్యులయెడల మాత్రమేకాక దయాస్వరూపుడైన భగవంతుఁడు మనలను సృజించినట్లే సృజించి ప్రేమతోకాపాడుచున్న సమస్తజీవరాసులయెడలను కూడ దయ కలిగియుండుట మిక్కిలి ఆవశ్యకము. మనుష్యుల కీయుత్తమగుణము అభ్యాసమువలననేర్పిరపడి రెండవస్వభావముగా నేర్పడును. మొదటినుండియు కొంద ఱీయభ్యాసము లేకపోవుటచేత జంతువులను నిష్కారణముగా హింసపెట్టుక్రూర స్వభావము గలవారయి, అనేకపాపముల కొడిగట్టుచున్నారు. కాఁబట్టి యింటివద్ద తల్లులు తమబిడ్డల విషయమయి మంచిశ్రద్ధను వహించి వారికి ఉగ్గుపాలతోకూడ భూతదయను నేర్పవలెను. ఈసద్గుణమును బిడ్డలకు నేర్పుటకయి యే దయినజంతువునకు బాధకలిగినప్పుడు తామే విచారపడినట్లు వారికి తోఁచునట్లుచేసి వారుకూడజాలిపడునట్లుచేయ వలెను; జంతువులవిషయమయిపిల్లలు అక్రమముగా ప్రవర్తించినపక్ష మున, తమ చూపులవలనను ఆకారమువలననుతమకదియిష్టములేనట్లు కనబఱిచి, దానట్టిపనిని మఱియొకసారి మరల చేసినయెడల తమతల్లి దండ్రులకు కోపము వచ్చునని పిల్ల లనుకొనునట్లు చేయవలెను. తమ కోపమును కనఁబఱుచుటకు ముందు బిడ్డ లేజంతువున కైనను హాని చేసినపక్షమున వారు తాముచేసినహానిని తెలిసికొనునట్లుచేయవలెను. సాధారణముగా పిల్లలు ఆటలవేడుకచేత జంతువులకు బాధకలిగింతురే కాని బుద్ధిపూర్వకముగా నొప్పి కలిగింపవలెనని చేయరు. వారు చేతిలోని కఱ్ఱతో గోడలను తలుపులను కొట్టినట్లే జంతువులనుకొట్టుదురు గాని, అట్లు చేయుటవలన తాము వానికి నొప్పి కలుగఁజేయుచున్నామని యెఱుఁగఁజాలరు. కొందఱు తల్లులుతమబిడ్డలు పిల్లులు మొదల్

యిన జంతువులను తోకపట్టిలాగియు, చెవులును మెడయు పట్టుకొని పిసికియు, హానిచేయుచున్నప్పుడు చూచి నవ్వుచు నూరకుండుటగాని వారి నట్లుచేయ వలదని మందలింపరు; ఒకానొకప్పుడు పిల్లిపిల్లగాని కుక్కపిల్లగాని బాధ పడ లేక స్వసంరక్షణమునిమిత్తము ఎదురు తిరిగి పిల్లవానిని బరికినను కఱచినను అప్పుడు పిల్లవానిని తీసి చంకఁ బెట్టుకొని యేడు పుడుపుచు నిష్కారణముగా నోరెఱుఁగని యీజంతువులను కొట్టి తిట్టుదురు. అవి పిల్లవానికి కొంచెము హానిచేసినను, ముందట్టి క్రూరమైనపని నెప్పుడును చేయకుండునట్లు బుద్ధి చెప్పుటచేత తల్లులకంటె అవియే పిల్లలకు నిజమైన యుపకారమునుచేసినట్లు ఎంచ వలయును. కాఁబట్టి పిల్లలట్టివంటిపనులను చేయునప్పుడుతల్లులుతగిన జాగ్రత్త పుచ్చుకొని "నాయనా! దానిజోలికి పోకు. పాపము! అది మంచి జంతువు" అని కొంచెము చెప్పుచువచ్చినచో పిల్లవానిమనస్సునం దది యెంతో పనిచేసి ముందు వారిని మంచివారినిగాఁ జేయును. అట్లుచేయక అటువంటిసమయములయం దుపేక్షచేసి కొంచెముతిరుగ బడినప్పు డాజంతువులనే కొట్టుచు వచ్చుటచేత, మొట్టమొదట పిల్లవానికి క్రూరత్వమలవాటుపడును; రెండవది నోరులేనిజంతువునకన్యాయము చేసినట్లగును; మూడవది పగ తీర్చుకొనుబుద్ధిని పిల్లవానికి బోధించినట్లగును. పగ సాధించవలెననుబుద్ధికంటెలోకములోహానికరమైనది మఱియేదియు లేదు. కాఁబట్టి చిన్నతనమునందు బాలురమనసులలో అటువంటిబుద్ధి యుదయింపకుండఁ జేయుటకయితల్లులెంతోశ్రమపడవలెను. పిల్లలెప్పుడును తాముచేయుపనియొక్కఫలమునాలోచించియొకపనిని చేయరు. తామేదిచూచిన దానినెలనుఆలోచనలేకతామవలంబింతురు. కాఁబట్టి తల్లిదండ్రులు సదా తమచేష్టలచేతను, ఆకారములచేతను తమబిడ్డలు భూతదయనుసత్స్వభావమునునేర్చుకొనునట్లు ప్రవర్తింపవలయును, మనము చెప్పుమాటలు మనము చేయు కార్య

ములవలె వారిమనసులమీఁద పనిచేయవు. కాఁబట్టి మనము కోపము మొదలయిన వికారములను పిల్లలసమీపమున నెప్పుడును కనఁబఱుపక సాధ్యమైనంత సాత్వికముగా నడుచుకొను చుండవలెను.

తల్లిదండ్రులను పూజించుట

(1883 వ సం॥ అక్టోబరు నవంబరు నెలలు.)

—0—

లోకములో మాతాపితలను పూజచేయుట యనఁగా మనకు మిక్కిలిమీఱిన మేలు చేసియుండుటచేత వారియెడలనడుచుకోవలసినధర్మ ముల నెఱిఁగి యాప్రకారముగా కృతజ్ఞత గలవారమయి ప్రవర్తింప వలయు ననుటయేకాని విగ్రహములను జేయునట్లువారిమీఁదపుష్పాలు మొదలయినవి చల్లి యారాధింప వలయు ననుట కాదు. వారియెడల మనము ముఖ్యముగాఁ గనఁబఱుపవలసినధర్మములు విధేయత, గౌరవము, ప్రేమము మొదలయినవి. మనము పుట్టకపూర్వమే మననిమిత్త మెన్నెన్నోతపస్సులుచేసి కష్టపడి మనలను తొమ్మిదిమాసములు కడుపులో మోచి మనము గర్భమున నున్నకాలములోమనకొఱకుయాపద రాకుండ కాపాడుటకయి యిష్టదైవతమునకు నిత్యమును మ్రొక్కుకొనుచు మిక్కిలి వేదనతో కన్నదినము మొదలుకొని వేయియంగరచేలుచేసి చన్నుకుడిపి కాపాడుచు మంచముమీఁదను తొట్లలోను బెట్టి మనలను జోలలుపాడి జోకొట్టినిద్రపుచ్చుచు మనము కనుమాతపడక పోరు పెట్టి యేడ్చినప్పుడు తొమ్మ్మిమీఁదను బుజములమీఁదను పెట్టుకొని త్రిప్పి పాటలు పాడి యోదార్చుచు మనము కాలు చేయి యుపయోగించుకోలేని యవస్థలో వేళపట్టున నన్నపానాదులిడి సమస్తవిధములసంరక్షించుచుమనకుకొంచెము కాలునొచ్చినయెడలమనదేహము మరల కుదుటపడు వఱకును నిద్రాహారములు మాని తల్లడించు తల్లి

విషయమునను, మనము గర్భమున పడినది మొదలుకొని మనినిమి త్త మయి సమ స్త కష్టములును పడి ధనార్జనముచేసి మనము పుట్టినతరు వాత మన కేవిషయమునను లోపము రాకుండునట్లుగా బట్టలు మొద లయినవి తెచ్చి యిచ్చుచుఅర్ధరాత్రివేళ మనకుకడుపు నొచ్చిసదన్నను లేచి పరుగెత్తి వైద్యుని పిలుచుకొనివచ్చి తగినమందులువేయించుచు బయట పనిమీఁద వెళ్ళినప్పుడుకూడ ప్రాణములు మనమీఁదనేపెట్టు కొని యుండి వచ్చియిల్లుచేరినతోడనే మనలను"నాకన్నతల్లీ!నాముద్దు పాప!" యని ముద్దులాడి యెత్తుకొని తిరుగుచు మిక్కిలి ప్రయాసపడి విద్యయు బుద్ధియు చెప్పించి తనజీవితకాలములో మాత్రమే కాక తన యనంతరమును మనము సుఖ సంతోషాదులుగలిగి బ్రతుకవలయునని కోరి భగవంతుని ప్రార్థించు తండ్రి విషయమునను, మనముకృతజ్ఞత మొదలయినవి కలిగియుండవలసినదని చూపుటకు శ్రమపడవలసిన పని లేదు. చిన్నతనములో జననీజనకులు మన విషయమున నంత శ్రద్ధ పుచ్చుకొని కాపాడక పోయినయెడల మనము బ్రతికి బట్టకట్టి యింత వారము కానే లేకపోదుము. కాఁబట్టి యీలోకములో మనసమ స్త మునకును తల్లిదండ్రులకు ఋణపడి యున్నాము. ఈసంగతి నెఱిఁగినవార మయి మొట్టమొదట మనము సర్వకార్యములయందునుతల్లి దండ్రులకు లోఁబడి వారియాజ్ఞను శిరసావహించి చేయుచు వారి యెడల వినయ విధేయతలు గలిగి మెలఁగవలయును. పుత్రులు గాని పుత్రికలు గాని న్యాయమైన విషయములలో తల్లిదండ్రుల మాటను వినక యెదురు తిరిగి ప్రవర్తించినయెడల వారిమన సెంతో ఖేదపడును వారికన్నులనుండి యొక్కనీటిబొట్టు మనమూలమున రానిచ్చుటయెం తో మనకు హానికరము, మనముతల్లిదండ్రులు చెప్పినదానిని మాఱు మాటాడక వెంటనే చేయవలెను. వారిచేత పలుమారు చెప్పించు కొని చేసినయెడల చేసినకార్యము గౌరవము సగము చెడును, కొం

దఱు బిడ్డలు తల్లిదండ్రు లేదైన నొకపని చెప్పినప్పుడు విధిలేక చేసి నట్లు మొగము మటమట లాడించుచు నేమ్మచు చేయుదురు. అ ట్టిపుడు లేక చేయుటయు శ్రేయస్కరముకాదు. చేసెడిపని నెప్పుడును ఉత్సాహపూర్వకముగాను సంతోషముతోను చేయవలెను. ఆప్రకార ముగా చేయుట కభ్యాసము చేసినయెడల మనము స్వప్రయోజనపర త్వమును మఱచిపోయి యొక్కతల్లిదండ్రుల విషయమునసే కాక లోక ము విషయమునను సత్కార్యముల నుత్సాహముతోచేసి పరోపకార చింతగలవార మగుదుము. తల్లిదండ్రుల కన్ని విషయములలోను లోబ డియుండవలసినదని కల్ల లాడుట దొంగతనము చేయుట హత్యలు చేయుట మొదలయిన నీతిమాలినపనులు తల్లిదండ్రులు చెప్పినను, అ త్త మామలు చెప్పినను, గురువు చెప్పినను, ప్రభువు చెప్పినను, భర్త చెప్పి నను, మఱియెవ్వరు చెప్పినను చేయరాదు. అట్లుచేయనందునకువారు మనల నొకవేళ దండించినను వారుచేసిన శిక్షకు సహించి యకృ మము చేయక యూరకుండ వలసినదే కాని వారియభిమతప్రకార మెంతమాత్రమును చేయరాదు. సత్యము, భూతదయ మొదలయినవి మన కీలోకమునందును పరలోకమునందునుకూడ సమస్తసుఖములను సుఖసాధనములనిచ్చిపాలించువాడును జననీజనకులకంటెను పెనిమిటి కంటెనుప్రభువుకంటెనుఅందఱికంటెను సర్వాధికుడు నయినపరమేశ్వ రునియాజ్ఞ లగుటవలన ఎన్నికష్టములువచ్చినను ఎవ్వరికికోపమువచ్చి నను మనము సత్యము మొదలయినవానిని విడువరాదు. అవి యెవ్వని యాజ్ఞలో యాభగవంతునియనుగ్రహము లేక పోయినయెడల మన మొక్కనిమిషమయినను సుఖమును పొందజాలము.

విధేయత తరువాత తల్లిదండ్రులయెడల నడప వలసినధర్మము గౌరవము. మనము వారియెడల సదాగౌరవము చూపవలయును. మన జన్మమునకు హేతుభూతులయిమనలను పెంచి పెద్దవారినిచేసిన మహోప

కారము నిమి త్తమయి వారినిఘనతపఱుపవలసియుండును గనుకవారు మనకంటె విద్యాదులచేత నధికులయిననను కాకపోయిననను కూడగార వింప వలసినదే. అదిగాకగౌరవము సత్ప్రవర్తనమునుబట్టియుండవలసి నదేకాని యదిలేని కేవలవిద్యనుబట్టి యుండవలసినది కాదు.విద్యలేని వారుకూడ మంచినడవడిక కలవారయి తమసుఖములను మానుకొని గడుపునఁబుట్టినబిడ్డలసుఖమునిమి త్తము పాటుపడుచున్నారుగనుకబిడ్డలు తాము చదువుకొన్నామని తల్లిదండ్రులకంటె నెక్కువవారమని గర్వ పడక వారికి సమస్తవిధములను గౌరవము చేయవలెను.కొందఱుతల్లి దండ్రులయెడ నిజమయినగౌరవము కలవా రయిననను మర్యాద లేక మోటుతనముగామాటాడుచున్నారు. అట్లుమాటాడుటయునాగరికతకు గుఱుతు కాఁబట్టి యెల్లవారునుమృదుత్వముతప్పక మన్ననతోమాటా డుటకు నేర్చుకోవలయును.

అన్నిటికంటెను కడపట చెప్పినను తల్లిదండ్రులయెడల ప్రేమ అన్నిటికంటెను ప్రధానమైన ధర్మము. ఇది లేకపోయినయెడలతక్కిన వేమియున్నను నిరర్థకములు. ఒకదుష్టుని సహితము ప్రేమ లేకపోయి నను భయముచేత విధేయతచూపి గౌరవింపవచ్చును. అట్లుగాకతల్లి దండ్రుల విషయమయిన మనవిధేయత మొదలయినవానికిప్రేమయే కారణమగునట్లు చేయవలయును. ప్రేమయొక్కటి లేకపోయినయెడల నిజమైనగౌరవముండక రహస్యమున వారికిష్టములేనిపనిచేయుటసంభ వింపవచ్చును. ప్రేమ లేకపోవుటచేత వారు ప్రేమించెడి యితర సోద రులవిషయమునఁగాని యక్క చెల్లెండ్రవిషయమునఁగానిమనమేదైన కానిపని చేసినయెడల తల్లిదండ్రులకు కలకాలమును మనస్తాపముకలు గును. కన్నబిడ్డ లట్టివారయి రేని మంచిగృహము లున్నను సంపద లున్ననుమఱియేమున్నను గృహయజమానులుసుఖము లేకకృశింతురు ప్రేమ గలుగుటకు కృతజ్ఞత ముఖ్యసాధనము. కాఁబట్టి మనసుఖము

నివి త్తమయి మన తల్లిదండ్రు లెన్నికష్టములు పడి యెన్నిసుఖములను సంతోషములను వదలు కొన్నారోజ్ఞ ప్తియం దుంచుకోవలెను.

మి త వ్య య ము.

(1883 వ సం॥ అక్టోబరు నవంబరు నెలలు)

పురుషులు సంపాదించి తెచ్చిన పదార్థములను గాని ధనమును గాని పదిలముగా వాడుచునేనియు వ్యర్థముగాపోనీయక స్త్రీలుసాధ్య మైనంత మితముగా సంసారము గడపవలెను. ఒక వేళ ధనికులయినను ధనము మొదలయిన వానిని వ్యర్థముగాఁగాని నిజముగా కావలసినదాని కంటెనధికముగాఁగానివాడకూడదు. కాలమెన్నటికినేకరీతిగానుండదు. ఏదో యొక కారణముచేత మనధనాదులు పోయి మనము బీదలము కావచ్చును. వ్యాధులు మొదలయినవి వచ్చి మనముపాటుపడశ క్తి లేని వారమయి క్రొ త్తగా నార్జించుటకు శక్తులము కాకపోవుటయేకాక మును పున్నదానినికూడ కొంచెము కాలములోనేవ్యయముచేయుటయు సంభవింపవచ్చును. బొ త్తిగా నేమియులేని బీదలు ముందు విచారించి కొంచెము నిలువచేసికొని జాగ్ర త్తగా నుండనియెడల వ్యాధులు మొదలయినకష్టములు వచ్చినప్పుడు వాడు పడెడుపాట్లు చెప్పనలవియేకాదు. కొంతధన మున్నవారయినను మితముగా వాడుకొనుటకలవాటుపడి యుండనియెడల స్థితి తగ్గినప్పుడు సహితము మునుపటి యలవాటు చొప్పున నధికవ్యయము చేయుచు శీఘ్రకాలములోనేయప్పులపాలయి తలవంపులు తెచ్చుకొందురు. కాబట్టియెల్ల వారును తమరాబడికితగి నట్టుగా వ్యయమును జేయుచు సమ స్తవిధములనున్నదానిలోకొంచెము మిగుల్చుకొనుచురావలెను. అట్లుచేసినయెడలముసలితనమువచ్చినప్పుడు గాని, వ్యాధి వచ్చినప్పుడుగాని, ఇతరబాధ లేవైననుతటస్థించినప్పుడు

గాని కష్టములపాలు గాక జీవింపఁ గలుగుదురు. ఉన్న వారుకూడతను కు నిజముగాకావలసినవస్తువులుతప్ప చౌకగావచ్చినవను హేతువుచేత నక్కఱకు మాలినవస్తువులను కొని ధనము పాడుచేయరాదు.కొందఱు స్త్రీ లన్న మెక్కువగా ఉడుకఁబెట్టి పాఱవేసియు,బియ్యముపోసి గవ్వ లనుగచ్చకాయలను కొనియు, కూరలు మొదలయిన వెక్కువగా తెప్పిం చి కుళ్ళఁబెట్టియు, విశేషనష్టమును కలిగింతురు. మఱికొందఱు స్త్రీలు దూబరతిండితనము మరిగి పెరుగుమొదలయినవి విస్తారముగాకొనియు, ఉన్నడబ్బుతోననావశ్యకము లైనగుడ్డలను మధురాహారములను తెప్పిం చియు, పురుషులు ధనము నియ్యనియెడల చాటుగా బియ్యము మొద లయినవానిని తక్కువ వెలకు విక్రయించి కోరినవస్తువులనుపొందియు సంసారమును పాడుచేయుదురు. ఈవిధముగా చేయు పాడు స్త్రీలవలన గృహయజమానులకు రెండు నష్టములు గలవు. దుర్వ్యయమునకుతగి నట్లుగా సంపాదించి తేలేనికష్టమటుండఁగా తెచ్చినదనుకూలముగానుప యోగమునకు రాకుండుటయు తెచ్చినవస్తువులను చాటునవిక్రయించు నప్పుడు కాసువస్తువు గవ్వకుపోవుటయు నొకనష్టమును, స్త్రీలనడత చెడి దొంగతనము అసత్యములు పలుకుటయు మోసము చేయుటయుపట్టు పడుట రెండవ నష్టమును, కలుగుచున్నవి. కొందఱు స్త్రీలు తామిట్టు వంటి కానిపనులను చేయకపోయినను గృహోపకరణములు మొదల యినవాని విషయమయి తాము శ్రద్ధపుచ్చుకొని కాపాడక చూచియు చూడనట్టూర కుండుటవలన పనికత్తెలు మొదలయినవారియజాగ్రత్త వలన తినుబడిపదార్థములు వ్యర్థ పడియు బల్లలు మొదలగునవి విఱి గియు బిండెలు మొదలయినవి సొట్టలుపడియు సొమ్మునష్టమగును.కాఁ బట్టి కనుగలిగి యిటువంటివిషయములం దెల్లను మిక్కిలి శ్రద్ధ వహించి గృహకృత్యములను చక్కఁబెట్టవలెను. ఇట్టివ్యయము లక్ష్య ము లేనివారు సహితము వ్యర్థముగా పోయెడుదానిని నిలిపి దానిని

బీదల కుపయోగపటిచిన నెంత పుణ్యముండును; ఈవిషయమున బాలి కలును బాలురును కూడ మిక్కిలి జాగ్రత్తగా నుండవలెను. పిల్లలు సాధారణముగా వస్తువులను నలిపియు పగులఁగొట్టియు నెవ్వరికినిపనికి రాకుండ పాడు చేయుదురు. పిల్లలను తమకున్నదాని నితరులపిల్లలకు పెట్టునట్లుచేయవలెనుగాని యెవ్వరికిని పెట్టకతమ కెక్కువయినదానిని పాడు చేయనియ్య కూడదు.

దే హా రో గ్య ము.

(1883 వ సం॥ అక్టోబరు నవంబరు నెలలు)

——:0:——

ప్రపంచములో దేహారోగ్యముతో సమానమయినసంపద మఱి యొకటిలేదు. కోట్లకొలఁది ధనమున్నను, లక్షలకొలఁది బట్టలును, నగ లును ఉన్నను, వేలకొలఁది పరిచారిక లున్నను,నూఱులకొలఁదిదివ్య భవనము లున్నను, ఈలోకములోనివి మఱియేవి యెన్ని యున్నను, అనుభవించుట కొక్క దేహారోగ్యము లేనియెడల వేనివలనను సుఖము కలుగదు. మన అవయవము లన్నియు వేనిపనియం దవి తిన్నఁగానడ చుచు మనకిబ్బంది కలుగచేయ కున్నపుడు మనశరీర మారోగ్యస్థితి యందుండి మనకు సుఖము కలుగుచుండును. మన అశ్రద్ధవలననుఁగోప మువలనను మనజీర్ణకోశమును పేగులును తిన్నయన్నమును తిన్నఁగా జీర్ణముచేయకయు, మనహృదయమును నాడులునుర క్తము తిన్నఁగా ప్రవహించునట్లు చేయకయు, ఊపిరితిత్తులు తిన్నఁగా గాలినిపీల్చి పరి శుద్ధము చేయకయు, మనమెదడు తిన్నఁగా నుండక బుద్ధి మొద లయినవానిని క్రమముగా నుంచకయు, మనచర్మమశుచిగానుండిచెమ ట మొదలయినవానిని పయికి తిన్నగా రానీయకయు, ఉన్నప్పుడు పలు విధములయిన రోగములు పుట్టి సుఖముచెడి బెక్కుబాధలుకలుగును.

మనమునిజముగాసుఖపడఁ దలఁచినయెడల, పయిని చెప్పినలోపములు కలుగకుండ శరీరమును చక్కఁగా కాపాడుకొనుచుండవలయును. జీర్ణకోశము తిన్నఁగా పనిచేయునట్లు చేయుటకయి అతిభోజనమును అరగనివస్తువులను తినుటను మాని, పుష్టికర మయినపదార్థములను వేళపట్టున తినుచు, ఎప్పుడు నొకవస్తువునే తినక భోజనపదార్థములను కొంచెముమార్చుచు, సారాయములనుగానిమత్తువస్తువులనుగానిపుచ్చుకొనక, పనిపాటులు చేయుచుండవలెను; మనహృదయమునుర క్తనాడులను క్రమముగా తమవ్యాపారములను చేయునట్లు చేయుటకయిశరీరమంతయు కదలునట్లుగా పనిచేయుచు నిర్మలజలపానముచేయుచు కాఁక మొదలయిన దుర్గణములను పుట్టించుపదార్థములను తినకుండ వలయును; శ్వాసకోశములు తమవ్యాపారమును సరిగాజరపునట్లుచేయుటకయి తేమగలయిండ్లలో నుండక రాత్రులును పగలును పడకగదులును తక్కినయిల్లును శుచిగానుంచి శుద్ధవాయువు ప్రవేశించునట్లు చేయుచు చలిగాలిలో తిరుగక ప్రాతఃకాలమునందుఁగానిసాయంకాలమునందుగాని రెండుమూడుగడియల సేపునకు తక్కువగాకుండ బయల మంచిగాలిలో సంచరించుచు ముఱికికాల్వలు మొదలయిన వానినుండి పుట్టినదుర్గంధముతో మిళితము కానిశుద్ధవాయువును పీల్చుచుండ వలయును; బుద్ధికి స్థానమయినమెదడు క్రమముగా పని చేయుచుండుటకయి ప్రతిదినమును ఎనిమిది పది గంటలసేపు దేహపరిశ్రమమును బుద్ధిపరిశ్రమమును గలపని చేయుచు తీక్ష్ణకాలమునన్న కాలములోకొంతసేపు వేడుకగానుండు వినోదములతో ప్రొద్దుపుచ్చుచు కష్టము వచ్చినప్పుడతివ్యసనమునుమాని ధైర్యమవలంబించుచు ప్రతిదినమునురాత్రులే డెనిమిదిగంటలసేపు నిద్రపోవుచు నుండవలయును; దేహముశుచిగానుంచుటకయి ప్రతిదినమును నిర్మలజలములలోస్నానము చేసి శరీరమును శుభ్రముగా తోముకొని తడియారకుండ వెంటనే తుడుచు

కొనుచు నిమిషకాల మయినను తడిబట్టలతోనుండక చలిగాలి మొద
లయినవి విశేషముగా సోకకుండుటకయి ముతికిలేనిబట్టలనుధరించుచు
మాసినబట్టలుతీసివేయుచు చెమ్మట పట్టునట్లుగా దేహసాధనము
చేయుచు నుండవలయును. ఈవిషయము లన్నిటియందును మనవారు
శ్రద్ధవహించి శరీరారోగ్యమును కాపాడుకొనుచు వచ్చినయెడల, ఎల్ల
వారును దృఢగాత్రులయి చిరకాలజీవులయి సాధారణముగా జీవిత
కాలములో రోగములులేక సుఖపడుదు రనుటకు లేశముకాని సందే
హములేదు. ఇల్లుశుచిగానుంచుట మొదలయినపనులనేకములుముఖ్య
ముగా స్త్రీలుచేయదగినవి గనుక వారీవిషయములయందు మిక్కిలి
జాగరూకతకలవారయి యుండవలెను. అట్లుండక యశ్రద్ధ చేసిన
యెడల తాముమాత్రమెకాక తమ బిడ్డలును భర్తలు మొదలయిన
బంధువులును జ్వరములు మొదలయిన బహువ్యాధులచేత బాధ
పడుచు నింట నెన్నడును సుఖములేక దుఃఖపడవలసినవా రగుదురు.
శరీరసుఖసాధనములయిన వాయువు జలము భోజనపదార్థములు మొద
లయిన సమస్తవిషయములనుగూర్చియు ముందు పత్రికలయందు క్రమ
క్రమముగా వివరముగా వ్రాయుచుందుము. మన మెంతజాగ్రత్తగా
నున్నను పరులదోషమువలన వచ్చెడు కొన్ని యంటురోగములు
మొదలయినవి కలవుగాని, మనముశుచిగానుండి పెంటకుప్పలు ముతికి
నీరు మొదలయినవి సమీపమున లేకుండునట్లు మనవాసగృహములను
కూడ శుచిగానుంచి పయిని చెప్పినవిషయములలో సాధ్యమైనంత
శ్రద్ధవహించినయెడల వానినిసహితము సామాన్యముగా తప్పించుకో
వచ్చును.

అ జీ ర్ణ ము.

(1883 వ సం॥ అక్టోబరు నవంబరు నెలలు)

మన దేశములో పురుషులును, స్త్రీలును సాధారణముగా తిన్న అన్నమజుగక బాధపడుచుందురు. ఈయజీర్ణ వ్యాధి తిన్నగాపనిచేయక కూరుచుండుటచేతను విస్తారముగా పిండివంటలు మొదలయినవి తిను చుండుటచేతను కలుగును. అందుచేతనే యీరోగము పనిపాటులుచేసి సామాన్యమైన యాహారము పుచ్చుకొనుబీదవారిలో నెక్కడనోకాని లేకపోవుటయు దిట్టముగా తిని పనిలేక కూరుచుండు భాగ్యవంతులలో ఇంచుమించుగా అందఱిలోనుండుటయుతటస్థించుచున్నది. ఒకనాఁడొక ధనికుఁడు అజీర్ణరోగముచేత బాధపడుచు గొప్పవై ద్యునియింటికిపోయి యడుగఁగా, అతఁడు రోగస్వభావమును కనిపెట్టిరోగినిగుఱ్ఱపుబండిలో నెక్కించుకొని ఊరుదాటి రెండుక్రోసుల దూరమువఱకు తీసికొనివెళ్ళి గుఱ్ఱపుకొరడా బుద్ధిపూర్వకముగా క్రింద పడవైచి దానిని తీసుకొని రమ్మని యాధనికునిని క్రిందికిదింపి గుఱ్ఱములను మళ్ళించి బండిని వేగముగా నింటికి తోలుకొనివచ్చెను. అప్పుడాధనికుఁడు మఱియొక బండి దొరకక విధిలేక యింటికి నడచివచ్చెను. ఆదిన మతనికి తిన్నయన్నము చక్కఁగా జీర్ణమయినందున, తెలివి తెచ్చుకొని యతఁడు మఱునాఁటి నుండియు ప్రతిదినమును కొంతదూరము నడవనారంభింపఁగా తరువాత వ్యాధికుదిరి సుఖముగా నుండెను. మఱియొక ధనికుఁడావైద్యునినే వెళ్ళి అజీర్ణరోగమునకు మందు చెప్పుమని యడిగినప్పుడు దినమునకు రెండణాలతో భోజనముచేసి ఆరెండణాలనుస్వయముగాకష్టపడి సంపాదించుట గొప్పమం దని చెప్పి పంపెను. మనలో ధనికులలోని స్త్రీలు సాధారణముగా పనిపాటులు చేయక బయల తిరుగక పోవుటచేతతిన్న యన్నము జీర్ణముకాక ముక్కుచు మూలుగుచు నుందురు. ఇది చది

వినవా రటువంటి సోమరితనమునువిడిచిఊపిరివిడిచినబొజ్జయఱుగునన్న పిచ్చితలంపును పనిచేసిన పరువుతక్కువ యనుదురభిమానమునువిడిచి యెందఱు పనికత్తెలున్నను తాముకూడ ఇంటపనిచేయుచు సుఖమను భవింతురని కోరుచున్నాము.

• స్త్రీలు చదువవలసిన విషయములు

(1883-84వ సం॥ డిసంబరు జనవరి నెలలు)

స్త్రీలును పురుషులవలెనే గ్రంథములను చూచి చదువుటకును చదివినదాని నర్థము చేసికొనుటకును తమయభిప్రాయములు మొదల యినవానిని వ్రాయుటకును సాధనమైన భాషావిషయకజ్ఞానముననఁగా వ్యాకరణమును పద్యవచనరూపములనుండు సాహిత్యగ్రథములను నేర్చుకొనవలయును; ఇవిగాకవిభాగజ్ఞానమునుకలిగించుగణితాదులను దేశ కాలవర్తమానములను తెలుపుచరిత్రములను, ప్రపంచజ్ఞానమును పుట్టించు భూగోళశాస్త్రమును, మూఢత్వమును పోఁగొట్టి యథార్థ జ్ఞానమును కలుగఁజేసెడు ప్రకృతిశాస్త్రవిషయములను, ప్రవర్తన మును తిన్నపఱిచెడి నీతిపుస్తకములను, భగవన్మహిమను బోధించు గ్రంథములను పురుషులవలెనే యవశ్యముగా చదువవలయును. ఈ పైనిచెప్పినవిగాక స్త్రీలు ప్రత్యేకముగా నేర్చుకోవలసినవిషయములును కొన్నిగలవు. అవి గృహకృత్యములతీర్పును నేర్పెడుగ్రంథములును, పాతివ్రత్యధర్మములనుబోధించు పుస్తకములును, కుట్టుపనియు, సంగీతమును, గృహాదుల నలంకరించు క్రమమును, పాకము చేయువిధమును, శిశువులను పెంచురీతియు, నయియున్నవి. వీనిలో కుట్టుపనిని ప్రస్తుతకాలస్థితినిబట్టి స్త్రీలు మఱి యొకరియొద్ద నేర్చుకో వలసియే యుండునుగాని యిటువంటిపుస్తకములయందుఁజెప్పఁదగినదిగానుండలేదు.

తక్కిన విషయములనుగూర్చి మాకు తెలిసినంతవరకును ప్రసిద్ధులయిన యిప్పటికాలపువారును పూర్వకాలప్రవారును రచియించినగ్రంథముల వలన సంపాదింప తగినంతవఱకును మాశక్తి వంచనలేక క్రమక్రముగా నీపత్రికయందు వ్రాయఁ బ్రయత్నించెదము.

సభలకుపోయి పాడఁబోయెదరా, కులాంగనలకు సంగీత మెందుకని కొంద అభిప్రాయపడి యుందురు. అదిసరికాదు. సంసారభారము మీఁదపడి యందుమూలమున నెక్కు కష్టములును మనోవ్యాకుల తలును సంభవించినప్పుడు మనస్సున కుల్లాసము పుట్టించి యసార మయిన సంసారమునుసారవంతముగాఁ జేయుశక్తి సంగీతమునందుతప్ప మఱి దేనియందును లేదు. లోకములో నొకొక్కవిషయ మొకొక్కరికి రుచించునుగాని సంగీతముమాత్ర ముందఱికిని ఆనందమును గలిగించును. పురుషుఁడు పగలెల్లను బయల పనిచేసి శ్రమపడివచ్చి యిల్లు చేరినప్పుడు జిహ్వ కింపుగా నన్నపానాదులు పెట్టి తృప్తిపఱిచి శ్రావ్య మయిన గీతములనుపాడి మనస్సున కుల్లాసము పుట్టించి యాతని యాయాసము కనఁబడ కుండఁ జేసి గృహము భూలోకస్వర్గమువలెఁ జేయ వలసిన భారము స్త్రీలయందే యున్నది; ఈకారణమునుబట్టియే పరమ దయాపరుఁడైన పరమేశ్వరుఁడు పురుషకంఠమునందుకంటె స్త్రీకంఠము నందు సాధారణముగా నెక్కువ మాధుర్యమును మార్దవమును బెట్టి యున్నాఁడు. సంసారమునుసారవంతముగాఁ జేసెడి యీసౌఖ్యముగృహ మున లేకపోఁబట్టియే కలహములతోను మాధ్యముతోనునిండియుండు గృహమొకయరణ్యముగాకనఁబడిదూరాలోచనలేనివార నేకులురంభ లవంటి భార్యలను విడిచిపెట్టి పాతివ్రత్యవృక్షములకు వేరుపురుగులైన వేశ్యలపంచలఁ బట్టి తమదేహములను ధనమును ఆపెనుభూతములకు సమర్పించి యాపదపుకత్తులకు దాసులై తిరుగుచున్నారు. ఇప్పుడుమన దేశముయొక్కయ భాగ్యముచేత సంగీతమంతయుపందువసంసారంటి

లను కూలఁద్రోయ కంకణము కట్టుకొన్న భోగస్త్రీలపాలు కాఁబట్టి సాంసారికస్త్రీలు గానవిద్య నభ్యసింపఁగూడ దన్నంత దుర్గతిమనదేశమునకు పట్టియున్నది. అయినను వేశ్య లన్నముఁదురను హేతువుచేత మనము పస్తుండి చావరాదుగనుక, వేశ్యలభ్యసింతురను హేతువుచేత సుఖప్రదమైన సంగీతమును మనముమానుట యుచితముకాదు. కాని యిప్పుడు వేశ్యలు పాడు మువ్వగోపాలపదములను, కృష్ణలీలలనెడు పేరు చేత తేనెపూసినకత్తులవలెనున్న పాడుపాటలను, శృంగార మనునామ ముచేత ప్రసిద్ధములయియున్న యటువంటి యితరగీతములను వర్ణము లను మాత్రము స్త్రీలెంతమాత్రము నభ్యసింపఁగూడదు; వాఁడభగవ ద్భక్తి, సత్ప్రవర్తనమును, జ్ఞానమునువినోదమునుగలిగించు మంచి గీతములను నేర్చుకొనవలయును. అటువంటివాని నప్పుడప్పుడు కొన్ని యీపత్రికయందు ప్రకటింపుచుండ ప్రయత్నించెదము.

మఱికొందఱు పాకముచేయుటకు శాస్త్రముకావలయునాయని యాశ్చర్య పడుచున్నారు. మనయిండ్లలో పెక్కుచోట్ల చేయునట్లు ఉడకనియ్యకయో చివుడిచియో మాడిచియో రెండుజాములకంతయున్న మువండి, ఉప్పెక్కువవేసియో తక్కువవేసియో రెండుకూరలుమక బెట్టుటకు పాకశాస్త్రమక్కఱలేదుకాని జిహ్వ కింపుగా పలువిధములయిన వింతవింత పాకములుచేసి యారోగ్యప్రదము లగునట్లుగా నమర్చుట కవశ్యముగా శాస్త్రముకావలసియే యుండును. వస్తుస్వభావము తెలియక చిలు మెక్కినమూనెత్తోనునేతిత్తోను పాకముచేసియజ్ఞానముచేత తమవారికి రోగమును ప్రాణభయమును తెచ్చి పెట్టిన ముద్దరాండ్రెంద ఱున్నారు కారు? కాఁబట్టి మనము జీవించుటకు దేహసుఖము ననుభవించుటకును ముఖ్యసాధనమైన పాకమునిషయమునుయితప్పకశ్రద్ధపుచ్చుకొనవలయును. మాకు హిందూపాకశాస్త్రమీవఱకొక్కప్రతిమాత్రము లభించినది; ఇంకను పుస్తకములనిమిత్తము ప్రయత్నించుచున్నాము

ము. ముందుముందు వానిలోని భాగములను కొన్నిటిని తెనిఁగించి ప్రచురింపుచుందుము.

శిశుపోషణము స్త్రీలకు ధర్మమగుటచేత బిడ్డలకు రోగమును నొప్పియు లేకుండ సంరక్షించుటకును, అటువంటివి సంభవించినప్పుడు తగినచికిత్స చేయుటకును నేర్చి యుండవలెను. పురుషులెప్పుడునుబయల తిరిగి పనిచేయవలసినవారు; స్త్రీలుమాత్రమే సదాయిల్లుకని పెట్టుకొని యుండి యింటనున్న బిడ్డలు వృద్ధులు మొదలయినవారి యోగక్షేమ ముల విచారించుచుండ వలసినవారు. కాబట్టి యొక్కబిడ్డల విషయ ముననెకాక యింట నెవ్వరయినను గర్భము ధరియించి యున్నప్పుడును ప్రసవమయినప్పుడును జరుపవలసినపనులను, అకస్మాత్తుగా నెవ్వరికయిన గాయములుతగిలినప్పుడును రోగములు వచ్చినప్పుడును తాత్కాలిక ముగా చేయవలసిన వైద్యకృత్యములను, ప్రతిస్త్రీయు తప్పక నేర్చి యుండవలెను. అటువంటి యాపత్సమయములయందు తఱుచుగాపురు షు లింటనుండుట సంభవింపదు; స్త్రీలేమియ తోఁచక విచారపడుచు పురుషులువచ్చి వైద్యునిపిలుచుకొని వచ్చువఱకునుఁ పేక్షచేసినయెడల నొకానొకప్పుడు ప్రాణాంతము సంభవింపవచ్చును. అదిగాకప్రతిస్వల్ప రోగమునకును వైద్యునిపిలుచుకొని వచ్చుచుండుట యాయాసమున కును ధనవ్యయమునకును, కారణమగును. కాఁబట్టి స్త్రీలయుపయోగ మునిమిత్తమయి సాధారణరోగములకు కావలసిన మందుల నిందు ప్రచురించుచుందుము. మేము గర్భిణీస్త్రీల విషయమును, ప్రసవావస్థ విషయమును, శిశుపోషణవిషయమును వారిసెడుసంగతులు శారీర శాస్త్రాదులను చక్కఁగా నెఱిఁగి యనుభవశాలులయి సుప్రసిద్ధులయిన వైద్యశిఖామణుల గ్రంథములలోనివి. వైద్యవిషయమయి వ్రాయఁ బోయెడు మందులును శాస్త్రజ్ఞానమును అనుభవజ్ఞానమునుగల మన వైద్యులిచ్చెడివియు ప్రసిద్ధులయిన యింగ్లీషువైద్యులు పరీక్షచేసివాని

గుణములను కనిపెట్టి మంచిమందులని నిశ్చయించినవియు కొన్నిరోగ
ములవిూద నడవ నప్పుడు సహిత మేవిధమయినదుర్గుణములనుపుట్టిం
పనివియుఁ గనుక మనవారు వానిని సులభముగా నుపయోగించుకొని
సుఖింపవచ్చును.

—:)0(:—

ధ న ము.

(1883-84 వ సం॥ డిసంబరు జనవరి నెలలు.)

—(:0:)—

ధనము మిక్కిలి యుపయుక్తమయినదేకాని మనవారు దాని
యుపయోగమును తిన్నగా నెఱుఁగక అత్యాశ గలవారయిసుఖమునకు
మాఱుగా లేనిపోని దుఃఖమును తెచ్చిపెట్టు కొనుచున్నారు. రూపా
యలు, డబ్బులు, మొదలయిన నాణెములులేని పూర్వకాలమునందు
ధాన్యమును పండించుకాపు తనకు కుండలో కత్తులో కావలసివచ్చిన
యెడల ధాన్యమును నెత్తిమీఁద పెట్టిమోచుకొనికుమ్మరవానియింటికిఁ
గాని కమ్మరవానియింటికిఁ గాని వెళ్ళవలసియుండును. అసమయమునం
దాకుమ్మరవానికిని కమ్మరవానికిని ధాన్యమక్కఱలేక బట్టలుకావలసి
యున్నయెడల సాలెవానియింటికి పోయి ధాన్యమిచ్చిబట్టకొని దానిని
మరల తీసికొనివచ్చి దానితో కుండలుగాని కత్తులుగాని కొనవలసి
యుండును. ఒకానొకప్పుడు సాలెవానికి ధాన్యమావశ్యకములేకఉప్పో
పప్పో కావలసియుండినయెడల మరలనాధాన్యమునుమఱియొకనివద్దకు
తీసికొనిపోయి యావస్తువునుకొని దానితో బట్టకొని మరలనాబట్టతో
కుండలు కొనవలసి వచ్చుచుండును. ఈప్రకారముగా చేయుచుండుట
వలన కాలహరణ మగుచుండుటయే కాక విశేషశ్రమకుకూడకారణ
మగుచుండెను. రూపాయలు మొదలయిన నాణెములను కనిపెట్టినతరు
వాత జనుల కట్టియిబ్బందులులేక తమ కేవస్తువుకావలసివచ్చి నను డ

బ్బిచ్చి కొనుచుండుదు. డబ్బునుసులభముగాతీసికొనిపోవచ్చునుగనుక ను దానితో నన్నివస్తువులను కొనవచ్చును గనుక ధనమునకుమిక్కి లి యుపయుక్తముగానున్నది. ధనసంపాదనము మన సుఖ సంతోషాదుల నిమిత్తము కావలసిన వస్తువులను సంపాదించుకొనుటకొఱకేగాని కేవల ధనముతో మనకడు పెప్పుడును నిండదు. ఉపయుక్తములయిన వస్తు వులను కొనుటకే పనికి రాకుండినయెడల ధనము కేవలము పనికిమాలి నది. మన సుఖమునిమిత్తమే ధనము కావలసినదన్నమాట మఱచి పోయి లోభు లనేకులు ధనమునిమిత్తము సుఖముల నన్నిఁటిని చెడఁ గొట్టు కొందురు. అత్యాశచేత రాముసంపాదించినధనములోనేమియు వ్యయముచేయక కడుపునకైన తిన్నగాతినక మంచిబట్టలనుకట్టుకొనక ధనికులయ్యునుబీదవారికంటెనెక్కువగా బాధపడుచుందురు. బీదతనము నేవిధముగానైన పాటుపడి పోఁగొట్టుకొనవచ్చునుగానిలోభితనమువలన సంప్రాప్తమయిన డబ్బుగల బీదతనము పోఁగొట్టుట కెవ్వరును సమ ర్థులు గారు. లోభి యెంతధనము వచ్చుచున్నను తనివితీఱక మఱింత రావలెననియే యెప్పుడును కోరుచుండును గనుక, వానికి దేనివలనను తృప్తియు సౌఖ్యమును కలుగవు. అతిధనార్జనముచేత దొంగలవలనను పథులవలనను తుదకు స్వజనమువలననుకూడ పలువిధములయిన యుప ద్రవములు వచ్చుచుండును. కాఁబట్టి బుద్ధిమంతు లయినవా రతివిస్తార ముగా ధనము కూడఁబెట్టక తాము ముసలివారయి కష్టపడలేని సమ యముకొఱకును రోగములు మొదలయినవి వచ్చుకాలముకొఱకును కావలసిన దానిని మాత్రముంచుకొని తక్కినదానిని లోకోపకారకము లయినసత్కార్యములకొఱకును పథులకష్టములను తొలఁగించుట కొఱ కును నుపయోగింతురు. అట్లుచేయువారే పరలోకసుఖమున కనుకూల మయిన యుత్తమధనమును కూడఁబెట్టినవారు.

సుగుణ దుర్గుణములు

(1884 వ సం॥ ఫిబ్రవరి మార్చి నెలలు)

సుగుణములుగలవారి నెల్లవారును ప్రేమింతురనియు, దుర్గుణములుగలవారి నందఱును ద్వేషింతురనియు, మీరనుభవముచేత నెఱిఁగియుందురు. ఒకరియొద్ద సత్యము, శాంతత, దయ వినయము మొదలయిన మంచిగుణము లున్నయెడల పయికిఁ గాకపోయిన మనసులోనయినను శత్రువులుసహిత మట్టివారిని మెచ్చుకొందురు. కల్లలు,కోపము, హింస, గర్వము మొదలయిన చెడుగుణము లున్నవారిని జూచి వారిపరమమిత్రులు సహితము పయిఁకిఁగాకపోయిన లోపలనయిన నసహ్యపడు చుందురు. తన జీవనమును లోకోపకారార్థము ధారపోసెడు పుణ్యాత్మునిప్రియముతో నాదరింపనివారునుపరహింసయే జీవనముగాఁగల పాపాత్మునియెడఁగోపముపూననివారునులోకములో నెవ్వరుందురు? ఒకసత్పురుషునకు మేలు కలిగినప్పుడు తమ కామేలు లభించి నప్పటికన్నను ఎక్కువసంతోషమును పొందుదురు.ఒక్కదుర్జనునివలననిరపరాధులయినవారికి నిష్కారణముగా బాధసంభవించినపట్టున తమకాబాధసంభవించినప్పటికన్నను అధిక దుఃఖపడుదురు.దీనిని బట్టివిచారింపఁగా సుగుణముల నాదరించుటయు దుర్గుణములను తిరస్కరించుటయు లోక స్వభావమనియు, భగవన్మతమనియు స్పష్ట మగుచున్నది. అందుచేతనే మన మీకాలపువారిని మాత్రమేకాక యెప్పుడో పురాణములయందును కథలయందునువిన్నసత్పురుషులనుభూషించుచుదుర్జనులను దూషించు చున్నాము. శ్రీరాములచరిత్రమునువిన్నప్పుడు సంతోషమునూనుటకును రావణునిచర్య వినునప్పుడు కోపము పూనుటకును మనకు శ్రీరాములుచేసినయుపకార మేమున్నది? రావణుఁడుచేసినయపకార మేమున్నది? సీతకష్టములు విన్నప్పుడు దుఃఖపడుటకును శూర్ప

ణఖముక్కు చెవులు కోసిరని విన్నప్పుడు సంతోషపడుటకును మనకు సీతచుట్టమయిశూర్పణఖ కాకపోయినదా? హరిశ్చంద్రోపాఖ్యానమును విన్నప్పుడు చంద్రమతిని భూషించుటకునున కామెయిచ్చినలంచమేమి? కలహకంటకిని దూషించుట కామె యియ్యనిదేమి? ఈప్రకారముగా పుణ్యముపయి ప్రీతియుంచుటయు పాపము పయి రోతవహించుటయు మనము భగవంతుడు ప్రసాదించినసహజగుణములగుటచేతనేకానిమతి దేనిచేతను కాదు. లోకులకిట్టియభిప్రాయ ముండుటచేతనేలోకములో దొంగలుసహితము తమ్మితరులు మంచివారనుకొనవలెనని కోరుచుండుటయే కాక తమ్మెవ్వరైన దొంగాయన్న నెంతో కోపపడుదురు; లంజెను లంజెయనిపిలిచినచో దానికెక్కడలేనికోపమునువచ్చును.పరులను వంచనముచేయువారునుతమ్మితరులు వంచింపకుండవలయుననియే కోరుదురు; అన్యులయింట కన్నము వేసివస్తువులెత్తుకొనిపోవువారుసహితము తమయింటి కొరులుకన్నము వేయకుండవలెననియేవాంఛింతురు. తాము చెడ్డవారయియుండియు పరులుతమ్ముమంచివారని తలచునట్లు చేయుటకయి పాటుపడువారు తాము నిజముగా మంచివారే యగుటకు ప్రయత్నించినయెడల తాము సుఖ మనుభవించుటయేకాకలోకమునుకూడ నెంత సుఖపెట్టుదురు? లోకములోననేకులున్యాయమార్గమున ప్రవర్తించుట బహుకష్టమని భావించుచున్నారు. అదికేవలము భ్రమయేకాని దానియందు కొంచెమయినను సత్యములేదు.చక్కగా విచారించిచూడగా న్యాయముగా ప్రవర్తించుటకంటె సులభమయిన కార్యము మఱియొకటిలేదు. ఒక్కదొంగతనము చేసెడిచో కత్తులను కట్టులను సంపాదించియు గోడలకు కన్నములు వేసియు గోడలెక్కిదుమికియు కన్నములోదొరకిసున్నములోని కెముకలులేకుండదెబ్బలుతినియు తరువాత పట్టుపడి చెఱసాలయందు పెట్టఁబడి సంవత్సరముల కొలఁది స్వేచ్ఛగోలుపోయిహింసపడియు లేశమయినను లాభములేకయే యెంత

కష్టపడవలెను? చౌర్యముమానినచో నీకష్టములన్నియు నుండవుగదా? సత్యము పలుకుటయనఁగా జరగినసంగతిని జరగినట్లుగా చెప్పివేయుట యెంతసులభము?మనప్రయత్నమక్కఱలేకయేసత్యమెప్పుడును నాలుక చివరనుండి తనంతనేబయలు దేఱుటకుసిద్ధముగానుండును. అట్టిసత్యము నడఁచివేసి జరగనికార్యమును జరిగినట్లుగాఁ గాని జరిగినకార్యమును జరగనట్లుగాఁగాని చెప్పి పూర్వోత్తరవిరోధము కలుగకుండునట్లుగాచేసి పరులను నమ్మించుటకయి యెంత కష్టపడ వలెను? అడుగునపునాది లేకుండ బయల నిల్లుకట్టఁబూనిన దాని కెన్నిబోటులు పెట్టిన నదిస్థిరముగా నిలువఁ గలుగును? అస్థిభారములేని గోడవలెనే యడుగునసత్యములేని కల్లలకోటయును పర్యాసపడి వేయి మెఱుఁగులు పెట్టినను శీఘ్రకాలములోనే కూలిపోయి పడినయాయాస మంతయు వ్యర్థమగుటయేకాక చేసినవాని కవమానమును నష్టమును కలుగును.అసత్యము మోసము, చౌర్యము, హింస, కోపము, మొదలయినవానిని విడిచి సత్యము మొదలయినవాని నవలంబించి వంకరమార్గము వదలి ఋజుమార్గమున ప్రవర్తించుటలో నేమిశ్రమ యున్నది? ఒకవేళ కొంచెము శ్రమయున్నదే యనుకొన్నను పొట్టనిమిత్తమయి మహా సముద్రమును దాటియు, సేనలో కొలువు కుదిరి ప్రాణముల కాశపడక పోరాడియు, అడవులలోను కొండలలోను తిరిగియు, ఎండకునువానకునుసహించియు కష్టపడువారికిఇహలోకమునందునుపరలోకమునందునుగూడస్థిరసౌఖ్యము నిచ్చెడు సత్యము శాంతి మొదలయినవాని విషయమునకొంచెము శ్రమపడ నక్కఱలేదా? సన్మార్గమున ప్రవర్తించుటలోపయిని చెప్పిన కష్టములో సహస్రాంశమయిననుండుదుగనుకనుకలిగెడిఫలముసహస్రగుణము లధికముగానుండునుగనుకను అందఱునుసన్మార్గమునప్రవర్తించుటకయి ప్రయత్నపడవలెను.

పరివర్తనము. (వస్తువు లొండొరులు మార్చుకొనుట.)

(1884 వ సం॥ ఫిబ్రవరి మార్చి నెలలు)

—:(0):—

క్రిందటిసారి ధనముయొక్క యుపయోగమునుగుఱించి కొంచెము వ్రాసియున్నాము. ఈధనమును ఒకవస్తువు కావలసివచ్చినప్పుడా వస్తువు చేసినవానివద్దకు పోయి దానిని తెచ్చుకొను శ్రమము లేకుండ, నెవరికి కావలసినవస్తువులను వారే యేలచేసికోరాదని కొందఱికి సంశయము తోఁచవచ్చును. తమకు కావలసినవస్తువులనన్నిటిని తామేచేసికొనుట యెంతటి సమర్థులకును సాధ్యము కాదు. ఒకవేళ కొంతవఱకు సాధ్యమయినను వస్తువు లేవియు ననుకూలముగానుండకకలుగవలసిన సుఖములో నాలవపాలయినను కలుగకుండును. ఎట్లనఁగా ఒక కుమ్మరవాఁడు కుండల నమ్ముకొని దానివలన వచ్చెడుసొమ్ముతోతనకు కావలసిన వస్తువుల నన్నిటిని కొని సుఖముగానుండక తనకు కావలసిన బట్టలను పాత్రసామగ్రిని వాసముచేయు గృహములు మొదలయినవానినితానే చేసికోవలెనని ప్రయత్నించినయెడలమునుపటికంటె పదిరెట్లెక్కువకష్టపడినను ఏపనియు తిన్నగా జరగక దేనివలననుసుఖముకలుగకుండును. బట్టలు నేసికొనుటకయి మొట్టమొదట పొలముదున్ని వత్తనములునాటి పత్తిపండించి దానిని బాగుచేసి నూలువడికి కండెలుచేసియంత్రములు సంపాదించి మగ్గములలోవేసి నేసికొనవలసియుండును. మొట్టమొదట పొలమును దున్నుటకయి కావలసిననాగళ్ళను తరువాత పత్తివడుకుటకయి కావలసినరాట్నములను కడపట బట్టలు నేసికొనుటకయి కావలసినమగ్గములు మొదలయిన సాధనములను చేసికొనుటమాట యట్లుండఁగా పత్తిపండించుకొని యొక్క బట్టను నేసికొనుటకే బహుమాసములు పట్టును. ఈప్రకారముగానే పాత్రసామగ్రులను బల్లలు మొదలయినవానిని చేసికొనుటకయి త్రవ్వుటకును నఱకుటకును సాధనములు

చేసికొని యడవులును కొండలును తిరిగి లోహములను ర్మాకులను
తెచ్చుకొనిలోహములనుసాగఁగొట్టుటకయిసుత్తులు మొదలయినవానిని
కఱ్ఱలు కోయుటకయి అంపములు మొదలయినవానిని కూర్చుకొని పని
చేయ నారంభించినయెడల నొక్కబిందె చేసికొనుటకుఁగాని యొక్క
బల్లచేసికొనుటకుఁగాని పెక్కునెలలు పట్టును. కాపుర ముండుటకయి
యిల్లు కట్టుకోవలసినయెడల నెంత చిన్నగృహమును నిర్మించుకొన్నను
ఇటుకలు పెంకులు మేకులు బందులు తలుపులు ద్వారబంధములుతానే
చేసికోవలసిన పక్షమున బహు సంవత్సరములు పట్టుననుటకు సందే
హము లేదు. ఇట్లిన్నిపను లొక్కమనుష్యుఁడు నేర్చికోవలసి వచ్చిన
యెడల బహుప్రయాస పడినను ఒక్కపనియుతిన్నగానుండకచేసికొన్న
యేవస్తువును తిన్నగా నుపయోగించుకొనుట కక్కఱకురాక మోటు
గాను పనికిమాలినదిగాను నుండును. కాఁబట్టి యెల్లవారును తామేదో
యొకవృత్తి నవలంబించి దానిని చక్కఁగా నేర్చుకొని పనిచేయుచు
తాము చేసినవస్తువు లితరులకును ఇతరులు చేసినవస్తువులు తమకును
ఉపయోగపడునట్లు చేయుచు జనులు పరస్పరసహాయులయి యున్న
యెడలనే యందఱును ధనసంపన్నులయి సుఖ మనుభవింపుచుందురు.
అట్లుచేయక యెవరికి కావలసినవానిని వారే చేసికొన నారంభించిన
యెడల నందఱునుకూడ బీదలయి యనాగరికులయి తగినంత సుఖము
లేక కొండవాండ్రవలెనుందురు. అందఱును తలయొకవృత్తియునవలం
బించి కావలసిన వస్తువుల నన్నిటిని చేసికొని వీరుచేసినదానినివారును
వారుచేసినదానినివీరును మార్చుకొనుట యంతగాలేక యెవరికికావల
సినవానిని వారే చేసికొనుచుండుటవలన కోయవాండ్రు మొదలయిన
వారు మృగప్రాయులయి వేయిమంది జీవింపఁగల దేశములోపదిమంది
యుండియు తిన్నగాతిండిలేక చింతంబలిక్రాగియు దుంపలుతినియు జీవ
నముచేయుచున్నారు; వాండ్రునివసించుగృహములుకోళ్ళగుడిసెలకంటె

మేలయినవిగానుండవు; వాండ్రు ధరించుకొనునవి చూకులుగానోతోళ్ళు గానో చాపలుగానో యుండును; వాండ్రు గృహోపకరణములన్నియు నాలుగు రాళ్ళును గొబ్బరిచిప్పలునుసొరకాయబుట్టలును వెదురుగొట్టములు నయి యుండును; వాండ్రు కుండెడి తక్కినసొత్తంతయు రెండు విండ్లును పదియూచలును జిగురుకండెలును మట్టియుండలును అయి యుండును. కాబట్టి యెవరికి కావలసినదానిని వారు చేసికొని తృప్తి పొందియుండక నాగరికు లయినవారు తమదేశములో నొకరుచేసిన వస్తువు లొక రుపయోగించుకొనుచు పరస్పరసుఖమునకు తోడుపడు టయేకాక తమ దేశములోని వస్తువుల నితరదేశములకుఁ బంపియితర దేశములలోని సరకులను తాము తెప్పించుకొనుచు సమస్తవస్తు సమృద్ధియు కలవారయి సర్వసుఖములను పొందుచుందురు. ఇట్లుచేయు టయే వాణిజ్యమని పేరు.

శ్రీవిక్టోరియా మహారాజ్ఞి గారు.

(1884 వ సం॥ ఏప్రిల్ నెల.)

—:)0(:—

మనదేశము నెవరు పాలించుచున్నారో, ఎవరిమూలమున మన ధన ప్రాణములకు రక్షణము కలిగి మనకుసుఖాభివృద్ధియగుచున్నదో, వారి విషయమై యెల్లవారును కొంతవఱకైనను తెలిసికొనియుండుట యావశ్యకము. ఇప్పుడు మనదేశమును పాలించుచున్నది యింగ్లండు దేశమునకు రాణియైన శ్రీవిక్టోరియా యనునామె. ఈమె 1819 వ సంవత్సరము మెయి నెల 24వ తేదిని జననమొందినది. ఈమె జన్మించినప్పుడు తాతగారయిన మూడవజార్జి యింగ్లండునకు రాజుగానుండెను. ఈమెతండ్రి మూడవజార్జికిచతుర్థపుత్రుఁడైన కెంటుప్రభువు.



శ్రీ విక్టోరియా మహారాజ్ఞి గారు.

ఈమె జన్మించిన తరువాత సంవత్సరమున కెల్లను తండ్రిగారును తాత గారును కూడ కాలధర్మమునొందిరి. అటుతరువాత నీమె పెత్తండ్రి యైన నాలవవిల్లియము రాజ్యమునకువచ్చి 1837 వ సంవత్సరమువఱకును రాజ్యపాలనముచేసెను. విల్లియముతరువాతసింహాసమునకీమెయే యర్హురాలని ముందుగానే తెలిసినను ఈమె కాసంగతిచిరకాలమువఱ

కును తెలియనియ్యక మిక్కిలిశ్రద్ధతో విద్యాబుద్ధులను చెప్పించి తల్లి మొదలయినవా రీమెను బహువిషయములయందు సమర్థురాలినిగా జేసిరి. ఆకాలమందలి పండితులలో నగ్రగణ్యులయిన వారిచేతనీమెకు విద్య చెప్పించిరి. ఇంగ్లీషుభాషగాక యీమెజర్మన్ ఫ్రెంచి, ఇటాలియా భాషలను గూడ నభ్యసించి లాటిన్ భాషయం దొకమహాకవిచేరచి యింపఁబడిన ప్రబంధముల నితరసాహాయ్య మక్కఱలేక స్వయముగా నర్థము చేసికొనునంత పాండిత్యము సంపాదించినది; స్వదేశపు చరిత్ర ములయందును, ధర్మశాస్త్రములయందును, సాహిత్యగ్రంథముల యందును, ఆమెకసమానపాండిత్యముకలిగెను. సంగీతశాస్త్రమందును చిత్రలేఖనమునందును, ఆమె మిక్కిలిప్రవీణురాలనిపించుకొనినది;ఆమె యనేక ప్రకృతిశాస్త్రముల నభ్యసించి వృక్షశాస్త్రమునందు ముఖ్యముగా విశేషజ్ఞానము సంపాదించినది; కుట్టుపనియందామె యెవ్వరికిని తీసిపోవునది కాదు. ఇట్లిన్నివిద్యలయందు చిన్నతనములోనే సమర్థురా లయిన దని నీతివిద్య మితవ్యయము మొదలైనవానిలోనశ్రద్ధ చేయలేదు. రాణిగారొకనాఁడుబజారునకు వెళ్ళితమపద్దనున్నసొమ్ములతో బంధువుల పిల్లల కందఱకు నాటవస్తువులు కొని యింటికి మరలునప్పు డొక్కబాలుని మఱచిపోయినట్లు జ్ఞప్తికి వచ్చెను. అప్పుడామెయెనిమి దణాలు వెలచేయుబొమ్మ నొకదానిని కొనఁబోఁగా దాదిసొమ్ములేనిది కొనఁగూడదని మందలించి దుకాణమువా రరువిచ్చెదమన్నను కొన నీయకపోయెను. అప్పుడురాణిగారు తననిమిత్తమాబొమ్మనుతీసి ప్రత్యే కముగా మఱియొకచోట నుంచుఁడని వాంఛతోచెప్పి, అన్నవేళకు స్వయముగా వచ్చి సొమ్మిచ్చిదానినిపట్టుకొనిపోయెను. చిన్నతనములో బాలురకుఁగాని బాలికలకుఁగాని తమవద్దసొమ్ములేనప్పుడప్పుచేసియనా వశ్యకములయిన వస్తువులను కొనఁగూడదని నేర్పుటలో నింతకఠినము గానే యుండవలెను.

రాణిగారు తమకు రాజ్యము వచ్చునని మొట్టమొదట తెలిసి నప్పుడు ప్రప్రథమమున చెలికత్తెతో చెప్పినమాట 'తాను మంచి దానిగానుండుటకు ప్రయత్నించెద'నని పెత్తండ్రి కాలముచేసి 1837వ సంవత్సరమున తన్నురాణిగా ప్రకటించి బహుతూర్యవాద్యములు మ్రోగఁగా వేలకొలఁది జనులు తన్నభినందింపవచ్చినప్పు డామెతల్లిని కాఁగిలించుకొని యీరాజ్యకార్యభారమును తానెట్లు యుక్తముగా నిర్వహింపఁ గలుగుదునాయని కన్నుల నీరు పెట్టుకొనెను. ఆమెసింహా సనమునకు వచ్చిన మూఁడు సంవత్సరముల కనఁగా 1840 వ సంవత్సర మునందు తనమేనమామకొమారుఁడును వయస్సున తనతోసమానుఁ డును జర్మనీదేశములో శాక్సికోబర్గ్ గోథా దేశములకు ప్రభువు నగు ఆల్బర్టుప్రభువును వివాహము చేసికొనెను. అతఁడు విద్యయంచును, సుగుణసంపదయందును, రూపమునందునుకూడసమానుఁడుగానుండెను. ఆయన విద్యను, శాస్త్రములను, కళలను, మిక్కిలిప్రోత్సాహపఱిచి దేశ మున కెంతోమేలుచేసెను. అతఁడుకూడ గానవిద్యయందునుచిత్రలేఖ నాది శిల్పములయందును బహుసనుర్థుఁడు. వివాహమైన తరువాత ఆరాజదంపతులు పూవును తావియువలెఁగలిసి యెంతోయైకమత్యము గలవారై లోకములో నితరభార్యాభర్తలు సుఖపడు విధము నారాజ దంపతులనుజూచి నేర్చుకోవలెనన్నట్లుగాప్రవర్తించిరి. రాణిగారి పెద్ద కొమార్తెను జర్మనీచక్రవర్తియొక్క పెద్దకొమారున కిచ్చివివాహము చేసిరి. ఇప్పుడు మనకు యువరాజును రాణిగారిజ్యేష్ఠపుత్రుఁడు నయిన ఆల్బర్టు ఎడ్వర్డునకు డెన్మార్క్‌దేశపు రాజుకొమార్తెనిచ్చి వివాహము చేసిరి. ఇతఁడు 1841వ సంవత్సరమున జనన మొందినాఁడు. ద్వితీయ పుత్రుఁడయిన యాల్ఫ్రెడ్డునకు రష్యాచక్రవర్తిగారికొమార్తె నిచ్చి వివాహము చేసిరి. 1861వ సంవత్సరమునందు భర్తగారు లోకాం తరగతు లయినప్పు డామె దుఃఖసముద్రములోమునిఁగికొన్ని సంవత్స

రములు బయిలికే రాలేదు. ఈనడుమను జ్యేష్ఠపుత్రికయు కనిష్ఠపుత్రుఁ డునుకూడ కాలము చేసినందున రాణిగారికికలిగినవ్యసనమింతంతయని చెప్ప నలవికాదు.

శ్రీమహారాజ్ఞిగారియోగ్యతయు భూతదయాదులును నిరుప మానము లయినవి. ఆమె రాజ్యకార్యభారమును నిర్వహించుచుతీఱిక చేసికొని యప్పు డప్పుడు తనరాష్ట్రములోని బీదలగుడిసెలకు సహితము పోయి వారియోగక్షేమములు విచారించుచుండును. ఆమె బీదలకు ధనసాహాయ్యము చేయుచు, రోగులకౌషధదానములు చేయుచు, తాను బయలిపల్లెలకు వెళ్ళినప్పుడు పిల్లల కిచ్చుటకయి లండన్ నగరమునుండి యాటవస్తువులనుతీసికొనిపోవుచుండును.అప్పుడప్పుడుతాను స్వయముగా కుట్టినబట్టలు మొదలయినవానిని తీసికొనిపోయి ధారాళముగా వినియోగింపు చుండును. ఆమెతనసేవకులయం దపరిమితప్రేమ గలది. దీనిం జదువు హిందూసుందరులు పరోపకారకృత్యములయందు రాణిగారివలెఁ బ్రవర్తించుటకు ప్రయత్నింతురని నమ్ముచున్నాము.

ఈమె 1877 వ సంవత్సరమునందు డిల్లీనగరమున హిందూ దేశ చక్రవర్తినీపట్టమునువహించినది. ఇప్పుడీమెరాజ్యము ప్రపంచము నందలి యన్నిభాగములలోను వ్యాపించి భూమండలములోనియాఱవ పాలీమెక్రింద నున్నది. భూలోకములోని జనులలో నయిదవవం తిప్పు డీమెపరిపాలనములో నున్నారు. ఇంకను చిరకాల మీమె రాజ్యము చేయున ట్లనుగ్రహింప పరమేశ్వరుఁని ప్రార్థించుచున్నాము.

తగవుల మాటితనము.

(1884 వ సం॥ మెయి నెల.)

—):0:(—

మనలో సాధారణముగా స్త్రీలు కారణము లేకయేకలహము లాడుదురని యొక నిందవచ్చియున్నది. సాధ్యమయినంత ప్రయత్నము

చేసి యీనిందను శీఘ్రముగాపోఁగొట్టుకొనుటస్త్రీలకందఱకునుముఖ్య
కర్తవ్యము. లోకానుభవమునుబట్టి చూడఁగా, ఈనింద నిష్కారణ
ముగా వచ్చినదిగా కనఁబడదు. మనలోని స్త్రీలు పదిమంది యొక్క
చోట చేరినతోడనే యావఱి కెంతో యాదరముతో మాటాడుకొను
చున్నను నమ్మ నేదో యొక స్వల్పవిషయమునం దేకీభవింపక తగవు
లాడి యొకరినొగ మొకరు ముం దెప్పుడునుచూచుకొననిలాగున తెగఁ
బడి తిట్టుకొనుచుండుట తఱుచుగా చూచు చున్నాము. ఈకలహశీలత
కొంతవఱకు చదువు లేకపోవుటవలనఁ గలిగినమూర్ఖతవలన సంభవించు
చున్నను నిశేషభాగము చిన్నతనమునందు తల్లిదండ్రులుచేసినయుపేక్ష
వలననే పొసఁగుచున్నదని మనము దృఢముగా చెప్పవచ్చును. కల్లలాడి
నప్పుడుకాని, దొంగిలించినప్పుడుకాని మనము బాలికల నేలాగునశిక్షిం
తుమో తగవులాడినప్పుడునుఆలాగున నేశిక్ష చేయవలెను. పిల్లలు పెట్టు
కొను స్వల్పకలహములయందు మనము జోక్యము కలుగచేసికోకూడ
దనియు వారు కొంచెము సేపుతగవులాడి మరల వారే కలిసికొందురని
యు కొందఱు చెప్పుచున్నారు. కాని వారు చెప్పెడిదిసరికాదు. అసత్యము
పలుటకుయు దొంగతనము చేయుటయు నెంత పాపమో యితరులతో
కలహము లాడుటయు నంత పాపకార్యమే. చిన్నతనములోనే తగవు
లాడుట పాపమని బాలికలమనస్సులకు పట్టింపకపోయినపక్షమున, వారి
కంత కంతకు తగవులు పెట్టుకొనుట యభ్యాసమయి తదువాత విడువ
వలెనన్నను సాధ్యముకాక పెద్ద పెరిగినపిమ్మట కుటుంబసౌఖ్యమునకంత
కును భంగము కలిగించును. మనలో నెన్నికుటుంబములయందు నెమ్మది
లేక స్త్రీలమూలమున సోదరులుసహితము భ్రాతృస్నేహమునువిడిచి
కొట్లకుక్కలవలె కయ్యము లాడవలసినవారగుచున్నారు? ఎన్నికుటుం
బములలో పురుషు లింటికి వచ్చునప్పటికి స్త్రీలు కుడిచికూరుచుండిపని
లేక తగవులాడి గృహము మహారణ్యమువలె చేయఁగా వారు మనో

వ్యధచేత బాధపడ వలసినవా రగుచున్నారు? ఈహేంతువుచేత నేయొక యింట నూఱుజుట్లిముసునుగాని రెండుకొప్పులిముడవన్న సామెతమనలో వెలసి యున్నది. సాధారణముగా కలహములకు దురాశయో, అ గ్రహమో, ఓర్వలేనితనమో, స్వప్రయోజనపరత్వమో, కారణము లుగా నుండును గనుక చిన్నతనములోనేవాని నడఁచివేయనిపక్షమున ముం దాచమర్దణములు మేరమీఱి తమకునుపొడుగువారికినిసంబంధుల కును మితిమీఱిన నష్టముల నాపాదించును. కాఁబట్టి యిద్దఱు పిల్లలు పోట్లాడుచుండఁగా చూడఁగానే కారణమునువిచారించుట మానివేసి వెంటనే యీపిల్లల నిద్దఱిని చెఱియొకచోటికి పంపివేసికాని, వారిద్దఱి మీఁదను కోపపడిగాని ముందుగాకలహము నడఁచివేయవలెను. ఎవ్వ రిది తప్పిదమయినను కారణ మున్నను లేకపోయిననుకూడవారుము దెప్పుడును ఏవిషయమునందును పోట్లాడఁగూడదనిఖండితముగామంద లించి వారింపవలయును. చిన్నతనములో నెవ్వఁడును న్యాయాన్యాయ ములను విచారించి ప్రవర్తింపఁ జాలరు. ఈచిన్నకలహములనీప్రకార ముగా మొగ్గలోనేకోయఁడంచి వేయక యుపేక్షించినపక్షమునవయస్సు మీఱినకొలఁదిని వారు మఱింత గయ్యాళులయి పుట్టినయింటికిని చొచ్చినయింటికిని కూడ నపఖ్యాతిని తీసికొని వత్తురు. వారిని జూచి వారి పిల్లలును తల్లులవంటివారే యయి చీటికి మాటికి కలహములకు కాలుద్రవ్వుచు నెల్లవారికిని కంటకముగా నుందురు. తల్లిచాలు పిల్లకు వచ్చుననియు తల్లిని చూచి పిల్లను చేసికొమ్మనియు, మన పెద్దలు చెప్పెడిమాట వ్యర్థముకాదు. కాఁబట్టి బిడ్డలను పెంచువా రందఱును తా మీవిషయమున గట్టిశ్రద్ధ చేయుదురని కోరుచున్నాము.

పరులమీఁది దోషములు చెప్పుకొనుట.

(1884 వ సం। జూన్ నెల.)

సాధారణముగా మనలోని స్త్రీలు నలుగు రొక్కచోట కూడి. నప్పుడు వాఁడువిద్యాగంధమెఱుఁగనివారుగనుకముచ్చటించుటకుమంచి సంగతులు దొరకక పరులదోషములనుగుఱించి మాటాడు కొందురు. అట్టిసంగతులను మాటాడుకొనుట యవివేకకార్యము. మాటాడిన మాట లాప్రకారముగానే యావలికిఁ బోవు. ఒకచోటిమాటల నొక చోటికిఁ గొనిపోయి చెప్పుటయేపనిగా తిరిగెడువారు తామువిన్నసంగ తులను కాసంతయున్న గంపంతగా పెంచి యితరులవద్ద చెప్పుదురు. విన్నమాటకన్న చెప్పెడుమాటచేటన్న సామెతనందఱునువినియే యుం దురు. అందుచేత నెవరివిషయ మామాటలు చెప్పఁబడినవో వారికిని మాట లన్నవారికిని విరోధము సంభవించును. ఇచ్చకమునకయి యిద్ధి తివద్దను జేరి యిష్టులవలె నటించి తంపులు పెట్టి తాము లాభమును పొందెడివారివలన నీవిరోధములు ప్రబలి కొన్ని సమయములయందు బహుదుఃఖములకు కారణ మగును: ప్రాణములవంటి మిత్రులు సహి తము గర్భశత్రువు లగుదురు; ఆప్తబంధులు సహితము పరులగుదురు కాఁబట్టి యెవఁట లేనివారివిషయమునైనదోషములనుచాటునమాటా డెడుదురాచారములనుసాధ్యమయినంతకృషిచేసి మానివేయవలయును ఒక్కమాఱునోరుజాఱి వచ్చినతరువాత దానినికూడఁ దీసికొనుటకెంత మాత్రమును శక్యము కాదు; మన మది యెంతమనసు కలిసినవారి ముం దన్నను వారు తమమీఁదప్రేమతో చెప్పఁగా నానోటిమాట యా నోటను అందఱియొద్దకును పోవును. సాధారణముగా నిరుగుపొరుగుల వారిలో కలహములు సంభవించుట కిదియే కారణ మగును. కాఁబట్టి యొకరిమీఁద నేరము లెన్నెడుదుర్గుణమును మానుకొనుట చిన్నప్పటి

నుండియు నభ్యాసము చేసికొనవలెను. ఒక్కసారియలవాటుపడ్డదానిని విడిచిపెట్టుట యెంతోదుర్ఘటముగా నుండునుగనుక తల్లులయినవారు తామాదోషమున కెడమియ్యక పోవుటయే కాక తమ బిడ్డలుకూడ నొకరిమీద కొండెములు చెప్పకుండునట్లుజాగ్రత్తపుచ్చుకొని వారట్లు చేసినప్పుడు నయమున భయమున బుద్ధిచెప్పుచు రావలెను. అన్యుల దోషములనే సదా చింతించుచుండెడి మనస్సు తఱుచుగా తానే యా దోషములను చేయుటకు పాలుపడ వచ్చును. ఇట్లుచెప్పుటచేత పరులు దోషములు చేసినప్పుడు వానిని కప్పి పుచ్చవలయునని కాని, ఆదోష ములసంగతి నెవ్వరితోను జెప్పఁగూడదని కాని మాయభిప్రాయము కాదు. పరులదోషములను వారికి కనఁబఱిచి వారిని దిద్దుకొనునట్లు చేయుటకయి శక్తియుండిన తప్పక యాప్రకారముగాఁ జేసి వారిని మంచిమార్గమునకు త్రిప్పుటకు సర్వవిధముల ప్రయత్నము చేయవలసి నదే. తనచేత కానప్పుడు శక్తిమంతులయినయితరులతోఁజెప్పి వారి మూలమున చెడుతెరువు పట్టినవారిని దిద్దుటకయి ప్రయత్నించుటయు మంచిదే. కాని నిష్ప్రయోజనముగా మొగమువెనుక పరులమీఁద దోషారోపణము చేయుటమాత్రము కానిపని.

పరోపకారము.

(1884 వ సం॥ జూలై నెల.)

—?(0)?—

లోకములోని సమస్తజనులను సృజించినవాఁడొక్కఁ డయ్యీశ్వ రుఁడే. ఆసర్వేశ్వరుఁడు మనల నందఱిని పుట్టించినందున మన కతఁడు తండ్రివంటివాఁడు. సృజింపఁబడిన మన మందఱమును సోదరులవంటి వారము. ఒక కుటుంబములోకొందఱసమర్థులయినను కుటుంబక్షేమము నిమిత్తమందఱు పాటుపడుట యెట్లు ధర్మమో, ఈశ్వరకుటుంబమైన

యీ ప్రపంచమునందలియెల్ల వాఁడును సోదరభావమును వహించిపరస్ప రానురాగము కలవారయియన్యోన్యసాహాయ్యము చేసికొనుచుండుట యట్లే పరమధర్మము. మనము నడుమ తెచ్చిపెట్టుకొన్న జాతిమతాభి మానములను పూని యొకరినొకరు ద్వేషించుచు దూషించుచు పరస్పర సహాయులు కాకుండుట పాపమూలము. భగవంతునిదృష్టియందు జను లందఱును సమానులు; ఆయన తనబిడ్డలయినసమస్తజనులనుసమాన మయిన దయతోనే కాపాడు చున్నాఁడు. ఆయన రా జని, కాపని, బ్రాహ్మణుఁడని, పంచముఁ డని, ధనికుఁడని, దరిద్రుఁడని,పండితుడని పామరుఁ డని, హిందు వని, మ్లేచ్ఛుఁడని, క్రైస్తవుఁడని, వైష్ణవుఁడని చూడకయెల్ల వారికినిసమానముగా కరచరణాద్యవయవములను,మనో బుద్ధ్యాదులను, సుఖసాధసములను దయ చేసి యున్నాఁడు. రాజులదివ్య భవనములమీఁదప్రకాశించునట్లే బీదలగుడిసెలమీఁదకూడసూర్యుఁడు నిత్యమును ప్రకాశించి వెలుతురు నిచ్చునట్లు చేసియున్నాఁడు. బ్రాహ్మ ణులకును పంచములకు నొక్కరీతిగామంచినీరిచ్చునట్లు మేఘములను జేసి యున్నాఁడు. వాయు వెల్ల వారును సమానముగా ననుభవించునట్లు గాఁ జేసియున్నాఁడు. కాఁబట్టియే యీభూతములన్ని యునీశ్వరాజ్ఞచేత మనకు జీతబత్తెములు లేనిపరిచారకులవలె విడువక సేవ చేయు చున్నవి.సూర్యుడుచముఱుపోయనిదీపమువలె కాలముతప్పకప్రతిదినము వెలుఁగు చున్నాఁడు. వాయువు వీఁపులుమొదలగువానిని శుద్ధిచేయుచు మనచెమ్మట లార్చుచు సదా పనిచేయుచున్నది; అగ్ని మనచలి పోఁ గొట్టి నీళ్ళుకాచి పాకముచేయు చున్నది; భూమి యాహారపదార్థముల నిచ్చుచున్నది. ఈప్రకారముగా నొక్క భూతములుమాత్రమే కాక ప్రపంచములోని సమస్తజీవరాసులును సమస్తచరాచరములునుభగవ దాజ్ఞ చేత మనకందఱికును సమానముగా నేదోయొకవిధమున పనిచేసి మన సుఖసంతోషాదులకు సహాయపడుచున్నవి, ఈలోకమునకుఁబంపు

నప్పుడును మనల నందఱిని సమానముగానే పంపియున్నాఁడు. శైవుని బిడ్డ విభూతిరుద్రాక్షలతోను పుట్టఁడు; వైష్ణవునిబిడ్డ తులసీనళినాక్ష మాలలతోను పుట్టఁడు; రాజుబిడ్డ పీతాంబరముతోను కిరీటముతోను పుట్టఁడు; కాపుబిడ్డగోచిపాతతోను కొడవలితోను పుట్టఁడు. చక్కఁగా విమర్శించిచూచినయెడలభగవంతున కెవ్వరియందునుపక్షపాతము లేదని విశదముగాకమానదు. ఆయనయుద్దేశానుసారముగా నెవ్వరుపాటుపడుదురో యెవ్వరుసన్మార్గమున ప్రవర్తింతురోవారందఱునుభగవత్కటాక్షమునకు పాత్రులై సుఖసంతోషాదుల ననుభవింతురు. అంతేకాక యీశ్వరుఁడు మనుష్యు లందఱను స్వార్థపరత్వమును విడిచి పరస్పర సహాయులయి పని చేయునప్పుడే సుఖాతిశయమును పొందునట్లు విచిత్రముగా చేసియున్నాఁడు. రాజున కయినను బీదవానికయినను ఒక్క దినము సుఖముగా జీవించుట కెందఱిసాయమో కావలసియుండును. శ్రీమంతులు భుజించుపంచభక్ష్యపరమాన్నముల కెట్లో నిరుపేదలు తినుగంజిమెతుకులకట్లే పలువురుభూమిమన్ని, గింజలుచల్లినీరుపెట్టి, కలుపు తీసి, కావలికాచి, పంటకోసి కుప్పలువేసి, ధాన్యముచేసి, దంచిబియ్యము చేసి, పలువిధముల పాటుపడవలయును. ఈవిధముగానేమనకుకావలసిన బట్టలు మొదలయినవానివిషయములోను బహుజనులు బహువిధముల కష్టపడవలయును. ఒకకుటుంబములోనిపలుపనులు చేయుటకు కుటుంబములోనివారుపాటుపడవలసినట్లే యీగొప్పభగవత్కుటుంబమయిన ప్రపంచములోనివారును పరస్పరసహాయులయి సర్వజనసుఖార్థమయి ప్రయాసపడవలయును. ఒక్కకుటుంబములో నెవ్వరికయినను వ్యాధిగాని విపత్తుగాని వచ్చినప్పుడు తక్కినవారు నిద్రాహారాదులు మాసి కష్టపడి వారిక్షేమమునిమిత్తము పాటుపడునట్లే లోకకుటుంబములోను జను లన్యోన్యక్షేమమునిమిత్తమయి శ్రమ పడుచు నొకరి నొకరు మోసపుచ్చక యొండొరులకు కీడుచేయక వ్యాధులుమొదల

యినయాపదలు వచ్చినప్పుడు చేతనయినంతసాహాయ్యమును జేయుచు జాతిమతద్వేషములను విడిచి సర్వజనయోగక్షేమార్థమయి శ్రమపడ వలెను. ఇదియే పరోపకారము. ఇందు విషయమయి ముందు కొంత వ్రాసెదము. ఈశ్వరదృష్టి కందఱును సమానులే యయిననుదేశక్షేమ ము నిమిత్తమయి కుటుంబమునందువలెనే జగత్కుటుంబమునందును గారవతారతమ్యము లుండవలెను.

భవిష్యత్తును జెప్పుట

(1888 వ సం॥ ఏప్రిల్ నెల)

తాత్కాలికస్థితిని మాత్రమే కాకముందు రాఁబోవుదానినిగూడ విచారించుట మనుష్యులకు సహజగుణ మయియున్నది. ఈగుణమే మృగాదులకంటె మనకున్నయాధిక్యములలోనొక్కటిగానున్నది. దీనిని బట్టి మానవులు సామాన్యముగా భవిష్యత్తును తెలిసికోవలెననెడియా సక్తి కలవారుగా నుందురు. ఈయాసక్తిగలిగియుండుట యాధారము చేసికొని స్వప్రయోజనపరులైనవారు తమయొక్కయుతమసంతతివారి యొక్కయు తమజాతివారియొక్కయు జీవనాధారమునకునుధనాకర్షణ మునకును వివిధములయిన మాయోపాయములనుగల్పించియున్నారు. అందులో కొన్నియప్పుడు శాస్త్రములనికూడ పేరొక్కనఁబడుచున్నవి. అఱచేతిలోని రేఖలనుబట్టి యొకశాస్త్ర మేర్పఱుపఁబడియున్నది. ఈ శాస్త్ర మొకదేశములో నొకవిధముగాను, మఱియొకదేశములోమఱి యొకవిధముగాను ఉన్నది. ఆభేద మెట్లున్నను పలువురకు చేతులలో తొమ్మండ్రకు కొడుకులున్నను, భార్యలకొక్కఁడునుండఁడు; చేతులలో దీర్ఘమయినధనరేఖయున్నను, ఇంటచిల్లిగవ్వయుండదు; హస్తములలో పూర్ణాయుర్దాయమున్నను, లోకములో నర్థాయుస్సునహితముండదు; ఒకానొకప్పుడు కాకతాళీయన్యాయముగాచేతులలోనున్నదియుగృహ

ముసనున్నదియుసరిపోనువచ్చును.ఈప్రకారముగాభవిష్యత్తునుసూచిం చు ననునదియొక్కహస్తమేకాదు. ముఖములును, నఖములును, మెడ లును, తొడలును, తక్కిన సమస్తావయవములును, వాని దీర్ఘతలును హ్రస్వతలును, స్థూలతలును,సూక్ష్మతలును,శుభాశుభములనుసూచిం చునని శాస్త్రములు వ్రాయఁబడి యున్నవి. ఈశాస్త్రములకు సాము ద్రికశాస్త్రము లని పేరు. ఒక్కమనుష్యుని అవయవములుమాత్రమే కాక, అతఁడు వేసెడియంకెలును, వ్రాసెడియక్షరములును, విడిచెడు శ్వాసములును, పలికెడుకంఠస్వరమును, గూడ శుభాశుభసూచకము లని వ్రాయఁబడిన శాస్త్రములు పెక్కులుగలవు. ఈశాస్త్రములను చేసినమహానుభావులు వాయువులో సంచరించెడుపక్షులను,గోడలమీఁ దవ్రాఁకెడుబల్లులను, ఆకాశమున తిరిగెడుగ్రహనక్షత్రాదులను,గూడ విడిచిపెట్టలేదు. పక్షిశాస్త్రములని, గాళిశాస్త్రములని, జ్యోతిశ్శాస్త్ర ములని పేరులు పెట్టి యవి మనయొక్కకలిమిలేములను, లాభనష్టము లను, ఆయవ్యయములను,శుభాశుభములను,జననమరణములను, సుఖ దుఃఖములను, ఆయురారోగ్యములను, వ్యాధిబాధలను, యోగక్షేమ ములను, పాడిపంటలను, పేర్కొనఁగల సమస్తమును ముందుగా తెలు పుదు చేయుమని వ్రాసియున్నారు. మూఢత్వ మే దేశమునందధికముగా నుండునో దీనియందు నమ్మక మా దేశములో నధికముగా నుండును. మన దేశములో నొకపురుషుఁడు నిద్రలేవఁగానేతనవిధవతోఁబుట్టువును జూచినను వ్రాచుపామును జూచినప్పటికంటెను నెక్కువభయపడును; జోడుకాకులను చూచినపక్షమున పెన్నిధి దొరకినట్లుసంతోషించును. రాత్రివేళ తీతువుకూఁత వినఁబడినపక్షమున మీఁదికి వచ్చెడు పులి గాండ్రింపున కన్ననుజడియును; గరుడపక్షికూఁతవినఁబడినచోదేవుఁడు ప్రత్యక్ష మయినట్లు బ్రహ్మానందమునొందును. ఇటువంటినిదర్శనములు లక్షలు చెప్పవచ్చునుగాని గ్రంథవిస్తారమువలన ప్రయోజనము లేదు.

ఇటువంటి శాస్త్రములే లేకపోయినయెడల పైని వివరించిన రీతియనా
వశ్యకమునైన భయము లుండవుకదా? ఈశాస్త్రములు లేనివారాపద
లు వచ్చినప్పుడు మాత్రమే చింత నొందుదురు. ఈశాస్త్రము లుండి
నమ్మినవారో యాపదలు సంభవించినప్పుడుమాత్రమేగాకశోక హేతువు
లేవియు లేనప్పుడుసహితము గుడ్లగూబ కూసినను, బల్లిపడినను,ఆకాశ
మునతోకచుక్కనుజూచినను,ఒంటిబ్రాహ్మణుడెదురుపడినను,పొరుగు
వాడు తుమ్మినను,తనయెడమక న్నదరినను, లేనిపోనిచింతనొందుచుం
దురు. కాబట్టి యీశాస్త్రములవలన దుఃఖ మధికమగుననుటనిస్సంశ
యము. ఈశాస్త్రములయందు విశ్వాసము గలవారు నిజమయినయా
పదలవలన బొందెడుభయమునకంటె నాపదలు రాబోవుననిపొందెడు
భీతినే విస్తారముగాపొందుదురనియు, వచ్చుననుకొన్న యాపదలశాంతి
కయి తాంత్రికులకిచ్చుటకే కుటుంబపోషణమునకంటె నెక్కువధనమును
వ్యర్థముగాపోగొట్టు కొందురనియు, చెప్పనక్కరలేకయేయెల్ల వారును
తమంతనే తెలిసికోవచ్చును. వివాహములకెందఱుజ్యోతిష్కులుమంచి
ముహూర్తములు పెట్టినను, జన్మపత్రికలను పరిశీలించినను,శకునములు
చూచినను, శాంతులుచేసినను, ఇట్టిశాస్త్రవిశ్వాసము లేనిహరిణులు
మొదలయినవారి దాంపత్యము లే యెక్కువసుఖకరములుగానున్నవో
మనవే యున్నవో, వారిలోనే విధవ లధికముగా నున్నారో,మనలోనే
యున్నారో, కొంచె మాలోచించిన పక్షమున,ఈభాగ్య(లేకనిర్భాగ్య)
శాస్త్రములయం దెంతవిశ్వాస ముంచవలయునో తేటతెల్ల మగును.
ఈలోకములోకలిగెడుఫలము లన్నియు మనప్రయత్నములకునుకర్మల
కును ననుగుణముగా నుండుననితెలిసికొన్నపక్షమున,పయిశాస్త్రముల
యందలివెట్టినమ్మకము పో వచ్చును. అఱచేతిలో విద్యారేఖ యెంత
పొడుగుగా నున్నను, కష్టపడి చదువుకొన్నగానిపండితుడుకానేరడు
ధనరేఖయెంతదీర్ఘముగానున్నను, కోటికొక్కనికెప్పుడో పాతుదొరకినం

గాని సాధారణముగా పాటుపడిగడింపక పూలకాసులభింపదు; చేతియం
దెందఱు బిడ్డలున్నను, వివాహముచేసికొనిభార్యతోసంసారముచేసినం
గాని యొక్కకొడుకయిన నాకాశమునుండి యూడిపడఁడు. ఈప్రకా
రముగానేతక్కినశుభములును, అశుభములును, మనముచేసెడిసత్కా
ర్యదుష్కార్యములవలనఁ గలిగెడిఫలములే యగును గాని వేఱుగాదు.
భవిష్యత్తును దెలిసికొనుటవలనను మనకు విశేషప్రయోజనము లేదు
గనుక, దానికై మన మంతప్రయత్నముచేయవలసినపని లేదు. ఆపద
ముందుగా తెలిసినపక్షమున దుఃఖముద్విగుణమగును; శుభముముందు
గా తెలిసినయెడలసంతోషము తగ్గును. కాఁబట్టియిటువంటిభావిశుభా
శుభములకయి వ్యర్థముగా మన మేల ప్రాయాసపడవలెను? అట్టిశాస్త్ర
ముగొకవేళ నిజమనుకొన్నను మనకవి యక్కఱలేదు. అవి చెప్పెడుకీడే
నిజమైనయెడల నెప్పుడో రాఁబోయెడుదుఃఖమిప్పుడేయారంభమగును;
నిజముకానియెడల పడినదుఃఖము కారణములేనిదగును. అపి బోధించెడు
మేలేనిజమైనయెడలమేలుకలిగినప్పుడు కలుగవలసిన సంతోషమప్పుడు
లేకపోవును; తనకు భూములమీఁద వేఱురూపాయలు వచ్చుననియెఱి
గినవాఁడెవ్వఁడు కాపు సొమ్ము దీసికొనివచ్చినప్పుడు బ్రహ్మానందము
నొందును? ఆమేలు నిజముకానియెడల, ఏమోకలుగునని చిరకాలము
నుండి యెదురుచూచుననిరాకపోవుటచేతనపరిమితమయినపరితాపము
కలుగును. కాఁబట్టిబుద్ధిమంతులగువారటువంటి వింతశాస్త్రములను
శాస్త్రజ్ఞులను తమవద్దకు రాకుండ దూరమునుండి నమస్కరించుచు,
భగవంతుఁడుతమ కనుగ్రహించిన జ్ఞానముచేత తెలిసికోఁదగినదానితో
తృప్తి వహించి సమస్తమునకును భగవంతునిదయామహిమనే నమ్మి
కొని నిర్విచారముగా నుండవలెను.

జ్యోతిశ్శాస్త్రము.

(1888 వ సంii మెయి నెల)

సమస్తశాస్త్రములలో జ్యోతిశ్శాస్త్రము మిక్కిలి మనోహరమయినది. ఈశాస్త్రమునందలి జ్ఞానమెంతయెక్కువయైన, బుద్ధివికాసమంతయెక్కువగుటయే కాక భగవంతునిమహిమసహితమధికముగాఁ దెలియును. ఈశాస్త్రవిషయముల నప్పుడప్పుడు ముందు పటములతోఁ గూడ కొంతకొంత వివరింపు చుందుము.

ఈబ్రహ్మాండపటలమందున్న యాకాశమునందలి ప్రకాశమాన ములయిన జ్యోతిర్మండలములలో నెల్ల సూర్యుఁడు మధ్యగా నుండును. సూర్యునకును సూర్యునిచుట్టును దిరిగెడుజ్యోతిర్మండలములకును గ్రహము లని పేరు. మనము నివసించెడుభూమికూడ గ్రహములలోనొకటి ఈభూమియందుండువారికి యంత్రసాహాయ్యము లేనిపూర్వకాలమునందు ఏడుగ్రహములుమాత్రము తెలియును. సూర్యుఁడు, చంద్రుఁడు, అంగారకుఁడు, బుధుఁడు, బృహస్పతి, శుక్రుఁడు శని, అని వానినామములు. ఈయేడు గ్రహములను బట్టియే మొట్టమొదట వారము లేర్పడినవి. కాఁబట్టియే వానికి భాను(సూర్య) వారము, సోమ (చంద్ర)వారము, అంగారకవారము, బుధవారము, బృహస్పతివారము, శుక్రవారము, శని వారము, అనునామములు కానఁబడుచున్నవి. మనపౌరాణికు లాయా గ్రహములను పురుషులనుగాఁ జెప్పి వెక్కుచర్యలను సంబంధములను కల్పించుటయే కాక, ఆకాశమునలేని రాహుకేతువు లను రెండుకల్పిత గ్రహములనుగూడ వానితోడఁజేర్చి విచిత్రకథలను కల్పించిరి. పయిని జెప్పినవిగాక సూర్యునిచుట్టును దిరిగెడు గ్రహముల ననేకముల నిప్పటి వారు దూరదర్శకయంత్రసాహాయ్యముచేత కనిపెట్టి యున్నారు. ఈ గ్రహములలో కొన్నిటికి తమచుట్టునుతిరుగుచుండెడి యుపగ్రహములు

సహితము కలవు. సత్యముచారింపఁగా చంద్రమండలమొకగ్రహము గాక భూమి కొకయుపగ్రహముగా నున్నది. అందుచేతనే చంద్ర బింబము ఇరువదియేడు దినముల, ఏడుగంటల, నలువదిరెండు నిమిషముల, అయిదు సెకనులకాలములో నొకసారి భూమిచుట్టు తిరిగి మరల యథాస్థానమునకు వచ్చుచుండును. ఈకాలమున కేమాసమని పేరు. ఈ ప్రకారముగానే బృహస్పతికి చంద్రునివంటి యుపగ్రహములునాలుగు కలవు; శనిగ్రహమున కేడున్నవి.

గ్రహములన్నిటిలో బుధగ్రహము సూర్యునకు మిక్కిలి సమీపముగానున్నది. ఇది గ్రహము లన్నిటిలో మిక్కిలి చిన్నదియయినను స్ఫటికమువలె ప్రకాశమానమయిన కాంతికలిగి యుండును. ఎప్పుడును సూర్యుని సమీపమునందుండుటచేత బుధగ్రహము తఱుచుగా నగపడక పోవుటయేకాక కనఁబడినప్పుడు సహితము తనయొక్క శీఘ్రగతి చేత మిక్కిలి యల్పకాలమునమాత్రమే కనఁబడును. అది సూర్యాస్తమాన మయినతరువాత కొంచెముసేపును, మరలసూర్యోదయమునకు పూర్వము కొంచెముసేపును మాత్రము కానఁబడును. చంద్రునివలెనే దీనికిని కళలు గలవు. ఈగ్రహము 87 దినముల, 23 గంటల. 14 నిమిషముల, 34 సెకనుల కాలములో తనకక్ష్యలో సూర్యునిచుట్టును తిరిగివచ్చును. ఒకగ్రహముసూర్యునిచుట్టును తిరిగివచ్చెడుకాలమున కే సంవత్సరమని పేరుగనుక, బుధగ్రహమునందు వాసము చేయువారి కెనుబదియెనిమిది దినములకే సంవత్సరమగును.

గ్రహములలో నెల్ల శుక్రగ్రహము మిక్కిలి సుందరమయినది. ఇది వజ్రమువలె ప్రకాశించుచుండును. తెల్ల వాఱుజామునను దయించునప్పుడు దీనిని వేగుచుక్కయందురు. చంద్రునికివలెదీనికినికళలుగలవు. ఇది 244 దినముల, 16 గంటల, 41 నిమిషముల 30 సెకనుల కాలములో నొకసారి సూర్యునిచుట్టునుతిరిగివచ్చును. ఇందుండెడివారి

కీకాలమే సంవత్సరము. బుధుని తరువాత సూర్యునికి సమీపములో నున్నగ్రహ మిదియే. ఒక గ్రహము సూర్యునిచుట్టును తిరిగెడుమార్గ మును కక్ష్యయందురు.

శుక్రునితరువాత నున్నగ్రహము భూమి. భూమికిని సూర్యున కును గల దూరము 81000000 మైళ్ళు. హిందూజ్యోతిశ్శాస్త్రజ్ఞులు భూమికిని సూర్యునకును గల దూరము 688627 యోజనము లని చెప్పియున్నారు. ఈభూమి 365 దినముల, 5 గంటల, 48 నిమిష ముల, 57 సెకనుల కాలములో సూర్యునిచుట్టును తిరిగి వచ్చును. ఈభూలోకమునం దుండెడిమన కిదియే సౌరమానమునుబట్టి సంవత్స రము. భూమి తనయచ్చు (ఇరుసు) మీఁద 23 గంటల, 56 నిమిష ముల, 4 సెకనుల కాలములో నొకసారి గిఱ్ఱున తిరుగును. ఈకాలము నకే దిన మని పేరు.

భూమితరువాతనంగారకగ్రహమున్నది. అంగారకుఁడుపగడము వలె నెఱ్ఱగా నుండును. ఈగ్రహము పరిమాణమునందొకానొకప్పుడు శుక్రునియంత యున్నను, అంత కాంకలది కాదు. ఇది యొకప్పుడు సూర్యునకుమిక్కిలి సమీపముగాను, ఒకప్పుడుమిక్కిలిదూరముగాను ఉండును. 1 సంవత్సరము, 321 దినముల, 22 గంటల, 18 నిమి షముల, 19 సెకనుల కాలములో నంగారకుఁ డొక్కసారిసూర్యుని చుట్టును తిరిగివచ్చును. ఇందుంగువారి కీకాలమేసౌరసంవత్సరము.

అంగారకుని తరువాత బృహస్పతిగ్రహ మున్నది. గురుమండ లము తఱుచుగా సూర్యునకు మిక్కిలి దూరముగా కానఁబడును. ఈ గ్రహము మిక్కిలి ప్రకాశముగల పుష్యరాగమువలె బంగారుచాయను ప్రకాశించు చుండును. ఇది 11 సంవత్సరముల, 313 దినముల, 8 గంటల, 35 నిమిషముల, 4 సెకనులలో నొక్కసారి సూర్యుని చుట్టును తిరిగివచ్చును. ఈకాలమే యిం దుండువారికి సంవత్సరము.

బృహస్పతిగ్రహము సరాసరి పండ్రెండు సంవత్సరములలో భచక్ర మున నొక్కసారి భ్రమణముచేయునని సూర్యసిద్ధాంతమునందు చెప్ప బడి యున్నది గనుక, ఇప్పటి యంత్రములు లేక మనపూర్వులు చేసిన గణనమునకునుదూరవస్తుదర్శకయంత్రములలో హూణులుచేసినగణన మునకు విస్తారవ్యత్యాసముండదు.

బృహస్పతితరువాతశనిగ్రహమున్నది. శనిగ్రహముకూడ తఱు చుగా సూర్యున కత్యంతదూరమున కనబడును. ఈగ్రహము మెఱుగు పెట్టిన నల్లసీసము వలె వెలవెలపోయినరంగు కలదిగా నుండును. దుర్భిణితోఁ జూచెడుపక్షమున తక్కిన గ్రహములకంటె శనిగ్రహము చిత్రవిచిత్రముగా నుండును. 10750 దినములు, 13 గంటల, 14 నిమిషముల, 42 సెకనులలో నొక్కసారి శనిగ్రహము సూర్యుని చుట్టును తిరిగివచ్చును. శనిలోకమునందుండెడివారికికాలమేసౌరసంవ త్సరము. శనిగ్రహము సరాసరి 29 సంవత్సరముల 157 దినము లకు భచక్రమునొక్కభ్రమణము చేయుననిగోళాధ్యాయమునఁజెప్పఁ బడి యున్నది. కాఁబట్టి మనపూర్వుల లెక్కకును హూణులలెక్కకు నించుమించుగా సరిపోయినది.

ఇప్పుడు చెప్పిన గ్రహములును, ఉపగ్రహములునుగాకత్రోఁక చుక్కలనెడి మఱియొకరీతి తేజోరూపములుకూడ సూర్యునిచుట్టును తిరుగు చుండును. వానిగతులును బహువిధముగా నుండును. సమస్త గ్రహములును తనచుట్టును తిరుగ గ్రహరాజని పోరుపొంది, అసమాన మయిన దుస్సహకాంతితో ప్రతిదినమును వెలుఁగుచుండు సూర్యుని యుపరిభాగమున నల్లనిమచ్చ లున్నట్లును, అవి రూపమున కాలక్రమ మున పెద్దవియు చిన్నవియు నగుచు వివిధాకారములు పొందుచున్న ట్లును యంత్రములతోఁ జూచినచో తేటపడును.

ఇఁక నక్షత్రములకును భూమికిని గలదూర మింతంతయనిచెప్పి

టకు శక్యముకాదు. అనక్షత్రము లన్నియు సూర్యులనియు మన సూర్యమండలముచుట్టును గ్రహములు తిరుగుచున్నట్లే వానిచుట్టును వెక్కు గ్రహములు తిరుగుచుండుననియు, శాస్త్రజ్ఞులూహించుచున్నారు. దూరదర్శకయంత్రముతో జూచెడుపక్షమున గొన్ని నక్షత్రముల కాంతి సూర్యుని దానికంటెను, వెక్కుమడుగు లధికముగానుండును. ఇంచుమించుగా వానిరూపములనుబట్టి మనవారునక్షత్రములను రాసులనుగా భాగించియున్నారు. సూర్యుడుసంవత్సరములో నిప్పుడుచెప్పబోయెడు రాసులగుండ తిరుగును. సౌరమానమునుబట్టి యొక్కొక్క రాశియందుండు కాలము నాయారాశిపేరుగల మాసమునుగా వ్యవహరింతురు. ఎట్లనగా సూర్యుడు సింహరాశియం దుండుకాలమునకు సింహమాసమనియు, మీనరాశియందుండు కాలమునకు మీనమాసమనియు, ఈరీతిగానే వ్యవహారముగలదు. మేషము, వృషభము, మిథునము, కర్కటము, సింహము, కన్య, తుల, వృశ్చికము, ధనస్సు, మకరము, కుంభము, మీనము;—ఇవి పండ్రెండును రాసులు,

---

గృహిణీ ధర్మము.

(1888 వ సం! జూన్ నెల)

—(:0:)—

కొందఱనుకొనునట్లుమంచిబట్టలనునగలనుధరించుకొని మగనిని సంతోషపెట్టుటయు, దాసివలె నింటిపనులు చేయుటయు, మాత్రము నిజమయినపత్నీధర్మములుకావు. తల విఱియఁబోసికొని చింపిబట్టలతో రాకాసివలె నగపడక యలంకరించుకొని శుచిగా నుండుటయు, నోట పెట్టుకొన్న నరుచికలుగునట్లుగావంటచేయక జిహ్వాకింపుగాశాకపాకాదులను జేయఁగలుగుటయు, ఆవశ్యకములేయైనను గృహిణికమూల్యాలంకారము లయినధర్మములు వీనికంటె భిన్నమయినవనేకములున్నవి

భార్య యనుసరింపవలసినధర్మము లెన్ని యున్నను, అవి యున్నియు గృహకృత్యములతో సంబంధించిన వేకాని యితరములు కావని భార్యా పర్యాయమయినగృహిణీశబ్దమే తెలుపుచేయుచున్నది. భార్యగృహ మునందు రాణి; గృహకృత్యములను విచారించిపాలించి కుటుంబమును సుఖపెట్టుట యామెకు పరమధర్మము. ఆమె భర్తకు సమస్త సత్కార్యములయందును సహాయురాలుగాను హితబోధకురాలుగాను నుండవలెను; బిడ్డలకు విద్యాబుద్ధులు చెప్పి కాపాడు సన్మాతగానుండవలెను; దాస దాసీజనములను చక్కగా విమర్శించి యెవ్వరిచేత నెట్లు పని చేయింపవలెనో తెలిసిన యుత్తమయజమానురాలుగా నుండవలెను; కుటుంబమున కుత్సాహమును సంతోషమును నాగరికతనువృద్ధిపఱచు ప్రౌఢురాలుగానుండవలెను. ఇట్టికృత్యములయందు నేర్పుగలభార్యయే భార్యకాని యింటిపనికినిభర్తయొక్క యింద్రియసుఖమునకునుమాత్ర ముపయోగపడెడు గృహిణి గృహిణికాదు. పయిని వివరించిన కృత్య ములయందు పరమనిపుణురాలయినభార్య యేగృహమునం దుండునో యాగృహము భూలోకస్వర్గమని చెప్పవచ్చును. ఈగుణములు విద్యా భ్యాసము లేక పట్టుపడ నేరవు. సమస్తవిషయములయందును మంచి జ్ఞానమును గలిగించుటకు సాధన మయినదిమాత్రమే విద్యయనిచెప్పఁ దగినదిగాని యుత్తరములు వ్రాయుటకును చదువుటకును మాత్రము శక్తిగలిగించునది విద్య యనఁదగినది కాదు. కాఁబట్టి కుటుంబముల యందు సంపూర్ణసుఖమును నెమ్మదియుఁ గలిగింపఁ దలఁచినయెడల స్త్రీలకుయుక్తాయుక్తపరిజ్ఞానము కలిగించెడుసద్విద్యను చెప్పింపవలెను. సద్విద్యాప్రభావమే లేకపోయిన పక్షమున, విద్యావివేక సంపన్నుఁ డయినభర్తతో నేకీభవించి భార్యసత్కార్యాచరణము నెట్లుప్రోత్సా హపఱుపఁ గలుగును? బిడ్డలమనస్సులను నీతిమార్గమునకుఁ ద్రిప్పి వారి నెట్లు గుణవంతులనుగాఁ జేయ శక్తురాలగును? తాను ధర్మసూక్ష్మతల

నెఱిఁగి యెట్లు న్యాయపథమున ప్రవర్తింపఁగలుగును?సత్యమునందును న్యాయమునందునుజ్ఞానసంపాదనమునందును తా నెట్లుగాఢానురాగము కలది కా నేర్చును? ఈగుణసౌందర్యము లేని శరీరసౌందర్యము స్త్రీ కలంకారముకాదు. ఎట్టినితోలును, గుండ్రనిముఖమును, వస్త్రాభరణములును తప్ప వేఱు యోగ్యతలులేని చిత్రపుప్రతిమవంటిభార్య వివేకియైనవార్త కెవ్వానికి సంతోషజనకముగా నుండును? జ్ఞానశోభయు,నీతిభూషణములును, లేని మానవరూప మేరసికొన కాహ్లాదకరముగా తోఁచును? పురుషునకుఁ గావలసినది సుఖదుఃఖములయందు సహధర్మచారిణిగానుండి సఖ్యమున కర్హురాలయినవివేకురాలు కానిచూచుకొని సంతోషించుటకయిచిత్రపుబొమ్మవంటిరూపముకాదు; ఆలోచించుటకు శక్తికలదయి, యుక్తాయుక్తతలను గ్రహించి, సత్కార్యావలంబనమునందు ధైర్యసాహసములు కలదయి, హితముచెప్పి దుఃఖములను శాంతిపఱుచుచు, సంతోషమును వృద్ధిపఱుచుచు, సరసవచనములతో చెవులను దనుపుచు, ధర్మగుణమును స్థిరపఱుచుచు, సదాచరణమును పురికొల్పుచు, దురాచారముల నిరసింపఁజేయుచు నుండెడు ప్రాణేశ్వరియనఁదగిన భార్యకావలెనుగాని పురుషునకు జంత్రపుబొమ్మవలె కేవలమాడుచు పలుకుచు తిరుగుచు పనులుచేయు చుండెడురూప మక్కఱలేదు. విద్యామహిమచే మనదేశమునందు భార్య లిట్టియర్హతలు గలవారయ్యెడికాలము శీఘ్రముగానే వచ్చునుగాక! అట్టికాలమే వచ్చినయెడల, అప్పుడు భార్యలు గృహముల కలంకారములుగాను, ఇరుగుపొరుగులవారలకు ప్రాణములు గాను, సుగుణములకు కర్మభూములుగాను, భర్తలకుసుఖదాయకములయిన యర్ధాంగములుగాను, బిడ్డలకు నీతివిద్యావినయదాయినులుగాను, చూచువారికి కన్నులపండువుగాను, ఉందురుకదా? ఆహా! అటువంటిభాగ్య మీదేశమున కెప్పుడు కలుగునో! బిడ్డలు తల్లులయొడిలోఁ గూచుండి యేకేశ్వరుని మహిమల

నెప్పుడు తెలిసికొను చుందురో! భార్యలు భర్తలసరసఁ గూరుచుండి యైహికాముష్మిక విషయముల ముచ్చటించుచు వారికి హితోపదేశము నెప్పుడు చేయగలుగుదురో! అంతటిభాగ్యమీ దేశమునకింతటఁగలుగు నని తోఁచదు. ఓకాంతలారా! మీరు బాలికాపాఠశాలలనువిడిచినను చదువును మాత్రము విడువక, తీఱికయైనప్పుడెల్లను మీవిద్యను వృద్ధి చేసికొనుటకు ప్రయత్నింపుఁడు; కోడండ్రను బాధించుటకు మాఱుగా నాదరించుటకు నేర్చుకొనుఁడు; బిడ్డలకు తిట్లు నేర్పుటకు బదులుగా జ్ఞాన నీతుల నుపదేశించుట కలవాటు చేసికొనుఁడు; పరులమీఁది దోషము లను ప్రసంగించుటకు మాఱు సచ్చరిత్రములను ముచ్చటించుట కభ్య సింపుఁడు? కలహము లాడుటకు బదులుగా నైకమత్యము కుదుర్చుకొను టకు పాటుఁపడుఁడు;సత్కార్యములయందు భర్తలపూనికకువిఘ్నములు చేయుటకు మాఱుగా నుత్సాహము పుట్టింపఁజూడుఁడు. అన్నిటికంటెను ముఖ్యముగా సర్వకారుణ్యుఁడయినయీశ్వరునినిరంతర భక్తితాత్పర్య ములతో నారాధించుచు నీశ్వరాజ్ఞలను మీఱ కుండుటకును, భూత దయ కలవారయి మానవకోటినెల్ల సోదరవాత్సల్యముతోనాదరించుట కును, ఎన్నికష్టములు వచ్చినను నీతిమార్గము నణుమాత్రమునుతొలగ కుండుటకును, నేర్చుకొనుఁడు.

అమితత్వము.

(1888 వ సం॥ జూలయి నెల)

—:)0(:—

లోకములో సమస్తమయిన వానివలనను మనము సుఖమనుభ వించుట న్యాయమేయైనను, దేనిని మితిమీఱి యనుభవించుట మాత్ర ము యుక్తముకాదు. అమితముగా ననుభవించుటవలన నెంత మంచి దానివలనను తప్పక కీడు కలుగును. కాఁబట్టి యారోగ్యముకలిగి చిర కాలము సుఖమనుభవింపఁ గోరువారేవిషయములోను అతిమాత్రాను

భవమునకుఁ జూడక ప్రతిసుఖసాధనమును దేశకాలపాత్రములనువిచా
రించిమితముగా ననుభవించుటకు సమస్తవిధములచేతను ప్రయత్నింప
వలెను. "అతిసర్వత్రవర్జయేత్" అనుసంస్కృతనీతివాక్యమునెల్లవారు
ను పలుమాఱు వినియుండవచ్చును. అతిభోజనము, అతిపానము, అతి
నిద్ర, అతిసంభోగము, మొదలైన మితము తప్పినకార్యము లన్నియు
చెఱుపునకే కారణము లగును. అన్నాదులు లేక చచ్చెడివారికంటె
నన్నాదు లెక్కువయై చచ్చెడివారేప్రతిదేశమునందును లెక్కకెక్కు
డుగా నుందురు. మనలో నున్న మూఢత్వమునుబట్టి యాహారమెంత
యెక్కువ తిన్న నంతబలము కలుగునని దుర్భ్రమపడుటయేకానికావల
సినదానికంటె నధికముగాఁ దిన్నరోగాదికము కలుగుననిజనులు తెలి
యఁజాలకున్నారు. మనకుటుంబములలో స్త్రీలు భోజనముచేయువారు
వలదు వలదని చేతులడ్డము పెట్టుచున్నను మానక బలవంతముగానన్న
మును పిండివంటలను వడ్డించిపోవుచుండుటయు, భుజించువారువడ్డించిన
పదార్థము విడిచిపెట్టబోవునప్పుడన్నము పరబ్రహ్మ స్వరూపమనియు
వడ్డించినదానిని పరిహరించుట పాపమనియుఁజెప్పి వారిచేతఁ దినునట్లు
చేయుచుండుటయు, తమబిడ్డలను కొట్టియుతిట్టియు బలవంతముగావారి
చేత తినలేనంతయన్నమును తినిపించు చుండుటయు, తాముతినలేకతిన
లేక కడుపు నిముడుకొనుచు విస్తళ్ళవద్దతడవుగాఁ గూరుచుండివెక్కస
ముగా భుజించు చుండుటయు, ఎల్లవారికి ననుభవసిద్ధమయియుండును.
ఇష్టమెక్కువ తినుటచేతనే యజీర్ణము మొదలగు వ్యాధులు పుట్టుటయు
ఆరోగ్యము చెడుటయు, మరణములుకూడ కొన్నిసమయములయందు
సంభవించుటయు, కలుగుచున్నవి. ఈయనర్థమునకంతకునుమనవారిలో
వ్యాపించియున్న మూఢతయేప్రధానకారణము. కాఁబట్టియిట్టిమూఢత్వ
ము మానునట్లుగా స్త్రీలను విద్యావతులనుగాఁజేయుటపురుషులకంద
రికిని పరమధర్మము. అతిపానముచేత దేహపటుత్వము చెడి, వడంకు

పుట్టి, బాల్యదశలోనే వాక్యర్థమువచ్చి, అకాలమరణమునొందుచున్న వారిని మన మెందఱిని జూచుచున్నాముకాము? పనిపాటులులేకయతి నిద్రవలనమాంద్యముప్రవేశించి,అవయవపాటవముతగ్గి,తిన్నయన్నము జీర్ణముగాక సొక్కుచుసోలుచు ముక్కుచు మూలుగుచు సదా వైద్యులకు చేతులు చూపుచుండెడువా రెందఱు మన కన్నులకుఁ గానఁబడుచున్నారుకారు? అతిసంభోగమువలన కన్నులుగుంటలుపడి, ఱేయిపుట్టి జీవచ్ఛవములవలె వయియు,బయలస్వేచ్ఛగాఁదిరిగిరోగాదికము తెచ్చుకొని యింద్రునికన్నులవలె దేహమునిండ పెట్టనిభూషణములను తగిలించుకొనియు, బాధపడువా రెందఱు నిత్యమును మనకన్నులకువ్యధ చేయుచున్నారుకారు? ఈవిధముగానే సమస్తవిషయములలోనుఅమితత్వమే సర్వానర్థములకును మూలమగును. ఈసత్యమును వివరించెడియొకచిన్నకథ నించు వివరించుచున్నాము.

పూర్వకాలమునం దొకసారి మృత్యుదేవత తన భృత్యులలో నొకరికి మంత్రిపదము నియ్యఁదలఁచి తనపరివారమునురావించిమంత్రిత్వమున కెవ్వ రర్హులో వారు తమతమసామర్థ్యములను విన్నవించుకోవలసినదని సెలవిచ్చెను.

జ్వరము—ఓమహాప్రభూ! మంత్రిస్థానమునకు నేను ముఖ్యార్హుఁడను. నేను మిక్కిలిస్వామిభక్తి కలవాఁడనయికొంచెమవకాశము దొరకఁగానే జనులను బట్టుకొని పీల్చిపిప్పిచేసి ప్రతిసంవత్సరమును వేలకొలఁది మనుష్యులను తమ సన్నిధానమునకుఁ బంపుకొనుచున్నాను.

వాయువునొప్పులు—ప్రధానిత్వమునకు నే సత్యంతార్హుఁడను. కాలు మొడలుకొని తలవఱకు కీలుకీలును స్వాధీనముతప్పించి నేనపరిమితజనులను తమసాన్నిధ్యమునకుఁ బంపుచున్నాను.

సుఖరోగము—మంత్రిత్వమున కెవ్వరును నాకంటె నర్హులు కారు నే నెప్పుడును ముదిమిచేత చావునకు సిద్ధముగానున్న వారిజోలికి

పోక వయసులోనున్న వారివద్దకే పోయి రక్తము చెకిచి, అవయవములు తినివేసి, అనుదినమును లక్షలకొలఁది పడుచువాండ్రను మోసన్నిధికిఁ బంపుచున్నాను.

దగ్గు ఊబ్బ, మొదలయిన సమస్త రోగములును క్రమముగా వచ్చి యీప్రకారముగా తపుతమ శక్తులనుప్రభువుతోవిన్నపము చేసి కొని మంత్రిపదమును తమ కిమ్మని చెప్పుకొనెను. అప్పు డందఱువిజ్ఞాపనములనుమృత్యు దేవతయాలోచించి, అమితత్వమునకుమంత్రిత్వమిచ్చి యీకిందిమాటలు చెప్పి యందఱిని పంపివేసెను.—

ఓజ్వరాది ప్రియభృత్యులారా! జాగరూకులయి యుండువారు మిమ్ము శత్రువులనుగాఁజూచి దరికిఁ జేరనియ్యరు ; చేరినను వైద్యులు మిమ్ము తరుచుగాతటివి వేయుదురు. అమితత్వమో యెల్లవారికినిప్రాణ మిత్రమయియుండును. అమితత్వము నందఱును కోరి తెచ్చుకొందురు. అమితత్వము మీపలె చేరఁగానే బాధింపక చేరినవారికి సుఖసంతోషములు కలుగఁజేయుచునే వారిని చెఱుచును. అంతేకాక యమితత్వమే ముందుగా వారి నాశ్రయింపకపోయినపక్షమున, మీ కెవ్వరికినిపనియే లేకుండును. మీకందఱికిని పనిగలిగించి మిమ్మేలునది కాఁబట్టి మంత్రి పదమునొంది మీచేతపనిచేయించుటకయియొక్కయమితత్వమేయర్హమయినది. కాఁబట్టి మంత్రిపదము దానికిచ్చితిని. మీరందఱునుపొండు.

దేహమనస్సాందర్యములు.

(1888 వ సంll ఆగష్టు నెల.)

—:(0):—

ఉ. సుందర కాయమున్ మొగముసోయగమున్ నునుమేనిచాయనున్
డెందమునందు మెచ్చ నొకటిన్ ; వినుమీయవి రానురాను దా
మందముఁగోలుపోవుఁ బ్రియునాత్మకు నిత్యముఁ జూచుచుంటచే;
సుందరి కందమిచ్చు గుణసుందరతాగరిమంబె యెప్పుడున్.

ప్రేమానుబంధము చిరకాలము నిలిచినను నిలువకపోయినను గూడ శరీర సౌందర్యమును జూచినమాత్రమున భ్రమపడి ప్రేమించుచుండుట యెల్లవారికిని సహజగుణముగా నున్నది. అయినను దేహసౌందర్యము గుణసౌందర్యముతోఁ గూడనిపక్షమున, తఱుచు నాస్త్రీల యందుఁగాని పురుషులయందుఁ గాని యట్టిరూపవిశేషము కట్టకడపట దుఃఖమునకే కారణ మగుచున్నది. చక్కఁదనముగల బిడ్డలను జూచి సంతోషించుచు వారియందుండెడియతిప్రేమచేతతల్లి దండ్రులు సాధారణముగావారివిద్యాబుద్ధులవిషయమయియశ్రద్ధచేయుచుందురు. అందును మెచ్చుచుండుటచేత సౌదర్యముగలవారికి మొదటినుండియు లోపల నొకవిధమయిన గర్వము కలుగు చుండును. తామే చక్కనివారమని గర్వము కలుగుటచే వా రెల్లప్పుడును తమసౌందర్యమును పోషించుకొనుటయే ముఖ్యకార్యమని తలఁచి బొట్లు దిద్దుకొనుటలోను తలవెండ్రుకలుదువ్వి మొఱుఁగుపెట్టుటలోనువస్త్రాద్యలంకారధారణము లోను విశేషకాలమును గడుపుచు మనస్సునకు శోభ తెచ్చెడు విషయములయందు నిరాదరులయి యుందురు. కాఁబట్టి వారు పెద్దవారయిన కొలఁదిని తామెంతచక్కనివార మనిలావణ్యముగలవార మని శృంగారుల మని గర్వపడు చున్నను, రసికజనులంతోచక్కఁగాపదినిమిషములు మాటాడుటకును గృహకృత్యాదులననుకూలముగా నిర్వహించుటకును మనోరంజకము లైనట్టియు నుపయుక్తము లైనట్టియు మఱియేపనులను జేయుటకును బనికిరాక వివేకులదృష్టికిఁ బరిహాసపాత్రు లగుచుందురు. మొట్టమొదట దేహసౌందర్య మనేకులను వారివంక కాకర్షించినను, కొంతకాలము సహవాసము చేయఁగానే వారిమనస్సులయందు గర్వమును వ్యర్థదంభమునుదప్ప మఱియేవియు లేవని తెలిసికొని వివేకులు వారినివిడిచి దూరముగా తొలఁగుచుందురు. అవివేకులకు సహితము చిర పరిచయముచేత చక్కఁదనమునందున్న మాధుర్యము తగ్గిపోయి

క్రమక్రమముగా కేవల శరీరసౌందర్యమునం దనాదరము కలుగను. అందుచేతనే మన దేశములో వివాహమాడినవారిలో సహితమనేకులు రంభలవంటి తమభార్యలపొందొల్లక కోతులవంటివారితో నైనను వేశ్యలతో సుఖించు చుండుటయు, మన్మథులవంటితమభర్తలయందను రాగములేక కొండముచ్చులవంటివారితో నైనను బరపురుషులతో సుఖించు చుండుటయు, తటస్థించు చున్నది. ఈయనర్థమంతయు మొట్ట మొదట నొండొరులు కేవలశరీరసౌందర్యమునుజూచి గుణాతిశయాదులను పాటింపక పోవుటవలనఁ గలిగినదే కాని వేఱు కాదు. దేహసౌందర్యమువలన నింకొక యనర్థమునూడఁ గలదు. ఎట్టనితోలును గుండ్రని ముఖమునుదప్ప వేఱుగుణాతిశయము లేనిభార్యయందు మగనికి నిత్య పరిచితివలన ననాదరముకలిగినను పయివన్నెలుచూచి భ్రమించుటయే లోకసామాన్యధర్మమగుట చేతనేకులకట్టిసుందరి యపేక్షణీయయయి యుండును. అందుచేత ఘాతుకమృగములవంటి నీతిమాలినపురుషులనేకు లింద్రియదార్బల్యముగల యట్టి యబలలను చెడకుండసంరక్షించుటకు మాఱుగా గోముఖవ్యాఘ్రములవలెఁ బయికిఁ బరమసాధువుల వలెఁ గానవచ్చుచు లోపలఁ గావలసినంతవిష మున్నను పయికమృతములుకు చుండెడి తియ్యనిమాటలతోఁ దమ యావచ్ఛక్తిని విని యోగించి వారిని తమ వలలోఁ బడవేయ సమస్త ప్రయత్నములను జేయు చుండుదు. విద్యావివేకములు లేకపోవుటచేత యుక్తాయుక్త విచారమునకు సామర్థ్యము లేక స్వభావముచేతనే యబల లయియున్న యాసుందరులుమనుష్యరూపములనున్నక్రూరమృగములయొక్కప్రబల ప్రయత్నములకు తఱుచుగాలోఁబడిచెడుచుందురు. ఈప్రకారముగానే కేవల శరీరసౌందర్యమునే నమ్మికొని యున్నపురుషుఁడును విద్యా వివేకసంపన్నుఁడు కాకపోవుటచే నుచితానుచితజ్ఞతలేక దుస్సహవాస ములుచేయుచు దుర్వ్యయములుచేయుచుతనకాలమును జూదపానాదు

లైన దుష్కృత్యములయందు వినియోగించుచు లోకోపకారకమైనయే
పనికిని బనికిరాక పలుగాకులచేత మాత్రమాదిరింపఁబడుచు వివేకులకుఁ
బరిహాస పాత్రుఁడయి చెడును. ఇటువంటి పురుషులకును స్త్రీలకును
వయసులోనున్నంతకాలము తమతోడిపాటి మిత్రులుండి కాలముసుఖ
ముగానే గడచుచున్నట్లు కానఁబడినను, వయసుజాఱినతరువాతవారికి
సుఖసాధనము లేవియులేక యప్పుడు తమదుస్థితినిగూర్చిపరితాప పడ
వలసినవా రగుదురు. కాఁబట్టి తల్లిదండ్రులు తమబిడ్డ లెంతచక్కనివా
రైనను వారిచక్కదనమున కతివ్యామోహపడి గారాబముచే విద్యా
బుద్ధులవిషయమయి యశ్రద్ధచేయక కుమారులకును కుమారికలకును
గూడ యుక్తసమయములో జ్ఞానమును నీతిని వృద్ధిపఱిచెడు సువిద్యను
జెప్పించుచు, ఉపయుక్తములైన గృహకృత్యాదులయందుదిద్దుచు, ప్రవ
ర్తనమును చక్కఁబఱుచుచు, సాధ్యమయినంతవఱకుసమస్తసద్విషయ
ములలోను కుశలత గలవారినిగాఁ జేయవలెను. చిన్నతనములోఁ దల్లి
దండ్రు లొకవేళఁ దమ పుత్రికాపుత్రుల విద్యాబుద్ధులవిషయమయి
శ్రద్ధవహింపక పోయినను, బిడ్డలయినను తెలివి తెచ్చుకొని వయస్సును
సౌందర్యమునే సమస్తమునకును నమ్మకొనక సాధ్య మయినంతవఱకు
జ్ఞానమును నీతిని వృద్ధిపఱచుకొనుచు, సర్వవిధములయుక్తప్రవర్తన
మునకయి ప్రయత్నించుచు, ఉపయుక్తములయినగృహకృత్యాదులను
చక్కఁగానిర్వహించుటకు నేర్చుకొనుచు, సంభాషణాదులయందుమృదు
త్వమును రసికతను జూపుచు, ఎల్లవారికినిహృదయరంజకముగానఁబుచు
కొనఁబ్రయత్నింపవలెను. అట్లుండుటచే భార్యాభర్తలలో ననురాగము
చిరపరిచయమువలనతగ్గుటకుమాఱుగాదినదినాభివృద్ధిచెందుచుండును;
పరులవలన నంతకంతకు గౌరవము కలుగుచుండును; తమ్ము చెఱుపఁ
బ్రయత్నించు దుష్టుల కవకాశము లేకుండును; మన మీలోకములో
ననుభవింపఁదగినంత సుఖము కలుగును; వయసు చెల్లిన తరువాత

పశ్చాత్తాప పడవలసిన యావశ్యకము లేకపోవును; వార్ధక్య మత్యాపేక్షిని విచారమునకును హేతువుగాక సుఖదాయకమగును; ఈశ్వరానుగ్రహమునకు యోగ్యత కలుగును. కాబట్టి యీలాభముల నన్నిటినిబట్టి విచారింపగా లోకములో గుణసౌందర్యమే మనుష్యుల నలంకరించెడి దివ్యాలంకారముగాని యదిలేని వట్టిశరీరసౌందర్య మలంకారముగాదు. యీవన మస్థిరము; వయసులోనుండి రూపసంపదను జూచి కులుకు చున్న కాలములోసహితము స్ఫోటకాదులువచ్చి దేహమునిండమచ్చలు పడియు నంగవైకల్యము కలిగియు నిమిషములో సురూపము చెడి వికారరూపము కలుగవచ్చును. కాబట్టి యెల్లవాడును రూపముచెడి నను చెడని గుణసంపదను గడించుకొనుటకయి సర్వవిధముల పాటు పడు చుండవలెను.

శ కు న ము లు.

(1888 వ సంll సెప్టెంబరు నెల)

—:0:—

మనదేశమునం దనేకులు శకునములయందుమిక్కిలిసమ్మకము కలవారయి యున్నారు. అట్టివారు సాధారణముగా లేనిపోనిభయము చేత మనస్సునకు సంతోషము లేక నిష్కారణముగాసుఖమునకుదూరు లగుచున్నారు. రాత్రివేళ కడుపునొప్పివచ్చి యెప్పుడైన కుక్కయొకటి వీధిలో తమయింటి సమీపమునం దేడ్చుట సంభవించిన పక్షమున, శకునములయందు నమ్మకమున్నవారు తా మారాత్రియంతయు నిద్ర పోవక పరితపించుటయేకాక, అందువలన తను కేమో కీడుమూడునని బహుదినములవఱకును గూడ బెంగపెట్టుకొని మనోవ్యధ పడుచుం దురు; రాత్రివేళ నొక గుడ్లగూబగాని తీతువుపిట్టగాని కూసినపక్షమున, తమ కనిష్టసూచకమనియెంచుకొని తమయింట నెవ్వరో చచ్చిపోదు

రసి ముందుగానే యేడ్చుచుందురు. అట్టివారికి బల్లిపాటువల్లను, పక్షి కూతవల్లను, తుదకు బంధువు లైనవితంతువుల యెదుటపాటువల్లను, మితిలేనిభయము కలుగుచుండును. "అందఱకునుశకునములు చెప్పెడు బల్లి కుడితికుండలో పడ్డద"న్న లోకోక్తిని వాడు తలచుకొనడు కాఁబోలును! ఆహా! ఏమి యీమూర్ఖత!సహోదరుఁడుకూడ కార్యము మీఁద వీధిలోనికిఁ బోవలసి వచ్చినప్పుడు వితంతువైన తనతోఁబుట్టువెదురుగా వచ్చినను పెద్దపులి యెదురై నప్పటికంటెను నెక్కువభీతి నొందుచున్నాఁడుగదా! ఇట్టిసమయములయందు తామాదరింపవలసిన భర్తృవిహీనులైన తోబుట్టుపడుచులు మొదలయినవారిని దుర్భాష లాడి మానుషస్వభావమును మఱచియున్నవారినిమనమెందఱినిజూచు చున్నాము కాము? ఈదేశమునం దిట్టిమూర్ఖతాపిశాచముయొక్క నిరం కుశప్రభుత్వ మింకను నెంతకాలముండునో! విద్యాదేవత తననైజతేజ ముతో పోయి యంధకారబంధురము లయియున్న కుటుంబ స్త్రీల హృదయములయంచఁ బ్రవేశించి చీఁకటిలో రాజ్యము చేయుచున్న మూర్ఖతాపిశాచముయొక్క స్థానమును కదల్చినంగాని యది మనదేశ మును విడిచిపెట్టుటకు ప్రయత్నింపదు. కాఁబట్టి బుద్ధిమంతులయిన వాడు సాధ్యమయినంత నఱుకు స్త్రీలలోను సామాన్యజనులలోనువిద్యాభివృద్ధియగుటకు తగినప్రయత్నముల నన్నిటిని చేయువలెను.మను ష్యులకుఁదెలియరాని శుభాశుభములను గొక్కలును, కుక్కలును, కాకములును, ఘూకములును దెలుపునను కొనుటకంటె మూర్ఖత వేఱుండు నా? జనులలోనుండెడియీమూర్ఖత్వమును బుద్ధిహీనతను గనిపెట్టియే కదా వంచకులయినవాడు దుశ్శకునములవలని దుష్ఫలములను బోఁ గొట్టుదమని, అనేకతంత్రములు పన్ని తెలియనివారినలననేకవిధము లుగా మోసముచేసి ధనమునాకర్షించుచున్నారు.శకునములను నమ్మెడి యనివేకమును దెలిపెడికథల నొకటిరెంటినిక్కడ చెప్పుచున్నాను.—

ఒక యజమానుఁడు నిద్రలేవఁగానే రెండుకాకులను జూచిన యెడల మేలుకలుగునని విని, తనసేవకుని బిలిచి ప్రాతఃకాలమున రెండు కాకులు జంటగాకూడుచున్న పట్టమున వెంటనేవచ్చి తన్ను లేపవలసిన దని యుత్తరవుచేసెను. నాఁటనుండియు భృత్యుఁడు తనయజమానుని సంతోషపెట్టెడుసమయమెప్పుడు వచ్చునా యని ప్రతిదినమును నిరీక్షిం చుచుండెను. ఇట్లుండఁగా నొకనాఁడు ప్రాతఃకాలమున వసారాలో పరుండికన్నులు తెఱచి చూచునప్పటికి నిద్రలేవఁగానే కన్నులయెదుర చెట్టుమీఁద రెండుకాకులుజంటగా నాసేవకునకుఁ గానఁబడెను.అప్పుడు వాఁడు మంచిశకునమయినదని సంతోషించి, యజమానుని వెంటనేలేపి యాకాకులను జూపినయెడలఁ దనకు మంచిబహుమానము దొరకునన్న యాసతో పరుగెత్తుకొనిపోయి యాతనిని లేపి తీసికొనివచ్చెను. ఇంత లో చెట్టుమీఁదనున్న రెండుకాకులలోనొకటియెగిరిపోఁగాయజమానుఁ డొక్కకాకినిమాత్రమే చూచి రెండుకాకులుండఁగా లేపనందునకయి యాసేవకుని దిట్టముగాకొట్టెను. సేవకుఁడాదెబ్బలతో బుద్ధి తెచ్చుకొని, యజమానునివంకఁ దిరిగి, "అయ్యా! నేను నేఁటినిద్రలేవఁగానేమొట్ట మొదట చెట్టుమీఁద రెండుకాకులను జంటగానుండఁగాఁ జూచితిని. ఆమంచిశకునమయినందుకు ఫలముగానాకిప్పుడు దేహమునిండ కావలసి నన్ని దెబ్బలుతగిలినవి.మీరపేక్షించిన యామంచిశకునము నాకువలెనే తమకును నేటియుదయకాలమున కలిగియుండినపక్షమున, నాకిప్పుడు లభించిన ఫలమే తమకును పూర్ణముగా లభించియుండు నేమోయని సందేహ మగుచున్నది" అనెను. ఆమాటలకు సిగ్గుపడి యజమా నుఁడు తెలివి తెచ్చుకొని నాఁటినుండి శకునములయందలి విశ్వాసము మానుకొనెను.


ఒకరొ జొకనాఁడు ప్రాతఃకాలమున నిద్రలేచి కిటికిసందులో తలమూరిచి వీధిలోనికిఁ జూచెను. అప్పు డొకయుసుమీఁద తనవంక

దిరిగి కన్నులునలుపుకొనుచు నిద్రమత్తుతో నిలుచున్న యొకశూద్రుఁ డారాజున కగపడెను. అప్పుడే నిద్రలేచి కన్నులు నలుపు కొనుచున్న యాశూద్రునకును మొట్టమొదట మేడమీఁది కిటికిసందులో నుండి పయికిఁబెట్టినయారాజుముఖమే కానఁబడెను. అంతట రాజుకిటికిసందు లోనుండు తనతలను పయికిఁదీసికొను నప్పుడు గుమ్మము నెత్తికితగిలి నెత్తురువచ్చి తలబొప్పికట్టెను.అప్పుడారాజు తనతలకుదెబ్బతగులుట కా శూద్రుఁడే కారణమని యెంచుకొని,ఒకనాఁడు వానిమొగముచూచిన నాకే యింత యపాయకర మయినదెబ్బ తగిలినప్పుడు ప్రతిదినమును వాని మొగము చూచుచుండువారి కెందఱి కెన్నియాపదలువచ్చుచుం డునో యని యూహించి, వానిని బట్టుకొనిపోయిశిరశ్ఛేదము చేయుఁ డని రాజభటుల కాజ్ఞాపించెను. రాజభటులు వానిని బట్టుకొని వధ్య స్థానమునకుఁ దీసికొనిపోవుచు, ప్రొద్దుననేలేచి రాజుగారు నీమొగము చూచుటచేత రాజుగారికి దెబ్బతగిలినందునకయినీకీదండనము విధింపఁ బడెనని వానితోఁ జెప్పిరి. వాఁడు తన్నుఁ జంపుటకుముం దొక్కసారి రాజగారిదర్శనము చేయింపుఁడని వారినిబహువిధముల వేఁడుకోఁగా, వారాప్రార్థనను రాజుగారికి విన్నవించి, రాజానుమతిమీఁద రాజభటులు వానిని రాజసన్నిధికిఁ దీసికొనిపోయి నిలువఁబెట్టిరి. అప్పుడు వాఁడు చావునకు తెగించియున్నవాఁడుగాన భయపడక సాహసముచేసి, "ఓ మహాప్రభూ! దేవరవారు నేటియుదయమునసే లేచి నాపాపపుముఖ మును జూచిరి. అందుచేత దేవరవారిదివ్యశిరస్సునకు దెబ్బ తగిలినది. ఈపనికిమాలినసేవకుఁడును నేటియుదయమున ముందుగా నేలినవారి పుణ్యముఖమునే సందర్శించెను. అందుచేత నాపాడుశిరస్సు శరీరము నుండి వేఱగుచున్నది. ఒక్కసారి నాముఖము చూచినమాత్రనే దెబ్బ తగిలినప్పుడు నిత్యమును జూచుచుండువారి కెంత యపాయకరముగా నుండునో యని ప్రభువువారికి సందేహము కలిగినట్లైనాకును దేవర

వారిదివ్యముఖసందర్శనలాభ మొక్కసారి లభించిన మాత్రమునన్నే శిరశ్ఛేదము కలుగుచుండఁగా నిత్యమును లభించెడువారి కేమికలుగు నోయని సంశయము కలుగుచున్నది. సర్వజ్ఞులయిన దేవరవారునాసంశ య నివారణముచేసి నాశిరశ్ఛేదము చేయింపుఁడు" అని పలికెను. రాజు వాఁడు చెప్పినదానిని విని సిగ్గుపడి బుద్ధి తెచ్చుకొనియప్పటినుండి వివేకము గలవాఁడయి శకునములు మొదలయినవి నమ్మకప్రవర్తించు చుండెను.

కాఁబట్టి బుద్ధిమంతులయినవారు శకునములని వెట్టిభ్రమపడక గాళిపలుకులవలనఁగాని గూబకూఁతవలనఁగాని యిటువంటి మఱి యే శకునములవలనఁగానికీడు మేళ్ళుకలుగునని యెంచక, నిర్భయముగాప్రవర్తింపవలెను. ఒకానొకప్పుడు దుశ్శకునమయినప్పుడు కీడును, మంచి శకున మయినప్పుడు మేలును నిజముగానే సంభవించినను, వాని కవి కారణములు కావనియు కాకతాళీయములుగాసంభవించియుండునని యు తెలిసికొని వివేకియయి మెలఁగవలయును. శకునములయందునమ్మకము గలవారికి దుశ్శకునము లైనప్పుడు వానివలన నిజముగా కీడేమియు కలుగక పోయినను ముందేమో కీడువచ్చునన్న భీతిచేత వారిమనస్సు లకు నిష్కారణముగా నొప్పి కలుగుచుండును. ఒకవేళ వారి మనస్సు లలోనున్న భయముచేత రోగాదికము వచ్చినను రావచ్చును.

అగ్నిపర్వతములు.



(1888 వ సం॥ సెప్టెంబరు నెల.)

ఈప్రపంచమునం దగ్నిపర్వతము లనేకములు గలవు. పూర్వ కాలమునందు కృష్ణామండలములోని బొగ్గులకొండ యొక యగ్నిపర్వ తముగా నుండెనని చెప్పుదురుగాని యిప్పుడు దానిచిహ్నము లేవి యుఁ గానఁబడవు. ఈశ్వరానుగ్రహమువలన మనహిందూదేశమునం దుపద్రవకరము లయిన యగ్నిపర్వతము లేవియు లేవు. అందుచేత నిచ్చటిజను లగ్నిపర్వతములని వినుటయేకాని చూచియుండరు. గోళా కారమయిన యీభూమియొక్కలోపలిభాగ మగ్నిమయమయియున్న దని ప్రకృతిశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. భూమిలోపలనున్న యగ్ని హోత్రమును మనము ప్రత్యక్షముగా చూడకపోయినను, అగ్నిపర్వ ములనుబట్టి భూమియొక్క యంతరాళమునం దగ్నియున్నదని నిశ్చయ ముగాఁ దెలిసికోఁగలము. భూమియొక్క మధ్యభాగమునందు రాళ్ళ తోను లోహములతోను గలిసి యగ్నియుండును. ఆయగ్నిచుట్టును

పెక్కు క్రోసులవఱకును రాతిబండలు వ్యాపించి యుండును. ఱరాతి బండలపయిని మన్ను మొదలయినవి చేరి భూమికి పయికప్పుగా నుండును. రాతిబండలు మొదలయినవానిలోనుండి లోపలనున్నయగ్ని యొక్క వేడిమిక్రమక్రమముగాపయికుబికి వెట్టకలుగుచుండును. భూమి త్రవ్వినకొలఁదిని లోపలవెట్టయధికమగుచుండును. పయినిచల్లగానున్న నేలయందు మోకాలిలోతు గొయ్యిత్రవ్వి దానియడుగుననున్నమంటి నంటిచూచినయెడల, ఆమన్ను పయిమంటికంటెవెచ్చగానుండును. ఆ గోతినేమఱింతలోతుగా త్రవ్విన పక్షమున, అడుగునకుపోయిన కొలఁదిని మన్నుయొక్క వేడిమి యధికమగుచుండును.మూఁరలనుగాని గను లనుగాని మిక్కిలి లోతుగా త్రవ్వినప్పు డడుగునున్నజలమువాయువు మొదలయినవి మిక్కిలివెచ్చగానుంచును. మనసూతులలోనినీరువెచ్చ గా నుండుటకు భూమిలోనివేడిమియే కారణము. ఈవఱకు మిక్కిలి లోతుగా త్రవ్వఁబడినగనులుసయిత మొక్కమయిలులోతయిన పూర్ణ ముగానుండవు. మంచెస్టరునగరమునకు సమీపమున 2151 అడు గుల లోతువఱకును త్రవ్విన బొగ్గులగనియొక్కయడుగుభాగమునందు పయినిభూమిమీఁదనుండుదానికంటె 24 భాగములువేఁడియధికముగా నుండెను. ఈవఱకుఁ జేసిన పరీక్షలనుబట్టి శోధింపఁగా భూమిలోపల వేఁడిమి యఱువదియడుగుల కొక్కభాగముచొప్పున హెచ్చుచున్నట్లు తేలినది. ఈలెక్కనుబట్టిచూడఁగా 24 మయిళ్ళలోతుననున్న జలము కొలిమిలోనీరుగా కరఁగఁబడినబంగారమంతవేఁడిగానుండును.దీనినిబట్టి విచారింపఁగా భూమియొక్కమధ్యభాగమంతయు నగ్నిమయమయియుం దున్నపదార్థములన్నియు కరఁగి యావిరిరూపమునను జలరూపమునను నుండునుగాని ఘనపదార్థములుగానుండవని స్పష్టమగుచున్నది. భూమి లోపల నగ్నియున్నదనుటకు వేఁడినీళ్ళబుగ్గలునుభూకంపములునుగూడ నిదర్శనములుగా నున్నవి. కుండలో పాలుమొదలయినవి పోసి మంట

పెట్టినయెడల కాకచేత పాలు మొదలయినవి పొంగుచుండుట యెల్ల వారును జూచియుందురు. అప్రకారముగానే యంతరగ్నిచేత భూమి లోనిజలము పొంగి కొన్నిస్థలములలో భూమిలోని సందులగుండబహు దూరము లేచి సంతతధారగాపడుచుండుట ననేకులువినియుందురు. అట్టి వేడినీరుగోదావరిమండలమునందుభద్రాచలమునకుఁబోవు మార్గములో నొకచోట కొంతవఱకు పయికిపొంగుచుండుటయు, జనులువానిని "ఉష్ణ గుండము" అనిపిలుచు చుండుటయు, పలుపు రెఱిఁగియుందురు. ఇటువంటి యుష్ణధార లుత్తర మహాసముద్రమునందలి యొకద్వీపము నందు మిక్కిలి వేఁడిమిగలవై రెండువందలయడుగుల యెత్తువఱకును లేచిపడుచుండును. అంతేకాక పాలకుండమీఁదఁగాని నీటికుండమీఁదఁ గాని మూతపెట్టి క్రింద మంటపెట్టినచోలోపలిజల మావిరిరూపమును వహించి పయికిలేచు చుండుటయు, దానిమూలమునపయిమూతకదలు చుండుటయు, అనేకులు కనిపెట్టి యుండవచ్చును. పయి విధముగానే భూమిలోపల కరఁగి పొంగుచుండెడు పదార్థములమూలమున భూమి కొన్ని స్థలములయందు కదలు చుండుటయుఁ గలదు. అట్టి కదలికకు భూకంపమనిపేరు. భూకంపములుసాధారణముగా నగ్నిపర్వతములున్న దేశములలో నగ్నిపర్వతములనుండి నిప్పులు మొదలయినవి పయికి లేచుటకు ముందుగా కలుగుచుండును. హిందూదేశము యొక్క యుత్తరభాగమునం దల్పములయిన భూకంపము లప్పు డప్పుడు కలుగు చున్నను, భరత ఖండమునందు గొప్ప భూకంపము లంతగా లేవు. డెబ్బదిసంవత్సరములక్రిందట భరతఖండమునందలి కచ్చి దేశములో నొక గొప్ప భూకంపము కలిగి, ఏడామడల దూరమువఱకును పది యడుగులయెత్తున భూమి పయికి లేచుటయే కాక కొంత భాగము క్రిందికిదిగిపోవుటవల్లకచ్చిసింధుశాఖయేర్పడివిస్తార దేశముపట్టుగామాఱి పోయినది. కొన్నిసమయములయందు భూకంపమువలన భూమి కొంత

వఱకు పగిలి పట్టణములు మొదలయినవిపూడిపోయి వేలకొలఁదిజనులు చచ్చుటయుఁ గలదు.

కడవలో సలసలలాడుచు కాఁగెడునీరుచిల్లులగుండపయికివెడలి పోవునట్లే, భూమధ్యమునందు కరఁగి ద్రవరూపమున సలసల లాడుచు పొంగు చుండెడు లోహాదులును భూమిలో నుండెడుమార్గములగుండ గొప్పధ్వనితో బుస్సున పయికిలేచుచుండును. ఇట్లుకరఁగిన ద్రవపదా ర్థములు పయికి లేచెడుమార్గములకే యగ్నిపర్వతములనిపేరు. పయికి లేచెడియీపదార్థవేగమువలన భూమియొక్కపయిభాగమునకు సమీప మునకుండెడు గొప్పరాళ్ళుసహిత మొక్కసమయమునందు తొమ్మిది మయిళ్ళ దూరమువఱకును పోయిపడినవి. ఆవిరి, దుమ్ము మొదలయిన పదార్థములు వందలకొలఁది మయిళ్ళవఱకును లేచి పట్టపగలుకూడ ఆకాశమునుఅంధకారబంధురముగాఁజేయును. రాళ్లు దుమ్ము మొదలయి నవి మాత్రమేకాక యగ్నిపర్వతములప్రక్కలనుండిలోపలినుండికరఁగి వచ్చినమృత్పాషాణాదులప్రవాహము బహు యోజనముల దూరము వఱకును ప్రవహించి దారిలోనున్న వృక్షాది సమస్త పదార్థములను కాల్చి భస్మముచేయును. నేపల్సు దేశమునందు పదునెన్మిదివందల సంవత్సరములక్రిందటనొకయగ్నిపర్వతమాకస్మికముగాపగిలి దానియె నుండి యగ్ని మొదలయినవిపయికిలేచినవి.అప్పుడాపర్వతసమీపమునఁ గట్టఁబడిన రెండు పట్టణములు రూపు లేకుండ పూడిపోవుటయే కాక, చుట్టునున్న దేశముకూడ నానవాలుపట్టుటకు వీలులేకుండ మాఱి పోయినది. రాళ్లుపడుటచేతను, దుమ్ముకప్పుకొనుటచేతను, అపరిమిత జనులు మృతులయిరి. అవఱ కెంతోమనోహరముగనుండిన ఫలవంత మయినదేశ మంతయుఁగొన్నిదినములలోపాడుపడిపోయి రాళ్లకుప్పల తోను భస్మరాసులతోను నిండినయెడారి యైనది. అటుతరువాత పదు నేనువందలసంవత్సరముల కాపర్వతప్రాంతమునత్రవ్వుచుండఁగా నాశన

మయి పూడిపోయిన రెండునగరములలో నొకటగు పాంపేపురము బయలఁబడినది. కప్పులేని మొండిగోడలుగల యీపట్టణముయొక్క పూర్వపువీధులగుండ మనుష్య లిప్పుడుసహితము నడవవచ్చును.

ఆ భ ర ణ ము లు.

(1888 వ సంll అక్టోబరు నెల.)

స్త్రీలకువిద్యయును, వినయాదిసద్గుణములును, అలంకారములు గాని,అవిలేనిలోహమయములును మణిఖచితములు నయిన నగ లలం కారములు కావు. శరీరమునిండ తగిలించుకొన్న వెండిబంగారపునగలు తెలిసినవారిమనస్సులకు తమ్మునధరించుకొన్నవారియజ్ఞతను దప్ప మఱి దేనిని చాటవు. లోహపునగలవలన నిజమైనగొప్పతనమేమియురాదు. దొరతనమువారు నేరములు చేసినవారికాళ్ళకు మాత్రము సంకిళ్ళను పేరుగల లోహపుకడియములనువేసెదరు. మూఢురాండ్రయినస్త్రీలో తమకు తిండికిలేకపోయినను, బిడ్డలవిద్యకులేకపోయినను, మఱి దేనికిలేక పోయినను విచారింపక భర్తలను బాధించి వారిచేత అకార్యములను సహితము చేయించి వారిని ఋణములపాలుచేసి తమకాళ్ళకును వ్రేళ్ళ కును కరములకును శిరములకును మెడలకును నడుములకును సర్వాంగ ములకును సంకిళ్లవలె గొలుసులు మొదలయినవి తగిలించుకొందురు. ఇట్టినగలు పెట్టుకొన్నవారినిజూచి వారివంటిమూఢులు సంతోషించి నను వివేకము గలవారిదృష్టియందు వారు పరిహాసపాత్రురాండ్రుగాక పోరు. సింహమునకుఁ గలస్వాభావికతేజము కుక్కకు వేయినగలుపెట్టి ననురాదు. సౌందర్యముగలవారికినగలక్కఅలేకయే వారిసౌందర్యము ప్రకాశించును; నగలపలన వారిసౌందర్యము మఱుగువడినను పడును

సౌందర్యము లేనివారికి లక్షసగలు పెట్టిననుక్రొత్తసౌందర్యమురాదు; నగలవలన వారియంగవికారము హెచ్చుయినను కావచ్చును. లోక ములో నెమలికందము తెచ్చుటకయి దానికి రంగులు వేయవలెనా? మూర్ఖు లొక వేళ రంగులువేసినను,ఆరంగులవలన దాని సౌందర్యము చెడునుగాని వృద్ధియగునా? కాకికి రంగులువేసినను నెమలితోసమాన మగునా? ఇట్టిపై వేషములవలన నేమియు ప్రమోజనములేదు.స్త్రీలకు విద్యయను సుగుణములును మాత్రమే గౌరవమును దెచ్చెడియలంకార ములు. అటుపిమ్మట దేహారోగ్యము గలిగి గుణవంతు లయియున్నబిడ్డ లు గొప్పయలంకారములు. పూర్వ మొకధనికురాలయిన స్త్రీ తన దేహమునిండ రత్నాభరణములనుధరించుకొని తనకు నగ లున్నవన్న గర్వముతో నాకబీదస్త్రీనిజూచి నీకుంగలనగలుచూపెదవాయని యడి గెను. ఆబీదస్త్రీ తన్నామె నగలులేవని పరిహసించు చున్నదని తెలిసి కొనియుచింతనొందక, నాకునీకున్న వానికంటెమంచినగలుకలవు.చూపె దను. తాళుమని లోపలికిఁ బోయి యామెకొనుచున్న తనకొడుకును కూఁతును దెచ్చి చూపెను. అప్పు డాధనికురాలు సిగ్గుపడి తలవంచు కొనెను.

లోహమయములయిన యాభరణములు శరీరమునకు నిజమ యినయలంకారములు కాకపోయినను, మూర్ఖులు నగలుగలవారినిధన ముగలవారిని జూచి యాదరించిగౌరవింతురు. కన్నతల్లిదండ్రులు సహా తము తమబిడ్డలలో ధనహీనులకంటె ధనికులనెక్కువగా నాదరింతురు. అది యెంతయు కానిపని. పూర్వకాలమునం దొకస్త్రీకి కొమార్తెలు పలువు రుండిరి. వారిలోనొక్కతెతక్కినవారికంటె పేదదిగానుండెను. అందుచే తల్లి యాపేదకొమార్తెను దానిమగనిని తిన్నగానాదరింపక తక్కినయల్లుండ్రకును కొమార్తెలకును పీటలు వేసి కూరుచుండఁబెట్టి భోజనములు పెట్టిగౌరవించి, వీరికిపీటలువేసి గౌరవింపక యనాదరము

చేసెను. ఈబీదచిన్నది బంగారుభూషణములు లేకపోయినను సుగుణ భూషణములు కలదిగనుక, తల్లిమీఁద నెంతమాత్రమును కోపపడక భర్తతో పుట్టినింట కొన్నిదినములుండి తరువాత భర్తయింటికి వెళ్ళెను. అటుతరువాతకొంతకాలమున కామెభర్తకుగొప్పయుద్యోగమయి నందున, వారునుగొప్పవారయి నగలు మొదలయినవి సంపాదించికొని గొప్పతనమును పొందిరి. ఇట్లు కొంతకాల మున్నతరువాత నొకనాఁ డామె తనభర్తోఁ గలిసిచురలపుట్టినింటికిబోయెను. అప్పుడామెతల్లి కూఁతురు వచ్చుచున్నదనివినియెదురుగాపోయి తీసికొని వచ్చి సమస్త గౌరవములును జేసి పిండివంటలుమొదలయినవిచేసెను. పెదవి సరివేసి విస్తరినిండ బహు విధము లయినకూరలును పిండివంటలును వడ్డించి పెద్దపీటవేసి తల్లి కొమార్తెను కూరుచుండుమని పిలిచెను. అప్పుడామె తల్లిని దగ్గఱ కూరుచుండఁబెట్టి, తనశరీరమునన్నున్న నగలనొక్కటొకటి నే తీసిపీటమీఁదఁబెట్టివిస్తరిలోవడ్డించినయుత్తమ పదార్థములనువానికి నివేదన చేయుచు, "ఓముద్దుగులారా! మీరు బూరెలనుభక్షింపుఁడు. ఓ చంద్రహారములారా! మీరు గారెలను తినుఁడు. ఓకంకణములారా! మీరుపరమాన్నమునుతినుఁడు." అని పేరు పేరువరుసలచెప్పి, తానుక్రింద కూరుచుండి తనసామాన్యమైనయన్నమును పప్పునుమజ్జిగయువడ్డింపు మని తల్లినడిగెను. అదియేమని తల్లియడిగెను. అందు కామె "నేను మీమునుపటికొమార్తనేకాని క్రొత్తదాననుగాను. ఇప్పుడుక్రొత్తగా వచ్చిన వీనగలుమాత్రమే. ఈనగలమూలముననే మీరీదినమున నిన్ని పిండివంటలు చేసితిరిగాన, అవియన్నియు వానివేకాని నావికావు. నగలు లేక యీప్రకారముగా నున్నప్పుడు నన్నెట్లాదరము చేసితిరో యిప్పుడును నా కాయాదరమునే చేసి, అప్పుడు పెట్టుచు వచ్చినభోజనమునే యిప్పుడును పెట్టుఁడు. నా కదే పరమసమ్మతము" అని పలికెను. తల్లి యామాటలకు సిగ్గుపడి తలవంచుకొని యూరకుండెను. ఈప్రకారము

గానే ధనవంతుల ధనమువలన తమ కేమియు లాభము లేకపోయినను వారి ధనమునుజూచి వారికి విందులుచేయుచు, ఆదరింపవలసిన బీదల కాపత్సమయమునందైన నన్నము పెట్టక యనాదరించుచుందురు. అట్టి వారికథనువిని బుద్ధి తెచ్చుకోవచ్చును. వినయమును, శాంతతయు, భూతదయయును, ఈశ్వరభక్తియును, భర్తృనురాగమును స్త్రీలకమూల్యాలంకారములుగాని తుచ్ఛములైన లోహములునురాళ్ళునుగావు. స్వర్ణాలంకారములు నిమిషములో నశించును; వినయాదులు దేహము నశించిన తరువాతను స్థిరముగానుండును. వెండిబంగారు నగలవలన నొకప్పుడు ప్రాణమానములకు భంగముకూడ కలుగును; వినయాదులయినగుణాలంకారములవలన ప్రాణమానములకు రక్షణముకలుగును. కాబట్టివివేకురాండ్రెప్పుడునుగుణాలంకారములకై ప్రయత్నముచేయుచుండవలెను. కలిగినవారు తగుమాత్రపునగలు పెట్టుకొన్నను పెట్టుకొనవచ్చునుగాని యెరువులు తెచ్చుకొనియుబుణములు చేసియునగలు పెట్టుకొనుటకంటె బుద్ధిహీనత వేఱులేదు. ఎరువులసొమ్ము లెప్పుడును బరువులచేటుకదా!

జీవకారుణ్యము.

(1888 వసంవు నవంబరు నెల.)

ఈశ్వరారాధనముచేయుట యెల్లవారికినిధర్మ మెట్లగునోయట్లే సమస్తజనులకును జీవకారుణ్యముగూడ పరమధర్మమయియున్నది. ఈశ్వరసద్భావమునందు నమ్మకము లేని నాస్తికులవంటివారు సహితము జీవకారుణ్యమవశ్యముగా నుండవలసినదనియే బోధించుచున్నారు. మన జీవకారుణ్యమున్నందుకు ఫలములుగా మనమూలమున లోక

మునకు కలుగవలసినవి యుపకార శూన్యత్వమును సాధుజనోపకార
మును, కాఁబట్టి మనమొక వేళ నెల్ల వారికిని నుపకారముచేయ శక్తుల
ము కాకపోయినను, ఎవ్వరికి నపకారమునయిననను జేయకుండవలెను.
జ్ఞానహీనులకు జ్ఞానదానమువలనను, ఆపన్నులకు దుఃఖశాంతి చేయుట
వలనను, రోగపీడితుల కౌషధాదు లిప్పించుటవలనను, స్వదోషము
వలనఁగాక ముదిమి వలనను శ్రమాదులవలనను చోర బాధలు మొద
లయినవానివలనను బీదతనమును బొందినవారి కన్నవస్త్రాదు లిచ్చుట
వలనను, లోకులకు మనము చేయవలసినయుపకారములుబహువిధము
లయియుండును. కాఁబట్టిమానవదేహమునుధరించినవారందఱునుశ క్తి
వంచనలేక యావశ్యకమయినప్పు డెల్ల లోకమున కేదోచేతనయినయుప
కారము చేయుచుండవలెను. పెట్టెలలో కావలసినంతధనమును దేహ
ములనిండ మోాయ లేనన్నినగలును ఉన్నవారుసహితమనేకులు కాట
కపుదినములయందయిన నొక్కబీదవానికి పట్టెడన్నమును పెట్టినపాప
మునఁ బోవకున్నవారిని మన మెఱుఁగుదుము. అట్టిలోభులజన్మములు
నిరర్థకములు. వేయికుటుంబము లన్నములేక బాధపడు చుండఁగా,
వేయికుటుంబముల యున్నముమ జేర్చియొక్కయబలవెండిబంగారునగల
రూపమున తనశరీరముమీఁదవేసికొని మోాయలేక తిరుగుచు కులుకు
చుండుటవలన నేమియాధిక్యము వచ్చును? బంగారపునగలెన్నియైనను
స్త్రీకొక్క పకోపకార మనెడుదివ్యాభరణముతో సమాన మగునా?
ఈశ్వరుఁడు మనయందు దయగలవాఁడయిభూమిసస్యాదులిచ్చినట్లును
పంచభూతములునుసమ స్తసౌఖ్యములనిచ్చినట్లును జేసినితరంతరమును
మనకు మహోపకారము చేయుచున్నప్పుడుమనమాత్రనిచేత సృజింప
బడిన మనతోడిమానవులు కష్టపడు చుండఁగాఁ జూచి యుపకారము
చేయకుండుట న్యాయమగునా? పరోపకారమువలన లభించుపుణ్యము
మాత్రమే మనమిహలోకమునందలిసుఖదాయకములయిన సమ స్తపదా

ర్థములను విడిచి పోయినతరువాత పరలోకసుఖమున కనుకూలమయిన ధి
యమూల్యధనముగా నుండును.

ఇట్లు పరోపకార మందఱికిని ధర్మమయినందున జనులు పరస్ప రోపకారమువలన నెజగత్తునంయునిజమయినసుఖమునుపొందుదురుగాని యుపకారశూన్యత్వమువలన నెవ్వరును సుఖపడరు. మానవహృదయ ములు పరులవిషయమయి ప్రేమస్వరూపుటకును పరులవలన ప్రేమను పొందుటకునుసృజింపఁబడినందున, అరెండునుగలిగియున్నప్పుడుమాత్ర మే యవి లోకములో నిష్కళంకమయిన యానందమును పొందును. పరులను ప్రేమించి వారివలనిప్రేమను పొందనివారికి సత్యమయినహృద యానందము గలుగదు. మనములోకమును ప్రేమింపనియెడలమనలను మాత్రము లోకమెట్లుప్రేమించును? మనమితరులయెడలదయగలవార మయి స్నేహమును జూపుచుంచెడుపట్టున, వారు మనయెడల దయ గలవారయి మనయందుస్నేహమునుచూపకుండఁజాలరు. ఇతరులయెడల దయగలిగి యుండవలెనఁజాత్రిమతాదులవలనఁగలిగినదురాచారముల ననుసరించివారియనుగ్రహమునకుపాత్రులమగుటకయి మనమెన్నడును ప్రయత్నపడఁగూడదు. మనము సదాసత్యమునే గ్రహించుచు జనుల దురాచారముల ననుసరింపక యీశ్వరప్రీతిని పొందుటకయిమాత్రమే ప్రయత్నించుచు వచ్చినపట్టున, మన మంచితనమువలనను పరిశుద్ధ చింతవలనను కాలక్రమమున మనలను మొదట ద్వేషించువారుసహి తము కడపటప్రేమించువారయిమిత్రులగుదురు. లోకమునకంతకు నుప కారముచేయుట యొక్కని కెవ్వనికిని సాధ్యముకాదు గనుక, మనము మొట్టమొదట నిరుగుపొరుగులవారిని బంధువులనుప్రేమించుటకు నేర్చు కొనవలయును. వారిని ప్రేమించుటకు గుఱుతుగా వారి మనస్సులకు నిష్కారణముగా నొప్పికలిగించెడు పనులనుమన మెప్పుడును చేయకుండ వలెను; మనపశువులు మొదలయినవివారితోటలలోనుదొడ్లలోనుపడి

పయిరులను పువ్వులచెట్లను మేయకుండులాగునను, మనబిడ్డలు మొద
లయినవారు వారిబిడ్డలు మొదలయినవారితో పోట్లాడితొందరకలుగఁ
జేయకుండఁలాగునను, చేయవలెను; మనమెప్పుడును వారితోజగడము
లాడక వారియాపత్తునుమనయాపత్తువలెఁజూచుచువారికిచేతనయినంత
సాయమును జేయుచుండవలెను; అన్నిటికంటెను ముఖ్యముగావారిని
మంచిమార్గమునందు నడిపించుటకై సమస్తప్రయత్నములును జేయు
చుండవలెను. ఈప్రకారముగా మనము చుట్టుపట్లవారివిషయమునను
బంధువర్గము విషయమునను ప్రవర్తించుట కలవాటు పడినపక్షమున.
మనప్రయత్న మక్కఱలేకయే మనము పరులవిషయమునఁగూడ దయ
గలిగి యోగ్యముగా ప్రవర్తించుటకు నేర్చుకొందుము. తెలిసినవారు
పరులనుగూడ తమవలెనేభావించుకొనుచు, వారిసుఖమును తమసుఖ
మునుగాఁ జూచుకొనుచు, భగవత్కుటుంబమైన యీలోకములోని
సమస్తప్రజలను తోఁబుట్టువులవలెనెంచి తమకష్టములకై నసహించివా
రికేమమునిమిత్తము పాటుపడు చుందురు.

హిందూసుందరుల ప్రస్తుతస్థితి.

(1888 వ సం॥ డిసెంబరు నెల.)

—:)0(:—

ఈభరతఖండమునం దిప్పుడున్న స్త్రీలస్థితికినిపూర్వకాలమునం
దుండిన స్త్రీల స్థితికిని మిక్కిలి వ్యత్యాసము గలదు. పూర్వకాలము
నందలిసుందరులు విద్యాలయందును కళలయందును పాండిత్యముకలవా
రయి పురుషుల కుపదేశము చేయఁదగినంత మంచిదశయందుఁగూడ
నుండుచువచ్చిరి— వేదమునందు వర్ణింపఁబడిన గార్గి, మైత్రేయి, మొద
లయినవారినే యిందుకు నిదర్శనముగాఁ జెప్పవచ్చును; ఆకాలము
నందలి స్త్రీలు వేదవేదార్థములెఱిఁగినవారనిచూపుటకుశకుంతల మొద


లయినవారినిదృష్టాంతముగాఁ గొనవచ్చును; యజ్ఞాదులయందునువివా
హాదులయందును స్త్రీలు పఠింపవలసినమంత్రము లుండుటయె మన
పూర్వులు స్త్రీలు భాషాపాండిత్యముకలవారయిమంత్రార్థములనెఱిఁగి
యుండువలెనని యుద్దేశించినట్లు స్పష్టమగుచున్నది. ఆకాలమునందు
స్త్రీలు పురుషులవలెనే గౌరవింపఁబడు చుండిరి గాని యిప్పటివలెగదు
లలో మూసిపెట్టఁబడు చుండలేదు. వారి కట్టిస్వాతంత్ర్యములు పూర్వ
కాలమునందుఁ గలిగియున్నవనిచూపుటకుసీత మొదలగుఁ గ్రియ స్త్రీలు
సహితము భర్తలతో వచ్చి సభలలో సింహాసనములమీఁదఁ గూరు
చుండుచువచ్చినవార్తనుసూచించుటకంటెవిశేషమేమియుజెప్పనక్కఱ
లేదు. ఇవియవియని వేఱుగఁజెప్పనేల? ఆకాలమునందలి స్త్రీలకుండవల
సిన స్వాతంత్ర్యముల నన్నిటిని వారు గలిగియుండిరనుటకుసందేహము
లేదు. వారి కప్పుడున్నవిద్యాప్రభావమునుబట్టి వారట్టిగౌరవములకును
స్వాతంత్ర్యములకును నడ్డురాండ్రు యుండిరి. మనపూర్వులు గృహా
శ్రమధర్మములను వివరించుచు, భర్తకు భార్యమంత్రివలెనాలోచనచెప్ప
వలెనియు తల్లివలెనుపచారము చేయవలెనియుగురువువలెహితోప
దేశము చేయవలెనియు వైద్యునివలె శరీరారోగ్యమును కాపాడ
వలయు ననియు చెప్పియున్నాడు. ఇటువంటిపనులను యుక్తముగానిర్వ
హింపఁ గలుగుటకు స్త్రీ లెంతటివిద్యావతులుగా నుండవలయునో
చెప్పనటకంటె నెవరికివా రూహించుకొనుటయే సులభముగా నుండును.
జ్ఞానమూలమయిన విద్యానిక్షేప మేహేతువుచేతనో క్రమక్రమముగా
మనదేశపుస్త్రీలను విడిచిపోయినది. అవిద్యాధనముతోనే వారికిఁగల
సమస్తలాభములును సమస్తస్వాతంత్ర్యములును క్రమక్రమముగా
నశించుచు వచ్చినవి. కడపట స్త్రీలకు విద్యకావలయునాయనిసంశయ
పడునంత దురవస్థమన దేశమున కిప్పుడుపట్టినది. స్త్రీలు విద్యావిహీను
రాండ్రగుటచేమూఢత్వములోమునిఁగియుండిసంసారభారమునుచక్కఁ

గా నిర్వహించుటలో మునుపటివలె పురుషులకు సహాయురాండ్రుకాఁ
జాలకున్నారు. అందుచేత పురుషులకు స్త్రీ లయందుపూర్వకాలమునం
దుండెడు గౌరవ మంతయు తగ్గి పోయినది; ఏవిషయమునం దయినను
స్త్రీల నాలోచన యుమగుటయే యనర్థదాయకమని సామాన్యముగా
పురుషు లిప్పుడుభావించు చున్నారు. అందుచేతపురుష లనేకులు స్త్రీల
యొక్కయభిప్రాయమునుగానియంగీకారమునుగాని సొందకయేవారిని
వివాహ మనుమిషమీఁద నంగహీనులకును వృద్ధులకునుగూడఁ గట్టి
పెట్టు చున్నారు. మానవదేహమునకలంకారమయినవిద్యాభూషణము
వారికి లేకుండఁజేసి లోహపునగలనుమాత్రము పెట్టి తమవేఁడుకనిమి త్త
మయి వారిని తోలుబొమ్మలవలెఁ జేయుచున్నారు; వారినిగృహాయజ
మానురాండ్రను గాఁ జూడక తమ యుపచారమునిమి త్తమయి దాసు
లనుగాఁ జేయుచున్నారు. పురుషులు స్త్రీలవిషయమునఁ జేసినయిట్టి
యన్యాయములవలనస్త్రీలనుమూఢురాండ్రనుగా జేసిచెడఁగొట్టుటయే
కాక తామును వారితోడిపాటుగా మూఢశిరోమణులయి చెడిపోవు
చున్నారు. అందుచేతపురుషులలోఁగూడనిజమయినయీశ్వరభక్తియు
సద్వర్తనమును బోయి మూఢభక్తియు నీతిరాహిత్యమును వర్ధిల్లు
చున్నవి. దానినిబట్టి నిజమయినసౌఖ్యమును సంతోషమునులేకయ నే
కులకు భూతలస్వర్గముగా నుండవలసినగృహము మహారణ్యమువలెనగు
చున్నది. ఏయింటఁజూచినను నైకమత్యమునకు మాఱుగా కలహము
లును మనస్తాపములును పెరుగుచున్నవి. ఈస్థితియంతయు పురుషుల
లోపమువలనను స్వప్రయోజనపరత్వమువలనను గలుగుచున్నదే కాని
స్త్రీలదోషమువలననఁబుమాత్రమునుగాదు. ఏకాలమునందునుఏదేశము
నందును తమస్త్రీలను మంచిదశకు తీసికొనిరాక తాముబాగుపడినపురు
షులు లేరు. తాము బాగుపడఁ దలఁచినపక్షమున ముందుగాతమస్త్రీ
లను బాగుచేయవలెను. స్త్రీలబాగే పురుషులబాగు; స్త్రీలయోగే

పురుషులయోగ్యము. కాఁబట్టిపురుషులు తమయోగక్షేమాభివృద్ధినిమిత్త మే మూఢురాండ్రయిన యిప్పటిస్త్రీలను తొంటియుత్తమదశకు మరల దీసికొనివచ్చుటకయిపయత్నింపవలెను. స్త్రీలయభివృద్ధినిమిత్తమయి యకఁడకఁడ నుత్తమపురుషులు చేయుపయత్నములకు మూఢతా పిశాచావేశముచేత స్త్రీలే పరిపంథకారిణు లగుచున్నారు. ఇంటిపద్ద స్త్రీలసాహాయ్యమున్నంగానికులాచార నుతాచారవిషయములయందు పూర్వాచారములకు విరుద్ధములయిన నూతన సదాచారములను నెల కొలుపుట పురుషులకు సాధ్యముకాదు. కాఁబట్టి పురుషులు తమ స్త్రీ లను మూఢదశయం దుంచియే దేశమున కేమోమహోపకారమును జేయుము మన్నదురహంకారమును విడిచి వారితోడ్పాటునుబొందియే సత్కార్యములను జేయఁజూడవలెను. స్త్రీలసాహాయ్య మున్నప్పుడే పురుషులకు విజయముగలిగి లోకమునకు సత్యమైన యుపకారము కలు గును. సద్విషయములలో స్త్రీలతోడ్పాటును పొందఁదలఁచినపక్షమున ముందుగా వారి నాశ్రయించియున్న మూఢతాపిశాచము తొలఁగు నట్లుగా వారిని విద్యావంతులనుగాను వివేకురాండ్రనుగాను జేసి మనకు సరియైనతోడ్పాటు చేయుటకు వారిని శక్తురాండ్రను జేయవలెను.

మంచుగడ్డ.

(1888 వ సం॥ డిసెంబరు నెల.)



వాయువునందుఁ గలిసియున్నపదార్థములలోనొకటినీటియావిరి యని ప్రకృతిశాస్త్రజ్ఞానము కలవారి కందఱికిని దెలియును. అది మనకంటి కగపడకపోయినను కొంచెముగానో గొప్పగానో వాయువునం దెల్ల నుండును. కుంపటిగానిపొయ్యిగానియున్న యింటిలో నిప్పు మండు చుండునప్పుడు గాలి వెచ్చగానుండుటకు కారణము గాలిలోని యావిరి నిప్పుసెగచేత నింకిపోవుటయే. నీటియావిరి తనసూక్ష్మరూపమునువిడిచి స్థూలరూపముపొంది దృశ్యమయినప్పుడది యాయాస్థితి కనుకూలము గామంచనికాని జలమనికాని చెప్పఁబడును. చల్లనిగాలిలోకంటె వేఁడి గాలిలోనీటియావిరి విస్తారముగా నిముడఁదగియుండును. దీని కొకచిన్న నిదర్శనమును జూపవచ్చును. మనము శ్వాసము విడుచునప్పు డెల్లను శ్వాసాశయములలోనుండి నీటియావిరి పయికి వచ్చుచుండును. వేఁడి

యధికముగా నున్నందున గాలిలో తత్క్షణమే కలిసి పోవుటచేత వేసవి కాలమునం దాయావిరి మనకన్నులకు గోచరముకాదు; వేడి తక్కువ యయి గాలి చల్లగా నున్నందున శీతకాలమునందు మనముశ్వాసము విడువఁగానే దానిలోని నీటియావిరి మనకన్నులకు స్పష్టముగా కానఁ బడును. గాలి చల్లపడినకొలఁదిని దానికినీటియావిరి తనలో నిముడ్చు కొనెడుశక్తి తక్కువయగు చుండును. గనుక, అప్పుడందులోనియావిరి దట్టమయి నేత్రముల కగపడుచుండును. సూర్యుఁడు చక్కఁగా ప్రకాశించు చుండెడు మధ్యాహ్న కాలమునందు మంచేమియుంగానఁబడక సాయంకాలమునం దెండ చలపడి గాలి చలనయినకొలఁదినిబొగవలె నాకాశమునందు మం చనఁబడెడు దట్టమయిన నీటియావిరి కానఁబడు చుంటకు కిదియే కారణము. ఇది విన్నతరువాత నీటియావిరియంతయు వాయువులోని క్లేశవచ్చు ననిమీకు శంక కలుగవచ్చును. మనమొక మూకుటిలోకొంచెము నీరుపోసి బయిటను గాలిలో పెట్టెడుపక్షమున నందలిజలముక్రమక్రమముగా తగ్గుచువచ్చి కొన్నిదినములలోనదృశ్య మగుట యెల్ల వారునుగనిపెట్టియుందురు. ఇట్లు జలముమాయమగుటకు దానిని వాయువు తనలోనికి పీల్చుకొనుచుండుటయే కారణము. చల్ల గాలికంటె వేడిగాలి తనలో నెక్కువనీటినిముడ్చుకోఁ గలిగి నందుకు, జల మావిరిరూపమును పొంది వాయువులోఁ గలియు చుండుట రాత్రి కంటె పగలును, శీతకాలమునకంటె వేసవికాలమునందునునధికముగా నుండును. మనము తడిబట్టల నిండ్లలో నాఱఁగట్టినప్పుడు మబ్బువేసి చల్లఁగానున్నదినమునకంటెనితరదినములయందు వేగిరమాఱుచుండుట కిదియేకారణము. అంతేకాక గాలి లేకున్నప్పటికంటెగాలియున్న సమయమునందు తడిబట్టలు వేగముగా నాఱుచుండుటయుమనముచూచు చున్నాము. ఇందునకుఁ గారణము గాలికదలకుండునప్పుడు క్రొత్తగాలి వేగముగా రాకుండుటచేత విశేషజలము నావాయువు తనలోనిముడ్చు

కో లేకుండుటయు, గాలి విసరుచుండునప్పుడు ప్రతిక్షణమును క్రొత్త గాలి వేగముగా వచ్చుచు పోవుచు నుండుటచేత వచ్చిన గాలియెల్లను ప్రతిక్షణమును కొంతజలమును తనలోనికిపీల్చుకొనుచుండుటయు తప్ప, మఱియేమియుఁగాదు. తాను వహింపలేనంతటి కంటె నెక్కువనీటి యావిరి వాయువులో నెప్పుడుచేరునో యప్పు డది సాంద్రీభావమును పొంది నేత్రములకు దృశ్యమగు చుండును.

సూర్యాస్తమాన మయినతరువాత గడ్డిమోఁదనుంచుపడితడిగా నుండుటయు, ఉదయకాలమునందు మనము లేచి సంచారము వెడలి నప్పుడు చెట్లమోఁదను నములమోఁదను పర్వతములమోఁదను పొగవలె మంచు క్రమ్మియుండుటయు, మనము తఱుచుగా చూచు చున్నాము. ఈమంచంతయు సూర్యోదయ మయి యెండయెక్కినకొలఁదినిమరల కరఁగిపోయి మరలనదృశ్యమగుచుండుటయుమనముచూచుచున్నాము. దీనివలన గాలి చల్లపడుటవలన దానిలోనావఱి కిమిడియున్న యావిరి దట్టమయి హిమరూపమునో జలరూపమునో పొందునని తేలుచున్నది. ఆవిరి మొట్టమొదట మిక్కిలి సూక్ష్మరూపము కలదిగానేయున్నను, ఆకర్షణశక్తివలన నాసూక్ష్మాణువులన్నియు నొకటిగాఁ జేరి పెద్దపెద్దనీటి బొట్లుగానేర్పడు చుండును. ఈహేతువుచేతనేమనము ప్రాతఃకాలమున లేచి యెండరాకమునుపు పోయి చూచినయెడల, ఆకులమోఁదను గడ్డిమోఁదను మంచుచేత నయిన నీటిబొట్లను జూచుచున్నాము. రాత్రివేళ మేఘావరణము లేనప్పుడు భూమి తనలోనియుష్ణమును పయికి విడుచు చుండును. కాఁబట్టి భూమివేగముగా చల్లపడఁగా దానితోఁ గూడ దానిసమీపమున నున్నగాలి చల్లపడుచుండును. అందుచేత చల్ల పడిన యాగాలి తనలో నున్నయావిరి నంతను నిముడ్చుకో శక్తికలది కాకపోవుటచేత, అధికముగానున్న యావిరిదట్టమయి గడ్డిచెట్లు మొద లయినవానిమోఁదనిలిచిమంచుబిందువులగును. ఈప్రకారముగానేగాలి

చల్లనిపర్వతశిఖరములయందు సోకుటచేత వానిచుట్టు నుండు గాలి యంతయు చల్లపడి యందులోనియావిరి సాంద్ర మయి పర్వతశిఖర ములచుట్టును గొడుగువలె మంచు గాని మేఘములుగాని యేర్పడుట సంభవించు చున్నది. పొద్దెక్కిన కొలఁదిని పర్వతశిఖరములచుట్టును జేరినమంచును మేఘములును కరఁగి మరల గాలిలో కలిసిపోవును. మిక్కిలిసూక్ష్మమయి యాకాశమునఁ గ్రమ్మి నేత్రములకు దృశ్యమగు చుండునీటియావిరిని మనము పొగమంచని చెప్పుదుము. ఒక్కపర్వత సమీపములయందు మాత్రమేకాక యితరస్థలములయందుఁగూడగాలి చల్లపడినచోట్ల నెల్లనుఆకాశమునందు మేఘము లేర్పడియెండయెక్కిన కొలఁదిని మరలకఱిగి క్రమక్రమముగా నదృశ్యము లగుచుండును. ఆకాశమునందుమేఘము లెప్పుడేర్పడినను గాలిచల్ల బడుచుండుటచేతనే కలుగు చుండును. మొట్టమొదట చేటలవలె చిన్నచిన్న మేఘశకలము లేర్పడి తరువాత నవియన్నియు నొకటిగాఁజేరి పెద్దమేఘమయియాకా శమున వ్యాపించి యందలిజలము వర్షరూపమునభూమిమీఁద కురియ నారంభించును. భూమిమీఁద కురిసెడువర్ష మంతయు భూమిలోనుండి యు నదులలోనుండియు సముద్రములు మొదలయినవానిలోనుండియు నావిరిరూపమునలేచివాయువులోఁగలిసినజలమువలననేకలుగుచుండును. మేఘములోనిజలము వర్షరూపమున కురియుటయేకాక గాలి మిక్కిలి చల్లపడినప్పుడు గడ్డకట్టి మంచుగడ్డలరూపమునఁ గూడ భూమిమీఁద పడును. ఆమంచుగడ్డను మనము గదులలోనికి తెచ్చియుంచినయెడల వెంటనేకరఁగనారంభించి జలరూపమునుపొందును. దీనినిబట్టిచూడఁగా నీరు మూఁడుభిన్నరూపములను పొందియుండవచ్చునని తేటపడుచున్నది. ఇందు మొదటిరూపముకన్నులకదృశ్యమయి సూక్ష్మభావమునుపొందెడి యావిరి; రెండవరూపము పలుచగానుండి ప్రవహించుస్వభావము గల జలము; మూడవరూపము రాతివలె గట్టిగానుండెడు మంచుగడ్డ. అతి

శీతలదేశమునందలి నదులు సరస్సులు మొదలయినవానిలోని జలము సహితము పయిభాగమునందు గడ్డకట్టు చుండును. శీత మెంతయెక్కువగా నుండునో యాగడ్డ యంతగట్టిగా నుండును. ఒకానొకప్పుడు శీత మత్యధిక మయినయెడల సరస్సులు మొదలయినవాని జల మంతయు గడ్డకట్టును. పయికి చూచునప్పుడు మంచుగడ్డలు రూపములేనివిగా కానబడినను పరీక్షించి చూచినయెడలపయిపటమునందు చూపబడి నట్లు వివిధచిత్రరూపములను గలిగియుండును. మన మొకమంచుగడ్డ ముక్కను దెచ్చి సూక్ష్మ మయినముక్కలుగా విఱుగగొట్టి వానిని నల్లగుడ్డమీదవేసి పరిశీలనతోఁ జూచినపక్షమున, ప్రతిసూక్ష్మశకల మును నక్షత్రాకారముగానుండి యాజెసికిరణములతోఁగానబడును.

వాయువులోఁ జేరెడుజలము మంచురూపమునను వర్షరూపము నను భూమిమీఁదపడుచుండుటయే కాక యొకానొకప్పుడువర్షోపలరూప మున రాళ్ళవలె క్రిందపడుచుండును. ఈవర్షోపలములనేమనవారు వడి గండ్లని చెప్పుదురు.

గర్వము.

(1883 వ సంll జనవరి నెల.)

ఎవ్వరును తాము గొప్పవారమనియు తమయందాధిక్యముకల దనియు తలఁచుకొనఁగూడదు. అట్లుతమలోపల భావించుకొనుటవలన గర్వముకలిగి యనేకము లయిననష్టములఁను జేయును. ఎవ్వరైననుస్వ విషయమే విస్తారముగా మాటాడుకొను చున్నను ఆత్మస్తుతిచేసుకొను చున్నను, తామే గొప్పవార మని లోపల నహంభావమున్నట్టు మఱి యేవిధముగాఁ గన బడిచినను, జనులదృష్టియందట్టివారుపరిహాసపాత్రు లుగా నుందురు. కాఁబట్టి యెల్లవారునునిజముగాతమ కెంత యోగ్యత

కలిగియున్నదో యంతకంటె నెక్కువవారుగా కనఁబడుటకయి ప్రయత్నింప కుండవలెను. అంతేకాక లోకమునందలి మన యల్పత్వమును భావించుకొని యొకవేళ మనయం దేదోయోగ్యతయున్న దనుకొన్నను గర్వపడక యడఁగిమడఁగి యుండవలెను. అట్లు వఁగియుండుటచేతనే లోకములో మంచివారు గొప్పవారగుదురుగాని తమయల్పజ్ఞానమును శక్తిని సంపడను తలఁచుకొని విజృంభీఁగువా రెప్పుడునుగొప్పవారుకారు. మనసుగుణములవిషయమయి యితరు లోకవేళ స్తుతి చేయుచున్నను మన ముబ్బిపోక నమ్రతను గనఁబఱుపవలెను. విధేయతవలనసుగుణము లన్నియువన్నెకెక్కి మిక్కిలి ప్రకాశించును; వినయవిధేయతలు లేక పోవుటవలన సుగుణములు సహితము తమయోగ్యతను బోఁగొట్టుకొని శోభిల్లకుండును. మన కున్నయోగ్యతలే వినయము లేకపోవుటవలన నిట్లు నిష్ప్రయోజనము లగుచుండఁగా, మనసులేనియోగ్యతలున్నట్లు నటించుటవలన మన మధికపరిహాసపాత్రుల మగుదు మనివేఱుగ వివరింపనక్కఱలేదు. జనసామాన్యముకంటె మనయం దేదోయొకచిన్న యాధిక్య మున్నదని దానిని పెద్దచేసి చూపుటవలన గొప్పవారమగుదు మని విజృంభించితిమేని, పంచతంత్రమునందు వర్ణింపఁబడిన నక్కవలె లేనిపోని కష్టములకు హేతుభూతుల మగుదుము.

పూర్వకాలమునం దొకనక్క రాత్రివేళ శవములనిమిత్తమయి స్మశానవాటికలో తిరుగుచు, చేరువనున్న యొకనీలిచేనిలోఁబ్రవేశించి, చీఁకటిలోకన్ను గానక యొకనీలివంటకుండలో పడి, ఆగూనలోనుండి వెలుపలికిరాలేక తెల్లవారినదాఁక నందుండి, ఇంతలో ప్రాణముతప్పించుకొనుటకయి యొకయుపాయ మాలోచించి, పొలము కాపువచ్చునప్పటికి కన్నులుమూసికొని కాళ్ళును చేతులును బిగియఁబట్టిబిట్టబిగిసికొని చచ్చినట్లు పడియుండెను. వాఁడదిచూచినక్క చచ్చినదనుకొనికుండలోనుండి పయికిదీసి దూరముగాఁగొనిపోయి విడిచిపెట్టెను. ఆకాపుదూర

ముగా పోయినతరువాత నక్కకన్నులువిప్పిచూచితన దేహమునందంటు
కొన్న నీలవర్ణమున కాశ్చర్యపడిగర్వముకలదయి,తనకువచ్చినయాయా
ధిక్యమునలనగొప్పలాభముపొందవలెనని నిశ్చయించుకొని, తనకులము
వారివద్దకుపోయి తనరంగునుచూచి, రాత్రిన్ను దేవేంద్రుడుతనలోక
మునకుఁ గొనిపోయి మృగరాజ్యమున కభిషేకముచేసి యీరంగుప్రసా
దించె ననియు, ఈవార్తను సమస్తమృగములతోను చెప్పి రావలసిన
దనియు, చెప్పెను. అప్పు డానక్కలు తమ కులమువారిలో నొక్కనికి
మృగరాజ్యము వచ్చినందుకు సంతోషించి, అడవులవెంబడిని పోయి
యీవార్తను మృగముల కన్నిటికిని జెప్పి, సింహము పులిమొదలయిన
జంతువులు సహితము దానిని కొలుచున్నట్లు చేసెను. అట్లుసింహాదులు
తనసేవకు లగుటవలన నక్కపోతుపట్టరానిగర్వము కలదయితనకులము
వారితోఁగలియుట తనగౌరవమునకు లోప మనియెంచి తన కిట్టిస్థితిని
దెచ్చిన తనబంధువులతోఁగూడ మాటాడమానివేసెను. అప్పుడవమా
నింపఁబడిననక్క లన్నియు నొకచోటచేరియాలోచించుకొనిపులిమొద
లయినవి చేరువ నున్నప్పుడు నక్కరాజున కెదురుగాకూరుచుండికూయ
మొదలుపెట్టెను. ఆకూతవిని స్వభావగుణమును విడువలేక నక్కరాజు
ను వానితో సమానముగా కూయ నారంభించెను. ఆకూతవినిచేరువ
నున్నపులి యిది సామాన్యపునక్కయని తెలిసికొనితమ్మందఱినిమోస
పుచ్చినందుకు మిక్కిలి కోపముగలదయి దానిమీఁదపడి చంపివేసెను.

తమవద్ద లేనియాధిక్యమును కల్పించుకొని గర్వపడువారు లేని
పోనివేషము వేసికొన్నయీనక్కవలెనే కష్టములపా లగుదురు. మనకు
నిజముగా లేనిపాండిత్యమునుగాని, కలిమినికాని, గొప్పతనమునుగాని
కలిగినట్లు నటించెడుపక్షమున జనులు నిజము తెలియఁగానే మనయం
దెంతమాత్రమును గౌరవమును కనబఱుపక పోవుటయెకాక మనలను
చులుకచేసి విద్యాధనాదులు మొదలే లేనివారికంటెను తక్కువగాఁ

జూతురు. మనము చెప్పిన దేసరియైనదనియు, ఇతరులు చెప్పినదిసరియైనది కాదనియు, మనలో సాధారణముగా గలుగుచుండుగర్వమును సాధ్య మయినంతవఱకడఁచివేయుచుండవలెను. మనము చెప్పినది మనకుసరి యైనదని తోఁచినను నిజముగా మన మొకప్పుడు భ్రమపడియుండ వచ్చును; ఇతరులు చెప్పినది మనకు సరిగా తోఁచకపోయిననుకొన్ని సమయములయందు వారు చెప్పినదేక్రమమయియుండవచ్చును. కాబట్టి మనమనస్సునకు సరిగా తోఁచినంత మాత్రముచేత నితరులు చెప్పిన దంతయు పనికిమాలిన దని త్రోసివేయక వారిమాటయందునుగౌరవ ముంచి సావధానముగా విచారించు చుండవలెను. మన మెంతయడఁకు వను గనఁబఱిచిన మనగుణములంతగాప్రకాశించును; మనమెంతగర్వ ముగలవారమయి విఱ్ఱవీఁగుచుందుమోమనగొప్పతన మంతతక్కువగు చుండును. మనశక్తిని మనము పూర్ణముగా తెలిసికోఁ గలుగుటకును చిరకాలానుభవము కావలెను. కాఁబట్టియే లోకానుభవము విస్తార ముగా లేనిపడుచువారియం దేగర్వమువిశేషముగాఁ గానఁబడుచున్నది. లోకానుభవము తగినంత గలిగి కష్టనిష్ఠురములకోర్చిజ్ఞానులయిన పెద్దల యందు మనము సామన్యముగా గర్వరాహిత్యమును వినయవిధేయ తలను జూచు చున్నాము. మనలోపములను మన కితరులు చూపుట కంటె లోకానుభవమువలనను శోధనవలనను మనమే తెలిసికొనిదిద్దు కొను చుండుటవలన మన కెంతశ్రేయస్కరముగా నుండును! అయినను పలువురు తమతప్పులు తమ కన్యులు కనఁబఱుచు వఱకును దెలిసికో లేకున్నారు. లోకులు తమలోపములను జూపినప్పుడుకూడ కొందఱు తెలిసికోలేక యితరు లోర్వలేమిచేత తమ్ము దూషించు చున్నారనియు, భావించుకొందురు. ఒకవేళ నీర్ష్యలచేత కొందఱిగొప్పతనమును మఱుఁగుపఱుచుటకయి కొందఱు కొంతకాలముకృషిచేయఁగలిగినను, నిజమయినయోగ్యత గలవారి నెల్లవాఱను నెల్లకాలమును చులుక

చేయుట యెంతమాత్రమును సంభవింపనేరదు. మనయొద్ద యోగ్యత యున్నప్పుడుగూడ లోకులకు మనయెడల దురభిప్రాయను గలిగి యున్నను మనప్రవర్తనవలననే యాయభిప్రాయమునుతొలగించుట కయి ప్రయత్నము చేయవలెను గాని మాటలవలన నెంతమాత్రమునుగాదు. మనయోగ్యతలను మనమే యితరులతో జెప్పుకొనియాత్మస్తుతిని జేసికొనెడుపక్షమున మును పున్న గౌరవము కూడ క్రమక్రముగా తగ్గుచువచ్చును. కాబట్టి యెల్లవారును ఆత్మస్తుతి చేసికొనుటయు తాము గొప్పవారమని మనస్సులోనైన గర్వపడుటయుమానుకొనవలెను.

బిడ్డల నాజ్ఞలో నుంచుట.

(1888 వ సం॥ ఫిబ్రవరి నెల.)

—:)0(:—

తల్లిదండ్రులు తమబిడ్డలకు మొట్టమొదట నేర్పవలసినది విధేయత. బిడ్డలుతల్లిదండ్రులయాజ్ఞలకుసదాలోబడి, వారిమాటకుమాఱు మాటాడక వారు చెప్పినపని చేయుచువచ్చినం గాని పిల్లలను మంచి మార్గమున నడిపించుటసాధ్యముకాదు. మనము చెప్పినమాటలనులక్ష్యముచేయక మనసువచ్చినట్లు తిరుగునట్లుగా బిడ్డలను విడిచినపక్షమున, వారు మనకులొంగక యెందుకును పనికిరానివారయిపోదురు. అటుతరువాత వారిని మరల మనము మంచిమార్గమునకు దిద్దుట యసాధ్యమయి, ఆవిషయమయి మనము చేయుప్రయత్నము లన్నియు నిష్ఫలములగును. కాబట్టి యెల్లవారును మొట్టమొదట చేయవలసినపని తమబాలురను బాలికలను సన్మార్గవిషయములయందును తమకు లోబడి నడుచుకొనునట్లు చేయుట. బిడ్డలకు తల్లిదండ్రులమాట వినని దుర్గుణము పట్టుపడినపక్షమున, అది వారిని పెంచెడుజననీజనకుల లోపమే కాని యాశిశువులలోప మెంతమాత్రము నయియుండదు. ఒక

నాఁ డొకధనికురాలయిన స్త్రీ తనబిడ్డలను వెంటఁబెట్టుకొని పొరుగు వీధిని కాపుర మున్నతన బాల్యమిత్రురాలిని జూడఁబోయెను. అమిత్రు రాలిబిడ్డ లందఱును బల్లలమీఁదఁ గాని, గూళ్ళలోఁ గాని, ఇతరస్థల ములయందుఁగాని, ఉన్నవస్తువులను వేనిని ముట్టుకోక తల్లి రవికకుట్టు కొనుచుండఁగా సమీపమునం దాడుకొనుచుండిరి. అప్పుడామె తనచెలి కత్తియ తన్నుఁ జూడవచ్చుట చూచి యెదురుగాఁబోయి, ఆమెనుబిడ్డ లను తీసికొనివచ్చి, ఆమెతోఁగలిసి మాటాడుచు తమబిడ్డల నామెబిడ్డ లతోఁగలిసి యాడుకొండని యాజ్ఞ యిచ్చెను. చూడవచ్చినమి త్రురాలి బిడ్డలలో నొకఁడు బల్లమీఁద నున్నయద్దమును తీసి, రెండవయామె యొక్కబిడ్డలలో నొకనిచేతికిచ్చెను. అదిచూచితల్లికొడుకునుబిలిచి, అద్దమును బల్లమీఁద నెప్పటిప్రకారముగా పెట్టిరమ్మని చెప్పెను. అ చిన్నవాఁడు వెంటనేపోయి తల్లిచెప్పినట్లుచేసెను. అంతట మొదటఅద్ద మును దీసిన రెండవచిన్నవాఁడు పోయి యాయద్దమును మరలపుచ్చు కొనెను. అప్పుడాతనితల్లి యాయద్దమును మును పున్నచోట పెట్టు మని యాజ్ఞాపించెను. అమాట చిన్నవాఁడు లక్ష్యపెట్టక యద్దమునుతీసి చేతిలోనే పెట్టుకొనెను. అప్పుడు తల్లి యద్దమును బల్లమీఁద పెట్టక పోయినయెడల కొట్టెద ననికేకవేసెను. అప్పుడును ఆచిన్నవాఁ డద్ద మును బల్లమీఁద పెట్టలేదు. అందుమీఁద తల్లి తనమిత్రురాలితో నీబిడ్డలవలె నాబిడ్డలు చెప్పినమాట వినువారుకారని చెప్పెను. అట్లు బిడ్డఁడు తల్లిమాట వినకపోవుట తల్లిలోపముచేతనేగాని బిడ్డలోపము చేతఁ గాదు. ధనికురాలయినతల్లి మొదటినుండియు తనబిడ్డ కేదైనపని చెప్పినప్పుడు, ఆబిడ్డ యాపనిని నిశ్చయముగా చేయవలయు ననెడి యుద్దేశముతో చెప్పుచువచ్చుటలేదు; చెప్పినతరువాత తానుచెప్పినపనిని బిడ్డ చేసినదో లేదో విచారించుట కాని, చేయకపోయినయెడల శిక్షిం చుటకాని, అంతకుమునుపేలేదు, అందుచేత నామెబిడ్డలకు తల్లిమాట

లయం దంతగౌరవము లేక, అప్పుడప్పుడు కొట్టుచువచ్చినను తఱు చుగా తల్లిమాటలను వారు లక్ష్యముచేయకుండిరి. రెండవయామెయో అక్కఅకుమాలిన పనుల నెప్పుడును తనబిడ్డలకు చెప్పదు; చెప్పినపనిని వారిచేత చేయించుచు, చేయకపోయినయెడల వారిని తప్పక శిక్షించుచు ఉండును. అందుచేత నామెబిడ్డలు తల్లిమాటయందుగౌరవము కలవారయి, దెబ్బ లక్కఅలేక యామె చెప్పినపనిని వెంటనేచేయుట కలవాటుపడియుండిరి.

ఈవిధముగానే యెల్లవారును తమబిడ్డలు విధేయతగలిగిబాగు పడవలెనని కోరెడుపక్షమున, తమబిడ్డల నేదియైనను జేయుఁడనికాని చేయకుఁడనికాని విధించునప్పుడు ముందుగానే చక్కఁగానాలోచించు కొని నిరర్థకము లయినయాజ్ఞల నెప్పుడు నియ్యక యాపనిని వారిచేత చేయింప నిశ్చయించుకొనియే యాజ్ఞాపింపవలెను. ఆజ్ఞాపించిన తరు వాత, అవశ్యకమయినప్పుడు శిక్షించియైనను ఆపనిని వారిచేత తప్పక చేయించవలెను. కాని వారాపనినిచేయక నిరాకరించినప్పుడువారిపంత మెప్పుడును గెలువనియ్యఁగూడదు. ఇట్టివిషయములోనొక్కసారిమన ముపేక్ష చేసినపక్షమున, పిల్లలుతరువాతకూడమనమాటవినక మంకు పట్టు పట్టుచుందురు. ఈవిషయముగూర్చి యొకపుస్తకమునందుఁ జెప్పఁబడిన నిజమయినకథ నిందు వ్రాయుచున్నాము:—

ఒకనాఁ డొకగృహస్థుఁడు తనభార్యతోను బిడ్డలతోను గూరు చుండియుండి కొందఱు మిత్రులుదాఁగా వారితో సంభాషించుచు, అయిదేండ్లప్రాయముగల తనకొమారునియొక్క తెలివినివారికి చూప వలెనని కుమారునిచేరఁబిలిచి బాలబోధ చేతఁపట్టుకొనిచూపి "అబ్బా యీ! ఈయక్షరముపే రేమి?" అనియడిగెను. ఆచిన్నవాఁడప్పు డేహేతువుచేతనో చిరాకుగానున్నందున, అక్షరములన్నియు తెలిసియు తన కాయక్షరము తెలియదనెను. అప్పుడు తండ్రి కుమారునికోపదృష్టి

తోఁ జూచి చెప్పుమని యాజ్ఞాపించెను. ఆచిన్నవాఁడు చెప్పనని నిరాకరించెను. అందుమీఁద తండ్రి యీబాలుని లోపలికిఁ దీసికొనిపోయి శిక్షించి, మరలఁ దీసికొనివచ్చి యిప్పుడాయక్షరమేదో చెప్పుమని యడిగెను. అప్పుడును వాఁడు చెప్పకపోయెను. తరువాత తండ్రి కొమారుని రెండవసారి లోపలికిఁ దీసికొనిపోయి మరల దండించితీసికొనివచ్చి యీయక్షర మేదో చెప్పుమని యడిగినను చెప్పకపోయెను. ఇటువంటి సమయమునం దేలయడిగితిననితండ్రికి లోపలదుఃఖముకలిగినను,అప్పుడు విడిచిపెట్టినయెడల పిల్లవాఁడు చెప్పినమాట వినక చెడిపోవు ననియెఱిగి యీచిన్నవానిని మరల లోపలికిఁ దీసికొనిపోయి బెత్తముతోదిట్టముగాఁగొట్టితీసికొనివచ్చియీయక్షరమేమో చెప్పుమనియడిగెను. అప్పుడు సహితము వాఁడు లోఁబడక వెక్కివెక్కియేడ్చుచు దేహము వడఁక నిలుచుండెను గాని యీయక్షరమిదియని చెప్పకపోయెను. దగ్గనేయున్నతల్లికెంత విచారము కలిగినను బాలకునియొక్కక్షేమమును గోరి యీమెయూరకుండెను. తండ్రికాబిడ్డని గొట్టినదెబ్బలన్నియు తన దేహమువీఁద తగిలినట్లన్నను, పిల్లవానిపంతము గెలువనియ్యఁగూడదని యెఱిగి యేలాగనైన వానిచేత నాయక్షరమును చెప్పింపనిశ్చయించుకొని మరల లోపలికిఁ దీసికొనిపోయి శిక్షించుటకయి వానిచేయి పట్టుకొనెను. అప్పు డాపిల్లవాఁడు తండ్రియొక్కనిశ్చయమును జూచి యిఁక నెదిరించినకార్యము లేదనుకొని,అయక్షరము "అ" అనిచెప్పెను. తండ్రికప్పు డపరిమితసంతోషమువచ్చి బాలబోధ చేతఁబట్టుకొని దాని తరువాతి దేమరక్షమనియడిగెను. "ఆ" అని పిల్లవాఁడుచెప్పెను. అట్టి తరువాతియక్షరమో యని యడుగగా, "ఇ" అని పిల్లవాఁడుచెప్పెను. ఈప్రకారముగా మఱికొన్నియక్షరములు కూడఁ జెప్పించి తండ్రి పిల్లవాని నాడుకోవదలిపెట్టెను. దీనినిబట్టి తల్లిదండ్రుల నెదిరించినప్పుడు తాము గెలువలేమని తెలిసికొనియాచిన్నవాఁడుమాత్రమేకాకతక్కిన

పిల్ల లందఱును గూడ జననీజనకులయాజ్ఞ లతిక్రమింపక నాఁడు మొదలుకొని పరమవిధేయులై నడువ మొదలుపెట్టిరి.

ఆపసిపిల్లవాని విషయమయి తండ్రి జరిగించినచర్య కొందఱికి క్రూరముగా తోఁచవచ్చును. కాని యది యెంతమాత్రమును క్రూర మయినదికాదు. తండ్రి యప్పు డాచిన్నవానిని మనసువచ్చినట్లువిడిచి పెట్టి యుండినయెడల, వాఁడు ముందన్ని విషయములయందును పెద్ద వారిమాట వినక చెడిపోయియుండును. కాఁబట్టివాని బాగునుగోరిచేసిన యీదండన మాచిన్నవానికనుగ్రహమేకాని నిగ్రహముగాదు. అయి నను తల్లిదండ్రులు తాముబిడ్డలతోనిట్టువంటివివాదములనుసాధ్యమయి నంతవఱకు తప్పించుకొనుచు రావలెను.

బిడ్డలకు నిజమైనవిధేయతను నేర్పఁదలఁచుకొన్నపక్షమున, బుద్ధి పూర్వకముగా చేయనితప్పిదములనిమిత్తము వారినెప్పుడును శిక్షింప కుండవలెను. కొందఱుతల్లులు మొదలయినవారు బల్లలు మొదలయిన వానిమీఁద నెక్కవలదని పిల్లలకాజ్ఞాపించి వారెక్కినప్పుడు శిక్షింపక యూరకుండి, వారెక్కినప్పుడు దైవికముగా నొకయద్దముకాని మఱి యొకవస్తువుగాని పగిలినప్పుడు మాత్రము శిక్షింతురు. అట్లు దండిం చుట మిక్కిలి యవివేకకార్యము. దానిమీఁదనున్నవస్తు వేదియైనను పడకపోయినను, అవస్తువువిలువగలదియైనను కాకపోయినను తనయాజ్ఞ మీఱి బల్లమీఁద నెక్కినందునకై వారితో తప్పిదమును జెప్పిశిక్షింప వలెను. అట్లుచేయకయేవయిన వస్తువుపడి నష్టముకలిగినప్పుడుమాత్ర మే శిక్షించుచు వచ్చినపక్షమున, ఆపని బుద్ధిపూర్వకమయినది కాదు గనుక వానినిజమైనతప్పిదమునకును ప్రమాదమునకును భేదము తెలిసి కోలేక పాడగుదురు. ఇట్టువంటిసమయములో వారి కాడుకో నిచ్చిన వస్తువులనుదప్ప మరియేవస్తువులను ముట్టుకోకుండ నుత్తరువుచేసినా రాజ్ఞనుమీఱి యేవస్తువునైననుముట్టుకొన్నప్పుడెల్లనుదానివల్ల కలుపు

కలిగినను కలుగకపోయినను గూడ శిక్షించుచు వచ్చిన-చోవారికి విధే యత పట్టుపడి యింటనున్న వస్తువుల కేవిధమయిన చెఱుపునుకలుగక పెట్టినవస్తువులు పెట్టినచోటనే యుండును. పిల్లలను శిక్షింపవలసినదని చెప్పినప్పుడు శిక్షయెప్పుడును దెబ్బలవలననేకాదు. వారికిపెట్టెడుమంచి పదార్థముల నాదినము పెట్టక పోవుటచేతను వేఱువిధముగాను కూడ శిక్షింపవచ్చును. బల్లలు మొదలయిన వెక్కుట, ఇంటనున్నవస్తువులు తీయుట, తప్పిద మని బాలురకు బోధించినప్పు డాపనులనిమిత్తమయి వారిని శిక్షించుట యన్యాయము. అట్టిసమయములయం దాతప్పిద మంతయు తల్లి దేకానిబిడ్డలదికాదు. సమయము వచ్చినప్పుడు బిడ్డలను శిక్షించుట తల్లిదండ్రులకు ధర్మమేయైనను వారు బిడ్డలయెడల సదా కోపదృష్టి గలవారుగాను క్రూరముగాను ఉండక యితరసమయముల యందెల్ల వారియందు ప్రేమయు, దయయుగలవారయియుండవలెను; వారియెడల ప్రేమనుజూపెడుమాటలనుజెప్పుచు వారుమంచిపనినిజేసి నప్పుడెల్లను తాము సంతోషించినట్లు కనబఱుచుచు వారికి ప్రోత్సా హము కలిగించు చుండవలెను. పిల్లలచేత మన మొకపనిని జేయింప దలచుకొన్నప్పుడు ముందుగా మంచిమాటలతో చెప్పి యొప్పించుట యావశ్యకమే యయినను వారికిబోధించి న్యాయమునుదెలిపి యొప్పిం చియే పనులు చేయింప జూచుటమాత్రము పనికిరాదు. వారు మంచి మాటలతో వినినియెడల బెదరించియు శిక్షించియు చెప్పినపనిని వారి చేత చేయింపవలెను.

కొండెములు చెప్పుట.

(1889 వ సం॥ మార్చి నెల.)

మనదేశములోని స్త్రీలలో సాధారణముగా కొండెములు చెప్పుట యొక గొప్పతప్పిదముగా నున్నది. ఈదురాచారము చదువు

కొన్నవారిలోకంటె మూఢస్త్రీలలో విస్తారముగాఁ గానఁబడుచున్నది. కాఁబట్టి యీలోపమునకు ముఖ్యకారణము విద్యాభావమేయని చెప్ప వచ్చును. చదువుకోనిమూఢస్త్రీలు పదుగు గొక్కచోట కూడినప్పుడు ప్రసంగించుటకు వారికి మంచివిషయము లేవియు తెలియనందున సామాన్యముగా వారిసంభాషణము కూరగాయవిశేషములలోనుండి పరదోషకథలలోనికి దిగు చుండును. పదులమీఁద సోమరిసభలలో స్త్రీలు చెప్పుకొనెడుదోషములలో కొన్ని నిజ మయినవే యయినను వానిలో ననేకము లసత్యమయినవయికూడ నుండును. సోమరులకిటు వంటిమాటలు చెప్పుటతప్ప వేఱుపనియుండదుగనుక ప్రొద్దుపోవుటకొఱ కును తాముపోయినచోటనెల్ల నేదోక్రొత్తవిశేషము చెప్పుటకొఱకును లేనిపోని వేనోపుకిక్కటిపురాణములనుకల్పించితఱుచుగా నితరులమీఁద నపవాదములు మోపుచుందురు. పనిపాటులులేని స్త్రీలుకొందఱి దేపని గా భోజనములయినతరువాతనింటింటికినిబోయిపోయినవారికడనెల్లను పరులమీఁదిదోషములనో యొండొరులకు కలహాములను పుట్టించెడు మాటలనో చెప్పి వచ్చుచుందురు. మఱికొందఱు వీరు చెప్పినమాట లను వారికడను వారు చెప్పినమాటలనువీరికడను జెప్పి యొండొరులకుకల హాములనుపట్టించివారు తగవులాడియొండొరులను తిట్టుకొనుచుండఁగా చూచి తాము వేడుకచూచు చుందురు. తెలివిగలవా రిటువంటిదుష్ట స్త్రీలను తమయిండ్లకు రానీక వారు చెప్పెడుమాటలను వినక వారిని కాలసర్పములను జూచినట్లుగాఁ జూచుచుండవలెను. విన్నమాటకన్న చెప్పెడుమాట చేటన్నలోకోక్తి యెల్ల వారికి ననుభవసిద్ధమయిన దే కదా? ఈసత్యము నెఱిఁగినవారు పనిలేక యింటింట తిరుగువారితోను మిక్కిలి వదరుఁబోతులుగా నుండువారితోను మిక్కిలిమిత్రముగాసంభా షించుచు బహుజాగ్రత్తగా నుండవలెను. అట్లుండనిపక్షమున వీరి మాటలమూలమున ప్రాణములవంటిబంధువు లయినను పగవా రగుట

సంభవించును. ఒకవేళ నితరులయెడల నిజమయినలోపము లేయున్నను వానినెల్లవారిముందఱను జెప్పక మనసులో నుంచుకొనుట మంచిది. ఊరకకన్న వారికడనెల్లనువారితప్పిదములను వెల్లడిచేయుచుండుటవలన వారిని నిష్కారణముగా మనకు వైరులనుగా చేసికొనుటతప్ప వేఱు ప్రయోజనముకలుగదు. అటువంటివిషయములలో మనము చేయవల సినపని యంతయు వారియయోగ్యప్రవర్తనమును గుఱించి వ్యసన పడుచు సాధ్య మయినయెడల నయమున భయమున బుద్ధిచెప్పి వారిని మంచిమార్గమునకు త్రిప్పుటకయి ప్రయత్నించుటగా నుండవలసినది. వారితరులు చెప్పెడుబుద్ధిని వినక తమదుష్టత్వమును విడువకున్నయెడల సమయముతటస్థించినప్పుడు తగినవారిచేత వారిని దండింపించుటకయి ప్రయత్నింపవలయునే కానియప్పుడుమాత్రమునిజమును మఱుగుపఱిచి దుష్టుని కుపకారముచేయుటకయి పూనుగూడదు. ఒకనితప్పిదముల నతనిపరోక్షమునం దితరులతోఁజెప్పుటకంటె ప్రత్యక్షముగాతప్పిదము చేసినవానియెదుట చెప్పుటయే యుత్తమపక్షము. అట్లునిర్భయముగా ముఖముముందర చెప్పుటకు ధైర్యము చాలకపోయినపక్షమున చాటున నెవ్వరితోను జెప్పక యూరకుండుట క్షేమకరము. అనేకకుటుంబముల లో కలహములును మనస్తాపములును కలుగుటకు కారణముకొండెపు మాటలే గనుక వివేకము గలవారంచఱనుకొండెపుమాటలను కాల కూటవిషమునువలె విడుచుచు సత్ప్రవర్తనముగలిగి మెలంగుచుండ వలయును.

పాతివ్రత్యము.

(1889 వ సం॥ ఏప్రిల్ నెల.)

లోకములో జనులు వృద్ధియగునిమిత్తమును, స్త్రీ పురుషు లొకరికొకరు సహకారులుగానుండునిమిత్తమును, వారికంగలిగినసంతా

నమునకు విద్యాబుద్ధులును సంరక్షణమును చక్కఁగాకలుగునిమి త్త
మునువివాహసంబంధమేర్పడినది. ఈవివాహసంబంధమువలన నెక్క
డనో పుట్టిపెరిగిన స్త్రీయును మఱియొకయింట జన్మించినపురుషుఁ
డును ఆ త్తబంధువులగుటయేకాక యిరువురునుపక దేహమనిచెప్పఁదగి
నంత యన్యోన్యసంబంధు లగు చున్నారు. ఈవివాహసంబంధమువలన
భార్యయెడల భ ర్తప్రవ ర్తింపవలసినవియు భ ర్తయెడలభార్యప్రవ ర్తింప
వలసినవియు అయినధర్మము లనేకము లేర్పఱుచున్నవి. అట్టిధర్మము
లనేకము లున్నను వారు యావజ్జీవమును పరస్పరప్రేమముకలవారయి
యేకదేహమువలెనొండొరులకు తోడు పడు చుండుటయు, పర స్త్రీ
సాంగత్యమువలనఁగాని పరపురుషసాంగత్యమువలనఁగాని యొండొరు
లకు ద్రోహము తలఁపకుంటయు హానిలోనెల్ల ముఖ్యధర్మములని చెప్ప
వచ్చును. పురుషునియెడల భార్యప్రవ ర్తింపవలసిన విధమునుపాతివ్రత్య
మని మనపెద్దలు చెప్పియున్నారు. భార్యాభ ర్త లొండొరులవిషయ
మున నడుచుకో వలసినధర్మములన్నియు ఇరువురకును సమానములే
యయినను, భ ర్తయాజ్ఞకులోఁబడి విధేయతగలిగి ప్రవ ర్తించుట స్త్రీ
కొక్కటి విశేష మయి యున్నది. భార్య భ ర్తయొక్కయభీష్ట ప్రకా
రముగా ప్రవ ర్తించుచుండెడుపక్షమున భ ర్తకామెమీఁదననురాగము
హెచ్చుగుటయేకాక తఱుచుగా నతఁడును భార్యయొక్కయభీష్టప్రకా
రమే నడుచుచుండు ననుటకుసందేహముండదు. కుటుంబమున కంతకును
పురుషుఁడే యజమానుఁడుగానుండినను, సాధారణముగా తనకు ప్రియ
ముగా నడిచెడుభార్యయొక్కమాటచొప్పుననే పురుషుఁడు ప్రవ ర్తించు
చుండునుగాన సామాన్యముగా స్త్రీయే కుటుంబయజమానురాల్ని
చెప్పవచ్చును. అందుచేత భార్య యెప్పుడును సమ స్తవిధములచేతను
భ ర్తమనస్సును సంతోష పెట్టుటకయి చూచు చుండవలెను. అతఁడు
బయలపనిచేసి యలసి యింటికివచ్చినప్పు డతనిమనస్సును కలహాకథల

తోను గృహచ్ఛిద్రములతోను నొప్పింపక యిల్లుశుచిగానుంచికాను
శుచిగా నుండి నవ్వుమొగముతోను ప్రియవచనముతోను పురుషుని
కుల్లాసము కలుగఁజేయవలెను. అటుపిమ్మటనాతని కిష్టముగా పాకము
చేసి భోజనముపెట్టి తృప్తిచేయవలెను. ఒకవేళ భర్తకోపియైనిష్కా
రణముగా కానిమాట లాడినను తానెదురొడ్డి కలహింపక యూరుగాలి
వచ్చినప్పుడొదిగియుండినిరపాయముగానుండెడుచిన్న మొక్కలవలెనే
తనక్షేమము నిమిత్తమయి కోపశాంతి యగువఱకును మాఱుమాటా
డక యెదిగియుండి యాతనికోపాగ్నిని తనశాంతిజలముచే చల్లార్చు
చుండ వలయును. ఇట్లుచేయక కోపసమయమునందు భర్త నెదిరించి
యుత్తరమిచ్చుచు కలహించుచువచ్చెడుపక్షమునభర్తమఱింతక్రూరుఁ
డయి తిట్టుచు కొట్టుచు నెక్కువయనాదరము చేయుచుండును. భర్త
చేసిన యనాదరమునుగాని పలికినకానిమాటలనుగాని పరులతోనెప్పు
డును చెప్పఁగూడదు. ఈవిధముగాఁ జేయుచువచ్చినచో భర్తయెంత
దుష్టుఁడయినను క్రమక్రమముగా మంచివాఁడయి భార్యయందు నిజ
మయినయనురాగము కలవాఁడగును. భాగ్యవంతులు కట్టుకొనెడు
వస్త్రములను పెట్టుకొనెడుభూషణములనుజూచి తమకట్టివి తెచ్చిపెట్టు
మని భార్య పెనిమిటి నెప్పుడును తొందర పెట్టరాదు. తనకు కలదానితో
నే తృప్తినొందియుండి యెల్లప్పుడును తనస్థితికనుగుణమయినవేష
ముతోనే ప్రవర్తింపవలయును. పెనిమిటి యయోగ్యప్రవర్తనము కల
వాఁడయియున్నపక్షమున నతని నిందింపక, ఆతని నాజ్ఞాపించినట్లు
చెప్పక, మంచిసమయముచూచి ప్రియవచనములతో హితోపదేశము
చేసి ప్రేమానుబంధముచేతనే యాతనిని మంచిమార్గమునకు త్రిప్పుట
కయి పరియత్నించు చుండవలెను. అయోగ్యురాలయినస్త్రీ భర్తచేత
లేనిపోనివస్తువులను కొనిపించి ధనము దుర్వినియోగము చేయింపక
మిగిలినధనమునులోకోపకారముగా సత్కార్యములయం దుపయోగించు

నట్లుప్రోత్సాహ పఱుపవలయును. భార్యసమ స్తవిషయములయందును భర్తకులోఁబడి యాజ్ఞానువర్తినియయి మెలఁగవలసినదేయయి నను, హత్యచేయవలసినదనికాని, అసత్యము పలుకవలసినదనికాని, దొంగతనము చేయవలసినదనికాని, నీతిమాలినపనులను భర్తవిధించి నను భార్య యెప్పుడును చేయఁగూడదు. ఇటువంటి దుష్టకార్యములు భగవంతునికి సమ్మతము లయినవికానందున నరకహేతువులగును. స్త్రీకి పెనిమిటియే యీలోకములో ప్రభువయినను, అందఱికి ప్రభువయి మనకు శాశ్వత మయినసుఖదుఃఖములనుగలుగఁజేసెడియీశ్వరుఁడును పరిపాలకుఁడు మఱియొకఁడున్నాఁడు. కాఁబట్టిస్త్రీలెల్లప్పుడును భగవంతునియెడల భక్తిగలవారయి త్రికరణశుద్ధిగా నారాధించుచు, ఈశ్వరునకు ప్రీతికరములుకావనిపాపకార్యములను భర్తలువిధించిననుచేయకవారందువిషయమయి శిక్షించినను లోఁబడుచు, సాధ్యమయినంతవఱకు భర్తలనుగూడ నీశ్వరభక్తియు పాపభీతియు గలవారినిగాఁ జేయుటకయి పాటుపడు చుండవలయును.

సహనమును ధైర్యమును.

(1889 వ సం॥ మెయి నెల.)


లోకములో ననేకులు కష్టములు రానంతవఱకు మహాధైర్య శాలులవలె నటించినను కొంచె మాపదరాఁగానే ధైర్యమును విడిచి పిల్లలవలె నేడ్వఁజొత్తురు. ఈయధైర్యము పురుషులలోను విస్తారముగానే యున్నను స్త్రీలలో మఱింత యెక్కువగా కానఁబడుచున్నది. ఆపదవచ్చినప్పుడు వావిడిచి యేడిచి చేసెడికార్య మేదియులేదు. అట్టి మువలనశోక వచ్చినయాపద యెంతమాత్రమును తగ్గకపోవుటయేకాక

శోకించెడి వారి మనస్సులకును కొన్నిసమయములయం దితరుల మన
స్సులకును మిక్కిమీఱిన యాయాసము కలుగును ఇంట నెవ్వరికయిన
రోగమువచ్చినప్పుడు ధైర్యముకలిగి రోగనివారణమునకయితగినప్రయ
త్నములు చేయుటకుమాఱుగాకోగము హెచ్చుగా నున్నప్పుడింటనున్న
స్త్రీలందఱును వ్రేళ్ళు మొగములు వేసికొని రోగియొక్కమంచముచుట్టు
ను జేరి రోదనముల కారంభింతురు. అందువలన రోగికిరోగముకుదురు
నేమో యని మనస్సులో నున్నయూహ తగ్గిపోయి యధైర్యముపుట్టి
రోగనుసాధ్యమగును. రోగికధైర్యముకలిగినతరువాత సాధారణముగా
రోగముకుదురుట కష్టము; వైద్యుడెంతగట్టివాడయినను రోగికి
నమ్మకము చెడినప్పు డౌషధము తిన్నగాపనిచేయదు. రోగితనరోగము
కుదురునన్నదృఢవిశ్వాసము కలవాడయియున్నపక్షమున, ఆతనిధైర్య
ము రోగమును పదిపాళ్ళు నిమ్మళింపజేయును. కాబట్టి రోగులదగ్గఱి
నుండువా రాకారవికారములచేతను మాటలచేతను శోకమున కెంత
మాత్రము నెడమియ్యక సహనము గలవారయి నవ్వుమొగములతో
నుండి రోగికి ధైర్యముచెప్పి యుత్సాహము కలిగించు చుండవలెను.
లోకములోకొందఱితరులకురోగాదికమువచ్చినప్పుడు ధైర్యముకలిగియే
యున్నను తమకేమైననుకొంచెము రోగమోచిన్నకష్టమోరాగానే ధై
ర్యమంతయువిడిచి గోరంతలుకొండంతలుచేసిచుట్టుపట్లనున్నవారికేమి
యు పనితోచకుండునట్లుతొందరపడుచు తాము త్వరక్షణమునసే యీలో
కమును విడిచిపోవుచున్నట్లుగాదుఃఖింతురు. నిజముగావారికవసాన
కాలము సమీపించినదే యనుకొన్నను, అప్పుడేడిచి సాధించెడికార్య
మేమున్నది? తమకెంతకష్టమువచ్చిననుసహించుకొనియుండియితరులకు
కొంచెము కాలిలో ముల్లుగ్రుచ్చుకొన్న దనఁగానే యధైర్యపడి విలపిం
చెడి విపరీతస్వభావము మఱికొందఱియం దుండును. ఈరెండువిధము
లయినపనులును మంచివికావు. ఆపత్సమయములయందు సహనమును

ధైర్యమును గలిగియుండవలెను. అట్టిసమయములయందు మనస్సు చెడక దృఢముగా నున్నపక్షమున విపన్నివారణమునకుమార్గము కలిగినను కలుగును. ఆపదవచ్చినప్పుడే యుండనిపక్షమున, సహనమును ధైర్యమును మఱియెప్పుడు కావలసియుండును? స్వతంత్రురాండ్రుకాక పోవుట మొదలయిన కారణములవలన స్త్రీలకీలోకములోకష్టములధికముగా నుండునుగాన సహనము మొదలయినవి వారియం దధికముగా నుండవలెను. అట్టిసహనమువలననే కష్టములయొక్క బాధసగముతగ్గిపోవును. సహనము విడిచి దుఃఖించుచు పలుమా ఱాపదలనే తలంచుకొనుచు పరులతో చెప్పుచునుండెడుపక్షమున దానిబాధ రెట్టింపగును. కొందఱుస్త్రీలు తమ్ము భర్తలుబాధించిరనియు, అత్తలు కోడలికము పెట్టిరనియు, తఱుచుగా పరులముందఱ ఘోషించు చుందురు. అట్టి ఘోషవలన తమకు కలిగెడులాభ మేదియు లేదుగాని యింటిగుట్టువీధి కెక్కుటవలన ననేకము లయిననష్టములుమాత్ర ముండును. కాఁబట్టి తెలివికలవాఁడు తమకష్టములను గృహచ్ఛిద్రమును పరులవద్దకుపోయి మొఱపెట్టుకొనుచుండక తమలోనే యడఁచివేసి మిక్కిలిగోప్యముగా నుంచుటయెంతయు శ్రేయస్కరము. నలుగురిలోరవ్వయగుటతప్పపొరుగింటిచిదిములను పరులువిని యేమిచేయఁగలరు? కొందఱికందఱికన్న విశేషకష్టము లేవియు లేకపోయినను తామేమో లోకములోలేనికష్టముల ననుభవింపు చున్నామని కన్నవారికడ నెల్లనుమొఱపెట్టుచుతమ తెలివితక్కువను చాటుచుందురు. ఈయవివేకమునువదలియెల్లవారును ఓర్పును కనఁబఱుతురుగాక!

సూక్ష్మవస్తుదర్శకయంత్రము.

(1888 వ సం॥ అక్టోబరు నెల)



ఈకాలమునందు బుద్ధిమంతులయిన శాస్త్రజ్ఞులు కని పెట్టిన యంత్రములలోసూక్ష్మవస్తుదర్శకయంత్రమువిక్కిలియద్భుతమయినది. ఇది విక్కిలి యుపయుక్తమయినదని వేఱుగ చెప్పనక్కఱలేకయేయెల్లవారును తెలిసికోవచ్చును. ఈయంత్రసాహాయ్యమునమనముకంటితో చూడలేని సృష్టిలోని పదార్థములయొక్క రహస్యములను తెలిసికోగలము. ఇదియద్దపుబిళ్ళతో చేయబడినది. ఆయద్దపుబిళ్ళకు చిన్నవస్తువులను పెద్దవిగా కనఁబఱిచెడుశక్తి యున్నందున, వాని సాహాయ్యమునఁ జూచునప్పుడు కేవలదృష్టికిగోచరములుకానిసూక్ష్మవస్తువులనేకములు తేటగా కానఁబడును. ఈయంత్రముతో చూచెడుపద్ధతినసూదియొకసన్నగునపమువలెను, తలవెండ్రుక వెడుఱుబొంగువలెను, ఇసుకరేణువు పోకకాయవలెను, పెద్దవిగా కానఁబడును. ఇందు పయినున్న పటమునందు చూపఁబడినది సూక్ష్మవస్తుదర్శక యంత్రముతోచూడఁబడిన యొకజలబిందువుయొక్క స్వరూపము నీటిచుక్కపయికినిర్మలముగా కానఁబడినను దానియం దనేకసూక్ష్మాతి సూక్ష్మములయినవిచిత్ర

జంతువులుండును. ఒక్కనీటిబొట్టులో లెక్కలేని సూక్ష్మజంతువులను వివిధాకారములుగా సృజించి వానినిస్వేచ్ఛగాతిరుగుచు సంతోషించు నట్లుచేసిన యీశ్వరుని మహిమ లత్యద్భుతములయినవిగదా! మనమా భూతదర్పణముతో నిదానించి చూచుచున్నవెడల, ఆనీటిబొట్టులోని యపరిమితములయిన జంతువులలో కొన్నిమహావేగముగానిటునటుపరు గెత్తుచుండుట మొదలయిన వానిచేష్టలను, కొన్ని నిడుపుగాను కొన్ని గుండ్రముగాను వివిధాకారములుగానున్న వానిరూపములను, చిత్రము లైన వాని యవయవములను చూచి యానందింపవచ్చును.

ఈయంత్రములు సామాన్యముగా గుండ్రనియద్దపుబిళ్ళలతోఁ జేయఁబడియి త్తడిగొట్టములయందమర్పఁబడియుండును. కొన్నిటికొక్క బిళ్ళమాత్రమేయుండుటయు, మఱికొన్నిటికి పెక్కుబిళ్ళ లుండుటయుఁ గలదు. అద్దపుబిళ్ళకుబదులుగానీటితోకూడ ఈయంత్రములు నిర్మింపఁ బడినవిగాని, అవి మొదటివానియంత చక్కఁగా నుపయోగపడలేదు. అద్దపుబిళ్ళను లోపలబోలుగాచేసి యాలోపల నొకద్రావకమునువేసి దూరవస్తు యంత్రములను నిర్మించిచూచిరికాని వానివలనఁగూడరూప ము లంతస్ఫుటముగా కనఁబడలేదు.


పాములు.

(1889 వ సం॥ మెయి నెల)

—:0:—


లోకములో సర్వజాతులలో వందలకొలఁది భేదము లున్నవి. వానిలో నధికసంఖ్యావిషముకలవి కాకపోయినను సలువదిజాతులకంటె నెక్కువగానే విషముగల పాములున్నవి. మనదేశములోనున్న పాము లన్నిటిలోను క్రౌంచుపాముయొక్క విషము మిక్కిలియుపాయకరమయి నది. అది కటీచిన యైదునిమిషములలోపల చచ్చినవాఁడు సహితము

పలువురున్నారు. కొంద ఱివవదినాలుగుగంటలలోపల చత్తురు. కాట్లు లోతుగా దిగినను విషముతగినంత పడకపోయినపట్టమున, ఒక వేళ దేహము తెలియకమూర్ఛపోయిననుబ్రతుకుదురు. ఈవిషమునకువిఱుగు డయిన మందేదియు నిదివరకు గొరకలేదు. మంత్రములచేత పాము కాటు కుదిర్చెదమనికొందఱు చెప్పుదురుగాని మంత్రములచేత బ్రతికెదు వారు మంత్రము వేయకపోయిననను బ్రతుకుదురు. ఈక్రిందిరీతిక్రాచు పాములను పాములవాండ్రు బుట్టలలోపెట్టి తెచ్చి యాడించుచుండఁగా




మీరుచూచియుందురు. ఈజాతిపాములకు పడగయుండును. ఈపడగ మీఁదమనవారుకృష్ణపాదములని చెప్పెడుగీతలుండును. పాములవాండ్రు క్రాచుపాములను పట్టుకొని గరళముపిండివేసికానికోఁలుఁదీసికాని బుట్టలలోపెట్టియింటింటికి తెచ్చి నాగస్వరముపట్టి యాడించుచుందురు. ఊడఁదీసినకోఁలును పిండివేసినవిషమును నెలదినములలోపలమరల వచ్చుచుండును. పాములవాండ్రు తమయొద్దమణిరాయియుండుననియు, దానిప్రభావముచేఁ తమకువిషమొక్కఁదనియు, చెప్పినను పాములవాండ్రనేకులుపాములుగఱిచిచచ్చుచునేయుందురు. అమణిరాయివలన నెత్తురునకంటిపట్టుకొనుటతప్ప వేఱుప్రయోజనము కలుగదు. పామునకు పయిదాడయందిదు ప్రక్కలరెండుకోఁలువంపుగానుండిపూనిక్రిందవిషపు తిత్తులుండును. పాముకాటువేసి యాతిత్తులను నొక్కఁగానేకోఁలసుండు

లోనుండి నీరువంటియావిషముగాయములోపడిర క్తములోనుండి దేహ మంతటనువ్యాపించిహృదయముయొక్కవ్యాపారమును నిలిపివేయును. ఈకోఱలుసామాన్యముగావాలియుండిపాముకోపమువచ్చి కఱువఁబో పునప్పుడునిలువుగాలేచును. క్రొచుపాముయిదాఱిడుగుల పొడుగుండును.



ఈపయిది అమెరికాఖండమునందుండెడుమిక్కిలి క్రూరమయిన గిలకపామనఁబడెడు విషసర్పము. ఇదికఱిచినవారు మూడునాలుగు గంట లలోపల తప్పకమృతినొందుదురు. దీనితోకచివరను గిలకవలెగలగల లాడెడు పొలుసులుండునుగనుక దీనికీపేరు కలిగినది. ఇదినడుచునప్పుడు గలగలమని తోకచప్పుడగునుగనుక సాధారణముగాజంతువులు దాని రాకను కనిపెట్టి తప్పించుకొనుట కవకాశము కలుగును. దీని నిడివి మేడడుగులకంటె హెచ్చుగా నుండదు.



ఈపయినివేసినది కొండచిలువ. ఈజాతిలో పెద్దవి యిరువది యైదడుగులవఱకును పొడుగుండును. ఇవి విషముకలవి కాకపోయినను నిరపాయకరమయినవికావు. ఇవి సాధారణముగా జంతువులు నీళ్ళు

త్రాగుటకయి వచ్చెడుజలాశయముల సమీపమున పొంచియుండి యే
దయిన జంతువు తగినంత సమీపమునకు రాగానేదానిమీదికిదుమికి
నోటితో మెడపట్టుకొని తనదేహమును దానికడుపుచుట్టును చుట్టి
తోకచివరతో చెట్టుమొదలును దేనినయినను పట్టుకొనికాని మఱి
యొకవిధముగాగాని చుట్టలు బిగించును. దానియొక్క బలముచేత
పట్టుకొన్నజంతువుయొక్కయెముక లన్నియు పటపటవిఱిగిముద్దయయి
జంతువు నిమిషములో చచ్చిపోవును. ఈవిధముగా అది బలమయిన
దున్నపోతులను సహితము చంపి తినును. జంతువుచచ్చిన తరువాత
కొండచిలువ తనచుట్టలను విప్పి జంతువుదేహమంతయునాకిపదునుచేసి
కొమ్మలతోనుగిట్టలతోనుకూడజంతువునంతను మెల్లమెల్లగాబ్రుంగివేసి
నెలదినములవఱకును దేహము తెలియక మత్తెక్కి పడియుండును. నెల
దినములకు జంతువంతయు జీర్ణముకాగా మరల లేచి యది యెరనిమి
త్తమయి ప్రయత్నము చేయుచుండును.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No.

BIBLIOTECA MEMORIAL
V.R. NARLA
D.P.R.I.

పత్రిక సూచని.

విషయసూచిక

మొదటి ప్రకరణము పుట.

ఆర్తవకాలము. 101

రెండవ ప్రకరణము.

గర్భిణీస్త్రీలు. 111

మూడవ ప్రకరణము.

ప్రసవావస్థ. 126

నాల్గవ ప్రకరణము.

బాలింతతనము. 139

ఐదవ ప్రకరణము.

శిశుసంరక్షణము. 150

ఆఱవ ప్రకరణము.

బాలపోషణము. 167

పత్నీ హిత సూచని.

మొదటి ప్రకరణము.

ఆ ర్తవ కా ల ము.

—:)0(:—

ఆ ర్తవకాలమనఁగా సమర్థాడినది మొదలుకొని ముట్లుడుగువఱ కును గలకాలము స్త్రీలయాయుష్కాలములో మిక్కిలి ప్రధానమయి నది. స్త్రీ మొట్టమొదట పుష్పవతియగుట సమర్థయని చెప్పుదురు. స్త్రీకి రజస్వలకాఁగానే బాల్యముజాఱి యౌవన మారంభమయినట్లు చెప్పవచ్చును. ఇప్పటి నుండియే కనిపెంచెడుకాల మారంభమయి ముట్లుడుగువఱకు నుండును. మిక్కిలి కాకదేశములలో బాలికలు పది సంవత్సరములప్రాయమప్పుడే రజస్వల లగుదురు. అతిశీత దేశములలో నిరువది సంవత్సరములవయస్సు వచ్చువఱకును పుష్పవతులుకారు. ఈ హిందూదేశములో స్త్రీలు సాధారణముగా పండ్రెండుసంవత్సరములు మొదలుకొని పదునాలుగు సంవత్సరములలోపల ఋతుమతులగుదురు. కాని యీయీడునకులోఫలనుతరువాతనుకూడరజస్వలలయినవారును పలువురుందురు. బొత్తిగా రజస్వలలుకాని స్త్రీలుసహితము కొందఱుం దురు అట్టివారికి మాచకమ్మలని పేరు. అట్లుండుట వ్యాధిగుణముకాని సహజగుణముకాదు. గర్భాశయములోఁగలుగు వ్యాధివలనఁగానిమఱి కొన్ని యితరరోగముల వలనఁగాని మాచకమ్మలగుట సంభవించును. మాచకమ్మలు తఱుచుగా బలహీనురాండ్రుగాను, మంచియూఁకలియు నిద్రయు లేనివారుగాను, అయాసమును నడుమునొప్పులును కలవారు గాను, ఉందురు. ఇట్టివారికి కాళ్ళును చేతులును చల్లగానుండును;

మనోవ్యాకులతయు, పనిచేయుట కనిష్టమును, కష్టశ్వాసమును, కూడ నుండును. వీరికిబలముకలుగఁజేసెడియౌషధములనిచ్చుచు,మలబద్ధము లేకుండఁజేసి, పుష్టికలుగఁజేసెడి యాహారమును శీతోదకస్నానమును దేహపరిశ్రమమును మంచిగాలిలో సంచారమును కలిగించిన యెడల, వీరిలోపలువురుబుతుమతులగుదురు. ఒకతొట్టిలోఉప్పునీళ్ళు వేడివిసి యందరగంటసేపు నడుమువఱకును మునుఁగునట్లుకూరుచుండుటకూడ పుష్పవతియగుటకు సహాయము చేయును. అయిననుమాచకమ్మలెక్క డనో యరుదుగానుందురుగాని తఱుచుగా నుండరు.

స్త్రీలుసమర్తాడినది మొదలుకొని ముప్పది ముప్పదియైదు సంవ త్సరములవఱకును నెలకొకపర్యాయము ముట్టుగుచుందురు. అటుతరు వాత ముట్లుడిగిపోవును. రజస్వలయినతరువాతనే దేహముచక్కగా వృద్ధిపొందుట కారంభించును, సమస్తాంగములునుపూర్తియగును.బుద్ధి వికాసము కలుగును. స్త్రీయెప్పుడురజస్వలయగునోయప్పటినుండి గర్భ మునుధరించుట కప్పుడాలని యేర్పడుచున్నది. అయినను సమర్తాడిన మాత్రముచేతనవయవపూర్తికాదు;అటుతరువాతఁగొన్నిసంవత్సరము లకుఁగాని యవయవములన్నియు నెదిగి సంపూర్ణదశను పొందవు కాఁబట్టి స్త్రీ కధమపక్షముపదునాఱుసంవత్సరములు వచ్చువఱకైనను గర్భాధానముచేయకుండవలెను. అంతకు లోపలనే గర్భాధానముచేసిన యెడల, స్త్రీ బలహీనురాలయి యంగపరిపూర్తియుపటుత్వమును లేని దగును. అంతేకాకయటువంటి స్త్రీగర్భవతియైనపక్షమున, ప్రసవవేదన దుర్భరమయివాయువ్యసహితముగావచ్చును; పొత్తికడుపునందలియెము కలుపూర్ణముగా నెదుగవుగనుక శిశువుశిరస్సుపైకివచ్చుటమిక్కిలికష్ట మగును; మాతాశిశువు లపాయములేకుండ బ్రతికినను మిక్కిలి బల హీనులును రోగిష్ఠులునుగుదురు. కాఁబట్టితల్లిదండ్రులు తమకూఁతుల కీదేశములో పదియాఱేండ్లకు లోపల పునస్సంధానము (అలుమగలను

కలుపుట) చేయకుండవలయును. స్త్రీపురుషుల నల్పవయస్సులో కలు
పుట యెల్లుచెఱుపుచేయునో యల్లె యత్యధికవయస్సులోకలుపుటయు
చెఱుపుచేయును. ముప్పదిసంవత్సరములు దాటినతరువాత మృదువుగా
నుండవలసిన గర్భాశయాదులయందలికండలు గట్టి పడి బిగిసి పోయి
ప్రసవమగుట దుస్సాధ్యమగునుగనుక, క్షత్రియులు మొదలయినవారు
కూడ తమకూఁతులకు ముప్పదిసంవత్సరములలోపలనే తప్పక వివాహ
ము చేయవలెను.

ఆరోగ్యదాయం దుంపస్త్రీలు చాంద్రమానమునకనఁగా నిరు
వది యెనిమిదినములకొక్కపర్యాయము ఋతువగుచుందురు. ఋతు
వగుట వెనుకనైనదినమునందుమాత్రమే కాకసరిగా మునుపయిన వేళకుఁ
గూడ సాధారణముగా సంభవించును. సరిగా మూఁడువారములకొక్క
పర్యాయముఋతువగుస్త్రీలునుకొందఱుందురు. ఋతుకాలముసామా
న్యముగా మూఁడుదినములు మొదలుకొని యైదుదినములవఱకు నుం
డును. కొందఱికి వారముదినములవఱకునుండునుగాని యది సాధారణ
ముగా జబ్బుచేతనైనది. ఈదినములలోసాధారణముగా పదిపండ్రెండు
తులములరజస్సు (ముట్టు నెత్తురు)పయికివచ్చును. స్త్రీలుగర్భమునుధరిం
చుటకు క్రమముగాఋతువగుచుండవలెను. ఋతువుకాకమునుపే గర్భ
మును ధరించిన స్త్రీలుసహితము కొందఱు కలరుగాని యట్టివా రెక్క
డనో నూటికికోటికినొక్కరుగానుందురు. పల్లెలయందువసించుబాలికల
కంటె పట్టణములయందుఁడువారుశీఘ్రముగారజస్వలలగుదురు; పట్టణ
ములలో నుండెడువారిలోసహితము బీదవాండ్రలోకంటె ధనికులయి
భోగపరాయణులయి యుండెడివారిలో బాలికలు శీఘ్రముగా ఋతు
మతులగుదురు. కాఁబట్టి యీహిందూదేశములో పదిసంవత్సరములు
దాటకమునుపే బిడ్డలతల్లులయిన పడుచులును కొంద ఱొక్కఁడొక్కఁడఁ
గానఁబడుచున్నారు. ఋతువగుట యనఁగా స్త్రీయొక్కగర్భమునుండి

యెఱ్ఱనినీరువంటిద్రవము పయికివచ్చుటయని యెల్లవారికిని దెలియును. ఈద్రవమునకు రజస్సనిపేరు. ఇదిబహువిషయములయందు రక్తమును బోలియున్నను రక్తమునూత్రముకాదు; అరోగ్యస్థితిలోనున్న స్త్రీ కెప్పు డును రజస్సు రక్తమువలె పేరుకొనదు. ఇది నెత్తురువలె నెఱ్ఱనిదయి గర్భాశయమునందూరును. ఇది పేరుకొన్నపక్షమున, వాకిటనున్నప్పు డపరిమితమయిన శూలకలుగును; అట్లు పేరుకొనుగుణము పోకమునుపు స్త్రీ గర్భమును ధరింపదు; ఒకవేళ గర్భమునుధరించినను, కడుపునిలు వదు. గర్భమునుధరించినతరువాతనుబిడ్డనుగనిపాలిచ్చుకాలమునందును స్త్రీబుతుమతికాదు. గర్భమునుధరించియున్న కాలములోకూడ ముట్లగు చుండెడుస్త్రీలు కొందఱుకలరుగాని, వారికాకాలమున వచ్చినది నిజ మయినరజస్సుగాక గర్భాశయముయొక్క ముఖమునందున్నచిన్నరక్త వాహికలనుండివచ్చెడునిజమయినరక్తమేయైయుండును. అదియొకటిరెం డుదినములును కొన్నిసమయములాయందు కొన్నిగంటలవఱకునుమాత్ర మేయుండి యత్యల్పముగానుండును. ఆకాలములో గర్భాశయమునుండి నిజమయినరజస్సేపయికివచ్చుటసంభవించినపక్షమున గర్భపాతములకలు గును. కొందఱుస్త్రీలుశిశువులకుపాలియ్యవలసినకాలములో బుతువగు చుండుటయుగలదు. అట్లు బుతువుకాగానే పాలుచెడి యనారోగ్య కరమగునుగాన, ముట్లగుచుండెడుతల్లిచేతగాని, దాదిచేతగాని శిశు వులకు పాలిప్పింపగూడదు.

వాకిటనున్నకాలములో దేహకష్టమువిస్తారముగాజేయగూడ దు; చల్లనిపానకము మొదలయినవిత్రాగగగూడదు; చలినీటిలోస్నాన ముచేయగూడదు; తేమలోతిరుగగూడదు పాలిపోయినబలహీనముగా నుండి యతిసుకుమారిణులుగా నుండువారు సాధారణముగా రజస్స్వల్ప మగుట యత్యధికమగుట మొదలయిన ముట్టుదోషమేదైనను గలిగి యుండదు. బుతుకాలమునందు కడుపునొప్పి యుండుటకాని, స్రావ

మత్యధికమగుటగాని, అత్యల్పమగుటగాని, తెల్లగానుండుటగాని, నలుపెక్కుటగాని, మిక్కిలి జబ్బు, శరీరములో తగినంత నెత్తురు లేక బక్కచిక్కియుండు స్త్రీకి స్రావ మత్యధికముగాని యత్యల్పముగాని యగుట సంభవించి దెల్లపడిపోయికొన్నిసమయములయందు నీటివలె నగును. రజస్సు తెల్లపడి నీటివలెనయినను, నల్లపడిచిక్కనయినను, గర్భోత్పత్తికాదు. స్రావము తక్కువగుట సాధారణము తెలుపురోగ ముపలనఁ గలుగునుకాబట్టి యుక్తసమయములో దానికి తగినచికిత్స చేయింపవలెను. ఆరోగ్యదశలో లేనప్పుడు రజస్సొక్కొక్కమట్టున కొక్కొక్క విధముగా నుండును; ఒకప్పుడు తెల్లగాను, ఒకప్పుడెఱ్ఱగాను, ఒకప్పుడు నల్లగాను, ఒకప్పుడాకుపచ్చగాను, ఉండవచ్చును; స్రావ మొకప్పుడు ఒక్కదినమును, ఒకప్పుడు రెండుదినములును, ఒకప్పుడు మూడునాలుగు దినములును, మఱియొకప్పుడు వారముదినములును, ఉండవచ్చును. ఒక స్త్రీకి ఋతువుక్రమముగా నున్నప్పుడు, రజస్రావము యొక్క పరిమితియు, రూపమును, కాలమునుకూడ తిన్నగానుండవలెను. కాలము సరిగానుండి పరిమాణముగాని వర్ణము గాని సరిగానుండకపోయినను, పరిమాణము సరిగానుండి వర్ణముగాని కాలముగాని సరిగానుండకపోయినను, వర్ణముసరిగానుండి కాలపరిమాణములలో నేరెండుగాని యొక్కటిగాని మూడునుగానిసరిగా నుండకపోయినను, ఆరోగ్యదశలో లేదనికనిపెట్టి తరుణముమించకుండ యుక్తకాలములోనే తగినచికిత్సచేయింపవలెను. ఒక స్త్రీసంతానవంతురాలయికుటుంబమున కపారసంతోషముకలిగించుటకును, గొడ్రాలయి బంధుమిత్రాదుల కపారదుఃఖమునుకలిగించుటకును, ఋతుస్థితియే ముఖ్యకారణముగనుక దీనివిషయమయి యుపేక్షచేయక తగినశ్రద్ధ పుచ్చుకొనుచుండవలెను.

కొందఱికి ఋతుస్రావమవలసినదినములలో బొత్తిగా ముట్లునిలిచి

శ్రమము సౌఖ్యమునిచ్చును. ఈక్రిందవివరించిన మందులను నడుమునకు రాచినయెడల నొప్పి నివ్వళించును:—

(1) నల్లమందుద్రావకము:—అఱువది (60) ధాన్యపుగింజల యెత్తనఁగా తులములో మూడవవంతు బజారు నల్లమందును తెచ్చి, అయిదుతులముల గొబ్బరినూనెలోఁగాని నువ్వులనూనెలోఁగానిదానిని వేసి కుద్దినయెడల, నల్లమందందులో మిళితమయి ద్రావకమువలె నగును. దీనినిచక్కగాకుదులించి నొప్పిగలచోట్ల రాయుచుండవలెను.

(2) ఉమ్మెత్తదావకము:-రెండున్నరతులములయెత్తుఉమ్మెత్త గింజలను నలుగఁగొట్టి, అరసేరునువ్వులనూనెలో వేసి యేడుదినములు నాననిచ్చి దానిని గుడ్డతోవడియఁబోసి యాచమురును రాచినయెడల నొప్పిశాంతించును. ఇదిచేయుటసాధ్యముకానిపక్షమున, ఉమ్మెత్తాకులు పచ్చివితెచ్చి (కావలసినయెడల కొంచెము నీళ్ళుపోసి) ముద్దగానూరి, దానితో సమానపరిమాణముగల బియ్యపుపిండినికూడ కలిపి నూరి, ఆ ముద్దను నొప్పిగలచోట్లను పట్టించినను నొప్పిసోవును.

స్వాభావికముగా కావలసినదానికంటె రజస్రావమధికముగా నయ్యెడుపక్షమున దానికి కుసుమరోగమని పేరు. ఈరోగముకలవారికి ముట్టయినదినములలో స్రావమధికమగుటకాని, ముట్టుదినములధికమగుటకాని, నెలనిండకమునుపే నడుమనడుమ ముట్టగుచుండుటకాని, సంభవించును. ఈసమయమునందు కాకచేసెడు భోజనపదార్థముల నెంతమాత్రమునకుండనలెను. వాకిటనున్నకాలములోమనస్సు నాయాసపెట్టక, అధికముగాతిరుగుట కూర్చుండుట మానివేసి, దేహమునకు విశ్రాంతికలుగునట్లు వెల్లికల పరుండవలయును. ప్రతిదినమును ప్రాతఃకాలమున పొత్తికడుపు మొదలయిన భాగములమీఁద తడిబట్ట వేయవలెను. లేదా తొట్టిలో చల్లని నీళ్ళుపోసి దానిలో మొలపబుకును మునుఁగునట్లుగా గడియసేపు కూర్చుండవలెను. నాడితీవ్రముగా

నున్నపట్టుమున, అయిదు ధాన్యపుగింజలయెత్తు శుద్ధిచేసిన పెట్లుప్పును (సురేకారమును) నీళ్ళలోకలిపి గంటకొకసారి యియ్యవలెను; నాడిబల హీనముగా నున్నయెడల, గంధకద్రావకము రెండు మూడుచుక్కలు నీళ్ళలోవేసి యియ్యవలెను. అధికస్రావమువలన కాళ్ళను చేతులును చలువలుక్రమ్మినపట్టుమున, కర్పూరతైలమునుఅఱికాళ్ళకునుఅఱచేతుల కునురాచిమర్దనచేసి, మంగలములోవేఁచిన వేఁడితవుడుతోఁగాని, వేఁడి యిసుకతోఁగాని, వేఁడియుప్పుతోఁగానివెచ్చపుట్టునట్లుగాచుట్టుచుట్టుచు కాచవలెను. ఇట్టియపాయసమయములోరోగినిలేవఁదీసిననుకూర్చుండఁ బెట్టినను కన్నులుతిరిగి మూర్ఛవచ్చునుగనుక వ్యాధిగ్రస్తురాలిని సదా పరుండఁబెట్టియేయుంచవలెను. నీళ్ళువిస్తారముగాత్రాగనియ్యకూడదు. ఇతరదినములలో రోగని వేళకుభోజనముచేసి, మంచిగాలిగలచోటప్రతి దినమును తిరిగి కొంచెము దేహపరిశ్రమము చేయుచుండవలెను. కొంత కాలమువఱకును పురుషసంభోగమును మానవలెను. సాధ్యమయిన యెడల సముద్రస్నానముచేయుట మిక్కిలి మంచిది. రక్తము విస్తారముగా స్రవించుచున్న కాలములో నీక్రిందిమందుల నుపయోగించవచ్చును:—

(1) శ్వాసకోశములు మొదలయినలోపలియవయవములనుండి నెత్తురువచ్చుచున్నపట్టుమున పదిపండ్రెండువడ్లగింజలయెత్తు పటికారపు పొడమును నల్లమందుతోచేర్చిగాని చేర్చకగానిదినమునకుమూడుసార్లు చొప్పున లోపలికియ్యవలెను. జ్వరము విశేషముగా నున్నయెడల దీని నియ్యఁగూడదు. అరసేరుపాలలో నూటయిరువది వడ్లగింజలయెత్తు (తులములో మూడుపాళ్ళలో రెండుపాళ్ళు) మెత్తగా నూరినపటికారపు పొడము వేసి పదినిమిషములవఱకునుకాఁచి వడియఁబోసివెంటనే కొక్కసారి నాలుగయిదుతులములచొప్పున దినమునకు మూడుసారులు సేవించినపట్టుమున రక్తస్రావము కట్టును.

(2) ఇంతకంటె మంచిమందు దొరకనిపక్షమున కల్లుకాడిని (సిరకాను) నీళ్ళలోకలిపి రుచికితగినంత పంచదారను వేసి లోపలికియ్య వచ్చును. అంతేకాక చల్లని కల్లుకాడిని నీళ్ళను జేర్చి రక్తము స్రవించు చున్న భాగమునందు తఱుచుగా చల్లుచువచ్చినయెడల రోగికిశమనము గానుండుటయేకాకవిశేషభాగము రక్తస్రావముసహితముకట్టిపోవును. చిన్నగుడ్డపీలికను కల్లుకాడిలోనానబెట్టిముక్కులోపెట్టినయెడలకొన్ని సమయములయందు ముక్కులోనుండి నెత్తురు కారుట నిలిచిపోవును.

వైద్యాభ్యాసమునందు పయిచికిత్సల నన్నిటిని సొంతముగానే చేయవచ్చినను రోగతత్వము తెలిసియనుభవశాలియయిన వైద్యుడు దొరకెడు పక్షమున వెంటనే యాతని పిలిపించి యుక్తసమయములలో తగినచికిత్సచేయించుట యెంతయు శ్రేయస్కరము.

ముట్లు ముప్పదిమొదలుకొనిముప్పదిరెండుసంవత్సరముల వఱకు నుండునుగాన, ఈదేశములో స్త్రీలకు నలువదిరెండు సంవత్సరముల ప్రాయమువచ్చినప్పటికి ముట్లుడిగిపోవును. కొన్నిచలువదేశములయం దేబదిసంవత్సరముల ప్రాయమునచ్చువఱకును ముట్లుడుగవు. కాబట్టి యతిశీతలదేశములలోనేబదియేఱువదిసంవత్సరములువచ్చిన స్త్రీలకుఁ గూడ సంతానము కలుగుట యక్కడక్కడఁ గానఁబడుచున్నది. ముట్లు డుగుటకుముందు వ్యాధియందువలెనే స్రావము కాలవర్ణపరిమాణముల యందు హెచ్చుతగ్గులుగలిగి యక్రమముగా నుండును. ఈమార్పుకలి గెడుకాలమునఁదు క్రొత్తరోగములను దౌర్బల్యమును కలుగుట కధి కావకాశము కలిగియుండును గనుక ఈకాలమునందు జాగరూకతతో మెలఁగవలయును. ముట్లుడిగినతరువాత సంతానయోగ్యతలేక నెమ్మ దిగా కాలము గడపవలసినదశ యారంభమగును.

రెండవ ప్రకరణము.

గర్భిణీ స్త్రీలు.

ఆవర్తవకాలము స్త్రీలు బిడ్డలనుకనఁదగినకాలమని యీవఱకే చెప్పియున్నాము. ఆఁడువారియాయుష్కాలములో నిది సార్థకమయినదనియు ప్రధానమయినదనియు చెప్పవచ్చును. ఈకాలములో గర్భోత్పత్తియగుటకు కారణము స్త్రీపురుషసంయోగము. స్త్రీయొక్క రజస్సును పురుషునియొక్క యింద్రియమునుమంచిస్థితిలోనుండి ఋతుకాలానుసారముగాసంభోగముసంభవించినపక్షమునపిండోత్పత్తియగును. ఈపిండము గర్భాశయమునందు రెండుపొలత్తోకప్పఁబడి, కొలనిలోని తామరమొగ్గవలెగర్భజలములో తేలుచుండును. పిండమునకునుమాతృగర్భమునకును మావిమూలమున సంబంధముకలిగియుండును. పిండమునకు రెండుమూసములువచ్చువఱకును మావి ప్రత్యేకముగా కానఁబడదు. గర్భాశయమున కంటియుండెమమావితో బొడ్డుతీగె యనఁబడెడియొక్కప్రేగుమూలమున పిండముచేరియుండును. పూర్ణముగా నెదిగినప్పుడిరువదియంగుళముల పొడువుగలిగి రెండుత్రాళ్ళనుకలిపి పేనినట్లుగానుండెడి యీప్రేగుదారినే రక్తముబొడ్డులోనుండి పిండమునకుఁ బోవుచుండును. అవయవవిభాగము లేనియులేక పిండము నాలుగువారములు గడచువఱకును బూడిదవర్ణముగల జిగటగానుండుముద్దవలె నుండును. అప్పుడు దానిప్రమాణముగచ్చకాయంతత్రిత్తిలోపెద్దచీమయంతయయి యుండును. ఆఱవవారమునందది సీమచిక్కుడుగింజంతయగును;ఆకాలమునందు తక్కినభాగమంతయు నెంతయుండునో యించుమించుగా దానితలయునంతయుండును. ఏడెనిమిదివారములువచ్చునప్పటికిముఖ్యావయవములన్నియుస్పష్టముగా నేర్పడి పొడవునందు పిండమొకటిమొద

లుకొని రెండంగుళములవఱకునుండును. మూడవ నెలలో పిండమూఅం గుళములవఱకు నెదుగవచ్చును. నాలవ నెలలోశిశువునకు స్త్రీపురుషభేద మేర్పడును. అయిదవమాసములో గర్భములోని శిశువునకు వెండ్రు కలును గోళ్ళను మొలచును; ఈమాసమునందేకడుపులోపిండము కద లుట కారంభించును. ఎనిమిదివమాసములోశిశువుకన్నులు తెఱచును.

గర్భమునుధరించినది మొదలుకొని ముట్లునిలిచిపోవును. కొంద ఱికి రోగాదికముచేత ముట్లునిలుచుటయు కొందఱికిగర్భమునుధరించిన తరువాతకూడ కొంతకాలము వఱకును ముట్లు కలుగుచుండుటయు, కలవు. కాఁబట్టి యీయొక్కటియేగర్భచిహ్నమని భ్రమింపఁగూడదు. గర్భమయినతరువాత స్త్రీకినిద్రాభంగము, జ్వరమువచ్చినట్లు దేహము కాకగానుండుట, ఉమ్మ్రియెక్కువగానూరుట,అరుచి, అజీర్ణత, మొమ్మ్ర లలో సూదులుగ్రుచ్చినట్లుపోట్లుకలుగుట, మొదలయిన చిహ్నములు కూడ కానఁబడును. గర్భమువృద్ధిపొందినకొలఁదిని చనుమొనలునలు పెక్కి పెద్దవగుట, మొమ్మ్రె లెదుగుట, మొమ్మ్రలలోపాలుపడుట, మొద లయిన లక్షణములుకూడకానవచ్చును. కొందఱికి చిరాకునుకోపమును హెచ్చును. ఈచిహ్నములలో నిద్రలేవఁగానే నోటిలోనుండి నీరూరు చుండుట, పైత్యపునీరువాంతియగుట, భోజనమునందిష్టము లేకపోవుట, కడుపులో వేదనగానుండుట, మొదటినెలలోనే మూరంభమగును. ఇవి గాక రెండవమాసములో మొమ్మ్రలలో పోట్లుపొడుచుట, కదుములు కట్టుట, మొమ్మ్రలపయిని పచ్చనరములు స్ఫుటములగుట,చనుమొనల చుట్టునుగలప్రదేశమునల్లనగుట,చనుమొనలచుట్టునుముండ్లుముండ్లుగా నుబికియుండి పిండినయెడల పాలువచ్చుట, మొదలయిన చిహ్నములు కనఁబడును. మూడవమాసముకడపటిమొమ్మ్రలును పొత్తికడుపును పెద్ద వగును. కాఁబట్టియీచిహ్నములనుబట్టిస్త్రీగర్భమును ధరించినసంగతిని తెలిసికోవచ్చును. కడుపులోనివేదన, నోటిలోనుమ్మ్రియూరుట, వాంతు

లు, నాలవమాసములోనిలిచిపోవును. ఆఐనమాసములో గర్భాశయ మెదిగి నాభినంటును; ఏడవమాసములోపొ త్తికడుపు మిక్కిలి పెద్దదయి నాభిపయిని రెండంగుళములవఱకును పయికి లేచును. తొమ్మిదిమాస ములునునిండి పదవమాసములో మర్మస్థానమునుండి మనవాఱుతీగెలు వేయుటయనిచెప్పెడు జిగటపదార్థముపయికి రానారంభింపఁగానేప్రసవ కాలము సమీపించినదని తెలిసికోవచ్చును.

శిశువుయొక్కయు తల్లియొక్కయు ఆయురారోగ్యవృద్ధిని సుఖ ప్రసవమును కోరెడు కడుపుతోనున్నపడుచులు ఈక్రిందచెప్పెడుఅంశ ములయందును మిక్కిలి శ్రద్ధయుంచవలయును:—

1.—కడుపుతోనున్నవారెప్పుడును బట్టలను బిగువుగా కట్టు కొనరాదు; మిక్కిలి గుత్తమైన రవికలను తొడుగుకొననుకూడదు. చీర మిక్కిలిబిగువుగాబిగించికట్టుకొన్నపక్షమున, లోపలిశిశువునకునుతల్లికిని కూడ అపాయముసంభవించును. అట్లుచేయుటవలనకొన్నిసమయముల యందు కడుపుదిగఁబడిపోవును; కొన్నిసమయములయందు పిల్లఅడ్డము తిరిగి కష్టప్రసవముకలుగును; కాఁబట్టిగర్భిణీస్త్రీలు స్వేచ్ఛగాకడుపెదు గుటకు తగినట్లు బట్ట వదులుగాకట్టుకొనవలయును. రవికను మిక్కిలి బిగువుగా ముడివేసికొన్నపక్షమున, పొమ్మెదుగుటకు ప్రతిబంధముగా నుండుటయేకాక చనుమొన లణఁగిపోయి శిశువుపాలుత్రాగుటకువీలు లేకుండపోవును; ఒకానొకప్పుడు స్తనములయందు నొప్పిసహితములకలు గును. కాఁబట్టి చన్ను లెదుగుటకుతగినట్లుగారవికలను వదులుగాత్రొడు గుకొనవలయును.

2.—కడుపుతోనున్నవారు వేఁడినీళ్ళ నెంతమాత్రమును పోసి కొనరాదు. దేహమునకు పడినపక్షమున నిత్యమును చన్నీళ్ళలో స్నానముచేసి దేహమును శుభ్రముగా తోముకొని తుడుచుకొనవల యును; అప్పుడుసహితము తడవునీళ్ళలోనానక వెంటనేలేవవలయును.

ఒడలికి చన్నీళ్ళుపడనిపక్షమున, ప్రతిదినమును తడిగుడ్డతో శరీరమును తుడుచుకొనుచువారమునకొకసారిదైననునులివెచ్చనినీళ్ళతోస్నానము చేయుచురావలెను. నిత్యమును గోరువెచ్చనినీళ్ళుపోసికొన్ననుపోసికోవచ్చును. గర్భవతులుపయినుండి ధారగాపడునీటియందుఁగాని, కొండకాలువలయందుఁగాని, సముద్రమునందుఁగానిస్నానముచేయకూడదు.

3.—కడుపుతోనున్నవారికిదేహపరిశ్రమముముఖ్యముగానుండవలయును. వారుదొడ్డియందును, ఇంటియందును తఱుచుగాతిరుగుచు పనిచేయుచుండవలయును. తినికూరుచుండక యింటిపనిచేయుచుప్రాతఃకాలమునందును సాయంకాలమునందును మంచిగాలి తగులునట్లుగా దొడ్లలో వెల్లడిదైనచోట మెల్లగా తిరిగెడుపక్షమున, దేహారోగ్యము కలిగి విరేచనబద్ధములేక సుఖముగానుందురు.మంచిగాలియు, దేహపరిశ్రమమును, పనియులేనియెడల దేహము దుర్బలమయి యధికమయిన గర్భవేదనయు చిరకాలప్రసవమునుసంభవించును. అందుచేతనే పాటుపడెడుబీదస్త్రీలు దేహదార్ఢ్యముగలవారయి రెండునొప్పులతో సుఖముగాబిడ్డనుగని ప్రసవవేదన మనుమాటయే తలపెట్టకుండుటయు, భాగ్యవంతులస్త్రీలు పాటుపడక తిని కూరుచుండుటచేత ముక్కుచు మూలుగుచుప్రసవకాలమువచ్చుచున్నమరణముతో సమానముగాచూచుచుండుటయు సంభవించుచున్నది.వారుభయపడినట్లుగానేసాధారణముగా ధనికులస్త్రీలలోప్రసవము తల్లికో బిడ్డకోగండముగానుండును. ధనవంతులయింతులుకూడ తమయింట బీదలవలె పాటు పడి పని చేసెడుపక్షమున ప్రసవమునకు భయపడవలసినయక్కఱ లేక సుఖపడవచ్చును.కడుపుతోనున్నవారుపరుగెత్తుటకాని,దుముకుటగాని,బిందెలు మొదలయినబరువు లెత్తుటగాని, నృత్యముచేయుటగాని, ఉయ్యాలలూగుటకాని, వంగుటకాని,ఒడలువెనుకకువిఱుచుకొనుటగానిబొత్తిగామానివేయవలయును, మాననిపక్షమునగర్భపాతంసంభవింపవచ్చును.

గర్భిణీస్త్రీలకు సోమరితనముతో సమానమయిన శత్రువుమఱియొకటి లేదుగనుక దానినిమాని, తినికూరుచుండి పరుండుటతో కాలముగడ పక గృహకృత్యములుస్వయముగాచేసికొనుచు తాము దేహపటుత్వము గలవారై తమకుపుట్టెడుబిడ్డలనుకూడ రోగాదులచే తీసికొనక బలిష్ఠులుగా నుండునట్లు చేయవలయును.

4.—కడుపుతోనున్నవారు నెలలు హెచ్చినకొలఁదిని కొంచె మాహార మధికముగా తినవలయునుగాని గుదువుగానుండు పదార్థములనుమాత్రము తినఁగూడదు. మత్తుచేసెడు ద్రవ్యముల నెంతమాత్రమును దరికి చేరనియ్యరాదు. కాఁకచేసెడు పదార్థములను వేనిని తినకుండవలయును. మనదేశములోసూడిదలపేరుచెప్పి గర్భిణీస్త్రీలకుమధురాహారములు విశేషముగా పెట్టుదురుగాని, అయాచారము మంచిదికాదు. అట్టివస్తువులను తఱుచుగా తినుటవలన అజీర్ణాద్యాదివ్యాధులు పుట్టిదేహముచెడిపోవును. కావలసియున్నపక్షమున ద్రాక్షపండ్లుమొదలయిన ఫలములను, నిమ్మకాయలరసము మొదలయినవానిని, ఇయ్యవచ్చును. అట్టివి తినుటవలన దాహశాంతియై మలబద్ధము మొదలయినవి నశించును. గర్భిణీస్త్రీలకెప్పుడునేకరీతిపదార్థములేపెట్టక కూరలు మొదలయినవానిని తఱుచుగామార్చుచు భోజనమునందుఅభిరుచి కలిగింపవలయును. అంతేకాక కడుపుతోనున్నవారు త్రాగెడుజలము మెప్పుడును మిక్కిలి నిర్మలముగ నుండుటయావశ్యకము. అటువంటి పరిశుద్ధమయిన నీరు సంభవింపనియెడల త్రాగెడునీటిని కాచిమఱిపుచ్చుకొనవలయును. దీనిని అశ్రద్ధచేయుదురేని కొన్ని సూతికారోగములు తటసించును.

5.—కడుపుతోనున్నవారు పగలు రెండుమూఁడుగంటలసేపున కొకపర్యాయము గడియసేపుమంచముమీఁదనొఱగుటమంచిది. పరుండుట ఆయాసకరముగా నుండకుండునట్లుగామంచముమీఁద ననుకూల

ముగా తలగడలను దిండ్లను ఎత్తుపెట్టుకొనవలయును. రాత్రులుమిక్కిలి ప్రొద్దుపోయినదాఁక మేలుకొనియుండక పదిగంటలకెల్లను పాన్పుచేర వలయును. పడకగదిలోనికిపయినుండి శుద్ధవాయువుప్రవేశించునట్లుగా గవాక్షములను తెఱచియుంచవలెను. గాలిరానిచీకటిగదులలోనుమిద్దె గదులలోను బొత్తిగా పరుండరాదు. అట్లుపరున్నచో శ్వాసాదుల వలన గాలిచెడిపోయి జబ్బుచేసి కడపట బాలింతరోగములుసంప్రాప్తములగును. కాఁబట్టి గాలివిషయమునందుర్గంధపదార్థములవిషయమునను మిక్కిలి శ్రద్ధవహించుచు, ముఱికికాల్వలనుప్రతిదినమునుతఱుచుశుద్ధిచేయుచు, దొడ్లలో పెంటపోగులును కుళ్ళెడుకొమ్మలు మొదలయినవియు ముఱిగిన పేడకుప్పలును నిలువయుండనీయకతీసివేయుచురావలెను. రాత్రులుమాత్రమేకాక పగళ్ళయందు సహితము మంచిగాలి లోపలికివచ్చు సదుపాయములనుచేసి వాసముచేయుగృహములతలుపులనుగవాక్షములను తెఱచియుంచవలెను. ఇఱుకుగానుండకపడకగదులు విశాలముగానుండుటయెంతయునావశ్యకము. పక్కనువేయు దుప్పట్లను మాయనియ్యక తఱుచుగా ఉతికించుచు శుభ్రమయినక్రొత్తదుప్పట్లను వేయుచుండవలయును. పరుండుమంచమును గాలికెదురుగా తలుపుల వద్దవేయుకకొంచెముప్రక్కకువేయవలెను. శీతకాలమునందుగవాక్షము లతలుపులనుపూర్ణముగా తెఱవకనాలుగయిదంగుళములవఱకుతీసియుంచవలెను. వేసవికాలమునందు చలువచేసెడుపండ్లనుతినవచ్చును. విరేచనబద్ధము కలిగిన పక్షమున చిట్టాముదము కొంచెము పుచ్చుకోవచ్చును. ప్రొద్దెక్కినదాఁక నిద్రపోవక తెల్లవాఱుజామునలేచిపయిని చెప్పినరీతిని దేహపరిశ్రమమును స్నానాదికమునుచేయవలయును. కడుపుతోనున్నస్త్రీలీప్రకారముగా నడుచుకొందురేని, తామురోగమును రొచ్చునులేక తిన్నగాతిరుగుచు సుఖప్రసవముగలవారయినిరోగులును దీర్ఘాయుష్మంతులునయిన బిడ్డలను గందురు.

కడుపుతోనున్న స్త్రీలకాకాలమునందు కొన్ని స్వల్పరోగములు సంభవించును. చిన్నతనములోనున్నవారు సిగ్గుచేత వాని నితరులతో చెప్పక దాచుచుందురు. అట్లుచేయుటజబ్బు. ఆరంభదశలోనే తమజబ్బును పెద్దవారితో చెప్పి తగినమందు పుచ్చుకోవలెను. అట్లుచేయనియెడల మొదట గోటితోతీర్పవలసినపని తరువాత గొడ్డలితో తీర్పవలసివచ్చును.

1.—గర్భిణీస్త్రీలకు సాధారణముగా విరేచనబద్ధము సంభవించుచుండును. ఆసమయమునందు రసభస్మము మొదలయిన రసము కలిసిన విరేచనౌషధముల నెంతమాత్రము పుచ్చుకొనకూడదు. అప్పుడు విరేచనములు నిమిత్తము పుచ్చుకోవలసిన మందులలోనెల్లను చిట్టాముదము మిక్కిలి శ్రేష్ఠమయినది. సాధారణముగా విరేచనౌషధములను పుచ్చుకొనక కమలాఫలములు మొదలయిన పులుపులేని పండ్లను కాయగూరలను తినుటవలనను క్రమముగా దేహపరిశ్రమమును చేయుటవలనను కాలవిరేచనము కావచ్చును. మలబద్ధము కలిగినయెడల చిట్టాముదము నప్పుడప్పుడు విస్తారముగా పుచ్చుకొనుట కంటె తఱుచుగా ననంగా వారమునకు రెండుపర్యాయములు కొంచెము కొంచెముగా పుచ్చుకొనుట మంచిది. అప్పటిస్థితినిబట్టి డబ్బెత్తు మొదలుకొని రెండుడబ్బులయెత్తు వఱకును చిట్టాముదమును లోపలకు పుచ్చుకోవచ్చును. ఆముదము కంపుకొట్టకుండ పుచ్చుకొనుమార్గములు కొన్నిగలవు. ద్రాక్షసారాయము పుచ్చుకొనెడిరీతి అద్దపుగిన్నెనుతెచ్చి దానిలోపలిభాగమంతయు చక్కగా తడియునట్లుగా నీళ్ళతోతడిపి తరువాత దానిలో సగమువఱకును అప్పుడు తెచ్చిన తేటనీటినిపోసి తరువాత కావలసిన చిట్టాముదమును అంచులకుతగులకుండునట్లు పదిలముగా నడుమనుపోసి చటుక్కున నోటిలోపోసికొని క్రమింగినయెడల, ఆముదము పుచ్చుకొన్నట్లే యుండదు. నీటికి బదు—

లుగా అప్పుడు పిఠికిన పాలనుపోసి వానిమీద తేలిన యీముదము
నైనను పుచ్చుకోవచ్చును. లేదా పంచదార వేసిన కాఫీనీళ్ళలో పోసి
యైనను చిట్టీముదమును పుచ్చుకోవచ్చును. అసలు కాఫినీరే విరే
చనకారిగనుక, అప్పుడీముదముయొక్క మోతాదుకూడ తగ్గించ
వచ్చును. నారింజపండ్లరసములో ఆముదమును వేసియైనను పుచ్చుకో
వచ్చును. ఇట్లని విరేచనబద్ధము లేనప్పుమాత్ర మీముదమును
పుచ్చుకోరాదుసుమీ. ఈయీముదమును ప్రాతఃకాలమున మాత్రమే
త్రాగవలయును. ఆముదముత్రాగుట మిక్కిలి కష్టముగా తోచిన
యెడల ప్రాతఃకాలమునందు డబ్బెత్తు తేనెను ప్రత్యేకముగాగాని తే
యాకునీళ్ళలో కలిపిగాని పుచ్చుకొన్నయెడల జాడించి విరేచనమగు
ను. ఏయౌషధమును పుచ్చుకొనక విరేచనబద్ధమువిషయమై అశ్రద్ధ
చేసినపక్షమున ప్రసవవేదన చిరకాలమునుండి కష్టముగాను బాధా
కరముగాను అగును.

2.—గర్భిణీస్త్రీలు సాధారణముగా మలబద్ధము కలవారుగా
నున్నను, వారికొకానొకప్పుమసీళ్ళవిరేచనములువెళ్లుటయుకలదు.అట్టి
సమయములయందు కడుపులోనున్న జబ్బుపదార్థమేదోపయికివావలసి
యుండును. మనమప్పుడు క్రొత్తగా పిఠికినపాలపయిని కొంచెముచిట్టా
ముదమువేసి లోపలికిచ్చినయెడల సమస్తము నివారణమగును. విరే
నములతోడిపాటుకడుపుకొప్పికూడకలిగియున్న యెడల ప్లానలుగుడ్డతో
కుట్టినసంచిలో వేడిఉప్పువేసికడుపు కాచినయెడలనిమ్మళించును.ఆసమ
యములో కాళ్లనుచేతులనుపొడిగానుంచుటయేకాక కడుపుమీదప్లాన
లుగుడ్డవేసియుంచుటమంచిది. అంతటితో విరేచనములుకట్టకపోయిన
పక్షమున, మోదుగుబంకనుచూర్ణముచేసి దానిలో కొంచెముదాల్చిని
చెక్కచూర్ణమునుకూడగలిపి పదిమొదలుకొనిముప్పదివడ్లగింజలయెత్తు
వఱకును ఇచ్చినచో నిమ్మళించును. లేదా మూచికాయచూర్ణముచేసి
పదునేను వడ్లగింజలయెత్తు తేనెలోకలిపి దినమునకు మూడుసారులిచ్చి

నను నిమ్మళించును. దీనిలోకొంచెము దాల్చినిచెక్క–పొడమునునుకూడ కలుపవచ్చును. విరేచనము లధికముగా నున్నయెడల ప్రతిపర్యాయ మును మాచికాయ పొడములో ధాన్యపుగింజయెత్తులో సగమునల్ల మందును చేర్చుచురావలెను.

3.—కడుపులోనున్నవారికికొన్నిసమయములయందు కాళ్ళును చేతులును తాపముగానుండి నిద్రపట్టకుండును. అప్పుడు వారు పరుపు మీదినుండిలేచిగదిలో ఇటునటుపచారుచేసి, చిన్న చెంబెడు చల్లనినీళ్ళు దాహముపుచ్చుకొని అల్పాచమనమునకు వెళ్ళివచ్చి, తలగడను త్రిప్పి చల్లని అడుగువైపు తలక్రిందపెట్టుకొని మరల పరున్నయెడలనిద్రపట్టు ను. ఈతాపము పగలు వచ్చినయెడల కొంచెముసేపు గాలిలో తిరిగి యింటిపని చేసినయెడల నెమ్మదికలుగును. అటువంటి సమయములో స్త్రీలుప్రాతఃకాలమున దేహమంతయు చక్కగాతోమి కడుగుకొని, కొంతవఱకుపనిచేసిగాలిలోతిరుగుచు, రాత్రులుచన్నీళ్ళతోముఖమును, ఱొమ్మును, మెడను, చేతులను, భుజములను కడుగుకొనుచు, వెచ్చని యిఱుకుగదులలో పరుండక విశాలమయినగదిలో గాలి వచ్చునట్లు తలుపుతీసి పరుండవలయును.

4.—ఒకానొకప్పుడు గర్భిణీస్త్రీలకుగుండెలలోమంట బయలు దేఱుటకలదు. అప్పుడుపులిత్రేనుపులునువచ్చును. కడుపులోనున్నశిశువు నకుకూడ పోషణము కావలెనని యున్న మెక్కువతినుటచేతను, ముల్లం గి, కంద, పెండలము మొదలైన గురుపదార్థములను తినుటచేతను, తిన్నదితిన్నగాజీర్ణముకాక యీరోగముపుట్టును. అప్పుడన్నముయొక్క మొత్తమునుకొంతతగ్గించి, అజీర్ణకారులైగురుత్వముచేసెడిపదార్థముల నేమియు తినక, సాధ్యమయినంతవఱకు ఆకుకూరలును నేయియు తగ్గింపవలయును. పులుసుపదార్థముల నంతగాతినకుండవలెను. సున్న పునీటితేట తులము తెచ్చి కాచినపాపుసేరు పాలలో వేసి దినమునకు

రెండుసారులు పుచ్చుకొన్న యెడల పులిత్రేనుపులు నివ్మళించును. కడు పుతోనున్న వారికి తినుటకు మనసువచ్చినదెల్ల పెట్టిన యెడల తల్లియు పిల్లయుకూడ బలహీనపడుదురు.

5.——వాతత్వపు స్త్రీలకును పైత్యతత్వపు స్త్రీలకును కడు పుతోనున్న కాలములో మలబద్ధమువలనఁగాని యెండలోతిరుగుటవలనఁ గాని వానలోతడియుటవలనఁగాని తేమలో నడుచుటవలనఁగాని శిరో వాయువుచేసి తలనొప్పి వచ్చుటగలదు. ఈతలనొప్పి సాధారణముగా విరేచనౌషధమిచ్చుటవలనపోవును. ఇటువంటిసమయములో మజ్జిగ, ఆనపకాయ మొదలయినజలుబువస్తువులను, గుమ్మడికాయ, చిక్కుడు గింజలు మొదలయినవి సులభముగా జీర్ణముకాని పస్తువులను తినకుండ వలెను. మంచులోను గాలిలోనుతిరుగకుండవలెను. తలలో మల్లెపువ్వు లు మొదలయినవి పెట్టుకొనకూడదు. తలనొప్పియు పడిసెమునునచ్చిన పక్షమున వెచ్చచేసినఓమము (వాము) కాని నల్లజీలకఱ్ఱకాని సన్న గుడ్డలో మూటకట్టి పీల్చవలెను.

6.——గర్భిణీస్త్రీలకు కడుపులోను పేగులలోనుగాలిచేరి రాత్రు లు నిద్రపట్టకుండుటయు సాధారణముగా సంభవించును. ఇది తగినంత దేహసాధకము లేకపోవుటచేతను రాత్రిమితముతప్పితినుటచేతను సంభ వించును. కాఁబట్టి యిటువంటి సమయములలో ఔషధసేవచేయక పగలు మంచిగాలిలోతిరిగి పనిచేసియు రాత్రి లఘువుగా భుజించియు దేహస్థితిని బాగుపఱుచుకోవలెను. సొంటికషాయముతో కొంచెము చిట్టాముదము వేసి ప్రాతఃకాలమున పుచ్చుకొన్న యెడల మంచివిరేచన మయి యీబాధశాంతించును.

7.——కొందఱికి కడుపుతోనున్న కాలములోమూలశంకకనఁబడి మిక్కిలి శ్రమకలుగచేయును. బహిర్భూమికి వెళ్ళినపుడు మూలముల గుండ రక్తముపడి మిక్కిలి బాధగానుండును. అప్పుడు తినుకుచు చాల

సేపు కూరుచుండక మలవిసర్జనమయిన తక్షణమే లేచిరావలెను. ఒక వేళ పేగుమిక్కిలి పైకివచ్చినపక్షమున గోళ్ళులేని వ్రేళ్ళతో మెల్లగా లోపలికి త్రోయవలెను. కొందఱికెన్నియౌషధములిచ్చిననుపోక యీ మూలవ్యాధి ప్రసవమగువఱకును నిలిచియుండును. ఇదిమిక్కిలిబాధగా నున్నయెడల వేడినీళ్ళఆవిరిపావుగంటవఱకుపట్టిన కొంతయుపశమనము కలుగును.

8.—కొందఱికి గర్భముతోనున్నప్పుడు పండ్లతీతయు నొప్పియు కలుగును. అప్పుడు పుప్పిపన్ను నెంతమాత్రము నూడతీయించరాదు. ఊడదీయించినచోసాధారణముగాగర్భస్రావముకలుగును. లవంగద్రావకముతో దూదితడిపిబాధగానున్నపంటిమధ్యపెట్టినచోశాంతించును.

9.—సాధారణముగా గర్భిణీస్త్రీల కారంభదశయందు వేవిళ్ళు పుట్టి పిల్లకదలనారంభించువఱకు నుండును. అప్పుడు వమనము వచ్చిన ట్టుండి నోటినెంబడిని నీళ్ళువెడలిపోవును. ఇది ప్రాతఃకాలమునందుమాత్రముండితరువాతస్త్రీయెప్పటివలెనే తిన్నగానుండును. ఇదికొంతబాధగానున్నను దీనివలన నేమియునష్టము కలుగదుగనుక మందులు వేయనక్కరలేదు. పసరు విస్తారముగా వెడలుచు మిక్కిలిబాధగానున్నపక్షమున, కొంచెములవంగములను నలుగగొట్టిసలసలకాగెడు వేడినీళ్ళలోవేసి యరగంటసేపుంచి యాకషాయము పుచ్చుకొనుటవలన నిమ్మళించును. కొందఱికి వేవిళ్ళు ప్రసవదినములకు ముందుకూడ వచ్చును. ఈచిహ్నములు ప్రాతఃకాలమునందుమాత్రమేకాకదినమెల్లనున్నపక్షమున వేవిళ్ళు కానేరవుగనుక జబ్బుకు తగినచికిత్స అప్పుడు చేయించవలెను. వమనము తిన్నగావెళ్ళక వేవిళ్ళవలన వికారము కలిగినప్పుడు లోపలికి కొంచెము వేడినీళ్ళు పుచ్చుకొన్న వమనమునకుసహాయమయి నెమ్మదికలుగును.

10—కడుపుతోనున్నవారికి కొందఱికి చనుమొనలు పుండ్లు

పడి యెంతో బాధకలుగును. దీనికిముందుగా నేజాగ్రత్తపడిచనుమొన లకు ప్రతిదినమును ఉదుకులాముసు రాయుచువచ్చిన పక్షమున,ఆ బాధ నివర్తించును. లేకపోయినయెడల చనుమొనలుకడిగితుడిచి వానిపైని నువ్వులునూనెరాచినను బాధపోవును. గర్భధారణదినములలో చను లుబ్బి నొప్పిగానున్నను దానివలన కీడేమియు గలుగదు.

11.—బలహీనురాండ్రయి యధికసుకుమారిణులుగా నుండు స్త్రీల కయిదవనెలలో మూర్ఛవచ్చుచుండుట కలదు. ఒకానొకప్పుడు ప్రసవవేదనయందును మూర్ఛవచ్చును. అప్పుడు కాళ్ళును చేతులును చల్ల పడి నాడికనఁబడకపోవును. మూర్ఛపోయిన వారిని పడిపోయిన తావునుండి కదలించఁగూడదు; తలక్రింద దిండ్లను ఎత్తుపెట్టఁగూడదు. చుట్టును మనుష్యులు గుంపుగాచేరక చక్కగా గాలిపాఅునట్లు చేయ వలెను.అఱకాళ్ళకుకర్పూరతైలముగాని, అదిదొరకనియెడల కర్పూర ముకలిపి పసుపుపొడముగాని, రాయవలెను. మొగమున చన్నీళ్లుకొట్ట వలెను. విరేచనముల కౌషధమిచ్చి పాలు, పెరుగు మొదలయినబలము చేసెడు పదార్థములను యథేష్టముగానిచ్చుచు శరీరదార్ఢ్యము కలుగఁ చేసినపక్షమున మూర్ఛ రాకుండును.

12.—కడుపుతోనున్నవారికి పలువురకు మనోవ్యాకులతకలు గును. ఇది సాధారణముగా బాల్యస్త్రీలకు తామెట్లు ప్రసవవేదనకు సహింపఁగలుగుదుమాయను భీతిచేతను, భీతినిపుట్టించెడుకథలనువినుట చేతను, కలుగును. కాఁబట్టి మొఁటిసారికడుపుతోనున్న స్త్రీలవద్ద నెప్పు డును కష్టప్రసవమునుగూర్చికానిప్రసవమయిరోగపడిమరణమునొందిన వారిని గూర్చికాని యెంతమాత్రమును మాటాడక సురక్షితముగా ప్రసవముసంభవించుననియు మంచిబిడ్డ కలుగుననియు చెప్పి సంతోష పెట్టి వారికుత్సాహము కలిగించుచుండవలెను.

కడుపుతోనున్న కాలములో ముఖ్యముగాప్రసవదినములుసమీ

పించినప్పుడు విరేచనబద్ధము లేకుండునట్లు చేయుటకయి బహుశ్రద్ధ పుచ్చుకొనవలయును. అప్పుడావిషయమయి అశ్రద్ధచేసినయెడల సుఖ ప్రసవము సంభవింపక మిక్కిలి హానికలుగును. విరేచనముల నిమిత్తమయి ప్రత్యేకముగా మందులు తినక తినెడు పదార్థములతోనే తగిన సదుపాయమునుచేయుచుండవలెను. ప్రొద్దున లేవఁగానేకొంచెముచన్నీళ్ళు త్రాగినయెడల మంచివిరేచనము కావచ్చును. ఆకుకూరలను, పచ్చికాయలను, ఉడుకనికూరలను బొత్తిగా తినకూడదు. మిక్కిలి కోమలమయిన దేహస్థితి గలవారికి గర్భదినములలో అప్పుడప్పుడు మూర్ఛ వచ్చుటయుకలదు. అప్పుడు ముందుకొంచెముసూచనకనపడఁగానే తల క్రిందదిండులేకుండ మంచముమీఁద వీపుమోపివెలికిలపడుండవలయును; కిటికీలతలుపులు తీసియుంచవలెను; ముఖముమీఁద చల్లనినీళ్ళు చల్లవలెను; గదిలో పలువురు గుంపు కూడ కుండవలెను; వాసనచూచెడియుప్పును ముక్కువద్ద పెట్టవలెను. అటువంటి స్త్రీలకు మనోవ్యాకులత మొదలయినవి కలుగకుండ కాపాడుటయేకాక రాత్రులు ప్రొద్దు పోయినదాఁకమేలుకొనకుండునట్లును, తలుపులుబిగించిగాలిరానిగదిలో నిద్రపోకుండు నట్లును, జాగ్రత్తపుచ్చుకొనవలెను.

గర్భపాతము—గర్భిణీస్త్రీలకుసాధారణముగావచ్చెడిరోగములనుగూర్చి కొంత చెప్పియున్నాముగదా? ఏదయిన జబ్బుచేత ఏడవ మాసము పూర్తికాకమునుపు కడుపు దిగఁబడిపోవుట గర్భపాత మనఁబడును. అది సంభవించినప్పుడు నిజముగా ప్రసవమైనప్పటికంటెఎక్కువ బలహీనత కలుగును, గనుక, ఒక్కసారి కడుపు దిగఁబడిపోయిన పక్షమున మరల నదేప్రకారముగా సంభవించుచునచ్చి దేహముచెడిపోయిసంతానప్రాప్తియేలేకపోవచ్చును గనుక, దానినిగుఱించికూడ కొంత వ్రాయవలసియున్నది. విస్తారముదూరమునడుచుట, మిట్టపల్లములుగానుండు దారిని బండిలో ప్రయాణముచేయుట, పొగబండ్లలో

అధికదూరము వెళ్ళుట, శక్తికిమించికష్టపడుట, రాత్రులు విస్తారముగా మేలుకొనుట, అతిసంభోగము, ఎత్తునుండిపడుట, కోపము భయము మొదలైన మనోవికారము లధికముగా గలుగుట, బరువైన వస్తువుల నెత్తుట, గాఢమయిన విరేచనౌషధములు వేసికొనుట, రసముతినుట, బలహీనత, నాట్యముచేయుట, నడుముగట్టిగాబిగించుట, పిడుగులు మొదలయిన గొప్పధ్వనులు వినుట, కాఁకమందులను వేసికొనుట, కడుపులో పురుగులుపుట్టుట, మొదలయినవి గర్భపాతమునకు కారణములు గనుక, ఈవిషయమయి మిక్కిలి జాగ్రత్తగా నుండవలెను.

గర్భపాతము సంభవించుటకు ముందుగా స్త్రీ ఒకటి రెండుదిన ములు బలహీనముగాను, నిరుత్సాహముగాను, ఉండును. అప్పుడుపొత్తి కడుపు, తొడలు, గజ్జలు, నొప్పిగానుండును. ఇటువంటి చిహ్నములు కనఁబడిన వెంటనే తగినవైద్యునిచికిత్సపనిచేయించినయెడల గర్భపాతం మాన్పవచ్చును. సమగ్రపుగాలియుచన్నీళ్ళస్నానమును కొన్నిసమయ ములయందు గర్భపాతమును మాన్పును.

పయిచిహ్నములు కనఁబడినప్పుడు ఉపేక్షచేసినయెడల, ఒకటి రెండు దినములయినతరువాత కొంచెమురక్తముపడుటయారంభమయి క్రమక్రమముగా ప్రవాహముక్రిందమాఱి తరువాత పేరుకొనును. అప్పు డు నొప్పులంతగా కనపడవు. ఇప్పుడుసహితము తగినశ్రద్ధపుచ్చుకొనిపని చేసినయెడల గర్భపాతమును మాన్పవచ్చును.

అటుతరువాత నొప్పులారంభమయి, మొట్టమొదట కొంచెము గాను, అప్పుడప్పుడు వచ్చునవిగాను, కడుపుమెలివేసినట్టుగాను, ఉన్నను పిమ్మటఅధికముగాను, క్రమమయినవిగాను, కడుపునుండిపిండముజారు విధముగాను, అగును. అప్పుడు పిండముచచ్చి గర్భమునుండి విడిపోయి యుండును గనుక గర్భపాతము తప్పదు.

సాధారణముగా గర్భపాతములు రెండవ నెల కడపట్టివారము

మొదలుకొని మూడవనెల చివరవఱకును సంభవించినను, ఒకొకొక ప్పుడు తరువాత నెప్పుడైనను సంభవించును. నాలవమాసము లోపల గర్భస్రావము కలిగినయెడలనంతహానికరముకాదు.అప్పుడుతగినచికిత్స చేయించినయెడల ముం దట్టివి జరగకుండ నివారింపవచ్చును. నాలవ మాసమునకు తరువాత దినములు గడచినకొలదిసి గర్భపాతమువలన హాని యధికమగుచుండును.

రక్తస్రావమునకు తరువాత ప్రసవవేదనతోసమానమైననొప్పి లువచ్చినను, రక్తస్రావమధికమయి ముద్దలుముద్దలుగావచ్చినను, స్తన ములు చిన్నవయి మెత్తపడిపోయినను, అకస్మాత్తుగా పాలెండిపోయి నను, కడుపులో చల్లగాను బరువుగాను ఉండి కడుపు చిన్నదయినను, కడుపులో పిల్లకదలుచిహ్నాలు కనపడక పోయినను,బిత్తిగిలిప్రక్కమా ర్చినప్పుడుకడుపులోపిండమొకప్రక్కనుండియొకప్రక్కకుపడినట్టుకనపడి నను,పిల్లచచ్చుట నిశ్చయమేగనుకగర్భపాతముతప్పకకలుగవలసినదే. తఱుచుగా గర్భపాత మారంభమయినఅయిదాఱుదినములలోనేకలిగి నను కొన్నిసమయములయందు రెండు మూడు వారముల దాకకూడనుండును.

కొంచెము రక్తము పయికి వచ్చుట కనపడఁగానే తిరుగుట చాలించి మంచమును జేర్చి వీపుమీఁదగాని ప్రక్కలనుగానిపరుండవల యును. ఆసమయములోపథ్యముగా మితాహారమునుతినుచు, తేలికగా జీర్ణమగు జావమొదలయినవానిని పుచ్చుకొనవలెను. ద్రాగెడు జలము మొదలయినవి చల్లనివిగా నుండవలెను. ద్రాక్షపండ్లు చలువను బల మును కలుగఁజేయును. ప్రసవమైనస్త్రీల కేప్రకారముగా పథ్యపాన ములు నడుపుదురో గర్భపాతమయినస్త్రీలకునుఅదేప్రకారముగాజరప వలెను. అట్లుచేయనియెడల తరువాత దేహముచెడి వ్యాధులకు పుట్టి నిల్లగును. ప్రతిదినమును ప్రాతఃకాలమున తప్పక చన్నీళ్ళలోస్నానము

చేయుచు వచ్చినయెడల దేహముదృఢపడును. శీతకాలములోమాత్రము గోరు వెచ్చనినీళ్ళు పోసికొనవలయును.

గర్భపాతమునకు పాత్రురాండ్రయిన స్త్రీలు కడుపుతోనున్నది మొదలుకొని ప్రతిదినమును చాలసేపు పరుండియుండవలెను. మనస్సు నెప్పుడును విచారములసాలు కానియ్యక నెమ్మదిగానుండవలెను. పిండి వంటలను మధురాహారములను తినక సామాన్యమైన పదార్థములనే పుచ్చుకొనుచుండవలెను. మత్తుచేసెడి పదార్థముల నెంతమాత్రమును పుచ్చుకొనఁగూడదు. సాధ్యమైనంత శీఘ్రముగా రాత్రులు పడకగది చేరుచు, సంభోగచింత సహితము లేకుండువట్లుగాప్రత్యేకముగామంచి గాలి ప్రవేశించెడు గదియందు పరుండవలెను. విధిలేక వచ్చినప్పుడు కొంచెము చిట్టాముదమును తప్ప విరేచనౌషధములను పుచ్చుకొనఁగూడదు. ప్రతిదినమును కొంచెమునడిచిస్వల్ప దేహసాధకమును చేయవలెను. కడుపుతోనున్నవారితర స్త్రీలు ప్రసవమగుచున్నప్పు డాగదుల లోనికి పోఁగూడదు. పోయిప్రసవమునుచూచెడుపట్టమునగర్భపాతము సంభవించును. కడుపుతోనున్నవాఁడు చిత్రిమూలము, గోరోజనము, కస్తూరి, ఇంగువ, మొదలైనవేవియు తినఁగూడదు. పురుష సంభోగముకూడ గర్భపాతమున కొకకారణమయినందున, ఇంటనున్న పెద్దవారు పడుచుతనములోనున్న దంపతులను ఆకాలములో నొకగదిలో పరుండనియ్యక వేఱుచేయవలెను.

దొంగనొప్పులు —ప్రసవసమయమునకుముందేకడుపుతోనున్నవారికి కొందఱికిముఖ్యముగాప్రథమగర్భమునదొంగనొప్పులువచ్చును. అవి నిజమయిన నొప్పులని భ్రమింపఁగూడదు. నిజములైన నొప్పులకును వీనికినిగల భేదమును కొంతచెప్పెదము. దొంగనొప్పులు నెలలునిండుటకు మూడు నాలుగు వారములకుముందే వచ్చును; నిజమైననొప్పులు నెలలు నిండినతరువాతగానిరావు. దొంగనొప్పులువచ్చినప్పుడు తీగెలు

వేయుటయుండదు; నిజమయిన నొప్పులు తీగెలు వేయుటతోనేయారం భమగును. దొంగనొప్పు లొకచోటనుండక మొదట నొకచోటనుతరు వాత మఱియొకచోటను మాఱిమాఱి గజ్జలలోను, తుంట్లలోను, మొల లోను, కడుపులోను కనపడును; నిజమైన నొప్పులు సాధారణముగా వెనుక తట్టున నారంభమగును. దొంగనొప్పులు క్రమముగా నుండక యొకప్పుడు పావుగంటతరువాతను మఱియొకప్పుడొకటిరెండుగంటల తరువాతను వచ్చును; ఒకప్పుడు నొప్పికొంచెముగాను మఱియొకప్పు డత్యధికముగాను ఉండును; నిజమయిన నొప్పులు క్రమకాలమునవచ్చు చు అంతకంత కధికమగును. ఇటువంటి సమయములో కొంచెము చిట్టాముదము లోపలికి పుచ్చుకొన్నయెడల, అంతయు నిమ్మళించును; అట్లు నిమ్మళించనియెడల, కొంచెము పెచ్చుచేసి కర్పూరతైలము కడు పునకురాచి, రాత్రులు పరుండఁబోవునప్పుడు బొచ్చు(ఫ్లానలు)గుడ్డలో వేఁడిఉప్పువేసికాని, రబ్బరుసంచిలో వేఁడినీళ్ళుపోసిగానిశమనముకలుగు నట్లు కాచవలెను.

కడుపునొప్పుకాలము—సాధారణముగాకడుపు నిలిచిన దినము మొదలుకొని రెండువందల యెనుబది దినములకఁగా తొమ్మిదిమాస ములపదిదినములకు ప్రసవమగుదురు. ఈచెప్పినకాలమునకంటెమిక్కిలి ముందుగా ప్రసవమైనయెడల సాధారణముగా స్త్రీశిశువును, మిక్కిలి ఆలస్యముగా ప్రసవమయిన యెడల సాధారణముగా పురుషశిశువును పుట్టును. సాధారణముగా స్త్రీలందఱును పదవనెలలోనేప్రసవమైనను కొందఱుకొందఱు పండ్రెండవ నెలవఱకును నిళ్ళాడుచుందురు. కొన్ని చోట్ల ఏడుమాసములకు నిళ్ళాడినవారి శిశువులును బ్రతుకుదురు. కొం దఱు స్త్రీలు శిశువుపుగనినతరువాత ఋతువుకాకయేమరలకడుపుతో నుందురు. అటువంటి సమయములయందు కాలమును లెక్కపెట్టుటకు శక్యముకాదు. కాని పిల్ల కదలనారంభించినతోడనే యప్పటికి నాలుగు

నెలలు దాటినవని తెలిసికోవచ్చును. వాకిటనున్నతరువాతఆరంభదశ లో చూలునిలిచినయెడల స్త్రీశిశువును, అంత్యదశయందు చూలునిలి చిన పురుషశిశువును, కలుగునని వైద్యశాస్త్రజ్ఞులు చెప్పుదురు. అయి నను కొడుకుపుట్టునో కూతురుపుట్టునో నిశ్చయముగా తెలిసికొనుట కెవ్వరికిని చక్కగా తెలియదు. ఊహచేత చెప్పినప్పుడు కొన్నినిజము కావచ్చును. కొన్ని కాకపోవచ్చును.

మూడవ ప్రకరణము.

ప్రసవావస్థ.

ఈవఱకు గర్భిణీ స్త్రీలనుగుఱించి కొంచెము చెప్పియున్నాము గదా! ఇఁకముందు ప్రసవదశనుగుఱించి కూడ కొంత చెప్పెదము. మొదటిసారి కడుపుతో నున్నప్పుడు సాధారణముగా ప్రసవవేదన తక్కినసారులకంటె అధికముగాను, ఎక్కువకాలముండునదిగాను ఉం డును. నొప్పులుపొడముటకొకటిరెండుదినములుముందుచూలాలు వెను కటికంటె మిక్కిలిచులకనగానుండును; బిడ్డక్రిందికి దిగిపోయి దేహము చులకపడునుగనుక, అప్పుడామె హాయిగానుసంతోషముగానుకనపడి, స్వేచ్ఛగా తూపిరివిడువఁగలిగి పనిపాటులయం దిష్టముగలదానివలె నుం డును. ప్రసవవేదన మారంభమగుటకు పూర్వము సాధారణముగా కొన్నిదినములకు ముందును, ఒకానొకప్పుడుకొన్నిగంటలకు ముందును శిశువున్నగర్భకోశము కడుపులోక్రిందికిదిగును. అప్పుడన్నివిధములసుఖ ముగానున్నను, గర్భకోశము మూత్రాశయమునొత్తుసికొనుటచేతతను చుగా అల్పాచమనమునకు వెళ్ళవలసినట్లుండి కొంచెము కష్టముగా నుండును. తఱుచుగా వాకిటిలోనికి వెళ్ళవలెనని యిచ్ఛపుట్టుట ప్రసవ చిహ్నములలో మొదటిది; అటుతరువాత గర్భద్వారమును పయిభాగ

ములును మఱియంతతడిగానుండి, పిమ్మట కొంచెమునొప్పులారంభించును;
అటుపయిని గర్భద్వార ముఖమునందు మూఁతగానుండు ఒకవిధమైన
జిగటపదార్థము కొంచెమురక్తముతోకూడి పయికి రానారంభించును;
వీనినేమనవాడుతీగెలువేయుటయందురు. ఇదివచ్చినతోడనేనిజమయిన
నొప్పులారంభించినట్లు నిశ్చయించుకొనవచ్చును. ఈప్రథమదశఅయిన
తరువాత రెండవదశలో కడుపుమెలివేసినట్లు నొప్పు లారంభించును;
ఆరంభమునందవిక్రమముగానుండక మొదట రెండుగంటలకొకపర్యాయ
మును, తరువాత గంటకొకపర్యాయమును, అటుతరువాత అరగంట
కొకపర్యాయమును వచ్చుచుండును. ఈమెలివేసెడు నొప్పులు అంత
కంతకు వేగిరవేగిరము క్రమముగావచ్చి బాధయధికముగానుండును.
ఇటువంటి సమయములో పలుపర్యాయము దేహమువడఁకెత్తి కొన్నిసమయ
ములయందు పండ్లు కఱచుకొనిపోవును; ప్రసవసమయమునందువడఁకు
వచ్చుట జబ్బుకాదుగనుక మందులేవియు నిప్పించకూడదు. వడఁకుగా
నున్నప్పుడు వేఁడిజావ లోపలికిచ్చినచోఁపశాంతికలుగును.కుదుపుచేత
బాధపడుచున్నప్పుడుబణాతుపచ్చడమునుగాని మఱియొకదుప్పటినికాని
పయినికప్పి చెమటపట్టినతరువాత క్రమముగాతీసివేయవచ్చును.పయికి
చలిచేత శరీరము వడఁకుచున్నను లోపలివెట్ట తగ్గదు గనుకను, వెట్ట
యత్యధికమయినయెడలప్రసవమగుట యాలస్యమగునుగనుకను,కప్పిన
బట్ట లతివిస్తారముసేపుంచఁగూడదు. కొందఱు స్త్రీలకు నొప్పులారంభ
మయినది మొదలుకొని దేహము నలఁతగానుండి, వమనములుకూడ
వచ్చుచు శిశుజనన మగువఱకునుతిన్న దేమియులోపలనిముడకుండును.
అప్పుడు సహితము జడియవలసిన పనిలేదు. అట్టినలఁత తరువాత మేలే
చేయును. ఈమెలివేయు నొప్పులున్న కాలములో నెంతమాత్రమునిలుకఁ
రాదు. అట్లు చేసినచో, అయాస మెక్కువగుటయేకాక ప్రసవమును
ఆలస్యమగును. అస్థితిలో నడవనైననునడవవలెను;. లేదాకూర్చుండ

వలెనుగాని పరుండియుండకూడదు. అటుతరువాత మూడవదశలోపయి రీతి నొప్పులునూటి పోట్లు పొడిచినట్లుగా మటిరెయొకవిధమయిననొప్పు లారంభమగును. అప్పుడు కాళ్లనుతొడలును తఱుచుగాతిమ్మిరు లెక్కును. ఈతిమ్మిరికష్టపడుచున్న స్త్రీని ఏకస్థానమునందుచాలసేపుకూరుచుండఁ బెట్టుటవలనఁ గలుగును. కాఁబట్టి మొదటి రెండు దశలయందును గదిలో తిరుగుచుండుట యావశ్యకము. ఈతిమ్మిరి మూడవదియైనకడ పటిదశయందు సంభవించినయెడల నొప్పివచ్చినప్పు డెల్లను ఉండును గనుక స్త్రీకి మిక్కిలి బాధగానుండును. అప్పుడు మంత్రసాని తిమ్మిరి యెక్కిన భాగములను తన వెచ్చనిచేతులతోతిన్న గారాయవలెను. ఈ తిమ్మిరి మూడవదశయారంభములోపలవచ్చినయెడలస్థానమునుమార్చి జేరగిలఁబడి కూరుచుండునట్లయినను చేయవలెను; లేదా యిద్దరు స్త్రీ లిరుప్రక్కలను ఆసరాగానుండి మెల్లగాగదిలో నడిపించనైననువచ్చు ను. ఈతిమ్మిరివలన సహితము జబ్బేదియులేదు. నొప్పులువిస్తారముగా వచ్చుచున్నను కొన్నిగంటలవఱకును కడుపులోని బిడ్డ కదలక యొకే స్థానమునందున్నట్లుకనఁబడినయెడల వెంటనే వైద్యునిపిలిపించవలెను. సాధారణముగా స్త్రీలకు ప్రసవవేదనమొదటిసారినొప్పులారంభమయి నది మొదలుకొని పండ్రెండు గంటలసేపును, తరువాత నన్నిసారులును ఆఱుగంటలసేపునుండును. కాని కొందఱివిషయములలో నింతకంటె హెచ్చుగాఁగానితగ్గుగాఁగానియుండవచ్చును. మొట్టమొదటిసారిబిడ్డను కనుటకుముందు నొప్పులధికముగానుండునుగనుక బిడ్డనుకన్నతరువాత నొప్పులంతగానుండవు. అటుతరువాత ప్రతిగర్భమునకును క్రమముగా బిడ్డను కనుటకుపూర్వము నొప్పులు తగ్గుచువచ్చినట్లుగానే తరువాత హెచ్చుచువచ్చును. ప్రసవమునకుముందు వచ్చెడునొప్పులు గర్భమును వికసింపఁజేయుటకుపయోగించునట్లే తరువాత వచ్చెడునొప్పులుదానిని మరల ముడుచుకొనునట్లుచేయుట కుపయోగపడును గనుక, అవి

పోగొట్టుటకు మందులు మొదలయినవి వేయకూడదు. పయిని చెప్పిన మూడుదశలలోను మొదటి దశయందు గర్భముదిగుట పిల్లసయికివచ్చు ప్రయత్నముగాను త్రిగెలు వేయుటగర్భద్వారమునకడ్డుగానున్నమూత విడిపోవుటగాను ఉన్నది ; ఈదశయందు స్త్రీ లెప్పటివలె నింట పని పాటులు చేసికొనుచుండవలెను. రెండవదశయందు మెలివేయుకొప్పుల చేత గర్భద్వారము క్రమక్రమముగా తెఱచుకొనుచు శిశువుతల రాదగినంత స్థితికివచ్చును; ఈదశయందు గదిలోనేయుండవలెను. మూడవ దశయందు పోట్లు పొడిచినప్పు డెల్లను బిడ్డ కొంచెముకొంచెముక్రిందికి జరుగుచుండును. వీనిలో మొదటి రెండుదశలయందును తెలివిమాలిన మంత్రసానులు చెప్పినట్లువినియెంతమాత్రమును తినుకరాదు.అట్లుచేసి నచో బలహీనత తటస్థించి ప్రసవము మఱింత యాలస్యమగును. మూడవదశయందు గదిలోనే పరుండియుండి సరిగా నొప్పివచ్చినప్పుడు మాత్ర మూపిరి బిగియఁబట్టి కొంచెము క్రిందికి తినుకవచ్చును. నొప్పి సహింప రాకుండినయెడల కడపటి దశయందు స్త్రీ యేడువవచ్చును ; అందువలనకూడ కొంచెముశాంతికలుగును. వెన్ననననఁగానడుమునకు వెనుకవైపున నొప్పి లెత్తినప్పుడు మెత్తనితలగడను వెన్ననఁ జేర్చి మంత్రసాని తనచేతులతో దృఢముగా నొక్క వచ్చును. చేతులకును నడుమునకును మధ్య తలగడ మొదలైనమెత్తని వస్తువేమియు లేక కేవలము చేతులతోనే నొక్కినయెడల పెక్కుచోట్ల కఠినమయిన చేతుల వలన నడుమునకుహానికలుగుచువచ్చినది.నొప్పులుముందువైపునకడుపు మీఁదికి వచ్చినప్పుడు మంత్రసాని కడుపుమీఁద చేయిపెట్టినొప్పివచ్చినప్పు డెల్లను దృఢముగా నొక్కుచురావలెను; ఇందువలన బాధ ఉపశమనము కలుగుటయేకాక ప్రసవమునుసుఖముగానగును. ఈచెప్పినదాని కంటె మంత్రసాని యధికముగా తననుసు వచ్చినప్పు డెల్లను నడుము గాని కడుపుగానినొక్కిపిసుకుచువచ్చినయెడలతల్లికినిబిడ్డకునుకూడహాని

కలుగును. ప్రసవమగుగదిసాధ్యమయినంతవిశాలమయినదిగానునిర్మల వాయువు వచ్చుటకు వీలుగలదిగానుచూచి యేర్పఱపవలెను. ప్రసవమునకు ముందుగాని తరువాతగాని బ్రాంది యియ్యకూడదు.కడపటి నొప్పులు వచ్చునప్పుడు స్త్రీ తెప్పలువాల్చి కన్నులుమూసికొనవలెను.

కొన్ని దేశములలో స్త్రీలు ప్రవమగునపుడు వెలికిలపరుందురు. ఈదేశమునందువలెనేమఱికొన్ని దేశములలోనిలుచుండిబిడ్డనుగందురు; ఇంక కొన్ని దేశములయందు శిశువునుకనుటకు స్త్రీని మోకాళ్ళమీద నిలువఁబడునట్లు చేయుదురు; ఇంగ్లండుమొదలయిన కొన్ని దేశములలో స్త్రీని ఎడమప్రక్కను పరుండఁబెట్టి పిల్లను కనునట్లుచేయుదురు. ఈకడపటిచెప్పిన పద్ధతి యనఁగా నెడమప్రక్కను స్త్రీని పరుండఁబెట్టి నీళ్ళాడునట్లు చేయుటయే తల్లికిని బిడ్డకునుకూడ మిక్కిలి సుఖప్రదమును, అనుకూలమును, అయియున్నది. ప్రసవమగుటకుముందు విరేచనబద్ధము లేకుండునట్లు మిక్కిలి జాగ్రత్త పెట్టవలయును.మలబద్ధమునొక్కచిహ్నము లేమాత్రము కనఁబడినను వెంటనే తగినంత చిట్టాముదమును లోపలికిచ్చి విరేచనమగునట్లుచేసి సుఖప్రసవమునకుసాహాయ్యముచేయవలయును. అప్పుడు పురిటింటితలుపెప్పుడును మూసియుంచక,అప్పుడప్పు డోరవాకిలిగానుంచి మంచిగాలివచ్చునట్లుచేయుచుండవలెను. ఆసమయమునందు గదిలో పలువురుండినయెడల ధ్వనిచేసి తొందరపెట్టి బాలింతరాలి కాయాసము కలుగఁజేయుటయేకాక గదిలోనిగాలినిసహితము ఉచ్ఛ్వాసనిశ్వాసములచేత పాడుచేయుదురు. కాఁబట్టి గదిలో మంత్రసానిని మఱియొకరినితప్ప ఎక్కువమంది నుండనియ్యకూడదు. మంత్రసానితోగూడ బాలింతరాలికి తోడుగానుండు స్త్రీ బిడ్డలతల్లిగాను, దయగలదిగాను, ధైర్యముకలదిగాను, ఉల్లాసముతో నుండునదిగాను, ఉండవలయును. బాలింతరాలి కధైర్యము కలిగించెడిమాట యొక్కటియు గదిలో ననననియ్య కూడదు. పిల్లకుఁ

గాని తల్లికిఁగాని భంగమువచ్చినప్రసవవార్తలనుచెప్పెడి మంత్రసానిని సహితము చేరనియ్యరాదు. ఆరంభదశలోబాలింతరాలితో ఉత్సాహకరములును, సంతోషకరములు నయినసంగతులు చెప్పుట యావశ్యకమే యయినను, ప్రసవ మగుచున్నకడపటిదశయం దప్పుడప్పుడు సమస్తమునకనుకూలముగానగుచున్నదనిధైర్యము కలిగించెడియొకటి రెండుమాటలుతప్ప మఱి యేవిధమయిన ప్రసంగమును చేయరాదు. అట్టిసమయములయందు తనబాధచేత బాలింతరాలొక వేళతొందరపడినను దగ్గఱనున్న వారెంతమాత్రము తొందరపడక తాలిమివహించి మంచిమాటలతో ధైర్యమును ఉత్సాహమునుపుట్టించవలెను. కొమార్తెయందును ప్రేమచేత నట్టిసమయములయందు తల్లి తొందరపడుట సహజముగనుక సాధ్యమయినంతవఱకు ప్రసవమగునప్పుడు తల్లిసిపురిటి గదిలో లేకుండునట్లుచేసి తల్లి తనయొద్దనున్నదన్నధైర్యము కలుగుటకయి యప్పుడప్పుడు తల్లి బాలింతరాలికి కనఁబడుచుండునట్లు చేయవలెను. నొప్పులుపడుచున్న కాలములోకావలసినయెడల బాలింతరాలికి వేఁడిజావ లోపలి కియ్యవచ్చును. నొప్పులు పడుచున్నసమయములో కడుపుతో నున్నవా రిష్టమువచ్చిననన్నిమాఱులు అల్పాచమనమునకు వెళ్ళుచుండుట యావశ్యకము. కొందఱుసిగ్గుచేత తఱుచుగా నీరుముట్టు కొనుటకువెళ్ళక బహువిధములయిన నష్టములను తెచ్చుకొని తరువాత బాధపడుచుందురు. కాఁబట్టి యీదశలో మలమూత్రములను ధారాళముగా నడిపించుటకయి తగినంతశ్రద్ధ చేయనలెను. ఇం దేవిషయము నశ్రద్ధచేసినను తరువాతమిక్కిలివ్యసనపడవలసివచ్చును. ప్రసవమైనతరువాత సహితము పండ్రెండు గంటలలోపల మూత్రము రానియెడల వెంటనే వైద్యుని కాసంగతి తెలియఁజేసి తగినచికిత్సచేయించవలెను.

మొదటి ప్రసవమునకుతప్ప తరువాతతరువాత సాధారణముగా మంత్రసానిని పిలుచుకొని వచ్చులోపలనే శిశువుపుట్టుట సంభవింప

వచ్చును. అటువంటి సమయములలో పురిటిగదిలో నున్నవాడు నెమ్మది గానుధైర్యముగానుండి, ఇతరులతో మాటలును గుసగుసలునుమాని త్రొందరపడక నిశ్శబ్దముగానుండి, ఉపద్రవమేమియు లేదని బాలింత కాలికి దృఢముగా తోచునట్లు చేయవలయును. అట్లుచేయక యిటు నటు పరుగెత్తి త్రొందరపడి యేదోయుపద్రవమున్నట్లు బాలింతకాలికి భయము కలుగునట్లు చేసినయెడల నెంతహానియైననుకలుగును. వెంటనే శిశుజననమైనపక్షమున, అక్కడనున్నవాడు బొడ్డుత్రాడు శిశువుమెడకు చుట్టుకొన్నదేమోచూచితొలగించవలెను; తొలగింపని యెడల బిడ్డ కూరిపి సలుపక మృతిపొందును. ఊపిరివిడుచుట కష్టముగా శిశువు మొగముమీద మాపియొక్క పనుచని పొరయేదియైన పడినయెడల బిడ్డకు ప్రాణహానికలుగకుండ తక్షణము తీసివేయవలెను; ఆప్రకారము గానే మొగమునకష్టముపడకుండ బట్టలుతొలగించుటయేకాక, జిగట మొగమున కంటుకొని యున్నయెడల బట్టతో తుడిచివేయవలెను. ప్రతిశిశువును పుట్టినతోడనే యేడువవలయును; అట్లుయేడువనిపక్షమున బిడ్డయొక్క పిఱ్ఱలమీద కొట్టి యేడిపించవలెను. పుట్టిన శిశువుపయికి చచ్చినట్లుగా కనబడినయెడల, పిఱ్ఱలమీదనువీపుమీదనుచుఱ్ఱుమను నట్లు కొన్ని దెబ్బలు కొట్టవలెను; నవాసారమును సున్నమును గలిసిన వాసనచూచెడియుప్పును ముక్కురంధ్రములవద్దనుంచవలెను. మొగము మీద చన్నీళ్లు చల్లవలెను; గుడ్డకాలిచిచర్మమునకు తగులకుండునట్లు గా ముక్కుక్రిందనుంచవలెను. సాధారణముగాపిఱుదులమీదకొట్టుట చేతనే చచ్చిరనుకొన్న పిల్లలు బ్రతుకుచుందురు. ఈపనిని మానుట వలన బ్రతుకదగినబిడ్డ లనేకులు నిష్కారణముగా చత్తురు. చచ్చినట్టు పుట్టినబిడ్డను ఏడుచునట్లు చేసినయెడల నీక నాబిడ్డ బ్రతికినట్టే. బొడ్డు నరము నాడివలె కొట్టుకొనుచున్న యెడలదానినికట్టివేయరాదు; వెచ్చని చేతులలో శిశువుయొక్కకాళ్లనుచేతులును వీపును మొమ్మునుచక్క

గా రాయవలెను. పయిపద్ధతులవలన ప్రాణము తేఁకుకోక బొడ్డుదారము కొట్టుకొనుట మాని వేసినపక్షమున, ప్రొద్దు ముడివేసి బొడ్డుకోసిబిడ్డను చటుక్కున వేఁడినీళ్ళలోముంచవలెను. చటుక్కున వెచ్చనినీళ్ళలోముంచిన తోడనే ప్రాణము తేఱి ఊపిరి యాడనిపక్షమున,నీళ్ళలోనుంచిన కార్యము లేదుగనుక వెంటనే శిశువును నీళ్ళనుండి తీసివేయవలెను.ఈ చెప్పిన వేనివలనను తెలివిరానియెడల శిశువును మొగము పాన్పుమీఁద ఆను నట్లుగా బోరఁగిలపరుండబెట్టి మెల్లగా శరీరమును వీపువఱకును వచ్చు నట్లుగాపొరలించుచు మరల మొగము పక్కమీఁద ఆనునట్లుగా నిమిషమునకు పదునేనుసార్లచొప్పునకొంతసేపుపొరలించినయెడలప్రాణము రావచ్చును. అక్కడకును రానిపక్షమున మంత్రసానిగానిమఱియొకరు గాని పంపకి పోకుండునట్లుగా శిశువుముక్కును ఎడమచేతతో గట్టిగా పట్టుకొని పిల్లవానినోటిలోనోరు పెట్టి గట్టిగాఊది, శ్వాసకోశములు పయికిలేచినతోడనేకుడిచేతితోఁబొమ్మునుపయికినిముడుచులోపలిగాలి మరల పయికివచ్చునట్లు చేయుచు నిమిషమునకు పదునయిదు సార్లు చొప్పున కొన్నినిమిషములవఱకు నాప్రకారము చేసినచో సాధారణముగా బిడ్డ యులికిపడి యేఁడుచుట సంభవించును. అట్లు జరుగుట ప్రాణము తెప్పిఱిల్లుటకుసూచకము. బొడ్డుదారమునాడివలెకొట్టుకొనుచున్నయెడల ప్రాణము తెప్పఱిల్లువఱకును దానిని ముడివేయరాదు. శిశువు ఊపిరివిడిచి యేఁడుచుటకుముందుగా బొడ్డుదారము కట్టివేసిన యెడల బిడ్డ బ్రతుకునన్న యాశవదలుకోవలసినదే. చలనమున్నంతవఱకును బొడ్డుదారమును ముడివేయుక పూర్ణముగా నుంచినయెడల,తల్లి యొక్క రక్తప్రసారమునుపోషణమునువచ్చిబిడ్డబ్రతుకవచ్చును. ఎందుననను ప్రాణమురానియెడల నిఁకబిడ్డపోయినట్టే. ఈప్రకారముగాబిడ్డలు చచ్చిజనించుభాగ్యము పనిపాటులుచేయుకయూరకకూరుచుండిమనసు వచ్చినట్టు తిని యెప్పుడును మెత్తనిపఱపులమీఁద పరుండు ధనికుల

భార్యలకే కానియొడలువంచి పనిచేయుచు పెందలకడలేచి వేళకుపడుం డుచు మితముగా తినెడు బీదలభార్యల కెక్కడనో కానిలేను.

బిడ్డ క్రమముగాపుట్టి యేడిచి తిన్నగానున్న యొడల శిశువుశరీర మునకు రెండంగుళముల దూరమునబొడ్డుదారమునకడుగుపొడుగుదార మొకటి బిగించి, దానికి మూడంగుళములదూరమునన దేప్రకారముగా మఱియొకదారము బిగించి, ఆరెండుకట్లకును మధ్యగా బొడ్డుదార మును పదిలముగా కోసివేయవలెను. మూవి నెంతమాత్రమునుమంత్ర సానికాని మఱియొకరుకాని బలవంతముగా పయికిలాగరాదు. ఏమియు చేయక యూరకున్నచో కొంతసేపటికి తనంతటఅదియేపయికివచ్చును. కాని కుడిచేతితో బాలింతరాలి పొత్తికడుపును నొక్కిన యొడల గర్భ ము వేగముగా ముడుచుకొనిపోయి, మూవి పయికివచ్చి స్రావముకట్టు ను. గంటసేపటివఱకును మూవి పైకిరాక స్రావమువిస్తారముగానున్నచో వెంటనే వైద్యుని తీసికొనిరావలెను. అంతేకాని మంత్రసాని నేమియు చేయనియ్యరాదు. తెలివిమాలిన మంత్రసానులు తాము మధ్య ప్రవే శించి మూవిని బలవంతముగా లాగుటవలన బాలింతరాండ్రకు పలువు రకు ప్రాణహాని సంభవించుచు వచ్చినది.

ప్రసవమయినతరువాత గంట సేపటివఱకును ఆస్త్రీని బిడ్డను కన్నప్పటి స్థితిలోనే పరుండనిచ్చి కాళ్ళుమాత్రము చాచుకొని యను కూలముగా నుండునట్లు చేయవలెను. ఒకటిరెండుగంటలయినతరువాత ఆమె నిద్దఱు బుజములకడను తుంట్లకడను పట్టుకొనిమెల్లగానొకప్రక్క నుండి యొకప్రక్క కొత్తిగిల పరుండఁబెట్టవలెను. అంతేకాని ఆమె నెంతమాత్రమును స్వయముగా ప్రయత్నముచేసి యొత్తిగిల నియ్య కూడదు; బాలింతరా లాసమయములో పరుపుమీఁద నిలువుగాలేచి కూరుచుండఁగూడదు. ప్రసవమయినతరువాత సాధారణముగా బాలింత రాలి కలసటగాను చలిగాను ఉండును గనుక, అప్పుడొక దుప్పటిని

దేహము నిండ ముసుఁగు వేసి, ఆమెకు ఉక్కగా నున్నతోడనే తీసివేయ వలెను. పయిని బట్ట లతివిస్తారముగా మాత్రము కప్పరాదు; అట్లుకప్పి నచో సౌఖ్యమధికమయి మూర్ఛకూడ రావచ్చును, కాళ్ళు చల్లఁగా నున్న యెడల ప్లానలుగుడ్డ చుట్టఁబెట్టి దింపుమీఁద కాళ్ళు పెట్టుకొనవలె ను. బాలింతశాలి దేహారోగ్యమునకు పక్కబట్టలు మొదలయినవితఱు చుగా మార్చి క్రొత్తబట్టలు వేయుచుండుటతో సమానమయినదిమఱి యొకటి లేదు. బాలింతతనములో శుచిగా నుండనియెడల ముట్టికివలన జ్వరములును ప్రసూతిరోగములును వచ్చునుగనుక, బట్టలు మొదలయి నవి గాలిలో నాఱఁబెట్టి శుభ్రపఱుచుటయే కాక సూతికాగృహము లోనికి మంచిగాలివచ్చు వీళ్ళు చేసి లోపలికి పుచ్చుకొనునీరు మొదలయి నవి నిర్మలముగానుండునట్లు చూడవలయును.

శిశుజననమయినతోడనే బాలింతశాలికి వేఁడిగానుండని తేయాకు నీళ్ళు దాహమున కిచ్చుట మిక్కిలి మంచిది; బాలింతశాలు మంచము మీఁద సరుదుకొనికొంచెమునిమ్నళపడిన తరువాతలోపలికివెచ్చనిజావ యియ్యవలెను. కష్టపడి శోషిల్లియున్నతరువాత బడలికపోయి తేఱు కొనుటకయి ఆహారమిచ్చుటకు మాఱుగా మనదేశములో బాలింత రాండ్రను లంకణములుకట్టిమాడ్చుచున్నారు. ఈదురాచారమువలననే ప్రసవమయినవారి కనేకవికారములు కనఁబడి సూతిక మొదలయిన రోగములుసహితము వచ్చి కొన్ని సమయములయందు ప్రాణభయము కూడ కలుగుచున్నది.

ఒకమెత్తనిగుడ్డను రెండుమూడు మడతలు వేసిగర్భమునకుపయి భాగమున వేసి దానిచుట్టును కడుపునకు మూడుమూరలగుడ్డను నడి కట్టుకట్టి, దానిని మిక్కిలి గట్టిగా బిగింపక సాధారణముగా బిగువుగా నుండునట్లు ప్రతిసాయంకాలమునను ఉదయకాలమునను, వదులైనప్పు డెల్లను మరల బిగించుచుండ వలెను. మనదేశమునందుకట్టుకొన్నచీర

యొక్కచివర భాగమునే నడికట్టుగానుపయోగింతురు కాని యంతకంటె ప్రత్యేకముగా మజియొకగుడ్డను కట్టుటయే యుత్తమము. ఈనడికట్టు వలన బాలింతరాలికి హాయిగానుండును; కడుపెప్పటి పరిమాణమునకు మాఱును; స్రావమధికముగాక కట్టును. ఈనడికట్టు విషయమయిశ్రద్ధ చేయనియెడల బానకడుపులుపడి రూపముచెడి కానుపు లధికమయిన కొలఁదిని మఱింత వికారరూపములను పొందుదురు.

పురిటిల్లు సదా చల్లఁగా నుండునట్లును ధారాళముగా శుద్ధవాయువు వచ్చునట్లును చేయుటయేకాక, అందులో నిప్పుగాని పొగగాని యెంతమాత్రమును లేకుండునట్లు బహుజాగ్రత్త పుచ్చుకొనవలెను. నిప్పుపొగ మొదలయినవానిచేత గాలి చెడియు కాఁకయెక్కువయియు పలువురు బాలింతరాండ్రును శిశువులును పలువిధములయిన వ్యాధుల పాలగుటయేకాక ప్రాణములనుసహితముపోఁగొట్టుకొనుచున్నారు. శిశువుయొక్క శరీరము వెచ్చచేయుట మొదలయిన పనులకు కావలసి వచ్చినయెడల పొగ లేకుండ కొంచెమునిప్పును పురుటింట నుంచవచ్చును. గాలి స్వేచ్ఛముగావచ్చుచుపోవుచునుండుటకై తలుపెప్పుడు నోరవాకిలిగా నుంచవలెను. ప్రసవమైనతరువాత వెంటనే తలుపులు మొదలయినవి మూసి గది చీకఁటిగానుండునట్లుచేసి నిశ్శబ్దముగానుంచి బాలింతరాలికి నిద్రవచ్చునట్లుచేసి కొంతసేపు విశ్రాంతి పొందనిచ్చిన యెడల, ఆమె కెంతోయారోగ్యముకలుగును. కాఁబట్టియప్పుడామెతో నేవిధమైన మాటలును పెట్టక శిశువునకు నీళ్ళుపోసి బట్టలువేసిన తోడనే మంత్రసాని తప్ప మఱియెవ్వరును గదిలోనుండక లేచిరావలయును. బాలింతరాలు మొదటి పదిదినములలోను మనస్సునకుఁగాని దేహమునకుఁగాని ఆయాసము లేకుండ పూర్ణమయినవిశ్రాంతి పొందవలసి యుండును గనుక, ఆమెక్షేమమును గోరువారు పురుటింటిలోనికి వెళ్ళక యీవలినుండియే యీమెక్షేమసమాచారమునువిచారించుచు

నామె కేవిధమైనయాయాసమును కలిగింపకుండ వలెను. ఈహేతువు చేతనే మనపూర్వులు పది దినములు మైలనేర్పఱిచియెవ్వరునుగదిలో నికి వెళ్ళకుండ కట్టుదిట్టముచేసిరి. అట్లు క్రమముగా చేయుటయే వేయి యాపథములపెట్టు.

ప్రసవమయినతోడనే బాలింతరాలికి మూత్రవిసర్జనము చేయ వలెనని యిచ్ఛ కొంచెమయిన నున్నచో తప్పక అల్పాచమనముచేయ వలసినదేకాని యామె యెంతమాత్రమును లేచికూరుచుండి యాపని చేయరాదు. లేచికూరుచున్నచో స్రావ మధికమయి జబ్బు చేయును గనుక నిద్రపోవుటకు ముందుగా పరుండియే మూత్రవిసర్జనము చేయు నట్లు చేయవలెను. ప్రసవ మయినతరువాత బాలింతరాలి మేలుకొఱకే భగవత్సంకల్పమునుబట్టి విరేచనబద్ధముకలుగును. మూడవదినమువఱ కును విరేచనము నిమిత్తమయి మనమేమియుపనిచేయరాదు. మూడవ దినము తనంతనేకాని కొంచెము కాస్తనీళ్ళయినను ప్రత్యేకముగా వేడి నీళ్ళయినను పుచ్చుకొనుటవలనఁగాని విరేచనమగును. అట్లుకానియెడల వెనుకచెప్పిన ప్రకారముగాడబ్బెత్తుచిట్టాముదమునులోపలికిపుచ్చుకొన వలెను. దానివలనను సండ్రెండుగంటలలోపల మలవిసర్జనము కాని యెడల మరల చిట్టాముదము నియ్యవలెను.

స్రావము ప్రసవమునిమిత్తమయి మంచము చేరినది మొదలు కొని ప్రసవమైన వారముదినములవఱకును కొన్నిసమయములలో పది యేను దినములవఱకును నుండును. అది మొట్టమొదట కొంచెమెఱ్ఱి రంగు కలదిగా నుండును ; అది యటుతరువాత క్రమక్రమముగా పండుటాకు వర్ణమునకు మాఱి తుదకు కొంచె మాకుపచ్చరంగునకు దిగును. కొంతవఱకు జలరూపమయిన యీస్రావ మావశ్యకమే కాని యత్యధికమైనచో బాలింతరాలినిబలహీనురాలినిగాఁజేయును. తెలివి మాలినవారాభాగములను కడుగుట జలుబని భావింతురుగాని యట్లు

కడుగనియెడలనే దేహారోగ్యమునకు భంగము కలిగించును.అంతేకాక యాభాగములకు దినమునకు రెండుసారులయినను తప్పక వేడినీళ్ళలో గుడ్డముంచి కాచి మెత్తనిగుడ్డతో తుడుచుచుండవలెను.

మొదటి పదిదినములును బాలింతరాలు తాను లేచుటకయి ప్రయత్నింపక కదలమెదల కుండుట యావశ్యకము. అయిదుదినముల వఱకును మొదటిప్రక్కమీఁదనేపరున్నతరువాత పయిదైదుదినములు రెండవ మంచమును మొదటిమంచమునకు దగ్గఱగానే చేర్చి యామె నేమియుప్రయత్నముచేయనియ్యక వెనుక చెప్పినప్రకారముగా నామె నిద్దఱుపట్టుకొని మెల్లఁగా రెండవమంచముమీఁద పరుండఁబెట్టవలెను. ఆమెతొమ్మిదిదినములయినతరువాత పదవదినమునగంటసేపటివఱకును లేచి కూరుచుండి నాఁడుమొదలుకొని దినదినక్రమమున కూరుచుండు కాలమును హెచ్చుచేయుచురావలెను. కాని మొదటిపదునేనుదినముల లోను ఆమె విస్తారకాలముపరుండియేయుండవలెను. ఈప్రకారముగా జరిగించనియెడల స్రావ మధిక మగుటయు, గర్భము వాలిపోవుటయు, గర్భపాతములు కలుగుచుండుటయు, సంభవింపుచుండును. బీద స్త్రీలీప్రకారముగా చేయలేక లేచి తిరుగుచువచ్చుటవలనపలువురకు వ్రేలు కడుపులు వచ్చుచుండును. కడుపుతోనున్నకాలములో స్త్రీలుపనిచేయుటయు ప్రసవమయినతరువాత పూర్ణమయినవిశ్రాంతిపుచ్చుకొనుటయు రెండునుకూడ దేహారోగ్యమునకు మిక్కిలియావశ్యకములు.వీనిలోబీద వారికి కడుపుతోనున్నకాలములో పనిచేయులాభమును ధనము గల వారికి ప్రసవమయినతరువాత విశ్రాంతి పొందులాభమును సామాన్యముగా కలుగుచుండును. కాని జరుగుబాటుగలవారి కిష్టమున్నచో రెండు లాభములును కూడ కలుగవచ్చును.

మనవారు సాధారణముగాచేయునట్లు బాలింతరాండ్ర నిగుర బెట్టక చక్కఁగా కాఁగినజావనుపాలనుగాని, కొంచెమన్నమునుపాలను

గాని పెట్టుచుండవలెను. అయినను మితముతప్పి పెట్టుటనుగాని అతి విస్తారముగా జలపదార్థముల నిచ్చుటనుగాని మాని బహుజాగ్రత్తగా నుండవలెను. అందుచేత జావనుగాని తేయాకునీళ్ళనుగాని పాలనుగాని యొకసారి చిన్నగిన్నెడుకంటె నెక్కువగానియ్యగూడదు. అట్లిచ్చినచో బాలింతరాలి కాయాసముగానుండి, చెమట యెక్కువగాపట్టి, పాలత్వ ధికముగా నూరును. ఈప్రకారముగానే ప్రతిదినమును బాలింతరాలి కనుకూలమయిన పథ్యపానములు పెట్టుచురావలెను. లాకణములుకట్టిన యెడల శరీరముదుర్బలమయి బహుదుర్గణములు పుట్టుచు బాలింత రాలికి పాలిచ్చినప్పుడు పాలతోసమభాగము నీరునుకలిపి మజ్జియ్యవలెను. అట్లు పాలతో నీటిని చేర్చకపోయినయెడల జీర్ణముకాకపోవుటయేకాక మలబద్ధమునుకూడకలుగజేయును. పాలయందుమలబద్ధము కలిగించుగుణమునునీటియందువిరేచనమును కలిగించుగుణమునుగలవు; పాలలో నీటిని కలిపిన పక్షమున పాలయం దేదోషమును లేక పుష్టికర మగును.

మూడువారము లయినతరువాత బాలింతరాలుసాధారణముగా తిరుగుచు నింట నందఱితోడిపాటుగా లోపలికివచ్చి భోజనము చేయవచ్చును. కాని యామె పగటిపూట కొంచెముసేపు మంచముమీఁద పరుండి విశ్రాంతి పొందుచుండవలయును. ఇరువదియొక్కదినములైన తరువాత నామె బయల గాలిలో యథాప్రకారముగా తిరుగవచ్చును. నెలపురుడు వెళ్ళినతరువాత ననఁగా ముప్పదిదినములయినపిమ్మటనింట నెప్పటిప్రకారము క్రమముగా పనిపాటు లన్నియు చేసుకొను చుండవచ్చును. కొందఱు బాలింతరాండ్రు కొన్నిమాసములవఱకు పనిచేయరాదనిభ్రమపడుచున్నారుగాని సాధారణముగా పనిచేయువారే యేవిధమయినజబ్బులును లేకుండ దృఢగాత్రురాండ్రయితిన్నగా తిరుగుటకు శక్తిగలవారగుచున్నారువారియొద్దనేతమపిల్లలకు కావలసినన్ని పాలుండి

మఱియొకరిబిడ్డలకుఁగూడ వారు పాలియ్యఁ గలుగుచున్నారు. వీరిట్లుం డఁగా పనిపాటులుసూనిసుఖమనుభవింపుచున్నామనుకొనుచున్న ధనికు రాంద్రయిన బాలింతరాంద్రు సదాతలనొప్పిచేతను వేఱునొప్పులచేతను ముక్కుచు మూలుగుచునుండి తమబిడ్డలకిచ్చుటకే పాలుచాలక పాట్లు పడుచుందురు. కాఁబట్టి యెవ్వరికిఁగాని యొడలువంచి పనిచేయుటతో సమానమయిన లాభము మఱియొకటిలేదు.

నాల్గవ ప్రకరణము.

బాలింతతనము

తల్లులుకొందఱు తమవద్దపాలుండియు యీవనమును దేహపటు త్వమును చెడుననియెంచి తాముబిడ్డలకు పాలియ్యక దాములనేర్పఱిచి వారిచేత పాలనిప్పింతురు. తాను కన్నబిడ్డను భగవంతుఁడు దయచేసిన పాలియ్యకపోవుట క్రూరమును పాపము నగుటయేకాక పాలియ్యక పోవుటచేత నే మఱియొకవిధముగా దేహపటుత్వముచెడును. అట్టిదయా విహీన లయినస్త్రీలు తామందుచేత ముందు గొడ్డురాంద్రయిన నగుదురు; లేదా కొంచెముకాలము పయికి దృఢముగాకనఁబడినను మరల వేగముగాకడుపుతోనున్నవారయితఱుచుగా ప్రసవమగుచువచ్చుటచేత శరీరపటుత్వము చెడఁగొట్టుకొని వ్యాధులపాలయి యకాలమరణము నయినను పొందుదురు; అంతేకాక యట్టివారికిపుత్రులనుగనుటవలనఁ గలుగవలసినసంతోష మెప్పుడును పూర్ణముగా కలుగనేరదు. భగవ దుద్దేశమునకు వ్యతిరేకముగా నడుచుకొనుటవలన సామాన్యముగా దేహము దుర్బలమగుటయేకాక పాలకుస్థానములయిన స్తనములయం దును చనుబిళ్లలును పుండ్లును వాపులునుపాలజ్వరములునుసంభవించి మిక్కిలిబాధపెట్టును. కాఁబట్టి పిల్లయొక్కయుతల్లియొక్కయు సౌఖ్య

యంతయు తల్లి పాలిచ్చి పెంచుటలోనే యుండునుగనుక పాలుగలిగిశరీర దార్ఢ్యముగల సుందరు లెవ్వరునుతమపిల్లలనన్యులపాలుచేసియూరకుండ రని కోరుచున్నాము. అయిదుమాసములలోపల బిడ్డకెప్పుడును పాలు గాక వానితోఁజేర్చి మఱియేవస్తువును పెట్టఁగూడదు. అటుతరువాత సహితము తల్లియొద్ద పాలున్నపక్షమున మఱియేవిధమయిన యాహా మును లోపలికియ్యఁగూడదు. పాలులేనియెడల నియ్యఁదగిన యాహా రమునుగూర్చి ముందు శిశుపోషణప్రకరణమునందు వివరించెదము.

ప్రసవ మయినబడలిక తీఱఁగానే యనఁగా బిడ్డను గన్నయయి దాఱుగంటలలో ముఖ్యముగా మొదటిసారినీళ్ళాడినప్పుడు ఱొమ్మువిష యమయి కొంచెము శ్రద్ధచేయవలెను. మొదటికానుపునకు సాధారణ ముగా మూడవదినమువఱకును పాలు తిన్నఁగా పడనేపడవు. ఆదినము నను తరువాత రెండుమూడుదినములవఱకును సాధారణముగా స్తనము లుబ్బి, కదుములుకట్టి, ఆయాసముగానుండును; అంతేకాకయీాసమయ మునందు తఱుచుగా జ్వరముకూడవచ్చును. చనుమొనలు పిండిచూచి ఱొమ్ములోపాలున్నపక్షమునతఱుచుగాఁగాక పాలుకూడఁబడువఱకును నాలుగుగంటల కొకసారి శిశువును కూర్చుండ వలెను. పాలు తిన్నఁగాపడిన తరువాత శిశువునకుమఱింత తఱుచుగా చను గుడుపవలెనుగానియప్పు డునుమితిప్రకారముగానేపాలిచ్చుచుండవలయును. ఱొమ్ము చేపిలోపల పాలున్నవని నిశ్చయముగా తెలిసినప్పుడు తప్ప శిశువు నోటిలో చన్ను పెట్టరాదు; అట్లుచేయనియెడల తఱుచుగా స్తనము లీచుకొని పోయి పాలులేక శిశువునకు పోఁతపాలుపోయవలసినగతి సంభవించును. కొందఱుపిల్లలు చెమటపట్టినప్పుడుగాని పాలెండి పక్కలు కట్టినప్పుడు గాని పాలుకూడవరుగనుక పిల్లవానినోటిలో పెట్టకమునుపే చనుమొన లనువేడినీళ్ళతోకడిగి మెత్తనిగుడ్డతో పదిలముగాతుడిచివేయవలెను. అట్లుతుడిచినతరువాతసహితము పాలుకూడవనిపక్షమున, చనుమొనలకు

కొంచెము వెన్నరాచి వెంటనే శిశువునోటిలో పెట్టవలెను. స్తన ములు నిండుగాను గట్టిగాను నుండి నొప్పిగానున్నయెడల కర్పూరము వేసిననూనెతో మెల్లగా మర్దనచేయవలెను. కుచములుబ్బి నిండుగా నుండి యసౌఖ్యకరముగానున్నసమయమునందు పాలు మఱీంతవిస్తార ముగా నూరునట్లుచేయునుగనుకద్రవపదార్థములనువిస్తారముగా లోప లికి పుచ్చుకొనఁగూడదు. ఈప్రకారముగా చేసినయెడల రెండు మూడు దినముల తరువాత చన్నులుతీసిపోయి నొప్పిమాని శిశువు సుఖముగా పాలు త్రాగుట కనుకూలముగానుండును. తరువాతికానుపుల కెల్లను పాలుచేపినప్పుడు క్రమమయిన మితప్రకారముగా శిశువు నొకచన్ను విడిచి యొకటికుడుపుటతప్ప మఱియేమియు చేయనక్కఱలేదు.

ఓమ్మలోపాలుకూడెడుసమయమునందనఁగాసాధారణముగా ప్రసవమైన మూడవదినము మొదలుకొని యొకటి రెండుదినములు బాలింతరాలికి 'పాలకాఁక' యని కొంచెము జ్వరమువచ్చును. అది సామాన్యముగానొకదినములోనేపోవును. ఏదోమఱీయొకజబ్బువచ్చినం గాని యదెప్పుడును రెండుదినములకంటెనధికకాలముండదు. అది చలి జ్వరమువలెవచ్చి మొదట కొంతసేపు చలిగాను, తరువాత తాపము గాను, ఉండి కట్టకడపట చెమటపట్టి విడిచిపోవును. తఱుచుగా తల నొప్పియు, స్తనములలోను వీపులోను పొత్తికడుపులోను పోట్లును, వచ్చును. ఈజ్వరమువలన నెప్పుడో కానిబాలింతరాలికిజబ్బు చేయదు. అయినను జాగ్రత్తగానుండుట మంచిది.

అప్పుడు పుట్టినబిడ్డ నీళ్ళుపోసినతరువాత కొన్నిగంటలసేపునిద్ర పోవును. అసమయమునందు లేసి చన్నుకుడుపుట మంచిదికాదు. అప్పుడు తల్లిఓమ్మలో పాలుసహిత ముండవు. కొంచెము పాలుచేరు సమయమునకెల్లను బిడ్డ తనంతనేమేలుకొని పాలకై యేడ్వ మొదలు పెట్టును. అందాక తాళక నిద్రపోయెనుబిడ్డను లేపియు నిద్రలేకుండఁ

జేసియు బిడ్డ కాఁకలివేయు నని చన్నుకుడిపినయెడల చెమిపుననే కారణమగును. తల్లి బిడ్డకు నియమిత కాలములోమాత్రమే పాలిచ్చుచుండవలెను. కారణము తెలిసికోలేక యేడ్చినప్పుడెల్లను పాలు కుడుపుచుండుట తల్లికిని పిల్లకును గూడ చెమిపు గలుగఁజేయును. మొదటినెలయందు నాలుగు గడియల కొకపర్యాయముపాలిచ్చుచుండవలెను; తరువాత క్రమ క్రమముగా కాలము హెచ్చుచేసి పదిగడియల కొక్కపర్యాయ మిచ్చునంతవఱకును తీసికొనిరావలెను. తల్లులు తఱుచుగా బిడ్డలను రాత్రివేళ యొమ్మువద్దనే పరుండఁబెట్టుకొని సదా చన్ను నోట పెట్టుచునేయుండురు. ఈచెడువాడుకవలన తల్లియు బిడ్డయుకూడ బలహీనపడుదురు; అంతేకాక మాత్రాశిశువులనిద్రచెడి పెక్కుజబ్బులుతటస్థించి కొన్నిసమయములయందు తల్లిచనుముక్కులును శిశువునోరును పుండుపడును. తల్లి విస్తారదూరము నడిచివచ్చినప్పుడును, చెమ్మటపట్టియున్నప్పుడును బిడ్డకు పాలియ్యకూడదు; అప్పుడు పాలు మిక్కిలివేఁడిగానుండునుగనుక బిడ్డ కడుపులో జబ్బుచేసి విరేచనములు పట్టుకొనుటయేకాక చిడుము మొదలయిన చర్మరోగములు తటస్థించును. చంటి బిడ్డతల్లి తఱుచుగాపిండివంటలును మధురాహారములునుమానిబలప్రదమయిన సామాన్యలఘ్వాహారమును పుచ్చుకొనవలెను; సాధ్యమయినంతవఱకనుభవజ్ఞానముచేత కనిపెట్టిశిశువునకు పడనివస్తువులను వేనిని తల్లి తినకుండవలయును. తల్లివిరేచనములకు మందుపుచ్చుకొన్నయెడల బిడ్డకుకూడవిరేచనములుపట్టుకొనునుగనుక పాలిచ్చుచున్నంతకాలమట్టి యౌషధములేవియు తినకుండవలయును. తల్లివద్దపాలున్నయెడల పాల దాది నెప్పుడును పెట్టఁగూడదని యీవఱకే చెప్పియున్నాము. దాది యెంత దేహారోగ్యదశయందున్నను పిల్లకు తల్లిపాలుపడ్డట్టు దానిపాలు పడవు. తల్లియొక్కయు దాదియొక్కయు వయస్సువ్యత్యాసమును బట్టియు, వారిబిడ్డలయీడు హెచ్చుతగ్గులనుబట్టియు, వారిశరీరతత్వము

లనుబట్టియు. తల్లిపాల వెరిగినబిడ్డవ లెపాలిప్పించినబిడ్డ యెప్పుడును౦డదు. దాది తల్లిక౦టె కొన్నివారములు ముందుగా ప్రసవించిన దయినను, దానిపాలవలన బిడ్డకు పిరేచనబద్ధము మొద లయినవి కలుగును. ఆరోగ్యదశయందుండు పాలదాదిపాలే యిట్లు జబ్బుచేయుచున్నప్పుడు తినరానివ స్తువ్రలను తినెడునట్టియు శరీరదార్బల్యము కాని వ్యాధి కాని కలిగినట్టియుదాదిమాటచెప్పనేయక్క అలేదు. ఒక్కతల్లిపాలుమాత్రమే బిడ్డయొక్కవయస్సునకును తత్వమునకునుచేష్టలకును తగినట్టుగామాటి సుఖప్రదముగానుండును. కాబట్టి సాధ్యమయినంతవఱకు పరులచేత పాలిప్పించుటమానిపించి పాలున్న యెడలతప్పక తల్లిపాలేయిచ్చి పెంచ వలెను.

సాధ్యమయినయెడల పసిబిడ్డతల్లులు కొంచెముసేపు బయల మంచిగాలిలో తిరుగుట తల్లికిని బిడ్డకునుగూడక్షేమకరము. ఇల్లువిడిచి పోవుటకు వలనుపడనిపక్షమున పూలచెట్లు మొదలయినవి గల దుర్గంధములేనిదొడ్లలోగాని, తలుపులు తెఱచియుంచి మేడమీదగాని గదులలోగాని పచారుచేయవచ్చును. బొత్తిగా దేహసాధకములేని యెడల తల్లులకు మంచిపాలుండవు. తిరిగివచ్చినవెంటనే బిడ్డకుపాలియ్యక, అరగంటసేపు తాళిమజేయియ్యవలెను. రాత్రులు పరున్నకాలములో బిడ్డకు కూరుచుండిపాలియ్యగూడదు; పరుండియేచన్నుగుడుపవలెను. పగటిపూట మాత్రము కూరుచుండియే చన్నుకుడుపవలెను. సగమువంగి మంచముమీద చేయానుకొని యేటవాలుగా నెప్పుడును పాలియ్యగూడదు. అట్లుచేసినచో రూపము చెడుటయేకాక నడుము పట్టు తప్పిపోవును. తఱుచుగా కోపము తెచ్చుకొనుచుండుట వలనగాని ఆకస్మికముగాశోకసంతోషాదులనుపూనుటవలనగాని పాలుచెడి తల్లికిని బిడ్డకునుగూడజబ్బుచేయునుగనుకమనస్సున నతిదుఃఖమునకుగాని యతిసంతోషమునకుగాని యెడమియ్యకుండవలెను. అంతేకాక పాలి

చ్చెడు మాత యింట పనిపాటులు చేసికొనుచుండవలెను గాని పనిలేక యూరక కూరుచుండరాదు. సాధారణముగాబీదలు కావలసినంతపనిని గలిగియుండుటనుక వారికి మంచి దేహసౌఖ్యము కలిగి తమబిడ్డలకు మాత్రమేకాక యితరులబిడ్డలకుకూడ నియ్యదగినన్ని పాలుండుటయు పనిపాటులు చేయని డబ్బుగలవారి స్త్రీల దేహములుచెడి దుర్బలములయి తమ శిశువులకే పాలుచాలకపోవుటయు, తటస్థించుచున్నది. పని చేయకయధికముగాతినికూరుచుండు స్త్రీలకుతఱుచుగాపాలెండిపోవును ప్రతిదినమును పొట్టనిమిత్తమయి కష్టపడిమితముగాతినుచుండు స్త్రీలకు సామాన్యముగా కావలసినన్ని పాలూరును. కాబట్టి జరుగుబాటుగల వారి స్త్రీలు పనిపాటుచేయక సదామంచములవిూదను పోతబొమ్మల వలె పొదిగిళ్ళను కూరుచుండి కాలము గడుపుచు తాముచెడి పిల్లలను చెడఁగొట్టెడు దురాచారమునువిూనివేసిగృహకృత్యములయందుతగు పాటి దేహపరిశ్రమము చేయుచు తామును బిడ్డలును నాయురారోగ్య వృద్ధిని పొందియుందురని కోరుచున్నాము.

నియమితకాలములలో పాలియ్యక బిడ్డలకు తఱుచుగా చన్ను కుడుపుచుండుటవలన చనుమొనలుపుండ్లు పడుటయు పగులుటయుసంభవించును. ఎఱుఁగనివారు కారణములు తెలిసికోలేక శిశువులు చన్ను కొఱకిరనుకొందురుగాని వారియూహసత్యముకాదు. పాలుకుడిచినతరువాత చనుమొనలు తడిగానుంచుట పగులుటకింకొకకారణము. కాబట్టి శిశువు స్తన్యపానము చేసినతోడనే మెత్తనిగుడ్డతో చనుమొనలను మెల్లగా తడిలేకుండ తుడుచవలెను. ఒకవంతువెలిగారమువు ఏడవంతులు పిండియు మెత్తగానూరిచనుమొనలకురాయుచువచ్చినచోపుండ్లుగాని పగులుటకాని మానును. తులమువావు మంచి తుమ్మజిగురు తెచ్చిచూర్ణముచేసి దానిలోనయిదుధాన్యపుగింజలయెత్తుపటికారపుపొడుముకలిపి దానిని చనుమొనలకు రాయుచువచ్చినను పుండ్లుమానును. తల్లి

చన్నులు పుండుపడ్డప్పుడు సాధారణముగా శిశువునోరుకూడ పుండు పడుట తటస్థించునుగనుక, పయిని చెప్పినపొడుమువలన బిడ్డల కేమియు హాని కలుగక నోరుమానుట కే సహాయపడునుగనుకను, పయినిరాచిన పొడుము తుడిచివేయకయే పిల్లలకు చన్ను కుడుపవచ్చును. నియమిత కాలములోనైనను చన్ను బిడ్డనోటపెట్టకముందు స్తనములలో పాలు న్నవో లేనోచూచి లేనియెడలపాలూరువఱకును తాళియుండవలెను. చనుమొనలు పిండచూచినయెడల పాలున్నదియు లేనిదియుసులభముగా తెలియును. పాలులేనప్పుడు చన్నుకుడుపుచువచ్చినయెడల, తల్లికిచన్ను లెండిపోవుటయు పుండ్లుపడుటయు బిడ్డకు నోరుపూచుటయు విరేచనములు పట్టుకొనుటయు సంభవమగును స్తనములలో పాలుండి బిడ్డ కుడుచుకోని పక్షమున, శిశువున కేదోజబ్బుకలిగియుండునుగనుక వెంటనే వైద్యునకు చూపవలెను. స్తనములలో పాలధికముగానుండి భారముగాను శ్రమగాను ఉన్నయెడల ఆలీవుచమురును ఉడుకులామును సమ భాగములుగా కలిపి దినమునకు మూడునాలుగు పర్యాయములు స్తనములకు రాయవలెను. పాలిచ్చునప్పుడు స్తనములమీద గాలిసోక నియ్యక బట్టమూసియుంచవలెను. రవికలనుగట్టిగాబిగించుటవలన స్తనములు తిన్నగా నెమగకయు చనుమొనలడగిపోయియు పాలుండియు శిశువు కుడుచుకొనుటకు వీలుపడకమా తాశిశువులకిరువురకును చెఱుపు కలుగును గనుక రవికలను మిక్కిలి గట్టిగాబిగింపక కొంచెమువదులు గానే ముడివేయుచుండవలెను.

తెలివిమాలిన స్త్రీలు తమ బిడ్డల కించుమించుగా విరామము లేకుండ చన్నుకుడుపుటచేత, అట్టివారిలో పలువురకు మూర్ఛ సహితము రావచ్చును. పాలిచ్చెడి తల్లికి బలహీనముగానుండి మూర్ఛ వచ్చునట్లు కనబడినయెడల, అదియే తల్లియొక్క సారమంతయుబిడ్డ లాగుకొనుచున్నట్లు నిదర్శనము గనుక బిడ్డకప్పటినుండి తల్లిపాలతోడి

పాటుగా ఇతరాహారము సహితము పెట్టుచుండవలెను. అప్పటికినితల్లికి సోలిపోవునట్లు దుర్బలముగానుండునట్టి గుణము తగ్గనియెడల, బొత్తిగా చన్నుగుడుపుట మానివేయవలెను. బిడ్డలు పాలువిడిచిపెట్టని యవస్థలో తల్లికి విరేచనముల కౌషధము లిచ్చుచుండినయెడల మూతాశిశువుల కిద్దఱికిని కూడ జబ్బుగనుక, సాధ్యమయినంతవఱకు బలమయిన భేదిమందు లేవియు నియ్యఁగూడదు. ఎప్పుడైననావశ్యకము తటస్థించినయెడల కొంచెము చిట్టాముద మియ్యవచ్చును. తల్లికి మలబద్ధముగానుండినయెడల, కొంచెము తేనెనాకించవలయును. అందువలన విరేచనమగుటయేకాక దేహమునకుఁగూడమంచిగలుగును. ప్రాతఃకాలమునసే నిర్మలమయిన చల్లనినీళ్ళు చెంబెడు లోపలికిచ్చుటవలనఁగూడజాడించి విరేచనము కావచ్చును. చలినీళ్ళులోపలి కిచ్చుటకూడదని కొందఱు భ్రమపడినను, దానివలననేవిధమయిన యపాయమునుగలుగక మేలే కలుఁగును.

బిడ్డను గర్భములో తొమ్మిదిమాసములు భరించునట్లే తొమ్మిదిమాసములవఱకు మాత్రమే తల్లి బిడ్డకు చన్నుకుడుపవలెను. శిశువునకు నవమాసములు రాకమునుపే చన్నిచ్చుటమాన్పినయెడల, శిశువునకుకండసత్తువకలుగదు;నవమాసములుదాటినతరువాతఁగూడ చన్నుగుడుపుచుండినయెడల బిడ్డ పాలిపోయి బోలుశరీరము కలిగి బలహీనమగును. పదవనెలను పాలువిడిచిన శిశువులే సాధారణముగా నధిక దేహారోగ్యము కలవారయి యుందురు. చిరకాలము పాలిచ్చుటవలన తల్లికిని పిల్లకునుకూడ చెఱుపుకలుగును. ఆరోగ్యదశలోనున్న మూతాశిశువులవిషయమయి తొమ్మిదినెలలు దాటఁగానేచనుగుడుపుటమాన్పవలసినను, తల్లి బలహీనముగానున్నయెడల నాఱునెలలుదాటఁగానే బిడ్డకు తల్లిపాలుమాన్పవచ్చును; శిశువు వ్యాధిచే బాధపడుచుండిగాని బలహీనపడిగానియుండినయెడల సంవత్సరముదాటువఱకును స్తన్యము

నిచ్చుచుండవచ్చును. అటుపిమ్మట స్తన్యపానము చేయ నిచ్చుటమాత్ర మెటువంటి స్థితిలోనుగూడ తల్లికిని బిడ్డకునుగూడ తప్పక చెఱుపు చేయును. తల్లిపాలెక్కువబలమని భ్రమపడి సంవత్సరము దాటినతరు వాతఁగూడపాలిచ్చుచుండినయెడల, తల్లితఱుచుగాబలహీనపడియెండి పోవుటయేకాక యప్పుడప్పుడు చెవుడునుమూర్ఛగుణమునుగూడపుట్టు ను; తల్లి గతి యట్లుండఁగా శిశువున కజీర్ణము, పాలిపోవుట, బలహీనత, కలిగి యకాలమరణము సంభవించును. ఒకవేళ బ్రతికినను, ఊచకాళ్లు పడి, ఱొమ్మెండిపోయి, దుస్థితిలోనుండును.

తొమ్మిదినెలలు దాఁటఁగానే స్తన్యమువాన్పువలసినను, ఆపనిని క్రమక్రమముగాఁ జేయువలెనుగాని యొక్కసారిగాఁ జేయఁగూడదు. మొట్టమొదట చన్నుగుమపుట తగ్గించుచువచ్చి, అన్నము కొంచెము హెచ్చుచేయుచురావలెను; అటుపిమ్మట రాత్రులమాత్రమే చన్ను గుమపుచురావలెను; కడపట రెండుమూఁడునెలములు పిల్లను తగినవారి సంరక్షణములోవిడిచి తల్లి బంధువులయింటికిఁబోవుటగాని తానింటనే యుండి బిడ్డనే బంధువుల యింటికిఁ బంపుటగాని చేయవలెను. అట్లు చేయుట తటస్థింపనిపక్షమున, బిడ్డను తనగదిలో పరుండఁ బెట్టుకొనక మఱియొకగదిలో తగిన బాధ్యతగల స్త్రీయొద్ద పరుండఁ బెట్టవలెను. ఇట్లు చేయుటవలన శిశువునకు పాలయలవాటు తప్పిపోవును. పగలు శిశువు దగ్గఱనుండి పాలయలవాటుతప్పించుటకు శక్యము కానియెడల, చనుగుడుపుటకుముందుగా రెండుమూఁడునీటిబొట్లలోకొంచెము ముసాం బర మఱిగఁదీసి చనుమొనలకు కొంచెమురాచుకొనవలెను. అట్లుచేసిన యెడల, శిశువు చన్నునోటపెట్టుకోఁగానే విడిచిపెట్టియుమ్మివేసి రెండు మూఁడుసారులలో రోఁతపుట్టి చనుగుడుచుట మానివేయును. బిడ్డకు చన్నిచ్చుట మానివేసినతరువాత తల్లి పాలుపిండివేయఁగూడదు; పిండి వేసినయెడల మరలమరల నూఱుచుండును. స్తన్యము నిండుగానుండి

కొంచెము బాధగానున్నను, దానిజోలికి పోక శాంతముగా నోర్చి యుండినయెడల క్రమక్రమముగా పాలుతగ్గిపోయి అయిదాఱు దినము లలో పాలెండి పోవును. అట్లు తగ్గక మూడుదినము లయినతరువాత కూడ పాలునిండుగానుండి బాధగానున్నయెడల, ఆలీవుచమురినుడుముకు లామును సమభాగములుగా గలిపి నాలుగుగంటల కొకపర్యాయము దానితో మెల్లగా స్తనములు రుద్దినయెడల బాధ పోవును. చనుగుడు పుట మానివేసినతరువాత పాలుపూర్ణముగా నెండిపోకకొందఱికికొన్ని వారములవఱకును కొందఱికి కొన్నిమాసములవఱకును గూడ కొంచెముగా నుండును. అట్లుండుటవలన నేవిధమయిన చెఱుపునులేదు.

శిశువునకు పాలుమాన్పవలసిన కాలము రాకముందే చెవులలో ధ్వని, కన్నులు చీకట్లుక్రమ్మినట్లు, కనుగ్రుడ్లు నొప్పిపెట్టుట, తలదిమ్ము; ఒడలు జల్లుమనుట, ఆకలిపోవుట, గుండెలుకొట్టుకొనుట, బలహీనత, అజీర్ణము, మలబద్ధము, ఎడమప్రక్కనొప్పులు, నడుములాగుట, మొగము తెల్లపడుట, చీలమండలువాచుట, అతిశ్వాసము, మొదలయినవానిలో నేవైన మూడునాలుగు తల్లికిగలిగి, పాలిచ్చినప్పుడెల్ల నవి యెక్కువయినయెడల వెంటనే శిశువునకు తల్లిపాలుమాన్పించి, శరీరారోగ్యము గలపాలదాదినిపెట్టి పాలిప్పించవలెను. అట్లుచేయక యులక్ష్యపెట్టిన యెడల, తల్లికి జ్వరయుక్తమగు హృదయరోగముగాని వచ్చి యపాయము గలుగును; పిల్లకును పాలుచాలనందునను, చాలినను మంచివికానందు నను, జ్వరాములువచ్చి శరీరముచిక్కి చావు సంభవించును.

ఉన్నట్టుండి యాకస్మికముగా చన్నులలో పాలు విస్తారముగా తగ్గిపోయినయెడల, తల్లికి గర్భము నిలిచిన ట్లూహింపవచ్చును. అట్లు కమ్మపుచ్చినతరువాత పాలు కుమ్మపు తల్లికిని పిల్లకును కూడ నపాయకరము. తల్లికి గర్భపాతముకూడ కలుగవచ్చును. కాఁబట్టి బిడ్డ పాలు మానతగిన స్థితిలోనున్నపక్షమున తక్షణము పాలుమాన్పవలెను; అట్లు

కాకయింకను పాలుత్రాగవలసినస్థితిలోనేయున్నపట్టుమున, మంచిపాల
దాదినిపెట్టి పాలిప్పించవలెను.

సామాన్యముగా స్త్రీలకు ప్రసవించిన తొమ్మిది మాసములకు
మరల ముట్లారంభమగును. అట్లారంభమయినతరువాత పాలు తగ్గుట
యేకాక బలప్రదము కాకపోవును. కాబట్టి వెంటనే శిశువునకుపాలు
మాన్పవలెను. అట్లుమాన్పక పాలుత్రాగనిచ్చుచుండినయెడల, శిశువు
పాలుత్రాగి బలియుటకు మాఱుగా దినదినక్రమమున చిక్కిక్షీణించి
యెదుగక తొమ్మిదినెలలునిండినప్పు మున్న దానికంటెనుబలహీనముగా
నుండును. చనుమొనలు కదుములుగట్టి పుండ్లుపడి యిందులు వేసినను
శీఘ్రముగా మానినప్పుడుగాని, ఱొమ్ము, నెత్తురుక్రక్కుట, గుండెలువిస్తా
రముగా కొట్టుకొనుట, నిస్త్రాణచేసెడువ్యాధి, మొనలయిన వానిలో
నేదయినను కలిగియున్నప్పుడుగాని, వెంటనేతల్లిపాలుమాన్పించి దాదిని
పెట్టవలెను. పాలదాదిని పెట్టుటకు ముందు దాని నడతను దేహస్థితిని
చక్కగా విచారించి మఱి పెట్టవలెను.—దాదియు దానిబిడ్డయుమంచి
యారోగ్యదశలోనుండవలెను; దానిబిడ్డయొక్కయు పాలిప్పింపఁదలఁ
చిన బిడ్డయొక్కయు వయస్సు సాధ్యమయివంతవఱకు సమానముగా
నుండవలెను; జ్వరముగాని యంటువ్యాధులుగాని యున్నది పనికిరాదు.
స్ఫోటకము మొదలయిన యంటురోగములు వచ్చినప్పుడు పాలదాది
యొద్దనుమాత్రమేకాక తల్లియొద్ద సహితము పిల్లను పాలు త్రాగింపఁ
గూడదు; దగ్గఱకైనను తీసికొనిపోఁగూడదు. బిడ్డకుపాలుమాన్పుచున్న
దశలో తల్లిమితభోజనము చేయుచు, కారముగలవస్తువులనుపిండివంట
లను తినక, సమ స్థమయిన మఱుచేసెడు పదార్థములను దగ్గఱకుఁ
జేరనీక, జాగరూకతతో నుండవలెను; పానకము మొదలయినద్రవపదా
ర్థములను మిక్కిలి తక్కువగాపుచ్చుకొనవలెను; సాధ్యమయినంతవఱకు
బిడ్డకంటఁబడుచుండుటయు బిడ్డకు తనమాట వినఁబడు, చుండుటయు

తప్పింపవలెను వెచ్చవెచ్చగానుండుహారతికర్పూరము వేసికాచినచముర
దినమునకు మూడుసారులు స్తనములకు పూయవలెను. పాలు మాని
వేసినతరువాత మరల నెప్పుడును చన్ను బిడ్డనోట పెట్టరాదు. అట్లు
తెలివిమాలి పెట్టినయెడల బిడ్డకు విరేచనములును, తల్లికిచనుమొనలు
పుండ్లుపడుటయు సంభవమగును.

ఐదవ ప్రకరణము.

శిశుసంరక్షణము.

శిశువు జనన మొందినతరువాత బొడ్డుకోయఁగానే వేఁడినీళ్ళను
చన్నీళ్లనుగాక గోరువెచ్చగానుండునీటితో శరీరము మెల్లగాకడిగిబిడ్డకు
నీళ్లుపోయవలెను. చన్నీళ్ళుపోసినయెడల, బిడ్డకు కన్నులొఱియుటగాని
రొంపపట్టుటగాని, విరేచనములుగాని సంభవింపవచ్చును; ఉడుకునీళ్ళు
పోసినయెడల, బిడ్డ బలహీనపడి వ్యాధికిస్థానమగును. కాఁబట్టి యెప్పు
డునునులివెచ్చనినీళ్ళేపోయుచుశీతకాలమునందుకొంచెము వేఁడిహెచ్చు
గా నుండులాగునను వేసవికాలమునందు మఱింత చల్లఁగానుండులాగు
నను నీళ్ళతొలుపుచురావలెను. శిశువులకుపోసెడునీ రప్పుడు పితికిన
పాలుండు దానికంటె కొంత సెచ్చగానుండవలెను. అప్పుడుపుట్టినశిశువు
నకు వెన్నకాని చముఱుగాని రాచి దేహమునిండనంటుకొనియుండెడి
జిగుఱుపదార్థము పోవునట్లు మెల్లగా రుద్ది వేడినీళ్ళ పోయవలెను.
ఆజిగుఱుపదార్థము పోక దేహమున నట్టియున్నయెడల, చిడుముగాని
చెమటపొక్కులుగాని లేచును. శిశువునకుదయకాలమునప్రతిదినమును
తప్పక నీళ్ళుపోయవలెను. నీళ్ళుపోయుటకు ముందుగా తలతడుపుట
మంచిది; అటుపిమ్మట శిశువునుతొట్టెలోనుగమువఱకునీళ్ళుపోసియందు
లోఁ గూరుచుండఁబెట్టి యెడమలు తోమినను తోమవచ్చును. చంకలు

గజ్జలు మొదలయిన స్థలములో ముట్టికి యెంతమాత్రము లేకుండు నట్లు చక్కఁగా ఉద్దవలెను. నీళ్ళుపోయఁగానే శిశువును నాననియ్యక శుభ్రమయినపొడిగుడ్డతో శరీరమంతయుఁతుడిచి, మఱియంతముఖ్యముగా చెవులలోతడియెంతమాత్రమును లేకుండఁ జేయవలెను. రెండవమాసము వచ్చిన తరువాత శిశువు దుర్బలముగా కనఁబడనిపక్షమున, స్నానము చేసెడు జలములో చేరెడు ఉప్పువేసి నీళ్ళు పోయుచువచ్చిరేని శిశువు నకు బలము కలుగును. శిశువులకు ప్రక్కవేసెడునట్టిగాని, కప్పెడునట్టి గాని బట్టలు చవుకపెట్టి యుతుకఁగూడదు. చాకలివాండ్రుడాగుడ్డలకు చవుక పెట్టిన యెడల శిశువులకు చిరుము పట్టును; ఉదయమున పాలియ్యక మునుపే శిశువును స్నానము చేయించవలెను. పాలిచ్చినతరువాత నీళ్ళుపోయుచు వచ్చెడుపక్షమున, శిశువున కజీర్ణమును, కడుపు నొప్పియు, కలుగును. నీళ్లుపోసి తుడిచిన తరువాత తల్లి తన చేతులు నొండొంటితోరాచి యావెచ్చినిచేతులతో శిశువు దేహమునురాచుట యారోగ్యప్రదము. ప్రతిదినమును స్నానముచేయించుట దేహమునకు బలమును సుఖమును కలిగించుటయేగాకశరీరమును దృఢపఱిచిపుష్టిని గలుగఁజేయును గనుక, తల్లు లెప్పుడును తమబిడ్డల కనుదినము నీళ్ళు పోయుటలో నశ్రద్ధచేయఁగూడదు.

బొడ్డు కోసినతరువాత దానికొకగుడ్డచుట్టియుంచవలెను. కోసిన బొడ్డుదారములోనుండి నెత్తురువచ్చుచున్నట్లుకనఁబడినయెడలవెంటనే దానికి గుడ్డచుట్టి దారమును బిగించి నెత్తురు కారకుండఁజేయవలెను. బొడ్డుసాధారణముగా నయిదాఱుదినములలోను, ఎక్కడనో కొందఱికి పదిపదునేనుదినములలోను, ఊడిపోవును. అది తనంతటయు కసమయములో నూడిపోనిపక్షమున, ఊడిపోవువఱకును వేచియుండ వలసినదే గాని దానినూడఁదీయుటకయి యెంతమాత్రమును ప్రయత్నముచేయరాదు. సామాన్యముగా మంత్రసానులు బొడ్డునుబలవంతముగానూడఁ

దీయుటకు పరియత్నించుటచేత బొడ్డు వాచిపుండుపడుటసంభవించును. కనుక, మంత్రసానులు బొడ్డుజోలికిపోకుండునట్లు జాగ్రత్త పెట్టవలెను.

శిశువుల యారోగ్యమునకు శుద్ధవాయునత్యావశ్యకము. పుట్టింట్లలోనికి మంచిగాలి రాకపోవుటచేతనే యీదేశములో శిశువులనేకులు పుట్టినమొదలుకొనే మృతినొందుచున్నారు. మంచిగాలిరాని యిఱుకుగదులలోపెట్టి పొగలు మొదలైనవిపెట్టి యున్నగాలిని కూడ చెడగొట్టుచుండుటచేత నొక్కశిశువులకు మాత్రమే కాక తల్లులకు సహితము తఱుచుగా శిశుప్రాగతియే పట్టుచున్నది. పుట్టింట్లతలుపులన్నియు మూసియుంటవలనను, ఇరుగు పొరుగుల స్త్రీలందఱును గదిలో గుంపులు గుంపులుగా పోగగుటవలనను, కుంపట్లు పెట్టుటవలనను, గాలి చెడిపోవుటచేతనే సాధారణముగా మాతాశిశువులకుమరణములు సంభవించుచున్నవి. కాబట్టి డెన్నెన్మవచ్చినదనియు,సందుకొట్టినదనియు, భ్రమించక శిశువులయారోగ్యమునకు పురిటింట్లలోశుద్ధవాయువు చాలినంతవఱకు ప్రసరించకపోవుటయే ముఖ్యకారణమని తెలిసికొని ప్రసవమైనగదులలో గాలిశుద్ధముగానుండుటకు తగినప్రయత్నములన్నిటిని జేయవలెను. ఈప్రకారముగాఁ జేసినయెడల, పురిటిదినముల లోపలనే సంభవించెడు తల్లులయొక్కయు బిడ్డలయొక్కయు మరణములు సగము తగ్గిపోవచ్చును.

శిశువుల మరణమున కింకొక కారణము పసిపాపలకు కాలనియమములేక యిష్టమువచ్చిన యాహారమును పెట్టుచుండుట. మూడు సంవత్సరముల ప్రాయమువచ్చువఱకును శిశువులకు బలమయిన యాహారమేదియు పెట్టఁగూడదు. ఈదేశములో తల్లిదండ్రులనేకులు భోజనసమయమునందు చంటిబిడ్డలను తమవద్దఁగూరుచుండఁ బెట్టుకొని తాము తినెడియాహారమునే వారికిని బెట్టుచుందురు.అట్లుచేయుటవలన కోమలములైన పసిబిడ్డల జీర్ణసాధనములు చెడి యందుమూలమున

పలువిధములయిన వ్యాధులు సంభవించి మరణములుకూడసంప్రాప్తములగును. కాబట్టి పసిపిల్లల కాహారము పెట్టు విషయములో మిక్కిలి జాగరూకులయి యుండవలెను.

అప్పుడు పుట్టిన శిశువునకు మూడునాలుగు గంటల వేపటివఱకు నాహారమక్కఱలేదు. మూడునాలుగు గంటలవేపయి తల్లికి ప్రసవించినబడలిక తీఱంగానే శిశువునకు పాలు కుడుపవలెను. తల్లులు పలువురు పాలుపడలేదని చెప్పి మూడవదినమువఱకును తాము పాలియ్యక, ఆవుపాలను పోయుచుందురు. అట్లుచేయుట క్రమమయినపని కాదు. ప్రసవించినది మొదలుకొని తల్లికి కొంచెముగా పాలుండును. బిడ్డను కుడుపుటచేత పాలుపడి వృద్ధియగును. కాబట్టి బిడ్డకువెంటనే తప్పక చన్నుకుడుపవలెను. తల్లియొక్కయప్పటిపాలు శిశువునకు మిక్కిలిబల ప్రదమగుటయేకాక, విరేచనమగునట్లుచేసి దేహమునుశుద్ధిపఱుచును. దయామయుడయిసర్వజ్ఞుడయిన యీశ్వరుడుపసిపాపలక్షేమమునకే యీయాహారము నుద్దేశించెనని యెఱుగక మూఢత్వముచేతనున దేశములో హేలియనివారనేకులు మొదటి మూడుదినములును బిడ్డకు తల్లి పాలనుమాన్పించి యావుపాలనిప్పింతురు. తల్లికి పాలున్నయెడల, ఆవు పాలనిప్పించుట యెంతమాత్రమును యుక్తముకాదు. తల్లిచన్నుగుడిపినను పండ్రెండు గంటలకాలములోపల పాలుపడనిపక్షమున, అప్పుడు మాత్రము రెండువంతుల వేడినీళ్ళలో నొకవంతావుపాలుకలిపిదానిలో కొంచెము పంచదారవేసి నాలుగుగంటల కొకపర్యాయము శిశువునకు కొంచెము కొంచెముగా నిచ్చుచుండవలెను. అటుతరువాత తల్లికిపాలు పడ్డంగానే యావుపాలను మాన్పవలెను.

బిడ్డకురెండుమూడుదినములవఱకునుచన్ను కుడుపకపోయినపక్షమున, శిశువు బలహీనపడుటయేకాక తఱుచుగా చన్నుకుడువనుసహితముకుడువకపోవును. అంతేకాక యావులకుండెడిజున్ను పాలవంటిచిక్కని

జిగురుపాలను శిశువుపీల్చకపోయినయెడల, చనుమొనలుకదుములుగట్టి పుండ్లుపడి తల్లికి మిక్కిలి యాయాసము సహితము కలుగును. అదిగాక బిడ్డకు వెంటనే చన్నిచ్చుటవలన ప్రసవానంతరము వచ్చెడునొప్పులు తక్కువగుటయే కాక రక్తము ప్రవహించెడి యవకాశము కూడ తగ్గిపోవును.

పాలు పడినతరువాత తల్లి బిడ్డ కొకచన్నుతరువాతనొకచన్ను చొప్పున మార్చుచు, పాలియ్యవలెనేకాని యెప్పుడు నొకచన్నుమాత్రమే కుడుపరాదు. కొన్ని కారణములచేత కొందఱు పిల్లలకొక్కచన్ను మాత్రమే కుడుచుకొనుట కిష్టమున్నను, తల్లియాయలవాటును సాగనియ్యకూడదు. కొందఱు తల్లులు బిడ్డలకదేపనిగా పాలిచ్చుచుందురు. ఈమురాచారమువలన తల్లికిని బిడ్డకునుకూడ చెఱుపుగలుగును. క్రొత్తగిన పాలఱుగుటకు కొంతవిశ్రాంతి యవశ్యముగా కావలెను. మొదటినెలలో పగలు నాలుగుగడియల కొకపర్యాయమునురాత్రి జామున కొకపర్యాయమును పాలిచ్చుచుండవలెను; రెండవనెలలో పగలు రెండుగంటల కొకసారి పాలిచ్చుచుండవలెను. ఈప్రకారముగానే నెలలుగడచినకొలఁదిని క్రమక్రమముగా కాలమును హెచ్చించుచువచ్చి కడపటి నాలుగు గంటల కొకసారిమాత్రము పాలిచ్చువఱకును దీసికొని రావలెను. ఈ ప్రకారముగానే రాత్రులుకూడ కాలమును హెచ్చించుచువచ్చికొన్ని మాసము లయినతరువాత పరుండఁబోవునప్పుడొక్కసారి యిచ్చిమరల తెల్లవాఱుజామునమఱియొకసారి యిచ్చుచుండుటచాలును. తల్లినియమితకాలములో మాత్రమే పాలిచ్చుచునచ్చినయెడల, శిశువుసహితము దాని కలవాటుపడి యాకాలమునకుఁదప్ప పాలు కోరకుండును. పాలెంతయెక్కువగానిచ్చిన బిడ్డకంత యెక్కువబలము కలుగుననియెంచి కొందఱు తెలివి లేమిచేత తమకుందు ప్రేమాతిశయమునుబట్టి బిడ్డకు మాటిమాటికి పాలిచ్చుచుందురు. మఱికొందఱు తల్లులు బిడ్డయేడ్చి

నప్పుడెల్లను చన్ను నోటఁబెట్టుచుండుము. ఏడ్చుటకు కారణమొక్క యాఁకలి యగుటమాత్రమే కాదు. పాలెక్కువయైనను, కాఁకచేసినను జలుబుచేసినను, ఏదైననొప్పియెత్తినను, కూడ బిడ్డ యేడ్చును. అప్పుడెల్లను పాలిచ్చుచువచ్చినయెడల, పాలెక్కువయయి యజీర్ణముకలుగుటయు, కడుపుబ్బుటయు, కడుపులోశూలపుట్టుటయు, వమనములువెళ్ళుటయు, విరేచనములగుటయు, సంభవించును. ఇట్లధికముగా పాలిచ్చుటచేతనే మనదేశములో ననేకశిశువులు చచ్చుచుందురు. పాలు కుడుపు నప్పుడు శిశువు చన్ను వదలివేయఁగానే పాలిచ్చుటమానివేయవలెను. బిడ్డ పాలుత్రాగి నోటిలోనిచన్ను విడిచిపెట్టుట తగినన్ని పాలుత్రాగి తృప్తిపొందెననుటకు నిదర్శనము. శిశువు నడ్డముగా పరుండఁబెట్టి పాలియ్యఁగూడదనియు, తల మొదలయినపయి భాగము పయికిని మొల మొదలయిన క్రిందిభాగము క్రిందికిని నుండులాగున నేటవాలుగాఁబట్టి పాలియ్యవలయుననియు, ఈనఱకే చెప్పియున్నాముగదా! ఇట్లుచేయుట చేత త్రాగినపాలు సులభముగా కడుపులోనికిపోవుటయే కాక కక్కుకొనుట మొదలయినవి సంభవింపవు. ఏహేతువుచేతనైనను తల్లివద్ద బిడ్డకు కావలసినన్ని పాలులేకపోయిన పక్షమున, ముఖ్యముగా రాత్రుల యందుకొంచెమాపాలియ్యవచ్చును. శిశువు జననమొందినతరువాత నయిదాఱుమాసముల వఱకును తల్లిపాలుతప్ప మఱియేవిధమైన యాహారమును పెట్టఁగూడదు. అటుతరువాత వేఁడినీళ్ళను, ఆవుపాలును, సమభాగములుగాకలిపి దానిలో కొంచెము పంచదార వేసి యియ్యవచ్చును. పాలెప్పుడు నొక్కయాపువిగానే యుండవలెనుగానిదొరకిన చోటనెల్ల నాపుపాలనడిగిపోయరాదు; అంతేకాక యాపుపాలు కొంచెముసేపటిక్రింద పితికినవిగా నుండవలెను గాని నిలువ యున్నవి మంచివికావు. ముందుగా వేఁడినీళ్ళుకాఁచి దానిలో కొంచెము పంచదార వేసి చక్కగా కలిసినతరువాత, కాఁచనిపచ్చియాపుపాలనావేఁడి

నీటిలో పోసి కలుపవలెను. అంతేకాని పాలుకాచి తరువాత నీళ్ళలో కలుపగూడదు. పయివిధముగా నీళ్ళును పంచదారయు కలిపినపాలు మాత్రమే తల్లిపాలతో సమానముగానుండి శిశువునకుబలప్రదమగును. నీళ్లు కలుపని కాగినపాలు పోసినయెడల బిడ్డలకజీర్ణమును మలబద్ధమును పుట్టి, పెక్కుజబ్బులు కలుగును. శిశువున కేడుమాసములు వచ్చువఱకును పిండి కలిగిన యాహారమును దేనిని బెట్టరాదు.

శిశువునకుపాలుమాన్పినది మొదలుకొనికాని, ఆఱు నెలలుదాటినతరువాతనన్నప్రాశనముచేసినదిమొదలుకొనికాని, అన్నము, రొట్టె, పిండివంటలు మొదలయినవి పెట్టుచుండగూడదు. తిన్నగానమలుటకు చేతకానట్టియు జీర్ణసాధనములు పూర్ణముగా నేర్పడనట్టియు ఆకాలమునందు గట్టియాహారమును పెట్టినయెడల, తిన్నగానజగకవిరేచనాదులు కలుగును. కాబట్టి శిశువులకు పెట్టెడి యాహార మిక్రింద చూపఁబడెడు విధములలో నేదోయొకరీతిగానుండుట యారోగ్యప్రదము—

(1) అరసేరు మెత్తని బియ్యపుపిండి నొకగుడ్డలోవేసి గట్టిగా మూటకట్టి, అమూట చక్కగా మునిగి కొంచెము పయికి నీరుండు నట్లుగా గిన్నెలో నీరుపోసిపెట్టి సన్ననిసెగమీఁద నాలుగైదుగంటలసే పుడుకనిచ్చినయెడల, అది పసిబిడ్డల కనుకూలమైన యాహారమగును. పయినిచెప్పినట్లుడికినతరువాత గుడ్డమూటను నీళ్ళలోనుండితీసి మూట విప్పి, బెరడుకట్టినపయిభాగమును తీసివేసి లోపలనున్న మెత్తని యుడికిన పిండిని పాలుమొదలయినవిచేర్చి శిశువులకు పెట్టవచ్చును.

(2) కారన్‌ఫ్లోర్ (సీమజొన్నపిండి) రెండుడబ్బులయెత్తు తెచ్చి నాలుగైదుడబ్బులయెత్తు చన్నీళ్ళలోపోసి చక్కగాకలిపి, దానిలో నరసేరు సలసలకాగిన వేఁడినీళ్లుపోసి నాలుగయిదు నిమిషములసేపు నిప్పుమీఁదపెట్టి గరిటెతో కలియఁబెట్టినపక్షమున, అదిజావవలెనయి శిశువులకు మంచియాహారమగును. దానిలో కొంచెముపటిక పంచదార

పొడుము వేసి పిల్లలకు పెట్టవచ్చును. దానిలో అవుపాలుపోసిననుపోయ వచ్చును.

(3) మంచిసన్నబియ్యము తెచ్చి గంటసేపు నీళ్ళలో నానిచ్చి తరువాత చక్కగా బియ్యముకడిగికడుగువడిపి వేసి, ఆబియ్యమును తేట నీటిలో మెత్తవఉకునుడుకనిచ్చి, అప్పుడు పటికబెల్లము కొంచెము వేసి గంజితో జావయగువఉకును ఉడుకనిచ్చి క్రిందికిదింపి, మూడవ వంతు పాలు వేసి శిశువులకు పెట్టవచ్చును.

(4) శిశువునకు జీర్ణశక్తి తక్కువగానున్నయెడల, జావ యీ రీతిగా జేయవలెను. నాలుగయిదు గరిటెల నీళ్ళలో రెండుడబ్బుల యెత్తు మెత్తని వరిపిండివేసి చక్కగాకలిపి, నాలుగయిదు గరిటెల పాలు పోయివుడకపెట్టి తిన్నగా కాగినతరువాత దానిలో పంచదార వేసికలియబెట్టి, అప్పుడాపాలలో ఆవఉకు సిండికలిపియుంచిన నీళ్ళుపోసి యిరువది నిమిషములసేపు సన్నసెగమీదనుడుకనిచ్చి దింపి శిశువునకు పెట్టవచ్చును.

శిశువున కాఱుమాసములు దాటుకమునుపు పిండి కలిసిన యాహార మేదియు పెట్టగూడదు. ఈయాహారము లెప్పటికప్పుడుక్రొత్త గా చేసి గోరువెచ్చగా నుండగానే పెట్టవలెనుగాని బొత్తిగా చల్లార నియ్యగూడదు. పాలునిలువయుంచిన వయినయెడల పులిసిపోయి శిశు వునకు జబ్బుకలిగించునుగనుక, సాధ్యమయినంతవఱ కాపూట పిండికిన పాలనే పోయుచుండవలెను. పాలలోగాని జావలోగాని పంచదార విస్తారము వేయగూడదు. పంచదార విస్తారముగా వేసినపక్షమున అరికలి మందమగును. శిశువుల యాహారములో నుప్పు కొంచెము కలుపుట మంచిది. ఉప్పువలన నాహారమునకు రుచి కలుగుటయేగాక, ఆహారము సులభముగా జీర్ణమయి ప్రేగులలో సులిపురుగులు మొదల యినవి పుట్టకుండును. తల్లిపాలు విడువకున్న కాలములో శిశువునకు

దినమునకు రెండుపర్యాయములకన్న నెక్కువసారు లాహారము పెట్టఁ గూడదు. ఆరెండుసారులు సహిత మాహారము కొంచెముగా పెట్ట వలెను.

రోగాదికారణములచేత తల్లియొద్ద స్తన్యము లేనిపక్షమున, శిశువునకు పోతపాలు పోయుటకంటె పాలదాదినిపెట్టి పాలిప్పించుట శ్రేయస్కరము. పాలదాదిని పెట్టకముందు దానిదేహారోగ్యమెట్టిదో, దాని వద్ద కావలసిన్ని పాలున్నవోలేవో, దానిశిశువుకూడ పాలిప్పించెడు బిడ్డతో సమానవయస్సును కలిగియుండెనోలేదో, విచారించిమఱి పెట్ట వలెను. దానివద్ద ఱొమ్ము మొదలయిన రోగములున్నను, చర్మము మృదుమచ్చలు పుండ్లు మొదలయినవియున్నను, తగిన్ని పాలు లేకపోయినను, శిశువు పానముచేయుటకు చాలినంత పొడవుగల చనుమొనలులేకపోయినను, చనుమొనలు పుండ్లుపడియున్నను, దానిశిశువు వయస్సును పాలిప్పించెడుశిశువువయస్సును ఇంచుమించుగాసమానము కాకపోయినను, అదిముట్లగుచున్నదయినను, దానిబిడ్డ బలహీనముగా నున్నను నోరుపూచియున్నను, అటువంటిపాలదాదినిపెట్టుకొనక మానివేయవలెను. పాలదాది యిరువదిమైదుసంవత్సరములకు మించని వయస్సుగలదయి యుండుట మంచిది. కొందఱివద్ద పాలున్నను త్రాగుటకవి వేగిరము శిశువునోటికి రాకుండును. అటువంటిసమయములో శిశువాహారముచాలక కృశించిపోవును. కాబట్టి పాలదాదిచూమ్మున శిశువునోటఁబెట్టినతరువాత వెంటనే శిశువునొకసారిపైకిదీసి నోటిలో పాలున్నవో లేవో పరీక్షించిచూడవలెను. బిడ్డయేడ్చినప్పుడేమ్ము మానుటకయి పాలులేకపోయినను వట్టిచూమ్మునుగాని వ్రేలినిగాని నోట పెట్టి కుడుపుదురు. అట్లు చేయుటవలన బిడ్డకు విరేచనములు మొదలైనవి కలుగునుగనుక, తల్లిగాని దాదిగాని యెప్పుడును వట్టిచన్ను కుడుపరాదు. పాలిచ్చుచున్నదినములలో దాదిగాని తల్లిగాని యెనా

రోగ్యకరమయిన యాహారమునుతినక పథ్యముగానుండవలెను. కాక చేసెడువస్తువులను తినఁగూడదు; రాత్రి మిక్కిలి ప్రొద్దుపోయిన తదు వాత భోజనముచేయఁగూడదు. రాత్రి పదిగంటలు దాఁటినతరువాత మేలుకొనియుండరాదు. ప్రాతఃకాలమునసే నిద్రలేవవలెను; కొంచెము సేపు మంచిగాలిలో తిరుగుచుండవలెను. కోపము మొదలయిన మనో వికారమువలనఁగూడ పాలు చెడిపోవునుగనుక, కోపస్వభావముగలిగి చిఱచిఱలాడుచుండెడుదాని నెప్పుడును పాలదాదినిగాఁ బెట్టరాదు.

తల్లివద్దపాలులేక పాలదాదిని పెట్టుటకు శక్తి లేనప్పుడునుమంచి పాలదాది దొరకనప్పుడును పయినిజెప్పినరీతిని పోఁతపాలుపోయవలెను. గాడిదపాలించుమించుగా తల్లిపాలను పోలియుండునుగాన శిశువులకవి యారోగ్యప్రద మయినను, అవి దొరకుట కష్టమగుటచేత వానిని మానవలెను.అటుతరువాత మేకపాలుశ్రేష్ఠమైనవి. అయిననుమేకపాలు బలమైనశిశువులకుగాని పడవు. కాఁబట్టి మంచియావుపాలలో వేఁడి నీళ్ళను సమభాగముగాకలిపి దానిలో కొంచె ముప్పువేసి కొంచెము తియ్యఁబడునట్లుగా పటికపంచదారపొడుము వేసి పాలబుడ్డిలో పోసి శిశువు కుడుచుకొనునట్లు చేయవలెను. పాలబుడ్డిని ప్రతిదినమునుకడిగి శుచిగానుంచవలెను. పాలబుడ్డిదొరకనియెడల గిన్నెతోనేపోయవచ్చును. పాలేపూటకాపూట పితికినవిగానుండవలెననియు, ప్రతిదినమునొక్క యావుపాలే పోయవలయుననియు, పాలుకొనఁగూడదనియు, ఈవ అకే చెప్పఁబడినదిగదా? పాలలోపోసెడునీరు మసలియుండఁగూడదు; వేడిగామాత్రముండవలెను. మసలి సలసలలాడెడు నీళ్లుపోసిన యెడల పాలుచెడిపోవును. పోసెడిపాలు గోరువెచ్చగా నుండవలెనుగాని చల్ల పడిపోరాదు. శిశువునకు వయసు హెచ్చినకొలఁదిని క్రమక్రమముగా పాలుహెచ్చించి నీరుతగ్గించుచు కడపటనొకపంతునీరును రెండువంతుల పాలును నగునట్లుచేయవలెను. మొదటినెలలో రెండువంతులనీళ్లునొక

వంతుపాలును చేర్చవలెను; రెండవ మూడవ నెలలలో నీరునుపాలును సమభాగములుగా చేర్చవలెను; నాలవదైదవ నెలలలో నీరొకవంతును పాలు రెండువంతులును చేర్చవలెను; అటుతరువాత నీరు కలుపకయే పాలు పోయవచ్చును. అయినను కొంచెముగానో గొప్పగానో యెప్పుడును నీరుకలుపుచుండుట శ్రేష్ఠమని కొందఱువైద్యశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. సామాన్యముగా పాలు కాచకూడకపోయినను, శిశువునకు విరేచనము లగుచున్నప్పుడును విరేచనములుకంపుకొట్టుచున్నప్పుడును పాలుకాచి మఱిపోయవలెను. పాలు కాగినతరువాతనిప్పువిరాదనట్లే యుంచక తత్క్షణమేదింపివేయవలెను. ఆఱుమాసములుదాటిశిశువునకు పండ్లుమొలచుట యారంభమయిన తరువాత పిండికలిసినయాహారము కూడ పెట్టుటయావశ్యకము. శిశువులకు పాలెప్పుడును కావలసినంత కంటె నధికముగా పోయఁగూడదు. పాలెక్కువయినపక్షమున, కక్కులును విరేచనములును సంభవించును. పాలెక్కువగుటకంటెకొంచెము తక్కువగుటయే సదాక్షేమకరము. పాలు మొదటిమాసములో రెండు గంటలకొకపర్యాయమును, రెండవమాసములో మూడుగంటలకొక పర్యాయమును, ఈప్రకారముగా వెనుక చెప్పినరీతిని నెలలు గడచిన కొలఁదిని కాలము హెచ్చించుచుండవలెను. రోగిష్ఠులయి చిక్కియున్న శిశువులకు పయికాలమును పాటింపక పాలు కొంచెము కొంచెముగా నెక్కువసారు లియ్యవచ్చును. అట్టి దుర్బలశిశువులు కడుపునిండ పాలు పోసినయెడల నజీర్ణించుకోలేరు.

తొమ్మిదినెలలువచ్చినతరువాత తల్లిపిల్లకు పాలుమాన్పవలయు ననియు, పాలిచ్చుట యొక్కసారిగా మానివేయక క్రమక్రమముగాపాలిచ్చుట తగ్గించుచు నితరాహారము పెట్టుట హెచ్చించుచురావలెననియు అటుతరువాత రాత్రులుమాత్రము పాలిచ్చుచు కట్టకడపట శిశువును కొన్నిదినములు చుట్టములయింటికిఁ బంపిగాని శిశువు నింట పెద్దవారి

సంరక్షణమునందుంచి తానే బంధువులయింటికి పోయిగాని మఱియొక విధముగాఁ గాని బొత్తిగా పాలిచ్చుట మానివేయవలయు ననియు, బాలింతప్రకరణమునందే చెప్పియున్నాము.

టీకాలువేయించుట—అంటురోగములలో నెల్లను స్ఫోటకము వంటి పాడురోగము మరియొకటిలేదు. ప్రతి సంవత్సరమును దీనివలన వేలకొలఁదిజనులుమృతినొందుచున్నారు.మృత్యులుగాకబ్రతికిననుబహు జను లంధులయ్యెదరు వికలాంగులయ్యెదరు, మొగమునిండ గుంటలుపడి విరూపులయ్యెదరు, నానావిధనష్టములను పొందుచున్నారు. ఇది వయో నియమములేక బాలురకును వయసువాండ్రకును ముసలివాండ్రకునుఁ గూడవచ్చును. ఆవుపొదుగులలోలేచెడియొకవిధమయినపొక్కులలోని రసమునుతీసి మనుష్యునకు వేయుటవలన స్ఫోటకవ్యాధి యట్టివారికి సాధారణముగా రాకుండును. అంతేకాక, ఆవుపొదుగుపొక్కులలోని రసము వేసిన మనుష్యులయొక్కపొక్కులలోనిరసమునుకూడవేయవచ్చు ను. ఇట్లు రెండువిధములయిన రసములలో దేనినయినను మనుష్యుల దేహమునందు చొప్పించుటకు టీకాలు వేయుటయని పేరు. టీకాలు సామాన్యముగా భుజములమీఁద మూడుచోట్ల వేయఁబడును. ఒక విధమయిన కత్తితో భుజములమీఁది చర్మమును మూడుచోట్ల గీకి యా భాగములయందు టీకాలరసమును వేసినపక్షమున,ఆమూడుభాగ ములయందును మూడుపొక్కులు లేచును. ఈప్రకారముగా ఏడుసంవ త్సరముల కొకొక్కక పర్యాయము టీకాలువేయించుకొనుచువచ్చిన పక్షమున,అట్టివారికెప్పుడును మసూచికమురాదు. ఒక వేళనూట్టికొకరికి వచ్చినను, పాటు మిక్కిలిపలచగానుండి యపాయకరము కాకుండును. టీకాలు వేయునప్పుడు దేహారోగ్యముచక్కఁగాకలవారిచేతులమీఁది పొక్కులలోని రసమునుమాత్రమే వేయవలయునుగాని వ్యాధిగ్రస్తుల బుజములమీఁదలేచిన పొక్కులలోని రసము నెప్పుడును వేయఁగూడదు.

అట్లు వేసినపక్షమున వారికున్నరోగములుకొంతవఱకుటీకాలువేయించు కొన్నవారికి సంక్రమించును. శిశువునకు రెండుమాసములు దాటిన తరువాత సాధ్యమయినంత శీఘ్రముగా టీకాలువేయించవలెను.అట్లు వెంటనే వేయించక యాలస్యము చేసినకొలదిని శిశువును టీకాలు వేయించుటకులోఁబఱుచుటయు వేయించినతరువాతపొక్కులనుచిదుప కుండను గోకకుండను వారించుటయు కష్టమగుచుండును. నడుమును పొక్కులు చిదిపివేసిరసమంతయు పోవునట్లుచేసినపక్షమునటీకాలవలని ఫలము పూర్ణముగాకలుగదు. శిశువునకు గజ్జెమొదలయినచర్మరోగము లున్నప్పుడు టీకాలు వేయించుటవలన ప్రయోజనము కలుగనేరదు. గనుక, గజ్జెమొదలైనవి మానినతరువాతనే టీకాలు వేయించవలెను. శిశువునకుటీకాలు పొడిపించిన యైదవదినమున జ్వరమువచ్చి మూడు నాలుగు దినములవఱకునుండును; అప్పుడు శిశువునోరు వేడిగానుండి తఱుచుగా పాలుత్రాగుట కభిలాషగలిగియుండును; రాత్రులయందు నిద్రతిన్నగాపట్టదు;శిశువుకొంతచిరచిరలాడుచుండును; ఒకానొకప్పుడు కొంచెముగావిరేచనములగుటయుఁగలదు;టీకాలుపొడిచినతొమ్మిదిపది దినములకు పొక్కులుచుట్టును నొకటిరెండంగుళములమేర నెఱ్ఱపడివాచి మంటగానుండి, అట్లొకటిరెండుదినములున్నతరువాత వాపుమొదలయి నవిక్రమక్రమముగాతగ్గిపోవును. ఈప్రకారముగాపొక్కులుతిన్నగాలేవక జ్వరము మొదలయినవి రాక పొక్కులడఁగిపోయినపక్షమున, అవి స్ఫోటకమునునివారింపటలోఁ ఫలకారులుకావు. టీకాలవలన వచ్చిన జ్వరము మొదలయిన వానికి మందులేవియు నియ్యనక్కఱలేదు. అవి క్రమక్రమముగా తమంతతామే తగ్గిపోవును. తిన్నగా నెదుగక మునుపుపొక్కులుచిలికి రసముకాఁకిపోయిన పక్షమున ప్రయోజనము కలుగనేరదుగనుక, శిశువు చేతినిగోకుకొనకుండునట్లునుమంచము మొద లయిన వానిమీఁదపెట్టి రాచుకొనుచుండునట్లును జాగ్రత్తపెట్టవలెను.

పొక్క-లెదిగి చెయ్యివాచి మంటగానున్నప్పుడు కాకియొక్కతో దాని మీదకొంచెము వెన్న రాచుచుండవచ్చును. అట్లు వెన్న రాచుటవలన మంట కొంతశాంతిపొంది సుఖము కలుగును.

పండ్లమొలచుట:—ఆఱుమాసములుదాటినతరువాతసాధారణముగా పిల్లలకు పండ్లమొలచుట యారంభమగును. మూడుమాసములకే పండ్లు మొలవనారంభించినవారును, పుట్టినప్పుడే పండ్లున్నవారును శిశువులక్కడక్కడకలరుగాని యాశిశువులసంఖ్య అత్యల్పమయినదిగానుండును. రెండుమూడు సంవత్సరములవఱకును పండ్లురాని పిల్లలు సహితమక్కడక్కడఁగానఁబడుచున్నారు. పండ్లువచ్చుసమయమునందు లక్కదొండపండ్లు మొదలయినకఠినమైన వస్తువులనుపిల్లలకాడుకొనుటకియ్యఁగూడదు. పిల్లలకేదిచేతికిచ్చిన దానినెల్ల నోటిలో పెట్టుకొందురు కాఁబట్టి గట్టివస్తువులను నోటఁబెట్టుకొనుటవలన చిగుళ్ళు గట్టిపడి పండ్లువచ్చుట మిక్కిలికష్టమగును. అటువంటిసమయములందు నూలు బంతులు, రబ్బరుబొమ్మలు, మొదలయిన మెత్తనివస్తువులనాడుకొనుటకియ్యవలెను. పసిబిడ్డలకు తమబొట్టనవ్రేళ్ళను కుడుచుకొనుటయందు మిక్కిలియాసక్తియుండును. కాఁబట్టి యాసమయమునందు వేళ్ళ్లు కుడుచుకొనియ్యవచ్చును. అట్లుచేయుటవలన తరువాతకూడ వ్రేళ్లు కుడుచుకొనుట యలవాటయిన పక్షమున, మొదటివదుసపండ్లన్నియు వచ్చినతరువాత ననఁగా రెండుసంవత్సరములప్రాయము వచ్చినప్పుడు కొంచెము ముసాంబరమును నీటిలో నఱగఁదీసి కొంచెము వేలికి రాచుటచేత వెంటనే మాయలవాటుతప్పిపోవును; పండ్లు మొలచునప్పుడు విరేచనము లయ్యేడుపక్షమున విరేచనములు కట్టుటకు తగిన మందు లిచ్చుట మంచిదిగాదు, కొంచెము చిట్టాముదము నిచ్చినపక్షమున జూడించి విరేచనమై లోపలనున్న జబ్బుపోయి విరేచనములు కట్టును. దంతములువచ్చెడుకాలములోనే బాలరోగముల నేకములువచ్చునుగాన,

ఆకాలమునంచు మిక్కిలి జాగరూకతకలిగి యుండవలెను. "బాలపాప చిన్నె" యనఁబడెడు జన్నిరోగము వచ్చినప్పుడు వెంటనే మొగము మీఁద చన్నీళ్లను కొట్టుచు చన్నీళ్లతో తలను తడుపుచు, వేఁడినీళ్ళ్ కాఁగినతరువాతచేయి పెట్టిసహింపఁదగియున్నంత వేఁడినీళ్ళలోశిశువును మెడవఱకునుముంచి యెగుపులడఁగువఱకును గాని పావుగంట సేపటి వఱకునుగాని యుంచవలెను. అటుతరువాత శిశువును నీటిలోనుండి తీసి పొడిగానుండెడుబట్టలతో శరీరముచక్కఁగాతుడిచిపరుండఁబెట్టి వెట్టచేసెడు బొచ్చుబట్టను కప్పవలెను. ఈలోపల నుపేక్షచేసి యూరకుండక యెగుపులారంభముకాఁగానే యెవ్వఁడైన వైద్యుని కొఱకు పరుగెత్తి మంచివైద్యుని పిలుచుకొని రావలెను. దంతములు వచ్చెడు కాలములోనే శిశువులకు శిరోవాతము దగ్గు, మలబద్ధము, విరేచనములు మొదలయిన పెక్కురోగములువచ్చును. పిల్లలకాహార విషయమున వెనుకచెప్పినరీతిని జాగ్రత్తగానుండి, తగిన దేహపరిశ్రమమును మంచిగాలియు కలుగునట్లు చేసెడుపక్షమున, ఈరోగములు సాధారణముగారావు. సదా బయలను గాలిలో మెలఁగుచు, ఆడుచు, పరుగెత్తుచు నుండుటవలననే పంట్లు వచ్చుకాలమునం దితర జంతువులపిల్లల కీరోగము లేవియు రాకుండును.

దేహపరిశ్రమము- దేహపరిశ్రమముచేయించుట యనఁగా శిశువులను ప్రతిదినమును కొంచెముసేపుగాలిలోత్రిప్పుట శరీరారోగ్యమునకు మిక్కిలిమంచిది. గదిలోపల బిడ్డలనెత్తుకొని యూఁదించుచున్నను పోరుపెట్టి యేడ్చుచున్నప్పుడు మనమాశిశువులను గాలిలోనికిని వెలుతురులోనికిని తీసికొనివచ్చిన పక్షమున వారేడ్పును మానుదురు.మన వారు శిశువులను బట్టబయలను త్రిప్పినయెడల పిట్టలుపాఱు ననియు దానివలన వారికేమో కీడుమూఁడునననియు దుర్భ్రమనుపొంది బిడ్డలను గాలిలోనికి తీసికొనిరాక తమమూఢత్వముచేత పసిబిడ్డలకనేకరోగము

లను తెచ్చి పెట్టుదురు. వేసవికాలములో ప్రసవించినపక్షమున, పని యేనుదినములు దాటిన తరువాత శిశువుల నప్పుడప్పుడు సాయంకాల మున గాలిలో త్రిప్ప మొదలుపెట్టవచ్చును. శీతకాలమునందు నెలదిన ములు దాటనిదే శిశువును బయలకుదీసికొని రాగూడదు. అప్పుడు సహితము పెద్దగాలియు మంచునులేకున్నసమయమునుజూచి కొంత యెండయెక్కిన తరువాతనే బిడ్డలను పయికి తీసికొనిరావలెను. రెండు మాసములు దాటినతరువాత శిశువును తఱుచుగా గాలిలోబయలను త్రిప్పుచుండవలెను. మూడు మాసములు దాటినది మొదలుకొని యీదరగాలియు వర్షమును గొప్ప మంచును ఉన్నప్పుడుతప్ప సాధా రణముగా ప్రతిదినమును తప్పకశిశువును కొంచెముసేపు చల్లపాటువేళ బట్టబయలను త్రిప్పుచుండవలెను. విశాలమయిన మంచముమీదగాని క్రిందను కంబళి మొదలైనవివేసి వానిమీదగాని శిశువులను తఱుచుగా పరుండబెట్టినపక్షమున, శిశువులు కాళ్లను చేతులను కదల్చుచు, ఆడించుచు, తన్నుచు, ఆడుకొందురు. అట్లుచేయుటయే యాశిశువులకు మంచిదేహపరిశ్రమమయి దానివలన వారికి కండ పుష్టియు, దేహబలమును, ఆరోగ్యమును కలుగును. మూఢురాండ్ర యిన దాదులు మొదలయినవారు శిశువులను చేతులు మొదలయి నవి పట్టుకొని యూపుటయు, పయికెగరవేసి పట్టుకొనుటయు, గిఱ్ఱున త్రిప్పుటయు, విస్తారముగా కదల్చుటయు మొదలయిన పాడుపనులు చేయుచుందురు. అట్లుచేయుటవలన శిశువులకు లోపల భయముకలిగి యనేకవిధములయిన చెఱుపులను గలుగజేయును. పిల్ల నడ్డముగా చేతులలోబెట్టుకొని మెల్లగా ఊపవచ్చును. ఈపనిచేయుటవలన రక్తప్రసారము చక్కగా కలిగి, ఆహారము తిన్నగా జీర్ణమయి, హాయిగా నిద్రపట్టును. అయినను శిశువుపాలుత్రాగినతోడనేయీపని నెప్పుడును చేయగూడదు.

నిద్ర—శిశువులు పదుండెడుగదు లత్యుష్ణముగాగాని అతి శీత

లముగాఁగాని యుండక తగుమాత్రపు వేఁడిమికలిగియుండవలెను. మిక్కి
లి యుక్కగానుండు గదులలోపరుండుటచేతనేసాధారణముగా బాలింత
రాంత్రకును శిశువులకునుకూడ పలువిధములయిన రోగములు వచ్చు
చుండును. పడకగదియొక్క తలుపెప్పుడును లోపలికిగాలివచ్చుచుపోవు
చుండునట్లోరవాకిలిగా వేసియుంచవలెను. దీపమును శిశువున కెదు
రుగాపెట్టక యొకమూలను పెట్టవలెను. శిశువుదీపమువంక తఱుచుగా
చూచుచుండుటవలన చూపుజబ్బుపడుటయు, ఒకానొకప్పుడు కంటికలక
మొదలయినవి వచ్చుటయు సంభవించును. మొదట కొన్నిమాసముల
వఱకును శిశువునకు మఱియొకరివేఁడిమి యవశ్యకముగాకావలసియుం
డును. కాఁబట్టితల్లి పసిబిడ్డనొంటిగాపరుండఁబెట్టక తనప్రక్కను పరుం
డఁబెట్టుకొనవలెను. నిద్రనిమిత్తమయి శిశువునుఊపుట యావశ్యకము
కాదు. అదిలేకయే శిశువునిద్రపోవును. ఊపుచువచ్చినపక్షమునకలఁత
నిద్రపట్టుటయే కాక, ఊపుట యలవాటు పడి తరువాత ఎత్తుకొని
యూపునంగాని నిద్రపోవకుండును. నిద్రపోవునప్పుడు బిడ్డలముఖము
మీఁద బట్టకప్పరాదు. బట్టకప్పినపక్షమున, ఊపిరి తిన్నగావిడుచుటకు
వీలులేక జబ్బుచేయును. ఈగలబాధవిస్తారముగానున్నపక్షమున, సందు
లలోనుండి చక్కగా శ్వాసము విడుచుటకువీలుకలుగునట్లు వలగుడ్డను
మొగమువిూఁదకప్పవచ్చును. పసిబిడ్డలెంతయధికముగా నిద్రపోయిన
వారిశరీరారోగ్యమున కంతమంచిది. బిడ్డలను కాళ్ళవిూఁదఁగాని బుజ
ములవిూఁదఁగాని పరుండఁబెట్టుకొని నిద్రపుచ్చినయెడల కలఁతనిద్ర
యగునుకాఁబట్టియట్లుచేయకమంచమువిూఁదనేపరుండఁబెట్టినిద్రపుచ్చు
వలెను. శిశువునకు తిన్నగానిద్రపట్టనిపక్షమున, జాడించి విరేచనమగు
చున్నదోలేదో, అయ్యెడువిరేచనము చీముగాని దుర్వాసనగాని లేక
పసపువర్ణముకలదిగానున్నదోలేదో తల్లివిచారించి, అప్పుడప్పుడు కడు
పునకు కొంచెము చిట్టాముదము పెట్టుచురావలెను. పిల్లలను ఇరుకు

చోట్లు పరుండఁబెట్టక మనసువచ్చినట్లు దొర్లుటకు తగినంతయవకాశ
ముండునట్లు చేయవలెను. చోటులేక శిశువులను మిక్కిలి దగ్గఱగా
పరుండఁబెట్టుకొనెడు పక్షమున, తల్లి శిశుపుయొక్కమొగముతనవైపు
నకుఁగాక అవలివైపునకుండునట్లుగా పరుండఁబెట్టుకొనవలెను. ప్రక్కకు
తిరిగికాని వీపుమీఁదగాని పరుండునట్లు చేయవలసినదేకాని శిశువు
నెప్పుడును బోరగిలపరుండనియ్యఁగూడదు. శిశువుయొక్క తలవద్ద
దిండ్లనుగాని బట్టలనుగాని యుండనియ్యఁగూడదు. దిండ్లు మొగము
విగాఁద వేసికొనియు బట్టలలో తల దూర్చుకొనియు తీసికొనుట చేతఁ
గాక శిశువు లొకానొకప్పు డూపిరితిరుగక చచ్చుచుండుట కలదు.

మలమూత్రములు—మొదటి మూడునాలుగు మాసములును
తల్లి ప్రతిదినమును తప్పక శిశువుయొక్కమలమూత్రములను పరీక్ష చేసి
చూచుచుండవలెను. మలము మిక్కిలి గట్టిగాఁగాని, మిక్కిలిపలచగాఁ
గాని, యుండక గట్టిజావవలెనుండి, నారింజపండువర్ణముకలదిగానుండ
వలెను. అది చీముతోఁగలిసికాని, కుదుపలుకట్టిగాని, అకుపచ్చగాఁగాని
ఉండఁగూడదు. ఈచెప్పిన లోపములలో నేవియున్నను, తన యపథ్య
దోషమువలననే యీలోపము సంభవించిన దని తెలిసికొని పథ్యపాన
ములయందు మిక్కిలి జాగ్రత్తగానుండవలెను. శిశువులకు మూత్రము
తగినంతయగుచు, మిక్కిలికంపులేక, బట్టలకు మరకలుకాక యుండ
వలెను. మూత్రముతో బట్టలుతడిసి శిశువులు తఱుచుగా నేడ్చుచుం
దురు. తడిసినప్పు డెల్లను బట్టలుతీసి పొడిబట్టలు వేయుచుండవలెను
మూడుమాసములు వచ్చిన తరువాత శిశువులను దినమునకు పది
పండ్రెండుపర్యాయములు లేవఁదీసి తప్పక మలమూత్రములకు కూరు
చుండఁబెట్టుచు రావలెను. అట్లుచేయుటవలన తఱుచుగా బట్టలుపాడు
గాక బిడ్డలు శుచిగాను శరీరసుఖము గలవారుగాను ఉందురు.

అజీవ ప్రకరణము

బా ల పో ష ణ ము

స్నానము:—సంవత్సరముదాఁటిన బిడ్డలకుకూఁడశిశుసంరక్షణ ప్రకరణమునందుఁ జెప్పినప్రకారమునే నిత్యమునుస్నానము చేయించుచుండవలెను. వేసవికాలమునందుచలినీళ్ళనేపోయవచ్చును; కానితక్కిన కాలములో చన్నీళ్ళలోకొంచెము వేఁడినీళ్ళనుకలిపి యప్పుడు పితికిన పాలంతవెచ్చగానుండెడునీళ్ళనుపోయవలెను. ఇష్టమున్నయెడలచన్నీళ్లు గల తొట్టెలో పిల్లవాండ్రను మెడవఱకును ముంచిస్నానముచేయింప వచ్చునుగాని, అట్లుముంచుటకు ముందుగా బిడ్డలనడినెత్తినిచన్నీళ్ళతో చక్కఁగాతడుపుటయేగాక యయిదునిమిషములకంటెనెక్కువకాలము నీళ్ళలోనుంచకుండవలెను. కుంపటిసెగచేతఁగాని వేఱుకారణములచేతఁ గాని శరీరముమిక్కిలి వెచ్చగానున్నప్పుడును, విస్తారపు చెమ్మటచేత మిక్కిలి చల్లగానున్నప్పుడును, బిడ్డలను చన్నీళ్ళస్నానము చేయింప రాదు. బిడ్డ మిక్కిలి సుకుమారిగానున్నపక్షమున, సేఱునీళ్ళుగలగిన్నెలోచేరెడుప్పువేసికలిపి పిల్లవానిని తొట్టెలోనుండిలేవఁదీయుటకు ముందుగా ఆనీళ్ళనుధారగట్టి యడుగెత్తునుండి పిల్లవానివీపుపొడుగునను గజ్జలలోను పోయుటవలన స్నానము బలప్రదమగును. స్నానాంతర మొడలు చక్కఁగాతుడిచినతరువాత వీపు, బొమ్మ, కడపు, చేతులు, కాళ్ళు పొడిచేతులతోగట్టిగారాయవలెను. నిత్యస్నానముచేసెడియా యలవాటును బిడ్డలు పెద్దవారగుకొలఁదినిగూడ విడువక జరుపుచుండ వలెను. స్నానము తిన్నఁగాలేకపోవుటవలన శుచిగానుండనిశరీరములు స్ఫోటకములు వాంతి భేది మొదలయినయంటురోగములనుశీఘ్రముగాఁ

బొందుట కర్హములుగానుండును. స్నానము లేక దేహములుశుచిగానుం
డుటయెన్నడునుసంభవింపదు; దేహముశుచిగానుండనిపక్షమునచిడుము
మొదలయిన చర్మరోగము లయినను రాకమానవు. శరీరముయొక్క
గాలి తగిలెడుభాగములకంటె బట్టలలోనుండుటచేత గాలితగులనిభాగ
ములను మఱింతశుచిగానుంచుటయావశ్యకము. ఈప్రకారముగా బాలు
రను చిన్నతనమునుండియు నిత్యమును స్నానముచేయుటకలవాటుపడి
చినపడుమున వారికడికూడ స్వభావమయిపోయి స్నానముచేయనిదిన
మున వారిదేహమున చీమలును, దోమలును ప్రాఁకినట్లుండిభోజనము
చేయకపోవుట యెంతకష్టముగానుండునో స్నానముచేయకుండుటయు
నంతకష్టముగానుండును. పురుషులకుఁగాని స్త్రీలకుఁగాని స్నానమునకు
ప్రత్యేకముగానొకగదియుండి వారందులో వస్త్రవిసర్జనము చేసికొని
సమస్తాంగములును నిర్మలముగానుండునట్లు తోముకొని స్నానము
చేయనట్లేర్పఱుపవలెను. బాలురు ప్రతిదినమును శిరస్నానము చేయ
వలెను; తలవెండ్రుకలు విస్తారముగానుండుటచేత బాలికలుమాత్రము
వారమునకొక్కసారిశిరస్నానముచేయవలెను. మంచినీళ్ళకంటెసముద్ర
జలము దేహారోగ్యమున కెక్కువబలమయినదిగనుక సాధ్యమయినన్ని
సారులు బాలురచేత సముద్రస్నానము చేయించుచుండవలెను. సము
ద్రోదకమువలన దేహమునకు పుష్టియు నుత్సాహమును కలుగుటయే
కాక తలవెండ్రుకలును వానికుదుళ్ళునుగూడ బలపడును. అయినను
సముద్రస్నానమునకుముందు తలకెప్పుడునుచముర రాచుకొనకూడదు.
సముద్రస్నానము ముఖ్యముగా వేసవికాలమునందుమాత్రమేచేయవలె
ను. సముద్రస్నానము చేయుట కొకదినము ముందుగా గోరువెచ్చగా
కాచినయుప్పునీటిలోస్నానముచేయవలెను. భోజనముకాఁగానే స్నాన
మెప్పుడును జేయక ప్రాతఃకాలభోజనమయినతరువాత రెండుగంటలసేపు
తాళి మఱి సముద్రస్నానముచేయవలెను. సముద్రస్నానమునకుపగలు

పదిపదునొకండుగంటల వేళమంచిది. నీళ్ళలోదిగఁగానేముందుగాతలను ముంచి తడుపవలెను. సముద్రపునీటిలో నరగంటసేపటికంటెనధిక కాల మెప్పుడును నుండక స్నానముచేసివచ్చినతరువాత నరగంటసేపువడిగా నడవవలెను. ఎల్లవారును వారమున కొకసారి తలయంటుకొని వేడి నీళ్ళు పోసికోవలెను. వేడినీళ్ళు తఱుచుగా పోసికొనుట దేహమునకు మంచిదికాదు. తలంటిపోసికొన్నతరువాత వెంటనే చలిగాలిలోతిరు గుటగాని, చన్నీళ్లుపోసికొనుటగాని, చన్నీళ్ళుస్నానంటగాని, తగదు కాని వాడుకగాఁ జేసికొనెడు పనులు మొదలయినవి చేసికొనవచ్చు ను. తలకు కొబ్బరినూనెను రాచుకొనుట మంచిది. కొబ్బరినూనెవలన తలవెండ్రుక లూడిపోక దృఢముగానుండి యేపుగా నెదుగును.

బట్టలు— అందఱుపిల్లలకునుముఖ్యముగా సుకుమారులుగా నుండువారికిని మెడవఱకును తప్పక చొక్కాలను తొడిగియుంచవలె ను. చొక్కాలు తొడుగనిపక్షమున బలహీనులయిన పిల్లలకు దగ్గులు మొదలయినవి పట్టుకొనును. తొడుగుకొనుచొక్కాలు మిక్కిలి బిగు వుగా నుండఁగూడదు. శీతకాలములో వెట్టచేసెడు బొచ్చుబట్టలు లోపల తొడుగవలెను. పిల్లలనడుముల కెప్పుడును బిగువుగానుండెడు నడికట్టులను (పటకాలను) కట్టరాదు. సాధ్యమయినంతవఱకు బిడ్డ కాకుపచ్చని బట్టలెప్పుడును తొడుగకూడదు. ఆకుపచ్చనిరంగులో పెక్కువిషపదార్థములు కలుపఁబడును గనుక, అరంగువేసిన బట్టలు దేహారోగ్యమునకు భంగకరములుగా నుండును.

ఆహారము—బిడ్డలకు సులభముగా జీర్ణమయ్యెడు లఘ్వాహార మును బెట్టుచు నాలుగయిదు సంవత్సరములవయస్సువచ్చువఱకైనను తప్పక యావుపాలు ముఖ్యాహారముగా చేయవలెను. బిడ్డలకావుపాల వంటి బలమయినయాహారము మరియొకటిలేదు. కొంచఱుపిల్లలకు పాలయం దిష్టముండదు. అట్టివారికి రుచికి తగినట్లు పంచదారను

గలిపి పాల నలవాటుచేసి యలవాటు పడినతరువాత క్రమక్రమముగా పంచదారను తగ్గించుచువచ్చి కడపట పంచదారనుమాని వేయవలెను. పాలయందు కొంతవరకు మలబద్ధముచేసెడు గుణమున్నందున, బిడ్డలకు పోసెడుపాలలో కొన్ని నీళ్ళనుకూడ కలుపుట యావశ్యకము. నీళ్ళు పోయనియెడల వారికి జాడించివి రేచనముకాక కొన్నిజబ్బులుకలుగును. అన్నము తినునప్పుడు బిడ్డలు తిన్నగా నమలక ముద్దను గుటుక్కున మ్రింగివేయుదురు గనుక, అట్లుచేయనీయక వారాహారమునుచక్కగా నమలి నుటి మ్రింగునట్లు చేయవలెను. నీళ్ళువిస్తారముగా త్రాగవలదని నివారింపక భోజనసమయమునందు బిడ్డలనుకావలసినన్ని శుద్ధమయిన మంచినీళ్ళను త్రాగనియ్యవలెను. బిడ్డలకెప్పుడును నొక్కవిధమయిన యాహారమునే పెట్టుచుండక యాహారమును వానిలోనిపరికరములను మార్చుచుండుట యెక్కువయారోగ్యప్రదము. అంకలిలేక పిల్లవాడున్న ము తిననిష్టపడనప్పుడు బలవంతపెట్టికాని బుజ్జగించికాని యన్నము పెట్టుట మంచిపని కాదు. బలవంతముగా నన్నము పెట్టుటవలన మేలు నకుబదులుగా కీడుకలుగును. అట్లాంకలితగ్గుటకు లోపలజ్వరాంకురము లుండుటయో, అవటికు తిన్నయన్నము తిన్నగా జీర్ణముకాకుండు టయో, ప్రేగులలోనేదో జబ్బుండుటయో కారణముగానుండును. కాబట్టి యట్టిసమయములం దాంకలి యగువఱకు నన్నముపెట్టక యూరకుండెడుపక్షమున సాధారణముగా మండక్కలేక యేసర్వమునుచక్కపడును. సాధ్యమయినంతవఱకు పిల్లలకు లడ్డువలు మొదలయిన మధురాహారములను పెట్టకుండవలెను. మధురాహారమువలన ఆంకలిమంద గించి జబ్బుచేయును. అందమునిమిత్తమయి పయినిరంగువేసిన మధురాహారముల నెప్పుడును బాలురను బాలికలను తిననియ్యంగూడదు. అనేక బాలురు భోజనమయినతరువాత మధ్యమధ్యనేదోతినుచుందురు. దినమునకు మూడుసారులుగాని నాలుగుసారులుగాని తగినవేళలలో

భోజనమును పెట్టవలయు టేకాక బాలికలును బాలురును సమముగనుమ
చిఱుతిండి తినుదురాచారమును సంరక్షకులు తప్పకమాన్పింపఁ బ్రయ
త్నింపవలెను. భోజనసమయమున దయినను బిడ్డలను మితముగాతిను
నట్లు చేయవలయునేకాని వారిని బలవంతపెట్టి వెక్కసముగా తినునట్లు
చేయఁ గూడదు. మూర్ఖురాం డ్రయిన తల్లులయొక్క యీయవివేక
కార్యములవలననే పిల్ల లనేకు లజీర్ణము మొదలయిన వ్యాధులచేత
బాధపడుచుందురు.

క్రీడాగృహము—పిల్లలాడుకొనునట్టికాని పిల్లలు పెరిగెడునట్టి
కాని యిల్లు విశాలమయినదిగా నుండవలెను. అటియిల్లు మేడలుమొద
లయిన వానికంటె ఎత్తుగానుండుగదియీట శ్రేష్ఠతరము. పిల్లలుమల
మూత్రవిసర్జనము చేయఁగానే వెంటనే వానిని గదిలోనుండి కొనిపోయి
పాఱవేసి గుడ్డలుమొదలయినవానిని కడిగి శుభ్రముచేసి తీసికొనిరావ
లెను గాని మలమూత్రములలో తడిసినగుడ్డల నాగదిలో కొంచెము
సేపయిన నుంచఁగూడదు. పిల్లలకు గాలి యధికముగా కావలయును
గనుక పిల్లలుపెరిగెడుగదులతలుపులను వేసి యుంచఁగూడదు. ఆగదు
లలో ప్రొయ్యిగాని కుంపటిగాని పెట్టఁగూడదు. ఒక వేళశీత కాలములో
కుంపటియున్నను పిల్లవాని నెప్పుడును నిప్పువద్దకుపోయి నిప్పుతోఁగాని
దీపముతోఁగాని యాడుకొననియ్యరాదు. తల్లులలక్ష్యముచేసి పిల్లలను
నిప్పువద్దకు పోనిచ్చినందున కాలి మృతులయినబిడ్డ లనేకులుగలరు. చలి
కాలమునందు మంచమున్నదకుంపటి పెట్టినప్పుడువీపుమంచమున కాను
నట్లుగా పిల్లలను వెలికిల పరుండబెట్టరాదు. వీపునకు మిక్కిలి సెగ సోఁ
కినేని, అందువలన వెన్నెముక బలహీనపడుటయేకాక రక్తము మొగము
నకును నెత్తికిని నధికముగాపోయి పిల్లవానికి రొంపపట్టును. మిక్కిలి
వెచ్చగానుండు గదులలో పిల్లవానికి చెమ్మటపట్టియున్నప్పుడు చప్పున
వెలుపలికి చల్లగాలిలోనికిఁ దీసికొని పోయినపక్షమున, శరీరమునందలి

చెమటరంధ్రములు మూసికొనిపోయి జలుబుచేసిరొంపగాని దగ్గుగాని వచ్చును. పిల్లలను వెలుపలికి తీసికొనిపోయినప్పుడు లోపలికి శుద్ధవాయువు వచ్చునట్లుగా పిల్లలను పరుండబెట్టి గదులతలుపులనుగవాక్షములను తెఱచియుంచవలెను. తేమవలన పిల్లలకు జబ్బుచేయునుగాన పిల్లలు పరుండుగదులను వారముదినములకొకసారికంటె నధికముగాకడుగుటకాని యలుకుటకాని చేయరాదు. అలికినసమయమందు పిల్లలను మరియొకగదిలోనికిదీసికొనిపోయియుంచి, తలుపులన్నియు తెఱచిగది తిన్నగా నాఱినతరువాత మఱి వారిని మరలదీసికొనిరావలెను. అట్టి గదులలో నేలమీద నీళ్ళను సహితము విస్తారము చల్లుచుండరాదు. పిల్లల దేహారోగ్యమునకయి గది శుచిగానుండుట యావశ్యకముగాన ప్రతిప్రాతఃకాలమునందును కొంచెముసేపు పిల్లలనావలకుదీసికొనిపోయి గది శుభ్రముగాతుడిచి చుమ్మడంగినపిమ్మట మరలదీసికొనిరావలెను. గదులు తేమగా నున్నయెడల నందుండుబిడ్డలకుబహువిధములయిన వ్యాధులు సంభవించును. ఆకుపచ్చరంగులో విషముండునుగనుక, ఆకుపచ్చరంగు వేసిన లక్కాయలు మొదలయినవిపిల్లలకాడుకో నియ్యరాదు. సాధ్యమయినంతవఱకు కేరంగును వేయని యాటవస్తువుల నిచ్చి చుండుటయే మంచిది. చేత నయినంతవఱకు బిడ్డలకుల్లాసము కలుగజేయుటయావశ్యకముగాన, వారు పెరిగెడుగదులలో మంచివెలుతురును, చిత్రవర్ణములు గలపటములును, కావలసినన్ని యాటవస్తువులును, ఉండునట్లు చేయవలెను. పిల్లలనెత్తుకొని యాడించెడువారిని మంచివారినిగాజూచి మఱియేర్పఱుపవలెను. వారు శుచిగా నుండువారుగాను, చికాకు లేనివారుగాను, అబద్ధములాడని వారుగాను, నవ్వుమొగము గలవారుగాను, నత్తి మొల్లకన్ను మొదలయిన వికారములు లేనివారుగాను, ఉండవలెను. ఈకడపటివిషయము నందు శ్రద్ధవహింపని యెడల పిల్లలకు నత్తి మొదలయినవి పట్టుపడును.

పిల్లలనాడించువారు మొగమునకు ముసుఁగు వేసికొనికాని తలవెండ్రు
కలు మొగమునకు కట్టుకొనియో బూడిద మొదలయినవి పూసికొనియో
వికారరూపములను ధరించికాని వినోదమునిమి త్తము పిల్లల కేవిధ
మయిన భయమును కలిగింప కుండునట్లు గట్టిదిట్టము చేయవలెను.
దయ్యాలకథలు మొదలయినవి పిల్లలకెప్పుడును చెప్పకుండునట్లు చేయ
వలెను. అట్టికథలవలన బిడ్డలమనస్సులలో నొకవిధమయినభీతి యుద
యించి వాడు పిఱికివాడయి తదుపరాత యావజ్జీవమునుగూడభూతభయ
ము మొదలయినవి కలవాడగుదురు. ఇట్టికథలను చెప్పకపోయినపక్ష
మున పిల్లలకు శాత్రులు చీఁకటిలోసహితము భయముండదు. పిల్లల
నెప్పుడును చీఁకటిగదులలో పడుండఁబెట్టరాదు. దయ్యపు కథలను
మాత్రమేకాక పిల్లలకు భయముపుట్టించెడి యెలుకలు పందికొక్కులు
పిల్లులు మొదలయినవాని కథలనుబూచివచ్చుననియుదొంగవాఁడువచ్చి
యెత్తుకొనిపోవుననియు చెప్పెడికథలనుగూడ బొత్తిగా చెప్పకుండ
వలెను. ఇటువంటి పాడుకథలవలనఁ గలిగినభీతివలన బిడ్డలకు వ్యాధులు
మొదలయినవి వచ్చుటయేకాక మనస్స్వాస్థతకూడ చెడిపోవును: అట్టి
బిడ్డలు నిద్రలో నులికిపడి యేడ్చుచులేచి, పగలు కావలియున్నవారు
చెప్పిన దయ్యములును దొంగలునువచ్చి తమ్ముఁ దీసికొనిపోవుచున్నా
రని పలవరింతురు; ఇటువంటిభయము దినదినక్రమమున నధిక మయి
చీఁకటిపడఁగానే లోపల నేదో బెంగకలిగించుచురోగములనుదెచ్చును.
ఈప్రకారముగా పిల్లల నెత్తుకొని యాడించువారియొక్కయు పెంచెడి
వారియొక్కయు వివేకహీనతవలనఁ గలిగిన యిటువంటి భయమును
పోఁగొట్టుటకయి తెల్లవాఱినదాఁక పిల్లవాఁడు పడుండుగదిలో దీపము
వెలుఁగుచుండునట్లు చేయవలెను; పిల్లవానికి నిద్రపట్టు వఱకును తల్లి
గాని మఱియొకరుగాని దగ్గఱనుండవలెను; భయపడి నిద్రలేచినప్పుడు
తప్పక యెవ్వరైనను దగ్గఱనుండి భయపడి నందునకయి కోపపడక

మంచిమాటలతో బుజ్జగించి యోదార్చి భయముతీర్చి నిద్రపుచ్చు చుండవలెను; ఈభయము పూర్ణముగాపోవువఱకును పగలు మఱింత జేపు బయలున గాలిలో తిరుగునట్లుచేయుచు, సాధ్యమయిన పక్షమున రాత్రులు స్థలమునుఁగూడ మార్చవలెను. ఎత్తుకొని తిరిగెడు వారుగాని పాలిచ్చి పెంచువారుగాని పిల్లల నెప్పుడును కొట్టకుండునట్లు జాగ్రత్తపెట్టవలెను. పరుండఁబోవుటకుముందు చేతులువెచ్చచేసిగంట జేపు పిల్లవానిని స్వేచ్ఛగా విడిచిపెట్టి మనసువచ్చినట్లుఅచిగంతులువేసి యాడుకోనియ్యవలెను. పిల్లవాని యారోగ్యమునకును యుక్తప్రవర్తనమునకును వానిసంతోషమావశ్యకముగనుక, తల్లిదండ్రులు మాటి మాటికి బిడ్డలమీఁద విసుఁగుకొనక వారిని కసరక వారిమాటలయందు తామును జేరి తోడుపడుచు వారిని సదా ప్రేమతోఁ జూచుచును తాము కలిగించుచుండవలెను.

కొందఱికి పిల్లల నేడ్పించుట ముద్దుగానుండి, వారిని నిష్కారణముగా గిల్లియు బాధించియు నేడ్పించి తామునంతోషించుచుందురు. ఇట్టివారిని మొగమోటమువిడిచి యెప్పుడును పిల్లలవద్ద చేరకుండునట్లు చేయవలెను. పిల్లలచేతులలోనున్న వస్తువులను లాగుకొనియు వారి నేడిపించియు బాధించుచువచ్చినయెడల, పిల్లలు దుస్స్వభావముకలవారగుదురు. పిల్లలు చిరాకుగానున్న యెడల, ఆసమయమునందు వారి జోలికిపోక దానినిగుఱించి యేమియు శ్రద్ధవహింపక నవ్వుచు నెమ్మదిగా మాటలాడుచువారియందుదయయున్నట్లుకనఁబఱుచుచురావలెను.అట్టి మంచితనముచేతనేవారు తరుచుగామంచినడతగలవారగుదురు.అయిన ను బిడ్డలవిధేయతగలవారయిమనయాజ్ఞ లనునిరాకరించినప్పుడుమాత్ర ము పేక్ష చేయకవారినికఠినంగాశిక్షించియైనను లోబడునట్లుతప్పక చేయ వలెను. శాంతముగామాటాడుట స్త్రీకమూల్యాలంకారముకాఁబట్టితల్లి యెల్లప్పుడునుకఠినమయినమాటలనునోటరానియ్యక పిల్లలవిషయమున

చల్లనిమాటలనే యుపయోగించుచు ధావలెను. తిట్లను కఠినమయిన మాటలను తఱుచుగా నుపయోగించుచు వచ్చినపక్షమున, బిడ్డలకుతల్లి మాటలయందు లక్ష్యము తగ్గిపోయి వారు కఠినచిత్తులయి మఱింత దుర్మార్గప్రవర్తనులగుదురు. నీవతిదుష్టుఁడవయితివనియు, నీవిఁక బాగు పడవనియు, తల్లిదండ్రులు పిల్లవాండ్రతోఁ ననుచుండుటయు మంచిది కాదు. వారి నెల్లప్పుడును కసరి భయపెట్టుచుండుటయు కానిపనియే. వారియెడల చనవుచూపక యెప్పుడును వారిని బెదరించుచుండుటవలన వారు పిఱికివారును దుష్టులునయి, తాముమంచిగాప్రవర్తించుటవలన గూడ లాభముండదను నభిప్రాయమును బొందినవారయి, క్రమక్రమ ముగా చెడిపోదురు. కాఁబట్టి వారుదుష్టులయి కానిపనిచేసినను పయిని జెప్పినరీతి మాటలనక, వారు మంచిపనులు చేసినప్పుడెల్లను మెచ్చు కొని హెచ్చరిక పఱుచుచు, వారాప్రకారముగా నెప్పుడును జేయుచు వచ్చినయెడల భగవదనుగ్రహమువలన బాగుపడుదురనియుత్సాహము పుట్టించుచు రావలెను. బిడ్డలతో నసత్యము పలుకుటగాని, మాయ మాటలుచెప్పి మోసముచేసి వారిచేతపనిచేయించుటగాని, యెప్పుడును తగదు. ఒక్కమాఱుమోసముచేసి మనము పిల్లలచేత నేదయిన పనిని చేయింపఁగలిగినను, తరువాత వారు మనమాటలను నమ్మక మనము నిజము చెప్పినప్పుడుకూడమోసముచేయుచున్నామనితలంచుచుందురు. అంతేకాక యసత్యములాడుటవలన మనయసత్యములే పిల్లలకుఁగూడ పట్టుపడి వారసత్యవాదులయి వృథాగాచెడిపోదురు. కాఁబట్టి యాటల యందయిన నసత్యమాడక బిడ్డ లన్నముత్తినక మంకుతనముచేసినప్పుడు గాని మఱియెప్పుడుగాని బూచివచ్చుననియుపంతులువచ్చుననియు లేని వేళ తెచ్చియిచ్చెద మనియు కల్లలు పలికి మోసపుచ్చకుండవలెను. తల్లిదండ్రులు,తమబిడ్డలలో నెవ్వరివిషయమునను పాక్షికబుద్ధినిజూపక యందఱియందును సమభావమును గనఁబఱుచుచుండవలెను. తల్లిగాని

తండ్రిగాని తమబిడ్డలలోనొక్కరియెడల నెక్కువ యనుగ్రహమును జూపుచు వచ్చినపక్షమున తక్కినవారాబిడ్డయం దసూయయు క్రోధ మును గలవారగుదురు. కాబట్టి జననీజనకు లేబిడ్డవిషయమునసుపక్ష పాతమును జూపక యందజిని సమానముగా నాదరించుచు, వారందఱు ననోన్యప్రేమమును దయయుఁ గలవారగునట్లు చేయుచు, ఆటవస్తువుల లోను తినువస్తువులలోను ఒకరి వొకరికిచ్చుచు నైకమత్యముగలిగిప్రవ ర్తించునట్లునుస్వప్రయోజనపరత్వము విడుచునట్లునువారినిప్రోత్సాహ పఱుచుచు రావలెను. బిడ్డ లేదయిన తెలిసికోవలెనని యపేక్షపడి ప్రశ్నలువేసినప్పుడు వారిమీఁద కోపపడి యుత్సాహభంగముకలుగఁ జేయక యోపికతో నుత్తరములుచెప్పి హెచ్చరికచేయుచు రావలెను. పాఠశాలలో పుస్తకములవలననేర్చుకొనెడుదానికంటెబాలురకీప్రకార ముగా వచ్చెడుజ్ఞానమే దృఢమయినదిగానుండును. కాబట్టి పిల్లలడిగిన ప్రశ్నలని యనాదరముచేయక దయతో సదుత్తరములను జెప్పి తెలి యనిదానిని తెలుపుచు వారికి జ్ఞానాభివృద్ధి చేయుచు రావలెను. వా రడిగినప్రశ్నల ననాదరముచేసినను, వారిన్యాయమయినప్రార్థనల నంగీ కరింపకపోయినను, వారిమనస్సులలో మనమీఁద విశ్వాసము తగ్గు టయేకాక వారు బుద్ధిమాంద్యము కలవారుగా కూడ నగుదురు.

మాటలయందు నత్తిగలిగెడు పిల్లవాండ్రు సాధారణముగా భయముగానితొందరపాటుగానికలవారుగానుందురు.అభిప్రాయములు మాటలకంటె వేగముగావారికిమనస్సులోపడుగెత్తుచుండును;అట్టివారు తా మొంటిగానున్నప్పుడునుచసవుగలవారిదగ్గఅనుండునప్పుడునుసామా న్యముగా నత్తిలేకుండగనే మాటలాడఁ గలుగుదురు; అలసి యున్నప్పు డును దేహారోగ్యము తప్పియున్నప్పుడును వారు మఱింత నత్తి గలవా రగుచుందురు; వారతిసంతోషమువచ్చినప్పుడుగాని కోపము వచ్చినప్పు డుగానిబొత్తిగా మాటలాడలేకయేయుందురు.నత్తిపోగొట్టుటకయిపిల్ల

వానినాలోచించుకొని మెల్లగా మాటాడునట్లు చేయవలెను; వాని నొంటిగాకూరుచుండబెట్టి తడవుకొనకుండమాటాడునట్లులవాటుపఱుచు చుండవలెను; తొందరగా తడబడుచు మాటాడ మొదలు పెట్టిన యెడల నడుమను నిలిపి స్పష్టముగా నుచ్చరింపఁ గలుగువఱకును ప్రతి వాక్యమును వానిచేత నమ్మదిగా మరలమరల పలికించుచురావలెను; ముందుగా చక్కఁగా నాలోచించుకొని మాటలనొకటితరువాతనొకటి స్పష్టముగా నిలిపినిలిపి యుచ్చరించునట్లు చేయవలెను;సంగీతమునునేర్పి వానిచేత పాడించుచురావలెను.అంతేగానిన త్తిమాటలాడినందునకయి బిడ్డలనెప్పుడును వెక్కిరించి పరిహసింపఁగూడదు.పరిహాసముచేసినచో నత్తిపదిరెట్లెక్కువగును. కాబట్టి బాలుని బుజ్జగించి మంచిమాటలతో నుత్సాహపఱచి సైనిజెప్పిన ప్రకారముగాఁ జేయుచువచ్చినచో సాధారణముగా శీఘ్రకాలములోనే నత్తిపోవును. ఈనత్తి కొండనాలుక యొక్క లోపమువలన సంభవించిన పక్షమున వైద్యునిచేత చికిత్స చేయింపవలెను.

శరీరపరిశ్రమము—పసిబిడ్డలకు వెనుక చెప్పినట్లు దేహపరిశ్రమ మత్యావశ్యకమే యయినను, నడుచుటకుశక్తి రాకమునుపువారినిబల వంతముగా చేతులుపట్టుకొని నడిపించుట మొదలయినపనులనుచేయఁ గూడదు. మనసాహాయ్యమక్కఱలేకయే బిడ్డలు యుక్తకాలము వచ్చి నప్పుడు తమంతనే మంచములు గోడలు మొదలయినవిపట్టుకొని లేచుట కును నడుచుటకును ప్రయత్నింతురు. అప్పుడు మాత్రము బిడ్డయొక్క యిష్టమును కనిపెట్టి మనచేయి యూఁతయిచ్చి సాహాయ్యముచేయ వచ్చును. బిడ్డలను గాలిలోత్రిప్పుట యారోగ్యప్రదమని పెనుకనే చెప్పి యున్నాము. వర్షము మొదలయిన హేతువులచేత తేమగానున్నప్పుడు బాలురను బయలను నడిపించుట క్షేమకరము గాపుగనుక,అట్టిసమయ ములయందు బాలురను బాలికలనువిశాలములయినగదులలోనుచాపళ్ళ

లోను పరు గెత్తునట్లు చేయవలెను. అంతేకానిపుస్తకములనుగానిబొమ్మ
లనుగాని పిల్లలముందఱ పడవేసి విస్తారపుసేపు వారు వానితో కదలక
కూరుచుండునట్లు చేయగూడదు.పిల్ల లెంతయాడుకొన్న దేహమునకంత
యారోగ్యకరముగానుండును. పరు గెత్తుటవలనను గంతులు వేయుటవల
ననురక్తము చక్కగా ప్రవహించి దేహమున కండపట్టును. ఈదేశ
ములో బాలురును బాలికలును సాధారణముగా కండపుష్టిలేక బలహీన
ముగా నుండుటకుగల ముఖ్యకారణము వారికి తగినంత దేహపరిశ్రమ
మును బయలున మంచిగాలిలో వసిసినంతసేపు తిరుగుటయు లేకపోవు
టయేకాని వేఱుకాదు. ఇవిరెండును మొట్టమొదట తిన్నగాలేకపోయెను
పక్షమునక్రమక్రమముగావారి దేహారోగ్యము చెడి వారుమాంద్యమును
సోమరితనమును గలవారయి కూర్చున్నస్థలమునుండి లేచుటయే కష్ట
ముగా తోచి యాయాసపడుదురు. శ్వాసకార్యమునకును, జీర్ణకార్య
మునకును, శుద్ధవాయువును దేహపరిశ్రమమును తప్పక కావలసియుం
డును. కాబట్టి శ్వాసకార్యమువలన రక్తము శుద్ధపడి తిన్నయన్నము
చక్కగా జీర్ణమయి యారోగ్యముకలిగియుండునట్లు చేయుటకయి
పిల్లల నలసట వచ్చువఱకును నడచునట్లు చేయవలెను. పిల్లలకు నడు
చుటవలన కొంచె మాయాస మారంభము కాగానే యామీఁదట న
డపనియ్యక నిలుపవలెను. ఒక్కసారిగా కాకపోయినను మొత్తము
మీఁద నొక్కదినములో పిల్లలను రెండు మూడుక్రోసులదూరము నడు
చునట్లు చేయుట మిక్కిలి యారోగ్య ప్రదముగా నుండును. పిల్లలు
గుఱ్ఱముమీఁదనెక్కి తిరుగుటకూడ మంచి దేహపరిశ్రమమే కాని,గుఱ్ఱ
మునెక్కి స్వారిచేయుచున్నారన్న హేతువుచేత నడిపించుటమాత్రము
మాన్పరాదు. పట్టణములలో మంచిగాలివచ్చుటకు దూరముగా నడిచి
పోవుట కవకాశముండనిబాలురుగుఱ్ఱములనెక్కియూరుబయలను శుద్ధ
వాయువులో తిరిగి సుఖ మనుభవింపవచ్చును. వేసవికాలములో తెల్ల

వారుజామునబయలుదేఱి నడిచి సూర్యోదయసమయమునకు మరలి వచ్చి యిల్లుచేరుట మంచిది. అప్పటిగాలి యెంతోసుఖప్రదమయినది. పరగడుపున తిరుగలేని బాలురు నడచుటకు బయలుదేఱకమునుపు కొంచెము పాలుత్రాగవచ్చును. అన్నము తిన్నతరువాత గడియసే పెక్కడను తిరుగకుండవలెను. భోజనము చేయగానే నడుచుచుండెడు పక్షమున జీర్ణశక్తికి భంగము కలుగును.

ఆటలు—ఇంట గదులలో కూరుచుండి యాడెడు గుడిగుడి కుంచము మొదలయిన కుంటియాటల నాడనియ్యక సాధ్యమయినంత వఱకు బాలురను బాలికలను బయలుదిరిగి నవ్వుచు, కేకలువేయుచు, నడుచుచు, పరుగెత్తుచు, దుముకుచు, ఉండెడు బలప్రదమయినయాట లాడునట్లు ప్రోత్సాహపఱుపవలయును. బాలురాడెడియాట లెప్పుడును సాధ్యమయినన్ని యవయవములు కదలి కండపుష్టియు దేహబలమును కలిగించుట కనుకూలమయినవిగా నుండవలెను. అనుకూలమయిన యెడల ప్రత్యేకముగా పిల్లల యాటనిమిత్తమయి యొకగొడ్డినివిడిచి దానిలో వారు త్రవ్వి పువ్వుల మొక్కలను వేసికొనుటకును వానికి నీళ్లుపోయుటకునుగూడ ప్రోత్సాహము చేయవలెను. రాళ్ళువిసరుట మొదలయిన వానివలన వస్తువులకు హానికలిగెడియాటలను వేనిని పిల్లలనాడుకోనియ్యరాదు. ఇంటనుండు పాత్రములు, కాగితములు, కలములు, సిరాబుడ్లు మొదలయిన వానితోను, అపాయకరములయిన రాళ్ళు, కత్తులు, గంటములు, సూదులు మొదలయిన వానితోను, పిల్లల నాడుకోనియ్యరాదు; గారాబముచేత నట్టివస్తువులతో నాడుకో నిచ్చినయెడల, ఉపయుక్తములయిన వస్తువులను పాడుచేయుటయే కాక తాము గాయములు చేసికొని యొకానొకప్పు డితరులకుకూడ నపాయము కలిగింతురు. కాబట్టి యట్టి వస్తువులనిమిత్తమయి పట్టు పట్టి బిడ్డలెంతయేడ్చినను వారి నోదార్చుటకయి తల్లు లెప్పుడును

వారాడుకొనుట కనువంటి వస్తువుల నియ్యకుండవలెను. పిల్లలపుష్టి కాహారమెంత యావశ్యకమో యాటలుకూడ నంతయావశ్యకమే యనునందున, ఆడుకొనకుండ పిల్లల నెప్పుడును గృహమున కూరు చుండబెట్టరాదు. బంతులాట, కోతికొమ్మచ్చి దాగుడుమూతలు, చెడుగుడి, ఉప్పుపట్టి, మొదలయిన యాటలన్నియు బిడ్డల యూరో గ్యమున కత్యనుకూలము లయినవి. కొంచెమీడువచ్చినబిడ్డలు సాము మొదలయిన వ్యాయామములను గూడ క్రమక్రమముగా నభ్యసింప వలెను; ఇందులో కొన్నియాటలు బాలికల కుపయోగపడకున్నను, వారియ్యోలలూగుట, త్రొక్కుడుబిళ్ళ, వెన్నెల కుప్పలు, నాలుగు స్తంభాలాట, మొదలయిన మఱికొన్ని యాటలాడవచ్చును. పూర్వ కాలమునందు క్షత్రియులు మొదలయినవారు తమ బాలికలకు నృత్త గీతాదులనుకూడ నేర్పుచుండెడివారు. అవికూడ నాకాలమునందు వారిదేహారోగ్యమున కెంతో సహకారులుగానుండుచువచ్చెను. ఆటల నిమిత్తమును వ్యాయామమునిమిత్తమును ప్రతిగ్రామమునందును గరిడిసాలయొకటి యుండుట మిక్కిలి యుపయుక్తము. కూరుచుండి యాడెడుచీట్లు మొదలయిన ముసలియాటల నాడుటకు దేహారోగ్యము తప్పియున్నప్పుడుతప్ప మఱియెప్పుడును బాలురనుగాని బాలికలను గాని ప్రోత్సాహపఱుపకుండవలెను.

విద్యాభ్యాసము—బాలికలకుగాని బాలురకుగాని యేడు సంవత్సరములపాయముపచ్చువఱకును విద్యావిషయమునకంటె దేహ విషయమునకే యధికశ్రద్ధ చేయుచుండవలెను. పసితనములో వారు దినమునకు మూడునాలుగుగంటలసేపు చదువుట చాలును. ఆకాల ములో వారికి బోధించెడి దేదియు వారిమనస్సులకు భారముగాతోచు నట్లు చేయక సర్వమును వినోదకరముగా నుండునట్లు చేయవలెను. ఉదయ సాయంకాలములయందు వారాడుకొనుటకయి ప్రతిపాఠశాల కును జేరి యొకయాటస్థలముండవలెను. చిన్నతనములో పుస్తక ములు

మూలమున వారికి విస్తారముగా బోధింపక కథలమూలమునను చిత్రపట
ములమూలమునను బోధించుచుండుటయే కాక వారితమచుట్టునుగల వ
స్తువులను బోధించి వానివిషయమయి తెలిసికొనుచుండునట్లు ప్రోత్సాహ
పఱుపవలెను. ప్రతిపాఠశాలలోను మంచిపిల్లలవలెనే కొందఱు పనికి
మాలినపిల్లలుకూడ నుందురుగనుకను, పిల్లలు సాధారణముగా మంచి
వారికంటె చెడుపిల్లలతో నధికముగా జేరి వారియల్లరిచేష్టల నేర్చు
కొందురు గనుకను, తగినవారున్నపక్షమున పసితనములో బిడ్డలనింటి
యొద్దనేయుంచి విద్యాబుద్ధులు నేర్పుట మంచిది. పెద్దలు చెప్పుదానిని
చేయుదానిని విని కనిపెట్టి పిల్లలావిషయములనె మనస్సునందుంచుకొని
యాలోచనలేక వారివలె నడువనేర్చుకొందురు. కాబట్టి పెద్దవా రెప్పు
డును బిడ్డలసమక్షమం దొట్లు తిట్లు మొదలయినవి నోట రానీయక
యోగ్యముగా ప్రవర్తింపవలెను. పిల్లలు వినునట్లుగా రహస్యము
మాటాడుకొనఁగూడదు. మాటాడినచో వా రారహస్యమును దాఁచ
నెఱుఁగక యితరులతోఁ జెప్పి వేయుదురు. వారిముందు రహస్యము
మాటాడి యది యెవ్వరికడను బలుకవలదని వారికి బుద్ధిచెప్పుటవలనఁ
గాని యది వెల్లడియయి నష్టము కలిగినప్పుడు వారినికొట్టితిట్టుటవలన
గాని ప్రయోజనముండదు. ఎప్పుడో గొప్పతప్పిదము చేసినప్పుడుతప్పఁ
జిన్నతనములో నింటివద్దఁగానిబడిలోఁగానిపిల్లలనుగొట్టుటమంచిదికాదు
అబద్ధములాడినప్పుడును నీతిమాలినయితరములైనపనులుచేసినప్పుడును
చెప్పినమాటవినక యవిధేయులయి వర్తించినప్పుడును తగుమాత్రము
బెత్తముతోనఱచేతిలోఁగొట్టవలెను. అంతేకాని పిల్లవానినెత్తిమీఁద
నెప్పుడును గొట్టరాదు. ఆప్రకారముగానేడాడలమీఁదసహితముకొట్టఁ
గూడదు. సంగీతము పిల్లలసుఖసంతోషములకుఁగారణమయినందునను
దానివలన వారికంఠస్వరము మధురమగును గనుకను, చిన్నతనములో
బాలురకును బాలికలకునుగూడ పాటలు మొదలైనవి నేర్పవలెను,

నిద్ర—మూడేండ్లు దాటువఱకును మధ్యాహ్నభోజనమునకు పూర్వము రెండుగంటలసేపు పిల్లలను నిద్రపుచ్చుట మంచిది. అట్లు చేసినచో వారు మధ్యాహ్నముపయిని చిరాకులేక యుల్లాసముతో నాడుకొనుచుందురు. అట్టియీడుగల పిల్లలను రాత్రి యింట నందఱి భోజనములు నయినదాక నుంచక పిందలకడనేభోజనము పెట్టిసాయం కాలమునాధ్యమైనంతశీఘ్రముగా ననంగా నేడెనిమిదిగంటలకులోపలనే నిద్రపుచ్చవలెను. వారి నధమపక్షమెనిమిదిగంటల సేపయినను నిద్ర పోనియ్యవలెను. ఒంటిగాడబరుండబెట్టినప్పుడు బిడ్డను పఱుపుమీదనడుముగా నొకప్రక్కకొత్తిగిలించి పరుండబెట్టవలెను. శీతకాలములో నొక్కమొగముమీదతప్ప తక్కినభాగమంతటను బట్టకప్పవలెను. వేసవికాలములో చేతులమీదను కాళ్ళమీదనుగూడబట్టకప్పనక్కఱలేదు. పడకగది యెప్పుడును విశాలమయినదిగా నుండవలెను. వెలుతురున్నగదిలోకంటె చీకటిగదిలో నిద్ర చక్కగా పట్టునుగనుక, గాలి బాగుగ ప్రసరించెడిగదిలో దీపమును సన్నపఱిచి యొకమూలను మఱుగుగా నుంచవలెను. గాలికెదురుగా మంచమును తలుపులవద్దను గవాక్షముల వద్దను వేయుగూడదు. పిల్లల నొకనాడెడమప్రక్కను మఱునాడు కుడిప్రక్కను మార్చి పరుండబెట్టుచు రావలెను. అప్పుడప్పుడు వెల్లకెలికిలగూడపరుండబెట్టుచుండవలెను. ఎన్నడో యత్యావశ్యకమైనప్పుడు తప్ప శీతకాలములో సహితము పడకగదిలోకుంపట్లు పెట్టగూడదు. వెట్టనిమి త్తమయి కంబళ్ళనుగానియితరములైనబొచ్చు బట్టలనుగాని ప్రక్కనువేసి పైనికప్పవలెను. పిల్లలు ప్రాతఃకాలమున సాధ్యమైనంత శీఘ్రముగా లేచునట్లుచేయవలెను. సూర్యోదయమునకు ముందే నిద్రలేచుటచేత సుఖారోగ్యములు కలుగుటయేకాక పెద్ద పెరిగిన తరువాతగూడ చిన్నప్పటియాసదాచార మలవాటుపడి శ్రేయస్కర మగును, బట్టల తొడుగుటకుగాని మందు వేయుటకుగాని మఱియేపని

నిమిత్తముగాని నిద్రలోనున్న పిల్లలనెప్పుడును లేపఁగూడదు. అయా పనులు నిద్రనుండి వారికి మెలకువరాఁగానే చేయవచ్చును. పాలు విడిచినతరువాత తల్లి తనబిడ్డను వేఱుమంచముమీఁదపరుండఁ బెట్టవలెను. నిద్రకుఁ బోవుసమయమప్పుడుపిల్లలనేడిపింపఁగూడదు. సంతోషముతో పడకకుఁబోక యేడ్చుచు నిద్రపోయినయెడల శరీరారోగ్యము చెడును. పిల్లలకు రాత్రులు నిద్రపట్టకపోవుటకజీర్ణమో కడుపులో నులిపురుగు లుండుటో కారణమగును గావున తన్నివారణమునకయి మందిప్పించ వలెను.

పండ్లూడి మొలచుట—సాధారణముగా నేడుసంవత్సరముల ప్రాయమప్పుడు ప్రాఁతపండ్లూడిపోయి మరల క్రొత్తపండ్లు వచ్చును. ఇవి మొలచునప్పుడు మొదటిసారిపండ్లువచ్చునప్పటివలె జబ్బులేవియు రావు. ఆవఱకున్నపండ్లొకటివెనుక నొకటిగా కదలి యూడిపోఁగా వరుసగా వానిస్థానమున క్రొత్తపండ్లు చిగుళ్ళలోనుండి పైకివచ్చి పెరుగును. ఈపండ్లను సదా శుచిగానుంచి కాపాడుచు రావలెను. దంతములను శుచిగానుంచకపోవుటవలన దుర్గంధముకలుగుటయేకాక పుప్పిపండ్లయి దంతశూలవచ్చును. పండ్లు శుచిగానుండుటకయి ప్రతిదినమును ప్రాతఃకాలమునందు తప్పక యుప్పువేసి నూతినబొగ్గుపొడుముతో చక్కఁగాతోమి దంతశుద్ధి చేసికొని పుక్కిలించి యుమిసి గోరువెచ్చని నీళ్ళతో కడుగుకొనవలెను.

రోగాదికము—గృహిణికి శిశువులకు వచ్చురోగములలక్షణములనుగూర్చియు మందులనుగూర్చియు కొంత తెలుసుకొనియుండుట మంచిది. రోగములు వచ్చినప్పుడు వైద్యుని పిలిపించి మందులు వేయింపవలసినను, కొన్నికొన్నిరోగము లాకస్మికముగా వచ్చినప్పుడును గాయములుతగిలినప్పుడును వైద్యుఁడు వచ్చులోపల తల్లియింటి బిడ్డలకుఁ జేయవలసిన చికిత్సలును గొన్నియుండును. వైద్యుఁడువచ్చి

యౌషధమియ్య నారంభించిన తరువాతఁగూడ రోగియొక్క పథ్య పానాదులవిషయమున తల్లినడపవలసినక్రియలును వెక్కలుండును.

పిల్లవాఁడౌషధము పుచ్చుకో నొల్లనిపక్షమున, అమందువలన దేహము స్వస్థపడునని బోధించి మందుపుచ్చుకొనునట్లు చేయవలెను. అంతేకాని యౌషధము తియ్యగానుండునను మొదలైనయబద్ధములను జెప్పి పిల్లవానిచే మందుతినిపింప నెప్పుడును బ్రయత్నింపఁ గూడదు. పిల్లవాఁడొక్కసారి తన్ను తల్లి మోసము చేసినదని తెలిసికొన్నపక్షమున, సత్యముచెప్పినప్పుడు సహిత మామెమాటలనునమ్మక సందేహపడుచుండును. బిడ్డ చెప్పియొప్పించుటకు తగినంత యోపికలేనివాఁడయి మందుపుచ్చుకోకున్నపక్షమున, బిడ్డను కాళ్ళమీఁద వెలికిలఁబరుండఁబెట్టుకొని చేతులు గట్టిగాపట్టుకొని ముక్కుబిగఁబట్టి నోటిలో మందు పోయఁగానే గుటుక్కున తత్క్షణమేవ్రింగివేయును. ఇట్లుచేయుట క్రూరకృత్యముగాకనఁబడినను, బిడ్డయొక్కయారోగ్యమును గోరినపక్షమున నిట్లుచేయక విధిలేదు. వైద్యుఁడు చెప్పినకాలపరిమితిననుసరించితప్పక మందిచ్చుచుండవలసినను, మందిచ్చుట నిమిత్తమయి నిద్రపోవుచున్న బిడ్డ నెప్పుడును లేపఁగూడదు. మందుకంటె నిద్రయే దేహారోగ్యమున కధికలాభకరము. కాఁబట్టి బిడ్డమేలుకొని యున్నప్పుడు నియమితకాలములలో మందిచ్చుచు, నిద్రపోవుచున్నప్పుడు మాత్రము నడుమనిద్రాభంగముచేయక వేచియుండి లేవఁగానే మందియ్యవలెను.

వ్యాధిగ్రస్తులయిన బిడ్డలను పరుండఁబెట్టు గదులు విశాలములయి సదా గాలివచ్చునవిగానుండవలెను. గవాక్షముల నప్పుడప్పుడు తెఱచి లోపల గాలిధారాళముగా పరిసరించునట్లు చేయవలెను. కక్కుకొన్నను మలమూత్రములనువిసర్జించినను వానినిగదిలోనుంచకవెంటనే దూరముగాఁ గొనిపోవలెను. జ్వరము మొదలయినవివచ్చినప్పుడుపక్కదుప్పట్లు దినమువిడిచిదినము మార్చి క్రొత్తవి వేయుచుండవలెను. కట్టు

కొన్నబట్టలను ప్రతిదినమును మార్చి క్రొత్తవి తొడుగుచుండవలెను. విషజ్వరాదులు వచ్చినపుడు మొదట కొన్నిదినములవఱకును రాత్రులు కూడ గదిగవాక్షములనన్నిటిని బారుగా తెఱచియుంచవలెను. పొంగు (వేపపువ్వు) మొదలయిన వానిచేత జ్వరమువచ్చినప్పుడుగవాక్షములు తెఱవక తలుపుమాత్ర మప్పుడప్పు డోరవాకిలిగానుంచుచురావలెను. శ్వాసకోశములు జబ్బుపడి దగ్గువలన బాధపడుచున్నప్పుడుగవాక్షముల నెంతమాత్రమును తెఱవక మూసియుంచి, క్రొత్తవాయువువచ్చి గది లోని గాలిని శుద్ధపఱుచుచుండుటకయి తలుపుగడె వేయక కొంచెము సందుంచవలెను. శ్వాసమువలన గాలిచెడిపోవునుగనుక రోగియున్న గదిలోనికి పలువుర ను రానియ్యగూడదు.

వ్యాధిబాధితులయి యున్నశిశువులకు జావమొదలైనయాహార మెప్పుడును నధికముగానియ్యక పాలు జావ మొదలైనవికొంచెకొంచె ముగా నరగంట కొకసారి గరిటెడుచొప్పున నిచ్చుచుండవలెను. ఖిన్నుచేయక యెక్కువబలము కలుగునన్న పెట్టిచేత నాహార మొక్క సారియే యెక్కువగా లోపలికిచ్చినపక్షమున, శిశువు వదియిముద్ద కోలేక క్రక్కుకొని ధారకములేక నిస్త్రాణపడిపోవును.

రోగములోనున్న పిల్లలను దినమునకు నాలుగుసారు లయినను లఘుశంకకు కూరుచుండబెట్టవలెను. అంతేకాకశిశువెప్పుడల్పశంకకుఁ బోవ ననుమాన మున్నదన్నను, ఊపేక్షచేయక యప్పుడు తప్పకలేవఁదీసి కూర్చుండబెట్టి మూత్రవిసర్జనము చేయింపవలెను. జ్వరాదులచే పీలుపట్టిన-చో హారతికర్పూరము వేసిన సూనె తలకు రాచినయెడల కొన్నిసారులు రాచునప్పటికి చచ్చిపోవును. హారతికర్పూరముపలుచని గుడ్డలో మూటకట్టిపఱపుమీఁదనో మంచముమీఁదనో పెట్టియుంచిన పక్షమునసీఁగలబాధయుతగ్గిపోవును. కర్పూరతైలమునుదెచ్చికొంచెము కొంచెముగా నల్లులుండుమంచపురంధ్రములలో దెంకుమూతునారులు పోసినయెటుల నల్లులు నశించిపోవును.

బిడ్డలకు కడుపులోఁగానిసొత్తికడుపులోఁగానినొప్పివచ్చినప్పుడు, ఉప్పుమంగలములోపొసివేఁచివేఁడిఉప్పనుబొచ్చుగుడ్డలోవేసి దానితో నొప్పియున్న భాగమును కాఁచినపక్షమున బాధతగ్గిపోవును. ఆభాగమును బొచ్చుగుడ్డను(ఫ్లేనలు) వేఁడినీళ్ళలోముంచివిడిచియైననుకాఁచవచ్చును.

పిల్లవాఁడు చేయో కాలో కోసికొన్నపక్షమున, నెత్తురు కడిగి వేయక పయినివెంటనే యొకగుడ్డపీలికనుచుట్టఁబెట్టవలెను. గాజుపెంకు ముక్కలుగాని యిసుక మొదలయినవిగాని గాయములో దూరినప్పుడు మాత్ర మవిపోవునట్లుగా వేఁడినీళ్ళతోకడిగిమఱిగుడ్డచుట్టఁబెట్టవలెను. నెత్తురు విస్తారముగా వచ్చుచుండినయెడల, చల్లనినీళ్లు దానిమీఁద పోయవలెను. గాయము మిక్కిలి లోఁతుగా తెగినపక్షమున వెంటనే వైద్యుని బిలువనంపి యాతనిచేత చికిత్స చేయించవలెను.

పిల్లవానికి దెబ్బతగిలి యొడలు కొట్టుకొనిపోయిన పక్షమున, కొత్తవెన్న తెచ్చి కొట్టుకొనిపోయినతావున నయిదేసి నిమిషముల కొకొక్కపర్యాయము చొప్పున రెండుమూఁడు గంటలసేపు రాయవలెను. ఎవ్వరయినను కంటిమీఁదగుద్దుటచేతకన్నుకమిలిన పక్షమున, కంటిచుట్టును రెండంగుళములమేరను అయిదేసి నిమిషములకొకొక్కసారి యొకటి రెండు గంటలసేపు వెన్న రాచినచో సమ్మళించును.

శిశువు చెట్టుమీఁదినుండి గాని మఱియొక యున్నతప్రదేశమునుండిగాని తలక్రిందుగాకూలి తలదిమ్మెక్కిపడిపోయినప్పుడు సాధారణముగా కొన్నినిమిషములలోనే మరల తెలివివచ్చును అట్లు రానిచో వైద్యుని నిమిత్తముపంపి యీలోపల పిల్లవాని నొకగదిలోనికిఁ గొని పోయి, క్రొత్తగాలి వచ్చునట్లుగా గదిగవాక్షములు తలుపులు మొదలయిన వస్తువులు తెఱచియుంచి, మొగముమీఁదచల్లనినీళ్ళుచల్లవలెను. ఆగదిలోనికి మూఁకను చేరనియ్యఁగూడదు. శిశువును మూటాడించుటకయి కేకలువేయనుగూడదు.

శిశువు నల్లమందునుగాని నల్లమందు కలిసినపదార్థమునుగాని మ్రింగినపక్షమున, వైద్యుని నిమిత్తము వర్తమానము పంపియూతఁడు వచ్చులోపల తత్క్షణమే వేడినీళ్ళలో ఆవాలుకలిపి లోపలికిచ్చివిషము క్రక్కింపవలెను. గొంతుకలోనికి వ్రేళ్ళుగాని పక్కీయాఁకనుగాని పెట్టి వెంటనే క్రక్కించుప్రయత్నము చేయవలెను.ముందర వేఁడినీళ్ళలోను తరువాత చన్నీళ్ళలోను మార్చిమార్చి ముంచి శిశువును స్నానము చేయించుచుండవలెను. మొగముమీఁదనుతలమీఁదను చన్నీళ్ళుకొట్టుచుండవలెను. శిశువును గాలిలో నడిపించుచుండవలెను.నిద్రపోనిచ్చిన యెడలనపాయకరమగునుగాన, శిశువునుకొట్టిగానిగిల్లికాని కేకలువేసి కాని చేతనైనసర్వవిధములచేతను లేపుచు నిద్రపోకుండఁ జేయవలెను.

పిల్లవాఁడు తొడుగుకున్న బట్టలకు సిప్పంటుకొని మండనారంభించిన పక్షమున, వెంటనే పిల్లవాని నేలమీఁదవేసి పొరలించినచోమంటలాఱిపోవును. కంబళిగాని, రత్నకంబళము (తివాచి)గాని,కొబ్బరిపీచు చాపగాని దాపుననున్నచో బిడ్డనుదానిమీఁదవేసి పొరలించుట మఱింతమంచిది. అట్లుచేయక బాలునినిలువఁబెట్టితొడిగినవస్త్రములను దీయుటకుఁగాని యితర స్థలమునకుఁ గొనిపోవుటకుగానిప్రయత్నించిన పక్షమున,జ్వాలలుశీఘ్రముగా వ్యాపించియెడలంతయు కాలియపాయకర మగును. మంట లాఱిపోయినతరువాత కాలినస్థలమునకుపిండిదట్టముగా పట్టించి దానిపైనిదూదికప్పి యాపైని గుడ్డను కట్టినయెడల లోతుఁగాకాలనిచో గాయము వెంటనే మానిపోవును.నువ్వులనూనెయు సున్నపు నీళ్ళును సమభాగములగా కలిపికాలినచోటరాయుచుండినను పుండుశీఘ్రముగామానిపోవును. కాలినచోటచన్నీళ్ళచల్లుట యపాయకరము. దినమువిడచి దినము పుండును వేడినీళ్ళతో కడిగి కట్టుకట్టుచుండ వలెనేకాని తఱచుగా గాయమును తడుచు చుండరాదు.రసియు చీమును విస్తారముగా కారుచున్నచో మెత్తనిగుడ్డ వేఁడినీళ్ళలో

ముంచిగానితో మెల్లగా తుడువవలెను.

గోడలకు వెల్ల వేయునపుడు సున్నముకంటిలో పడిన యెడల, వెంటనే పలుచనికాగితముతోగాని గుడ్డతోగాని దానినిమెల్లగాతీసి వేసి గోరువెచ్చనినీళ్ళతోకన్నుకడిగి వైద్యునికి చూపవలెను. నలుసు గాని దుమ్ముగాని యిసుకరేఖవుగాని దోమగాని ఱెప్ప వెండ్రుకగాని మఱి యేచిన్నవస్తువుగాని కంటిలోబడ్డ పక్షమున కన్ననలుపనీయక యెడమచేతి బొట్టనవ్రేలితో కంటియొక్కక్రిందిఱెప్పను తెఱచి పట్టుకొని కాగితముతో నలుసుమొదలైనవిమెల్లగాదీసివేయవలెను.కన్నె ఱ్ఱపడినపక్షమున, వేడిపాలును నీళ్ళనుగలిపి దానితో కన్ను కొన్ని సారులు కడుగనలెను.

రేగుగింజనుగాని పూసనుగానిమఱి దేనినైనగుండ్రనివస్తువును గాని పిల్లవాడు చెవిలో వేసికొన్నపక్షమున, ఆ చెవినేలపిగాదమోచు నట్లుగా ప్రక్కకు పరుండబెట్టి పయిచెవిమీద రెండుమూడుసారులు గట్టిగాచఱచినయెడల అది క్రిందబడిపోవును. అట్లుచేయక దానిని వుడకతో పయికిదీయ బ్రయత్నించిన పక్షమున, అది మఱింతచెవి లోనికి బోవును. కందురీగ మొదలుగాగల జీవజంతు వేదిౖయైనను చెవిలోదూరుట తటస్థించినపక్షమున, ఆచెవి పైవైపున కుండునట్లుగా పిల్లవానిని ప్రక్కకు బరుండబెట్టి చెవిలోనూనెగాని నీళ్ళుగానిపోసిన యెడల దానితో నాజంతు వేదిౖయైనను పయికివచ్చును.

ప్రసిద్ధి

907

శ్రీ

స్తుతి దీపిక

తే. గీ. శ్రీకరుండు, పవిత్రుండు, లోకగురుండు,
సర్వశక్తుఁ, డనంతుఁడు, శాశ్వతుండు,
సర్వకారుణ్యుఁ, డభవుండు, సర్వసాక్షి,
యయిన దేవర నుతియింతు నాత్మయందు. 1.

ప్రభక్తి

తే. గీ. ప్రతిదినంబును నిక్కంపు భక్తితోడ
మూఁడు వేళలయందును ముఖ్యముగను
జెలువరో! పెక్కమేళ్ళను జేసినట్టి
యీశ్వరుని వేఁడుకొమ్మ నీహృదయమందు. 2.

తే. గీ. భోజనము చేసి, నిదురింపఁ బోవునపుడు
నిత్యమును రాత్రి యీశ్వరు నెలఁతలార!
ధ్యాన మొనరింపుఁ డెదలోనఁ దనువు మఱచి
పవ్వళించెడుతఱిని గాపాడుకొఱకు. 3.

ఆ. వె. పడఁతులార! మరలఁ బ్రార్థింపుఁ డీశ్వరుఁ
బడకనుండి లేవతడవ మీరు;
మేను మఱచి నిద్ర పూనియున్నప్పుడు
కరము కరుణ మిమ్ము నరసెఁ గాన. 4.

తే. గీ. సంపదలు వచ్చినప్పుడు సాదరముగ
నట్లుదయచేసినందుకు, నాపద్బాన

యపుడు శీఘ్రముగా దాని వణఁచివేయ,
మఱవకుఁడి దైవమును వేఁడ మగువలార ! 5.

బంధు ప్రీతి

తే. గీ. పుడమిఁ దలిదండ్రులును దోడఁబుట్టువులును
గాక, మిగులువా రెందైన గలుగఁగలరు;
కావునను, వారియెడఁ బ్రేమ గలిగి యెపుడు
వారిమాటలో మెలఁగంగవలయుఁ జెలువ. 6.

ఆ. వె. అత్తమామలకును నాఁడుబిడ్డలకును
మనసు నొవ్వకుండఁ బనులు చేసి
నడుచు చుండవలయుఁ గడునడంకువతోడ
శ్రేయ మెదను గోరుచెలువ లెల్ల. 7.

తే. గీ. ఒక్కకడుపుననే పుట్టి, యొక్కఁకంచ
మునను భుజియించి, యొకమంచమునను పండి
యుండు తోఁబుట్టుపడుచులు సోదరులును
నెప్పు డనోన్యమైత్రితో నొప్పవలయు. 8.

గురు భక్తి

తే. గీ. విద్య చెప్పిన గురువుల విషయమునను
మిక్కిలి కృతజ్ఞతను గల్గి మెలఁగ వలయు,
వారలే తమయుక్త ప్రవర్తనకును
దగుసహాయు లని యెఱింగి తరుణిమణులు. 9.

సత్యము

తే. గీ. సర్వశుభముల కాకర మిర్వులోన
సత్య మది లేనిచో ధర్మసమితియెల్ల
వ్యర్థ మగుఁ; గావున నసత్య మనెడుపేరు
మీదుచెవి సోఁక కుండంగ మెలఁగ వలయు. 10.

తే. గీ. ధర నసత్యంబు లాడుట తథ్యముగను
బాపముల కెల్ల మూలంబు పడఁతులార !
కాన, సత్యంబె పలుకుఁడు; దాన మీకు
నొదవు నిహపర సౌఖ్యముల్ కొదవలేక. 11.

తే. గీ. అతివ ! యొకదానిలోఁ గల్లలాడితేని,
నెవ్వరును నమ్మ కుండుదు రెపుడు నిన్ను;
నమ్మకము చెడ్డవెనుకను నడులలోన
జీవనము చేయుకంటెను జావు మేలు. 12.

ఆ. వె. తల్లిదండ్రు లొకట దండింతు రెఱిఁగిన;
మగనివంక వారు తెగడు చుండ్రు;
తోడివారు మిగుల దూషింపు చుందురు;
కల్ల లాడితేని కలువకంటి ! 13.

తే. గీ. చెలువ ! యెప్పుడైనఁ దప్పింత చేసితేని,
నొకట మాఱుమాటాడక యొప్పుకొమ్ము.
పొలఁతి ! నీతప్పు దాఁచంగ బొంకితేని,
కానిపను లొక్కటికిని రెండొనుఁజుమ్ము. 14.

సత్సహవాసము

తే. గీ. తొలుత నెటువంటివారలచెలిమి గలుగు
నట్టివారలగుణములే యబ్బుఁగాన
బాలికలు నిత్యమును మంచివారితోనె
చెలిమిఁ దప్పక చేయంగవలయుఁ జుమ్ము. 15.

తే. గీ. జారిణులతోడ, సరిగానివారితోడఁ,
దార్చువారితో, దాసీవితతులతోడ,
వరుస దుర్గుణములు గల్గువారితోడ,
మైత్రి యొనరింపఁజెల్లదు మగువ కెపుడు. 16.

విద్య

తే. గీ. విద్యవలనను జ్ఞానంబు వెలయుఁ గాన,
నవని 'నిదిమంచి' 'యిదిచెడ' యనుచుఁ దెలియ
బాలురునుబోలెఁ దప్పక బాలికలును
విద్య నేర్వంగవలయును హృద్యముగను. 17.

తే. గీ. విద్యనేర్చినఁ, దొలుతను వినయమబ్బు,
వినయమున సర్వగుణము ల్వెలయు మిగుల,
వానిచేతను బతిభక్తి పాదుకొనును,
కావునను సుందరులు విద్య గఱవవలయు. 18.

ఆ. వె. చదువు నేర్చి రేని, సావిత్రిమొదలైన
పుణ్యసతులచరితములను జదివి,
వారియట్ల తాము వర్తింపఁ జూతురు,
తెలివి విస్తరిల్లి తీఁగెబోండ్లు. 19.

తే. గీ. చక్కఁదనమునకును దోడు చదువుకూడఁ
గలిగియుండిన, నందమాయలరునకును
దావి గలిగినవడువునఁ దనరు చుంద్రు
పువ్వుబోండ్లు, విద్యాగంధమునను గరము. 20.

తే. గీ. చదువులేమిని మూర్ఖత ముదిరియున్న
మదవతిని భార్యఁగాఁ గొని మనుటకన్న,
నూరు విడనాడి వనవాస మొనరుచుటయె
వసుధలో వాసి యని తోఁచు రసికునకును. 21.

ఆ. వె. ఇంతి చదివెనేని, యింటివెచ్చంబులు
బయల నుదుక వేయువస్త్రములును
బద్దు వ్రాయు చుండు భర్తకు వేఱుగ
శ్రమము గలుగ కుండ జలజగంధి! 22.

పతిచర్య.

తే. గీ. అవనిలోఁగల సర్వసౌఖ్యంబులకును
నాథుఁడే నాథులకు నిదానంబుగాన
దరుణి దైవంబునకు వెన్కదైవమంత
వానిగాఁ జూచుకొనఁదగు వరుని నెపుడు. 23.

తే. గీ. ధర్మములలోన నుత్తమ ధర్మ మరయ
మగువకుఁ బతివ్రతా ధర్మమగును జూవె;
యిహపరసుఖములకు రెంటికీశ్వరుండు,
నిహసుఖమునకుఁ బతి, దాత లింతి కెపుడు. 24.

తే. గీ. వరుఁడు పనినుండి యింటికి వచ్చుతఱిని
బూచివలెఁ దలవిరియుగఁ బోసి కోక,
కలిగి నంతటిలో సలక్షణము గాఁగ
నుండి యెదురేగి సంతోష మొసఁగవలయు. 25.

తే. గీ. అలసి పతి రాఁగ గాళ్ళకు జలమొసంగి
మంచి మాటలతో శ్రమ మాన్పవలయుఁ;
గాని పొరుగువారలతోడి కలహములను
దెగని సంసారబాధలుఁ దెలుపరాదు. 26.

తే. గీ. పురుషులోకవేళఁ గోపంబుపూని సతులఁ
బరుషములు పల్క కొట్టినఁ, దిరుగఁబడక
యోర్చుకొనియుండి శాంతులై యున్న యపుడు
హితము బోధింపవలయుఁబో యింపుముఖులు. 27.

తే. గీ. అతివకో ! పతి దుష్టుడే యయ్యెనేని,
సమయమును వేచి మిక్కిలి సరసముగను
మనసునకునాట వివిధధర్మములు గఱపి
తెలిపి సన్మార్గమునకును దింపవలయు. 28.

తే. గీ. స్వప్నమునకైన నాథుని వలనఁ గలుగు
తప్పులను దుర్గుణంబులఁ దడవరాదు ;
మఱచియైనను బరులతో మాటవరుస
నువిద వానిఁ బ్రస్తావింప కుండ వలయు. 29.

తే. గీ. పురుషులందున్న సద్గుణ పుంజములనె
గొప్పగాఁగను భావించుకొనుచు సతులు
హృదయపూర్వకంబుగ వారియెడలఁ గరము
భయము భక్తియు వెలయింపవలయుఁజుండు. 30.

తే. గీ. దైవసంకల్పమునఁజేసి తరుణులారా ;
యంగహీనులును దరిద్రులైన పతులు
మీకు లభియించినను, వారి మీఱి నడవ
కెంతయును భక్తితోఁ జరియింపవలయు. 31.

తే. గీ. పరపురుషులెంత సౌందర్యవంతులైన,
ధైర్యశౌర్యాది గుణములఁ దనరి యున్న,
సుదతి వారలఁ గన్నెత్తి చూడఁ గూడ
దితర నరుపొందు తృణముగా నెంచవలయు. 32.

ఆ. వె. మంత్రతంత్రములను, మందుల, నాథులు
వశ్యు లగుదు రనుట వట్టిమాట ;
తెలిసెనేని, మున్నుగల ప్రేమయును బోవుఁ,
గాన నిట్టిభ్రమలు మానవలయు. 33.

ఆ. వె. పురుషుఁడూర లేకపోయినఁ, బూఁబోఁడి
పూలు నగలు మేనఁబూనరాదు,
నిలువఁ గూడ దింతి తలవాకిటను జేరి,
నాతి పెద్దపెట్ట నవ్వరాదు. 34.

మితవ్యయము

తే. గీ. కష్టపడి భర్త యెంతైన గడన చేసి
యింట నుంచినవస్తువు లించుకైన
వ్యర్థముగ బోవుటకు నోర్వ కతివ యెపుడు
వాని మితముగా వ్యయపెట్టవలయు జుమ్ము. 35.

తే. గీ. అధికముగ దెమ్మటించును ననుదినంబు
మగని బీడింప కనువున నిగురుబోడి
కలుగునంతటిలోపల గడుపుకొనుచు
దెలివి తేటలు గలిగి వ ర్తింపవలయు. 36.

తే. గీ. భాగ్యవంతులు ధరియించు వస్త్రములను
భూషణంబుల గనుగొని బుద్ధిహీన
లైననారులు నాథుల వాని దమకుం
దెండటించును బీడింత్రు దీనవృత్తి. 37.

సుగుణములు

తే. గీ. పువ్వులును, మంచిబట్టలు, భూషణములు,
సుగుణములయట్ల యెన్నడు సుందరులకు
శోభ తేనేర వది గాన సుదతులార !
సుగుణసంపద గడియింప జూడుం డెపుడు. 38.

ఆ. వె. నీతి లేకయున్న, నిఖలంబు చెడిపోవు,
నీతి గలుగుసతికి నిఖల ముండు,
నీధరిత్రిలోని దేది యెట్లైనను,
నీతి విడువరాదు నెలత యెపుడు. 39.

తే. గీ. తనకు దైవంబు దయచేయుదానితోనె
తృప్తిపొందిన సుఖపడుం దెలువ యెపుడు,

చాలలేదని వగఁబొందుచాన సతము
వ్యాధి లేనట్టి బాధను బడుచు నుండు. 40.

తే. గీ. సౌఖ్య మెక్కడనో విశేషంబుగాఁగఁ
గలుగుననుకొంట భ్రమసుండు కలుకులార !
కాపురము సేయుచుండు సౌఖ్యంబు సతము
తనివి గల దేని, నిలిచి మీమనసులందె. 41.

ఆ. వె. తుష్టి లేకయున్న, దొరకదు సౌఖ్యంబు,
కొట్లకొలఁదిధనము కూడియున్న
గుడువఁ గట్టనున్న, గొప్పగృహములున్న,
నొడలినిండ లక్షతొడవు లున్న. 42.

త్యాగము

తే. గీ. "తాను జేసినధర్మంబె తన్నుఁగాచు"
ననెడు లోకోక్తి చిత్తంబునందు నిలిపి,
భర్తయును బంధువులు నియ్యఁబనిచినట్టి
ద్రవ్యమున బీదసాదలఁ దనుపవలయు. 43.

తే. గీ. త్యాగ మొనరింప నగునన్న యాసచేత
ధవుఁడుఁ జుట్టంబు లిచ్చినధనము గాక,
తాను జాటుగఁ దీసి యద్దాని నొక్క-
పెసరగింజను బరులకుఁ బెట్టరాదు. 44.

తే. గీ. దాసదాసీజనంబుల దయ దలిర్పఁ
బెట్టువోఁతలఁ దనుపుచు, వెలఁది వారి
గదిమి చీటికిమాటికిఁ గసుఱుకోక
వారు ప్రేమింప వర్తింపవలయుఁ దాను. 45.

తే. గీ. మున్ను తనశక్తియు నశక్తి యెన్ని చూచి
యితథులకు నెప్పుడును మాట యియ్యవలయు;

నిచ్చెనేనియు, మఱి యేది యెట్టులైన
దీర్పవలె దాని ధర్మంబు తెగకయుండ. 46.

చౌర్యము

ఆ. వె. దొంగతనము చేయ దొర పట్టి శిక్షించు;
నిదుగుపొరుగువార లెగ్గు లెంచ్రు ;
పరమునందు నరక బాధలు పైకొను ;
దోషములకుఁ గుదురు దొంగతనము. 47.

తే. గీ. ఎవరు పట్టుకోఁ గలరని యెంచుకొన్న,
దాఁగనేరదు చౌర్యంబు ధరణిలోన ;
దాఁగెనేనియుఁ జానరో! దైవ మైనఁ
గాంచి శిక్షింపఁడే యట్టికట్టిడులను : 48

తే. గీ. భామ లెప్పుడుఁ దృణ మైనఁ బరులపొమ్మ్ము
వారియనుమతి లేకుండఁ జేరఁ బోయి,
ముట్టుకో రాదు ; పొరపడి ముట్టుకొన్న,
శాశ్వతం బైన యపకీర్తి సంఘటిల్లు. 49.

అహింస

తే. గీ. కొమ్మ ! యజకాలునను ముల్లు గ్రుచ్చుకొన్న
నెంత నొప్పిగ నుండునో యెఱిఁగి నీవు
జీవహింస యెన్నఁడును జేయఁ బోకు ;
జంతువుల కన్నిటికి బాధ సమమె కాన. 50.

తే. గీ. దయను మించినధర్మంబు ధరణిలోన
వెదకి చూచిన నొక్కటి వేఱె లేదు ;
కావునను దీని మది నుంచి కన్నెలార !
భూతదయ గల్గి మెలఁగుడు పుడమి మీఁద. 51.

తే. గీ. మేఁక మొదలుగాఁ గల సాధుమృగములకును
బాధ సేయుదు రూరక పాడుసతులు ;
తమ్ము మించెడు వా రట్లు తమ్ముఁ గొట్ట
నెట్లు లుండునో యొక్కింత యెఱుఁగ పలదె ? 52.

తే. గీ. చిన్నజంతువులకు బాధ సేయుచున్న,
నంత కంతకు నదె హృదయంబునకును
బట్టు వడి, కొన్ని నాళ్ళ లోపలనె నిజము
మనుజులకుఁ బీడ గలిగింప మనసు పుట్టు. 53.

తే. గీ. ప్రాణికోట్లపై దయ గల్గువారియందు
దైవమును జాల దయ గల్గి తనరుఁ గాన,
సామజంబున కైనను దోమ కైన
నిర్నిమిత్తంబుగా బాధ నెఱుప రాదు. 54.

కోపము

తే. గీ. కోపమే పాపముల కెల్లఁ గుదురు రటంచు
నెప్పుడును దొంటిపెద్దలు చెప్పి చుంద్రు ;
దీని మదిలోన సతతంబు దృఢము చేసి
మానినులు కోప మనుమాట మఱువ వలయు. 55.

తే. గీ. కొలుపు కుదిరినవారిపైఁ గోపపడక,
మంచితనమునఁ నే మీరు మగువలార !
పని గొనుం డందువలనను వారు కరము
భక్తియును శ్రద్ధ కాన్పింత్రు పనులయెడల. 56.

ఆ. వె. పనులఁ బనుచునపుడు పనివారలను మీరు
కసరు చుందు రేని కాంతలార !
పనిని జేయ రెపుడు బాగుగ ; మఱి మీకుఁ
గ్రూరరాం డ్రటంచుఁ బేరు వచ్చు. 57.

తే. గీ. లేమ ! తిన్నఁగా మాటాడ లేనివారు
తెలివిలేమిని నినుఁ దప్పఁ బలికి రేనిఁ,
దప్పుగాఁ బట్టుకొని దానిఁ దడవుకొనుచుఁ
గోప పడకుము వారిపైఁ గొదవలెన్ని. 58.

పా టు

ఆ. వె. పాటు పడిన, నొడల బలము లెస్సగ నుండుఁ
బాటు పడిన, మేనివ్యాధి పోవుఁ ;
బాటు పడిన, సుఖము బాగుగఁ గలుగును ;
బాటు పడఁగ వలయు భామ లెందు. 59.

ఆ. వె. ఇంతదర్విష ముండఁ నిట్లు సాగుచు నుండఁ,
బరిజనంబు నింత బలిసి యుండఁ,
నడచి పనులు సేయ నా కేమి యనఁ బోక,
పడఁతి యెవ్వఁడుఁ గష్టపడఁగ వలయు. 60.

ఆ. వె. పనులు సేయునెడలఁ బడఁతుక యెప్పుడు
దాసివలెను దా నె చేసికొనుచు,
ననుభవించుసమయమున రాణికై వడి
ననుభవింప వలయు, నడ్డులేక. 61.

శ రీ రా రో గ్య ము

తే. గీ. అన్నిధర్మంబులను ముఖ్యమైన దరయఁ
దనదు దేహంబు కాపాడుకొనుటె కాన,
లేనిపోనియాచారముల్ పూని, పొలఁతి !
యొడలు చెడఁగొట్టుకొన కెప్డు నుండ వలయు. 62.

తే. గీ. పాలుమాలక భామినుల్ ప్రతిదినంబు
స్నాన మొనరించుచును దమమేనిముట్టికి

పాయునట్లుగఁ దోముకో వలయు నొడలు,
రోగమును నొప్పి లేకుండ సాగుకొఱకు. 63.

తే. గీ. ఎపుడు స్నానంబు మానక యిందువదన
విలువవస్త్రంబె వలె నని వెట్టిపడక
ముతక ధైనను గానిమ్ము ముటికి లేని
వస్త్రమునె ధరించుకో వలయుఁ జుమ్ము. 64.

తే. గీ. కల్మషజలంబు త్రాగినఁ గలుగు వ్యాధి;
వాస్తవము దీని మది నుంచి వడియఁగట్టు
నిర్మలజలంబె త్రావుచు నెలఁత యెపుడు
తేర్చి తనవారి కీవలెఁ దేటనీరె. 65.

ఆ. వె. మితము తప్పి తినుట మేలుగా దెన్నఁడుఁ
తినియెనేని, గొప్ప తెవులు వచ్చు ;
వల దనంగఁ గొంత వడ్డించుకొం డంచుఁ
బెఱులను బలవంత పెట్టరాదు. 66.

తే. గీ. మంచివాయువు లేదేని మనుజులకును
వ్యాధు లొదవును గావున వనజముఖులు
తలుపులన్నియు మూయక తగినగాలి
పడకయిలుసేరు పనిఁ జూడ వలయుఁ జుండు. 67.

తే. గీ. గాలి దుర్గంధసహితమై కడసె నేనిఁ
గలికిరో ! దేహమునకు రుగ్మతలు వచ్చు ;
నింటిపడ్డను ముటికినీ రెన్నఁటికిని
నిలువ నీయకు మమ్మయో నెలఁతమిన్న ! 68.

శాంతత్వము

తే. గీ. సర్వధర్మంబులకు నొక్క శాంతగుణమె
వన్నెఁ దెచ్చునలంకార మన్నులార !

యెన్ని పాటులు పడి యైన నెల్లవారు
శాంతతను దాల్చుయత్నంబు సలుప వలయు. 69.

తే. గీ. దాసదాసీజనంబులు తగవు మాలి
తప్పు చేసిన, దానిని తడవ కెపుడు
సైరణ వహించి యొక రెండుసారులైన
వారి మన్నింప వలయును వారిజాస్య! 70.

ధైర్యము.

తే. గీ. ఆపదలు వచ్చినప్పుడు నలరుబోండ్లు
తాము ధైర్యంబు విడువక, తక్కుగలుగు
వారి నూఱార్చి దుఃఖంబు వాప వలయు;
ధైర్యమున నాపద సగంబు తగ్గి పోవు. 71.

తే. గీ. వసుధ నెపు డైనను విపత్తు వచ్చినపుడు
తాల్మి విడనాడి వగ గూరి తలఁకు చున్న,
దోసఁగు రెట్టింపుగాఁగను దోఁచుఁ గాని
కొంచె మైనను గార్యంబు కూడిరాదు. 72.

గర్వము.

తే. గీ. చక్కఁదన ముస్న, సంపద చాల నున్న
లేదు భువిలోన నాపాటివా రటంచు
విఱ్ఱువీగంగఁ దగ దెందు వెలఁదులకును;
దాన నెంతయు నెగ్గుఁ దప్పకుండ. 73.

తే. గీ. ఎంతయైశ్వర్య ముండునో యంతయుడఁకు
వొనర మెలఁగంగ వలెఁ జుండు వనితలార!
సర్వసుగుణంబు లుండియుఁ జాల, నొక్క-
యుడఁకువయె లేనిచో వ్యర్థ మవియుఁ గూడ. 74.

ఆ. వె. అడఁగి మడఁగి యుండునతివల నందఱు
ఘనముగాను జూతు రనవరతము;
విఱవీఁగు చుండువెలఁదుల నెలఱుఁ
జులుకగాను జూతు రిలను నెపుడు. 75.

తే. గీ. కలిమి తన కెంత గలిగిన గర్వపడక
బీదసాదల నరయుచు వినయ మొప్ప
నొరులహృదయంబునకు బాధ యొదవ కుండ
మెలఁగుచుండెడి మెలఁతయె మెలఁత యెందు. 76.

చా టి.

తే. గీ. కొండెములు చెప్పుకంటెను గ్రూర మైన
కార్య మొక్కటి యెందును గాన రాదు;
కాన, లేనివి కల్పించి చానలార!
యొకరిపయిఁ జెప్పఁ బోకుఁడీ యొరులతోడ. 77.

తే. గీ. వెలఁదిరో! నీవు విన లేదె 'విన్నమాట
కన్నఁ జెప్పెడుమాట చే' టన్నమాట:
కనుకఁ జెవి యిచ్చి చూడిని వినకు మమ్మ;
వింటి వేని, యనర్థంబు లంటుఁజుమ్మ్ము. 78.

ప రో ప కా ర ము.

తే. గీ. ఒకపరోపకారంబు చేయుటయె కాదె
యిలపయిని జన్మమె త్తినఫలము మనకుఁ;
గాన మనమేలు చూడకయైనఁ దరుణి;
పరుల కుపకార మొనరింప వలయుఁజూవె. 79.

తే. గీ. మహిని మనమిల్ల మనుజసామాన్యముగను
జాన! దైవ కుటుంబములోని వార
మగుట, లేమిచే, నొక్కఁడు పొగులు చుండ
సాయ మొనరింప కుండుట చనునె చెపుమ. 80.

సమబుద్ధి.

తే. గీ. ఎల్లహను నొక్కడైవంబె యిల సృజించెఁ;
గావునను, భేద మెంచక కలుకులార !
యక్కసెలియండ)వలెఁ జూడ నగును స్త్రీలఁ;
బురుషులను జూడ వలయు సోదరులమాడ్కి. 81.

తే. గీ. ఎదుటివారికి మర్యాద నెఱిఁగి చేసి
వారిచేఁ దాను మరియాద పడయ వలయుఁ;
బరులఁ దొలుతను గౌరవపరుప కున్నఁ,
దలకు గౌరవ మబ్బదు తథ్యముగను. 82.

బాలశిక్షణము.

ఆ. వె. పిల్ల లొక్క వేళ నల్లరి చేసిన,
బుద్ధి చెప్పవలయు బుజ్జగించి ;
నయము భయము చూపి న్యాయంబునకుఁ దిప్పి
చెలువ తగినశిక్ష సేయ వలయు. 83.

తే. గీ. తెఱువ నోటికి రానట్టితిట్లు తిట్టి
గొడ్డు బాదిన కైవడిఁ గొట్టి నేనిఁ,
దా మృగప్రాయ యీఁట యందఱకుఁ దెలుపుఁ
గాని బాలునకును బుద్ధి గఱుప లేదు. 84.

వివిధధర్ములు.

ఆ. వె. ఎదుటివారు నీకు నేరీతిఁ జేయంగ
వలయు నంచు మదిని దలఁచు కొనెదో,
యెదుటవారి కీవు నెప్పుడు నారీతిఁ
జేయు చుండవలయుఁ దోయజాక్షి! 85.

తే. గీ. కుడిచి కూర్చుండియేమిటఁ గొదవ లేక
వీరిని వారినిఁ జేరిచి యూరివారి

దోషముల నెన్నుచుండుట తుచ్ఛగుణము ;
కాన, మంచివా రటుచేయ మాన వలయు. 86.

తే. గీ. దైవవశమున నన్యులతనువులందుఁ
గలుగువక్రతలను గాంచి చెలువలార ! !
నవ్వఁ దగ దించుకయు నట్టినరులఁ బిలిచి
చేత నైనచో సాయంబు చేయ వలయు. 87.

తే. గీ. నిత్య మరుణోదయంబున నిద్ర లేచి
దంతధావన మొనరించి తగినరీతిఁ
బ్రాఁచిపనులను దీఱిచి ప్రతిదినంబు
సిల్లు శుచిగాఁగ నుంచంగఁ జెల్లు సతికి. 88.

తే. గీ. ఒరులసంపదఁ గనుఁగొని యోర్వలేమి
దుర్గుణంబులలో నెల్ల దుర్గుణంబు;
సుదతి యెప్పుడు నట్టియసూయ విడచి
పుడమి సరివారు మెచ్చంగ నడువ వలయు. 89.

తే. గీ. ఇతరు లొనరించుమేలును నించు కేని
మగువ లెప్పుడుఁ గల నైన మఱువ రాదు ;
కొంచె మైనను గొప్పగా నెంచికొనుచుఁ
జేత నౌ మేలు క్రమ్మఱఁ జేయ వలయు. 90.

తే. గీ. ఇంటఁ గల గుట్లు పరులకు నించు కేనిఁ
దెలియ నీఁగూడ దెటు లైనఁ దెలిసె నేనిఁ,
గార్యముల కెల్ల భంగంబు కలుగుఁ గాన ;
మెలఁత కడు మెలంకువ గల్గి మెలఁగ వలయు. 91.

తే. గీ. వీరికడమాటఁ గొనిపోయి వారికడను,
వారికడ మాటలను దెచ్చి వీరికడను,

దెలుపఁబోకుఁడు మీ రెందుఁ దెఱువలార!
తెలిపినను నిందపా లౌదు రిలను మిగుల. 92.

ఆ. వె. ఇద్ద ఱొక్కచోట నేకాంత మాడంగఁ
బొంచి వినఁగ రాదు మించుబోఁడి!
వినుచు నున్నయపుడు కనిరేని వారలు
కలహ మెుదవుఁ జుమ్మ కలువకంటి! 93.

తే. గీ. ఇరుగు పొరుగు నాఁడులకడ నించు కైనఁ
బరుషవాక్యంబు జిహ్వాగ్రభాగ మెపుడు
కదియ నీయక వారితోఁ గలసి మెలసి
యెల్ల కానన మెలఁగంగఁ జెల్లు సతికి. 94.

తే. గీ. పక్షిభేదంబు సేయక పదిగ నరసి
యందఱుకు నేకరీతిగా ననువుమీఱ
భక్ష్యభోజ్యముల్ వడ్డింప వలయుఁ జూవె
కీర్తికే యాశ పడునట్టి కీరవాణి. 95.

ఆ. వె. పుట్టినింటివారు భువిలోన శ్రీమంతు
లగుచు నున్నఁ గాని యందు, బోక
నెలఁత యెపుడు మగఁడు నిరుపేద యైనను
నిలువ వలయు నతని నెలవు నండె. 96.

తే. గీ. ఖ్యాతియైన నపఖ్యాతియైనఁ బతికి
భార్యమూలముగా నెప్డు వచ్చుఁగాన,
లేశ మైనఁ బ్రమాదంబు లేకయుండఁ
దెఱువ సన్మార్గమునఁ బ్రవర్తింప వలయు. 97.

తే. గీ. కుట్టుపనులను నేరుచుకొని నెలంత
తనదు రవికలు బట్టలు తానె కుట్టు

కొనగవలెఁ గాని యిది కుట్టుఁ డనుచుఁ
బొరుగువారల వడుగంగఁబోవరాదు. 98.

తే. గీ. సేవకుల నైనఁ దా నాజ్ఞ చేసినట్లు
లోరి యిదిచేయు మోసి యనక,
అమ్మ యిదిచేయు మదిచేయు మయ్య యనుచు
వేఁడుకొనునట్లు చెప్పుట వెలఁది కగును. 99.

తే. గీ. చిన్ననాటనె పాకంబు జిహ్వ కింపు
గాఁగఁజేయంగ నేరిచి కలువకంటి
ప్రతిదినము భోజనము నెల్లవారలకును
వేళపట్టునఁ దప్పక పెట్ట వలయు. 100.

—:(0):—

తే. గీ. బాలికాపాఠశాలల నోలిఁ జదువు
చిన్నతరగతులం దున్న కన్నియలకుఁ
గాఁగ స్త్రీనీతిదీపిక నాఁగ దీని
కందుకూరి-వీరేశలింగము రచించె. 101.

సంపూర్ణము.

సత్యద్రౌపదీసంవాదము

సత్యద్రౌపదీసంవాదము

(ఏకపాదవృత్తము.) పాట.

శ్రీకృష్ణుఁ డొకనాఁడు చెలఁగువేడుకను
విపినంబులోపల వెత నొందుచున్న
పాండవులను జూచి పలఁ తెంచుకొఱకుఁ
బయనమ్మై యలసత్యభామను గూడఁ
5. దనవెంటఁ దోడ్కొని తరలి యచ్చోట
ధర్మరాజాదుల దయమీఱఁ జూచి
వారలసేమంబు వరుసగా నడిగి
సదయవాక్కుల దుఃఖశమనంబు చేసి
యిష్టకథాగోష్ఠి నెల్లవారలును
10. ముచ్చటగాఁ బొద్దు పుచ్చుచు నుండి,
సత్య యాద్రౌపదిసరసను జేరి
కుశలవార్తల నెల్లఁ గొంతసే పరసి
బహువిషయంబుల భాషించి పిదప
మాటలధోరణి మంతనంబునను
15. ద్రుపదతనూభవతోడ నిట్లనియె—
సతివరో ! నిన్ను నే నడిగెద నొకటి
కరుణించి చెప్పుము కపటంబు విడిచి
కలయూపు సకలంబు కొంతాలలామ !
నీభర్త లేపుర నిరతంబు మిగుల

నొకరికంటెను నొక్క రువిద ! నీయందు
ననుర క్తు లగుచుంట యత్యద్భుతంబు.
నగు మొగంబులె కాని నాథు లెన్నఁడును
వనిత ! నీపయిఁ గిన్క వహియింపఁ గాన
నిందుకుఁ గారణ మింతికో ! నీదు
మంత్రతంత్రంబులమహిమాతిశయ మొ
వశ్యౌషధంబులవలనిగుణంబొ
బలునోములఫలంబొ వ్రతమహ త్త్వంబొ
నీదుజాణతనంబొ నీతివై భవ మొ
తెలియంగఁ జెప్పుము ; తెలిసి నేఁగూడ
వాసుదేవుని నాకు వశునిఁ జేసికొని
నీవలె సుఖియింతు నిరతభోగముల ;
నని యడిగినయంత నామహాసాధ్వి
హృదయంబులోపల నించుక యలుక
గలిగినను బయికిఁ గనఁబడ నీక
చింత యెల్ల నడఁచి చిఱునవ్వు నవ్వి
దుష్టాంగనలయట్లు తుచ్ఛంపుఁబనులు
సలుపుదు నే నని తలఁచితి గాన
మాపురుషో త్తముమన్ననఁ బడయఁ
దగినభార్యవుగాఁగఁ దగవు నీవరయ ;
నీస్వభావం బెల్ల నేఁ డిందుఁ దెలిసె ;
ననుచు మేలపుఁజందమున నావధూటి
తెలివితక్కువ యెల్లఁ దెల్లంబు చేసి
పాంచాలి యిట్లని పలికెను మఱియు—
భీమ యింతయును లేక చల్లగా నుండి

45. మందుల మాకుల మంత్రతంత్రములఁ
బతుల వశ్యులఁ జేయ భ్రమపడు నెల్లఁ
బెద్ద వెట్టితనంబు బింబఫలోష్ఠి !
చెలువుని కావా ర్త చెవి సోఁకె నేని
మును పున్న ప్రేమయు మొదలంట విడిచి
50. త్రాచుపామును వలెఁ దలఁచు నాసతిని.
మఱియు నామందులు మాయలుఁ జేరి
వికటించి మగలకు వివిధరోగములఁ
బుట్టించి బాధించి ముప్పును దెచ్చు.
దాన నాయింతి నంటఱును దూషింప
55. లోకనిందయుఁ బరలోక హానియును
దలకూడి మిక్కిలి తలవంపు లొదవు.
కావున సాధ్వులు కాంతులయెడలఁ
గావింపఁదగ దెప్పుఁ గపటకర్మములఁ
గాంతుని మనసును గనిపెట్టి మెలఁగ
60. నన్ని యౌషధములు నవియె యూఁ జుమ్ము.
పాండుపుత్రులు నాకు వశ్య లౌటకును
నేను వేసినయట్టి నెఱమందు నీకు
నుపదేశ మొనరింతు—నోపిక చేసి
నావలె నీవును నడచెద వేని,
65. వలఁచి పైఁబడుఁ దానె వల్లభుఁ డెపుడు.
హృదయశుద్ధిగ నాదుహితబోధ వినుము—
మదముఁ బ్రభూతంబు మాని భర్తలకు
నెల్లప్రొద్దును భక్తి యినుమడింపంగఁ
జిత్తవృత్తి యొకింగి సేవ చేసెదను ;

70. పశులకంటును ముందు పవళింప నెపుడు ;
పతులు వచ్చిన నర్ఘ్యపాద్యాదివిధులు
నేనె చేసెదఁగాని నెపము కల్పించి
పరిచారికల నెప్డుఁ బనుపను నేను ;
పరపురుషుల గడ్డిపఱకఁగాఁ జూతు ;
75. మగలకు భోజనమజ్జనాదులను
యుక్త సమయముల నొడఁగూర్తు నెపుడు ;
పొల్లుగా ధనధాన్యములు కొంచె మైన,
వృథవోవుట సహింప ; గృహమునం దెపుడు
స్థలభాండశోధనల్ తప్పక చేసి
80. పరిశుద్ధముగ నుంతుఁ బడఁతి ! సర్వంబు ;
పానపాత్రాదులఁ బరికించి తఱుచు
శుచిగాఁగ నుంచుదు శుద్ధజలంబు ;
తలవాకిటి మెలంగఁ దడవుగా నేను ;
చెడుపడంతులతోడ స్నేహంబు చేయ ;
85. కలహ మనెపుపల్కు కలలోను నాదు
చెవి సోఁక కుండంగఁ జేరి వర్తింతు ;
నత్తయాజ్ఞను మీఱు కడఁగి వర్తింతు ;
కలబంధువుల యుక్తగతి గౌరవింతు ;
నతిథిసత్కారంబు లరసి చేసెదను ;
90. శాంతత వహింతుఁ సర్వంబునందు ;
ప్రాణంబు పోయెడు పట్టుల నైన,
నీతిమాలినపని నేఁ జేయ కుందు !
చన విత్తు రని భీతి సడలి వల్లభులఁ
జూలుక సేయక చరించుదుభక్తితోడ ;

పాండవాగ్రజుతోడఁ బంక్తిని గుడుచు
యతులను విప్రుల ననుదినం బేనె
యున్న పానాదుల నరసి కన్గొనుచు
భూషణాంబరదానముల సత్కరింతు.
మఱియు ధర్మాత్మజుమందిరమందుఁ
బలుదెఱంగుల నొప్పునుల వర్ణిల్లు
భృత్యులకృత్యముల్ వేర్వేఱ యెఱిఁగి
జీతబత్తెంబులఁ జెలువరో! యిత్తు;
నదిగాక భద్రగజాశ్వాదులకును
ఖాద్యంబు లొడఁగూర్పఁగా నియమింతుఁ
దగినజనంబులఁదఱితప్పకుండ
నొకపని యన నేల? యువిదరో! వినుము—
ఆబాలగోపాల మందఱు నేనె
యర్వారీతిని జూచి యరయు చుండుదును.
పాండవులు కుటుంబభార మంతయును
నామీఁదనే పెట్టి నాతి! నిర్భరతఁ
దారు చరింతురు తమయిష్టసీల.
వేగ జాము గలుగ వెడనిద్ర పోదు.
కాని నాకెప్పు డీకార్యభారమున
నాహారనిద్రల కైనఁదిన్నఁగను
నెడము లేదు.—వినుమీయింద్రజాలంబె
పాండుకుమారులపైఁ బ్రయోగించి
వారలనే వశవర్తులఁగాఁగ
నింతి! చేసికొనితి; నింతియకాని,
నీవు చెప్పెడునట్టి నెఱజాణతనము

120. మంత్రతంత్రంబులు మఱులుమందులును
నింద్రజాలపు విద్య లెఱుఁగ నేమియును.
అన సిగ్గు పడి సత్య యనియె ద్రౌపదికి—
నే నెఱుంగమిచేత ని ట్లడిగితిని.
నానేరము లేమించి నవ్వుగఁ గొనుము
125. నామాట లెల్లను. నారీలలామ!
పరమసాధ్వివి నీవు పరికించి చూడ;
ననినఁ బొంచాలియు నాననాబ్జములఁ
జిఱునవ్వు మిక్కిలి చెంగలింపంగ
సత్యభామను జూచి చనవున ననియె—
130. వదినెరో నీప్రియవల్లభు నీవు
వరపఱుచుకొనెడు వరసాధనంబు
తగ నీకుఁ జెప్పెద ధర్మాన్వితముగ.—
పతిని మించెడునట్టి పరమ బాంధవులు
మఱి యెవ్వరును లేరు మహిమీఁద సతికి.
135. సర్వసౌఖ్యము లొంద సాధ్వీమణులకుఁ
బతియె నిదానంబు పరేందువదన!
పతి యనుగ్రహమును బడయుకాంతలకు
సకల గౌరవములు సర్వవస్తువులు
భూషణాంబరములుఁ బుత్రసంపదయు
140. సద్గతియును గీర్తి సకలంబు గలుగు
కావునఁ బతియాజ్ఞ కలలోన నైన
మీఱుక మెలఁతుక మెలఁగంగ వలయు.
కష్టపడినఁ గాని కరము సౌఖ్యంబు
కలుగ దెవ్వరికిని క్ష్మామండలమున.

145. కావున, దేహంబు కడు దాఁచుకోక
పనిపాటులను జేసి పతిచిత్త మెఱిఁగి
ప్రేమఁబు భక్తియుఁ బ్రియముఁ జూపుచును
వరవర్తనంబున వర్తింప వలయు.
నీవినయంబును నీసుగుణముల
150. నీపనిపాటుల నీ సుచరితల
వీక్షించి నిత్యంబు విభుఁడు తనంతఁ
బ్రియమార మన్నించి ప్రేమించు నిన్ను.
భర్త నీమందిరద్వారంబు చేర,
సంభ్రమంబున లేచి సలుపుము భక్తి.
155. గృహము చొచ్చినవెన్కఁ గ్రింది వారలను
పనులు చేయంగను బంచితినంచు
నూర కుండక నీవు నుపచారములను
జేత నై నట్లుగఁ జేయుము పతికి.
ఏకాంతమున నీకు నెపుడైన మగఁడు
160. చెప్పినపలుకును జెలులతో నైన
మఱపున నైనను మఱి చెప్పకమ్మ.
చెప్పితి వేనియుఁ జెడుపడంతుకలు
నీమీఁద నేదియో నెపము కల్పించి
లేనిపోనివి చెప్పి లేమ ! నీమగని
165. చిత్తము విరసంబు చేయుదు రవల.
భర్తకుఁ బ్రియు లై నవారల నెపుడు
నాదరింపుము శీతలాలాపములను.
భర్తకు గిట్టనివారలు నీకుఁ
బ్రియమిత్రు లై నను విసువుము వారి

భామ ! నీదగ్గఱబంధులతోను
నేకాంతమునను నీ వేకాసనమున
మగువరో ! కూర్చుండి మాటాడఁబోకు.
చెడుపడంతులతోడఁ జెలిమి చాలించి,
సద్వర్తనము గల్గు సాధ్వులతోనె
సతతంబు స్నేహంబు సలుపుచు నీవు
గడపు సద్గోష్టిచేఁ గాల మెప్పుడును.
నేఁ జేయుహితబోధ నెమ్మనంబునను
దృఢముగాఁగను నిల్పి తిరుగుదు వేని,
సకల సౌభాగ్యముల్ సమకూరు నీకు;
వసుధలోను ప్రతిష్ఠ వచ్చు నిక్కముగ.
అనిన సంతోషించి యాసత్యభామ
ద్రౌపదీదేవికిఁ దనకృతజ్ఞతను
దెలిపి యెన్నెన్నియొ దీవన లిచ్చి,
రాజ్యంబు విడిచి యరణ్యంబునందుఁ
గష్టముల్ పడుచున్న కారణమునను
వగఁ బొందు చుండంగ వలవ దటంచు
ధైర్యంపుమాటలు తగురీతిఁ జెప్పి,
మరల రాజ్యము పొంది మగలతోఁగూడ
నతివేగ సుఖియింతు వంచు నోదార్చి ;
పాంచాలి వీడ్కొని భర్తతోఁగూడ
ద్వారకాపురి కేగి ద్రౌపదీదేవి
చేసినహితబోధ చిత్తమం దుంచి
కాంతునిచిత్తందు కనిపెట్టి మెలఁగి
సుచరిత్రమున సత్య సుఖియింపు చుండెఁ.

195. ద్రుపదాత్మజకు సత్యతోడ నైనట్టి
సంవాదమును దీనిఁ జదివి సుందరులు
వరగుణంబులు గల్గి వర్తింతు రేని,
పతులప్రసాదంబు వడసి యెల్లప్పుడు
సకలశుభంబుల సత్కీర్తినొంది
200. యిహపరసుఖముల నెలమిఁ గాంచెదరు.

మాత్సపూజ.

(ద్విపద.)

మునుమున్న దేవతాపూజలు సల్పి
మననిమిత్తము చాల మహిఁ గష్ట మొంది
తొలుత గర్భంబునఁ దొమ్మిదినెలలు
4. వలనొప్ప మనలను వహియించి కాంచి
కన్నపిమ్మటఁగూడఁ గడగండ్ల కోర్చి
చన్నుపా లిచ్చి సతతంబుఁ బ్రోచి
యుయ్యాలలోఁ నుంచి యూఁచి లాలించి
8. యెయ్యెడ నొక్కింత యేఁడ్చినఁ గాని
పరుగెత్తుకొని వచ్చి పాటలు పాడి
యురమునఁ జేరిచి యోదార్చి పిదప
ననుగన్నతల్లి ! యోనాచిన్ని పాప !
12. యని పిల్చుచును జెక్కు లాస్యంబు నోర
ముద్దాడి శిరసును మూర్కొని యవలఁ
దద్దయుఁ బ్రేమంబు దైవారఁగాను
మును ముమ్మిమోఁదను బుజములమోఁద

16. వెనుకతట్టున నిడి వేడ్క మోయుచును
నవ్వించి యూడించి నయము చూపుచును
బవ్వళించినయట్టి పట్టున నైన
నేమఱి యుండక యెడనెడ వచ్చి
20. సేమంబుతో నుంట చేరి చూచుచును
దన కిష్ట మైనట్టిదానిని గూడ
దనప్రాణసమముగ దాఁచి పెట్టుచును
దేహమున నొకింత తెవులుచూపట్ట
24. నాహారనిద్రల నవలఁ బోఁద్రోచి
పరితాప మొందుచు బహువిధంబులను
సరసఁ బాయక యుపచారముల్ చేసి
కాయము స్వస్థఁ గాంచినదాఁక
28. హాయిగా నుండక యటమటించుచును
మన బాగె లొప్పుడు మదిని గాంక్షించి
చనవున బలిమిని సమయోచితముగ
మంచిబుద్ధులు నేర్పి మనవర్తనమునఁ
32. గొంచె మేనియు నిలఁ గొదవ లేకుండ
వర్తించునటు చేయ వడిఁ బాటు పడుచుఁ
గీర్తి కెక్కెడుమాత కేవల మిలను
మనపాలిటికి వేల్పె మాట లేమిటికి ?
36. మన మామె మాటను మఱి తప్పఁ దగదు:
భయభక్తులను జూపి భజియింప వలయు
దయతోడఁ జూచుచుఁ దల్లి నెల్లపుడు ;
మనమూలమున నామె మది నొచ్చె నేని
40. మన కది శ్రేయస్సు మఱి కాదు సుమ్ము.

పిత్ర పూజ.

(ద్విపద)

కడుహర్ష మిడఁ దల్లి గర్భంబునందుఁ
బడినది మొదల్గుగ బహుకష్టపడుచు
మనపోషణమె తన మనసులో నుంచి

4. ధనము ధాన్యంబును దక్కువ స్తువులు
ముందుగా మందిరమునఁ గూడఁబెట్టి
మందులు మాకులు సుఖసిద్ధపఱిచి
యెపుడు పుట్టుదుమొ యం చెదురు చూచుచును

8. గృపమీఱఁ గోరుచుఁ గీడు రాకుండ
మనము పుట్టిన వెన్క మన కెందులోను
క్షణమాత్రమును లోప మగపడకుండ
వేయికన్నులతోడ వెలయఁ జూచుచును

12. హాయిగాఁ బెరుగుట కాత్మఁ బొంగుచును
వలువలు నగ లాటవస్తువుల్ మఱియు
వలసిన వన్నియు వరుస నిచ్చుచును
దన తిండియైనను దగ్గించి మనకు

16. దినమును జిఱుతిండి తెచ్చి యిచ్చుచును
మన దేహమున వ్యాధి మఱి యించుకంత
కనఁబడె నేనియుఁ గళవళపడుచు
నడిరేయి యైనను నడచి పర్వెత్తి

20. వడి గృహంబునకును వైద్యుని దెచ్చి

3159

మందులు వేయించి మాన్పించి తెగులు
తొందర యెల్లను తొలఁగి యూమీఁద
నవలికిఁ బనిమీఁద నగిగి నప్పుడును
24. బ్రవిమలదయతోఁడ బ్రాణంబు లెల్ల
మనమీఁదనే యించి మరల నింటికిని
జనుదెంచుతోడనే చాల ముద్దాడి
యెత్తుకొని తిరుగు చెలమి చూపుచును
28. విత్తంబు వ్యయపెట్టి విద్య చెప్పించి
మన మెప్పుడును మంచిమార్గంబు నందుఁ
జనునట్లుబుద్ధులు చాలంగ నేర్పి
తనయనంతరమును దడవుగ మనము
32. ఘనసుఖానందముల్ గలిగి వర్ధిల్ల
హృదయంబునను గోరి యీశ్వరు వేఁడి
ముద మొందుతండ్రిని ముఖ్యంబు గాను
ఘనగౌరవంబునఁ గాంచి ప్రేమించి
36. మన మాతనియనుజ్ఞ మన్నించి సతము
వినయవిధేయతల్ వెలయించి యతని
మనసు నొవ్వకయుండ మంచిమార్గమున
మెలఁగుఁచు బుట్టిన మెట్టిన యిండ్లఁ
40. కెలమిఁ గూర్పఁగఁ జెల్లు నిలలోన మనము.

నీతికథామంజరి

అను

ఈసపుకథలు

ప్రథమభాగము

విషయసూచిక

కథ			పుట
1.	గ్రద్ద, పావురము	...	... 1
2.	తగవులమూటి పిల్లులు	...	... 2
3.	ఆడుసింహము, నక్క	...	... 4
4.	పిల్లి, నక్క	...	... 5
5.	పంది, తోడేలు	...	... 6
6.	గుఱ్ఱము, గాడిద	...	... 7
7.	తోడేలు, మేక, గొఱ్ఱెపిల్ల	...	... 8
8.	కాకి, నక్క	...	... 9
9.	నెమలిని పక్షిరాజునుగా జేయఁగోరుట		... 10
10.	ఏదుపంది, పాములు	...	... 12
11.	దుర్మార్గపు కప్ప	...	... 13
12.	బంగారపుగుడ్లుపెట్టు బాతు	...	... 14
13.	తెలివిమాలిన దుప్పి	...	... 15
14.	కప్పలు రాజును కోరుకొనుట	...	... 17
15.	తాబేలు, కుందేలు	...	... 19
16.	పులి, నక్క	...	... 20
17.	ఆంబోతులు, సింహము	...	... 21
18.	గొఱ్ఱెపిల్ల, తోడేలు	...	... 22
19.	ఎద్దులు, బండిచక్రములు	...	... 24
20.	తోడేలు, కొంగ	...	... 25
21.	తెవ్వులుగొంటు దుప్పి	...	... 26

343

కథ			పుట
22.	వేటకాఁడు, పావురము	... ...	26
23.	జ్యోతిష్కుఁడు, మార్గస్థుఁడు	... ...	27
24.	తాబేలు, గరుడపక్షి	... ...	28
25.	కప్ప, నక్క	... ...	29
26.	గాడిద, ముండ్లపొద	... ...	30
27.	భరతపక్షి, దానిపిల్లలు	... ...	31
28.	జోస్యుఁడు	... ...	33
29.	ఎలుఁగుబంటి, సింహము, లేడి	... ...	34
30.	గ్రద్ద, నక్క	... ...	35
31.	నూతిలోబడ్డ నక్క	... ...	36
32.	వాయువు, సూర్యుఁడు	... ...	37
33.	సింహము, మృగములు	... ...	38
34.	సింహము, ఎలుక	... ...	39
35.	గ్రద్ద, కప్ప, ఎలుక	... ...	41
36.	చెడ్డకుక్క	... ...	42
37.	లేకుచెట్టు, ఱెల్లుగడ్డి	... ...	43
38.	గొఱ్ఱెతోలు కప్పుకొన్న తోడేలు	...	44
39.	తోడేళ్ళు, గొఱ్ఱెలు	... ...	45
40.	ఒంటికంటి జింక	... ...	46
41.	నక్క, తెవులుగొంటు సింహము	...	47
42.	డేగ, కాపువాఁడు	... ...	48
43.	పిల్లి, ఎలుకలు	... ...	49
44.	దుఃఖకరవివాహము	... ...	50
45.	పిచ్చుక, ఇతరపక్షులు	... ...	51

కథ			పుట
46.	ఎద్దు, కప్ప	... ...	52
47.	పాము, ఆకురాయి	... ...	53
48.	కుందేళ్ళు, కప్పలు	... ...	54
49.	కడుపు, అవయవములు	... ...	55
50.	ఎద్దు, దూడ	... ...	56
51.	నెమలి, కొంగ	... ...	58
52.	చీమ, మిడుత	... ...	59
53.	బొంతకాకి, నెమళ్ళు	... ...	60
54.	ఇంద్రుడు, బండివాడు	... ...	61
55.	కుక్క, గొడ్డలి	... ...	62
56.	కాకి, కుండ	... ...	63
57.	దుప్పి, దుప్పిపిల్ల	... ...	64
58.	తోకలేని నక్క	... ...	65
59.	ఇంద్రుడు, కొట్టిపిట్ట	... ...	66
60.	కాపువాడు, కొంగ	... ...	67
61.	నెమలియొక్క మొట్టి	... ...	68
62.	పిల్లి, పుంజు	... ...	69
63.	చిఱుతపులి, నక్క	... ...	70
64.	నక్క, మేక	... ...	71
65.	పడుచువాడు, పిల్లి	... ...	72
66.	చిరుచేప, జాలరివాడు	... ...	73
67.	గాడిద, కుక్క	... ...	74
68.	బిండె, కుండ	... ...	75
69.	నక్క, కొంగ	... ...	76

కథ			పుట
70. కుక్క, నీడ	...	...	77
71. పావురము, చీమ	...	...	78
72. సింహము, గాడిద, నక్క	...	...	79
73. కొంజు, కోడిపుంజు	...	...	80
74. ఎలుగుబంటి, తేనెయీగలు	...	...	81
75. దుప్పి, గుఱ్ఱము	...	...	82

పద్యములు.

గ్రద్ద, కప్ప, ఎలుక	...	...	83
అమితత్వము	...	...	84
కాకి, నక్క	...	...	87
వేటగాడు, పావురము	...	...	89
మాతిలోబడ్డ నక్క	...	...	90

శ్రీ

నీతికథామంజరి

ప్రథమభాగము

1 గ్రద్ద, పావురము

అనేకపర్యాయములు గ్రద్ద యొకటి పావురములను పట్టు కొనుటకయి ప్రయత్నము చేసి, అవి దొరకక పాటిపోయి గూటిలో దూరుచు వచ్చినందున చేసిన ప్రయత్నము విఫలము కాఁగా తరు వాత మాయోపాయ మొకటి యాలోచించి వానిని చేరవచ్చి "ఓ పావురములారా! మీరు నామనోభావమును కనిపెట్టలేక నే నేమో మీకు శత్రుపక్షమువాఁడ నని భ్రమపడి నేను దగ్గఱరాఁగానే వృథా భయపడి దూరముగా పోలఁగుచున్నారు. సాధుపక్షులయిన మీకు నిత్యమును సంభవించుచున్న యాపదలకు దుఃఖపడి మీహితము గోరి నే నిప్పుడు మీదాపునకు వచ్చినాను. డేగలు మొదలయినవాని వలన మీకు సదా కలుగుచుండెడి యపాయమునుండి మిమ్ము రక్షింపవలెనన్న సదుద్దేశముతప్ప నామనస్సులో వేఱుచింత లేదు. పనికిమాలిన యవిశ్వాసమును విడిచి మీ రదలు నన్ను రాజునుగా స్వీకరించెడుపక్షమున మీకు శత్రుభయము కలుగకుండఁ గాపాడి మి మ్మందఱ నాకడపులోఁ బెట్టుకొని యాదరించెదను" అనిహితోప దేశముచేసెను. ఆపావురము లామాటలకు సంతోషించి యాగ్రద్దను తమరాజునుగాఁ జేకొనుట కంగీకరించి, సర్వస్వాతంత్ర్యముల నిచ్చి గృధ్రమునకు రాజ్యభిషేకముచేసి తా మాతనిని ప్రభుభక్తి గలిగి సేవించునట్లు ప్రమాణములు చేసెను. అంతట నా గృధ్రరాజు పావు

రములవద్దఁ బ్రవేశించి ప్రజలయొక్క దేహప్రాణములు రాజుయొక్క సొత్తగుటచేత వాని నిచ్చువచ్చిన ట్లనుభవించుట తనకుఁ గల స్వాతంత్ర్యములలో నొక్కటి యని చెప్పి చెయ్యొక్కక పావురమునే చంపి భక్షింపసాగెను. అందుచేత దినదినక్రమమునపలుచబడి హతశేషములయినపావురము లన్నియు నొక్కచోటఁ జేరి, స్వభావ మెఱుఁగక పరునికిఁ దమపై నధికార మిచ్చి తమలోఁ దెచ్చిపెట్టుకొన్న పాప ఫల మనుభవింపక తీఱదని విలపింపఁ జొచ్చెను.

గీ. పరుల నైసర్గికగుణంబు లరయకుండ
విశ్వసించిన నాపదలే వే ఘటిల్లు;
దీర్ఘముగఁ గ్రొత్తవాని శోధింపకుండఁ
బ్రియసఖుం డని యు గీకరింపఁ జనదు.

---

2. తగవులవారి పిల్లులు

ఒకనాఁడు రెండు పిల్లు లొకరియింట రొట్టె యెత్తుకొనివచ్చి, దానిని పంచుకొనుటకు పాళ్లు తెగనందున రెండును గలిసి న్యాయము సొందుటకయి సభకుఁ బోయెను. ఆసభయం దా మహావ్యవహార మును తీర్చుటకయి మర్కటచక్రవర్తిగారు న్యాయాధికారిగా కూరు చుండి రొట్టెను రెండుముక్కలు చేసి పెద్దముక్క నొక ప్రక్కను చిన్నముక్క నొకప్రక్కను త్రాసులో వేసి తూచి, అం దొకటి బరువుగా నున్నందున పెద్దముక్కనుండి నోరుపట్టినంతముక్క కొఱికి న్యాయనిర్ణయమునందు చేతులకేకాక దంతములకుఁ గూడ పని కల్పించెను. అప్పుడు చిన్నముక్క పెద్దది కాఁగా కోతి విచారపడి "అయ్యో! ప్రమాదము సంభవించినదికదా" అని యిప్పుడు పెద్ద దైనభాగమునుండి మరియొకముక్కను కొఱికి నోటికిని కడుపునకును

మరల పని పెట్టెను. తగవు తీర్చుటయం దద్భుతశక్తిని జూపుచున్న
యాన్యాయదాతయొక్క సామర్థ్యమునుబట్టి యొకదానితరువాత
నొకటి పెద్దముక్క చిన్నదిగాను చిన్నముక్క పెద్దదిగాను మాతి
మాతి కోతికడుపు నిండించు చుండుట చూచి పిల్లులు తమ తెలివి
తక్కువ తెలిసికొని "అయ్యో! ఇది యొక్కడిన్యాయము! అంతకంతకు
రొట్టె తఱిగిపోవుచున్నది. ఇప్పు డున్నదానిలో చెఱియొకముక్కను
మాకిచ్చివేసి నమ్మునం బంపుడు. మేము దానితోనే తృప్తిపొందె
దము." అని న్యాయాధిపతిని వేడుకొనెను. "మీరు తృప్తిపొందిన
మాత్రమున న్యాయము తృప్తినొందునా? తొందరపడక మీ యుభ
యులలో నెవ్వరికిని హెచ్చుతగ్గులు రాకుండ మీయిరువురకును
పూర్ణమయిన న్యాయము దొరకువఱకును కొంచె మోపిక చేయుడు.
ధర్మాధికారినని కూర్చుండి పక్షపాతము చూపినపక్షమున నన్ను
నలుగురును నిందింపరా?" అని పలికి యా యపూర్వ న్యాయాధిపతి
యథాప్రకారముగా ముక్కలు కొఱికి జాడలు దాటించుచున్యాయ
మును తీర్పసాగెను. ఇంతవఱకును కోతి రొట్టెముక్కలు మ్రింగుచుం
డంగా తామగుటకలుమ్రింగుచుచూచుచున్న మార్జాలములు శాంతత
యంతయు పోగా "అయ్యా! ఇక మానిమిత్తము మీ రాయాసపడ
నక్కఅలేదు. ఈమిగిలిన రవంతముక్కను మాకిచ్చివేసినను మాలో
మేము సమాధానపడి యూరకుండెదము. మీవంటి ధర్మదాతలు
లోకములో మఱియెవ్వరును లేరు. దుర్బలుల మయిన మమ్మున్యా
యముచేయక మీకు తోచినంత దయచేసి మమ్ము పంపివేయుడు"
అని దీనత్వముతో ప్రార్థించెను. అప్పుడు కోతి "అన్యాయ మెవ్వరి
కిని గూడదు. మీకును నాకునుగూడ న్యాయమే కావలెను. ఇంత
నేపటినుండి మీవ్యవహారముయొక్క చిక్కువదల్చుచు మీనిమిత్త
మయి శ్రమపడుచున్నందునకయి యిప్పుడు జేసించియున్న యీ

ముక్క నాది.'' అని తిన్నగా మిగిలిన ముక్కను నోర వేసికొని చేతులు దులిపి ''మీలో నెవ్వరికిని పక్షపాతము జరుగలేదు. ఇక శీఘ్రముగా మీయిండ్లకు పొండు'' అని తగవు తీర్చి తాను లేచి పోయెను.

గీ. వడిగ సభ కెక్కి తగవులు పడెడువారు
చెఱుచుకొందురు తమతొంటిస్థితినిగూడ,
ఒకరి కింత నష్టం బైన నోర్చి సభకుఁ
బజువ కింట సమాధానపడుట రెప్పు.

---

3. ఆడుసింహము, నక్క

ఒకనాఁ డొకసింహమును నక్కయు కలిసి మాటాడుకొను టలో సంతానమును గూర్చి ప్రసంగము వచ్చెను. ఆప్రస్తావనలో నక్క సంతానవిషయమున లోకములోని సమస్తజంతువులలోను తమజాతి మిక్కిలి ధన్య మయిన దనియు, తమకు కడుపు చక్కఁగా ఫలించి ప్రతిసంవత్సరమును మూఁడునాలు గేసి పిల్లలచొప్పున సంతాన లాభము కలుగుచుండుననియు, చెప్పి ''కొందరు భాగ్యశాలు లీలోక ములో రెండుమూఁడుతడవులకంటె నెక్కువగా బిడ్డలను కన నోచు కోకపోయినను, ఆ కన్నప్పుడైన నొక్కకూనకంటె నెక్కువ పెట్ట లేకపోయినను, తమయంతటివా రొరులు లేరని గర్వము చేత విఱ్ఱి వీఁగి యితరులను దమకంటెఁ దక్కువగాఁ జూచుచుందురు.'' అని సింహమునకు తాఁకునట్లుగా నెగతాళిచేసెను. సింహ మాపరిహాస మును గ్రహించి రోషముతో, ''నీవన్నమాట సత్యమే కావచ్చును. అయినను కొంద ఱట్లు గర్వపడుటకు హేతువులేకపోలేదు. నీవెన్ని సారులు పిల్లలఁ బెట్టినను పెట్టినపుడెల్ల నెన్నేసిపిల్లల నీనినను నీ

కడుపునఁ బుట్టిన వన్నియు నక్కకూనలే. నే నొక్కసారియే బిడ్డను
కన్నను నాకడుపునఁబుట్టిన యొక్కటియు సింహపుపిల్ల." అనియుత్తర
మిచ్చెను.

గీ. శక్తి లేనట్టి దుష్పుత్రశతముకంటె
గుణయుతుం డైనవాఁ డొక్కకొడుకె మేలు ;
ఉత్తమగుణంబు లేకున్న, నొక్కగొప్ప
వంశమునఁ బుట్టినంతనె వాసి లేదు.

---

4. పిల్లి. నక్క

ఒకనాఁ డొకయడవిలో పిల్లియు నక్కయుఁ గలిసి యాత్మ
రక్షణోపాయములనుగూర్చి మాటాడుకొను చుండగాఁ నక్క "నాకు
వేయిమాయలు తెలియును. కాఁబట్టి శత్రువులు తారసించినప్పుడు
నే నేమాయోపాయము చేతనైన తప్పించుకోఁగలను శత్రుభయము
కలిగినప్పుడు నీ వెట్లు ప్రాణరక్షణము చేసికోఁ గలుగుదువు?" అని
పిల్లి నడిగెను. "మిత్రుఁడా! నాకొక్కయుపాయముమాత్రము తెలి
యును. నాకు తెలిసిన యాయొక్కయుపాయమును తప్పిపోయిన
యెడల నేను ప్రాణములకు నీళ్ళు వదలుకోవలసినవాఁడనే" అని పిల్లి
చెప్పెను. "పరితాపకరమయిన నీదుస్థితికి నా మనస్సు ఖేదపడు
చున్నది. కానిమ్ము. నీయసహాయస్థితికి చింతిలఁబోకు. సమయము
వచ్చినప్పుడు నాయుపాయములలో నొకటికెంటి నీకు నేర్పెదనులే."
అని నక్క పిల్లి నూఱడించు చుండెను. ఈమాటలు నోట నుండఁ
గానే యచ్చటికి వేటకుక్కలు పరుగెత్తుకొనివచ్చెను. అప్పుడు పిల్లి
తనకుఁ దెలిసిన యొక్కవిద్యతోను శీఘ్రముగా చెట్టుమీఁది కెగఁ
బ్రాకి తనప్రాణములు కాపాడుకొనెను. నక్కమాత్రము తా నెరిగిన

కోటి విద్యలతోను రక్షణమార్గమును గానక కొంతదూరము పరు
గెత్తి తుదకు కుక్కలకు చిక్కి ప్రాణములు విడిచెను.

గీ. బూటకము లైనవిద్యలు నూటికంటె
నుత్తమం బైనసద్విద్య యొకటి మేలు;
ఎల్లవిద్యల నింతవ్రే లిడుటకంటె
నొకటి చక్కగా నేర్చిన నొదవు సుఖము.

---

5. పంది, తోడేలు

పిల్లలపంది యొకటి తనపిల్ల లెల్లను చుట్టునుజేరి యాడుకొను చుండగా వేఱుక చూచుచు వాని సమీపమునఁ గూరుచుండెను. అప్పు డాదారిని బోవుచున్న తోడేలొక్కటి పందిపిల్లలను జూచి వానిలో నొక్కదానిని తన గర్భమునందుఁ జొప్పింపవలె ననియెంచి, తనకోరిక తీర్చుకొనుటకు మార్గము కానక వానితల్లితోస్నేహముచేసి తదనుగ్రహసంపాదనము చేయఁదలఁచి మెల్లగా సమీపమునకు వచ్చి "ఓ యిల్లాలా! నీవు బిడ్డలతో సుఖముగా నున్నావా? గంపెడుపిల్ల లను నిన్నును చూచుటచేత నాకు కన్నులు పండువుగానున్నది. ఈ పిల్లలను రక్షించుటలో నీకు నావలని తోడ్పాటేమైనఁ గావలసియున్న యెడల వీనిని నాకడుపులోఁ బెట్టుకొని నీకు మాఱుగా పెంచుటకు నేను సిద్ధముగా నున్నాను. నీకిష్టమున్నయెడల నీబిడ్డలను నాకొప్ప గించి నీవు కొంచెముసేపు దూరముగాఁ బోయి మంచిగాలి యనుభ వించి రావచ్చును" అనితనశిశువాత్సల్యమునుగనఁబరిచెను. "అయ్యా! మీ హృదయములోని దయారస మంతయు నాకు బోధపడినది. నావంటి యల్పులు తమవంటి పెద్దల కాయాసము కలుగఁజేయుట యపచార మగును. తమకు క్షేమసమాచారమును విచారించుటకయి

తఱుచుగా శ్రమపడి యిక్కడకు విజయం చేయకుండుటయే నాయభి మతము. కాబట్టి మీకు మీాదనిజమయినయనుగ్రహ మున్న పక్షమున, మీరు మజీయెప్పుడును మాకు దర్శన మియ్యక మీ చాటున మ మ్మొంటిగా బ్రతుకనిండు. ఇదియే మీరు మాకుం జేయ వలసిన మహోపకారము'' అని ప్రార్థించి పంది తోడేలును సాగ నంపెను.

గీ. క్రొత్తవారలు తమయంతఁ గూర్మి చూప
వత్తు రేనియు శంకింపవలయు వారి;
బాలు గన్నులయుపచార వాక్యములను
శీఘ్రముగ విశ్వసించుచుఁ జెడుదు రిలను.

---

6 గుల్లివిని గాడిద

యుద్ధభూమికిఁ గొనిపోవుటకయి మంచిజీను కట్టి యలంకరిం చుటచేత సంతోషము పట్టఁజాలక పర్వతగుహలు మాఱు ప్రొయ్యు నట్లుగా సకిలించుచు గుల్లి మొకటి నానాముఖముల పరుగులెత్త మొదలుపెట్టెను. అప్పుడు పెద్దబరువు మీాద వేసికొని మోయలేక కాళ్ళీడ్చుకొనుచు నడుచుచున్న గాడిద యొకటి మార్గమధ్యమున దాని కంటఁబడెను. ఆగార్దభమునుజూచి గుల్లము మహాగర్వముతో ''నీవు దారి తొలఁగి దూరముగా పో. నీమందగమనము విడిచి వేగి రము కదలలేకపోతివా నీవు నాకాలిక్రిందబడి నలిగిపోదువుసుమా.'' అని పరిహాసముగాఁ బలికెను. గర్వాంధతచేత క్రించుచూడక గం తులు వేయుచున్న గుల్లముముందర మారుమాట పలుకుటకు సాహ సింపక యాగాడిద మెల్లఁగా నొకయోర కొత్తగిలి దానికి దారి యిచ్చెను. ఇట్లు జరిగిన కొంతకాలమున క్రాగుల్లము యుద్ధములో

గాయపడి కుంటిదయి యొకకాపువాని కమ్మఁబడి వాఁడు తనమీఁద మాటలువేసి తోలుకొనిపోవుచుండఁగా కుంటికాలితో మెల్లఁగా నడుచుచు మరల నాగాడిద కెదురుపడెను. అప్పు డాగాడిద ప్రతి సత్కారము చేయుటకు తన కిప్పుడు వంతువచ్చినదని భావించి "ఓ మిత్రుఁడా!" అని పిలచి, "నాఁడు నానడకను జూచి పరహసించిన మహానుభావులు కారా తమరు? అప్పటి తమ గర్వమును జూచి తమ కెప్పుడో యిట్టియవస్థ పట్టునని నేను నాఁడే నామనస్సులో ననుకొన్నాను" అని పలుకరించెను.

గీ, ముందు గర్వంబు నడవ, నెప్పుడును చాని
వెనుక నే యవమానంబుఁ జనుచునుండు;
గర్వితుని కాపద యొకింత కలుగునేని,
ఉల్లముల సంతసిల్లుదు రెల్లజనులు.

---

7. తోడేలు. మేక. గొఱ్ఱెపిల్ల

ఒకదినము మేఁక యొకటి గొఱ్ఱెపిల్లకు పాలిచ్చుచుండఁగా తోడేలు చూచి "ఓ వెఱ్ఱిశిశువా! ఇది నీకన్నతల్లిగాదు. అదిగో నీ తల్లి యక్కడ మందలో మేయుచున్నది. అక్కడకు పోదము రా" అని దూరముగానున్న యొకగొఱ్ఱెలమందను జూపెను. "అయ్యా! మీరిప్పుడు చూపినది నాతల్లియే కావచ్చును. అయినను పుణ్యాత్మురా లయినయీమేఁకయే నన్నుఁ జిన్నప్పటినుండియు పుత్ర ప్రేమతోఁ బెంచుచుండుటచేత దీనినే నేను తల్లినిగా భావించుకొను చున్నాను. ఈమేఁక తనకన్నబిడ్డలకయినఁ గొంచెముపాలు తక్కువ చేసి నాకేలోపమును గలుగకుండ పాలిచ్చి పెంచుచున్నది. కాఁబట్టి యిట్టిపుత్రవాత్సల్యముతో నన్నుఁగాపాడుచున్న యీమేఁక

యెద్దనే నే నుండి దీనికే మాతృభక్తిని జూపెదను'' అని యాగొఱ్ఱి పిల్ల మాఱుపలికెను.

గీ. బాగుగాఁ దనసుతులఁ గాపాడనట్టి
వారు లోకంబులోఁ బశుప్రాయు లెపుడు ;
విద్యయును బుద్ధి చెప్పించి పెంచువారి
యెడఁ గృతజ్ఞులై బాలుర నడవవలయు.



8. కాకి, నక్క

కాకి యెక్కడనుండియో యొకమాంసఖండమును నోర కఱు చుకొని వచ్చి చెట్టుకొమ్మమీఁద కూరుచుండఁగా నక్క చూచి, యేలాగునైనఁ దా నామాంసము . నపహరింపవలె నని మెల్లఁగా చెట్టుక్రిందికి వచ్చి కాకిని పిలిచి "అన్నా ! నీసౌందర్య మే మని చెప్పను! నీదేహముయొక్క నీలమేఘచ్ఛాయయేమి ! చక్రములవంటి కన్నుల యంద మేమి ! వింజామరలవంటి నీరెక్కలసొగసేమి! హంస వంటి నీనడక యేమి ! ఆహా ! ఏమి నాభాగ్యము ! నీరూపము చూచినకొలఁదిని నాకు నేత్రోత్సవ మగుచున్నది ! ఒక్కచక్కఁ దనమే కాదు. భూమిమీఁద నీతో సరిగా మధురధ్వనిచేయుపక్షి సహితము మఱియొకటి లేదు. నీ వొక్కసారి నీ గానామృతమును

కూడ వర్ణించి నాచెవులపండువు చేసితివా, లోకములో నాయంతటి ధన్యుఁడుండఁడు" అని ముస్తుతి చేసెను. ఆపొగడ్తకు కుబ్బిపోయి దేహము పరవశము కాఁగా, కాకి తనసంగీతమునుకూడ వినిపించి శాశ్వతకీర్తిని సంపాదింపవలెనని యెంచి నోరు తెఱచి కావు కావు మని కూసెను. కాకి నోరు తెఱవఁగానే మాంసము క్రిందపడినందున నక్క చటుక్కున దానిని నోట కఱుచుకొని "ఓసి పిచ్చిదానా! నే నింతసేపును నిన్నూరకే పొగడితి ననుకొన్నావా? నావచ్చినపని నాకయినది గనుక, ఇక నీపాట నీవే యుంచుకో. నీవంటికురూపిని స్వలాభములేక యెవ్వరు స్తుతింతురు?" అని తనదారిని పోయెను.

గీ. వసుధలోపల నరులను బాధ చేయ
స్తోత్రపాఠుల మంచుశత్రువులు లేరు.
లాభ మొంద ముఖస్తుతు ల్సలుపువారి
వలఁ దగులక కనుగల్గి మెలఁగవలయు.



9. నెమలిని పక్షిరాజునుగా జేయఁగోరుట

పూర్వకాలమునం దొకసారి తమకు రాజు నేర్పఱుచుకొనుట కయి పక్షులన్నియు నొకచోట సభచేసి యెవరిని రాజునుగా నేర్పఱుచుకొందుమా యని యాలోచించుకొనుచుండెను. అప్పు డనేక

పక్షులు వచ్చి పక్షిరాజ్యాధిపత్యమునకు తామే యర్హులమని బయలు దేఱి తమతమసామర్థ్యములను సభవారితోఁ జెప్పుకొనసాగెను. అప్పుడు నెమలి వారివద్ద నిలిచి తనసౌందర్యమును వారికిఁజూపి, చిత్రవర్ణములుగల పురి విప్పి వారిఎదుట మనోహరముగా నృత్యము చేసి తన నాట్యకౌశల్యమును గనఁబఱచి, పక్షిరాజ్యమునకుఁ దన్ను పట్టము కట్టవలసినదని వారిని ప్రార్థించెను. అవన్నెలును చిన్నెలును జూచి భ్రమించి విశేషసంఖ్యగలపక్షులు పక్షిరాజ్యమును నెమలికే యియ్యవలసినదని నిర్ధారణము చేసెను. అంతటి మంచిరాజు తమకు లభించినందునకయి పరమానందమునొంది పక్షు లన్నియు ఱెక్క లెగరవైచుచు రాజ్యాభిషేకమహోత్సవమునకయి ప్రయత్నించు చుండఁగా, ఆగుంపులోనుండి చిలుక యొక్కటి పైకి వచ్చి స్వభావ మనోహరమయిన తనసుస్వరముతో సభవారి నుద్దేశించి యిట్లని యెను. "మీరందఱును జేరి యసమానసౌందర్యము గలమయూర మును పక్షిరాజ్యాధిపతినిగాఁ జేయ నిశ్చయించినందుకు నాకెంతో సంతోషముగా నున్నది. ఐనను నామనస్సు నొక్కసందేహము మాత్రము బాధించుచున్నది. మన మిప్పు డీనెమలిని రాజునుగా నేర్ప ఱుచుకొని మనధనప్రాణముల నీతనియధీనము చేయుచున్నాము. రాజువలనఁ గలుగవలసిన ముఖ్యఫలము ప్రజల రక్షణము గదా! ప్రజారక్షణము చేయలేని రా జుండుటవలన నేమియు ప్రయోజనము లేదు. రేపటినుండి డేగలు గృధ్రములు మొదలయిన క్రూరపక్షులు మనమీఁద దాడివెడలి మనలను సంహరించి భక్షింప మొదలుపెట్టి నప్పుడు తా నడ్డపడి మన ప్రాణములు కాపాడఁగలుగునేమో యీ రాజు నడిగి మఱి పట్టాభిషేకమహోత్సవము నడపవలెనని నాప్రా ర్థన". ఆమాటలు విని పక్షు లన్నియు నొండొరులమొగములు చూడ మొదలుపెట్టెను. నెమలియు తగినప్రత్యుత్తరమును జెప్పఁ

జాలక క్రిందు చూచుచు నూరకుండెను. అంతట పక్షు లన్నియు తెలివి తెచ్చుకొని నెమలికి పట్టి రాజ్యమిచ్చుట మానుకొనెను.

గీ. శక్తి చూడక బాహ్యవేషముల భ్రమసి
నరుల గౌరవాహ్వాలఁ గాఁగఁబరిగణింత్రు ;
కోటిపామరు లాడెడుమాటకన్నఁ
దెలివి గలమర్త్యుఁడొకఁడాడుపలుకు లెస్స.

---

10. ఏఁబంది, పాములు

ఒకగుహలో పాము లనేకములు వసించుచుండఁగా, ఏదుఁబంది యొకటి యక్కడకు వచ్చి తాను విశ్రాంతిపొందుటకు కొంచెము తా విండని వేడుకొనెను. అపాతోలు కొంచె మొత్తగిలి యిక్కడ నుండు మని దాని కొకమూల కొంచెము చోటిచ్చెను. ఆ యేదుఁబంది లోపల ప్రవేశించినతరువాత మెల్లమెల్లఁగా లోపలికి జరిగి పాములమీఁదికి రా నారంభించెను. ఏదుపందిముండ్లు గ్రుచ్చు కొన మొదలుపెట్టినందున సహింపలేక యాపాములు దాని నావలికి పొమ్మని యడిగెను. అప్పు డాపందు పాములను లక్ష్యము చేయక యాగుహలో తన కేమియు నిబ్బందిలేక సుఖముగానే యున్నదనియు, ఎవ్వరి కిబ్బందిగా నున్నచో వారే గుహను విడిచి మఱియొక చోటు చూచికొనుట యుచితముగా నుండుననియు చెప్పి, ముండ్లు గ్రుచ్చుకొనునట్లుగా నటింతమీఁదికి జరగసాగెను. అప్పు డాపాములు మొట్టమొదట దానికి తా విచ్చినందుకు పరితాపపడ వలసి వచ్చెను.

గీ. నరులు బతిమాలుకొని తొల్త నొరులచెంతఁ
జేరి పిదప వారికె కీడు చేయు చుంద్రు ;
కావునను బుద్ధిమంతులు కన్ను గలిగి
దుష్టులను జెంత జేర్పక తొలఁగ వలయు




11. దర్భపుకప్ప

ఒకనాఁడొక యెలుక యొకయేటిని దాటుటకయి యాలో చించుచు గట్టున కూరుచుండి యుండెను. అప్పు డొక కప్ప నీటిలో నుండి పయికి వచ్చి, ఎలుకను వచ్చినకార్య మడిగి తెలిసికొని దానిని మోసము చేయవలెనని నిశ్చయించుకొని, "ఓయెలుకబావా! నీవు కాలికొకదారము కట్టుకొని యాదారపుకొనను నామొలకు గట్టిగా కట్టివేసినయెడల, నీవీదవలసిన యాయాస మక్కఅలేకుండ నేను సి న్నావలిదరికి సులభముగాఁ జేర్చెదను" అని చెప్పెను. ఆమాటల కెలుక సంతోషించి యొప్పుకొని చెప్పినట్లుచేసి నీటిలో ప్రవేశించెను. కప్ప దానిని కొంచెము దూర మీడ్చుకొని పోయి లోతునీట ప్రవేశించినతరువాత తా నడుగునకు మునిఁగి దానిని ముంచ నారంభించెను. అదిచూచి యెలుక "ఓకప్పబావా! నన్ను ముంచివేయుచున్నావేమి?" అని యడిగెను. "ఓబుద్ధిహీనుఁడా! నాచేత పని చేయించుకో సాహసించినందుకు నిన్ను ముంచివేసి మీ మూషక జాతి కెల్లను బుద్ధివచ్చునట్లు చేసెదను. చేతనయినపక్షమున నీ ప్రాణ

ములు కాపాడుకొమ్ము" అని మఱింతవఱిగా నీటియడుగునకు లాగ మొదలుపెట్టెను. అప్పు డాకాశమున నెగురుచున్న డేగ యొకటి నీటి పైన కొట్టుకొనుచున్న యాయెలుకను జూచి దానిని కాలితో తన్ని కొని పయి కెగిరెను. డేగయొక్క కాలిబ్రేళ్ళసందున నిఱుకుకొన్న యెలుక కాలిదారముతోడఁ గూడ కప్పయు బ్రేలాడుచు పయికి లేచి వచ్చెను. అది చూచి యద్భుతపడి డేగ కప్పను జూచి "ఓ మండూకరాజా! మీ రేల దయచేసినారు?" అని యడిగెను. "నాపిఱి నన్నిక్కడకుఁ దీసికొనివచ్చినది. నేనీయెలుకను నీటిలోముంచి చంపవలెనని యత్నించినాను; ఇప్పుడు నీటిపయికి వచ్చి నేనే చచ్చుచున్నాను" అని కప్ప యుత్తరము చెప్పెను. "నీవు చేసినమోసమున కయి నిన్నుమాత్రమే చంపి భక్షించెదను" అనిచెప్పి యాడేగ దానిని ముక్కుతో పొడిచి చంపుకొని తినెను.

గీ. అన్యులను మోసపుచ్చంగ నరయువారు
తామె మోసపోవుదు రెందు ధరణిలోన;
పరులకు గీడు రోసెడువారలకును
మేలు చేయునె దైవంబు మేర మీఱి?




12. బంగారుగుడ్లు పెట్టు బాతు

ఒక మనుష్యునియొద్ద నొకబాతుండెను. అది ప్రతిదినమును ఒకబంగారుగుడ్డు పెట్టుచుండును. వాఁడు దానితోఁ దృప్తిపొందక

యత్యాశ గలవాఁడయి ఒకఁ డొంటిగా తనలో తా నాలోచించి దానికడుపులోనున్న బంగారుగుడ్లు నన్నిటిని ఒక్కసారిగాఁ దీసికొని భాగ్యవంతుఁడు కావలె నని నిశ్చయించి, కత్తి తీసికొనివచ్చి దాని కడుపు కోసెను. దానికడుపు పరీక్షించి చూడఁగా నాకడుపులో నొకగ్రుడ్డును లేకపోయెను. అప్పుడు వాఁడు తనఘాతును నిష్కారణముగా చంపుకొన్నందునకు మిక్కిలి ఖేదపడి, మునుపు ప్రతిదినమును వచ్చుచుండెడు గుడ్లుకూడ పోయెనుగదా యని పరితాపపడ మొదలు పెట్టెను.

గీ. లోకమున దురాశ గొని యనేకమనుజు
లరయ కవివేక కార్యంబు లాచరించి
మున్ను గలదానిఁగూడఁ గోల్పోయి యవల
గ్రొత్తయాపదలను దెచ్చుకొందు రకట !




13. తెలివిమాలిన దుప్పి

ఒకనాఁ డొక దుప్పి వేసవికాలములో మధ్యాహ్నవేళను చెఱువులో నీరు త్రాగుచు, తేటనీటిలో తనరూపమును జూచుకొని కొమ్మలయొక్క సౌందర్యమునకు మిక్కిలి యాశ్చర్యపడి నీటిలో

నిలుచుండి యిట్లాలోచించుచుండెను.—"ఆహా! అనేక శాఖలతో గూడి యీకొమ్మ లెంత యాశ్చర్యకరముగా నున్నవి! ఇటువంటి చక్కనికొమ్మ లున్నందుకు భగవంతుడు నా కీగడకట్టలవంటి తూచకాళ్ళను బెట్టక పొట్టికాళ్ళను బెట్టియున్నపట్టమున నావంటి చక్కని జంతువు లోకములో మఱియొకటి యుండునా? ఆవివేకి యైనదేవుఁడు నా కీలోపమును గలుగఁజేసినాఁడు"—అని యాలో చించు చుండఁగా, వేఁటగాఁ డొకఁడును కొన్ని వేఁటకుక్కలును దుప్పికి నేత్రగోచరము లయ్యేను. ఆదుప్పి కుక్కలను జూచి భయపడి నీరు వెడలివచ్చి కాళ్ళుజాడించి వాయువేగమున నరణ్యములోనికి పరుగెత్తి నిమిషములో నదృశ్యమయ్యేను. కాని యడవిలో పరుగెత్తు చుండఁగా కొమ్మలు చెట్లకొమ్మలలోను తీఁగెలలోను తగులుకొని పరుగెత్తలేక కుక్కలచేత పట్టుకోఁబడి దుప్పి ప్రాణములు విసుచుచు మరల నిట్లు చింతించెను. "అయ్యో! నేను పనికిమాలిన వనుకొన్న కాళ్ళే నాప్రాణము రక్షించి క్షణకాలములో నన్నింతదూరము తెచ్చినవి; ఇంతలో నేనెంతో మెచ్చుకొన్న నాకొమ్మ లడ్డము వచ్చి నన్నిక్కడ నిలుపకపోయినపట్టమున కాళ్ళసహాయ్యమున నేను బ్రతికిపోదును." అనుకొనుచు ప్రాణములు విడిచెను.

గీ. బుద్ధిహీనులు కొంద ఱీపుడమియందు
నీశ్వరునిబుద్ధిమహిమంబు నెఱుఁగలేక
ఘనుల ననుకొంచు నీశ్వరాజ్ఞలను మాఱి
దేవు నపహసించుచుఁ గీడు తెచ్చుకొంద్రు.



14. కప్పలు రాజును గోరుకొనుట

చెఱువులలోను గుంటలలోను విచ్చలవిడిగా తిరుగుచు సుఖముగా నుండి యొకనాఁడు కప్పలన్నియు నొక చెఱువువద్దఁ జేరి యఱచుచు సభచేసి తమకు రాజు కావలెనని యింద్రుని ప్రార్థించెను. ఇంద్రుఁడు వాని ప్రార్థన విని పైనుండి యొకదుంగను చెఱువునడుమను గుభిల్లున నీటిలో పడవేసి, అదియే మీరాజని చెప్పెను. అంతయెత్తు నుండి పడినప్పుడు పయికిలేచిననీరుచూచి తమరా జెంతబలవంతుఁడో యని భయపడి కప్పలు మెల్లమెదట సమీపమునకుఁ బోవుటకే జడియుచు భయభక్తులు కలిగియుండెను. కాని యటుతరువాత తమ రాజు కదలమెదలక యొకచోటనే యుండుట చూచి కొంతభయము తీసి కప్పలు మెల్లమెల్లగా సాహసించి దాని సమీపమునకుఁ బోసాగెను. అప్పుడును తమరాజు కదలమెదలకుండుట చూచి యందొకటి దానిని పరమసాధువునుగా భావించి తాఁకిచూచెను; మఱి యొకకప్ప దానిని తాఁకినభయము లేదనుకొని మీఁదికి దుమికెను. అటుతరువాత నొకటొకటే కప్పలన్నియు దానిమీఁద నెక్కి నిర్భయముగా నాట లాడసాగెను. ఈప్రకారముగాఁ గొన్నిదినములు జరిగినతరువాత తమ కింద్రుఁడు మంచిరాజు నియ్యనందున కత్యాప్తి కలవయి, కప్పలు మరల సభచేరితొంటికంటె ద్విగుణముగా నఱచుచు

తమకు దుంగరాజు పనికిరాలేదనియు చుఱుకుఁదనముగల రాజును ప్రసాదింపవలయు ననియు తమరొద లాకాశ మంటునట్లు మరల నింద్రుని ప్రార్థించెను. అప్పు డింద్రుఁడు తటుచుగా తనకు తొందర కలుగఁజేయుచున్నందునకయి వానిమీఁద కోపమువహించి వానికి రాజునుగా నొక కొంగరాజును బంపెను. అబకేంద్రుఁడు తనకు రాజ్యము రాఁగానే యపరిమితసంతోషముతో వచ్చి ప్రజలమీఁదఁ బడి కావలసినన్ని కప్పలను యథేచ్ఛముగా ప్రతిదినమును భక్షింప సాగెను. ఇట్లు తమమొఱ్ఱి నాలింపక దొరకినవాని నన్నిటినిపట్టి భక్షించుచుండఁగా నానాటికి పలుచనయి తమరాజున కగపడకుండ మూలమూలల దాగుచు, ఇంకను గొన్నా ళ్ళీరాజే యున్నపక్షమునఁ దమకు ప్రళయము సంభవించునని భయపడి, కప్పలన్నియు రహస్యముగా నొకచోటఁజేరి క్రూరుఁడయిన యారాజును దీసివేసి వేఱొక రాజు ననుగ్రహింపవలయుననియు, లేనియెడల వెనుకటిరాజునే మరల ప్రసాదింపవలయు ననియు, బహువిధముల నింద్రునిఁ బ్రార్థించెను. అప్పు డింద్రుఁడు వానిప్రార్థనల నంగీకరింపక మీరు కోరి తెచ్చు కొన్నరాజును తొలఁగింపఁగూడదనియు స్వయంకృతాపరాధఫలము ననుభవింపవలసినదనియు చెప్పి పంపివేసెను.

గీ. క్షితితలంబునఁ దమమంచిస్థితినిగూర్చి
తృప్తినొంద కత్యాశ వహించి యెపుడుఁ
జాల వ్యర్థప్రయత్నముల్ సలుపువారు
వెక్కుకష్టంబులను దెచ్చి పెట్టికొంద్రు.

---

15. తాబేలు, కుందేలు

ఒకనాఁ డొకతాబేలు మెల్లఁగా ప్రాఁకుచుండఁగా జూచి కుందే లొకటి దానివద్దకువచ్చి దానినడకను పరిహసించెను. అందు మీఁద తాబేలు రోషము తెచ్చుకొని, పందెము వేసినయెడల నీతో సమానముగా నేను పరు గెత్తఁగల నని కుందేటితో పలికెను. ఆమాటలకు పక పక నవ్వి మంచిదని కుందేలు పందెమున కొప్పు కొని, ఒక క్రోసుదూరములోనున్న మఱ్ఱిచెట్టువద్దకు పరుగెత్తవలెనని చెప్పెను. మంచిదని ప్రయాణమయి కూర్మము మెల్లగా కాళ్ళీడ్చు కొనుచు నడవ నారంభించెను; చెవులపిల్లి వాయువేగమున పరుగెత్తి నిమిషకాలములో నరక్రోసుదూరముచేరి, వెనుక తిరిగిచూచి తాబే లించుమించుగా బయలుదేఱినచోటనే యుండుట కనిపెట్టి, అది వచ్చులోపల నింతలో నొకనిద్ర తీసి తరువాత పరు గెత్తవచ్చు నని యెంచి యొక చెట్టునీడను పరుండి సుఖముగా నిద్రపోయెను. కుందే లీప్రకారముగా గాఢనిద్ర పోవుచుండఁగా తాబేలు విడువక మెల్లఁగా నడిచి సంకేతసలమును జేరి పందెమును గెలిచెను. కుందే లంతట మేల్కని యులికిపడిలేచి తొందరగా పరుగెత్తెనుగాని యాలోపలనే కార్యము మించెను.

కీ. నడుమ విడువక పని నల్ల నడపువారె
కార్యసిద్ధిని గాంతురు గాని, మంచి
తఱిని నిద్రించి తరువాతఁ దముకపడుచుఁ
బరుగు లిడువారు ఫలసిద్ధిఁ బడయ రెపుడు.



16. పులి, నక్క

విలువిద్యయందు మిక్కిలి నేర్పరియైన వేటకాడొకడు అరణ్యమునందు ప్రవేశించి బాణములు పఱపి వేటాడ మొదలుపెట్టగా మృగము లన్నియు భయపడి నానాముఖముల పరు గెత్తజొచ్చెను. అప్పు డొక్కపెద్దపులి వానిముందు నిలిచి భయపడి పాఱిపోవలదని మృగములకు ధైర్యముచెప్పి, అన్యసాహాయ్య మక్కఱలేక తానే యావేటకాని నెదిరించి పాఱదోలిమృగములను రక్షించెదనని వాని కభయహస్త మిచ్చెను. ఈమాటలు పులి పలుకుచుండఁగానే యింతలో వేటకాఁడు చెట్టుమీఁదినుండి గురిచూచి పులియొక్క వీపున నాటునట్లుగా నొక వాఁడిబాణమును విడిచెను. ఆబాణము వెన్నున నాటినతోడనే పులి వేదనకు సహింపలేక నోరు తెఱచి పండ్లుపయికిఁ బెట్టి మూలగసాగెను. అప్పుడొకనక్క ముందుకువచ్చి వ్యాఘ్రమును జూచి "వేటకానిని శిక్షించి మృగములను రక్షింప దీక్ష వహించిన దేవరవారి నిట్లు నొప్పించిన హీనుఁ డెవ్వఁడు?" అని ప్రశ్న వేసెను. "నేను భ్రాంతిపడినాను. మృత్యుదేవతవలెఁ జెట్టుమీఁదఁగూరుచుండి బాణములు విడుచుచున్న యావేటకాఁడు నేననుకొన్నట్లు సామాన్య శత్రువు కాఁడు." అని పులి యుత్తరమిచ్చెను.

గీ. కండబల మెంత యున్నను గండడంచు
బుద్ధిబల మెక్కుడుగఁగల్గు పురుషవరుఁడు;
దేహబలమునకంటెను ధీబలంబె
శ్రేష్ఠతర మెల్లగతులఁ దక్కించి చూడ.


---

17. ఆబోతులు, సింహము

నాలు గాఁబోతు లొకపొలములో మిక్కిలి మైత్రికలవై యొం
డొంటి నెప్పుడు నెడఁబాయక యొక్కచోట నేమేయుచు నొక చెట్టు
నీడనే శయనించుచు నత్యంతైకమత్యముతో విహరించుచుండెను. ఆ
బలిసినవృషభములను జూచి యొకసింహము నోటియూటలుద్రావుచు
వాని నేలాగున్నైనఁ దనకడుపులో వేసికొనవలెనని చిరకాలమునుండి
కోరుచుండెను. కాని వానిమైత్యైకమత్యమునుజూచి భయపడి, వానిలో
ప్రత్యేకముగా నొక్కొక్కఁ దానిమీఁదఁబడి సంహరించుటకుఁ దనకు
శక్తిగలిగియున్నను నాలిగింటితో నొక్కసారిగాఁ బోరాడుటకు శక్తి
చాలనిదయి యాసింహము వాటిదాపునకుఁ బోవుటకు సాహసింప
కుండెను. అయినను సింహ మంతటితో నిరాశచేసికొని యూరకుండక
యీమైత్యైకమత్య మున్నంతవఱకు వానిని సాధించుట యసాధ్యమని
యెఱిఁగినదయి యేయుపాయముచేతనైన వానిమైత్యైకమత్యమునకు భం
గము గలిగించి వానిని వేఱుచేసి తన మనోరథము నీడేర్చుకోవలెనని
నిశ్చయించుకొనెను. అట్లు నిశ్చయము చేసికొని సింహ మప్పటినుం
డియుఁ బని కారంభించి, ఒకదానికిఁ దెలియకుండ నొకదాని చెవిలో
నితరవృషభములమీఁద కొండెములు చెప్పుచుఁ గొంతకాలమునకు
వాని మనస్సులలో ననోన్యద్వేషమును బరస్పరాసూయయు నంకు
రింపచునట్లు చేసెను. అది కనిపెట్టి సింహము సమయముచూచి ప్రతి

దినమును వానిచెంతఁజేరి యిచ్చకపుమాటలు చెప్పి వానిమనస్సులో నుదయించిన ద్వేషాగ్నిని రగులుకొలుపుచుండఁగా, కొంతకాలము నకు వృషభములు తొంటియైక్యమత్యమును బోఁగొట్టుకొని యొం డొంటియుత్కర్షమున కసూయపడుచు దూరదూరములఁ దొలఁగుచు తుదకొండొంటి నెడఁబాసి యొంటిగాఁ దిరుగసాగెను. అప్పుడు తన మనోరథము సఫలమయినందుకు సంతోషించి సింహము వేఱువేఱ వానిమీఁద బడి యొకదానితరువాత నొకదానినిగా చంపి వాని మాంసముతో నాప్యాయనముగా విం దారగించెను.

గీ. అరసి చూడంగ నైకమత్యంబుతోడ
నుర్వి సరివచ్చుబలము వేఱొకటి లేదు
ధర నసూయచే నైకమత్యంబు విడుచు
జనులు సుఖసాధ్యు లగుదురు శత్రువులకు.




18. గొఱ్ఱెపిల్ల, తోడేలు

ఒకనాఁ డొక గొఱ్ఱెపిల్లయు తోడేలును ఏకకాలమునందు దాహము తీర్చుకొనుటకయి యొకయేటియొడ్డునకు వచ్చుట తటస్థించెను. ప్రవాహమునకు పైభాగమునఁ గొంతదూరములో తోడేలును

క్రిందిభాగమునఁ గొంతదూరములో గొఱ్ఱెపిల్లయు నీరు త్రాగుచుం డెను. అప్పుడు తోడేలు గొఱ్ఱెపిల్లను జూచి దానితో కలహము పెట్టు కొనదలఁచి కోపదృష్టితో "పానమునకు పనికిరాకుండ నేను త్రాగు చున్న నీ రిట్లేల కలఁచి పాడు చేయుచున్నావు" అని యడిగెను. ఆ మాటలకు భయపడి గొఱ్ఱెపిల్ల "స్వామీ! మీరు ప్రవాహమునకు పైని జలపానము చేయుచున్నారు. నేను ప్రవాహమునకు దిగువను దూరముగా నీరు త్రాగుచున్నాను. కాఁబట్టి నామూలమున ప్రవా హము పైనీరు కలఁగుట సంభవింపదు" అని మహావినయముతో మనవిచేసెను. "ఇది యటుండనిమ్ము. అటుమాసములక్రిందట నన్ను నీవు చాటునఁ దిట్టినావఁట, ఎందుకుఁ దిట్టినావు?" అని కన్ను లెఱ్ఱ చేసి తోడేలు కేకవేసెను. "అయ్యా! అటుమాసములక్రిందట నేను పుట్టనేలేదు. తమ్మల్లు దూషించినది నేనుగాను" అని గొఱ్ఱెపిల్లమరల నమ్రతతో విన్నవించెను. అందుమీఁద తోడేలు దానితో వాదు లాడుటవలనఁ గార్యము లేదని యెఱిఁగి మఱింతకోపము దెచ్చుకొని పటపట పండ్లు కొఱుకుచు "నన్ను తిట్టినది నీవు కాకపోయినయెడల నీతండ్రి అయియుండును. ఎవరు చేసినను నేరమొకటే" అనిపలికి గొఱ్ఱెపిల్లమీఁదఁబడి దానిని చంపి భక్షించెను.


గీ. దుష్టు లగువారు పరులకు దోసఁగు చేయఁ
గారణం బేదో కల్పింత్రు కలహములకు:
కావునను బుద్ధిమంతులు తా వెఱింగి
దుష్టులకును దూరఁబుగాఁ దొలఁగ వలయు.



19. ఎద్దులు, బండిచక్రములు

సరకులతోను జనులతోను నిండియున్న బరువుబండి నొక దానిని బలమయిన యెద్దులు రెండు లాగుకొనిపోవుచుండగా వెనుక వైపునుండి చెవులుగీపెట్టునట్లుగా బండిచక్రమును కిట్టుకిట్టుమని ధ్వని చేయసాగెను. అప్పు డావృషభములు వెనుకకు దిరిగి చూచి "యింత బరువును వహించి మాటాడక బండి యీడ్చుకొని మేము పోవు చుండగా, ఊరక మీ రజుచెద రేమి?'. అని చక్రముల నడిగెను.

గీ. కష్టపడునట్టివారు లోకంబుతోడ
మొఱ్ఱ పెట్టరు తమకష్టములను గూర్చి;
వట్టివార లె యజుతురు మిట్టిపడుచు
గొడ్డుగేదెల కజపులు గొప్ప కావె?



20. తోడేలు, కొంగ

తోడేలొకటి మేకను జంపి భక్షించుచుండగా దాని యెముక యొకటి గొంతుకలోగ్రుచ్చుకొని నొప్పిగలిగింప జొచ్చెను. అది యూడదీసికొన శక్తిలేక బాధపడుచు మూల్గుచు తోడేలు దారిని బోవువారినెల్ల జూచి తనయాపద తొలగించినయెడ గొప్ప యుపకారము చేసెద నని ఘోషించుచు వచ్చెను. ఆమొఱ్ఱి విని జాలిపడి దగ్గఱకు బోయి గొప్పబహుమానము దొరకునన్న యాశ చేత నొక కొంగ తనమెడ తోడేలు గొంతుకలో దూర్చి యెముక నూడబెరికి తన కిచ్చెదనన్నబహుమాన మిమ్మని యడిగెను. అప్పుడు తోడేలాకొంగను జూచి "నీకు బుద్ధి లేనట్టున్నది! నీవు నా నోటిలో తల పెట్టినప్పుడు కసుక్కున కొఱుకక దయ తలచి విడిచిపెట్టలేదా? నీ కింతకంటె నేమి యుపకారము కావలెను? నీ

వింకఁగు తృప్తినొందక సిగ్గులేకబహుమానము కావలెననుచున్నావా? ఇఁక మాఱుమాటాడక దూరముగా తొలగిపో" అని సాగనంపెను.

గీ. అల్పజనులకు నుపకార మాచరింప
నపకృతి యొనర్పమియె గొప్పకృప తలంప;
పాములకుఁ బ్రేమతోడను బాలు పోయఁ
గలుగుఫల మెల్ల విషమె వర్ధిలుట కాదె?

---

21. తెప్పలఁగొంటు దుప్పి

పూర్వ మొకప్ప డొకదుప్పి రోగముచేత మేతకయిదూరము నడవలేక యొకపచ్చికబయల పరుండి మెల్ల మెల్లగా నడుచుచు, అందిన గడ్డిపఱకలు మేయుచుండెను. ఇంతలో దాని చుట్టము లన్నియు ప్రతిదినమును దానిక్షేమమును విచారించుటకయి వచ్చుచు పోవుచు నుండి యక్కడ గడ్డి యంతయు మేసిపోయెను. ఆ దుప్పి యందుచేత మేత దొరకక రోగమువలనఁగాక బంధువుల యాదరమువలననే పస్తుపడి చచ్చిపోయెను.

గీ. వసుధలో బంధువర్గ మీవరుసగానె
చూత్రు మని వచ్చి బాధింత్రు చుట్టములను;
వారు చేయుసాయంబు దైవంబె యెఱుఁగు;
పాఁడగు గృహస్థు వారి మేపంగ లేక.

---

22. వేటకాడు, పావురము

వేఁటకాఁ డొకఁడు పిట్టవేఁటకయి యరణ్యమునకుఁ బోయి యొక చెట్టుకొమ్మమీఁద పావుర మొకటి కూరుచుండి యుండఁగాఁ

జూచి, దానిని చంపుటకయి గురిచూచి బాణమువేయఁ బోవు చుండెను. ఆ తొందరలో వాఁడు గుఱి కుదుర్చుకొనుటకయి వెనుక వెనుకకే జరుగుచు, క్రిందఁ జూడక యొక్క ప్రాఁచుపాముమీఁద నడుగు వేసినందున, ఆ కృష్ణసర్పము వానికా లొడిసి కఱిచెను. అప్పుడు వాఁడు గుఱి తప్పిపోఁగా విల్లు జాఱవిడిచి విషబాధచేత క్రిందఁ బడి, తా నొకసాధుజంతువుప్రాణము గొనఁ దలఁచినందుకు శిక్షగా తన ప్రాణమునకే భంగము వచ్చినదని విలపించుచు ప్రాణములు విడిచెను.

గీ. క్రూరులై యన్యులకును నిష్కారణముగఁ
బ్రాణహాసిఁ జేయఁగ యత్నపడెడివారు
తీఱనివిపత్తులను దా మె చెచ్చుకొనుచు
దుఃఖపడుదు రావల నాత్మదోషమునకు.


---

23. జ్యోతిష్కుఁడు, మహార్ణవుఁడు

ఇద్దఱుబాటసారు లొకనాఁటిరాత్రి వెన్నెలలో ప్రయాణము చేయుచుండఁగా, వారిలోనొకఁడు జ్యోతిష్కుఁడయినందున మఱు నాఁడు తనకార్యము గ్రహగతినిబట్టి యెట్లు నడుచునో చూడవలయు నని యాకాశమున నక్షత్రములవంకఁ జూచి వ్రేళ్లుమడచి లెక్కించుచు నడిచి క్రిందచూడక దబ్బాలున గోతిలో కూలి కాలికి దెబ్బ తగిలించుకొనెను. అప్పుడు తోడిపాంథుఁడా జ్యోతిష్కుని గోతిలో నుండి లేవదీసి గాయమునకు కట్టుగట్టి "మిత్రుఁడా! ఇప్పుడు సంప్రాప్తమయిన యీదురవస్థనుబట్టి యింకముందయిన జ్ఞానము తెచ్చుకొని యాకాశమునందు గ్రహములగతిని గ్రహములకు విడిచి

పెట్టి భూమిమీఁద నీగతిని నీవు చూచుకొనుటకు నేర్చుకొమ్ము"
అని బుద్ధిచెప్పెను.

గీ. జనుఁడు తనభాగ్యకోటికి నక్షత్రములను
గ్రహములను నమ్మి వానికై కాచుకొనక,
శక్తివంచన లేకుండ శ్రమము పడుచుఁ
దనప్రయత్నంబునే నమ్ముకొనఁగ వలయు.



24. తాబేలు, గరుడపక్షి

తాబే లొకటి భూమిమీఁద నొకకొలనిలో చిరకాలము వాసముచేసి విసుఁగుచెంది, ఆకాశమున విహరించి యచ్చటి వింతలను జూడవలెనన్నకోరిక గలదయి కన్నవారిని బిలిచి తన్నెవరయిన గగనమార్గమున గొనిపోయి ప్రపంచమెల్లఁ జూపినయెడల భూమిలోనొకచోట ననర్ఘరత్నములతో నిండియున్న నిక్షేపమును చూపెద

నని చెప్పఁ జొచ్చెను. వాగ్దానమును నమ్మి సంతోషించియొకగరుడ పక్షి యాకూర్మమును ఖేచరమార్గమునఁ ద్రిప్పి సమస్తమును జూపెద నని యొప్పుకొని, దానినిమేఘమండలమువఱకును గొనిపోయి చూపి, నీవు చూపెద నన్నరత్ననిధి యెక్కడనున్నదని యడిగెను. అది రత్నము లున్నస్థలమును జెప్పలేక నీళ్ళు నమలుచు నూరకుండఁగా గరుత్మంతుఁడు కూర్మము తన్ను మోసముచేసినదని గ్రహించి తన కాళ్ళపట్టు విడిచి మేఘములలోనుండి దాని నొకపర్వతముమీఁదఁ గూలవిడిచెను. అపాటుచేత కూర్మము సంధులు పగిలి చావఁగా, గరుడుఁడు దిగి వచ్చి దానిమాంస మాహ్యాయనముగా భక్షించి తన దారిని బోయెను.

గీ. చేతఁగానివాగ్దానముల్ చేయరాదు ;
చేసెనేనియుఁ దప్పక చేటు మూడు,
వట్టియాశల నూరక పెట్టు నేని,
తనకుఁ బరులకుఁ గూడ ఖేదంబు గలుగు.




25 కప్ప, నక్క

ఒకకప్ప చెరువులోనుండి పయికి దుమికివచ్చి గట్టుమీఁదఁ గూరుచుండి, చుట్టుపట్ల నున్నమృగములతోఁ దాను ఘనవైద్యుఁడ

ననియు సమస్తరోగములను కుదర్పఁగలననియుఘోషించెను. బడ
బడలాడుచు పిడుకువానవలెఁ గురిపించిన యాశ్చర్యాడంబరమున
కాశ్చర్యపడి, అప్రసంగముయొక్క యర్థ మేమియుఁ దమకు తెలియక
పోయినను చుట్టుపట్లజంతువు లామండూకరాజుయొక్క పాండిత్య
మును మెచ్చుకొని యతనిప్రతిజ్ఞలకు సంతోషింపఁ జొచ్చెను. ఇట్లుండ
నాగుంపులోనుండి యొకనక్కముందునకువచ్చితిరస్కారముతోఁ "నీగిం
గురుగొంతుకయు నీ చప్పిడి దాడలును నీమేనిపొడలవ్యాధియుబాగు
చేసికోలేని నీ వితరులవ్యాధుల నెట్లు కుదుర్పనేర్తువు" అని యడి
గెను. అమాటలు విని మృగము లన్నియు దూరముగా తొలఁగి
పోయెను.

గీ. పరులలోపంబులను జక్కఁబఱుతు ననెడు
వాఁడు తీర్చుకోవలె స్వలోపములఁ దొలుత;
తనదురోగంబునే మాన్పుకొనఁగలేని
వైద్యుఁ డొరులరోగము లెట్లు బాగుచేయు?



26. గాడిద, వుండపొద

పొలముకా పొకఁడు తనపొలములో నానావిధములైన ధాన్య
ములను మూటలుకట్టి యొకగాడిదమీఁద వేసి యింటికి మోపించు
కొని పోవుచుండఁగా, ఆగాడిద త్రోవలో ముండ్లపొద నొకదానిని

జూచి యాఁకలిగొని యుండుటచేత దానియొద్దకు పరుగెత్తి యాకులు
కొఱకికి తినుచు, "నాకు పనికిరాకపోయినను నే నిప్పుడు మోసికొని
పోవుచున్న యీధాన్యముతో రుచ్యము లయినవిందులు గుడిచి
యెందఱో యానందింపఁ దలఁచుకొని యుందును. వీనితోఁ జేసిన
వేపిండివంటకంబెను నానోటి కేమున్నపాదయే యెక్కువ రుచికర
ముగానుండును" అని తనలో నానాలోచించుకొన మొదలుపెట్టెను.

గీ. ఒక్కనికి మంచియన్నమై యుండునదియె
యన్యునకు నుర్విలో విష మగుచు నుండు;
కావునను, లోకమందు సుఖంబు కలుగు
వివిధజనులకు వివిధవస్తువులవలన.

---

27. భరతపక్షి, దానిపిల్లలు

ఒకభరతపక్షి తాను పిల్లలు పెట్టినచేను పండి కోఁతకుసిద్ధము
కాఁగా, తనపిల్లలకు తెక్కలువచ్చి గూటిలోనుండి యెగురఁగలుగు
టకు లోపలనే కోఁతగాండ్రువచ్చి పొల మెక్కడఁ గోయుదురో
యనుభయముచేత తాను మేత తెచ్చుటకయి వెళ్ళబోవునపుడు
తనపిల్లలను బిలిచి తానులేనిసమయమున దెవ్వ రేమనుకొందురో యా
మాట లన్నియు శ్రద్ధతో విని తాను వచ్చినతరువాత దనతోఁ జెప్ప
వలసినదని చెప్పిపోయెను. అది వెళ్ళినతరువాత పొలముకా పక్క
డకు వచ్చి తనకొడుకుతో "పొలము పండి కోఁతకు సిద్ధమయినది.
ఱేపటిదినము నీవుపోయి మనపొరుగువారిని చేనుగోయుటకు సాయము
రండని పిలువు" అని చెప్పెను. అమాటలు, విని తల్లి రాఁగానే
చెప్పి పిల్లలు తమ్ము నెంటనే మరియొకచోటికిఁ దీసికొనిపొమ్మని
యనుగఁగా "మీరు తొందరపడ నక్కఱలేదు. పొలముకాపు పొరుగు

వానిమోసమాట నమ్మకొన్నందున మేపు కోత జరుగదు" అని తల్లి వానికి ధైర్యము చెప్పెను. మఱునాడు మేతనిమిత్తము పోవునప్పుడుకూడ తల్లి పిల్లలకు గతదినమున జెప్పినట్లే చెప్పిపోయెను. అటపిమ్మట పొలముకాపు పక్కడకు వచ్చి పొరుగువారు వత్తురేమోయని కొంతసేపు కాచుకొనియుండి వారెంతసేపటికి రాకపోగా, కొడుకును జూచి "మన మింక పొరుగువారిని నమ్మకొన్న కార్యము లేదు. నీవీసాయంకాలమే పోయి నీపినతండ్రి మొదలయిన మనచుట్టములను మేపు తెల్లవారకమునుపే కోతకు తోడురండని చెప్పిరా" అని చెప్పిపోయెను. ఈసంగతికూడ పిల్లలు తల్లి రాగానే చెప్పి భయపడుచుండగా, అప్పుడు తల్లి పిల్లలజడుపు తీర్చి "మీరు విన్నదితేయయినపట్టుమున మీరు భయపడవలసినపని లేదు. మఱియొకరి పనినిమిత్తమో చుట్టము లెప్పుడును పిలువగానే రారు. మేపటిదినమేమి జరుగునో మీరు శ్రద్ధతో విని నాకు చెప్పుడు." అని మఱునాడు మరల నెర తెచ్చుటకయి పోయెను. నాడు నిన్నటివలెనే పొలముకాపు ప్రాతఃకాలమునకే వచ్చి వేచియుండి యేవేళకును జుట్టములు వచ్చుజాడ కానక విసిగి కొడుకును జూచి "మన మితరుల తోడ్పాటున కాసపడకూడదు. మేపు నీవు వచ్చునపుడు మంచికొడవండ్లు రెండు తీసికొనిరా. మేపు మన మిద్దఱమే చేనుగోత మొదలు పెట్టుదము" అని చెప్పిపోయెను. ఆమాటలు విని పిల్లలు మరల చెప్పగానే తల్లి "ఇక మన మిక్కడ నిలువగూడదు. పొలముకాపు తానె సొంతముగాపని చేసికోదలచినప్పుడు రాక మానడు. మనము శీఘ్రముగా పోవలెను" అని యప్పుడే తన పిల్లలను దీసికొని మఱియొకచోటికి బోయెను. అనుకొన్నట్లుగా మఱునాటియుదయకాలమునకే పొలముకాపును కొడుకును వచ్చి పొలము కోత మొదలు పెట్టిరి.


గీ. పనిని జక్కఁగ సొనరింప వలయు నన్న
స్వాయముగాఁ దాఁ నె చేసికోవలయు నెపుడు ;
కార్యమును దాఁ నె చేసికోఁ గలుగునేని,
పరులసాహాయ్యమున కాశపడఁగఁ దగదు.

---

28. జ్యోతిష్కుడు

ఒకనాఁటిరాత్రి జ్యోస్యుఁడొకడు రచ్చచావడిలోఁ గూరు చుండి పురజనులను పోగుచేసి వారికి భావిఫలములను జెప్పుచుండెను. అతఁడాప్రకారముగా ప్రేళ్లుమడచి లెక్కలువేయుచు, ఆకాశము వంకఁ జూచి నక్షత్రములను గణించుచు, మహోత్సాహముతోనూరి వారియదృష్టములనెల్లఁ జెప్పుచుండఁగా నానడుమ నొకఁడు వచ్చి జ్యోతిష్కుని జూచి "స్వామీ ! మీయింట దొంగలు పడినారు" అని కేక వేసెను. ఆకేక చెవిని బడఁగానే జ్యోతిష్కుఁడు తొందర పడి లేచి యూరివారిభాగ్యములను వదలివేసి తనభాగ్యమును జూచు కొనుటకయి యింటికేసి పరుగెత్త మొదలుపెట్టెను. అప్పు డాశుభ వార్త తెచ్చినమనుష్యుఁడు పరుగెత్తుచున్న జ్యోస్యుని నిలిపి "అయ్యా! ఇందటి యదృష్టములను దెలిసికొన్న మహానుభావులకు మీకు మీ యదృష్ట మేల తెలియలేదు ?" అని యందటిముందఱ నడిగెను.

గీ. సర్వవిదుఁ డైనదేవుఁడు జనులమేలు
కొఱ కనాగతము మఱుఁగు పఱిచియుండ,
బూటకపువాటు లగుమ ర్త్యకీటకములు
భావి నెఱిఁగింపఁ గలరంట భ్రాంతి కాదె ?



29. ఎలుగుబంటి, సింహము. లేడి

ఒకలేడిని జంపి యది తనకే రావలెనని యెలుఁగుబంటియు, తనకే రావలెనని సింహమును తగవులాడి, ఘోరయుద్ధము చేసి యలసి సొమ్మసిల్లి సింహభల్లూకములు రెండును క్రిందపడెను. అవి యట్టికదలలేని యవస్థలో నుండఁగా నప్పు డాదారిని బోవుచున్న నక్కయొకటి చూచి మెల్లగా సమీపమునకు వచ్చి యవి కదల మెదలలేకుండుట కనిపెట్టి యాలేడిని నోటఁ గఱచుకొని నిర్భయముగా నడవసాగెను. ఆశ్చర్యమును దాపుననే యుండి కన్నుల మంటగాఁ జూచుచుండియు నేమియుఁ జేయఁజాలక సింహభల్లూకములు నిట్టూర్పులు పుచ్చుచు "ఇది యంతయు మనకు పరస్పర వివాదమువలన వచ్చినలాభము. మనయిద్దఱిలో నొక్కరికిని దక్కకుండ నడుమ పాడునక్క యొకటి వచ్చి యాలేడిని మనకన్నుల యెదుటనే యీడ్చుకొని పోవుచున్నది" అని విచారింప సాగెను.

గీ. రాము తపులోన నధికులు తగవు లాడ
నడుమ నల్వులు లాభంబుఁ బడయు చుంద్రు,
పోరు నష్టియు మటిమటి పొందు లాభ
మనెడు లోకోక్తి మిగుల సత్యంబు గాదె?


---

30. గ్రద్ద, నక్క

గ్రద్దయొకటి యొక్క చెట్టుకొనకొమ్మను గూడు కట్టి పిల్లలను బెట్టి వానిమేఁతకయి యేదయినజంతువు దొరుకునాయని క్రిందఁ జూచుచుండఁగా, దూరమున నెండలో చలి కాచుకొనుచు నొక్కనక్క పిల్ల దానికంటఁ బడెను. కంటఁ బడుటయే తడవుగా గృధ్రము బాణ వేగమున క్రిందికి దిగి వచ్చి మృత్యుదేవతవలె జంబుక శిశువును కాళ్ళతో తన్నుకొని పయి కెగిరి పోవుచుండఁగా, ఇంతలో దానితల్లి వచ్చి కన్నులనీరు పెట్టుకొని తనబిడ్డప్రాణమురక్షింపవలసిన దనియు తానేక పుత్రశోకమును సహింపజాల ననియు, బహువిధము లయిన దీనాలాప ములు పలికి గృధ్రమును వేఁడుకొనెను. గ్రద్ద తనగూడు చెట్టుచివర నున్నందున నక్క కంద దనియు, వేఱువిధముగా పగదీర్చు కొనుట దానికి సాధ్యము కాదనియు, తలఁచి దానిమొఱ్ఱి యాలింపక యనాదరము చేసి యానక్కపిల్లను దనపిల్లలపొట్టను బెట్టుటకయి తిన్నగా తనగూటిలోనికిఁ దీసికొనిపోయెను. అందుమీఁద నక్క మిక్కిలి కోపముతో పరుగెత్తుకొనిపోయి యాసమీపమున మార్గ స్థులు కొంద ఱొకవృద్ధుము క్రింద వంట చేసికొనుచుండఁగా పోయి లోని బగబగ మండుచున్న కొఱకంచొక్కటి నోరఁగఱచుకొని వచ్చి పగసాధింపవలెనన్న యుద్దేశముతో గ్రద్దగూడు పెట్టిన చెట్టుమీఁదికెగఁ బ్రాకుచుండెను. మండుచున్న కొరవితో వచ్చి నక్క మొట్టమొదటి

కొమ్మమీఁదికి దుముకఁగానేయగ్నిజ్వాలచేత తనకును తనకుటుంబము నకును అకాలప్రళయము వచ్చునని భయపడి గ్రద్ద మంచిమాటలు చెప్పి బతిమాలుకొని యప్పుడే నక్కపిల్లను నక్కకిచ్చి పంపివేసెను.

గీ. పరులకును బాధ గలిగించువారలకును
నేఁడో మఱునాఁడో యెప్పుడో కీడు మూఁడు ;
క్షితిఁ బ్రజాపీడకులు సురక్షితుల మంచుఁ
బొంగుచున్నను దప్పక పొసఁగు జేటు.



31 నూతిలో బడ్డ నక్క

.నక్కయొకటి ప్రమాదవశమున నూతిలోఁబడి గోళ్ళతో నూతి యంచు పట్టుకొని పయికిఁ జూచుచు నీటిమీఁద తేలియుండెను. ఇట్లుండగాఁ గొంతసేపటి కక్కడ కొకతోఁడేలు వచ్చి పయినుండి నూతిలో తొంగిచూచెను. తోఁడేలును జూచి నక్క సంతోషించి "ఓమిత్రుఁడా! నాపాలిభాగ్యదేవత సమయముసకు నిన్నిక్కడకుఁ బంపినది. నీవు వెంటనే యొకక్రాము నూతిలోవేసి నన్నుఁబైకిఁదీసినా ప్రాణము రక్షించి పుణ్యము కట్టుకొమ్ము" అని దీనముగా వేఁడుకొ

నెను. నక్కకు సంభవించిన ఘోరవిపత్తునకు జాలిపడి తోడేలు "ఓ మిత్రుఁడా! నీకు సంభవించిన యీయాపద నాకు వచ్చినట్లుపరితపించు చున్నాను. బుద్ధిమంతుఁడ వైననీ కిట్టివిపత్తెట్లు సంప్రాప్తమయినది?" అని యడిగెను. "మిత్రుఁడా! నీకు నిజముగా నామీఁద ప్రేమయున్న పక్షమున జాలిపడుచు నిలుచుండక శీఘ్రముగా సాయము చేయుము. నేను నీటిలో మునిఁగి చావఁబోవుచున్నప్పుడు జాలిచూపెడు పోడి మాటలవలన నాహృదయమున కూఁటి కలుఁగఁ బోదు" అనినక్క పలికెను.

గీ. కరుణ గలమిత్రుఁడైనది కానిదియును
గష్టకాలంబునఁ సుమ్ము కానవచ్చు;
కష్టవేళఁబిల్వక వత్తు రిష్టసఖులు
పిలిచిననుగాని రాకుండ్రు కలిమి వేళ.

---

32. వాయుసూర్యులు

పూర్వ మొకప్పుడు తమయిద్దఱిలో నెవ్వఁ డధికుఁ డని వాయుదేవునకును సూర్యునకును వివాదము సంభవించెను. అప్పుడు వా రామార్గమున నొకబాటసారి పోవుచుండఁగాఁ జూచి వానిపయి బట్టలు ముందుగా నెవ్వరు తీయించివేయఁ గలుగుదురో పరీక్షించి దానినిబట్టి తమతమ సామర్థ్యతారతమ్యనిర్ణయమును చేసికొనుటకు నిశ్చయించుకొనిరి. వాయువు ముందుగా తనబలమును చూపుట కొప్పుకొని సూర్యుఁడు మేఘములచాటునకుఁ దొలఁగఁగా, వాయు దేవుఁడు పర్వతగుహలు మాఱుమ్రోయునట్లు మహాధ్వనితో బయలు దేఱి తనకు వానను గూడ తోడుపఱుచుకొని యామార్గస్థులమీఁదఁ బడి చలిచేత వజవజ వడఁకునట్లుగా వీచుచు వానిమీఁదఁదనబలము

నంతను జూపసాగెను. గాలి గట్టిగా కొట్టినకొలఁదిని వాఁడంత కంతకు శీతముచే నధికబాధ పడుచు పయిబట్టను దీసి వేయుటకు మాఱుగా మఱింత గట్టిగా కప్పుకొని నెత్తిమీఁద సహితము ముసుఁగు వేసికొన నారంభించెను. అంతట సూర్యుఁడు మెల్లఁగా మేఘమండలములోనుండి నిశ్శబ్దముగా బయలువెడలి తనకిరణప్రసా రముచేత చలినంతను తఱిమివైచి గాలివానపాలై యలసియున్న యూపాంథునిమీఁద వేఁడికిరణములు సూటిగా పఱచి యుష్ణముచే దేహమంతయు చెమ్మట పట్టునట్లు చేసెను. ఆయెండ వేఁడిమికి వాఁడు బయల నిలువలేక యొకచెట్టునీడకు పరుగెత్తి తనపై బట్టతీసి క్రిందఁ బడవైచెను.

గీ. మీఁదబడి తీవ్రభాషలు మిగులఁ బలికి
బలిమిమైఁ బని చేయింపఁ గలుగుకంటె
దూరమునుండి మేనంటి తూలనాఁడ
కెంతపనియైన వడిగఁ జేయింపవచ్చు.


---

33. సింహమును మృగవులు

ఒకనాఁడు సింహమును మఱికొన్ని మృగములును జేరి సంధి చేసికొని తా మితరులమీఁద దాడివెడలునప్పుడుగాని తమమీఁద నితరులు దండెత్తినప్పుడుగాని పరస్పరసాహాయ్యము చేసికొనుచుం డుటకయి యొడంబడిక యేర్పఱుచుకొనెను. అటు తరువాత నొక సారి సింహమును మఱినూఁడు మృగములును గలిసి బయలుదేఱి వేఁటకుఁబోయి యొక బలిసిన జింకను బట్టుకొని చంపెను. వానిలో నొకమృగము సంధినిబంధనల ప్రకారముగ జింకను నాలుగుభాగము లుగా భాగించి ముందుగా తనయిష్టము వచ్చిన భాగమును పట్టు

కొనుటకై నాలుగు భాగములను రాజుముందు పెట్టెను. అంతట సింహ మా భాగములను వేఱు వేఱ ప్రవేలితో జూపుచు "ఇది నేను సింహము నయినందున వంశపరంపరాగత స్వాతంత్ర్యముచేత నాకు రావలసిన యగ్రభాగము. అది మనము చేసికొన్న యొడంబడికను బట్టి శత్రువుతో యుద్ధము చేయవలసి వచ్చినప్పుడు విశేష భారము నా బాహువులమీదనే పడవలసి యుండుటచేత నాకు రావలసిన భాగము. ఆవలిది నేను మృగరాజు నగుటచేత ప్రజ లయిన మీ రర్పణము నాకు సమర్పింపవలసిన భాగము. అమిగిలినది నాకిప్పుడు తుద్బాధ యధికముగా నుండుటను బట్టియు నావద్ద పూర్వసంచి తము లేక పోవుటను బట్టియు నే ననివార్యముగా గ్రహింపవలసిన భాగము. కాబట్టి బుద్ధిమంతులయిన మీ రీనాలుగు భాగములును నాకు వదలివేసి మేత వెదకుకొనుటకై యింకొక చోటికి శీఘ్రముగా బొండు" అని పంపివేసెను.

గీ. తనకు నధికునితో మైత్రి నొనరుచు నెడ
నిజ మయిన సౌఖ్యము లభింప నేర దెపుడు
సర్వవిధముల దనతోడిసములతోడ
జేయు మైత్రియె సర్వదా శ్రేయమిచ్చు.



34. సింహము, ఎలుక

సింహ మొకటి యొండలోఁ దిరిగి యలసి వచ్చి యొక మట్టి చెట్టునీడను పరుండి విశ్రమించు చుండఁగా నెలుక యొకటి పరిగెత్తు

కొనివచ్చి దానిమీఁదినుండి దుముకుట తటస్థించెను. దానిపాడ ములు సోకుటచేత మేల్కాని సింహ ములికిపడి లేచి నిద్రాభంగము చేసినందునకయి మహారోషముతో చేయెత్తి యాయెలుకను కొట్టి చంపఁబోయెను. అప్పు డాయెలుక భయముచేత దేహము కంప మొంద గద్గదస్వరముతో "స్వామీ! నేను క్షుద్రజంతువను. దేవర వారిమహిమ నెఱుఁగలేక యవివేకముచేత నేను చేసిన యాయప రాధమును క్షమించి నాకు ప్రాణదానము చేయుఁడు. మృగసార్వ భౌము లయిన యేలినవారు దండనార్హ ము లయినమహాజంతువుల పయిఁ బ్రయోగింపవలసిన యీనఖములను నావంటియల్పజంతువు రక్తముతో మయిల పఱుచుట ధర్మము కాదు" అని దీనముగా వేఁడుకొనెను. ఆయార్తవాక్యములకు హృదయము కరఁగిన దయి సింహము కరుణించి దానిని చంపక విడిచిపెట్టెను. అంతట మూష కము తాను బ్రతికియున్నంతకాలమును మేలు మఱువ నని పలికి మ్రొక్కి వీడ్కొని తన బొరియలో దూఱెను. అటుతరువాతఁ గొంత కాలమునకు సింహ మాహారమునిమిత్తము వనమునందు విహారము చేయుచు వచ్చి ప్రమాదవశమున వేఁటకాఁడు పన్నిపోయిన వలలోఁ బడి యాపాశములనుండి తప్పించుకొనుటకు శక్యము కాక భయంకరముగా నఱచుచు చిక్కులుపడుచుండఁగా, ఎలుక దాని కంఠస్వరము విని తనకలుగులోనుండి వెడలివచ్చి యెదుట నిలిచి, తాను మున్నుపకారము పొందినయెలుక యగుట తెలిపి సింహ మును భయపడవలదని చెప్పి కృతజ్ఞత బయల్పడునట్లుగా కోమలము లైన తనదంతములతో వేఁటకాఁడు వచ్చులోపల వలత్రాళ్ళన్నియు తెగఁగొఱికి సింహమును మృత్యుముఖమునుండి విడిపించెను.


గీ. కొన్ని వేళల నల్పులు కూడఁ దాము
ఘనులకును దోడు చూపంగఁ గలిగి యుండ్రు;
కావుసను దామె ఘనులంచు గర్వపడక
సర్వజనులకు నుపకృతి సలుపవలయు.

---

35. గ్రద్ద, కప్ప, యెలుక

ముండ్లపొదలతో నిండియున్న యొకగుంటయొక్క స్వామ్యము నిమిత్తమయి యెకదినమున నెలుకయు కప్పయు తగవులాడ నారంభించెను. ఆతగవులాట యంతకంతకు ముదిరి కొన్నిదినములలో ఘోరయుద్ధముగా మాఱెను. అయుద్ధములో మధ్యమధ్యమూషకము తన కన్నములోనుండి యాకస్మికముగా పయికివచ్చి శత్రువుమీఁద పడి గాయపఱిచి మరలపోయి తనకలుగులో దూఱుచు వచ్చెను. ఆకపటయుద్ధమునకు సహింపక కప్ప రోషముతో "ఓపిరికిపందా! నీ వెప్పుడును దొంగవలె కన్నములోనుండి వచ్చి యేమఱుపాటున మీఁదపడుదువుగాని ధారాళముగా నెదుట నిలిచి రణశూరునివలె పోరాడఁగల పౌరుషము గలదానవు కావు. నీవద్ద నిజమయిన మగతనమున్న పక్షమున బయలికి వచ్చి బహిరంగముగా నాతో యుద్ధముచేయుము?" అని పిలిచి ద్వంద్వయుద్ధమునకు పురికొల్పెను. అప్పు డాయెలుక కప్పయు గట్టుమీఁదికి వచ్చి నిలిచి గదలకు మాఱుగా చేతులలో చెఱియొక తెల్లుపుడకయు ధరించి గదాయుద్ధమున కారంభించెను. అదియంతయుఁ బయినుండి చూచుచున్న గ్రద్దయొకటి మింటినుండి బాణమువలె వానిమీఁద వ్రాలి యాపోటుబంట్లు రెంటిని చెఱియొక కాలితోను గోళ్ళసందున నిఱికించుకొని యెగతన్నుకొనిపోయి యొక చెట్టుకొమ్మమీఁద పెట్టుకొని కూఱచుండి యాహ్యాయనముగా భక్షించెను.

గీ. ఒక్కచోటను వసియించు చుండువార
లొండొరులతోడఁ బోరాడు చుండు రేని,
హీని యిద్వారకునుగల్గుఁగాన, నట్టి
మనుజు లైకమత్యంబుతోఁ మనఁగ వలయు.



36. చెడ్డికుక్క

ఒక మనుష్యుఁ డొకకుక్కను పెంచెను. అది యింటికి వచ్చిన వారిమీఁద నెల్లమొఱుగుచు కనఁబడినవారి నెల్ల కఱవఁబోవుచు వచ్చుటచేత వాఁడు దానిమెడకొక పెద్దగుదెకఱ్ఱనుకట్టి విడిచిపెట్టెను. ఆ వెట్టికుక్క యాగుదెకఱ్ఱ తనకు గౌరవసూచక మయినయలంకార మనుకొని మఱింతగర్వము గలదయి తనతోడికుక్కలతో సహితము తిన్నగా మాటాడక వానిముందు తనయాధిక్యమును జూపుచు వాని తోఁ గలిసి మెలఁగుటయే తనకు లాఘవమని భావించుకొనుచుండెను. ఇట్లది గర్వముచేత విఱ్ఱవీగుచుండఁగా దానిచే ననాదరము చేయఁబడిన మిత్రవర్గములో నొకటయిన ముసలికుక్క యొక్కటి దాని వద్దకు వచ్చి "చెలికాఁడా! నీవిప్పుడు మెడను తగిలించుకొని కులుకుచున్న యాగుదెకఱ్ఱను జూచి నీవుసిగ్గుపడవలసినదే కాని గర్వపడ వలసినపని లేదు. నీదుష్టచేష్టలను జూచి నిన్ను శిక్షించుటకయి యవమానచిహ్నముగా నీయజమానుఁడు దీనిని నీమెడను గట్టినాఁడేకాని నిన్ను గౌరవించుటకయి కట్టలేదు. కాఁబట్టి యిదిచూచుకొని విశ్వాము మఱచి పొంగఁ బోకు" అని బుద్ధిచెప్పి దానికి గర్వభంగముచేసెను.

గీ. తలిదండ్రులు చెప్పుహితంబు వినక
దుష్టవర్తనులై స్వతంత్రుల మటించు
నిక్కుడుదు బాలకులు కొందరక్కటకట!
సిగ్గుపడఁ దార తమదు దుశ్చేష్టలకును.



37. పేకుచెట్టు, పెల్లుగడ్డి

నదీతీరమునందున్న యొక పేకుచెట్టు పెద్దగాలిచేత విఱిగిపోయి నదిలో కూలి ప్రవాహవేగముచేత గొట్టుకొనిపోవుచు, నదియొడ్డున పెరిగియున్న పెల్లుగడ్డిలో తన కొమ్మలు తగులుకొనఁగా నిలిచి, అంతట జంగ్రూమారుతమున కా పెల్లుగడ్డి యెట్లు తాళఁగలిగెనో యని యాశ్చర్యపడి "నావంటి దృఢమయిన మహావృక్షమును సహితము విఱిచి నేలఁ గూల్పఁగలిగిన యోఘగాలికి సహించి బలహీనతృణమువయిన నీవెట్లు సురక్షితముగా నిలువఁ గలిగితివి?" అని దాని నడిగెను. "ఆమహావాయువు నెదిరించుట నిష్ఫల మని తెలిసికొని నే నాసమయమునందు నీవలె స్వబలమును నమ్మి తలయెత్తుకొని ప్రతిఘటించి నిలువక గాలియొక్క యుద్రేక మడఁగువఱకు కొంతసేపుతల వంచుకొని యొదిగియుండి దానిని నామీఁదినుండి పోనిచ్చి గాలి వడితగ్గినతరువాత మరల నెప్పటియట్లు తలయెత్తుకొని నిలువఁగలిగినాను" అని యది యుత్తర మిచ్చెను.

గీ. విక్రమిఱుగఁబడుటకంటె వినయమునఁ నె
సమధికప్రయోజన మెందు సంభవిల్లు;
స్వల్పకాల మోర్చునఁ దల వంచుకొన్న
ఘనత నెప్పుడుఁ దల యెత్తుకొనఁగ వచ్చు.

38. గొట్టెతోలుకప్పుకొన్న తోడేలు

ఒక తోడేలు గొట్టెతోలు కప్పుకొనివచ్చి గొట్టెలమందలోఁ బ్రవేశించి యజమానుని కనుమానము కలుగకుండ రాత్రివేళ నొక్కొక్కగొట్టెనే చంపి భక్షింప మొదలుపెట్టెను. ఈప్రకారముగాఁ గొన్నిదినములు జరిగినతరువాత గొల్లవాఁ డామోసము కనిపెట్టి, గొట్టెవేషము వేసికొనియున్న యాతోడేలుమెడ కొకత్రాడుబిగించి, చేరువనున్న చెట్టుకొమ్మకు దానిని ప్రేలాడఁగట్టెను. ఆవింత చూచి చుట్టుపట్లపొలములలోఁ నున్నగొల్లవాం డ్రక్కడకువచ్చి గొట్టె నేల యురితీయుచున్నావని యడిగిరి. "ఇది గొట్టెవేషము వేసినతోడేలు గాని నిజమయిన గొట్టెకాదు. ఏవేషములో నున్నను తోడేలును పట్టుకొన్నప్పు డెల్లను నే నీలాగుననే యురితీసెదను." అని చెప్పి పయిని గప్పుకొన్న చర్మము తొలఁగించి చూపి వారిభ్రమ నివారణ ము చేసెను. అప్పుడు వా రందఱును మాయవేషము వేసినందున కిది తగినశిక్ష యని సంతోషించి వెడలిపోయిరి.


గీ. కపటవేషంబువలనను గలుగువాసి
వసుధ నిజము బయల్పడువఱకె నిలుచు ;
కల్ల లైలిసినపిమ్మట నెల్లజనుల
మోసగానిని ద్వేషింతు రీసు పూని.



39. తోడేళ్ళు, గొఱ్ఱెలు

తోడేళ్ళకును గొఱ్ఱెలకును దీర్ఘకాలము ఘోరయుద్ధము జరిగిన తరువాత తుద కుభయపక్షములవారును విసిగిపోయి సమాధానపడి యింతటినుండి పోరు మాని సుఖముగా బ్రతుకవలెనని నిశ్చయము చేసికొనిరి. గొఱ్ఱెలు తమ కావలికుక్కలను విడిచిపెట్టునట్లును, సంధి యేర్పాటులను పూర్ణముగా చెల్లించువఱకును నమ్మకము కలుగుట కయి తోడేళ్ళు తమపిల్లలను గొఱ్ఱెలవద్ద పూట పెట్టునట్లును, ఒప్పు కొందుమని తోడేళ్ళు రాయబారులను బంపఁగా గొఱ్ఱె లాయొడం బడిక కొప్పుకొని తమ కావలికుక్కలను బంపివేసెను. సంధిపద్ధతుల ననుసరించి తోడేళ్ళు తమపిల్లలను గొఱ్ఱెలయొద్దకుఁ బంపఁగానే యవి తల్లులు దగ్గఱ లేకపోవుటచేత నేడువ మొదలుపెట్టెను. అది సందు చేసికొని తా మిల్లడగా నప్పగించిన తమబిడ్డలను గొఱ్ఱెలు తిన్నగా చూడక యేడిపించినందున సంధి చెడిపోయినదని మిషపెట్టి తోడేళ్ళు గొఱ్ఱెలమీఁద దాడివెడలి కావలికుక్కలులేకపోవుటచేతనసహాయము లయి యున్నవానిపయిసిబడి వాని నన్నిటిని చంపి భక్షించెను.

గీ. తెలివి గలవారు దుష్టులపలుకు నమ్మి
యొక్కయప్పుడు నేమఱి యుండఁ దగదు ;
ఆత్మరక్షణ మేమఱి యహితు లాడు
తేనెమాటలు పాటింప హాని వచ్చు.




40 ఒంటికంటి జింక

ఒకజింకకు ప్రతిదినముగా కన్నొకటి పోయెను. అది యందు చేత మేతకయి ప్రతిదినము సముద్రపుదరికిఁ బోయి నీటిపై పునుండి యేమియు నపాయము రాదనుకొని గ్రుడ్డికన్నపై పునకును వేఁట గాండ్రను కుక్కలను దూరమునుండి చూడఁగానే పారిపోవచ్చునని మంచికన్ను నేలపై పునకును బెట్టి మేత మేయుచుండును. ఇట్లు జరుగుచుండఁగా నొకనాఁ డిద్దఱు వేఁటకాండ్రు చిన్నపడవ యొక్కదానికిఁ గనఁబడకుండ సముద్రముమీఁద మిక్కిలి చేరువకు వచ్చి గుఱి చూచి దానిని తుపాకితోఁ గొట్టిరి. గుండు దెబ్బ తగిలి చచ్చినప్పు డది "అపాయము వచ్చు ననుకొన్న నేల పైపునుండి నాకేయపాయమును లేకపోయినది. అపాయము లేక సురక్షితముగా నుందు ననుకొన్న నీటిపై పునుండియే నాకిప్పుడు ప్రాణాపాయము సంభవించినది. ప్రాణమునందలి యాశ్యచేత నేను నిష్కారణముగా

నడవి విడిచి సముద్రమునకు వచ్చి యీవిపత్తు దెచ్చుకొన్నాను.”
అని పరితపించుచు ప్రాణములు విడిచెను.

గీ. ఒకటి తా దలంపగ దైవ మొకటి తలచు
గావునను మానవుండు తా జీవనంబు
కొఱకె యెపుడు నత్యాశ గైకొనక ధర్మ
చింత చేయ వలయు భగవంతు నమ్మి.



41. నక్క, తెవులుగొంటిసింహము

సింహము వ్యాధిబాధితమయి యున్నదని యరణ్యములో నొక్కప్రవాదము కలిగెను. అందుచేత నప్పు డరణ్యములో నున్న మృగము లన్నియు సింహసందర్శనార్థము పోవ నిశ్చయించుకొనెను గాని నక్కమాత్రము వానితో జేరి పోకపోయెను. అది యెట్లుగి సింహము నక్కను పిలిపించి “నేను వ్యాధిగ్రస్తుడ నయి లేవలేకున్న ప్పుడు తక్కిన సమస్తమృగములును వచ్చి నన్ను జూచిపోవుచుం డగా నీవుమాత్ర మేల రావైతివి?” యడిగెను. “స్వామీ! తక్కినజంతువుల కెంతప్రభుభక్తి కలదో యంతప్రభుభక్తి దేవర

వారియెడ నాకును గలదు. నేసును నేవరసందర్శనార్థమయి యనేక పర్యాయములు తమగృహద్వారమువరకును వచ్చినాఁడను. అయినను స్వామిదర్శనమునకు వచ్చినమృగము లన్నియు లోపలికిఁ బోవుటయే కాని మరల వెలుపలికి రాకుండుట గుహాముఖమునందలి యడుగుల జాడవలనఁ దెలిసికొని గుహలో నేదో వైపరీత్య మున్నదని భయ పడి లోపల నడుగిడుటకు సాహసింప లేకపోయినాను " అని నక్క ప్రత్యుత్తర మిచ్చెను. నిజముగా సింహమునకు రోగపీడ కలుగనే లేదు. ఈమిషమీఁద మృగములను లోపలి కాకర్షించి యనాయాస ముగాఁ జంపి భక్షింపవచ్చునని సింహమే యీపన్నుగడ పన్ని వట్టి ప్రవాదము వేసినది.

గీ. పరులకుఁ దటస్థమైనయాపదలవలనఁ
దెలివి గలవారు బుద్ధిని దెచ్చుకొంద్రు,
కావునను బుద్ధిమంతులు కన్నుగలిగి
యనయమును లోకవృత్తంబు లరయవలయు.

---

42. డేగ, కాపువాడు

ఒక కాఁపువాఁడు తనచేనిలోనిజొన్నకంకు లన్నియు కాకులు తిని పోవుచుండుటచేత వానిని పట్టుకొనుటకయి చేరువచెట్టుమీఁద వల పన్ని తాను దూరముగా నిలుచుండి చూచుచుండెను. అప్పుడు డేగ యొకటి యొకపావురమును తఱుముకొని వచ్చి యాతొందరలో వలలోఁ బడెను. ఇట్లాడేగ వలలోఁ దగులుకొని కొట్టుకొనుచుం డఁగాఁ గాఁపువాఁడు వచ్చి దానిని పట్టుకొని చంపఁబోఁగా, అది "ఓయీ! నన్ను చంపుటకు నీకు నే నేమియు నపకారము చేయ లేదు. నే నీపావురమును బట్టుకొనుటకయి నీపొలమునకు వచ్చితినే

కాని నీచేతిలోనిగింజలు మేయుటకయి రాలేదు. కాఁబట్టి నాప్రాణ ములు గొనక నన్ను విడిచిపెట్టుము" అని ప్రార్థించెను. "నీవు చం పుటకయి నీ కేపాపుర మేమి యపకారము చేసినది?" అని పలుకుచు వాఁడు దానిని మెడ విఱిచి చంపెను.

గీ. మదిని బరు లెట్లు చేయఁ గోరుదుమొ మనకుఁ
బరుల కట్లు చేయఁగఁ జూడవలయు మనము
ఒరుల కపకార మొనరింప మూఁఢు చేయ,
నవల మనకును నపకార మావహిల్లు.


---

43. పిల్లి, యెలుకలు

ఒక గృహమునం దెలుకలబాధ యతివిస్తారము కాఁగా, ఆ యింటివా డొకపిల్లిని దెచ్చి పెంచిరి. ఆపిల్లి ప్రతిదినమును దొరకిన యెలుకల నెల్లఁ బట్టి భక్షింపసాగెను. ఈప్రకారముగాఁ గొంతకా లము జరిగినమీఁదటఁ దమసంఖ్య యంతకంతకుఁ దక్కువగుచు వచ్చుచున్నందున కెంతో చింతనొంది యెలుక లన్నియు నొకచోట సభచేసి యాలోచించుకొని యిఁకముం దెప్పుడును తా మటుక మీఁదనుండి క్రిందికి దిగి రాకుండునట్లు నిశ్చయము చేసికొనెను. ఆనియమునుబట్టి యెలుకలు క్రిందికిరాకుండుట కనిపెట్టి మార్జా లము కడుపుచిచ్చుచేత మలమల మాడుచు మూషకములను మాయో పాయముచేత నాకర్షించి పట్టుకోవలె నని యాలోచించి, వెనుకటి కాళ్లు గోడలోనున్న యొకచిలుకకొయ్యకు తగిలించి యూపిరి బిగఁ బట్టి చచ్చినట్లు తల క్రిందుగా వ్రేలాడుచుండెను. పిల్లి యాప్రకార ముగాఁ గొంతసే పున్నతరువాత వృద్ధమూషకమొకటి మెల్లఁగా గోడమూలకు వచ్చి తొంగిచూచి "ఓహో! మాయలమారీ! నీ

వికృడనే యున్నావా? అట్లే యుండుము. నీచర్మమొలిచి లోపల గడ్డివేసికుట్టి నిలువఁబెట్టినను నిన్ను నేను నమ్మను.'' అని పలికి తొలఁగి పోయెను,

గీ. అనుభవంబునుబట్టియే యవనియందు
జనులకును దెల్వి యబ్బుట సహజగుణము,
కాలు గాలి శ్రమంపడుగండుఁబిల్లి
నిప్పువద్దకు బోవునే యెప్పుడైన.



44. దుఃఖికరవివాహము

ఒకయెలుక యురిత్రాడు కొఱకికి సింహముయొక్క ప్రాణము రక్షించినందున దానియం దత్యంతానుగ్రహముకలదయి కోరినయుప కారమును జేయఁ దలఁచుకొని యాసింహ మెలుకను జూచి నీ కేమి కావలయునో కోరుకొమ్మని చెప్పెను. రాజానుగ్రహముచేత గర్వించి దేహము మఱచినదయి యాయెలుక యేది యడుగఁ దగునో యేది యడుగఁ దగదో యన్నవిచారములేక తాను గొప్ప వాఁడను గావలె నన్నదురాశ చేత సింహముయొక్క కొమార్తెను తన కిచ్చి వివాహము చేయవలసిన దని కోరుకొనెను. అన్నమాట దిరుగక సింహము తాను జేసిన వాగ్దానానుసారముగా తనపుత్రి కను మూషకమున కిచ్చి వివాహము చేసి క్రొత్తయల్లునికోరిక

చెల్లించెను. అటుతరువాత వధూవరు లొకవాఁడు వనవిహారము చేయుచుండఁగాఁ బ్రమాదవశమున భార్యయొక్కపాద మొకటి భర్త మీఁద పడినందున, తక్షణమే యాయెలుక పెండ్లికొడుకు ప్రియురాలి యొక్క నఖక్షతసుఖ మనుభవించుచు కాలియమగున నలిగిపోయి యనాయాసముగా స్వర్గస్థుఁ డయ్యెను.

గీ. వంశమందును స్థితియందు వయసునందు
సర్వవిధములఁ బెండ్లికి సమత వలయు ;
సమతలేని వివాహముల్ చాలవఱకు
నంతమున దుఃఖ హేతువు లగుచు మొగియు.

---

45. పిచ్చుక. యితరపక్షులు

ఒక కాఁపువాఁడు తనపొలములో జనుపవిత్తులు చల్లుచుండెను. అది చూచి యొకపిచ్చుక తక్కినపక్షులవద్దకుఁబోయి, వేఁటగాం డ్రసంఖ్యము లయినసాధుపక్షులను ప్రతిసం[illegible]ను పట్టి హింసింపఁగలుగుట యీచెట్టునార[illegible] వలలమూలమునఁ గాఁబట్టి యి[illegible] విత్తనముల నెల్ల మొలవకవ[illegible] చెప్పెను. ఆపక్షులామా[illegible] దినములలోనే జనుపవి[illegible] ను. అప్పు డాపిచ్చుక[illegible] [illegible]

చెట్లను వేళ్ళతో పెల్లగించి రూపుమాపవలసినదని కడసారిపిచ్చుక యాపక్షులను మరల ప్రార్థించెను. ఆపక్షు లాపలుకులు పెడచెవిని బెట్టి నేటికాలమునకు పక్షులలో నొకయపూర్వదీర్ఘదర్శి బయలుదే లెనని మీదిమిక్కిలి యాపిచ్చుకను పరిహాసము చేయఁ జొచ్చెను. అంతట పిచ్చుక తనకృషియంతయు వ్యర్థమగుట జూచి, రాఁబోవు సంగతిని కనిపెట్టి ముందుగా మెలఁకువ పడలేని మూఢశిరోమణుల తోఁగలిసి క్షణకాలమును వాసము చేయరాదని తలఁచి, జనుము పెరిగి ప్రాళ్ళ కక్కఱకు రాకమునుపే యాపక్షు లున్నయడవినివిడిచి లేచిపోయి యప్పటినుండియు మనుష్యులు వాసముచేయు గృహముల చూరులలో గూండ్లుకట్టుకొని నివసించుచుండెను.


గీ. ఆపదలు వచ్చినప్పు డల్లాడుకంటె
నాదినే మాన్పుకొనుమార్గ మరయవలయు ;
ముందు చూడక ప్రస్తుతమునె తలంచు
మూఢుఁ డాపదలకు జన్మభూమి యగును.

కప్ప

కిందనున్న కప్పపిల్లమీఁద
డ్డైను. తోడనే కప్పపిల్ల
లిపి, తమ్ము నలుగఁ
తరువాత నెప్పుడును
కుడిగెను. ఇంతంత

కప్ప దేహము మఱింత పెంచి నిక్కి "ఇంత పెద్దదిగా నున్నదా ?" అని మరల నడిగెను. నీ వెంత పెరిగినను దానిలో సహస్రాంశముండ వని పిల్లలు మూఁకుమ్మడి కేను. అందుమీఁద రోషము వచ్చి యాకప్ప తా నెంత పెద్దదిగా పెరగవలె నన్న యపేక్షచేత పెరిగి యూపిరిబిగఁ బట్టి మరింత పొట్టయుబ్బించి తుట్టతుదకు పొట్టవిచ్చి చచ్చెను.

గీ. అధికులను జూచి యోర్వ కహంకరించి
తనకు లేనట్టియాధిక్యమును నటింప
ఘనవిపత్తుగుఁ గావునఁ దనదుస్థితికి
మించువేషంబు వేయక మెలఁగ వలయు.



47. పావురాయి.

పా మొకటి యొకనాఁటిరాత్రిమేఁతకయి బయలుదేరి కమ్మర వానిపనిశాలలో ప్రవేశించి తినుట కేమియున దొరుకునేమో యన్న యాశచేత పనిముట్లమీఁదఁ బడి, ఆకురాయి నోటఁగఱచుకొని గట్టి గా కొఱుక నారంభించెను. అప్పుడాయాకురాయి దానిని జూచి నవ్వి "ఓపెట్టిపామా! నీవేల వృథా శ్రమపడెదవు? నేనితరవస్తువులను తిను దాననేకాని యితరముచేత నెప్పుడును తినఁబడుదాననుగాను. ఇనుము మొదలైన లోహములనే పొడుముచేసెడు నన్ను కొఱుకుటవలనఁ నీ

పంక్లు మొఱవలు పోవుటయే కాని వేఱులాభము గలుగదు. కాఁబట్టి నీవు నన్ను విడచి శీఘ్రముగా మఱియొక చోటికిఁ బొమ్ము" అని పలికెను.

గీ. పలువు రీలోకమునఁ దము కలవికాని
పనులకుఁ గడంగి నిర్వహింపంగ లేక
కడపటను దామె హానిని గాంతు రెపుడు
కలుగునె ప్రయోజన మసాధ్యకార్యములను ?

---

18. కుండేళ్ళు, కప్పలు

ఒక దినము పెద్దగాలివాన పట్టి, ఓఱుగాలి చెవులుచిల్లులుపోవు నట్లుగా విసరనారంభించెను. అధ్వని విని భయపడి కుందేళ్ళు కొన్ని నానాముఖముల పఱుగులెత్తి యెందుఁబోయినను ధ్వని యంతకంత కధికమయి మఱింతభీతిని గలిగింపఁగా తాళఁజాలక, అటువంటి తెంపు లేని కష్టజీవముజీవించుటకంటె నొక్కసారిగా నీటిలోమునిగిఁ యాత్మ్ల హత్య చేసికొని తమ కష్టములను గట్టెక్కించుకొనుట మంచిదని నిశ్చయించుకొని, తమయెదుటఁ గానఁబడుచున్న సరస్సువద్దకు పఱు గెత్తెను. అవి నీటిసమీపమునకుఁ బోవునప్పటి కావఱి కొడ్డున నున్న కప్పలన్నియు నకాలప్రళయము వచ్చునట్లు భయపడి బఱుగెత్తి నీటి లోఁ దుమికి మునిగి యడుగునకుఁ బోయి యదృశ్యములయ్యెను. అప్పు డొక్కముసలికుందేలు కప్పల యీదుస్థితిని జూచి తోడికుం దేళ్ళను జేరబిలిచి "ఆత్మహత్య మానుకొండి. మనకంటెను నెక్కువ కష్టము గలజంతువు లిప్పుడు నాకంటికిఁ గనఁబడుచున్నవి. లోకము లో మన మొక్కరమే భాగ్యహీనులము కాము. మనలను జూచి భయపడి నీటిలోఁ బడుచున్న యీకప్పలు మనకంటెను నిర్భాగ్య

దశలో నున్నవి. కొంబట్టి వీనిని జూచి మనమిప్పుడు ధైర్యము తెచ్చు
కొని యాపదలనుశాంతతతో సహించుకొనుటకు నేర్చుకోవలెను" అని
చెప్పి వానిసాహసోద్యమమును మాన్పి వెనుకకుఁ దీసికొని పోయెను.

గీ. అవగుణంబులలో నధైర్యంబుకంటె
నధికదుర్గుణ మొకటి లే దరసి చూడ,
ఆపదలయందు నీశ్వరు నాత్మ నమ్మి
ధైర్య మూనిన, ధైర్యంబె తన్నుఁ గాచు.

---

49. క్రీడు ; అవసరములు

పూర్వకాలమునం దొకసారి కడుపుతో నితరావయవములకు
శుష్కకలహ మొకటి సంభవించెను. అప్పుడు కార్యనిశ్చయము
నిమిత్తముతక్కిన సమస్తావయవములును సభచేసి యాలోచనచేయ
మొదలు పెట్టగా వానిలో నొకటి " మనము పడుశ్రమకు ప్రతిఫల
మేమియుఁ జేయక తేరతిండి తిని యంతకంతకు తెగబలియుచున్న
యీపొట్ట నిమిత్తమయి మనమీల పాటుపడవలెను ? " అని పలికెను;
ఇంకొకటి " మనము కష్టపడి యుమర్చిన సమస్తపదార్థములను పని
పాటులు లేక యూరక కూరుచుండి యనుభవించుటకీపాడుపొట్టకేల
సమర్పింపవలెను ? " అని న్యాయము చెప్పెను; మఱియొకటి
" రేపటినుండి మనసేవలు మానివేసి తిండిపెట్టక పొట్టను మాడ్చి
వేయవలెను" అని కర్తవ్యము నుపదేశించెను. అందుమీఁద నవ
యవము లెల్ల నానా ననుకొని, పస్తుపెట్టి పొట్టక్రో వ్యడఁపవలెనని
యేకవాక్యతగా నిశ్చయముచేసెను. ఆనిశ్చయమును బట్టి పనిచేయక
తిరుగఁబడి చేతు లాహారపదార్థములను నోటి కందివ్య మాను
కొనెను; నోరు పదార్థములు నందుకొనుట చాలించెను; పండ్లు
నములుట వదలివేసెను; గొంతుక మ్రింగుట విడిచిపెట్టెను. ఈప్రకా

రముగా సాధ్యమయినంతవఱ కవయవము లన్నియు తమతమ వ్యాపారములను గట్టిపెట్టి కడుపును శిక్షింపవలె నన్నదీక్ష పట్టి యూనియుమును గొన్నిదినములు జరుపునప్పటికి దేహములోని రక్తమాంసములు క్షీణించి యెముకలు బయలుపడఁగా, బలహీనపడి చిక్కిచేతులు కదలమెదలలేక పోయెను; నోరు దాడల నాడింపలేక పోయెను; పండ్లు పయి కెగయలేక పోయెను; గొంతుక యెండిపోయెను. అంతట నాయవయవము లన్నియు బుద్ధి తెచ్చుకొని, తమయవివేకమునకు పశ్చాత్తాపపడి, పయికి సోమరివలెఁ గానఁబడినను కడుపు తమ యారోగ్యసౌఖ్యములకొఱకు సాహాయ్యపడుచున్నదని తెలిసికొని, మరల యథాపూర్వకముగా పాటుపడి తమతమపనులను నిర్వహింప మొదలుపెట్టెను. అటుపిమ్మటఁ గొన్నిదినములలోనడుమఁ గలిగిన బలహీనతపోయి క్రమక్రమముగా వెనుకటి జవసత్త్వములు రాఁగా, అవయవములన్నియు నైకమత్యముతోఁ బరస్పరక్షేమ నిమిత్తము పాటుపడుచు నెప్పటి సుఖము ననుభవించుచుండెను.

గీ. భువిని మనుజుఁడు తనసౌఖ్యమునకె కాక
పరులకయి కూడఁ బుట్టింపబడినకతన
స్వార్థపరతను విడనాడి సర్వజనులు
నొండొరులకయి శ్రమపడు చుండవలయు.

---

50. ఎద్దు, దూడ

ఒకయెద్దు పొలములో నాఁగలి యీడ్చుచుండఁగాఁ జూచి యాపొలమునఁ గోనే మేఁతమేసి బలిసి పొగరెక్కి గంతులు వేయుచున్న దూడ యొకటి దానియొద్దకు వచ్చి గర్వముతో "ఓయెద్దా! సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమానమువఱకును మెడ

మీఁద కాడి వేసికొని విరామము లేక దున్నుచు నీ వెంతనిర్భాగ్యపు జీవనము జీవించుచున్నావు! ఇన్ని యేండ్లు గడచినను నీవు నీయజమానునికి బానిసవై యుండి బండపని చేయుచు దుఃఖపడుచుండుట తప్ప వే ఱేమియు నేర్చుకోలేదు. పిన్ననయ్యా నీ కన్నులయెదుట నే నెట్లు సుఖపడుచున్నానో చూడు. కొంతసేపు చెట్లనీడను విశ్రమించుచు కొంతసేపు బయల గంతులు వేయుచు నేను నాచిత్తము వచ్చినట్లు సంచరింపఁగలను. స్వేచ్ఛలేని నీకష్టజీవనమును జూచి నాకు సంతాపము గలుగుచున్నది" అని పరిహాసముచేసెను. ఆయెద్దాయువమానమునకు సహించి దాని మాటలు గణనచేయక తనపని తాను జేసికొనుచుండెను. నాఁడు దున్నవలసిన పనియైన తరువాత పొలముకా పాయెద్దుమెడ కాడివిప్పి దానిని పచ్చికబీటిలో మేతకు విడిచిపెట్టెను. మఱికొన్ని నిమిషములకు యజమానుఁడాదూడను బట్టుకొని దానిమెడలో వేపరొట్ట కట్టి తాను వెనుక మ్రొక్కుకొన్న మ్రొక్కు చెల్లించుట కయి నాఁటిసాయంకాల మాదూడను గ్రామదేవతకు బలి యిచ్చుటకొఱకు తీసికొని పోఁబడు చుండెను. తనసమీపమునుండి బలవంతముగా నీడ్చుకొని పోఁబడు చున్నప్పు డెద్దు దూడచేరువకుఁ బోయి చెవిలో మెల్లఁగా "ఓవత్సా రెండు గడియల క్రిందట మహాగర్వముతో నాస్థితిని జూచి పరిహాసము చేసిన నీ కిప్పు డెట్టిగతి పట్టుచున్నదో చూచినావా! ఈపని నిమిత్తమే నీయజమానుఁడు యథేచ్ఛముగా విడిచి నిన్నింత బలి పించినాఁడు. నీస్థితి మంచిదో నాస్థితి మంచిదో యిప్పుడు నీకు బోధ పడినదా?" అని హెచ్చరించెను.

గీ. పడుచుతనమును గర్వంబుఁ బుడమిమీఁద
జెలిమిమై సదా జనులందుఁ గలిసియుండుఁ;


గావునను బాలు రెప్పుడు గర్వమునఁ
జేరి పెద్దల నెగతాళి చేయరాదు.

---

51. నెమలి, కొంగ

ధైర్యముగా నొకనాఁడు నెమలియు కొంగయు నొకచోట సమావేశమగుట తటస్థించెను. అప్పుడు నెమలి గర్వముతో తోఁక పయి కెత్తి చిత్రవర్ణములు గల తన పించముయొక్క సౌందర్యమును జూపుచు, రూపహీన మయిన కొంగను జూచి తిరస్కారభావముతో దాని శ్వేతవర్ణమును గూర్చి హేళనముగా మాటాడెను. ఆసంగతి కనిపెట్టి యాబకము దానిగర్వభంగము చేయవలెనని తలఁచుకొని నెమలిని జూచి "ఓమిత్రమా! ఒక్కొక్కలవన్నెలనుబట్టి చూచిన పక్షిజాతిలో నెల్ల నెమళ్లు మిక్కిలి చక్కని వగుట నిశ్చయమే. అయినను భూమిని విడిచి పదిబారలు పయి కెగయక సదా నీచపదమునందే యుండి పయివన్నెలను చిన్నెలనుబట్టి మూఢులచేత మెప్పొందుచుండుటకంటె మీవలె గగనమార్గమున మేఘమండల మతిక్రమించి మహోన్నతపదము నొందఁ గలిగినయెడల నెమళ్ళను సర్వజనశ్లాఘాపాత్రములయి యుండును గదా!" అని యెత్తి పొడిచెను.


గీ. జగతిలోపల బాహ్యవేషములకంటె
సద్గుణంబులు గలుగుటె శ్లాఘ్యతరము,
పయి మెఱుంగులు రంగులపసలు లేక
శుద్ధహృదయులు లోకవిశ్రుతులు గారె?



52. చీమ, విద్యుత

చలికాలము రాగానే సందడి చేయుచు చీమ లన్నియు తమ కలుగుచుట్టును గుంపుగాజేరి తా మావఱకును వేసవికాలములో సంపాదించి నిలువచేసికొన్న ధాన్యమునంతను పయికిదీసి యెండబోసి తూరుపాఱబెట్టి శీతకాలగ్రాసము నిమిత్తము బాగుచేసికొను చుండెను. అప్పు డాకలిచేతను చలిచేతను బాధపడుచు నొకమిడుత వానియొద్దకు వచ్చి, తనకుఁ గొంత ధాన్య మిచ్చి శీతకాలములో తిండిలేక చావకుండ తన్ను కాపాడుఁడని మిక్కిలి దీనత్వముతో వేఁడుకొనెను. అప్పు డొకచీమ ముందుకు వచ్చి "మిత్రుఁడా! నీవు వేసవికాలమంతయు నెట్లు గడపినావు? మావలె కష్టపడి పని చేసి శీతకాలమునకుఁ గావలసిన యాహారము కూడఁబెట్టుకోలేదా?" అని యడిగెను. "లేదు. వసంతకాలమంతయు ఆటలతోను పాటల తోను వినోదముగాఁ గడపినాను. నాకప్పు డన్నము పుట్టనిపాడు శీతాకాల మొకటి ముందువచ్చు ననున్నస్మరణయే లేకపోయినది" అని మిడుత యుత్తరమిచ్చెను. ఆమాటలకు మందహాసముచేసి చీమ "ఆటయినపక్షమున వేసవికాలములో పాటుపడక యాటపాటలతో కాలము వ్యర్థపుచ్చినవారు శీతకాలములో పస్తుపడి చావవలసిన వారే," అని పలికి యేమియు నియ్యక దానిని సాగనంపెను.

గీ. యీవనంబునఁ గాలుచే యీడుతఱిని
కూర్చి ముదిమి కించుక దాఁచుకొనఁగ వలయు :
ప్రాయమును వేడుకలఁ బాడు చేయువాఁడు
వయసు జాఱినవెనుకను వ్యసన మొందు.



53. బొంతకాకి, నెమళ్లు

బొంతకాకి యొకటి తనస్థితితో తృప్తిపొంది యుండక తన జాతివారిని మించనలె నన్నదురభిశయము కలదయి యుదయము తిరిగి నెమలియీఁక లేఁకి తెచ్చి తనతోకకు గ్రుచ్చుకొని నెమళ్ళగుంపులో నికిఁ బోయి చేరెను. అది తమలో వచ్చి చేరఁగానే యాసుందరమయూరములు మాలకాకినిజూచి యలిగి, దాని యెరవుఱెక్కలనూడఁ బెఱికి ముక్కులతోఁ బొడిచి కాళ్ళతోఁ దన్ని యుర్వీదండనము చేసి యావలకు సాగనంపెను. ఇట్లు గర్వభంగము కలిగియవమానము జరి గినమీఁదట నాకాకి సిగ్గుతో నేమ్మెచు మరల వచ్చి తన బంధువర్గము తోఁజేరెను. అవి యా పలుగాకియొక్క పూర్వపురహంకార మును దలఁచి తమలోఁ జేర్చుకొనక దానిని తఱిమి వేసెను. అది తలవంచుకొని తొలఁగుచుండఁగా నొకకాకిదానినిజూచి "ఓచెడుగ!

గీ. లంచము గ్రహించి కొంపలు ముంచువారు
తగవులను దీర్చుటకు ధర్మదాత లైన,
మూలమట్టుగ ధర్మంబు మూలబట్టి
సత్పురుషుల కనర్థంబు సంభవిల్లు.



56. కాకి, కుడి

తోలుకొ లాగినను బం డాకాశమువంక సినదని యింద్రుని ప్రా చుకొని నిలువబడియున్న ఆకాశమువంక చున్నా వేమి ? ఎడ్లనుతట్టి చేతులత్రోసుకొండి యుసహాపరచి నీ సత్తువం యాకుడును తల క్రమము సొందుక్రమ మిదే, అని చెప్పెను. అంతట వాడింద్రుడు చెప్పిన ప్రకారముగా తనసత్తువ యంతయుఁజూపి క్రమము బురదలోనుండి లేచి బండి కదలెను.

ఉ. మబ్బులు మేఘములలోనుండి బాధపడుచు నీటినిమి త్తమయి వెదకుచుం
డ కనబడెను. అప్పు డది సంతో
షమయి మేఘములలోనుండి బండివాసి చునప్పటికి దానిలో నీ రట్టడమగున
ట్లు యూకకవియు తలక్రించుగా వ్రాలియు
కృషి చేసినను. దాని
యూకుడును తల
గట్టిగాత్రోయుము. నావల్లమ్ము చేసినను
డింద్రుడే సాధ్య
త్రోయఁగానే

గీ. పనికి మంచియూలోచన వలయు మొదల ;
నిష్పలం బగు బలమెల్ల నేర్పు లేక
బలము యోచన రెండును గలియునేని,
సర్వకార్యంబులను గృషి సఫలమగును.

---

57. దుప్పి, దుప్పిపిల్ల

ఒకదుప్పి మిక్కిలి బలిసినడయి కండక్రొవ్విన కనఁబడినవాని నెల్లఁ గొమ్ములతో పొడుచుచు కాళ్ళతో తన్నుచు మందలలోఁ గల దుప్పుల కన్నిటికిని భయము కలుగఁజేయుచుండెను. ఇట్లుండఁగా నొకనాఁడు దుప్పిపిల్ల యొకటి దానియొద్దకు వచ్చి "అమ్మా! నీ వింత బలిసి యీ మెలవంటి కొమ్ములతోఁ బొడిచి మందలోఁ గల దుప్పుల నన్నిటిని దడిమి బెదరింప శక్తగలదానవయ్యును, నీకంటె జిన్నవయిన వేఁటకుక్కలమీఁద నీబలమును జూపక వానికూఁత వినఁబడఁగానే పాఱిపోయెదవేమి ?" అని యడిగెను. "నీవన్నట్లి ప్పుడు నాదేహములో పుష్కలముగా జవసత్వములున్నవి. ఆబక్క కుక్కల నొక్కొక్కదానినే యొక్కొక్కపోటుతో నేలపాలు చేయఁ గలబలము నాకుఁ గలదనియే నానమ్మకము. ఇంకొకసారి వేఁట కుక్క నామీఁదికి వచ్చునప్పుడు పడఁగ్రుమ్మి నాశక్తినంతను జూపి దానికి బుద్ధివచ్చునట్లు చేయవలెనని ప్రతిపర్యాయమును నేను మన స్సులో ననుకొనుచునే యుందును. అయినను కుక్క నాకంటఁబడ గానే నాకాళ్ళు నామాట వినక మనస్సును భయపెట్టి నన్ను కుక్క తోఁ బోరాడనియ్యక దూరముగా నీడ్చుకొని పోవుచుండును. నే నేమిచేయఁగలను? ఎవ్వరికిని స్వభావమునుమీఱుట శక్యము కాదు గదా ?" అని దుప్పి చెప్పెను.

గీ. పయికి మాటల నెన్నిటిఁ బలుకుచున్నఁ
బనితఱిని స్వభావము మార్పుఁ గనకయుండు,
జగతి దీర్ఘ కాలాగతాచారములును
రెండవస్వభావములుగ నే చుండు నెపుడు.

---

58. తోకలేసి సర్క్

ఒకనాఁటిరాత్రి యొకనక్క తోఁక కత్తిరబోనులో చిక్కు కొని యూడిరాకపోఁగా, తోఁక పోయినను ప్రాణములు తప్పించు కొని యీవలఁబడినఁ జాలు నని సంతోషించి యానక్క తోఁక ప్రారంచుకొని పారిపోయెను. అది తదువాతఁ దన యింటికిఁ బోయి సావకాశముగా తన మొండితోఁకను జూచుకొని తనవారి కీ సంగతి తెలిసినపక్షమునఁ గులమువారిలోఁ దనకు తలవంపులుగా నుండు నని తలఁచి యటువంటి యవమానపుబ్రతుకు బ్రతుకుటకంటె మరణము నొందుట మంచిదని యెంచుకొనెను. కాని మఱికొంతసేపటికి ప్రాణ ములమీఁది యాశచేత నాసాహసకృత్యమును మానివేసి, దైవిక ముగా వచ్చినకష్టముల కోర్చి కష్టములవలన సహితము లాభమును బొందనేర్చుకొనుట బుద్ధిమంతులలక్షణమునితలపోసి, తనబంధువర్గము నంతను ఒకచోటఁ బోగుచేసి సభచేసి, యాసభలో తోఁక లేకపో వుటవలని లాభములఁగూర్చి మహోపన్యాస మొకటి చేసి, తోఁక ప్రారంచుకొని లాభకరమయిన యీనూతనాచారము నవలంబించి సుఖపడవలసినదని యన్నిటికిని హితోపదేశము చేసెను. అది చేసిన యుపన్యాసములో సామాన్యముగా తోఁక యనుపయుక్త మగుట యు, జల్లితోఁక యుండుటవలన పొదలలోఁ దగులుకొనుట మొద లయిన యనేకకష్టములు సంభవించుచుండుటయు తోఁక లేకపోవుట

వలన శరీరమున కధికసౌందర్యము వచ్చుటయు, వెనుకటివలె వట్టి యూహలచేతనే కాక తోకలేని సౌఖ్య మిప్పుడు తా ననుభవము వలనఁ గనిపెట్టుటయు, పెంచి చెప్పెను. ఆయుపన్యాసము ముగిసిన తరువాత విశేషలోకానుభవము గలిగిన ముదినక్క యొక్కటి ముందుకు వచ్చి యూమొండితోక యుపన్యాసమునకు నిజ మయిన కారణము నూహించి తెలిసికొని "మిత్రుండా! నీవలెనే యెప్పుడైనను మేముక త్తెరబోనులోతగులుకొనుట తటస్థించినపక్షమున మేమప్పుడు స్వానుభవమువలన తోఁక తీసివేసికోవలసిన యావశ్యకమును దెలిసి కొని యూప్రకారముగాఁ జేసెదములే" అని మందహాసముతోఁ బలికి బంధుబృందమును వెంటఁబెట్టుకొని లేచిపోయెను.

గీ. తమదుప్రవర్తనమునఁ దప్పుదారి
తొక్కియితరుల దొక్కింపఁ దొడరువార
లన్యహితబోధకు ననర్హ లగుట తెలిసి
వారిబోధ నిరాకరింపంగ వలయు.

---

59. ఇంద్రుఁడు, లొట్టిపిట్ట

వృషభములు మొదలయినజంతువులకు వలెఁ గొమ్ములుగాని యితర జంతుపులకువలె నితరవిధము లయిన రక్షణసాధనములుగాని తనకు లేకపోవుటచేత దేవుఁడు తన కన్యాయము చేసినాఁడని మొఱ్ఱ పెట్టుకొని, ఇఁకనయినను దనకుఁ దగినపరిహారము కలుగఁజేయవల సినదని యొక్క లొట్టిపిట్ట యింద్రునిఁ బ్రార్థించెను. దేవునిబుద్ధికి సంతోషింపక యటువంటి తెలివిమాలినకోరికను కోరినందునకయి యింద్రుఁడు దానిమీఁద కోపపడి "నీ బుద్ధిహీనతకు శిక్షగా నిఁక ముందు నీకు కొమ్ములుమాత్రమే కాక చెవులుకూడ లేకుండ పొట్టి గాఁ జేసెదను," అని పలికి దాని ప్రార్థన నిరాకరించి పంపివేసెను.

గీ. ష్మాతలంబున దనకు సౌఖ్యంబుకొఱకు
నేమి కావలెనో మర్త్య డెఱుఁగలేఁడు,
నరుఁడు కా గోరునది యెల బొరయునేని
పూర్వపు సుఖంబు గూడ గోల్పోవ వచ్చు.

---

60. కాపువాడు, కొంగ

తనచేనిలో పండిన ధాన్యమును నిత్యమును వచ్చి తినిపోవు చుండుటచేత కాకులను బాతులను పట్టుకొనుటకయి కాఁపువాఁడు పొలములో వల పన్నఁగా, కాకులతోను బాతులతోను వచ్చి యొక కొక్కెరకూడ దానిలోఁ బడెను. అప్పు డాకాఁపు వలలోఁ బడ్డపక్షుల నన్నిటినిబట్టి యొకొక్కదానినే బాతులను కాకులను జంపుచు వాని మధ్య నున్నకొక్కెర మెడకూడఁ బట్టుకొని చంపఁబోగా, కొక్కెర తాను నిర్దోషి ననియు తక్కినవానివలె తా నాచేనిలోనిధాన్యమును దొంగిలి తినుటకయి రాలేదనియు తనపోషణములో నున్నవృద్ధు లయిన తల్లితండ్రు లింటఁ దనరాకకయి యెదురు చూచుచుందు రని యు చెప్పి తనకు ప్రాణదానము చేయవలసినదని వేఁడుకొనెను. "నీవు చెప్పినదంతయు సత్యమే కావచ్చును. అయినను దుర్మార్గులగుంపు లోఁ గలిసియుండఁగా నిన్నుఁ బట్టుకొన్నాను. కాఁబట్టి ని న్నూరక విడిచిపెట్టఁగూడదు. దుస్సహవాసము చేసినందున కయి నీకును దుష్టుల కర్హమైన శిక్ష కావలసినదే" అని కాఁపువాఁ డుత్తర మిచ్చెను.

గీ. సర్వదా దుష్టతతితోడిసంగమంబు
పుడమిలో నాపదల కెల్ల మూల మగును;
కావున నివేకి మిత్రవర్గంబుఁ గూర్చు
కొనుటలో నెంతో శ్రద్ధ గైకొనఁగ వలయు.



61. నెమలియొక్క పొగ్గి

ఎల్లవారును మెచ్చుకొనునట్లుగా కోవెల కటువంటి మృదు మధుర కంఠస్వరమును దయచేసి తనకట్టి కంఠనాదము ప్రసాదించక పోవుటచేత నన్యాయము జరిగినదనియు, తాను నోరువిప్పి పాడఁబోయినప్పు డెల్లరు తనవికార మయిన కీచుగొంతుకను జూచి యందమును నవ్వుదు రనియు, నెమలి దేవునితో మొఱ్ఱపెట్టుకొనెను. దేవుడు దానిని దయతో నాదరించి "కోయిలకు శ్రావ్యనాద మున్న నీ కాలోపము కనఁబడకుండ నిరుపమానమయిన సౌందర్య మున్నది. కాఁబట్టి నీవు విచారింపవలసిన పనిలేదు." అని యోదార్చెను. "కర్ణరసాయనము లయినపలుకులచేత న న్న ది మించుచున్నప్పుడు నాకీకేవలదేహసౌందర్యముతో నేమిప్రయోజనము?" అని నెమలి మరల విన్నవించుకొనెను. అప్పుడు దేవుఁడు దానినిజూచి 'ఓమయూరమా! వినుము. సృష్టిలో నొకొక్కపక్షి కొకొక్క యాధిక్య మియ్యఁబడినది. నీకుఁ జక్కఁదనమియ్యఁబడినది; గరుత్మంతునకు బలమియ్యఁబడినది; కోకిలమునకు మధురరుతమియ్యఁబడినది; చిలుకకు మాటాడశక్తి యియ్యఁబడినది; పావురమునకు సాధుత్వమియ్యఁబడినది. అవి యన్నియు తమతమస్థితులతో తృప్తిపొంది సంతోషిం

చుచున్నవి. నీవు నిష్కారణముగా పరితాపపడుచుండఁ దలఁచుకోని పక్షమున, వానివలెనే నీవును నీస్థితితో తృప్తిగొంది సుఖించుటకు నేర్చుకొమ్ము" అని పలికి దానిని బంపివేసెను.

గీ. సకలసౌఖ్యంబులకును నీజగతిలోన
సతతమును దృప్తియే ముఖ్యసాధనంబు,
న్యాయలబ్ధంబుతో, దృప్తి నందలేక
తొలఁగని దురాశలకుఁ బోవ దుఃఖ మొదవు.

---

62. పిల్లి, పుంజు

ఒక పెంపుడు పిల్లి చిరకాలమునుండి యొక బలిసినకోడిపుంజు మీఁద కన్ను వేసియుండి దాని నెప్పుడయినఁ బట్టుకొనిభక్షింపవలెనని మనస్సులో నిశ్చయించుకొని యొకనాఁడు ప్రాతఃకాలమున నేమఱు పాటున దానిమీఁదపడి పట్టుకొని "ఎప్పుడును క్రిందనిలువక యెగసి పడుచుండెడు నిన్నిప్పుడు చంపక క్షమించి విడుచుట కేదయిన హేతు వున్నదా ?" అని యడిగెను. తెల్లవాఱుజామున కూసి కాలమును దెలిపి యెల్లవారిని లేపి పనులకుఁ బంపుచుండుటచేఁ దాను మనుష్యుల కుపకారము చేయుచున్నందున తనప్రాణము రక్షింప వలయు నని పుంజు చెప్పెను. "ఓరి బుద్ధిహీనుఁడా ! అందుచేతనే నాకు నీమీఁద మహాకోపము. నీవు తెల్లవాఱుజామున లేచి కీచు గొంతుకతో నటుచి మనుష్యులకు నిద్రాభంగము చేయుచున్నావు. ఇంత కాలమునుండి నీవు ప్రతిదినమును మంచివారినిద్ర చెడఁగొట్టు చున్నప్పుడు నీకు తగినశిక్ష చేయక నేనింక చూచి సహించి యూరకుండలేను. నీవిప్పుడు చెప్పుకొన్న దానిపలననే నీవు వధ్యుఁడవని నిశ్చయమగుచున్నది. అని దానిని చంపి విందుగుడిచెను.


గీ. క్రూరుఁ డొక యకృత్యము చేయఁగోరినపుడు
తగుసమాధానము లభించుఁ దత్క్షణంబ
తాను బత్తెను బాఁదంగఁ దలఁచుకొన్న,
మొదటిచెట్టునఁ చువ్వ యొదవుఁ గాదె?

---

63. చిఱుతపులి, నక్క

ఒక దినము చిఱుతపులి యొకటి తనశరీరముమీఁద మచ్చల యందమును జూచి యూనందించును, అటువంటి చక్కనిచుక్కలు లేకపోవుటచేత సింహమే తనకాలిగోరును బోలవప్పుడు తక్కినమృగ ము లేమిలెక్కయని మహాగర్వముతోఁ బలికి తనుఁ దా మెచ్చుకొని పొగడుకొనుచుండెను. ఆగర్వాలాపములు విని యొకనక్క తన కది పరాభవముగా భావించుకొని కోపము తెచ్చుకొని, దానిమాటల వలనఁ దనకుమాత్రమేకాక వసములోనిమృగకులమున కెల్లను గలిగిన యవమానదుఃఖమును దగిన ప్రత్యుత్తర మిచ్చి పోగొట్టవలెనని నిశ్చ యించుకొని ధైర్యసాహసములతో చిఱుతపులిని జేరఁబోయి 'ఓమిత్రుఁ డా! నీగొప్పతనమునుగూర్చి నీవిప్పుడు పడుచున్న యభిప్రాయము సరియయినది కాదు. లోకములో బుద్ధిమంతు లొకని గొప్పతన మును లోపలిగుణసామర్థ్యములనుబట్టి నిర్ణయింతురుగాని పయితోలు యొక్క చక్కఁదనమును బట్టి నిర్ణయింపరు. దేహసౌందర్య మెప్పు డును మనస్సౌందర్యమునకు చాలదు సుమా!" అని పలికి దానినితల వంచుకొనునట్లు చేసెను.

గీ. హృదయసౌందర్యమునకు నొక్కించు కైన
దేహసౌందర్య మెప్పుడు దీఱురాదు
కావున నిరంతరంబును గడఁగవలయు
సద్గుణాలంకృతులఁ బూన సర్వజనులు.



64. నక్క, మేక

అంచువికాఁద కాలానుకొని నీరు త్రాగబోయి నక్క నూతి లోఁబడి యేవిధముచేతను బయికి రాలేక యేమియు తోఁచక యీ గండము గడచి నేఁ డెట్లు గట్టెక్కెదనాయని యాలోచించు చుండెను. ఇంతలోఁ గొంతసేపటికి మేఁక యొకటి నీరు త్రాగ వలెనని నూతియొద్దనకు వచ్చి నీటిలోనున్న నక్కనుజూచి "అయ్యా! ఈనీరు తియ్యగానున్నదా?" అని యడిగెను. "ఈనీ రమృతప్రాయముగా నున్నది. అందుచేతనే నేనీ నీరు కడుపునిండ కావలసినంత త్రాగియు వదలిపోలేక యీనీటిలోఁ బడి యీఁదులాడుకొనుచున్నాను. ఈనీటిమాధుర్యము దీనిలో దిగి యనుభవించినవారికఁగాని తెలియదు. నీవుకూడ దిగివచ్చి దీనిచవి చూడుము," అని నక్క మిక్కిలి యాసపుట్టునట్లుగా పలికెను. అమాటలు నమ్మి మాటుమాటాడక వెంటనే మేఁక నీటిలో దుమికెను. అప్పుడు నక్క మేకయొక్క కొమ్ము లూతచేసికొని నీటిపయినుండి గట్టుమీదికి దుమికి పయికి రాలేక నీటిలో కొట్టుకొనుచున్న మేకను నూతిలో దిగవిడిచి, హాయిగా తనదారిని బోయెను.

గీ. కూళయును సాధు వొక్కచోఁ గూడి రేని,
పలువ సుజను వంచించి లాభంబు నొందు;

నిర్మలులు మాయలను బన్న నేర్వ రెపుడు,
నేర్చినను బ్రయోగింపరు నీచమతిని.

---

65 పదుచువాడు, పిల్లి

పిల్లియొకటి యొకపదుచుహానిని జూచి కామించి వానికి భార్య కావలె నన్నయాశచేత దన్ను మనుష్యకన్యనుగా మార్చవలసినదని లక్ష్మీదేవిని వేడుకొనెను. దానిప్రార్థన నంగీకరించి భక్తసులభురా లయినయాదేవి పిల్లిని సుందరకన్యనుగా మార్చివేయంగా, ఆపదుచు వాడు దానిసౌందర్యము జూచి మోహించి యాకన్యను వివాహము చేసికొనెను. తరువాత నానూతనదంపతు లొకనాడు శయ్యాగృహ మునందుఁ గూరుచుండి వినోదించు చుండఁగా వధువుయొక్క పూర్వ గుణము మాతినదేమో పరీక్షింపవలె నని లక్ష్మీదేవి యామెముం దొకయెలుకను విడిచిపెట్టెను. ఎలుక కంటఁబడఁగానే యాక్రొత్త పెండ్లికూఁతురు పెండ్లికొడుకుమాట మఱచిపోయి మంచము మీఁది నుండి యటకికి యెలుక వెంటఁ బడెను. ఆపనికి కోపమువచ్చి యన్యో న్యానుకూల మయినగుణసంపద కలిగియుండినఁ గాని వధూవరులు సుఖపడఁజాలరని యెంచి లక్ష్మీదేవి తత్క్షణమే యామెను మరల మార్జాలమునుగా మార్చివేసెను.

గీ. బాల్యకాలమునుండి యభ్యాసపడిన
సహజగుణముల విడుచు టసాధ్య మెందు,
కావునను సద్గుణంబులఁ గరముఁ బిన్న
నాటినుండియు మనసున నాఁట వలయు.



66. చిలుచేప, జాలరివాడు

బెస్తవాడొకడు దినమంతయు నదిలో గాలము వేసికొని కూరుచుండగా తుద కొకచిన్న చేప గాలమునకు తగులుకొనెను. వాడు దానిని పయికి దీసి గాలమువదలించి బుట్టలో పడవేయ బోవుచుండగా, అది తన్ను బుట్టలో పడవేయక మరల నీటిలోఁ బడవేయవలసిన దని వానిని ప్రార్థించెను. కష్టపడి పట్టుకొన్నదానిని మరలనీటిలో నేల పడవేయవలెనని వాడడిగినప్పుడాచేప వానిని జూచి "ఓయీ! నే నిప్పుడు పసితనములో నుండుటచేత మిక్కిలి చిన్నదాననుగా నున్నాను. అందుచేత నీకు నేనుకూరకయినను సరిపోను. నీటిలోఁబడి నే నెదిగి పెద్దదాన నైనతదువాత వచ్చి నీవు నన్ను పట్టుకొన్న పక్షమున, నీ వప్పుడు నామాంసముతో నీబంధువుల కందఱికిని విందు చేయవచ్చును. కాబట్టి నన్నిప్పుడు విడిచిపెట్టి యప్పుడు వచ్చి పట్టుకొమ్ము" అని చెప్పెను. "నీవు చెప్పిన దంతయు పయికి చక్కఁగానే కనఁబడుచున్నదిగాని యెప్పుడో మఱియొకప్పుడు రావచ్చునని చేతికి దొరికినప్పుడు వదలివేయుటకు నేనంతబుద్ధిహీనుఁడను గాను" అని పలికి వాడాచేపను బుట్టలోఁ బడవేసెను.

గీ. ఎప్పుడో యెక్కువగ లభియించు నంచు
వట్టియాస వహించి యల్పంబు నైన

గరగతం బైనదానిని ఘనవివేకి
వెడఁగువడువున నెప్పుడు విడిచి చనఁడు.



67. గాడిద, కుక్క

ఒకానొక మనుష్యుఁ డొకకుక్కను గాడిదను బెంచెను.కుక్క యజమానుని ముందు తోఁక యూఁడించి గంతులు వేయుచుండుటయు కాలునాకి యెగిరి యొడిలోని కెక్కుచుండుటయుఁ జూచి యాపనుల వలననే యజమానుఁడు దానియం దధికప్రేమ గలవాఁడయి తాను దినుమంచిపదార్థములనెల్ల దానికిఁ బెట్టుచున్నాఁడని తలఁచి తానును దానివలెఁ బ్రవర్తించి తనయజమానుని యనుగ్రహమును సంపాదించుకోవలెనని యూగాడిద నిశ్చయము చేసికొనెను. అట్లు నిశ్చయము చేసుకొన్న తరువాతఁ గొంతసేపటికి లోపలినుండి యజమానుఁడు భోజనముచేసి వచ్చి వాకిట చల్లగాలికి బల్లమీఁదఁ గూరుచుండెను. అతనిని చూడఁగానే మహాసంతోషముతోగాడిద యఱచుచు తోకఁ యూఁడించుచు పరుగెత్తుకొని వచ్చి ముందటికాళ్ళు రెండును పయికెత్తి యజమానుని మోమ్మీమీఁదఁబెట్టి యాతనియొడిలో దుముకఁ బోయెను. అతఁడు దాని భారమును సహింపలేక వెనుక కొఱుగుచు భయపడి కేకలు వేయుఁగా, లోపలినుండి మనుష్యులు పరుగెత్తుకొని

నచ్చి దుష్టకట్టలతో దిట్టముగా గొట్టి యూగాడిద నావలికి సాగ నంపిరి.

గీ. ప్రతిమనుష్యుఁడు నొకొక్కపనికిఁ దాను
యోగ్యుఁ డగుచుండు నెప్పు డీయుర్విలోన,
వాఁడు తన కర్హమైనట్టిపనిని విడిచి
యన్యవిధమున నటియింప హానిఁ బొందు.

---

68. బిండె, కుండ

స్నానమునకు వచ్చినవా రేటిగొడ్డునఁ బెట్టుకొన్న యిత్తడి బిండె యొకటియు మట్టికుండ యొకటియు తరంగముల తాఁకున నీటిలోఁబడి ప్రవాహవేగముచేత కొట్టుకొని పోవుచుండెను. అప్పుడు కుండ తానుపగిలిపోదునేమో యన్నభీతిచేతదూరదూరముగా తొలగ నారంభించెను. దానిభయమును జూచి బిండె బంధుత్వము తెలుపు కొని "నీకు నేనేమియు హాని రాకుండఁ గాపాడెదను. నీవు నావ ద్దకు నిర్భయముగా రావచ్చును" అని కుండతోఁ బలికెను. నీవు నాయం దనుగ్రహించి సాధ్యమయినంత దూరముగా నుండుము. నిన్నుఁ జూచియే నే నిప్పుడు భయపడుచున్నాను. ఏటి వడిచేత నీవు వచ్చి నామీఁదఁబడినను నేను బోయి నీమీఁదఁబడినను నాకే యపాయము సంభవించును. 'కాఁబట్టి మన మిద్దఱమును చుట్టరికమును మాని యొండొరులకు దూరముగా నుందము" అని కుండ యుత్తర మిచ్చెను.

గీ. వయసుచే విద్యచేత సంపదలచేతఁ
దనకు సరియైనవారితోడనె కడంగి
చెలిమి యెప్పుడుఁ జేయఁగ వలెనుగాని
సితికిఁ దగనివారలమైత్రి చేయఁదగదు.


---

69. నక్క, కొంగ

ఒకనాఁడు నక్క కొంగను తనయింటికి విందుకుఁ బిలిచి దానిని హాస్యము చేయవలె నన్నయభిలాషతో విశాలమయిన పళ్ళెములో నడుగున కొంచెము పాలుపోసి ముందు పెట్టి దానితోఁ గలిసి బువ్వ ముబంతికిఁ గూరుచుండెను. నక్క నాలుకతో నాకి పాలు త్రాగి యానందించు చుండెను గాని కొంగ తనముక్కుకొన మాత్రము పాలలో మోపఁగలుగుటచేత పాలుపీల్చి యనుభవింపలేక మిత్రుఁడు పాలు త్రిమ్ఁగుచున్నంతసేపును తాను గుటకలు త్రిమ్ఁగుచు నూరక చూచుచుండవలసిన దయ్యెను. అసత్కారమును మఱచిపోక మఱు నాఁడు కొంగ తనమిత్ర మైననక్కను మరల తనయింటికి ప్రతిభోజన మునకుఁ బిలిచి యొక యిరుకుమూతి కూజాలో నడుగున కొంచెము మాంసము వేసి, ముందు పెట్టి గతదినమున చేసినట్టే మిత్రునితో బువ్వము బంతికిఁ గూరుచుండెను. మెడ సన్నమయి యిఱుకుగా నుండుటచేత కొంగ తనమెడను కూజాలో దూర్చి యడుగున నున్న మాంసపుముక్కల నందుకొని తిని యనుభవించు చుండఁగా నక్క యాఁకలిచేత బాధపడుచున్నను మూతి యందులో పట్టనందున తిన లేక పయియంచుమాత్రము నాకి నోరూర చూపులతోనే తృప్తి నొంది యూరకుండ వలసిన దయ్యెను. అనాదరణకు మనస్సు మండు చున్నను నక్క పయికేమియు ననలేక చెలికానివద్ద సెలవుగైకొని వెడలుసప్పుడు మిత్రుఁడా! నేను నీకు మాయింటఁ జేసిన సత్కార మునకుఁ దగినట్టుగా నీవు నాకిప్పుడు ప్రతిసత్కారము చేయుటచే నాహృదయము పరమానందభరిత మయినది. మొట్టమొదట నీకు నేను జూపిన యుపచారగౌరవమును నీవుచక్కఁగా నేర్చుకొని సరిగా నాయందు ప్రయోగించుటచేత నే నీగౌరవమున కత్యంతపాత్రుఁడ

నయినా నని సంతోషించుచున్నాను," అని తనకృతజ్ఞతను దెలిపి కడుపు నకనక లాడుచుండగా నెండలోఁ బడి యింటికి నడిచెను.

గీ. ఒరుల కెట్టిసత్కృతి చేయునో జనుండు
మరల నట్టిసత్కృతిఁ గాంచు నొరులవలన
కావున జనుండు పరియాచకమున కైన
నొరులమనసును నొప్పింప కుండవలయు.



70. కుక్క, నీడ

కుక్క నోట నొకమాంసపు ముద్ద గఱుచుకొని యొకకొండ కాలవను దాటుచు, అద్దమువలె స్వచ్ఛముగా నున్న యానీటిలోఁ దననీడను జూచి మఱియొక కుక్క మాంసపుకుక్కను నోట గఱుచు కొని యున్నదని భ్రమపడి, దానినికూడ తానపహరింపవలె నన్న యాశతో నోరు తెఱచి పట్టుకొనఁ బోయెను. ఆప్రయత్నమువలన క్రొత్తమాంసఖండము నోటికి చిక్కక పోవుటయేకాక మునుపు తన నోటిలో నున్న మాంసఖండముకూడ నూడి నీటిలోఁ బడి మునిఁగి ప్రవాహవేగముచేతఁ గొట్టుకొనిపోయి యదృశ్య మయ్యెను.


గీ. ఎండమావులవంటి సుఖేచ్ఛఁదగిలి
స్థిరసుఖముఁ గోలుపోదురు క్షితిని నరులు,
చొచ్చి నీడలఁ బట్టుకోఁ జూచువారు
ఫలము చెందంగ నేర్తురే భ్రమమె కాక.

---

71. పావురము, చీమ

దాహము తీర్చుకొనుటకయి చలిచీమ యొకటి యేటియొడ్డు నకు బోయి నీరు త్రాగుచుండగా తరంగ మొకటి గాలిదెబ్బచేత మీఁదఁ బడినందున చీమ యేటిలోఁ బడి కొట్టుకొనిపోవ నారం భించెను. వృక్షశాఖమీఁదఁ గూరుచుండి చూచుచున్న పావురము దానిదుస్థితిని జూచి జాలిపడి చెట్టుకొమ్మ యొకటి విఱిచి నీటిలో బడవైచెను. ఆకొమ్మ పట్టుకొని బ్రతికి చీమ కొంతసేపటికి మరల దరి చేరెను. అటుతరువాతఁ గొన్నాళ్ళకు వేటగాఁ డొకఁ డడవికిఁ వచ్చి కొమ్మమీఁద నేమఱుపాటునఁ. గూరుచుండియున్న యాపావు రమును గొట్టుటకయి తుపాకిని చేతఁబూని గుఱి చూచుచుండెను. ఇంతలో వెనుకటి చలిచీమ పరుగెత్తుకొనివచ్చి వానిమడమమీఁద తేలుకుట్టినట్లు గట్టిగా కుట్టునప్పటికి వాఁ డమ్మాయని యఱచి క్రిందఁ చూడఁగా పావుర మాధ్వని విని యపాయమును తెలిసికొని యెగిరి పోయెను.

గీ. పరులకును మేలు చేసెడివాని కెపుడు
దైవమును మేలు చేయుచు దప్పకుండ
పరులవలనను నుపకృతిఁ బడయువారు
ప్రత్యుపకృతి చూపఁగాఁ బాటుపడుదు రెందు.



72. సింహము, గాడిద, నక్క

సంపాదించిన వేటను తమలో పంచుకొనుట కొడంబడిక చేసికొని బయలు దేఱి సింహమును గాడిదయు నక్కయు నడవికిఁ బోయి యొకలేడిని వేటాడి చంపెను. అప్పుడు సింహము గాడిదను జూచి చచ్చి పడియున్న యాజంతువును భాగములు చేసి పంచవల సినదని యాజ్ఞాపించెను. గాడిద తనశక్తికొలఁదిని ప్రయత్నములు చేసి యాలేడిని మూడుసమభాగములుగా భాగించి యెదుటఁబెట్టెను. అంకలికొనియున్న సింహము మనస్సున కాభాగములు సరిపడనందున మృగరాజాగ్రహపడి తత్క్షణమే గాడిదమీఁదఁ బడి తిన్నఁగా భాగ ములు చేయలేక పోయినందున కయి దానిని గోళ్ళతోఁ జీఱి చంపి వేసి, నక్కను పిలిచి యావేటను రెండుభాగములు చేయవలసినదని నియమించెను. నక్క వివేకియైనందున తనవంతు గిట్టులను కొంచెము కొఱుకుకొని మిగిలిన లేడినంతను సింహముయొక్క భాగముగా దూరముగాఁ బెట్టెను. సింహము దానిబుద్ధికిని తనయెడలఁ జూపిన గౌరవమునకు సంతోషించి, తన ఘనతకుఁ దగినట్లుగా నిట్లు భాగ మును చేయవలసినరీతిని నీ వెవరిపలన నేర్చుకొన్నావని నక్క నడి

గెను. "స్వామీ! మతియెవరివలననను గాదు. ఏలినవారి సన్నిధాన మునం దిప్పుడు చచ్చిపడియున్న యీగాడిదవలననే యీనీతి నేర్చు కొన్నాను," అని నక్క యుత్తర మిచ్చెను.

గీ. తెలివి గలవాఁడు పరులపాటులను జూచి
యెంతయును దాను మహి బుద్ధిమంతుఁ డగును
జనులు జగమునఁ బరులకష్టములఁ జూచి
కాదె సామాన్యముగ వివేకంబుఁ గనుట?

---

73. కొజు, కోడిపుంజులు

ఒకకాఁపువాఁడు కొఁజుపిట్ట నొకదానిని బట్టుకొని తెక్కల యీఁకలు కొన్ని తీసివేసి దానిని కోడిపుంజు లున్న దొడ్డిలోఁ బెట్టెను. అక్కడి పుంజు లాకొఁజుపిట్టను ముక్కులతోఁ బొడిచి కాళ్ళతో అక్కిత్రిండి తిననియ్యక కొంతసేపు మిక్కిలిబాధ పెట్టెను. క్రొత్తగా వచ్చిన యతిథివిషయములోఁ జూపిన యీయనాదరమున కాపిట్ట మొట్టమొదట మనస్సులో దుఃఖించెను గాని యటు తరువాత పుంజు లొండొంటితో కలహించి మాటిమాటికి జగడము లాడుకొనుచుండుట చూచి తమలోఁ దామే యింతమత్సరముతోను ద్వేషముతోను పోట్లాడుచుండు పుంజు లన్యులవిషయమున నిర్దయత చూపుట యొకవింత కాదని కొంత యూఱట నొందెను.

గీ. రక్తసంబంధమున ననురాగ మూని
పరమమిత్రతతో మన వలయు వారె
యొండొరులతోడఁ బోరాడు చుందు రేని
పరుల కెటు వారు మైత్రి చూపంగఁ గలరు?

---

74. ఎలుగుబంటి, తేనెయీగలు

ఎలుఁగుగొ డ్డొకటి యొకకంచె కెగఁబ్రాకి యందు తేన
యీఁగలు పెట్టుకొన్న తేనె తెరలను క్రిందఁ పడఁబ్రోచి తేనె
త్రాగ మొదలు పెట్టెను. అప్పుడు తమ సొత్తు నన్యాయముగా నప
హరించి యనుభవించుచున్న మృగముమీఁద పగ తీర్చుకోవ లెనని
తేనెయీఁగ లాగ్రహముతో గుంపులు గుంపులుగా బయలుదేరి
భల్లూకముమీఁదఁ బడి శరీరమునిండ దట్టముగా నున్న బొచ్చులో
దూరి కుట్టి నొప్పింపలేక పోయినను రోమములులేని ముక్కుమీఁదను
కన్నులలోను దిట్టముగాఁగుట్టి తేలుకుట్టిన ట్లపరిమిత బాధను గలుగఁ
జేసెను. ఎలుఁగుగొడ్డుదుస్సహమయినయా బాధకును దురదకును తాళఁ
జాలక నేలమీఁదఁ బడి పొరలుచు స్వయంకృ తాపరాధమునకు పరిత
పించుచు దురద పోవుటకై వాడిగోళ్ళతో గీఱుకొని మొగమును
మఱింత గాయపఱుచుకొని తా నన్యులసొత్తును దురాశచేత నక్రమ
ముగా తస్కరించిన దోషమునకు తగిన శిక్ష ననుభవించెను.

గీ. అల్పజనులచేఁ దన కేమి హాని వచ్చు
నంచు నన్యుల కపకార మాచరింప
ఘనున కల్పులవలననే కట్టకడకు
సంగసక్తిచే వేదన సంఘటిల్లు.



7వ దుప్పి గుఱ్ఱము

ఒక పచ్చికబయలియందు మేయుచు దుప్పియు గుఱ్ఱమును గడ్డికయి తగవులాడఁగా దుప్పి తననిఁదుద లయిన వాఁడికొమ్ములతోఁ బొడిచి గుఱ్ఱము నచ్చటినుండి తఱిమివేసెను. గుఱ్ఱమాయవమాన మును సహింపలేక పగసాధింపవలె నన్న బుద్ధితో మనుష్యునియొద్దకుఁ బరుగెత్తుకొనిపోయి దుప్పిని చంపుమని వేఁడుకొని యొప్పించి, తన కార్యమునిమిత్తమై యతనిని తననోట కళ్ళెము పెట్టనిచ్చి వీపుమీఁద నెక్కించుకొని వాయువేగమున నరణ్యమునకుఁ దోడుకొనివచ్చెను. అతఁడు గుఱ్ఱ మెక్కివచ్చి దాని యిష్టప్రకారముగా దుప్పిని వేఁటాడి చంపెను. అంతట గుఱ్ఱ మాతనిని మరల నింటికిఁ దీసికొనిపోయి విడిచి తన కతఁడు చేసిన యుపకారమున కయి కృతజ్ఞతను దెలిపి నమస్కరించి సెలవు గైకొనఁబోగా నతఁడు దానిని విడువక "ఓమిత్రమా ! నీ వింతయుపయుక్తమయిన జంతువవని నే నీవఱ కెన్నఁడు నెఱుఁగను. నీ యుపయోగము నాకిప్పుడు పూర్ణముగా బోధపడినది. కాఁబట్టి యిఁక ని న్నెప్పుడును విడిచిపెట్టక నాసేవ యందే యుంచుకొనెదను." అని చెప్పి నాఁటినుండియు గుఱ్ఱమును దనకు వాహనముగాఁ జేసికొనెను.

గీ. ఎదకుఁ బగదీర్చుకొనుబుద్ధి యుంపె కాని
తత్ప్రయోగంబుచే ననర్థములు వచ్చు;
ఆపనికిఁ దోడు తెచ్చుకొన్నట్టివారె
యెదురు తిరిగి బాధింతురు తుదను మనల.

గ్రద్ద, కప్ప, యొలుక

గీ. గుజ్జుపొదలతో నిండినగుంటకొఱకుఁ
గప్పయును మూషకంబును గలహ మూఁడి
డాలువాహులు వాలులుఁ గేలఁ దాల్చి
పోరఁ దొడఁగెను సంగ్రామశూరు లట్లు.

గీ. గట్టుపయి నిల్చి కయ్యంపుఁగాంక్ష దీఱఁ
బోటుబంట్లయి యొండొంటిఁ బొడుచుచున్న
కప్ప నెలుకను వీక్షించె గ్రద్ద యొకటి
దూరమున నున్న చెట్టుపై గూరుచుండి.

గీ. అట్లు వీక్షించి గృధ్రంబు హర్ష మునను
బాణవేగంబుతోఁ వానిపయిని వ్రాలి
రెంటి నొక్కొక్క కాలితో నంటఁ బట్టి
తన్నుకొని పోయె నింగికిఁ దత్క్షణంబ.

గీ. గృధ్ర మారెంటిఁ దనవాసగృహముఁ జేర్చి
శీఘ్రముగ నాత్మసంతతిఁ జేరఁ జేరి
సంతసంబున వానిమాంసంబుతోడ
వడిగ విందారగించె నాప్యాయనముగ.

గీ. ఒక్కచోటను వసియించుచుండువార
లొండొరులతోడఁ బోరాడుచుండు రేని,
హాని యిద్వారకును గల్గుఁ గాన, నట్టి
మనుజు లైకమత్యంబుతో మనఁగ వలయు.

అమిత త్వము

గీ. మృత్యుదేవత యాత్మీయభృత్యులందు
నొక్కరికి మంత్రిపద మియ్య నూహ చేసి
కొలువులో సింహపీఠికఁ గూరుచుండి
తనదుపరివారమును జేరి యనియె నిట్లు—

గీ. "భృత్యవరులార! మీలోన నహీనశక్తి
నొక్కరుని నాకు మంత్రిగా నొనరుచుకొనఁ
దలఁచి యున్నాను; మీసమర్థతలు చెప్పి
తెలుపుకొను, డర్హ లెవరొ మంత్రిత్వమునకు."

గీ. అనుడు జ్వరరాజు ముందటి కరుగుదెంచి
"దేవి! నేనే యర్హుండ మంత్రిత్వమునకు
స్వామిభక్తిచే నీభృత్యవర్గమందు
నెవ్వరును నాకు సరి రారు పృథ్విలోన."

గీ. "మొదలు నొకింత యవకాశ మొదవఁగానె
వెంటనే పట్టుకొని పీల్చి పిప్పి చేసి
జనుల వేలకొలంది నీసన్నిధికిని
బంపుకొనుచుండు నేఁ బ్రతిసంవత్సరంబు."

గీ. అనిన వాతరోగుము వచ్చి యనియె నిట్లు—
"అమ్మ! ఆత్మసంస్తుతి యనర్హంబె యైన
నన్ను నే నిష్టు చెప్పుకొనంగ వలసె
నీప్రధానత్వమున కేనె నిపుణతముఁడ."

గీ. "కాలు మొదలు తలవఱకుఁ గీలు కీలు
నవశముగఁ జేసి మర్త్యుల నహరహంబు
ప్రభ్వికడ కెందఱినో నేను బంపు చుందు
సర్వదేశంబులందును సంచరించి."

గీ. ఇంతలో వచ్చి సుఖరోగుఁ డిట్లు లనియె—
"రాణి! మంత్రిత్వమున కేఁ బ్రవీణతముఁడ.
వీరువాదునువలె వృద్ధవితతికడకు
నీచగతి నొక్కయప్పుడు నేను బోను."

గీ. "వయసులో నున్నవారిని వడిగఁ జేరి
చెఱచి రక్తంబు నంగముల్ కొఱికివేసి
ప్రతిదినము లక్షలకొలందిఁ బడుచువాండ్రఁ
దఱుముచున్నాఁడ నీసన్నిధానమునకు."

గీ. శ్వాసకాసాదులైనట్టివ్యాధిరాజు
లెల్ల నొక్కరొక్కరె వేగ నేగుదెంచి
వరుసవెంబడి నాత్మప్రభావములను
విన్నపము చేసికొనిరి వేర్వేర తాము.

గీ. మృత్యుదేవియు సభ నిట్లు భృత్యులెల్లఁ
జేసికొన్నట్టి మనవులు చిత్తగించి
మంత్రిపద 'మమితత్వశర్మకు' నొసంగి
యఖలభృత్యుల కిట్లని యూన తిచ్చె—

గీ. ఆప్తవరులార! తాపజ్వరాదులార!
జాగరూకులు మి మ్మెల్ల శత్రువులుగ
నెంచి దరికి రానీరు; రానిత్తు రేని
తలుచుగా మిమ్ము వైద్యులు తలుముచుంద్రు."

గీ. "ఇంక నీయమితత్వమో యెల్లరకును
బ్రాణమిత్రమై యుండును; బ్రజలు తెచ్చి
కొందు రమితత్వశర్మను గోరి తారె;
చేరి సుఖమిచ్చుచునె ప్రజం జెఱచు నితఁడు."

గీ. మొదలు నమితత్వం డేగి తా, బూనకున్న
మీకు నెవరికిని బని లేక యుండు;
మీకుఁ బని పెట్టి మిమ్మేలుమేటి గాన
నీతనికె ప్రధానత్వ మీ నియ్య వలసె"

గీ. పుడమిలో వ్యాధు లమితత్వమూలమునఁ నె
వెక్కు లెల్లవారికి సంభవించుఁ గాన,
నన్న పాన సంభోగ నిద్రాదు లెపుడు
ప్రజలు మితముగా ననుభవింపంగ వలయు.

కాకి, నక్క

గీ. కాక మెటనుండియో మాంసఖండ మొకటి
కఱుచుకొని వచ్చి యొక్కవృక్షమున వ్రాలి
విందు కుడువంగ వలెనన్న వేడ్కతోడ
గొమ్మమీఁదను జక్కఁగాఁ గూరుచుండె.

గీ. కాకినోటను గలమాంసఖండ మరసి
దాని నెఱ్ఱైన హరియింపఁ దలఁచి నక్క
చెట్టు మొదటికి మెల్లఁగాఁ జేర వచ్చి
యింపు గులుకంగఁ గాకికి నిట్లు లనియె.

గీ. "అన్న ! యెన్నాళ్ళకును గల్గె నిన్నుఁ జూడ !
నేఁడుగా పండువు మదీయ నేత్రములకు !
నీదుసౌందర్యమహిమంబు నిపుణముగను
బ్రహ్మదేవుని కైనను వశమె పొగడ ?"

గీ. "అహహ ! నీలమేఘచ్ఛాయ నడఁచు మేను !
చక్రముల మించు నీదులోచనయుగంబు ;
నిక్క యింజామరల మీఱు నొక్కలార !
సవ్వాడు హంసముల నీదునడక తీరు."

గీ. "ఏమి నాభాగ్య మియ్యెడ నింతతడవు
కనులు తనియంగ నీరూపు కాంచ గలిగె !
చూచుకొలఁదిని నొక క్రొత్తసోయగంబుఁ
గూర్చుచును నెంతకును దృష్టికొలుప దహహ !"

గీ. "పుడమిపై నొక్క సౌందర్యమున నె కాదు
కాకరాజమ ! నీవు ప్రఖ్యాతి గనుట
నీదుకంఠస్వరము గూడ నిరుపమాన
మఖిలజంతువులందు నీయవనిమీఁద."

గీ. "సఖుఁడ ! భువిలోన నీతోడ సమము గాఁగ
నింపుగా గాన మొనరింప నెవఁడు గలఁడు ?
పెదవి కదలించి యొక్కింత వీను లిఁక
బలికి తేనియఁ దేనియ లొలుకుఁ జుమ్మ్ము.

గీ. "సఖుఁడ ! నీ గానరస మింత చవి గొనంగ
వేచి యున్న యీ చెవులకు విందుగాఁగ
గానసుధ యింత వర్షించి తేని, నిన్నుఁ
బోలుధన్యుఁ డింకొకఁ డుండఁ బోవఁ డెందు."

గీ. అని ముఖస్తుతు లొనరింప నాత్మ నలరి
కాయ ముప్పొంగ నావెట్టికాకి యపుడు
తనదు సంగీతమును గూడ ఘనత మీఱఁ
బాడి శాశ్వతకీర్తిని బడయఁ దలఁచి.

గీ. నక్కజిత్తులు కనక గానంబు చేయఁ
గోరి యుత్సాహ మడరంగ నోరు తెఱచి
కావు కా వనికూసె ; నాక్షణమునందె
యూఁడి పడె నోటిమాంసంబు నుర్విమీఁద.

గీ. పుడమి మాంసంబు పడుటయే తడవు గాఁగ
నక్కపోతును మాంసపుముక్క గొనుచుఁ
జూడ్క నిగిడించి వెఱఁ గంది చూచుచున్న
కాకిమిత్రునిఁ చెట్టుపైఁ గాంచి పలికె.

గీ. "వెడఁగుకాకమ ! నే నింతతడవు నిన్ను
నూరక స్తుతింతునే లాభ మొదవ కుండ ?
నాదుపని తీఱెఁ బోయెద ; నీదుపాట
యుంచుకొమ్ము నీయొద్దనే" యంచుఁ జనియె.

గీ. వసుధలోపల పరులను బాడు చేయ
స్తోత్రపాఠల మించుశత్రువులు లేరు
లాభ మొంద ముఖస్తుతు ల్సలుపువారి
వలఁ దగులక కనుగల్గి మెలఁగ వలయు.

వేటకాడు, పావురము

గీ. వేఁటకాఁ డొకండు పిట్టవేటకు వచ్చి
విపినభూమి నొక్కవృక్షశాఖ
పైనిఁ గూరుచుండి పావురం బుండంగఁ
గాంచి దానిఁ జంపఁగాఁ దలంచి.

గీ. తనతుపాకి తీసి తటుకున గుతిపెట్టి
వెనుక వెనుక జరుగు వేళ వాఁడు
క్రిందు చూడ నొక్కకృష్ణసర్పముమీఁదఁ
గాలుప్రేరణమునఁ గాలువై చె.

గీ. అడుగు వేసినంత నలుకమై నాక్రాచు
పాద మొడిసి కాటు వైచె నంత
వేగ నొడల నెల్ల విష మెక్కఁ సోలుచు
శబరుఁ డలతుపాకి జాఱ విడిచి.

గీ. ధరణిమీఁద నొరగి తా సాధుపక్షికి
హాని చేయఁ బూని తా నె యిపుడు
హానిఁ దెచ్చుకొంటినని విలపించుచు
నొల్లఁబోయి బోయ యుసురు విడిచె.

గీ. క్రూరులై పరుల కా కారణంబుగ నుర్వి
హానిఁ జేయఁ జూచునట్టివారు
తీఱనికడగండ్లఁ దెచ్చుకొనుచుఁ దామె
దుఃఖపడుదు రాత్మదోషమునకు.

నూతిలోబడ్డ నక్క

గీ. వంచకం బొక్కటి ప్రమాదవశముచేత
నూతిలోఁ గూలి, గోళ్ళతో నూతిగోడ
పట్టుకొని నీటిపై దేలి వగచుచుండ,
వడిగ నట కొక్కతోడేలు వచ్చినపుడు.

గీ. వచ్చినవ్యకంబుఁ గని నక్క యిచ్చ నలరి
"హితుఁడ! నాపాలిభాగ్యదేవతయె యిటకు
ని న్నునిచెఁగాన నొకప్రాఁడు నీట వైచి
నన్నుఁ బై కీడ్చి వేగఁ బుణ్యమునఁ బొమ్ము."

గీ. అనుచుఁ బ్రార్థింపఁ దోడేలు కనికరమున
"సఖుఁడ! నీ కిట్టిగతి యేల సంఘటిల్లె?
వివరముగఁ దెల్పు నాతోడ వెఱపు మాని;
ధైర్యము వహింపు" మంచు నోదార్పఁ దొడఁగె.

గీ. కనికరపుమాటలను శాంతి గనక నక్క
"ప్రియుఁడ! నామీఁద నణువైనఁ బ్రేమ మున్న
జాలి చూపుచు నిలువక సరగ వచ్చి
తోడు చూపుము నీ" వంచు వేఁడుకొనియె.

గీ. కరుణగల మిత్రుఁ డైనది కానిదియును
గష్టకాలంబుననె సుమ్ము కానవచ్చు;
కష్టవేళఁ బిల్వక వత్తు రిష్టసఖులు
పిలిచినను గాని రాకుంద్రు కలిమి వేళ.

నీతికథామంజరి

అను

ఈసపుకథలు

ద్వితీయభాగము

437

ಭೂಲಿಪಿಯಾಟಿಕ್ಸ್
ಲಿಪಿಸಂಖ್ಯಾನ
ಇಲ್ಲಾ
ಪ್ರಾಣಿಜಾತಕ

విషయసూచిక

కథ.			పుట.
76.	నక్క, కోడి	... ...	1
77.	సింహముతోలు కప్పుకొన్నగాడిద	...	2
78.	పురమూషకము, వనమూషకము	...	3
79.	నక్క, సింహము	... ...	5
80.	పర్వతము ప్రసవించుట	... ...	6
81.	ఋత్మంతుఁడు, కాకి	... ...	7
82.	కుక్క, తోడేలు	... ...	8
83.	నక్క, తోడేలు	... ...	11
84.	పాము, కాపువాఁడు	... ...	12
85.	ముసలివాఁడు, కొడుకులు	... ...	13
86.	ముసలికుక్క	... ...	15
87.	రోగమువచ్చిన గ్రద్ద	... ...	16
88.	ముసలిసింహము	... ...	17
89.	వేఁటకాఁడు, సింహము	... ...	18
90.	సింహము మనుష్యస్త్రీని కామించుట	...	19
91.	చీమ, ఈఁగ	... ...	20
92.	అడవిపంది, గాడిద	... ...	22
93.	తండ్రి, కొడుకులు	... ...	23
94.	బోయవాఁడు, వృక్షములు	... ...	24
95.	గొల్లపిల్ల వాఁడు	... ...	25
96.	కోడి, పనికత్తులు	... ...	26

కథ			పుట
97.	కోడి, రత్నహారము	... ...	27
98.	నక్క, ద్రాక్షపండ్లు	... ...	28
99.	దాది, పిల్లవాడు	... ...	29
100.	జేగ, కోయిల	... ...	30
101.	వేటగాడు, తిత్తిరిపిట్ట	... ...	31
102.	మార్గస్థులు, ఎలుగుబంటి	... ...	32
103.	సారచేప, తెక్కలచేప	... ...	34
104.	ముసలినక్క, పడుచునక్క	... ...	34
105.	పశువులదొడ్డిలో చూరిన దుప్పి	...	36
106.	గ్రద్ద, గుడ్లగూబ	... ...	37
107.	జింక, ద్రాక్షతీగ	... ...	39
108.	ఆత్మస్తుతిపరాయణుడైన యాత్రికుడు	...	40
109.	గడ్డిమేటిలోని కుక్క	... ...	41
110.	బంగారమును పాతిపెట్టినలోభి	...	42
111.	మృగములు, పక్షులు, గబ్బిలములు	...	43
112.	చెట్టుక్రింద శయనించిన బాటసారి	...	44
113.	ఇంద్రుడు, గొల్లవాడు	... ...	45
114.	నక్క, గాడిద	... ...	46
115.	గ్రద్ద, బాణము	... ...	47
116.	సోమరిగుఱ్ఱము, బరువెత్తుకొన్న గాడిద	...	48
117.	కుక్క, దొంగ	... ...	49
118.	నక్క, నాటకశాల	... ...	50
119.	గుఱ్ఱము, సింహము	... ...	50
120.	ముసలివాడు, మృత్యుదేవత,	...	52

కథ			పుట
121.	గాడిద, గుఱ్ఱము	... ...	52
122.	గుడగూబ	... ...	53
123.	కోతి, నక్క	... ...	54
124.	కోడి, కుక్క, నక్క	... ...	56
125.	కాకి, పావురము	... ...	57
126.	గ్రద్ద, పిల్లి, పంది	... ...	58
127.	గాడిద, కుక్క, తోడేలు	... ...	60
128.	తోడేలు, మేకపిల్ల	... ...	61
129.	దొంగ, పిల్లవాడు	... ...	62
130.	గొల్లవాడు, కుక్క	... ...	62
131.	కుక్క, మొసలి	... ...	64
132	తోడేలు, మేక	... ...	65
133.	వైద్యుడు, అంధురాలు	... ...	66
134.	తల్లి, పిల్లవాడు	... ...	67
135.	సింహమును గాడిదతోగలిసి వేటాడుట	...	69
136.	ఇద్దఱు బాటసారులు	... ...	70
137.	విగ్రహమును మోచుకొనిపోవుచున్న గాడిద		72
138.	ఎలుకలసభ	... ...	73
139.	కోడి, నక్క	... ...	75
140.	వనదేవత మర్కటము	... ...	77
141.	గాడిద, కోడ, సింహము	... ...	78
142.	తండ్రి, ఇద్దఱుకొమారులు	... ...	79
143	గాడిద, దానినీడ	... ...	80
144.	విగ్రహముల విక్రయించు పురుషుడు	...	81

కథ			పుట
145.	కుంటివాఁడు గ్రుడ్డివాఁడు	... ...	82
146.	రెండుమేకలు	... ...	83
147.	పిల్లి, గబ్బిలము	... ...	84
148.	బాలుఁడు, భాగ్యదేవత	... ...	85
149.	తపస్వి, భల్లూకము	... ...	86
150.	బీదవాఁడు, కొడుకు, గాడిద	... ...	87
151.	తోడేలు, మేకపిల్ల	... ...	89
152.	నావికాధికారి, యాత్రికుఁడు	... ...	91
153.	మద్దిచెట్టు, ముండ్లపొదలు	... ...	92
154.	గాడిద, తోడేలు	... ...	93
155,	కోఁతి, దానిపిల్లలు	... ...	94
156.	జంబుకము, మార్జాలము	... ...	95
157.	మార్గస్థులు, మట్టిచెట్టు	... ...	97
158.	సింహము, ప్రతిధ్వని	... ...	98


పద్యములు

	బోయవాఁడు, వృక్షములు	... ...	99
	గరుత్మంతుఁడు, కాకి	... ...	100
	జంబుకము, మార్జాలము	... ...	101
	ముసలివాఁడు, కొడుకులు	... ...	103

శ్రీ

నీతికథామంజరి

ద్వితీయభాగము



76. నక్క, కోడి

నక్కయొకటి యొకనాఁటి పెల్లవాఱుజామున కోళ్ళదొడ్డివద్దకు వచ్చి తననిమిత్తమయి పన్నియున్నవలలో పడెను. అది యొక కోడిపుంజు దూరమునుండిచూచి, అటువంటి భయంకరమయిన శత్రువులను సమీపించుట కొక్కసారిగా సాహసింపలేక భయపడుచు మెల్లమెల్లగాఁ గొంతదాపునకు వచ్చి, గుండెలు తటతటకొట్టుకొనగా చాటుననుండి తొంగిచూచెను. నక్క దానిరాకచూచి చేరఁబిలిచి మాయ యచ్చుపడునట్లుగా "ఓమిత్రమా! నాకిక్కడ నెటువంటి కష్టము సంప్రాప్తమయినదో చూచితివిగదా! ఈయాపత్తంతయు

నాకు నీమీఁదియపేక్షచేత వచ్చినది. నేను గ్రామసంచారముచేసి యీకంచెదాపుననుండి యింటికిఁ బోవుచుండఁగా నింతలో నీకంఠస్వరము వినఁబడినందున నీప్రేమసమాచారము విచారించి పోవలెనని వచ్చి యీవలలో పడినాను. కాఁబట్టి నీనీయురిని ఛేదించుటకయి నా కొకకత్తిని దెచ్చిపెట్టవలెను. ఆపని నీచేత కాకపోయినా, నే నీయురిత్రాటిని నాపండ్లతో మెల్లఁగా తెగఁగొఱుకువఱకు నాదుర్దశను నీ వెవ్వరితోను జెప్పక యూర కుండు" అని మంచిమాటలు చెప్పెను. ఆకోడిపుంజుమాఱుమాటాడకపరు గెత్తుకొనిపోయిబిగ్గరగాఁ గూసి వెంటనే తనయజమానుని కానక్కవార్త తెలియఁబఱిచెను. అంతట వాఁడొక దుడ్డుకఱ్ఱ తీసుకొనివచ్చి పాఱిపోవుట కవకాశము కలుగకముందే నక్కను చావమోఁదెను.

గీ. ముఖముముందఱిస్తుతులకు మోసపోక
తాను వారింపఁదగు నాపదలవిధంబు
ముందుగవిమర్శ యొనరించి బుద్ధిమంతుఁ
డర్థ్యులకుమాత్ర ముపకార మాచరించు.

---

77. సింహముతోలు కప్పుకొన్నగాడిద

సింహచర్మ మొకచోటఁ బడియుండఁగాఁ జూచి యొకగాడిద యాతోలు తనమీఁదఁ గప్పుకొని పట్టరానిగర్వముతో గంతులు వేయుచుఁ బఱుగులెత్తి మనుష్యులను మృగములను బెదరించుచు సాయంసమయమునం దొకపొలములోఁ బ్రవేశించిమేయుచు నింటికిఁ బోకుండెను. అంతట యజమానుఁడు తనగాడిద వేళ కింటికి రాక పోవుటచేత దాని వెదకుకొనుచు వచ్చి దాని నిడుదచెవులను బట్టి యీనవాలుపట్టి చేరువకుఁ బోయి, సింహచర్మము కప్పుకొన్నను

సింహము గాక గాడిదగానే యుండునని తెలిసికొని బుద్ధి తెచ్చుకొను నట్లుగా దుడ్డుకఱ్ఱతో గొట్టి, దాని నింటికిఁ దోలుకొనిపోయెను.

గీ. అధికుఁ డనితోఁప మాయ చేయంగఁబోక
నదుఁడు స్వదశకుఁ దగినట్లె నడవవలయు
లేనివేషంబు వేసెడుహీనునకును
గల్గ పయి కుబ్బి కష్టముల్ వెల్లువచ్చు.

---

78. పురమూషకమును, వనమూషకము

బాల్యస్నేహమునుబట్టి తన్నుచూడవచ్చిన పట్టణవాసియైన యెలుకకు వనమునందు వాసముచేయుచున్న యెలుక యొకటి విందు చేసెను. ప్రతిదినమును తా నెట్టిభోజనము చేసినను గృహస్థధర్మ మునుబట్టి యతిథి యింటికివచ్చినప్పు డధికసత్కారము చేయవలసి యుండుటచేత నాఁ డాయడవియెలుక తా.ను సాధారణముగా భుజిం చెడు జొన్నకంకులు మొదలయినవి పెట్టక తనమిత్రుని కపూర్వము లయిన గుమ్మడికాయ ముక్కలు చిక్కుడుగింజలు మొదలయిన పదా ర్థములను గుడువఁ బెట్టెను. అప్పు డాయూరియెలుక తనచెలికానిని జూచి "మిత్రుఁడా! ఇంతకాలమునుండి నీవీ యిఱుకు బొఱియలో వనవాస మెట్లుచేయుచున్నావో నాకు మహాశ్చర్యకరముగా నున్నది. ఇక్కడ చెట్లును పుట్టలును రాళ్ళును రప్పలును దప్ప మఱి యేవియు కంటికిఁ గానరావు. మాపట్టణ మిట్టిదిగాక దర్శనీయము లయిన సమస్తవస్తువులను గలదయి భూతలస్వర్గమువలె కన్నులపండు వుగా నుండును. మాయూ రొక్కసారి చూచితివా యిఁక నెప్పుడును నీవు దానిని విడిచిపెట్టవు. జేపటిదినము మనదికాదు. బ్రతికియున్న దినములలో నేఁడే సుఖ మనుభవింపవలెను. కాఁబట్టి యీరీతిగా నట్ట

డవిలో కాలము వ్యర్థముగా పోఁగొట్టక వెంటనే నాపెంటరమ్ము.” అని వేగిరించి యాయెలుకను దనతోఁ బ్రయాణము చేసెను. ఆవన మూషకము మిత్రవాక్యమునునమ్మి భోగాశచేత నాఁటిరాత్రిచీఁకటి పడగానే బయలుదేఱి మిత్రునితో నడచి యర్ధరాత్రమునకు పుర మూషకము యొక్క గృహమును జేరెను. ఆదివ్యభవనమునందు నాఁటిరాత్రి గొప్పవిం దగుటచేత విం దారగించినవారు విడిచిపోయిన పంచభక్ష్యపరమాన్నముల శేషము నట్టింట చెదరి యుండెను. అప్పు డాపురమూషక మాముక్కల నేఱి తెచ్చి వనమునుండి వచ్చినమిత్రు నకుఁ గుడువఁ బెట్టుచు పురవాసమువలని సౌఖ్యములను వేయినోళ్ళ శ్లాఘింప మొదలు పెట్టెను. ఈశ్లాఘన సగమయినను ముగియక మునుపే యింతలో లోపలినుండి యెవ్వరో వచ్చి యదలించి యాయె లుకను కట్టితో తఱిమివేసిరి. ఆ యెలుకలు ప్రాణములు తప్పించు కొని కలుగులో ప్రవేశించుటయేతడవుగా వానియలుకుడువిని లోపలి నుండి పెంపుడుపిల్లి యొకటి పరుగెత్తుకొనివచ్చి వానిని తన పొట్ట బెట్టుకొనుటకయి యాకన్నముముందు నడయాడసాగెను. అదియం తయుఁ జూచి యడవియెలుక కలుగులోమూర్ఛపోయి కొంతసేపటికి తెలివి తెచ్చుకొని నాఁటిదిన మంతయు నా కారాగృహములో నెట్లో గడపి తనమిత్రునితో “చెలికాఁడా! నీపురనివాససౌఖ్య మంతయు నింతేకదా! నీసౌఖ్యమునకును నీకును వేయి నమస్కారములు. ఈ భోగములు నీవే యాదివ్యభవనములో ననుభవించుచు మాయిఱుకు బొఱియలో నాజొన్నకంకులతో కష్టపడుటకయి నన్ను శీఘ్రముగా నాయడవికిఁ బంపివేయుము” అని సెలవు గైకొని మఱునాఁటిసాయం కాలము చీఁకటి పడఁగానే బయలుదేఱిపోయి మరల నిజనివాసము చేరెను.

గీ. భూరిభయయుక్తపాయసభుక్తికంటె
గాసి లేకుండ లభియించు గంజి మేలు
పరులకృప నబ్బు భాగ్యజీవనము కంటె
వసుధ స్వచ్ఛండమౌ బీదబ్రతుకె లెస్స.



79. నక్క, సింహము.

నక్క యొక్కటి మొట్టమొదట సింహమును జూచినప్పుడు భయముచేత వడకుచు కదల మెదలలేక పోయెను. రెండవసారి మరల సింహమును జూచినప్పుడు నక్కకొంచెము భయము తీరి యెదుట నిలువబడి సింహమువంక దలయెత్తి చూడగలిగెను. అటుతరువాత మూడవసారి సింహ మెదురుపడినప్పు డానక్కనిర్భయముగా సమీప మునకు బోయి నమస్కరించి ప్రసంగమున కారంభించెను.

గీ. అతిపరిచయంబున నవజ్ఞ యగుట తెలిసి
తెలివిగలవాడు కనుగలి మెలగవలయు.
అధికగర్వంబుగాని నైచ్యంబుకాని
విడిచి బుుజువృత్తి నెప్పుడు నడుచు టొప్పు.



80. పర్వతము ప్రసవించుట


ఒకదేశమునందున్న యొకపర్వతములోనుండి యేదో యొక గొప్పధ్వని వినఁబడెను. అది విని కొందఱుజనులు పర్వతము నొప్పులు పడుచున్నదని యొకప్రవాదము వేసిరి. ఆమాటలు వెంటనే దేశమంత టను వ్యాపింపఁగా మూఢులు నమ్మి పర్వతముయొక్క ప్రసవవేద నను జూడవలెనని పట్టణములనుండియు పల్లెలనుండియుప్రతిదినమును గుంపులుగుంపులుగా రాఁ దొడఁగిరి. ఇట్లు వేలకొలఁదిజనులు వచ్చి పర్వత మేమిబిడ్డను కనునో వేఁటుక చూడవలెనని చిరకాల మత్యా సక్తితో కొండచుట్టును జేరి కనిపెట్టుకొని యుండఁగా తుట్టతుద కొకనాఁ డాపర్వతములోనుండి యెలుకపిల్ల యొకటి పయికి వచ్చెను.

గీ. అల్పు లొకకొంద ఱేదో యత్యద్భుతంపుఁ
గార్య మాచరించెడు నట్లుగా నటించి
వట్టియాడంబరము చేసి తుట్టతుదకు
హాస్యపాత్రు లగుదు రల్ప మాచరించి.

81. గరుత్మంతుడు, కాకి

తూర్పుదిక్కున గరుత్మంతుడొకడు పర్వతాగ్రమునుండి వచ్చి పొలములో మేయుచున్న గొఱ్ఱెపిల్ల నొకదానిని కాళ్ళసందున నిఱికించుకొని నిమిషములో మరల గగనమార్గమున నెగసి పోయెను. చేరువ చెట్టుమీదనుండి గూరుచుండి చూచుచున్న కాకి తానుకూడ గరుత్మంతునివలె జేయదలచుకొని, చివ్వున నెగిరివచ్చి యొకగొఱ్ఱె వీపుమీద వాలి తనకాళ్ళు దాని బొచ్చులో తగులొకొనగా వదల్చుకోలేక యఱచుచు గిజగిజ కొట్టుకొన నారంభించెను. అది చూచి గొల్లవాడు గొఱ్ఱెవద్దకు వచ్చి గోళ్ళు గొఱ్ఱెబొచ్చులో చిక్కుకొనుట చేత నెగరలేకున్న కాకిని సులభముగా పట్టుకొని యూడుకొనుట కయి తనపిల్లవాండ్రకిచ్చెను.

గీ. అత్మపశక్తి లరయక స్వాశయత్ర
జేత కానట్టి పనులకుఁ జేయి చాపి
యధికునట్లు నటించెడు యధమ జనుఁడు,
భ్రాతిలోపలఁ బరిహాసపాత్రుఁ డగును.



82. కుక్క, తోడేలు

ఒకనాఁటి వెన్నెలలో వన మంతయుఁ దిరిగి వేసారి యాహార మెక్కడను దొరకకపోవుటచేత సాహసముచేసి చిక్కియున్న బక్క తోడే లొక్కటి గ్రామములోఁ బ్రవేశించి యొకధనికునియింటి ముందఱఁ దిరుగుచున్న బలిసియున్న యొక కుక్కను జూచెను. అప్పు డాతోడేలు కుక్కసమీపమునకుఁబోయి నమస్కరించి కుశలప్రశ్నము చేసి తనబంధుత్వమును దెలుపుకొని "మిత్రుఁడా! నీవు మిక్కిలి యారోగ్యదశలో నున్నట్లు కనఁబడుచున్నావు. ఇటువంటి కాయ పుష్టియు సుందరవిగ్రహమును గలవానిని మనబంధువర్గములో మఱి యెవ్వరిని నే నీవఱకుఁ జూచియుండలేదు. నాకంటె నెక్కువమంచి స్థితిలో నీవెట్లుండఁగలిగితివో కారణము కొంచెము నాయెదనుగ్ర హించి తెలుపుము. నన్ను నేను బ్రశంసించుకొన్నచో నాత్మస్తుతిగా తోఁచునేమోకాని నిజముగా నేను నీకంటె పదిమడుఁగు లెక్కువ సాహసముతో వెలువడి యెక్కడ నెక్కడనోయున్న రహస్యస్థలము లన్నియు నీకంటె నెక్కువగా తిరిగి ప్రతిదినమును పొట్టకయి నేను నీకంటె సహస్రగుణము లెక్కువగా పాటు పడుదును. అయినను కడుపు నిండక యాఁకలిచేత బాధపడుచు నే నిట్లు చావునకు సిద్ధ

ముగా నున్నను.” అని పలికెను. “నేను జేసినట్లే నీవును జేసినపిమ్మట నీవును నావలెనే యుందువు” అని కుక్క యుత్తర మిచ్చెను. “నీవుచేసెడిపనియేమో నాకుఁ జెప్పుము.” అని తోడే లడిగెను. “ఇల్లు కావలికాచి దొంగలను లోపలికి రానియ్యకుండుట. ఇంత కంటె మఱేమియు లేదు,” అని కుక్కబదులు చెప్పెను. “ఇంతే కదా! ఈపని నేను నామనఃపూర్తితోఁ జేసెదను. ఇప్పటి నాస్థితి మహాదుఃఖకరమయినది. గాలికి వానకుమంచునకు సహించి మలమల మాడుచు నట్టడవిలో బట్టబయలను నివాసముచేయుచుండుటకంటె వేళ తప్పకుండ ప్రతిదినమును మంచిభోజనము చేయుచు హాయిగా మంచికప్పగలవెచ్చనియింట వాసము చేయఁగలుగుటమహాభాగ్యము కదా?” అని తోడేలు పలికెను. “అందుకు సందేహము లేదు. ఇఁక నీవు నీయింటిమీఁది ధ్యానమును విడిచి పెట్టి యిక్కడ నాతో నుండి నావెంటఁ దిరుగుచుండుము,” అని కుక్కతోడేలునకు హితోపదేశముచేసెను. అంతట నారెండును దొడ్డియంతయుఁ దిరుగుచుండఁగా తోడేలు కుక్క మెడలో పట్టెడయొకటి యుండుట చూచి, అది యేమో యడిగి తెలిసికోవలెనన్న వేడుక గలదయి “మిత్రుడా! నీమెడలో నేమో కనఁబడుచున్నది. దాని యుపయోగ మేమో వివరించి నాయభిమతమును దీర్పుము” అని వేఁడుకొనెను. “అట్లయినచోఁ జెప్పెదను వినుము. నేను కొంచెము కోపస్వభావము కలదాన నగుటచేత మనుష్యుల నాకవేళ కతిచిపోదునేమోయని పగటిపూట నన్ను కట్టిపెట్టి యింటివారు రాత్రిపూటమాత్రము నన్ను విడిచిపెట్టుదురు. అంతేకాక నేను పగలు నిద్రపోయి రాత్రులు మెలఁకువగలిగి యుండి యింటిని జాగరూకతతో కావలికాచుచుండవలెనన్న యుద్దేశముచేత నన్ను ముఖ్యముగా నీపట్టెడకు గొలుసు తగిలించి యింటి స్తంభమునకు కట్టిపెట్టుదురు. ఇట్లు పగళ్లు కట్టిపెట్టినను సూర్యాస్త

మానము కాఁగానే మెడగొలుసు విప్పి నన్ను విడిచిపెట్టుచుంటచేత రాత్రులు నేను యథేచ్ఛముగా సంచారము చేయవచ్చును. నా యజమానుఁడు ప్రతిదినమును మాంసము తానుతిని మాంసములో దిగఁబడిన యెముకలు మొదలయినవాని నన్నిటిని స్వయముగాఁ దీసికొనివచ్చి తనచేతులతో నాకుఁ బెట్టును: ఇంట నున్నవారి కంద ఱికిని నామీఁద ప్రేమయగుటచేత వారందఱును తాము తినఁగా మిగిలినవస్తువులను దెచ్చి మనుగుడుపు పెండ్లికొడుకువలె నాకుఁగుడువఁ బెట్టుదురు. నేను సుఖపడువిధ మంతయు నీవు విన్నావుకదా? ఇఁక నా వెంటరమ్ము. ఏమి? అనుమానించుచున్నావేమి ?" అని కుక్క పలికెను. "రాను. నేను నీవెంట రాను. నీసౌఖ్యమంతయు నీకే యుంచుకొని యిఁక నన్ను విడిచిపెట్టుము. నీవు చెప్పినసౌఖ్యము నా కక్కఱలేదు. నాకు ముఖ్యముగా కావలసినది స్వతంత్రత్వము. అది లేకపోయినతరువాత రాజ్యాధికార మిచ్చినను నా కక్కఱలేదు. అని పలికి యచ్చట నిలువక తోఁటలు వెడలిపోయెను.

గీ. అన్యునకు దాసుఁడయియుండి యనవరతము
పాయసాన్నంబుఁ గుడుచుచు బ్రతుకుకంటె
దాను బరు వేఁడఁబోక స్వతంత్రవృత్తి
గంజిత్రాగుచు బ్రతుకుట కరము లెస్స.



83. నక్క, తోడేలు

ఒకతోడేలు తాను వాసముచేయుచున్న గుహయం దాహార పదార్థములను నిలువచేసికొని యిల్లు కదలవలసిన పనిలేక సుఖముగా జీవనము చేయుచుండెను. నక్క యీసంగతిని విని యోర్వలేక నిజము తెలిసికొనిరావలెనని తోడేలుయొక్క దర్శనము నిమిత్తము పోయి తనరాకను లోనికిఁ జెప్పి పంపఁగా, తోడేలు తన దేహ మస్వస్థముగా నున్నదని మిషపెట్టి దానికి దర్శనమియ్యక పంపివే సెను. అందుచేత నక్క మిక్కిలి కోపించుకొని తిన్నగా గొల్లవాని యొద్దకుఁబోయి తోడేలు మందలోని గొఱ్ఱెపిల్లల నెత్తుకొనిపోయి తనగుహలోఁ బెట్టుకొని తినుచున్నదనియు, మంచియీఁకె తీసికొని తనవెంటవచ్చి దానిని పొడిచి చంపినపక్షమున నేఁటితో దానిబాధ మానుననియు, చెప్పి వానిని గుహయొద్దకుఁ దీసికొనిపోయి వానిచేత నాతోడేలును చంపించెను. తోడేలు చావఁగానే దానిస్థానమునను నక్క యాగుహలో ప్రవేశించి యది సంపాదించుకొన్న భోజనపదార్థము లను తాను యథేచ్ఛముగా ననుభవించుచుండెను. కాని యాభోగ

మానక్కకు చిరకాలము దక్కినదికాదు. అగొల్లవాఁడు తనగొఱ్ఱె పిల్లయొకటి తప్పిపోఁగా దానిని వెదకుకొనుచు మరలగుహవద్దకువచ్చి నక్క యక్కడనుండుట చూచి తోడేలును పొడిచిన యాఁటెతోనే దానిని పొడిచి చంపి తనదారిని బోయెను.

గీ. పరుల నహితుచ్ఛకుల్సితోపాయములను
జెఱిచి తా బాగుపడ నపేక్షించువాఁడు
కోరి పరులకై త్రవ్వినగోతిలోనె
యవలఁ దానును గూలి దురంత మొందు.



84. పాము. కాపువాఁడు

కాపువాఁ డొకఁడు శీతకాలములో ప్రాతఃకాలమునఁనే లేచి తనపొలములోనికిఁ బోయి యందందు తిరిగి కంచెవద్ద నొక పాము మంచుచేత బిట్టబిగిసికొని చచ్చినట్లు పడియుండఁగా చూచి జాలిపడి దాని నింటికిఁ దీసికొనివచ్చి పొయివద్ద వెచ్చనిస్థలములో నుంచెను. ఆపెట్టచేతఁ గొంతసేపటి కది తేఱుకొనిలేచి యిల్లు నాలుగుమూలలు తిరుగుచు బుసకొట్టుచు వానిభార్యమీఁదను, బిడ్డలమీఁదను బడి కఱువఁబోయెను. పాముకు భయపడి వారందఱు నఱచుచు నానా ముఖముల పరుగులెత్తఁగా క్షణకాలములో నిల్లంతయు నల్లకల్లోల మయ్యెను. ఆసందడివిని కాపువాఁడు వీధిలోనుండి పరుగెత్తుకొనివచ్చి

సంక్షోభకారణమును తెలిసికొని "ఓ పాపపుసర్పమా ! నీయందు దయ తలఁచి ప్రాణము రక్షించినందుకు ఫలము తోడనే కలిగినది. ఇఁక నీవు నీకృతఘ్నతకు తగినచావు చావుము." అని యొకదుడ్డు కఱ్ఱతో దానితల చితుకఁబొడిచి దానిని మృత్యుగృహమునకుఁ బంపెను.

గీ. ధరణిఁ బాపాత్ములందుఁ గృతఘ్నుతోడఁ
దుల్యుఁ డగుపాపి ! యెందునుం బాపకోడు
లగ్గ చేసిన వానికె యగ్గ[illegible]
నధముఁ డెంతశిక్షకు[illegible]



85. ముసలివాఁడు, కొడుకులు

ఒక ముసలివానికి కొడుకు లనేకు లుండిరి. వారు తమలోఁ దాము తఱుచుగా తగవు లాడుచుండిరి. వారి తగవులాటలు మాన్పి వారిలో వారి కైకమత్యము కలిగింపవలెనని యెన్నిసారులో తండ్రి ప్రయత్నము చేసెను గాని యాతని కృషి యంతయు నిష్ఫల మయ్యెను. అతఁడు తదుపరి నొక యుపాయ మాలోచించి యొక


నాఁడు కొడుకుల నందటిని దనయొద్దకుఁ బిలిపించి, వారిముం దొక కట్టెలమోపుపెట్టి మీలో నెవ్వఁడైన తనబలమునంతను జూపి దీనిని విఱువఁగల మగవాఁడున్నాఁడేమో ప్రయత్నముచేసి చూడుఁడని చెప్పెను. అప్పుడు వారొక్కరొక్కరే మహాపౌరుషముతో ముందుకువచ్చి రెండుచేతులతోను కట్టెలమోపును గట్టిగాఁబట్టి యావచ్ఛక్తిని వినియోగించి విఱువఁజూచిరి గాని కట్టెలు కట్టగాఁ గట్టఁబడి దుర్భేద్యముగానుండుటచేత విఱువ లేక సిగ్గుపడి పండ్లికిలించుచు వెనుకకు తొలఁగిపోయిరి. అప్పుడు తరువాత వాఁడు వారిని మరలఁ బిలిచి మోపు విప్పి యొక్కటొక్కటి యిప్పుడు తల యొకకట్టయుఁ బుచ్చుకొని విఱువఁగల రేమో చూడుఁడని చెప్పెను. అప్పుడు వా రందఱును మహాసంతోషముతో నొక్కొక్కకట్టనే చేతఁ బట్టుకొని యవలీలగా క్షణకాలములో కట్టలన్నియు విఱిచి పోగులు పెట్టిరి ; అంతట వాఁడు కొడుకులను జూచి "ఓపుత్రులారా! సంఘీభావముయొక్క శక్తి మీకిప్పుడు బోధపడినది గదా! ఈకట్టల వలెనే స్నేహానుబంధముచేఁ గట్టఁబడి మీరందఱు నేకమయి యున్న పక్షమున మీ రెవ్వరికిని సాధ్యులు కాకుందురు. ప్రేమానుబంధమును బోఁగొట్టుకొని కలహములచే విడిపోయి యొంటరిగాఁ బడ్డయిన పక్షమున మీకు పరులకు సుఖసాధ్యులయి పరస్పరైకమత్యముల నను ప్రేమములనను గలుగు లాభమును సౌఖ్యములను బోఁగొట్టుకొని దుఃఖములఁ బాలగుదురు," అని బోధించెను. అమాటవలన వారు బుద్ధి తెచ్చుకొని నాటినుండియు ననోన్యానురాగముగలవారయి పోరాటము మాని సుఖపడఁ జొచ్చిరి.

గీ. వసుధ నేకకుటుంబమువార లెప్పుడుఁ
గలిసి యనోన్యమైత్రితో మెలఁగ వలయు.
ఒంటొరులతోడఁ బోరాడు చుండు రేని,
యహితులకు వారు సుఖసాధ్య లగుదు రొగిట.

86. ముసలి కుక్క

ఒక వేటకుక్క తనవయఃకాలములో మిక్కిలి యుపయుక్తముగా నుండి యెంత బలవంతమైన జంతువుమీఁదనైనను పులివలెఁ బడి వేటాడి యజమానుని కెంతో సంతోషము కలుఁగ జేసి యిప్పుడు కాలమహిమచే ముసలిదయి బలహీనపడిపోయెను. ఇట్టి స్థితియం దాకుక్క యొకనాఁడు తనయజమానునితో పొలమునకుఁ బోయినప్పుడు దుప్పియొక్కటి యక్కడకు పరుగెత్తుకొని రాఁగా మహావేగముతోఁ బోయి దానిమీఁదఁ బడి పిక్కపట్టుకొనెను గాని ముదిమిని బట్టి పండ్లతో గట్టిపట్టు లేక పోవుటచేత దుప్పి యాపట్టును వదల్చుకొని యావృద్ధశునకమును తన్ని తప్పించుకొని పాతిపోయెను. అప్పుడు యజమానుఁడు దుప్పిని వదలిపెట్టినందునకయి మిక్కిలి కోపముగలవాఁడయి దాని యొద్దకుఁబోయి కట్టయెత్తి కొట్టఁబోఁగా, "కాలమంతయు నీసేవకే ధారపోసి దుర్బలుఁడనయియున్న నన్ను నిష్కారణముగా నేల కొట్టెదవు? ఇప్పుడు సహితము నామనస్సు నీసేవకొఱకే దీక్షవహించియున్నను శిథిలములయిపోయినవి యీయవయవములు పని చేయఁజాలకున్నవి. నే నేమి చేయుదును? ఇప్పటి నాస్థితి నీకు కోపము తెప్పించుచున్నను నాపూర్వస్థితిని గొంచెము స్మరణకుఁ దెచ్చుకొని శాంతి వహించి నన్ను మన్నింపుము" అని యాకుక్క పలికెను.

గీ. కాల మెల్లను ప్రభుసేవఁ గడపివైచి
పూర్వజవసత్వములఁ బాసి ముసలు లైన
మంచిభృత్యులకృతమును మఱచిపోక
నాయకుఁడు వారిపోషణ చేయవలయు.



87. రోగమువచ్చిన గ్రద్ద

ఒకగ్రద్ద దీర్ఘవ్యాధిచేత బాధపడుచు దేహము మరల స్వస్థపడు నన్నయాశలేని దయి తల్లిని జేరఁ బిలిచి "అమ్మా! నీ విప్పుడు దేవాలయమునకుఁ బోయి దేవతలకు ప్రొక్కి యభిషేకములు చేసి నాపాపముల క్షమించి నాకారోగ్యము దయచేయుటకయి ప్రార్థన చేసి రమ్మ" అని వేఁడుకొనెను. "నాయనా! నీప్రభుకు నిమిత్తమయి నే నేపనిని చేయుమన్నను జేసెదను. అయినను నేను దేవతలనేమని ప్రార్థించవలయునో తెలియఁ జాలకున్నాను. నీవు తిన్నగానున్నంతకాలమును జీవహింసనే నిత్యవ్రతముగాఁ జేసికొని సదా సాధుజంతువులను బాధించుచుంటివి. అంతేకాక ప్రతిదినమును నే నిప్పుడు ప్రొక్కఁబోయెడు దేవతలసన్నిధానమునం దాదేవాలయములోని పావురములనే హింసించి వాని రక్తముతో దేవతలనెత్తివీఁదనే యభిషేకము చేయుచువచ్చిన నిన్ను దయ చూడవలసిన యాదేవతలను నే నేమొగముతో వేఁడుకోఁ గలుగుదును?" అని పలికి యాముసలిగ్రద్ద కన్నుల నీరు పెట్టుకొనెను.


గీ. మరణకాలమం దఘములు మనసు నెపుడు
బాధపెట్టును గావున వ్యాధి తటిని
పాపము క్షమింప వేఁడక ప్రాజ్ఞుఁ డెపుడు
దురితమును జేయ కుండంగఁ దొడఁగవలయు.

---

88. మిసలిసింహము

ఒకసింహము జంతువులను జంపి చంపి ముసలిదయి యవసాన కాలము సమీపించినందున దొమ్మ లెగులుచేత బాధ పడుచు మూలుగుచుండెను. అప్పుడు పూర్వము దానివలన బాధపడి తప్పించు కొని బ్రతికిన జంతువు లనేకము లక్కడకు దవచ్చిమరణవేదన ననుభ వించుచున్న తమ వృద్ధశత్రునిమీఁద పగ తీర్చుకొన నారంభించెను. ముందుగా వరహ మొకటి వచ్చి యాసింహమును తనవాఁడి కోఱ లత్రోఁ బొడిచెను; అటు తరువాత వృషభ మొకటి వచ్చి సింహ మును కొమ్ములతోఁ గ్రుమ్మెను; అదెంటిని జూచి యిఁక సింహము వద్దకు నిర్భయముగాఁ బోవచ్చునని ధైర్యము దెచ్చుకొని గాడిద యొకటి మెల్లగా దాపునకుఁ బోయి వెనుకటి కాళ్ళతో దానితల తన్నెను. అయవమానమును సహింపలేక కుట్టూపిరితో నున్న సింహము "అయ్యో! అవమానము ధైర్యశౌలుఁవలనఁ గలిగినప్పుడు సహితము దుస్సహమయి మానవంతునకు చావువలెనుండును. అటు వంటి స్థితిలో నిప్పు డీచచ్చుగాడిదవచ్చి మొగముమీఁద తన్నఁగాఁ జూచుట వేయి చావులు చచ్చుటకన్నను దుఃఖకరముగా నున్నది." అని పలికి ప్రాణములు విడిచెను.

గీ. వార్ధకంబునఁ బురుషుండు పరులవలనఁ
దాను గౌరవ మొందంగఁ దలఁచు నేని,
పడుచుతనమున నెప్పుడుఁ బరులయెడల
మిత్రతయు సాధుతయుఁ గల్గి మెలఁగవలయు,



89. వేటకాడు, సింహము

పూర్వకాలమునం దొక వేటగాఁడును సింహమును వనములో నొకచోటఁ దారసించినప్పుడు జరిగిన సంభాషణములో బలమునందు మనుష్యుఁ డెక్కువా సింహమెక్కువా యన్నప్రశ్నము వచ్చెను. అప్పుడా వేటగాఁ డడవిలోఁ దమ కెదురుగా సింహమును మనుష్యుఁడు పట్టుకొని యలయించుచున్నట్లు మలఁచఁబడియున్న రాతి విగ్రహమును సింహమునకుఁ గనఁబఱిచి, మృగరాజుకంటె మనుష్యుఁడే యధికుఁ డన్న తనవాదమును స్థాపించుటకయి దాని నొకనిదర్శనముగాఁ జూపెను. ఆమాటలకు పకపక నవ్వి "నీవాదమునకుఁగల బలమంతయు నింతే యైనపక్షమున నింతకంటె దుర్బలహేతు వింకొకటిలేదు. రాత్రియం దావిగ్రహములను మలఁచినశిల్పి మనుష్యుఁడు గాక సింహమే యయియుండిన పక్షమున, సింహమే మనుష్యునిఁ బట్టుకొని యలయించు చున్నట్లు చెక్కియుండును." అని సింహము త్తరము చెప్పి వాని వాదమును ఖండించెను.


గీ. నరుఁడు స్వాధిక్యనిర్ధారణంబునందుఁ
దానె యర్హుఁడు కాఁ డెందుఁ దలఁచిచూడ
ఉభయపక్షంబులందును గల్గుయుక్త లరసి
యన్యులే కార్యమును దీర్ప నర్హులెపుడు.



90. సింహము మనుష్యస్త్రీని కామించుట

ఒక చెంచువాడును కూతురును వనములో సంచరించు చుండగా సింహమొకటి వారి కెదురుపడి యా చెంచుకన్నియయొక్క చక్కదనమును జూచి యద్భుతపడి మోహించి యాకన్యను దన కిచ్చి వివాహము చేయవలసిన దని తండ్రినడిగెను. ఆ చెంచువాడు తనకొమార్తెను మృగరాజు పాలుచేయుట కిష్టము లేనివాడయి తానాప్రార్థన నంగీకరింపని పక్షమున సింహ మేమిచేయునో యన్న భీతిచేత దా నియ్య నని స్పష్టముగా జెప్పలేక కొంతసే పేమిచేయ టకును తోచక యాలోచించి యొకయుపాయమును కనిపెట్టి "ఓమృ గేంద్రా! నా పుత్రిక కషాయము కలుగ కుండుట కొఱకును నిన్నుఁ జూచి యీ చిన్నది జడియ కుండుటకొఱకును నీవు ముందుగా నీపం డ్లను గోళ్ళను తీసివేసికొనుట కొప్పుకొన్నపక్షమున, నాకొమార్తెను నీ కిచ్చి వివాహము చేసెదను." అని సింహముతోఁ జెప్పెను. కామాం ధమయియున్నసింహ మాచిన్నదానిమీఁది వలపుచేత వాఁడు చెప్పిన పద్ధతి కంగీకరించెను. అంతట వాఁడు క్రొత్తపెండ్లికొడుకుయొక్క పండ్లను గోళ్ళను పట్టుకారుతో నూడఁబెఱికి నిరాయుధుని జేసి, తన కూఁతునకు భర్తగా నపేక్షించి యున్నయీనాలుగు కాళ్ళయల్లుని దుడ్డుకఱ్ఱతో చావ మోఁది గృహప్రవేశము నిమిత్తము యమమందిరమునకుఁ బంపెను.

గీ. వలచి కామాతురుం డైనవాఁడు పుడమి
నెట్టియిడుమల నైనఁ బే ఁబెట్టుకొనును
కరము నితరేతరానురాగంబుచేత
జోడు కలిసిన పెండ్లియే సుఖము నిచ్చు.



91. చీమ, ఈగ

ఉభయులలో నెవ్వరిజీవన మాశ్చర్యకర మయిన దన్నవిషయమునుగూర్చి యీఁగకును చీమకును నొకనాఁడుగొప్పచర్చ జరగెను. అప్పుడాయిరువురును గొంతసేపు పూర్వపక్షసిద్ధాంతపూర్వకముగా ననోన్యయోగ్యతలనుగూర్చిమహావాదముచేసిరి. ఆవాదములో నీఁగ ముందుకు వచ్చి గంభీరస్వరముతో "నాస్థితి యెంతపూజ్యమయినదో లోక మంతయు నెఱుఁగును. దేవతానివేదమున కుంచిన పవిత్రప్రసాదమును సహితము దేవునికంటెను ముందుగా నే నాఘ్రాణించి చవిచూచెదను. నేను సమస్తపుణ్యస్థలములకును బోయి యెల్లవారును పూజించెడు దేవతల శిరస్సునిమాఁదనే యెక్కి యున్నతపదవిని నను భవించెదను. నే ననన్యప్రాప్యములగు రాజాధిరాజుల దివ్యభవనముల

యందు సహిత మిష్టవిహారము సలుపుచు వారి కిరీటములమీఁద నా పాదములు సోఁకునట్లు నిలిచి గౌరవము పొందుదును. లోకములోని యెట్టివంటి యంతఃపురసుందరి చెక్కులమీఁద నైనను వ్రాలి యధే చ్ఛగా ముద్దు పెట్టుకొనఁ గలుగుదును. వేయేల ? నేనణుమాత్రమును కష్టపడ నక్కఱలేకయే లోకములోని యుత్తమపదార్థముల నెల్లనను భవింపఁ గలుగుదును. ఇటువంటి మహావైభవము నీకెక్కడనున్నది'' అని తనయాధిక్యమును జెప్పుకొని చీమ నాక్షేపించెను. అప్పుడు చీమ రోషముతో ముందునిలిచి ''ఇప్పుడు నీవు చెప్పినదానిలో మానవం తులు విని లజ్జపడవలసినదేకాని సంతోషింపఁదగిన దేదియు నాకుఁ జ గానరాదు. ఆహూయముచేసి సమ్మానించినప్పుడు నీవిప్పుడు చెప్పిన విందు లన్నియు గౌరవనీయములు కావచ్చును గాన పిలువనిపేరంట మెంతమాత్రము శ్లాఘాపాత్రము కానేరదు. ఆభోగములమాట యటుండనిమ్ము. లోకములోని యుత్తమపదార్థముల నెల్ల తేరగా ననుభవించు చున్నానని నీ వెంతగర్వించి దంభములు పలికినను, నేను పొలములో ధాన్యము సేకరించు చున్నప్పుడు నీ చుట్టము లందఱును జేరి గట్టుక్రింద కుళ్ళి కంపెత్తుచున్న కుక్కమాంసముతో విందార గించుచుండఁగా నిన్నే నేను కన్నులారఁ జూచినాను. శరీరభరణము నకయి కష్టపడ నక్కఱ లేదని నీవిప్పుడేమో గొప్పగా ప్రజ్ఞ చెప్పు కొనుచున్నావు. యుక్తసమయములో పాటుపడకపోవుటచేతనే నీవు వర్షాకాలములో తడిసి తిండిలేక చచ్చు చున్నప్పుడు నేను వేసవి కాలములో కష్టపడి సంపాదించుకొన్న పదార్థముల ననుభవించుచు వెచ్చగా నాయింట నుండి బంధుమిత్రులతో హాయిగా సుఖించుచు న్నాను'' అని యుత్తర మిచ్చెను.

గీ. చెమట యూఁడ్చి స్వార్జితముతో జీవనంబు
చేయువా రొక్కరే సుఖజీవు లెందు

ఊర్వీలోపల నన్యభాగ్యోపజీవు
లెపుడు సుఖమును బడయలేం రించుకైన.

---

92. అడవిపంది, గాడిద

గజ్జెలకళ్ళెమును వన్నెలపల్లమును వేసి యలంకరించి యమ్మ్మ
వేయుటకయి యొక చాకలివాఁడు తనగాడిదను సంతకుఁ గొనిపోయి
యడవిసమీపమున పొదలలో మేఁతకు విడిచిపెట్టెను. అది యలం
కారములు తగిలించుకొన్నసంతోషముచేత నిక్కి ముండ్లపొదలు
మేయుచు దానినిబోవువారినెల్ల గర్వముతోఁజూచుచు అప్పుడామార్గ
మున తలవంచుకొని పోవుచున్నయొకవరాహమును పరిహాసము చేయు
వలెనన్నయుద్దేశముతోఁబిలిచి "మిత్రుఁడా! నీవిధేయసేవకుఁ డిక్కడ
నున్నాఁడు." అని పలుకరించి యికిలించెను. వరాహము వెనుకతిరిగి
చూచి పనికిమాలినగాడిద తన్ను "మిత్రుఁడా!" యని పిలుచుట
యవమానకరముగా భావించుకొని, మిక్కిలి కోపముగలదయి,
"ఓపశువా! నన్ను నీపరమాప్తుఁడ నయినట్లుగాఁ బిలిచి యొక్క
సక్కెముచేసిన నీకండక్రొవ్వడఁగునట్లుగా నిన్ను పడఁబొడిచి పొట్ట
చీల్చెదను జూడు" అని దానిని బెదరించెను. కాని యింతలో కోప
మాపుకొని "ఓగాడిదా! ఇఁక మాఱుమాటాడక ప్రాణములు
దక్కించుకొని యిక్కడినుండి పాఱిపో. నిజముగాఁ దలఁచుకొన్న
యెడల నీవే నొక్కనిమిషములో నీప్రాణములు పుచ్చుకొని నన్ను
నీవిప్పుడు చేసిన పరాభవమునకు తగినశిక్ష చేయఁగలను. అయినను
నాస్వచ్ఛమయిన కోఱలను నీపాడునెత్తురుతో తడిపి మయిలపఱిచుట
నా కిష్టములేదు. ఇఁకనైన నీ వెప్పుడును నీకంటె నధికులను జూచి
యికిలింపక బుద్ధిగలిగి బ్రతుకు." అని మందలించి యావరాహము
తనదారిని బోయెను.

గీ. అల్పు లొక్కింతసిరి తమకబ్బఁగాని
గర్వమున వెక్కిరింతురు ఘనులఁ జూచి,
పాటిపట్టక తుచ్ఛులవచనములను
బటుతిరస్కృతిత్రోఁ జూడవలయు బుధులు.


---

93. తండ్రి, కొడుకులు

ఒకకాపువాఁడు తాను బ్రతికియున్నంతకాలమును కష్టపడి పనిచేసి గౌరవముతో జీవించి, అవసానకాలము సమీపించి నప్పుడు తనవలెనే తనకొడుకులనుగూడ పాటుపడువారినిగాఁ జేయవలెనని యుద్దేశించి వారి నందఱిని తనమంచమువద్దకుఁ బిలిపించి, "ఓప్రియ పుత్రులారా! నేను మిమ్మందఱిని విడిచి యీలోకమునుండి పోవుచున్నాను. నాప్రాణములు పోకముందే నాధనమును మీ కప్పగింత పెట్టవలెను గదా! నాకున్నధనమంతయు మనపొలములో నున్నది. దానిని మీరు త్రవ్వుకొని నాయనంతరమున మీరుమీవజ్జీవమును దానితో సుఖజీవనము చేయుఁడు." అని చెప్పి దేహము విడిచెను. తండ్రి పోయినతరువాత కొమారులందఱును జేరి గడ్డపాఱలును పాఱలును గైకొని పొలమునకుఁ బోయి, అందెక్కడనో తమతండ్రి ధనము పాతిపెట్టి పోయినాఁడని వా రెన్నిసారు లెంతలోతుగా త్రవ్వి క్రిందిమన్ను మీఁదికిని మీఁదిమన్ను క్రిందికిని కదలించినను దానిలో నెక్కడను వారి కొక్కరాగికా సయినను కంటఁ బడలేదు. కాని వా రట్లు వెదకివెదకి తుద కందులో ధాన్యము చల్లఁగా, పలుమాఱు కదలత్రవ్వుటచేత పొల మాసంవత్సర మధికముగా ఫలించి యెక్కువ లాభము కలిగినందున ధనము మఱియొకవిధముగా వారికంటఁ బడెను. అందుచేత వారు తమతండ్రి పొలములోనుండి ధనము త్రవ్వుకోవలసినదని చెప్పిపోయినమార్గ మిదియే యని తెలిసికొని

యప్పటినుండి ప్రతిసంవత్సరమును చక్కఁగా పాటుపడుచువచ్చి కొంతకాలములో నిరుగుపొరుగులవారికంటె నధికధనమును గౌరవమును సంపాదించుకొని సుఖపడిరి.

గీ. ఒడలు వంచి చక్కఁగఁ బాటుపడినఁగాని
కలుగదు ఫలంబు జగతి నేకార్యమందు
కావున జనుండు సర్వదా కష్టపడుచు
గౌరవసుఖంబు లొందంగఁ గడఁగ వలయు.




94. బోయవాడు. పక్షులు

వనచరుఁ డొకఁ డడవిలో తిరుగుచు తన కేదో కావలసి యున్నట్లుగా నన్నిచోట్లను వెదక నారంభించెను. వాఁ డేమి వెదకు చున్నాఁడో తెలిసికోవలె నన్న యపేక్షచేత వృక్షములు వానిని జూచి నీ కేమికావలె నని యడిగెను. "మఱేమియు నధిక మక్కఱ లేదు. ఈగొడ్డలికామకొఱకై యొకచిన్నకట్టమాత్రము కావలెను."

అని వాఁడుత్తర మిచ్చెను. వాఁడు కోరినకోరిక యల్పముగా కనఁబడినందున గట్టికఱ్ఱ నొకదాని నిచ్చి వానియభిమతమును తీర్పవలెనని నిశ్చయించి చెట్లు దృఢమయినకఱ్ఱ నొక దానిని వానికి దానము చేసెను. వాఁ డాకఱ్ఱ పుచ్చుకొని చెక్కి తనగొడ్డలికి కామగా నమర్చుకొని, తత్క్షణమే బయలుదేఱి కష్టములనిమిత్తమయి తనమీఁద దయదలఁచిన మహావృక్షముల నన్నిటిని నఱికి నేలఁ గూల్చ నారంభించెను. అప్పు డందులో నొకవృక్షము తక్కినచెట్లనుజూచి "మిత్రులారా! మనము పాత్రవిచారము చేయక కిరాతునకు దానము చేసిన ఫలమును మనుభవించక తీఱదు." అని పలికి నేలఁ గూలెనఁట.

గీ. ఇతరులొగిఁ దన్ను యాచించునెడ వివేకి
పాత్ర మెఱిఁగి దానము చేయవలయు నెపుడు
ఈవి యరయక పాత్రున కిచ్చు నేని
తనకుఁ దనవారికిని మూఁప్పు దాన వచ్చు.



95. గొల్లపిల్లవాఁడు

ఒకపిల్లవాఁడు పొలములో గొఱ్ఱెలను మేపుచు, చుట్టుపట్లవారిని రప్పించి వేడుక చూడవలె ననియూరక "తోడేళ్లు!

తోడేలు!!'' అని ఆటలకొఱకు కబుచుచు వచ్చెను. వానియఱుపులు విని యనేకపర్యాయములు చుట్టుపట్టులపొలములలో పనిచేసికొనుచున్న కాపులు తమపశుని మాని వానికి సాయముచేయుటకయి వచ్చి, వాడు తమ్మే జూచి నవ్వుచురాగా వాడూరక తోడేలు రానిదే వచ్చినదని యఱచి తమ్ము మోసము చేసినాడని తెలిసికొని యిక ముం దెప్పుడును వాడు కేకలువేసినప్పు డెవ్వరును రాకుండవలయు నని కడసారి నిశ్చయము చేసికొని వెడలిపోయిరి. అటుతరువాత గొన్నిదినములకు నిజముగానే తోడేలు వచ్చెను. అప్పుడు వాడు భయపడి వెనుకటివలెనే తోడేలు తోడే లని మరలనఱచెను. కాని వానియఱుపులు విని యెవ్వరును తోడు రానందున తోడేలు మంద మీఁదఁ బడి కావలసినన్ని గొఱ్ఱెలను జంపి యీడ్చుకొని పోయెను.

గీ. బొంకులవలన నెప్పుడుఁ గీడె మూఁగాన
నాటలందు సైత మసత్య మాడరాదు
పురుషుఁ డొకసారి మొదలను బొంకె నేని
సత్యమాడిన నమ్మరు జనులు సిదప.

---

96. కోడి, పనికత్తెలు

ఒకముసలామెవద్ద నిద్దఱుపనికత్తెలుండిరి. ఆమె వారిని ప్రతి దినమును కోడికూసినతోడనే పనిచేయుటకు లేపుచుండును. ఈప్రకార ముగాఁ గొంతకాలము జరిగినతరువాత తమకు ప్రతిదినమును నిద్రా భంగము కలుగుచుండుటకు విచారపడి పనికత్తె లిద్దఱును జేరి యాలోచించి ''మన మీకోడిమూలమున తెల్లవాఱుజామున లేవ వలసి వచ్చుచున్నది. మన మీపాడుకోడిని చంపివేసినపక్షమున వేఁటినుండి హాయిగా ప్రొద్దెక్కినదాఁక నిద్ర పోవచ్చును. కాఁబట్టి

యాకోడిని చంపివేయుదము.'' అని నిశ్చయించి మఱునాఁ డాకోడిని చంపివేసిరి. ముసలివాండ్రకు రాత్రులు తిన్నగా నిద్రపట్టదు గనుక సాధారణముగా మేలుకొనియుండెడి యావృద్ధాంగన కోడిలేకపోవుట చేత ప్రొద్దు తెలియని దయి యాదినము మొదలుకొని పనిక త్తెలను రాత్రి రెండుజాములకే లేప మొదలు పెట్టెను.


గీ. పనికి దొంగలై తప్పించుకొనుటకొఱకు
వివిధకుత్సితోపాయముల్ వెదకువారు
మహిని సౌఖ్యంబుఁ గనుటకు మాఱుగాఁగ
దుఃఖ మెక్కువ గాంతురు తొంటికంటె.

---

17. కోడి, రత్నహారము

ఒకకోడి తనపిల్లమేఁతనిమి త్తమయి పెంటపోగులను పెల్లగిం చు చుండఁగా దగదగలాడుచున్నమణిసర మొకటి దాని కాలికి తగి లెను. కోడికన్నులు మిఱుమిట్లుకొలుపుచున్న యారత్నమాలనుజూచి ''ఓరత్నహారమా! తళతళలాడుచు నీవెంతో సుందరముగాఁ గనఁ బడుచున్నావు. ఇట్టి నీ వీ పెంటపోగులయడుగున కేల వచ్చితివో నేను తెలియఁజాలకున్నాను. నీవిప్పుడు నాకుమాఱుగా నీయజమా నికి కంటఁబడినపక్షమున, అతఁడెంతో సంతోషమును బొందియుం డును. నీతోడ నాకేమియు ప్రయోజనము లేనందున నిన్ను నేను గొప్పగా భావింపను. ఇందు లోకములోనిరత్నము లన్నియు దొర కుటకంటె నాలుగుధాన్యపుగింజలు దొరకినపక్షమున నా కధికసంతో షకరముగా నుండును.'' అని పలికి దానిని విడిచి పోయెను.

గీ. పయిపయి మెఱుంగు లీక్షించి భ్రాంతిపడక
పనికివచ్చువస్తువులె కైకొనఁగ వలయు
కడుపునిండఁగఁ దిండిని గానకున్న
భూషణముల కాసింతురు మూఢజనులు.



98. నక్క, ద్రాక్షపండు

మిక్కిలి యాఁకలిగొనియున్ననక్కయొకటి ద్రాక్షతోటలోఁ బ్రవేశించి పరిపక్వములయినఫలములు గుత్తులుగుత్తులుగాఁ బైనితీఁగలకు వ్రేలాడుచుండుట చూచి సంతోషించి, ఆపండ్లను భక్షింపవలె నన్న యాశచేత పయి కెగిరియు తీఁగెల కెగఁబ్రాకియుఁ బహుప్రయత్నములు చేసి చూచెనుగాని తుద కేయుపాయముచేతను వాని నందుకోలేకపోయెను. ఇట్లు చేసినకృషి యంతయు భగ్నమయినతరువాత వివేకము తెచ్చుకొని యానక్కయొకరాతిబండమీఁదఁ గూరుచుండి "ఈపాడుపం డ్లెవరికిఁ గావలెను? ఇవి తిన్నగా పండ్లనైనను పండలేదు. ఈపచ్చిపండ్లు నమలినపక్షమున పండ్లన్నియు పులిసిపోవును; నే నీపండ్లను వాసనయైనను జూడను." అని ద్రాక్షపండ్లను దూషింప మొదలుపెట్టెను.

గీ. క్రమకృషి నశింప, సత్పదార్థములమీఁద
దోషముల నెంతు రూరక దుష్టజనులు ;
యత్నవైఫల్య మొదవిన నధికకృషిని
జేయవలెఁగాని దూషణఁ జేయరాదు.




99. దాది, పిలవాడు

ఒకనాటిరాత్రి పిల్లవాఁడు పోరుపెట్టి యేడ్చుట కారంభించి యెంతయోదార్చినను మానఁదున దాది విసిగిపోయి కోపముతో "నీ వీయేడుపు మాననిపక్షమున నిన్నీ గవాక్షములోనుండి వీధిలో నున్నతోడేలుకు పాఱవై చెదను" అని పిల్లవానిని బెదరించెను. అప్పు డాదారినిబోవఁ దటస్థించిన తోడేలామాటను విని నమ్మి నిజముగా దాది పిల్లవానిని వీధిలోఁ బడవేయునన్నయాశతో తెల్లవాఱినదాఁక గవాక్షమువద్ద వీధిలోవేచియుండెను. ఆపిల్లవాఁడేడిచియేడిచి యలసి తెల్లవాఱుజామున నిద్రపోయెను. అంతట తోడేలు నిరాశచేసికొని భోజనములేక మాడుచు మెల్లగాతనయడవికిఁ బోవుచుండెను. అప్పుడు నక్కయొకటి యెదురుపడి విచారముతో తలవంచుకొని యింటిదారిని నడచుచున్న తోడేలునుజూచి "బావా! రాత్రియంతయు గ్రామసంచారము చేసి విచారముతోఁ బోవుచున్నావేమి" అని యడిగెను. "ఓనక్కబావా ఏమని చెప్పుదును? నేనొకపనికిమాలిన యూడుదానిమాట నమ్మి మోసపోయి యింతసేపు వేచియుండి తుదకు తిండికి

చెడి యుస్సురని యింటికిఁ బోవుచున్నాను." అని తోడే లుత్తరమిచ్చెను.

గీ. ఆగ్రహంబున మానవుం డాడినట్టి
పలుకు నెప్పుడుఁ బాటిగాఁ బట్టరాదు
పదరి క్రుద్ధుఁడు తా నన్నపలుకులకును
దాఁనె శాంతుఁడైనపుడు సంతాప మొందు.



100. డేగ, కోయిల

కోకిల మొకటి మామిడిచెట్టువొందఁ గూరుచుండి వన మంతయు మాఱుమ్రోయునట్లుగా కర్ణరసాయనమయిన మృదుమధు రస్వరముతో కో యని కూయ నారంభించెను. ఆసమయమునందుఁ దనకడుపు చిచ్చాఱ్చుకొనుటకయి పిట్టను దేనినైనఁ బట్టుకోవలె నని నలుదిక్కులు చూచుచుఁ గాచియున్న డేగ యొకటి దానికంఠస్వర మును విని యావంకకు దృష్టి సారించి శ్రావ్యనాదముతో రుతము చేయుచు నొకకొమ్మమీఁదఁ గూరుచుండియున్న కోయిలను జూచి, బాణమువలె తిన్నగా దానిమీఁదఁ ద్రాలి వాఁడిగోళ్ళతో దానిని బట్టు కొని, చావుకు సిద్ధముగానుండుమని చెప్పెను. అప్పు డాకోయిలదానిని

జూచి "నిష్కారణముగా నావంటి సాధుజంతువును హింసించుటనీకు ధర్మముకాదు. నే నెప్పుడును నీకపకార లేశమైనను జేసియుండలేదు. అంతేకాక నావంటియల్పజంతువునుజంపిభక్షించుటచేత నీకడుపు నిండదు. కాబట్టి నన్ను విడిచి పెట్టి నీ గౌరవమునకుందగినట్టుగామహా జంతువును దేనినైనను బట్టుకొమ్ము" అని ప్రార్థించెను. "నీ వెంత చెప్పినను, ఆకలి గొనియున్ననామనస్సున కిప్పుడు నీమీంద జాలి పుట్టనేరదు. ఈదినమెల్లను వేచియున్నను నాకింతవఱకొక్కజంతువయినను లభించినది కాదు. ఇంతసేపటికి నీవొక్కతెవు నాగోళ్ళలో తగులుకొన్నావు. ఇట్లు చేతఁజిక్కినదానిని వదలివేసి రానిదాని నపేక్షించు బుద్ధిహీనుఁడెక్కడైన నుండునా?" అని డేగపలికెను.

గీ. దాపునఁ గంస్థమయియున్న దాని విడిచి
దవుల సందిగ్ధమగుదానిఁ దగదు కోర.
మింటిమేఘంబులను నమ్మియింటి చెఱువు
జలముఁ బాఱఁ జల్లించెడుజడుఁడు గలఁడె?



101. వేటగాడు, తిత్తిరిపిట్ట

వేటగాఁడరణ్యములో వలపన్ని పోఁగా తిత్తిరిపిట్ట యొకటి వచ్చి యా వలలోఁ బడెను. అంతట వేటగాడు వచ్చి దానిని బట్టి

కొని చంపఁబోగా, అది వానినిజూచి తన్నిప్పుడు చంపక వదలివేసిన పక్షమునఁ దాను పోయి తనజాతిపక్షుల నన్నిటిని వంచించి వలలోఁ బడునట్లు ప్రేరేపించెద నని చెప్పెను. "నిన్నిప్పుడు నే నెంతమాత్ర మును వదలివేయను. నీప్రాణము తీయుటకు నేను మొట్టమొదటనే నిశ్చయించుకొన్నాను. అపయిని నీ విప్పుడు నీదుష్టవర్తనముచేత మఱింతఘోరదండన కర్హమయినదాన వయినావు. తుచ్ఛమయినశరీ రమును కాపాడుకొనుటకయి మిత్రులకును బంధువులకును ద్రోహము చేయఁదలఁచుకొన్నవాఁడు సాధ్యమయినయెడల మరణదండనకం టెను క్రూరతరమయినశిక్ష కర్హుఁడు. " అని పలికి వాఁడు దానిని వధించెను.

గీ. ప్రాజ్ఞునకు మానహీనమా ప్రబతుకుకంటె
గౌరవముతోడిమరణంబెకరము మేలు.
జీవనంబున్కై కీర్తి చెరుపుకోక
యశము నెల్లరు గడన చేయంగవలయు.



102 మార్గస్థులు, ఎలుగుబంటి

ఒకనాఁ డిద్దఱుబాటసారు లడవిమార్గమునఁ బోవుచుండఁగా వారిలో నొకఁడు రెండవవానిని జూచి "మిత్రుఁడా! అడవిమృగములు

వచ్చినప్పుడు మన మొకరి కొకరు సాయముచేసికోవలెను'' అని చెప్పెను. రెండవవాడును దాని కంగీకరించినందున, వారిద్దఱును పరస్పరసాహాయ్యము చేసికొనుట కొడంబడిక చేసికొనిరి. ఈమాట లనుకొని కొంచెముదూరము నడుచునప్పటికి వారికొకయెలుగుబంటి యెదురుపడెను. దానిని చూచి భయపడి మొట్టమొదట స్నేహము కలిపి తోడుపడవలె నన్నహేతువుచేత తనమూతనమిత్రుని నెలుగు గొడ్డుయొక్కదయకు విడిచిపెట్టి, పలుచనివాడగుటచేత పరుగెత్తి యొకచెట్టున కెగబ్రాకి తనప్రాణములు కాపాడు కొనెను. రెండవ వాడసహాయుడయి స్థూలకాయుడగుటచేత పరుగెత్తలేక క్రింద పరుండి, ఊపిరి బిగియబట్టి కాలును చేయియు కదలింపక చచ్చినట్లు పడియుండెను. ఎలుగుబంటి వానిసమీపమునకు వచ్చి ముక్కును నోరును చెవులును వాసనచూచి శవమనుకొని వానినివిడిచి తనదారిని పోయెను. అది పోయినతరువాత చెట్టుపైనివాడు క్రిందికిదిగి, రెండవ వానివద్దకు నవ్వుమొగముతో వచ్చి, ''భల్లూకరాజు నీచెవిలోనేమో చెప్పిపోయినాడు. అరహస్యమును మిత్రునకుగూడ వినిపింపుము.'' అనియడిగెను. అందుమీద రెండవవాడు ''తమకార్యము కొఱకు మంచిమాట లాడి యాపద వచ్చినప్పుడు మిత్రులను విడిచిపెట్టెడు నీక్రొత్త మిత్రునివంటి స్వప్రయోజనపరు లయిన నిర్భాగ్యులమాట యెప్పుడును నమ్మి మోసపోక యిఁకముందు తెలివిగలిగి బ్రతుక వలసినది'' అని బుద్ధి చెప్పిపోయినదని బదులుచెప్పెను.

గీ. మంచిమాటలు పలికెడుమనుజు లెల్ల
మిత్రు లనుచు భావించుట మేలు గాదు.
మాట లధికంబుగాఁ జెప్పుమానవులను
విశ్వసింపకయుండు వివేకి యెపుడు.

---

103 సొంచేప. పెక్కలచేప

సాధారణముగా సముద్రవ్యాఘ్రమని చెప్పబడుసొరచేప యొకటి తన్ను తఱుముకొనిరాఁగా భయముచేత బహుదూరము పరుగెత్తుకొని వచ్చి యొక పెక్కలచేప సముద్రములోనుండి యెగిరి యొక మెట్టమీఁద బడెను. అక్కడ తనచావు నిశ్చయమని యా పెక్కలచేప యెఱిఁగిన దయినను, శత్రువయిన సొరచేపకూడతన్ను క్రమింగవలె నన్నయాశచేత తరంగములలోనుండి దుమికి తన వెంబడినే యామెట్టయొద్ద నొడ్డున పడి వగర్చుచుండుట చూచి "ఇప్పుడు నాకు చావుతప్పకపోయినను, నాచావుకు మూలమయిన యీసొరచేపకూడ నాతోనే చచ్చుచున్నందున నేను తృప్తితో ప్రాణములు విడుచుచున్నాను" అని పలికెను.

గీ. పగను సాధించు టల్పులౌ ప్రజలమదికి
జగతిలోపల నానందజనక మగును.
అయినను మహాత్ము లగువార లహితులకును
గీడు కోరక మేలె కాంక్షింతు రెపుడు.

---

104. మసలినక్క, పడుచునక్క

ఒకనాఁటిరాత్రి యొకముసలినక్కయు పడుచునక్కయుఁగలిసి బయలుదేఱి యొకయింట నున్న కోళ్ళదొడ్డిలో దూఱి కోడిపిల్లలను జంపుచు పరస్పరసంభాషణమున కారంభించెను. అప్పుడు పడుచునక్క వృద్ధజంబుకమును జూచి "ఓ మిత్రమా! మన కిప్పుడొన్ని పుంజులు, పెట్టలు, పిల్లలు లభించినవో చూచినావా మనమీరాత్రి యే వీనినన్నిటిని జంపి కడుపునిండ తిని మఱి యిక్కడనుండి కదలుదము" అని చెప్పెను. ముసలినక్క "బిడ్డా! నేను నాచిరకాలాను

భవమునుబట్టి చెప్పుచున్నాను. మనము వీని నన్నిటిని నేఁడే తిని వేసినయెడల రే పాహారము దొరకక పోవచ్చును. కాఁబట్టి మనము స్థలము తెలిసిగొంటిమి గనుకఁ గొన్నిటిని నిలువ చేసికొని ప్రతిదిన మునువచ్చి తినిపోవ్రు చుందము. అని హితబోధ చేసెను. ఆమా టకుపకపకనవ్వి పడుచునక్క "భళాభా! ముసలివాఁడ్రకు మతి యుండదు. నీబుద్ధి యత్యద్భుతముగా నున్నది. ఈదినమిన్నికోళ్ళను చఁపి రేపటిదిన మిక్కడకు మరల వచ్చినపక్షమున, యజమానుఁడు కాచియుండి మన ప్రాణములు పుచ్చుకొనక విడుచునా? నేను నాకడుపు పట్టినన్ని పిట్టలను భక్షింపక యాస్థలము విడిచిరాను." అని బదులుచెప్పెను. ఈసంభాషణము ముగిసినతరువాత పడుచు నక్క ప్రక్కలుబ్బ కోడిపిట్టలను మిక్కిలి వెక్కసముగా మెక్కి, కద లలేక మెల్లగా నింటికిఁ బోవుచు త్రోవలో కడుపునొప్పి వచ్చి చచ్చె ను. ముసలినక్క నాఁటికి కొంచెమే తినిపోయి మఱునాఁటి రాత్రి యూరు మాటు మడఁగినతరువాత కోళ్ళగూటివద్దకు మరల వచ్చెను. తనకోళ్ళన్ని యొక్కరాత్రి చచ్చుటకు దుఃఖించి కోళ్ళయజమానుఁ డు నాటిరాత్రి కోళ్ళదొంగను కాచి పట్టుకోవలె నని పొంచియుండి యావగ్గునక్క వచ్చి కోళ్ళగూటిలో ప్రవేశింపగాఁనే దుడ్డుకఱ్ఱతో మోఁది దానిని చంపెను.

గీ. వృద్ధుఁ డతికాంక్షఁ దినలేక వెతలఁగుడుచు:
వ్యర్థలపా లగు నతిభు క్తిఁ బడుచువాఁడు.
కావున వివేకి యీరెండుగతులుఁ దాను
వదలి మితముగా ననుభవింపంగ వలయు.

---

105. పశువులదొడ్డిలో దూఁజినదుప్పి

ఒకదుప్పి తన్నరణ్యమునుండి వేఁటకుక్కలు తఱుముకొని రాఁగా భయముచేత పఱుగెత్తుకొని వచ్చి యొకపొలములోఁ బ్రవేశించి యం దున్నపశువులదొడ్డిలో దూఁటి వట్టిగడ్డిలోఁ దాగిఁ యుండెను. అప్పుడక్కడ నున్నయెద్దులలో నొకటి దానినిజూచి యడవిని విడిచి ప్రాణాపాయకర మయినయీస్థలమున కేల రాసాహసించితివని యడిగెను. "మీరు నాజాడచెప్పి ననున్నపట్టియొప్పగింపక రక్షించిన పక్షమున, మీధర్మమున నే నిక్కడఁ గొంతసేపు తలదాచుకొని యుండి చీఁకటి పడఁగానే నాయడపవికిఁ బోయెదను." అని దుప్పి యుత్తరము చెప్పెను. అటుతరువాత దుప్పి దీపముల వేళవఱకును గడ్డిలో నుండెను. అంతట పసులకాపరివాఁడు కొన్నిచూపులను తోలుకొని వచ్చి గుంజలకు కట్టిపెట్టి గడ్డివేసిపోయెనుగాని వాఁ డాదుప్పిని మాత్రము చూడలేదు. అటుతరువాత కొంపఱు పాలేరువాఁడొకని తరువాత నొకఁడుగా పశువులదొడ్డిలోనికి వచ్చి పశువులనుజూచియెడ్లకు గడ్డివేసి పోయిరిగాని వారును దుప్పిని జూడలేదు. ఆపయిసితోఁట కావలివాఁడు వచ్చి దొడ్డి నాలుగుమూలలు తిరిగి పశువులు కట్టియున్నవో లేవో చూచిపోయెనుగాని యందేదియు వింతజంతువు వానిదృష్టికిని గోచరము కాలేదు. ఈకడపటివాఁడు వెడలిపోయిన తరువాత దుప్పి తన కింక ప్రాణభయము తప్పిపోయిన దని సంతోషించి మెల్లగా తలయెత్తి యచ్చటగిత్తలను బిలిచి "మిత్రులారా! మీరు మిక్కిలి దొడ్డవారు ఆపత్సమయమునందు తోడ్పడి నాప్రాణములు గాపాడినారు." అని తనకృతజ్ఞతను దెలుపు చుండెను. అందొకయెద్దు దానిమాటలు విని "మిత్రుఁడా! నీవింకను సంతోషపడవలసిన సమయము రాలేదు. నీవీరాత్రి యిందుండి తప్పించుకొని

పోయి సుఖముగా నీయడవి చేరఁగలుగుట మాకందఱకును పరమసం
తోషమేకాని యింకొకఁడు వచ్చి చూచిపోవువఱకును నీవు ప్రాణ
ములు దక్కినవనుకోఁగూడదు. మాయజమానుఁడప్పుడప్పుడు వచ్చి
మమ్మఁ జూచి పోవుచుండును. అతనికి వేయికన్ను లున్నవి; ఈయం
దఱి కన్నులను గప్పి తప్పించుకొన్నను నీతనికంట బడక తప్పించు
కొనుట యసాధ్యము. అతఁడిప్పు డిచ్చటకు వచ్చుట తటస్థించెనా,
నీప్రాణములు నీవికావు." అని చెప్పుచుండఁగానే యజమానుఁడు
వచ్చి పశువులదొడ్డిలోఁ జొచ్చి యందున్నపశువుల నొక్కొక్కఁ డానినే
చూచుచు "దీనికి గడ్డితిన్నగా వేసినారు కారు", "దీనివద్ద పేడ
తీసివేయ లేదు." "దీనిముందఱ రొచ్చుగానున్నది." అని సేవకుల
మీఁద కోపపడుచు దొడ్డియెల్ల దిరిగి గడ్డియొద్దకుఁ బోయి చేతితో
తడవిచూచి గడ్డిలో దుప్పికొమ్ములు చేతికితగులఁగా నిందులో నేదో
యున్నది రండసి కేకలు వేసెను. ఆ కేకలు విని పొలములో నున్న
పాలేరువాండ్రందఱును కఱ్ఱలు పట్టుకొనివచ్చి యజమానుని యాజ్ఞా
పరికారముగా దుప్పిని గొట్టి చంపిరి.

గీ. భృత్యజనముల బహు నేత్రదృష్టికంటె
నురుబలం బుండు ప్రభునేత్రయుగ్మమండె ;
భృత్యులకె సర్వమును స్వామి విడువఁ బోక
తనదుకనుఁ తోఁబని చూచుకొనఁగవలయు.

---

106 గద, గుడ్డగూబ

ఒకనాఁ డొకగ్రద్దయు గుడ్లగూబయు నొకచోట చేరి యింక
ముం దొకరిపిల్లల నొకఁ డ్రిమింగకుండ నేర్పఱుచుకొని మైత్రి చేసి
కొనెను. అప్పుడు గ్రద్ద గూబనుజూచి "నాపిల్లల నీ వానవా లెఱుఁ

గుదువా?'' యని యడిగెను. ''ఎఱుఁగను'' అని గూబపలికెను. అంతట తనబిడ్డలరూపమును ఉన్నది యున్నట్లుగా గృధ్రము దానితోఁ జెప్పి, ''నీబిడ్డల నానవాలుపట్టుటకు గుఱుతులేవి?'' అనిప్రశ్నవేసెను. అందుమీఁద గూబ తన పిల్లలు లోకములోని పక్షులలో నెల్లను మిక్కిలి సుందరముగాను మృదుమధురస్వరము కలవిగాను ఉండునని యానవాలు చెప్పెను. ఈ ప్రకారముగా సంధి చేసికొని యాపక్షులు రెండును తమవాసస్థానములకుఁ బోయినతరువాత మఱికొన్ని దినములకు గృధ్ర మాహారార్థమక్కడక్కడ సంచారముచేసి మధ్యాహ్న సమయమునం దొక పాడింట కలుగులో నున్న పక్షి గూడును జూచి యందులో నున్న పిల్లలు తనమిత్రురాలివేమోయని మొట్ట మొదట కొంతసందేహపడెను. ఇట్లు సంశయము మనస్సును బాధింపఁగా గృధ్రము కొంతసే పాపిల్లలమొగము పరిశీలించి చూచి యింత వికృతరూపము గలవి లోకములోని పక్షులలో నెల్లను సుందరమయిన నామిత్రురాలి పిల్లలయి యుండవని యాలోచించుచుండఁగా, ఇంతలో గూబపిల్లలు చేరువ కేదో పక్షి వచ్చిన ట్లలుకు డయినందున వికృతముగా కూసెను. ఆకూఁత చెవిని బడఁగానే గ్రద్ద కావఱి కున్నసంశయము పోయినందున, ఇట్టి యసహ్యపుకూఁత లఱిచెడు పక్షులు మృదుమధురస్వరముగల తన మిత్రురాలిబిడ్డలు కావని నిశ్చయించి యాగృధ్రము వానిని భక్షించి కడుపుచిచ్చార్చుకొని యథేచ్ఛముగాఁ బోయెను. అటువాత కొంతసేపునకు గూబ తనగూటికి వచ్చి యందు పిల్లలను గానక వానియాఁకలు మొదలయినవి చూచి దుర్మార్గురా లయిన యాపాడుగ్రద్దయే నమ్మించి ద్రోహము చేసెనని దానిని దూషించుచు విలపింపసాగెను. ఆ సంగతి యంతయు నెఱిఁగినగబ్బిల మొకటి దానిసమీపమునకు వచ్చి, ఇదియంతయు గృధ్రము నీ బిడ్డలగుఱు తడిగినప్పుడు యథార్థమును జెప్పక నీవేకో

లేనిపోని యాధిక్యమును కల్పించి చెప్పినన్యాయం కృతాపరాధము యొక్కఫలమే యగుటచేత దీనినిగూర్చి యన్యాయలను నిందింపవలసిన పని లేదని బుద్ధి చెప్పెను.

గీ. తమదుబిడ్డలలోపములె దాఁచిపెట్టి
తల్లిదండ్రులు చెఱుపరు తామె వారి;
కొడుకులసుఖంబు జనకులు కోరు నెడల,
తెలిపి తప్పులు తఱిని దిద్దింపవలయు.



107. జింక, ద్రాక్షతీగ

ఒకజింక తన్ను వేటగాండ్రు తఱుముకొనికాఁగా వారికంటె ముందు పఱుగెత్తుకొనిపోయి యొక ద్రాక్షపాదంలో దూఱి దాఁగి యుండి ప్రాణరక్షణము చేసికొనెను. మఱికొంతసేపటి కావేటగాండ్రడకు వచ్చి యాద్రాక్షతీఁగలవద్ద నుండియే ముందుకు సాఁగిపోయినను జింకను జూడక యాశ్రలమును దాఁటిపోయిరి. ఇంతవఱకును లోపల నడఁగియున్న జింక వారు దాఁటిపోఁగానే తలయెత్తి యిక

తనకుపద్రవము తప్పిపోయినదని ధైర్యమును తెచ్చుకొని తనకు ప్రాణ రక్షణము చేసిన ద్రాక్షతీగలనే కొట్టికి తిన మొదలుపెట్టెను. ఇం తలో వేటగాండ్రు కొంత ముందుకుపోయి యక్కడ జింక జాడ గానక మరలవెనుకతిరిగి వచ్చుచు ద్రాక్షతీగలుకదలుచుండుటను బట్టి జింక యందు దాగి యుండవచ్చునని యూహించి సమీపమునకు వచ్చి దానిని పట్టుకొని చంపిరి. తన్ను రక్షించినదానినే భక్షింప నారంభించిన పాపఫల మనుభవింపక తీఱిదని మనస్సులో ఖేదపడుచు జింక ప్రాణములు విడిచెను.

గీ. అవనిలోనఁ గృతఘ్నత యరసిచూడఁ
బాతకంబులలో ఘోరపాతకంబు
బాగు చేసినవారికి నోగు చేయు
పాపి నెప్పుడు దేవుండె పాడు చేయు.

---

108. ఆత్మస్తుతిపరాయణుడైన యాత్రికుడు

దంభవ్రతుఁడైన యాత్రాపరుఁడొకఁడు బహుతీర్థయాత్రలు సేవించి దేశాటనము చేసివచ్చి తానుదర్శించిన దివ్యక్షేత్రములమహిమలను తాను నిర్వహించిన యద్భుతకార్యములను తనయూరివారితో దెలుపుచు "ఓమహాజనులారా! రామేశ్వరమువద్ద నేను పంతమువేసి యొక్కయంగతో పెద్దకాలువను దాటి యావల పదియడుగుల దూరదుమికినాను. దక్షిణదేశమం దంతటను మహాబలవంతుఁడని ప్రసిద్ధి గన్నమల్లుఁడు సహితము తనయావచ్ఛక్తిని వినియోగించియు నాతో సమానముగా దుముకలేక నాకంటె తుదకాఅడుగులుతక్కువ దుమికినాఁడు. రామేశ్వరము వచ్చినపట్టుమున మీ కీసంగతి కన్నులార చూచినవారిచేత బుజువు పలికించెదను" అని యాత్మశ్లాఘ

చేసికొనుచుండెను. అప్పుడాసంఘములోనున్న బుద్ధిమంతుఁడొకఁడు ముందుకు వచ్చి "అయ్యా! సాళులనిమిత్తము మన మంతదూరము రామేశ్వరము పోవలసినపని లేదు. మనయూరే రామేశ్వర మనుకొని మన చిన్నకాలువ నిక్కడనే యొకసారిలంఘించి మీ సామర్థ్యమును జూపుఁడు. మే మందఱమును ప్రత్యక్షముగాఁ జూచి యానందించెదము" అని పలికి యాతని నోరడఁచెను.

గీ. స్వస్తుతులు నసత్యంబులుఁ బలుకువారి
వారలయసత్యవాక్కులే పట్టియిచ్చు
ఘనవిరుద్ధవార్తలు తాము కనినయట్లు
చెప్పు నెడలఁ జూడక విశ్వసింపరాదు.

---

109 గడ్డివేఁటిలోని కుక్క

ఒకనాఁ డొకయెద్దు మిక్కిలి యాఁకలిగొని నచ్చి గడ్డివామి యొద్దకుఁ బోయి మేయఁబోయెను. ఎక్కడినుండియో వచ్చి యాగడ్డి మేటిలో పరుండియున్న చెడుకుక్క యొకటి మొఱుగుచు లేచి యెద్దు మీఁద బడి కఱచి చానిని గడ్డి తిననియ్యక తఱిమివేసెను. అప్పు డాయెద్దు కుక్కనుజూచి "నామీఁదబడి మొఱుగుటవలన నీ దుష్ట త్వమును వెల్లడి చేసికొనుటతప్ప నీవిందేమి బావుకొనుచున్నావు? తెఱఁబొమ్మవలె నిందుగూరుచుండి నీవును తినవు; తినువానిని తినను నియ్యవు." అని పలికి యుస్సురని విచారముతో వెడలిపోయెను.


గీ. అల్పులు ధనాఢ్యులను దాము ననుభవింప
కితరులను గూడ భుజియింప నీయకుంద్రు;
పరులకును దమ కుపయోగ పడెడునట్లు
చేయుదురు సజ్జనులు తమసిరుల నెపుడు.

---

110. బంగారమును పాతిపెట్టిన లోభి

ధనికుఁడయిన యొక పసిఁవాఁడు తనకున్న సొత్తంతయు బంగారముగా మార్చి యాబంగార మంతయు కరఁగి యొకదిమ్మగాఁ బోసి యొకనాఁటిచీఁకటిరాత్రి దానిని రహస్యముగాఁ గొనిపోయి తనతోఁటలో నొకమూల పాతిపెట్టి నిత్యమును బోయి దానినొక్కసారి దర్శించుచుండెను. వాఁడొక్కఁడకు తలుచుగా పోవుచు వచ్చుట చూచి యందేమో యున్నదని కనిపెట్టి యొకదొంగ యొకచీఁకటి రేయి పోయి దానిని త్రవ్వి తస్కరించెను. కొన్నాళ్ళ కాలోభి తన ధనము పోయినదని తెలిసికొని తలవీడ బట్టియూడ్చి మొత్తుకొని బాదుకొని యేడ్చుచు సొమ్మసిమి త్తమయి క్రిందఁబడి పొరల మొదలు పెట్టెను. అయేడుపు విని చేరువతోఁటలో నున్న మిత్రుఁడొకఁడక్కడకు వచ్చి "చెలికాఁడా! పోయినబంగారమును తలఁచుకొని యేల విలపించెదవు? ఉన్నప్పుడు సహితము నీ వెప్పుడును దాని నుప యోగించి యెఱుఁగకపోవుటచేత నిజముగా నీకది యప్పుడును లేనట్లె. అప్పు డది యున్నట్లు భావించుకొని సంతోషించుచుంటివి. నీ విప్పుడు సహితము దానిస్థానమున నొకపెద్దరాయి తెచ్చి పాతిపెట్టి యదియే పోయిన బంగార మనుకొని సంతోషపడవచ్చును. పూర్వమా బంగారము నీకెంత యుపయుక్తముగానుండెనో యిప్పుడీరాయియు నీకంత యుపయుక్తముగానే యుండును." అని యోదార్చెను.

గీ. లోభికంటె దరిద్రుండు లోకమునను
వేఱొకండు గల్గఁడు భోగవిరహమునను
కలిమి గల్గినఫలము లోకంబునకును
దాని నుపయోగపఱుపంగ దగుటకాదె?



111. మృగములు, పక్షులు, గబ్బిలములు

పూర్వకాలమునం నొకసారి పక్షులకును మృగములకును యుద్ధము సంభవించినప్పుడు గబ్బిలము తా నేపక్షమునను జేరక దేహము దాచుకొనుటకయి చూచెను. ఇట్లుండగా మొట్టమొదట యుద్ధములో మృగములకు గెలుపు కలుగునట్లుగా కనబడినందున గబ్బిలము వానియొద్దకుబోయి "ఓమృగములారా! నేనువీవాడను. నేను పక్షి నయినపక్షమున నానోటిలో రెండువదుసల పండ్లుండునా?" అని వానిలోఁ జేరెను. అటుతరువాత గొంతసేపు ఘోరయుద్ధము జరిగినమీఁదట గరుత్మంతుని పరాక్రమముచేత కట్టకడపట పక్షులకే విజయము కలిగెను. అప్పుడు గబ్బిలము మెల్లగా పక్షులవద్దకు వచ్చి "ఓపక్షులారా! నేను మీవాఁడను. నేను మృగము నయిన యెడల నాకీతెక్కలును పయి కెగరఁగలశక్తియుఁ గలుగునా? అని వానితో తనచుట్టుటీకమును తెలుపుకొనెను. పక్షులు దానిమాటలు నమ్మక కాళ్ళతో తన్ని ముక్కులతో పొడిచి దానిని దూరముగా తఱిమివేసెను. అంతట గబ్బిలము మరల మృగములయొద్దకుఁ బోగా

నవియు తమ్మ్గు చేరనీయక దానిని వెడలఁగొట్టెను. అందుచేత గబ్బిల మప్పటినుండియు నెన్వారిలోను గలియక పక్షులును మృగములును కూడ నిద్రపోవుకాలములో రాత్రిమాత్రము లేచి తిరుగ సాగెను.

గీ, ఎల్లరకు మంచివారుగా నెదను గోరి
యిచ్చకము లాడుచు నీతి యెడలితిరుగు
స్వప్రయోజనధూర్త్వహుల్ సర్వగతుల
భ్రష్టులగుదు రేరికి మంచివారుగాక.

---

112. చెట్టుక్రింద శయనించినవాటసారి

ఒకమార్గస్థుడు బహుదూరము నడిచి యలసివచ్చి చల్లని మట్టినీడను విశ్రమించి, చేరువనున్నాకి కడవలంతలేసికాయలతో నున్న గుమ్మడితీగను జూచి తనలో తా నిట్లు చింతింప మొదలు పెట్టెను—"భగవంతుడు వట్టిబుద్ధిహీనుడు గా నున్నాడు. బలిష్ఠమయిన యీమట్టిచెట్టుకు కింకుదుగింజలంతలేసి చిన్నకాయలు పెట్టి దుర్బలమయిన గుమ్మడితీగెకు బానలంతలేసి పెద్దకాయలు పెట్టినాఁడు. ఈ చిన్నమట్టికాయ నీగుమ్మడితీగకును, ఈ పెద్దగుమ్మడికాయ లీమట్టిచెట్టునకును బెట్టియుండినయెడల, దేవునిబుద్ధి యెంత శ్లాఘాపాత్రముగా నుండును!" అని యాలోచించుచు హాయిగా నిద్రపోయెను. ఇంతలో పెద్దగాలి వీచి మట్టికాయలు కొన్ని మీఁద రాలినందున మెలకువరాఁగా, ఆబాటసారి కన్నులు తెఱచి చూచి "అయ్యో! ఈపెద్దకాయలు మట్టిచెట్టునేయుండి గాలికి నామీఁద పడియుండినపక్షమున నే నీపాటికి తలబ్రద్దలయి చచ్చిపోదునుగదా అజ్ఞానముచేత నిష్కారణముగా సర్వజ్ఞుడయిన యీశ్వరునియెడ

లోప మారోపించి పాపము గట్టుకొన్నాను.” అని పశ్చాత్తాప పడుచు తనదారిని బోయెను.

గీ. మూఢజనములు తమయల్పబుద్ధిచేతఁ
దత్వ మెఱుఁగ కొనర్తురు దైవనింద
తమకుఁ దోఁచిన దెల్లను దథ్య మనక
సృష్టిమహిమ లెల్ల రెఱుంగ నెన్నవలయు.



113. ఇంద్రుడు, గొల్లవాడు

ఒకగొల్లవాఁడు తనమందలోని గిత్తయొకటి యాకస్మికముగా కనఁబడకపోఁగా దానినిమిత్తమె యడవియంతయు వెదకెనుగాని దాని జాడ యెక్కడను తెలియరాలేదు. అంతట వాఁడు మనుష్యప్రయత్నమువలన కార్యము లేదని యెంచుకొని “నాగిత్తను దొంగిలించిన దొంగ నొక్కసారి నాకంటికిఁ గనఁబఱిచినపక్షమున నీకొక మేఁకను బలియిచ్చెదను,” అని యింద్రునకు మ్రొక్కుకొనెను. ఇట్లు మ్రొక్కుకొని వాఁ డరణ్యములో ముందుకు కొన్నియడుగులు నడవఁగానే యొకపొదలో వాని గిత్తను దొంగలించిన చోరుఁడు వాని కన్నుల

యెదుట ప్రత్యక్ష మయ్యెను. అప్పు డావంకను గొల్లవాఁడు చూడఁ గానే గిత్తను దొంగిలినది రెండుకాళ్ళదొంగ కాక నాలుగుకాళ్ళదొంగ యయ్యెను. ఎద్దును నోటఁ గఱచుకొని సింహమొకటి కన్నుల యెదుట కనఁబడఁగానే భయముచేత వానిప్రాణములు పయి కెగసి పోయినవి. ఇట్లు కొంతసేపు వాఁడుచిత్రప్రతిమవలె నిశ్చేష్టితుఁ డయి యుండి కొంతతడవునకు తెలివి తెచ్చుకొని ప్రాణభీతిచేత దేహము వడవడవడఁక గద్గదస్వరముతో "ఓభగవంతుఁడా! నాకిప్పుడు నీ వీ దొంగను మరల కనఁబడకుండఁ జేసినపక్షమున, నేను నాప్రాణములు దక్కించుకొని యిల్లు చేరఁగానే యీసారి నీకు మేకపోతునుగాక యాఁబోతును బలి యిచ్చెదను." అని దేవేంద్రునకు మరల మ్రొక్కు కొనెను.

గీ. ఇలను మనకోరుకోరిక లెల్ల దేవుఁ
డొసఁగు నేనియు మన కెంతో దొసగు పొసఁగు
కాన, నిహలోకవస్తువుల్ కాంక్ష చేయ
కాత్మసుఖమునె భగవంతు నమగవలయు.


---

114. నక్క, గొడివ

సింహచర్మ మొకటి కనఁబడఁగా దానిని పైనికప్పుకొని యొకగొడివ వనములో విచ్చలవిడిగాఁ దిరుగుచు రూపాటోపముచేత మృగముల నన్నిటిని బెదరించుచుండెను. ఇట్లు కొంతసేపు విహరించినతరువాత దానికంటి కొకనక్క కనఁబడగా, తక్కిన మృగముల వలెనే దానినికూడ భయ పెట్టవలెనని తలఁచి సింహనాదముచేయుచుఁ బోయి దానియెదుటికి భయంకరముగా దుమికెను. కఠినస్వరముచేత నక్క దానిని గుఱుతుపట్టి "ఓహోహో గార్దభస్వాములా తమరు?

ఏలినవారు కొంచెముసేపు మౌనముద్ర ధరించి నోరు విప్పకుండిన పక్షమున తక్కిన మృగములవలెనే నేనును దేవరవారిని సింహముగా భ్రమించియుందును. ప్రభువువా రాగారవము కాపాడుకోక నోరు తెఱచుటచేత నిప్పుడు తమ రెవరో గుట్టు తెలిసిపోయినది.'' అని పరిహాసము చేసెను.

గీ. నరుఁడు చేసెడుసంభాణంబువలన
నెట్టిగుణవంతుఁడో వాని నెఱుగ వచ్చు
భూషణాంబరములు దాల్చి మూఢజనుఁడు
పెదవివిచ్చిన నందాఁక శోభిలుగాఁదె ?



115. గ్రద్ద, బాణము

కంటఁబడినజంతువును దేనినైనను జంపి తినవలెనని యొక గ్రద్ద కొండకొమ్మమీఁదఁ గూరుచుండి చూచుచుండఁగా, వెనుక నుండి వేటగాఁడొకఁడు దానిని బాణముతోఁగొట్టెను. అదెబ్బచేత

గ్రద్ద తలక్రిందుగాకూలి తనకుగ్రుచ్చుకున్న బాణమువంక జూడఁగా, ఆ బాణముయొక్క పుంఖమునకు తనయీఁకలే కట్టఁబడియున్నట్లు తెలియువచ్చెను. అందుచేత గృధ్రము మరణసమయమునందు తనకుఁ గలుగుచున్న శరవేదనకంటె తనశరీరమునఁబుట్టిన యీఁకయే తన చావునకు మూల మయిన బాణమును జేరియున్నదను విచారమే యెక్కువ వ్యథ పెట్టఁగా దేహము త్యజించెను.

గీ. ఇడుములకు నాత్మదోషంబె హేతు వైన
గష్టము మఱింత యధికంబుగాఁగ దోఁచు.
బహువిపత్తులు తనవల్ల వచ్చుఁగానఁ
దెలిసి జనుఁ డప్రమత్తుఁడై మెలఁగవలయు.

---

116. సోమరిగుజ్జుమఁ, బరుపెత్తుకొన్నగాడిద

ఒకఁడు తనవస్తువుల నన్నిటిని గాడిదమీఁదవేసి మోపించుకొని దానివెంట వట్టిగుజ్జుమును నడిపించుకొని తనయూరికి పోవుచుండెను. శక్తికిమించిన యాబరువును మోయలేక తూలుచు గాడిద తనబరువులోఁ గొంతవహించి సాయముచేయవలసినదని గుజ్జుమును వేఁడుకొనెను. గుజ్జుము దుస్వభావముగలది యగుటచేత దానిప్రార్థన యంగీకరింపక నిరాకరించెను. అందుపయిని గాడిద యెంతోకష్టముతో మఱికొంతదూరము కాళ్ళీడ్చుకొనుచు నడచి దుర్భరమయిన యాభారమునకు సహింపలేక వగర్చుచు మార్గమధ్యమున ముందుకుఁ గూలఁబడి ప్రాణములు విడిచెను. అప్పుడు యజమానుఁడు తనగాడిద చచ్చుటచూచి దుఃఖపడి దానిమీఁది బరువంతయుఁదీసి గుజ్జుము మీఁద వేయుటయేకాక చచ్చినగాడిదయొక్క చర్మమొలిచి దానిని సహితము పయినివేసి యాగుజ్జుమును తోలుకొనిపోయెను. అందు

వలన గుబ్బము తనతోడిజంతువునకు కొంచెము తోడుచూప ప్రాలు
మాలిన తప్పిదమునకు శిక్షగా కెట్టింపుభారమునువహించి శ్రమపడ
వలసినదయ్యెను.

గీ. శ్రమములోనున్నవానికి సాయమదనఁ
జేయకున్నను దుద కెంతో చేటు వచ్చు.
కావున నరుండు కొంతస్వకార్యపరత
విడిచి తోడివారికిఁ దోడు పడఁగవలయు.

---

117. దొంగ

ఒకనాఁటి యర్ధరాత్రమందు కొందఱుదొంగలు వచ్చి యొక యింటికి కన్నముపేయుచుండఁగా, కావలికుక్క వారినిజూచిమొఱుగ నారంభించెను. అప్పుడు దొంగలలో నొకఁడు కుక్క నోరడఁచుట కయి రొట్టెముక్కయొకటి దానిముందు విసరివై చెను. అకుక్కదానిని పుచ్చుకొనక "ఓచోరులారా! నే నెప్పుడును లంచమున కాశపడి నాయజమానునికి ద్రోహముచేయుస్వభావము కలవాఁడను గాను. అంతేకాక నేఁ డీచిన్నరొట్టెముక్క నిమిత్తమయి నాభావిసుఖమును స్వాతంత్ర్యమును మీకు విక్రయించి యెల్లకాలము కష్టమనుభవించు టకు నే నంతబుద్ధిహీనుఁడను గాను. మీరు నాయజమానునికొంపఁ గూల్చినతరువాత ఱేపటినుండి యిఁక నన్ను పోషించువారెవ్వరు? అని మఱింతబిగ్గరగా మొఱిగి యింటివారిని లేపి నొంగలను పట్టి యిచ్చెను.

గీ. స్వచ్ఛవృత్తియె సర్వార్థసాధకంబు
కావున జనుండు నిమిషసౌఖ్యంబుకొఱకు
లంచమును గ్రహించి యతిహేయలాభ మొంది
చెఱుచుకోరాదు ఘనతయు స్థిరయశంబు.

---

118. నక్క, నాటకశాల

ఒకనక్క యాహారనిమిత్త మందందు తిరిగి యొక్కడను మేత దొరకక పోయిపోయి తుద కొకనాటకశాలలో ప్రవేశించెను. నాటకులు వేషములు వేసుకొనునప్పుడు మొగములకు తగిలించుకొను కాగితపుతలలు కొన్ని దాని కక్కడ కనబడగాం పయిరంగులను జూచి యవి నిజమయిన తలలని భ్రమించి వానిలోపలి మెదడు భక్షింపవచ్చునని సంతోషించి చెంతకుబోయి కాలితో వానిని కదలించిచూచెను. కదలింపగానే యవి యంతస్సారము లేనివయి లొటలొటమని ధ్వనిచేయగా, నక్క విచారపడి "ఈశిరస్సులు పయికెంతో యందముగా నున్నవి. అయినను లోపల నెంతవెదకినను మేదస్సుమాత్ర మావగింజంతయు కంటబడకున్నది." అని పలికి యుస్సురని యందుండి వెడలిపోయెను.

గీ. ఈప్రపంచనాటకశాల లెల్లయెడల
సతతము నటించుచుండు నసంఖ్యజనులు
ప్రజలఁ బలువేషముల భ్రమఁజుచున్న
సార మెచట లోపలలేనివారె సుమ్ము.

---

119. గుఱ్ఱము, సింహము

సింహ మొకబలసిన గుఱ్ఱముమీఁద కన్నువేసి దానినేలాగున నైనఁ దనపొట్టనుబెట్టుకోవలెనని తలఁచెనుగాని దానిని పట్టుకొను మార్గ మేదియు తోఁచినదికాదు. అయినను కొంతసే పాలోచించి యాసింహము గుఱ్ఱమును తనయొద్ద కాకర్షింపఁదగినయుపాయ మొకటి యూహించి, తాను సకలమూలికలను దెలిసినఘనవైద్యుఁడ ననియు సమస్తజంతువులయొక్కయు సర్వవ్యాధులను నివారణము

చేయఁగలుగుదు ననియు ప్రకటనచేసెను. జంతువులను సులభముగా తనగర్భముఁ జొప్పింపఁగలుగుటకు పన్ని యుండునని యూహాయో పాయముయొక్క యుద్దేశమును గుఱ్ఱము గ్రహించి, మాయకుఁదగిన ప్రతిమాయపన్ని యాయభినవవైద్యునిరోగము ముందుగా కుదిర్చి గర్వభంగము చేయవలెనని నిశ్చయించుకొని, తా నేమియు ననుమానపడక యూవర్తనమును నమ్మినట్లు నటించి యెడమకాలిలో ముల్లువిరిగిన ట్లభినయించి కుంటుచు మెల్లగా సింహాముయొద్దకునడిచి, తనకుమరణవేదనకలిగించుచున్న ముల్లుతీసి కాలికిమందు వేయవలసిన దని వెనుకకాలుచాచెను. సింహముత్తరణమే వైద్యము చేయుటకంగీకరించిదగ్గఱకువచ్చి కాలుచాపుమనిగుఱ్ఱమునడిగెను. గుఱ్ఱము వెనుకవంకతిరిగి తనవెనుకటికాలొకటి పయికెత్తిచూపి, సింహముకాలు పట్టుకొని శోధించుటకయి ముందుకుజరుగుచున్న సమయములో వెనుకటి కాళ్ళతో సత్తువకొలదినెత్తి పైకెగిరి దిమ్మెక్కిపడునట్లుగా దాని మొగముమీఁద నొక్కతన్నుతన్ని, సింహము వెనుక కొఱిగి క్రిందబడి కొట్టుకొనుచున్న సమయములో తన్నువంచించి చంపఁదలఁచుకొన్న దానిని తానేవంచింపఁ గలిగితినన్న సంతోషముచేత సకిలించుచు కాలికొలదిని పరుగెత్తి యదృశ్యమయ్యెను.

గీ. అవని నంగిటబెల్లంబు నాత్మవిషముఁ
బెట్టుకొనితేనెమాటలు వెలికిఁ బలికి
పరుల వంచింప నెంచెడుపాపరతులు
కడకుఁ దమమోసములఁ దామె చెడుదు రెపుడు.

---

120 ముసలివాడు, మృత్యుదేవత

బలహీనుఁడయిన యొక బీదముసలివాఁడు తనయూరిచేరువ
నున్న యడవికిబోయి చితుకులేఱి మోపుకట్టుకొని నెత్తిమీఁదఁబెట్టు
కొని యింటికి మరల వచ్చుచుండెను. ఎండదెబ్బచేతను దారినడచిన
బడలికచేతను ముసలివాఁడలసిపోయి యాకట్టులమోపు మోయలేక
కొంతదారిసాగినతరువాత క్రిందఁబడవైచి నేలమీఁద చతికిలఁబడి
రోఁజుచువిసుగుచేత "ఓమృత్యుదేవతా! నీవొక్కసారివచ్చి నాశ్రమ
నివారణముచేయుము"అని మృత్యువును పిలిచెను. ఆమాటలు పలు
కఁగానే మృత్యుదేవత వానివద్దకువచ్చి "ఓవృద్ధుడా! నన్నేలపిలిచి
నావు?నావలన నీకేమి కావలెను?" అని యడిగెను. ఆవృద్ధుఁడు
మృత్యువు తనకంతసమీపములో నున్నదనియెఱుఁగక మృత్యుదేవత
సన్నిహితురాలు కాఁగానే భయముచేత వడవడవడఁకుచు "అమ్మా!
ఈకట్టులమోపు నానెత్తిమీఁదినుండి జాఱిపడినందున ముసలితనము
వలనఁ గలిగిన బలహీనతను బట్టి మరల నేనిది నెత్తిమీఁది కెత్తుకో
లేక నిన్నుఁ బిలిచినాను. ఇంతకంటె నీవలన నాకు మఱియేమియు
నక్కఱలేదు." అని వాఁడుత్తరమిచ్చెను.

గీ. కొంత శ్రమకల్గఁగనె చావు కోరుకొనుచు
మరణ మనఁగానె వెఱతురు మనుజు లిలను.
మరణమునుగోరక నరుండు మరణ మొదవ
భయపడనిసాధువర్తన వఱిల వలయు.

---

121. గొడ్డిద, గుఱ్ఱము

ఒకవర్తకుఁడు తనగాడిదమీఁద రెండు బొచ్చుమూటలును,
గుఱ్ఱముమీఁద రెండుప్పుమూటలును వేసి తనగ్రామమునకు తోలు
కొనిపోవుచుండెను. ఇట్లు పోవుచుండఁగా నడుమ నొకకాలువ యడ్డ
మువచ్చెను. ఆరెండుజంతువులును నీటిలోదిగినదుచుచుండఁగాగుఱ్ఱము

దిగినవైపున నీరు మిక్కిల లోతుగా నున్నందున తడిసి మూటల లోని యుప్పు గొంత కరిగి మూటలు తేలికయ్యెను. ఇట్లువి రెండును కాలువదాటి మరల మెట్టను నడుచుచుండగా గుఱ్ఱముతనమూట తేలికగుటయు తేలికయిన కారణమును మెల్లగా గాడిదతోజెప్పెను. అదివిని గాడిద తన మూటలను కూడ తేలికచేసికోవలెనని తలచి కొంతదూరము సాగినతరువాత మటియొకకాలువ కనబడగానే దాని లోదిగి బుద్ధిపూర్వకముగా తనవీపుమోదిమూటలను నీటిలోముంచి వేసెను. గాడిద యనుకొన్నట్లు నీళ్ళలోముంచుటవేత బొచ్చుమూటలు తేలికకాక మటింతె బరు వెక్కినందున, అది యామూటలు మోచుకొని నడువలేక చచ్చెను.

గీ. సరిగ యోచించి, యితరులు సలుపునట్టి
కార్యములమేలుకీడులు కనగలేక,
యన్యు లొనరించునట్లు చేయంగ బూన
నష్టమె పొసంగు లాభంబునకును మాఱు.



122. గుడ్లగూబ

మధ్యాహ్నసమయమునం దొకగుడ్లగూబ తోటలలోనుండి వెడలివచ్చి యొకకొమ్మమీదం గూర్చుండి, అద్భుతముగా వెలుగు

చున్న సూర్యబింబమువంక జూచి యిట్లు ప్రలపింప మొదలుపెట్టెను. "ఓహో! ఈసూర్యకిరణము లెంత పనికిమాలినవిగా నున్నవి! కన్ను లు మిఱుమిట్లుకొలిపి యెలుకలు మొదలయినవానిని కనబడకుండ జేయుట తప్ప నా కీసూర్యప్రకాశమువలన లేశమును ప్రయోజనము కానరాకున్నది. ఇటువంటి నిష్ప్రయోజనకరమయిన సూర్యబింబ మును దేవుడేలచేసెనో నేనూహింప జాలకున్నాను. పగలుకూడ చీకటియున్నపక్షమున, ఎంతోమనోహరముగా నుండును!"—అని తలపోయుచుండగా చేరువకొమ్మమీదికి వచ్చుచున్న గరుడపక్షి యీమాటలువిని "ఓబుద్ధిహీనుడా! సూర్యబింబమేమి ప్రయోజనము కొఱకు చేయబడినదో తెలిసికోక జాలక నిష్కారణముగా నేల దూషించెదవు? ఉన్నలోపమంతయు నీకన్నులలోనున్నదికాని సూర్య బింబములో నెంతమాత్రమును లేదు. గుడ్లగూబ యెలుకలను పట్టు కోలేక పోవునని, నీమూలమున లోకమంతయు కన్నులున్నప్రయో జన మనుభవింపకుండవలెనని కోరుచున్నావా? నీవు పనికిమాలిన దనుకొనుచున్న సూర్యబింబము లోకమున కంతకును పరమప్రయో జనకరముగా నున్నది. బుద్ధిహీనులుతప్ప లోకములో మఱియెవ్వ రును తామేబుద్ధిమంతులమని తలచుకోరు." అని బుద్ధి చెప్పెను.

గీ. ధారుణిని దామె కడుగొప్పవార మనియు
దమకుఁ గొఱగానిదెల్ల వ్యర్థంబె యనియు
భావమునఁ దలంపక యెల్లవారికొఱకు
నీశ్వరుఁడు సృష్టిచేసెనం చెఱుఁగ వలయు.

---

123. కోతి, నక్క

ఒకపర్యాయము మృగరాజయినసింహము మృతినొందఁగా, అరణ్యమునందుగల జంతువు లన్నియు మృగరాజు నేర్పచుఱుకొనుట కయి సభచేసి యొకవాసరపతిని మృగరాజమున కభిషిక్తుని జేసెను.

మృగరాజ్యాధికారము నిమిత్తమయి ప్రయత్నముచేసిన జంతువులలో నొకటియయిన నక్కమర్కటమును రాజునుగాఁ జేయుటచేత లోపల మిక్కిలి కోపముగలదయి పయి కాకోపమేమియుఁ గనఁబడనీక యడఁచుకొని నవ్వుమొగముతో తిన్నగా క్రొత్తరాజువద్దకుఁ బోయి యేకాంతదర్శనము చేసి నమస్కరించి, "దేవా! నేనిప్పుడొకధన నిక్షేపమును జూచి వచ్చినాను. అయినను తనరాష్ట్రములో దొరకిన ధనమంతయు రాజు దయినందున నేను దానిని ముట్టుకోక యీశుభ వార్తను దేవరకు నివేదించుటకయి వచ్చినాను. ఈనిక్షేప మితరుల కంటఁ బడకమునుపే దేవరవారక్కడకువిజయముచేసి చేతికిదక్కించు కొనవలెను. అని మహావినయభక్తులతో విన్నపము చేసెను. అప్పు డాకోతిరాజు ధనాశచేత తననక్కభృత్యునివెంట తత్క్షణమే బయ లుదేఱి ధనమును స్వాధీనము చేసికొనుటకయి నడిచెను. నక్క యీయపూర్వమృగరాజును దూరముగాఁ గొనిపోయి యెలుకలను బట్టుటకయిపెట్టిన యినుపయంత్రము నొకదానిని చూపి యీసందు చేయిపెట్టి తీసినయెడల మాత్రవిడిపోయి ధనము పయికివచ్చునని చెప్పెను. కోఁతి యీమాటనమ్మి యీయంత్రములో చేయిపెట్టఁగానే బెట్టువడలి మీటుపడి చేయియందులో చిక్కుకొని యీడి రాకపో యెను. చేయియూడిరాక బాధపడుచు రాజు "రాజద్రోహీ! ఇది యేమి? ఇట్లు మోసముచేసితివి?" అని కోపపడియడుగఁగా నక్క "ఓవెఱ్ఱిరాజా! ఈయంత్రములో తగులుకొన్న నీవ్రేళ్ళనే నీపు పయికి దీసికొని కాపాడుకోలేనివాఁడవు నీప్రజలయాపదలనుదీర్చి వారి నెట్లు కాపాడఁ గలుగుదువు?"అని రాజు నక్కడవిడిచి తనదారిని బోయెను.

గీ. జనులు ప్రభువుఁగా నొకని జేకొనెదమనపుడు
గుణబలాఢ్యునినే యెఱ్ఱుకొనఁగ వలయు.
తమపనులె చక్కఁబెట్టుకోఁ దగినివారు
పరులకార్యము లేమి చక్కఁబఱుపఁ గలరు?

124. కోడి, కుక్క, నక్క

ఒకకోడియు కుక్కయు మిత్రము లయినందున గలిసి దేశాట
నము చేయు
టకు నిశ్చ
యించుకొని
ప్రయా ణ
మయి బయ
లుదేఱి అడవి
మార్గమున బోవుచు చీకటిపడిన తరువాత కోడి
యొక పెద్దచెట్టుయొక్క పయి కొమ్మమీది కెక్కి
కూరుచుండి కూరుచుండగా కుక్క దాని క్రింది
తొఱ్ఱలో శయనించెను. ఇట్లా రెండును రాత్రిగడపిన
తరువాత తెల్లవాఱుజామున కోడి ముందుగా నిద్ర
లేచి వాడుక ప్రకారముగా బిగ్గరగా కూయ మొదలు
పెట్టెను. ఆకూత చెవి సోకగానే యొకనక్క యా
కోడిని ప్రాతఃకాలభోజనమున కుపయోగింపవలెనన్న
యుద్దేశము
తో మెల్లగా
చెట్టు సమీప
మునకు వచ్చి
పైవంక జూచి
"మిత్రుడా
కర్ణరసాయన

ముగా వినఁబడిన నీపాట నాహృదయమును కరఁగించి నీమీఁద నవ్యాజానురాగము పుట్టించినందున, నీదర్శనమపేక్షించి నేనిప్పుడింత దూరము నడచి వచ్చినాను. నాకొక్కసారి నీయాలింగన సౌఖ్యమిచ్చి నన్ను ధన్యునిజేయుము." అని వేఁడుకొనెను. కోడి దాని మాయమాటలు విని యనుమానపడి "మిత్రుఁడా! నీవింతదూరము నన్ను వెదకుకొనుచు వచ్చినందునకై నాకు పరమానందము కలిగినది. నీవు దయచేసి చెట్టుయొక్క వెనుకవైపునకుఁ బోయి తొట్టిలో నిద్రించుచున్న ద్వారపాలకుని లేపిన పక్షమున, నీకాతఁడు పయికి వచ్చుటకు దారి చూపును." అని చెప్పెను. ఆమాటలువిని నక్క చెట్టుయొక్క తొట్టివద్దకుఁ బోయి పిలుచునప్పటికి లోపలనుండి కుక్క లేచివచ్చి దానివీఁది కుతికి గొంతుకొఱికి చంపివేసెను.

గీ. స్వప్రయోజనపరతతో సరసఁ జేరి
యాత్మలోపల లేని నెయ్యంబు నెఱపి,
యిచ్చకములాడునట్టి నిశ్శేతు కాప
వదుల నమ్మక మెలఁకువ పడఁగ వలయు.

---

125. కాకి, పావురము

పెంచినవాఁడు ప్రతిదినము వేసెడు మేత తిని యొకరి యింట పావురములు సుఖపడుచుండుటఁ చూచి చేరువ చెట్టుమీఁద నున్న కాకి వానిలోఁ గూడి తాను సుఖపడవలెనని తలఁచి, వానివలె కనఁ బడుటకయి తెక్కలకు తెల్లరంగు వేసికొని తన బంధువులను విడిచి సంజవేళను బోయి పావురపు గూటిలోఁ బ్రవేశించెను. పావురములు చీఁకటిలో నానవాలు పట్టలేక తమలోనికి రానిచ్చినందున కాకి యారాత్రి సుఖముగా వానితో భోజనముచేసి పవ్వళించి యూర

కుండక, తాను వానిని మోసపుచ్చితిని గదా యన్న సంతోషము చేత తన్ను మఱచి యుత్సాహముతో పాటపాడ నారంభించెను. ఆకంఠస్వరము చెవినిబడఁగానే యది తమలోని పక్షికాదని తెలిసికొని పావురము లాకాకిని తన్ని పొడిచి తమలో నుండి వెడలనడఁచెను. కాకి దెబ్బలకు భయపడి యక్కడ నుండి వెడలి మరల తన వారిలోఁ జేరుట కయి కాకులవద్దకు పరుగెత్తెను. కాకులు దాని తెక్కలమొక్క తెల్లరంగును జూచి యది స్వజాతిపక్షి కాదనుకొని దానిని తమలోనికి రానియ్యక తఱిమివేసెను. తన యవివేకముచేత కాకి యిట్లు లేనిపోనికష్టమును తెచ్చికొని యుభయభ్రష్టమయ్యెను.

గీ. స్వసుఖలబ్ధికై మాయలు పన్నువాఁడు
దుర్దశలె పొందు మితిలేక తుట్టతుదకు
ప్రజలు పయివేషములఁ దొల్త భ్రమము గొన్నఁ
దెలిసికొందురు పిదపఁ జేష్టలనుబట్టి


---

126. గ్రద్ద, పిల్లి, పంది

ఒక పెద్ద చెట్టుయొక్క కొన కొమ్మలలో నూడు కట్టుకొని గ్రద్దయొకటి వాసముచేయుచుండెను; చెట్టుకు నడిభాగమునందున్న తొఱ్ఱలో నొకయడవిపిల్లి కాపురముండెను; చెట్టుయొక్క యడుగున బోలుగా నున్న భాగములో పందియొకటి తన పిల్లలతో నివసించుచుండెను. అవి యన్నియుఁ కలిసి కొంతకాలము సుఖముగానే యుండెను గాని యట్లు తరువాత పిల్లియొక కుతంత్రము పన్ని సహవాసుల సౌఖ్యమునకు భంగము గలుగఁజేసెను. ఒకనాఁ డాపిల్లి చెట్టుపయికిఁబ్రాకి గృధ్రమువద్దకుఁ బోయి మెల్లఁగా దాసిచెవిలో "మిత్రమా! చెట్టుక్రింది పంది యేమిచేయుచున్నదో చూచినావా? అది చెట్టుచుట్టును త్రవ్వి వ్రేళ్ళ నన్నిటిని పెల్లగించివేయుచున్నది.

ఇట్లు త్రవ్వంగా చెట్లు కూలినపడుమున మనము లే నప్పుడు మన పిల్లలకు హానిచేయవలె నన్న ద్రోహచింతతోనే యది యీపని చేయుచున్న దని నా కిప్పుడు తోచుచున్నది. కాబట్టి యిల్లువిడువక నెలదినములవఱకును నీవు సదా దానిని కనిపెట్టి చూచుచుండవలయును." అని చెప్పెను. ఆమాటలు నమ్మి భయపడి గ్రద్ద తన గూడు విడువక యాహారనిద్రలు మాని దివారాత్రములు కాచుకొని యుండెను. అంతట పిల్లి మెల్లగా చెట్టు దిగి వచ్చి దీనముఖముతో పందిమొద్దకుఁ బోయి యేకాంతముగా "మిత్రమా! నీ వీదిన మిల్లు విడిచి బయట పోఁగూడదు. నేఁడు నీ వావలికిఁ బోఁగానే నీపిల్లలలో నొకదానిని తెచ్చి కుడువఁ బెట్టెద నని చెట్టుపయి నున్న పాడుగ్రద్ద తనపిల్లలతో మెల్లగాఁ జెప్పుచుండఁగాఁ గొన్నిమాట లిప్పుడు నా చెవిని బడినవి. ఈసంగతి ముందుగా నీకుఁ దెలియఁజేయుట మంచి దని సహవాసదోషముచేత నీయొద్దకు పరుగెత్తుకొనివచ్చినాను. నేను వేగిరము నాయింటికిఁ బోవలెను. ఈలోపల గ్రద్ద నాపిల్లల కేమి మోసము తెచ్చునో యని భయమగుచున్నది." అని యచట నిలు వక పయికిఁ బోయెను. ఈకుత్సితవాక్యములను నమ్మి తనపిల్లలకు గ్రద్ద యేమిహానిచేయునో యని క్రింద పందియు, తనపిల్లలకు పంది యేమిహానిచేయునో యని పయిని గ్రద్దయు, తమనివాసములు వదలక యక్కడనే కేయింబగళ్లు కాచుకొని యుండుటచేత పస్తుపడిక్రుశించి కొన్నిదినములలో గృధ్రవరాహములు చావఁగా మాయలమాఱి పిల్లి వానిపిల్లలను తానును తనపిల్లలును జేరి భక్షింపఁ జొచ్చెను.

గీ. వారియొద్దఁ గొన్నియుఁ గొన్ని వీరియొద్దఁ
జెప్పి చెడఁగొట్టుదురు ఖలుల్ చెలులసుఖము
కావునను బుద్ధిమంతులు కపటు లైన
పొరుగువారిమాటలు త్రోచి పుచ్చవలయు.



127. గాడిద, కుక్క, తోడేలు

ఆఁకలిగొనియున్న కుక్కను, బరువువేసినగాడిదను దనవెంటఁ గొని యొకపాంథుఁడు దారిప్రయాణముచేయు చుండెను. కొంత దూరము పోయినతరువాత వాఁడలసి యొకచోట తనగాడిదను కుక్కను నిలిపి తా నొకచెట్టుక్రింద పరుండి హాయిగా నిద్రపోయెను. అంతట గాడిద చేరువనున్నపొదలు మొదలయినవి మేయుచుండెను. కుక్కమాత్ర మాఁకలిచేత బాధపడుచు దాపునఁ గూరుచుండి గాడిదను జూచి "చెలికాఁడా! నీ వొక్కసారి వంగి నానిమిత్తమయి నీవీపుమీఁద వేసియున్న యన్నము కొంచెమునన్ను తీసికోనిమ్ము." అని యడిగెను. గాడిద దానిమాటలు పెడచెవిని బెట్టి యది యెన్ని విధములఁ బ్రార్థించినను వినక తాను గడ్డి తినుచు "మనయజమానుఁడు నిద్రలేచినదాఁక నీవు కొంచెముసే పోపికపట్టవచ్చును. అతఁడు లేచి మూటతీసి నీయన్నము నీకు పెట్టక మానఁడులే. ఇంతలో తొందరపడకు." అని కసరెను. ఇంతలో నొకతోడేలు చేరువయుడవిలోనుండివచ్చి గాడిదమీఁది కుఱికి గొంతు పట్టుకొనెను. అప్పుడా గాడిద "చెలికాఁడా! రమ్ము రమ్ము. శీఘ్రముగా వచ్చి తోడుపడి

కీనిని విడిపింపుము" అని కుక్కను పిలిచెను. "మన యజమానుఁడు నిద్రలేచినదాఁక నీవు కొంచెముసే పోపిక పట్టవచ్చును. అతఁడు లేచి నీకు తోడుపడకమానఁడులే. ఇంతలో తొందరపడబోకు. అని పలికి కుక్క యక్కడనుండి కదలకుండెను. ఈమాట లనుచుండఁగానే తోడేలు గాడిదను గొంతు కొఱికి చంపివేసెను.

గీ. ఒక్కచోటను గొలువులో నుండువాఁడు
సాకులను జెప్పి తగువేళ సాయపడక
తాము తప్పించుకొనఁ బ్రయత్నంబు పడక
యెండొరులకును దోడ్పడుచుండ వలయు.

---

128. తోడేలు, మేకపిల్ల

ఒక మేఁకపిల్ల యిటి నడికొప్పుమీఁది కెక్కి కూరుచుండి యూదారిని తోడే లొకటి పోవుచుండఁగా దానిని పిలిచి యనేక దుర్భాషలాడి తిట్టెను. ఆమాటలు విని తోడేలు తలయెత్తి పయికిఁ జూచి "ఓరిదుష్టుడా! ఈమాటలవలన నన్నవమాన పఱుపఁగలిగితి నని యెంచుకొని గర్వపడఁబోకు. ఈమాటలు నీ విప్పుడెక్కియున్న యున్నతస్థలమునుండి వచ్చినవని భావించు చున్నాను గాని నీనోటి నుండి వచ్చినవని నే నెంచను. అధికుల నవమానపఱిచెడియీమహిమ యీస్థలముది కాని నీది కాదు." అని దానిమాటలు పాటిగాఁ బట్టక తనదారిని బోయెను.

గీ. అల్పుల కతిశయస్థాన మబ్బు నేని,
తూలనాడును రధికులఁ దుచ్ఛమతిని.
తులువమాటలు పలుకుటవలనఁ దమకు
వేఱుహాని లేకున్నను బేరు చెడును.

---

129. దొంగ, పిల్లవాడు

ఒకపిల్లవాఁడు నూతిగట్టునఁ గూరుచుండి యొంటిగా నేడ్చు చుండెను. వానియొద్ద నేమయిననున్న తస్కరింపవలెనని దొంగవాఁ డొకఁడాబాలునియొద్దకుఁబోయి "ఏల యేడ్చుచున్నావు? అని యడిగెను. నూతిలో తొంగి చూచుచుండఁగా నామెడలోనికంటె యూడి నీటిలో పడిపోయినందున నేడ్చుచున్నాను." అని యాబాలకుఁడు చెప్పెను. అప్పు డాచోరుఁడు వానికంఠాభరణమును తా నపహరింప వలె నన్న దురాశచేత తనపయిబట్టలు తీసి యొడ్డునఁబెట్టి చూచు చుండవలసినదని యాబాలునితోఁ జెప్పి నూతిలో దిగి కొంతతడవు తడవులాడి యం దేమియుఁ గానక మరల పయికివచ్చెను. ఇట్లు పయికివచ్చి చూచునప్పటి కక్కడ తనబట్టగాని బట్టలకు కావలి యున్న చిన్నవాఁడుగాని కనఁబడకపోఁగా వాఁడు మోసముచేయ బోయి తానే మోసపోతి నని దుఃఖించుచు నింటికి నడిచెను.

గీ. పరుల మోసముచేసెడువారుకూడఁ
బొగులురుదు తమ్మిఁ బరు లింత మోసపుచ్చ
కడకు వంచన వ్యథ తెచ్చుఁ గానఁ మనుజు
లొండొరుల మోసపుచ్చక యుండ వలయు.


---

130. గొల్లవాడు, కుక్క

ఒకగొల్లవాఁ డొకకుక్కను పెంచి తాను పనిమీఁద పోవలసి నప్పు డెల్లను గొఱ్ఱెలమందకు దానిని కావలిపెట్టి పోవుచుండెను. వాఁడు తన్నెంతో ప్రేమతో పెంచి కాపాడుచున్నను, కొంతకాల మున కాచెడుకుక్క తన యజమానుఁడు దూరముగా పోయినతరు వాత గొఱ్ఱెలలో నొకదానిని పట్టి కటిచి చంపి భక్షించి యజమా

నుఁడు వచ్చునప్పటికి తా నేమియు నెఱుఁగనట్లు తోఁకయాడించుచు నెదురుగాఁ బోవుచుండెను. ఒకటిరెండుసారు లీప్రకారముగా జరిగిన తరువాత తానుపనిమీఁదఁబోయినప్పు డెల్లను గొఱ్ఱెయొకటి తక్కువగుచుండుట కనిపెట్టి యది తనకుక్కపనియే యని తెలిసికొని యా గొల్లవాఁడు దాని నురిపెట్టి చంపి చెట్టుకు వ్రేలాడదీయవలెనని నిశ్చయించి మెడకు త్రాడు తగిలింపఁబోఁగా, కుక్క వానిని జూచి "ప్రతిదినమును గొఱ్ఱెలనెత్తుకొనిపోయి చంపి భక్షించుచుండెడు తోడేలును విడిచిపెట్టి యెప్పుడో యొకసారి యొకగొఱ్ఱె నెత్తుకొని పోయెడు నన్నేల కరుణమాలిచంపెదవు? పెంచిన ప్రేమచేత నైనను నాప్రాణములు రక్షింపుము," అని వేఁడుకొనెను. అందుమీఁద గొల్ల వాఁడు "నీవిప్పుడు చెప్పినది నిజమే. అయినను తోడేలుకంటె నీవే యధికశిక్ష కర్హుండవు. తోడేలు గొఱ్ఱెలకు శత్రువని యెఱిఁగినందున నేను దానిని వారించుటకై యెప్పుడును కనుగలిగియుందును. నీవో గొఱ్ఱెలను కాచుపనికి నియమింపఁబడి యీపని నిమిత్తమే పోషింపఁ బడుచున్నందున నేను నిన్ను నమ్మి గొఱ్ఱెలను నీకప్పగించి యేమఱి యుందును. అందుచేత నీవు చేసినయీస్వామిద్రోహ మెంతమాత్ర మును క్షమింపఁదగినది కాదు." అని చెప్పి దాని నురితీసెను.

గీ. పగతుఁ డొనరించు ఘోరపాపంబుకంటె
భటునివిశ్వాసఘాత మల్పమె యఘంబు.
చేరినమ్మినమిత్రునిఁ జెఱుచువాఁడు
ఘోరపాతకికంటెను క్రూరతరుఁడు.



131. కుక్క మొసలి

కుక్కయొకటి గొప్పనదియొడ్డుననుండి పరుగెత్తుచు దప్పిక యయినందున నీరుత్రాగవలెననియెంతో యభిలాషకలదయినను నదిలోని మొసళ్ళను దలంచుకొని నీటిలోదిగుటకు భయపడి పయినుండియే మూతిచాచి నడుమనడుమ కొంచెమునీరు కతుకుచు పరుగిడంజొచ్చెను. అప్పు డొకమొసలి దానిజాడ కనిపట్టి నీటిపయికి తలయెత్తి "మిత్రుండా! నీవంతతొందరపడి పరుగెత్తుచున్నావేమి? ఎంతోకాలమునుండి నేను నీతో చెలిమిచేయవలయునని మనసుపడియున్నాను. దైవమిప్పుడు నిన్ను నాసమీపమునకుం దెచ్చినందున నీవు నామనోరథమును సఫలముచేసితివా మహానందభరితుండనయ్యెదను" అని కుక్కను పలుకరించెను. "నీవు నాయెడలం జూపిన గౌరవమున కెంతో సంతోషించినాను. నేనిప్పు డింతతొందరపడి పరుగెత్తుచున్నది నీవంటియాప్తులను తప్పించుకొనుట నిమిత్తమే" అని యుత్తరమిచ్చి కుక్క యచ్చట నిలువక ముందుకు పరుగెత్తెను.

గీ. సఖుల మని చేరుకుజనులసంగమంబు
ననయము వివేకి తప్పించునొనఁగవలయు.
దుష్టతతితోడి సాంగత్యదోషమునను
సాధులకు సర్వకష్టముల్ సంభవించు.

132 త్రోడేలు. మేక

ఒకమేక పర్వతశిఖరమునందు విషమప్రదేశమున మేయు చుండఁగాఁ జూచి త్రోడేలు దాని నేలాగునైనఁ దనపాటను బెట్టుకో వలెనని యాలోచించి తానక్కడకు పోలేమికి విచారపడి మేకనుపిలిచి మంచి మాటలతో "ఓ వెఱ్ఱి దానా! అటువంటి రెండుగొడుకు చోట మేత మేయుటకయి కొండమీఁదికేల యెక్కినావు? అక్కడనుండి కొంచెము కాలు జాఱిపడిన పక్షమున నీతల నూఱువక్కలగును. ఆయపాయస్థలమును విడిచి శీఘ్రముగా క్రిందికి దిగివచ్చి హాయిగా నిరపాయకరమైన యీ బయలియందున్న తీయనిపొదలు మేయరాదా?"



అని యడిగెను. "నీవు చెప్పిన మాటలన్నియు మంచివిగానే యున్నవి. అయినను నీమాటలు నమ్మి నేనిప్పుడు క్రిందికెరాఁజాలను నాదృష్టికి నీవిప్పుడొకలిగొని యున్నట్లు కనఁబడుచున్నావు. కాఁబట్టి నీవున్నచో నెంత సుఖప్రదమైనదైనను సాహసముచేసి వచ్చుటకు నాకు బుద్ధిపుట్టకున్నది," అని చెప్పి మేక యక్కడనేయుండెను. అంతట మేక తన మాయలోఁ బడనందునకయి చింతిల్లి నిరాశచేసికొని త్రోడేలు తన దారిని బోయెను.

గీ. చెప్పుహితబోధ మంచిదై యొప్పుచున్న
నదియె స్వప్రయోజనపరుఁ డైనయట్టి
వంచకునినోటినుండి వెల్వడియెనేని
జాగరూకత వలయు నాచరణమందు.


---

133. వైద్యుడు, అంధురాలు

ఒక వృద్ధురా లంధురా లయినందున వైద్యుని నొకనిఁ దన యింటికిఁ బిలిపించి తన నేత్రములు బాగుచేసినపక్షమున కొంతసొమ్మిచ్చునట్లును బాగుచేయకపోయిన పక్షమున నేమియు నియ్యనక్కఱలేకుండునట్లును మధ్యవర్తులవద్ద నిర్ణయము చేసెను. ఈయేర్పాటుచేసికొన్నతరువాత ప్రతిదినమును వైద్యుఁడామెయింటికిఁ బోయి కన్నులకుఁ గాటుకవేసి, ఆమె గ్రుడ్డిదయి చూడలేకపోవుట చేత నేదోయొకవస్తువును చేతఁబట్టుకొని పోవుచువచ్చెను. ఇంటఁగల వస్తువు లన్నియు కడతేరునప్పటి కావైద్యుఁ డామెకన్నులు కుదిర్చి, తనకిచ్చెదనన్న బహుమాన మివ్వని యడిగెను. ఆమె మరల దృష్టిబలము పొంది తనసొత్తును జూచుకోఁగలుగునప్పటి కింట నొకవస్తువును కంటికి కనఁబడనందున వైద్యునికిచ్చుటకుఁ దనయొద్ద నేమియు లేదని చెప్పెను. అప్పు డావైద్యుఁడు తనకు రావలసిన యొక్కముని మిత్త మధికారులయొద్ద నభియోగము తేఁగా ఆవృద్ధాంగన ధర్మసభకుఁ బోయి "ఓధర్మాధికారులారా! నాకు దృష్టి యెప్పటియట్లు వచ్చినపక్షమునఁ గొంతసొమ్మితని కిచ్చుటకును నాయంధత్వము బాగుపడనిపక్షమున నేనీతనికేమియు నియ్యకుండుటకును నేనొప్పుకొని నేత్రచికిత్స చేయించుకొన్నమాట వాస్తవమే. నాకన్నులు కుదిరినవని యీతఁడు చెప్పుచున్నాఁడు. నాకన్నులు బాగుపడనే లేదని నే ననుకొనుచున్నాను. నాకన్ను లీఘనుఁడు బాగుచేయుట కారంభింపకముందు మాయింట నెన్నోవస్తువులను నేను చూచు

చుండెడిదానను; ఇత్తఁడిప్పుడు నా యంధత్వముపోయి నా కన్నులు బాగుపడినవని దృఢముగా చెప్పుచున్నను నాకంటి కిప్పుడు నాపూర్వపు వస్తువులలో నొక్కటియుఁ గానఁబడకున్నది. నే నీయనకు నిర్ణయించు కొన్న సొమ్మిన్నియ్యవలయునో లేదో ధర్మాధికారు లయిన మీరే నిర్ణయించి చెప్పుఁడు.'' అని విన్నపముచేసెను. అప్పుడు నభవా రామెవస్తువుల నతఁడు దొంగలించినాఁడని తెలిసికొని యతఁడు తెచ్చిన యభియోగము కొట్టివేసి నలుగురిలో నతని నవమానపఱిచి పంపివేసిరి:

గీ. న్యాయమార్గంబుచేత ధనార్జనంబు
చేయుటకు మాటు మోసంబు చేయునేని,
గౌరవము గోలుపడి సరివారిలోనఁ
బండితుండైన నా నవ్వుఁబాలు పొందు.



134. తల్లి, పిల్లవాఁడు

ఒకపిల్లవాఁడు పాఠశాలలో మటియొక బాలునియొక్క పుస్తకము నొకదానిని దొంగిలించి తెచ్చి తల్లిచేతి కిచ్చెను. దొంగపని

చేసినంమకు తల్లి వానిని శిక్షింపక వానిశక్తిని మెచ్చుకొని తల్లి తన కొడు కెంతో ఘనకార్యము చేసినాఁడని సంతోషించి వానికొక నా రింజపండు బహుమానము చేసెను. ఈ ప్రోత్సాహముచేత వాఁడు ధైర్యము తెచ్చుకొని యప్పుడప్పుడు పొరుగువారి వస్తువులను వా రేమఱియున్నప్పుడెల్లను తస్కరించి తెచ్చితల్లికిచ్చుచుక్రమక్రనుముగా చౌర్యవిద్యయందు గడితేఱి తుదకు పరిపూర్ణపండితుఁ డయి పెద్దవాఁ డయినతరువాత నొకరియింట బందిపోటు దొంగతనము చేసెను. అప్పుడు రాజభటులు వానిని పట్టుకొని దండనాధికారి కొప్పగింపఁగా నతఁడు విమర్శించి వానికి మరణదండనము విధించెను. ఆశిక్షను జరు పుటకు చేతులు వెనుకకు విఱిచికట్టి వానిని తలారు లురికొయ్యవద్దకు తీసికొనిపోఁగా వేడుక చూచుటకొఱకు గుంపులు గుంపులుగా వచ్చిన పౌరజనులతోఁ గలసి యక్కడకు వానితల్లికూడ వచ్చి క్రిందఁబడి పొరలుచు మొమ్ము మోఁదుకొనుచు కొడుకునిమిత్తము పెద్దపెట్టున నేడ్వఁజొచ్చెను. తననిమిత్త మట్లు నేలఁ బడి విలపించుచున్న తల్లిని జూచి వాఁడు తనతల్లి చెవిలో నొక్కమాట చెప్పివచ్చుట కనుజ్ఞ యియ్యవలసినదని యధికారులను వేఁడుకొని వారి సెలవుపొంది రాజ భటులవెంట తిన్నగా తల్లియొద్దకు నడిచి, చూచువారందఱును తల్లి తోనేదో యేకాంత మాడుచున్నాఁడని తలఁచుచుండఁగా తల్లి చెవి రెండుపండ్లసందునను బెట్టి కఱుక్కునకొఱికి ముక్క యూడఁదీసెను. అబాధకు సహింపలేక తల్లి మఱింతబిగ్గరగా నేడ్చుచు చెవినుండి నెత్తురు వఱదలుగట్ట మూఁకలలోఁబడి పరుగులెత్తఁ జొచ్చెను. అప్పు డక్కడ నున్నవారందఱును వానిధైర్యమున కాశ్చర్యపడి మహా కోపముతో వానినిజూచి "ఓరిపాపాత్ముఁడా! ఈవఱ కొకఘోరపాత కముచేసి యురిశిక్ష ననుభవింపఁ బోవుచుండియు బుద్ధిలేక యీ నన్ను మను కన్నతల్లి చెవులు క్రొత్తపాపమేలకట్టుకొన్నావు?"

అని యడిగి వానిని నానావిధముల దూషింపసాగిరి. అందుమీఁద వాఁడాపౌరబృందమునుజూచి "అయ్యలారా! నామనవి యొక్కటి చిత్తగింపుడు. నేను నాచిన్ననాడు బడిదినములలో నొకబాలుని పుస్తకమును లాంగిలించి తెచ్చి తనచేతికిచ్చినప్పు డీముండ నన్నుమెచ్చుకొని బహుమానమిచ్చి ప్రోత్సాహపఱుపక నా కప్పుడే తగిన దండన చేసియుండిన పక్షమున నా కిప్పు డీగతి పట్టకపోయి యుండును. నాయొక్క యీనుర్దశకంతకును మాత్సర్యరూపమున నున్న యీశత్రువే యాదికారణము. కాఁబట్టి నామృత్యువునకు మూలమైన యీతల్లి నా విషయమునఁ జేసిన యపరాధమునకు నేనిప్పుడు చేసిన యీ యల్పశిక్షచాలదని చెప్పి యురికొయ్యలవద్దికి నడచెను.

గీ. జనకులయుపేక్షవలననె జగతిలోనఁ
జెడుదు రెందఱో బాలురు శిక్షలేక
చిన్నపుడు నాటుమంచియె చెడుగొ పిదప
బలపడి శిలాక్షరం బట్లు వదల దెపుడు.

---

135. సింహము గాడిదతోగలిసి వేటాడుట

గాడిదను తోడుచేసికొని వేఁటాడవలయు నన్నబుద్ధి పుట్టఁగా సింహమొకనాఁడు గాడిదను బిలిచి "నీవు నావెంటవచ్చి పొదలలో దాగియుండి నీచేత నైనంత బిగ్గరగా భయంకరధ్వని చేయుము." అని యాజ్ఞాపించెను. గాడిదకూత విని మృగములు బెదరి తమస్థానములు విడిచి ప్రాణరక్షణార్థమయి నానాముఖముల పరుగెత్తునప్పుడు కొన్నిటిని సులభముగా పట్టుకోవచ్చునని సింహా మీ యుపాయ మాలోచించెను. ఇట్లు మృగరాజుయొక్క యాజ్ఞానుసారముగా గాడిద యరణ్యమునకుఁ బోయి యొక పొదలో దాగియుండి దిక్కులు ప్రతి

ధ్వని యిచ్చుచున్నుగా నోండ్రపెట్ట నారంభించెను. అవింతశబ్దము విని భీతిచేత గుండె లదర మృగములు కొన్ని కాలికొలదిని పరుగులెత్తి మృత్యుముఖముగకుఁ బోవుచున్నుగా సింహము పొంచియున్న చోటికే పోయి సింహముచేఁ జంపఁబడిభక్షింపఁబడెను. ఈప్రకారముగాకావలసినన్ని మృగములను సింహ మాప్యాయనముగా భక్షించి తృప్తినొంది ఇఁక నీవు నీ సంగీతము చాలించి పయికి రావచ్చునని గాడిదను బిలిచెను. అప్పు డాగాడిద తనరహస్యావాసమునుండి బయలువెడలి వచ్చి సింహమునకు నమస్కరించి యెదుట నిలువఁబడి మహాగర్వముతో "ఓమహాప్రభూ ! మీసేవకుఁ డిప్పుడు చూపినపాండిత్యపరికర్ష మెట్టున్నది?" అని యడిగెను. "దివ్యముగా నున్నది. నీప్రభావమును నేనీవఱ కెఱిఁగి యుండనిపక్షమున చీర్ష్మమయిన నీకూఁతకు నేనుసహితము భయపడియుందును" అని సింహము మెచ్చుకొనెను.

గీ. క్రొత్తవారికి మది భీతిఁ గొలుపుచున్నఁ
బరిచితులకు హాస్యమ్మఁడొ వదరుపోతు
అఱపులనుబట్టి సింహము లట్లయున్న
గాడిదలె చేష్టలందుఁ బెక్కండ్రు జనులు.

---

136. ఇద్దరు బాటసారులు

ఇద్దఱుమనుష్యు లరణ్యమార్గమున నమచుచుండఁగా వారిలోనొకనికి దారిప్రక్కనున్న చెట్టుమొదట గొడ్డలియొకటి కనఁబడెను. వాఁ డప్పుడు రెండవవానిని జూచి సంతోషముతో "మిత్రుఁడా ! నా కికఁడ గొడ్డలి దొరకినది." అని చెప్పెను. "చెలికాఁడా ! నాకని చెప్పఁబోకు. సహచరుల మయిన మనయిద్దఱిలో నెవ్వరి కేది

దొరకినను మన ముభయులమును పంచుకొని యనుభవింపవలసినవార
మగుటచేత మనకని చెప్పు" అని రెండవవాఁడనెను. అమాటకు
మొదటివాఁడొప్పుకోక గొడ్డలి చేతఁబట్టుకొని నడువ నారంభిం
చెను. ఈప్రకారముగా వా రిరువురును తగవులాడుచు కొంచెము
దూరము నడుచునప్పటికి గొడ్డలి పోఁగొట్టుకొన్నవాఁడు ప్రక్క
తోఁటలోనుండి పరుగెత్తుకొనివచ్చి "దొంగలారా! నిలువుఁడు, నిలు
వుఁడు. నే నీచెట్టు మొదటఁ బెట్టుకొన్న గొడ్డలి నెత్తుకొని పోవు
చున్నారా?" అని కేకలు వేయుచు వారివెంటఁబడెను. రెండవ
దండధరునివలె వెనుక పరుగెత్తుకొని వచ్చుచున్న మనుష్యుని జూచి
భయపడి గొడ్డలి చేతఁబట్టుకొనియున్న మొదటివాఁడు రెండవవానిని
జూచి "మిత్రుఁడా! మనము చెడితిమి?" అని పలికెను. "మిత్రుఁడా!
మన మనబోఁకు. నేను చెడితినను. మొట్టమొదట లాభము వచ్చిన
దనుకొన్నప్పు డాలాభములో నాకు భాగ మిచ్చుటకు నీ వాప్పుకో
నందున నిప్పు డీనష్టములోఁ గూడ నాకు భాగము లేకుండ సర్వ
మును నీ వనుభవించవలసినదే" అని తోడివాఁడనెను.

గీ. చెలుల మంచును సుఖవేళఁ జేరవచ్చి
తొలఁగుదురు కష్టవేళను దుచ్ఛజనులు.
సుఖము దుఃఖము నిజమైన సఖులు రెండుఁ
బాలికాపుత్రై యనుభవింపంగవలయు.




137. విగ్రహము మోచుకొని పోవుచున్న గాడిద

ఒక నూతన దేవాలయములో ప్రతిష్ఠ చేయుటకయి యర్చకులు మిక్కిలి ప్రసిద్ధికెక్కిన యొక విగ్రహమును పొరుగూర నున్న యొకానొక జీర్ణాలయమునుండి తెచ్చి గాడిదమీఁదబెట్టి వీధులలోనుండి తీసికొనిపోపుచుండిరి. అప్పు డావిగ్రహమున కెదురుపడినవారందరును చేతులు జోడించి వీధిసొడుగునను గాడిదకాళ్ళవద్ద విగ్రహమునకు సాగిలఁబడి మ్రొక్కసాగిరి. ఆగాడిద పురజను లందఱును తనయందలి భక్తిచేత తనకే మ్రొక్కుచున్నారని తలఁచుకొని గర్వము తల కెక్కఁగా తలనిక్కఁబెట్టి దిక్కులు చూచుచు స్వగౌరవము నంద టీకిని జూపపలెనని వీధినడుమ నిలువఁబడి యచ్చటినుండికదలకుండెను. తోలువాఁడెంత యదలించినను కదలకుండుటచూచి యది మాటలతో నడుచు జాడ కానక "ఒమొద్దు గాడిదా ! జను లెల్లను గాడిదను కొలుచునంతటి బుద్ధిహీను లయిన కాల మింకను రాలేదు. నీగర్వ

మింతటిత్రోవ చాలించి యిక ముందుకు నడువు." అని పలుకుచు చబుకుతో చుట్టున వీధుమీద నాలుగు దెబ్బలువేసి నిమిషములో క్రొత్తగా వచ్చిన గొప్పతనము నంతను మఱచి పరుగెత్తినట్లు చేసెను.

గీ. తమకు యోగ్యతలేనిసత్కారమున
కర్హుల మటంచు నిక్కువా రల్పమతులు
విజ్ఞవీధుచుఁ దగనిదు ర్వేషములను
బూనె నేమియు జనుఁ డవమాన మొందు.



138. ఎలుకలసభ

అందఱును నిద్రపోయి తెలుపులువేసికొన్న తరువాత నెలుక లన్నియు నర్ధరాత్రమం దొకసభామందిరములో పెద్దసభచేసి తమకు ప్రతిదినమును సంభవించుచున్న పిల్లి బాధను తొలఁగించుటకయి మార్గము నాలోచింప మొదలుపెట్టెను. అప్పు డాసభికులందఱును

రెండుపక్షములుగా నిలిచి సాధకబాధకము లాలోచించి మహా
వాదములుచేసి పూర్వపక్షసిద్ధాంతములతో గొప్పగొప్ప ప్రసంగ
ములుచేసిరి. అసమయమునందు మహావకయైన మూషకకుమారుఁ
-ర్-
డొకఁడు ముందుకు వచ్చి తక్కినవారి నూరకుండ నియమించి,
ముం దెప్పుడును తమకు పిల్లిబాధ కలుగకుండుటకుఁ దగిన మంచి
యుపాయమును తాను కనిపెట్టితిసని పలికి, "మన మిప్పుడు పిల్లి
మెడలో నొకగంట కట్టవలెను. ఆఘంటానాదముచేత పిల్లి ప్రయా
ణమయి కొంచెము కదలఁగానే దాని రాక ముందుగానే మనకుఁ
దెలియును. అగంట చప్పుడు కొంచెము చెవిని బడఁగానే మెలఁకువ
పడి మన మందఱమును మన కలుగులలో దూఱి సురక్షితులమయి
యుండవచ్చును. నిరపాయమైన పరమోపాయ మింతకంటె మఱి
యొకటి లేదు." అని తన సామర్థ్యము ప్రకటనచేసెను. అయాలో
చన శ్లాఘాపాత్రముగా నున్నదని యామూషకకుమారుని సభవా
రందఱును వేయినోళ్లఁ గొనియాడిరి. అప్పు డింతవఱకును మౌనము
ధరించియున్న యొక వృద్ధమూషకము లేచి "ఓసభికులారా!
ఈయాలోచన చక్కగానే యున్నది. నిశ్చితకార్యమును వెంటనే
నిర్వహింపవలయును. అయినను మనలో నిప్పు డాపిల్లి మెడకు గంట
కట్టువా రెవ్వరో బయలుదేఱవలసియున్నది. ముందుగా నాపౌరుష
శాలిని నిర్ణయింపుడు." అని యుడిగెను. "మీరందఱును జేరి పిల్లి
యొక్క సర్వాంగములను గట్టిగా పట్టుకొన్నపక్షమున నిర్భయముగా
గంటను మెడకు నేను గట్టెదను." అని యుపన్యాసకుఁడు మహా
ధైర్యముతోఁ జెప్పెను. తరువాత తక్కిన యవయవముల నన్నిటిని
పట్టుకొనువాఁడు కుదిరినను ముందుగా గోళ్ళను పండ్లను బట్టుకొను
వాఁడు మాత్ర మెవ్వఁడును మహాసభికులలో దొరకనందున నాఁటికి
సభ కలిసిపోయెను.

గీ. ఇంట నూరక కూర్చుండి యెంతకైన
గానఁబడుదు రుపాయముల్ కఱవువారు.
కాని, కానరా రొక్కఁడుఁ గష్టమైన
పనిని బయి వేసికొని చేయు బాహుబలులు.

---

139. కోడి, నక్క

ఒకకోడిపుంజు చెట్టుయొక్క మీఁదికొమ్మమీఁదఁ గూరు చుండి కూయుచుండగాఁ దాని కంఠస్వరము విని యూహాగసంపాద నము నిమిత్తము చేరువను చెరలాడుచున్న నక్క యొక్కటి యక్క డకు వచ్చి, కోడి తా నందుకోలేని యెత్తుకొమ్మమీఁద నుండుట చూచి దానిని మాయచేసి క్రిందికి రప్పింపఁ దలఁచుకొని చెట్టుచేరు వకుఁ బోయి "ఓమిత్రమా చిరకాలమునకు నేఁడు నిన్నుఁ జూడఁ గలుగు భాగ్యము నాకు సంభవించినది. అయినను నీ విప్పు డసంద ర్భపు స్థలమునం దుండుటచేత నీవంటి ప్రాణమిత్రుని తనివితీఱ కౌఁగలించుకొని స్పర్శసుఖ మనుభవించు పుణ్యము నాకు లభింప కున్నది. కాఁబట్టి నీ వొక్కసారి చెట్లు దిగి వచ్చి క్షణకాలము నాకు నీగాఢాలింగన మిమ్ము" అని పిలిచెను. "చెలికాఁడా! మిత్రసందర్శనముచేత నాకన్ను లిప్పుడు కృతార్థము లయినవి. నామీఁద నీకు మనసులో నెంత ప్రేమ యున్నదో నేనెఱుఁగని వాఁడఁగాను. అయినను నే నిప్పుడు నీమాట విని క్రిందికి దిగి రాఁజాలను. కడుపులో లేని ప్రేమ కౌఁగలించుకొన్న రాదుగదా! నామీఁది నిర్హేతుక కటాక్షముచేత నీ వొక్కవేళ నన్ను విడిచిపెట్టి నను తక్కిన జంతువులు విడిచిపెట్టునా?" అని కోడి యుత్తర మిచ్చెను. "మిత్రుఁడా! నీ వటువంటి సందేహము పెట్టుకోవలసిన

పనిలేదు. భయపడక క్రిందికి దిగి రా. సమస్త మృగములును పక్షులును తమతమ సహజమయిన జాతివైరమును విడిచి యిఁకముం దన్యోన్యమైత్రి పూని యొకరి కొకరు హానిచేసికోక సోదరభావము వహించి క్షీరోదకన్యాయమున సుఖముగా బ్రతుకవలయు ననియుఁ ఎవ్వఁడయిన నీనియమ మతిక్రమించి యేజంతువున కైనను గొంచెము బాధకలుగఁజేసిన పక్షమున నట్టి పాపాత్ముఁడు క్రూరశిక్షలకు గుఱి కావలసినదనియు, జంతువులలో కొంతకాలము క్రిందట జరిగిన సంధివార్త యిన్నిసారులు సమస్తాటవులలోను ఘోషింపఁబడినను నీ వింకను వినసే వినలేదా ? ఏమి యాయాశ్చర్యము" అని ముక్కుమీఁద వ్రేలువేసికొని యద్భుతపడఁజొచ్చెను. ఈమాటలయం దంతగా నాదరముంచక యప్పుడు కోడి తలయెత్తి దూరమున నేదో వింత జంతువు కనఁబడుచున్నట్లు ముందు వంక చూడ మొదలుపెట్టెను. అనక్క దాని యాకారవికారము కనిపెట్టి "మిత్రుఁడా! ఏల నీ వావంక నంత శ్రద్ధతోఁ జూచుచున్నావు ? అక్కడ నేమి కనఁబడుచున్నది?" అని యడిగెను. "మఱేమియు లేదు. ఆపయినుండి మనవైపునకుఁ గొన్ని వేఁటకుక్కలు మాత్రము పరుగెత్తుకొని వచ్చుచున్నవి." అని కోడి యుత్తరము చెప్పెను. అమాటలు చెవిని బడఁగానే గుండెలు తటతట కొట్టుకొనఁగా నక్క "మిత్రుఁడా! ఇఁక నాకు సెలవిచ్చిపంపుము. అర్ధనిముషమును నేనిందు నిలువఁగూడదు." అని ప్రయాణమయ్యెను. "మిత్రుఁడా! తొందరపడఁబోకు. సమస్త జంతువులును జాతివైరము మానియున్న యాసంధి సమయములో నీవు కుక్కలకు భయపడవలసిన పని లేదు గదా? అవి మనయొద్దకు రానిమ్ము. అప్పుడు మీయుభయుల యొక్కయు సమావేశసౌఖ్యము చూచిన తరువాత నేను కూడ చెట్టు దిగి వచ్చి నీయభీష్టము తీర్చెదను. అంతఁగాక నిందు నిర్భయ

ముగా నిలువుము.'' అని మోడి వేఁడుకొనెను. ''నిలువను ఈయడ
విలో చాటించిన సంధివార్త యింకను గుక్కల చెవులకు చేరినదో
లేదో యెవ్వ రెఱుఁగుదురు? అని నక్క యక్కడ నిలువక పరు
గెత్తెను.

గీ. వగలకును మాయలకుఁ బేరుపడినవారు
ప్రేమ మరయుచు మనమీఁదఁ బ్రేమ మెంతో
గలిగినట్లుగఁ దియ్యనిపలుకు లాడు
చున్నను దమకు లెద నమ్మకుండ వలయు.

---

140. వనదేవత, మార్కటము

పిల్లలలోనెల్లను మిక్కిలి చక్కని పిల్లను దెచ్చి చూపిన తల్లికి గొప్ప బహుమానమిచ్చెదనని పూర్వ మొక సారి వనదేవత వనములోఁ గల మృగములలో నెల్లను జాటఁబంపెను. ఆఘోషము విని యనేక మృగములు తమతమ శిశువులను దీసికొని వచ్చు చుండఁగా నన్నిటికంటెను ముందుగా కోఁతి యొకటి చప్పిడి ముడ్డలును చిటుక ముక్కును బట్టతలయుఁ గల కురూపియైన తనశిశువును మాతృవాత్సల్యముతోఁ దీసికొని వచ్చి వనదేవతముందు పెట్టి, అస మానసౌందర్యము గల పిల్లను దెచ్చిన తల్లి కిచ్చెదనని ఘోషించిన బహుమానము న్యాయముగా తన కొక్కతకే రావలసినదని మనవి చేసికొనెను, ఆమాటలు విని యప్పు డక్కడ నున్న మృగము లన్నియు పక్కున నవ్వెను. అందుపయిని కోఁతి సమస్త జంతువు లను రోషముతోఁ జూచి ''ఓమృగములారా! మీరేల యూరక నవ్వెదరు. ఈనవదేవత నాకొడుకు సౌందర్యమునకు మెచ్చి బహు మానమిచ్చినను ఇయ్యకపోయిననునాకు చింతలేదు. తల్లినైన నాదృష్టి

కీశిశువు నిస్సందేహముగా లోకములోని శిశువులలో నెల్లను మిక్కిలి చక్కనిదిగాఁ గనఁబడుచున్నది.'' అని చెప్పెను.

గీ. ఆత్మదృష్టిచేతఁ గురూపు లంచు నెంచి
పరులబిడ్డలఁ బరిహసింపంగ రాదు
తల్లిదృష్టి కింపుగనుండుఁ దనదుబిడ్డ;
కాకిపిల్ల కాకికి ముద్దుగాదె యెపుడు ?

---

141. గాడిద, కోడి, సింహము

ఒకగాడిదయు కోడియు నొకచోట మేఁత తినుచుండఁగా సింహ మొకటి వానివైపునకు వచ్చుచుండెను. ఆసింహము కంటఁబడఁగానే కోడిపుంజు గొంతెత్తి బిగ్గరగా కూయ నారంభించెను. స్వభావముచేత సర్వదా కోడికూఁత సింహమునకు భయప్రదముగా నుండుటనుబట్టి సింహ మాకూఁత చెవిని బడఁగానే వెనుక తిరిగి సహజభీతిచేత పరుగెత్తఁజొచ్చెను. అక్కడ నున్న గాడిద యప్పుడు తన యాకారమును జూచియే భయపడి పాఱిపోవుచున్న దని భావించి పాఱిపోవుచున్న సింహమును మఱింతదూరము పాఱఁద్రోలి తోడిజంతువులకు తనపౌరుషము చూపవలసినసమయ మిప్పుడు తటస్థించిన దని తలఁచుకొని కోడికూఁత వినఁబడుచున్నంతదూరము దానివెంటఁ బరుగెత్తెను. కోడికూత చెవినిబడుట మానఁగానే భయముతీఱి సింహము వెనుక తిరిగి చూచి తన్నుఁ దటుముకొని వచ్చుచున్న గాడిదనుఁదఁ బడి దానిని పట్టుకొనెను. అప్పుడాగాడిద "నాస్వభావమును నే నెఱిఁగియుండియు లోపల లేనిపౌరుషమును పయికి నటించి సాటిజంతువులవద్ద మెప్పుపొందవలె నన్న బుద్ధి హీనతచేత సురక్షితస్థలమును విడిచి మృత్యుముఖమునకుఁ బరుగెత్తి

కొని వచ్చి నిష్కారణముగా ప్రాణములు పోగొట్టుకొనుచున్నాను గదా?" అని తనలో తా ననుకొనుచు సింహముచేత భక్షింపఁబడెను.

గీ. లేశమును ధైర్యవీర్యముల్ లేనివారు
పయికిఁ గలవారివలె నటింపంగ నెంచి
యధికు లొద్ద ననర్హ కార్యములు చేసి
కష్టములు తెచ్చుకొందు రకారణంబ.

---

142. తండ్రి, ఇద్దరు కొమారైలు

ఒకానొక కాపువాని కిద్దఱుకూఁతులు గలరు. అతఁడు వారిలో నొకతెను వ్యవసాయము చేయువానికిని, ఒకతె నిట్టుకలవ్యాపారము చేయువానికిని, ఇచ్చి వివాహములు చేసెను. ఇట్లిద్దఱుకూఁతులును తమభర్తలతోఁ గలసి సుఖముగా కాపురము చేయుచుండఁగా, తండ్రి యొకనాఁడు వారిని జూచుటకయి పోయి కాలస్థితి యెట్లున్నదో విచారించి వారివిషయమునఁ దాను జేయవలసిన దేమైన నున్నదా యని యడిగెను. అప్పుడు వ్యవసాయము చేయుచున్నవానికి భార్యయైన పెద్దకూఁతురు "నాయనా! ఎండలు హెచ్చుగా నుండుటచేత మాపొలములోని పయిరెండఁబాఱుచున్నది. శీఘ్రముగాఁ గొన్ని వర్షములు కురిసిన బాగుండును. కాఁబట్టి వెంటనే వానలు కురిపింపు మని దీపు దేవుని ప్రార్థింపుము." అని తండ్రిని కోరెను. ఇట్టుకల వ్యాపారము చేయువానికి భార్యయైన చిన్నకూఁతురు "నాయనా! ఎండలెక్కువగా నుండుటచేత మాయిటుకలుచక్కగా నెండుచున్నవి. ఇంకను గొంతకాలము మాయిటుక లెండవలయును మంచియెండలు కాచిన బాగుండును. కాఁబట్టి వెంటనే వానలు కురిపింపకుండుమని

నీవు దేవుని ప్రార్థింపుము.'' అని తండ్రిని కోరెను. అప్పు డతఁ డాచిన్నకొమారితను జూచి ''అమ్మా! నీవు వానలు కురియకుండు నట్లు ప్రార్థింపు మనుచున్నావు. నీయక్కగారు వానలు కురియునట్లు ప్రార్థింపు మనుచున్నది. ఇట్లు పరస్పరవిరుద్ధములయిన కోరికలు కోరుచున్న మీ యిరువురిలో నే నెవ్వరికోరిక ను మన్నింతును?'' అని యడిగెను.

గీ. స్వప్రయోజనమునుబట్టి సర్వజనులు
వాంఛచేయుదు రాత్మలాభంబె యెపుడు
సర్వసముఁడైన దేవుఁడో సకలజనుల
క్షేమ మూరసి తగినట్లు క్షేమ మిచ్చు.

---

143. గాడిద, దానినీడ

ఇద్దఱుబాటసారు లొకయూరికిఁబ్రయాణమయిపోవుచుండిరి. వారిలో నొకనిదెయొద నొకగాడిద యుండెను. కొంతదూరము దారి సాగినతరువాత రెండవమార్గస్థుఁడలసి నడవలేక తోడివానివద్దనద్దెకు పుచ్చుకొని గాడిదమీఁద నెక్కిపోవుచుండెను. ఈప్రకారముగా మఱి కొంతదూరము పోయినపిమ్మట వాఁడాగాడిదను దిగి దానినీడలోఁ గూరుచుండెను. ఇంతలో గాడిదయొక్క యజమానుఁడు వచ్చి కలసి కొని తన్నుఁగూడా దానినీడలోఁ గూరుచుండ నియ్యవలసినదని రెండవవాని నడిగెను. ఆగాడిదయొక్క నీడ యొక్కనికిమాత్రమేసరి పోవునదిగా నున్నందున, వాఁడు తా నద్దెకుఁ బుచ్చుకొన్నగాడిద యొక్కనీడ తనయొక్కనిదేకాని యందితరులకు భాగము రాదని చెప్పి యజమానునికి తా వియ్యక నిరాకరించెను. అందుపయిని సొంతగాఁడు తాను గాడిదనుమాత్రమే యద్దె కిచ్చితినిగాని దానినీడ

నియ్యలేదని యొక యద్భుతయుక్తి కల్పించి తగవులాడ మొదలు పెట్టెను. ఈవిధముగా నారంభమయిన వివాద మంతకంతకు ముదిరి మాటలనుండి చేతలకు దిగఁగా, వా రిద్దఱును లేచిముష్టియుద్ధమున కారంభించిరి. ఈసందడిలో గాడిద సందు చేసికొని కాలికొలఁదిని పఱుగెత్తి వారిముష్టియుద్ధము ముగియులోపల వారి దృష్టిపథమును దాఁటిపోయెను.

గీ. పుడమిలోపలఁ గొందఱుపురుషవరులు
నిర్ణమిత్తంబుగా వట్టినీడకొఱకుఁ
గయ్యమాడుచు మున్నున్న గట్టిసొత్తు
గూడ దానికి పోఁగొట్టు కొందు రహహా.

---

144. విగ్రహవ్యవిక్రయించుపురుషుడు

ఒకానొక యాచార్యపురుషుఁడు బీదతనముచేత బాధపడుచు విక్రయించుటకయి తనయింట నున్న యొక రాగివిగ్రహమును దీసి కొనివచ్చి కనఁబడినవారి కెల్లను జూపి "ఓ భక్తాగ్రేసరులారా! ఈ విగ్రహము నొద్ద నుంచికొని కొలుచుచుండువారికి మహాదైశ్వర్యము పట్టును. ఇంతమహిమగల యీ యమూల్యవిగ్రహమును మీ కల్ప క్రయమున కమ్మెదను. మీలో నెవ్వరైనను దీనిని శీఘ్రముగాఁ గొని భాగ్యసంపన్నులుకండు." అని యందఱికిని హితబోధ చేయఁ జొచ్చెను. అప్పు డక్కడ నున్నవారిలో నొక బుద్ధిమంతుఁడు ఆ గురూపదేశము విని దాపునకువచ్చి గురువందనముచేసి "స్వామీ! అటువంటిదైశ్వర్యదాయకమయిన దివ్యవిగ్రహమును తమయొద్దనే యుంచుకొని యది ప్రసాదించెడి దైశ్వర్యమునాతను తామే యనుభవింపక యంత స్వల్పధనమున కితరుల కేల విక్రయించెదరు?" అని యడిగెను, "ఈక్షణమునసే నా కిప్పుడు కొంతసొమ్ము కావలసి

యున్నది.ఈదేవత చిరకాల మారాధించినఁగాని ధన మియ్యదు.''
అని యుఁచార్యుఁ డాతని కుత్తరము చెప్పెను.


గీ, అబ్బ సిరి మంత్రతంత్రాళి నంచుఁ జాటి
యమ్మునిరు వాని వంచకు లన్యులకును
అదియె నిజమైన, సిరి తాఁ యనుభవింప
కేల రాగికాసుకు విక్రయింపవలయు ?

---

145. కుంటివాడు, గ్రుడ్డివాడు

ఒకకుంటివాఁడును గ్రుడ్డివాఁడును పూర్వ మొకసారి యొక గ్రామమునకు పోవలెనని బయలుదేఱిరి.కుంటివాఁడు మెల్లగాకుంటుచు కొంతదూరము నడచి నడవలేక యొకచెట్టు క్రిందఁ గూరుచుండెను. గ్రుడ్డివాఁడును తడవుకొనుచు త్రోవ పొడుగునను దెబ్బలు తగిలించు కొనుచు నడిచివచ్చి యాచెట్టుకడకే చేరెను. ఇట్లిద్దఱును నొకచోటఁ జేరి యొక్కఁడికిఁ బోయెదవని యొండొరుల నడిగి యిరువురునొక్క యూరికే పోవలసినవారుగాఁ దెలిసికొనిరి. వారిలో గ్రుడ్డివాఁడు ''నేను పోవలసిన గ్రామ మిచ్చటికి క్రోసెడుదూర మేయున్నను నేను నడచుటకు శక్తుఁడ నయి యున్నను త్రోవ కనఁబడక పోవుటచేత పోలేకున్నాను'' అని పలికెను. కుంటివాఁడు తాను త్రోవను చూడఁగలిగినను కాలు లేకపోవుటచేత నంతదూరము చంకకఱ్ఱలతో నడవలేకున్నానని చెప్పెను. అప్పుడు వారిద్దఱును కొంతసేపాలో చించి యొక యుపాయము కనిపెట్టి కుంటివాఁడు గ్రుడ్డివాని బుజము మీఁద నెక్కి త్రోవ చూపునట్లును గ్రుడ్డివాఁడు కుంటివానిని తన వీపుమీఁద నెక్కించుకొని నడిచిపోవునట్లును, తమలో దా మొక యేర్పాటు చేసుకొని యాప్రకారముగాఁ జేసి యుభయులును సుఖముగా గమ్యస్థానమును జేరిరి,

గీ. అంగహీనులు సహిత మన్యోన్యశరణు
లగుచు సాధించుకొనవచ్చు స్వార్థములను.
కావునను నంగవైకల్యకారణమున
మానవుఁడు చేతనొవని మానరాదు.




146 రెండు మేకలు

ఒకనాఁడు రెండుమేకలు చెఱియొకవైపునుండియు వచ్చి యొకకాలువగట్టు చేరెను. ఈవలనుండి యావల కాకాలువమీఁద నడ్డముగా నొకబల్ల చెక్క వేయఁబడియుండెను. ఆబల్ల చెక్క మిక్కిలి సన్నముగా నుండుటచేత నొకసారి యొక్క మేక దక్క రెండును దానిమీఁదనుండి నడచుట కనుకూల పడకుండెను. అయినను మేకలు మిక్కిలి గర్వముకలవై తమలో నొకదానిని ముందుగా కాలువ దాఁటి పోనిక యొకసారియే రెండును చెఱియొక ప్రక్క నుండియు బల్లమీఁది కెక్కవచ్చి మధ్యగా తారసించెను. ఈబల్ల మీఁదినుండి కాలువను దాఁటుటకు నీ కెంతస్వాతంత్ర్యమున్నదో నాకు నంత స్వాతంత్ర్యమున్నదని యొకటియు, ఈబల్ల నీయొక్క-దాని నిమిత్తమే వేయఁబడి యుండలేదని రెండవదియు, కొంతసేపు

తగవులాడి యొకదాని నొకటి త్రోసికొని రెండును కాలువలోఁబడి మృతినొందెను. మఱికొంతసేపటి కాప్రకారముగానే మఱి రెండు మేఁకలు చెఱియొకవైపునుండియు నాకాలువగట్టుకు వచ్చి యొక సారియే బల్లమీఁది కెక్కి కాలువనడుమ తారసించుట తటస్థించెను. అవి మిక్కిలి సాధుస్వభావము కలవగుటచేత వెనుకటివానివలె పోట్లాడక తమలో నొకటి వెనుకకు పోవలెనని యెంచి యాయిబ్బుకు బల్లమీఁద శిరుగుట కవకాశము చాలక యాలోచించి యొకటి బల్ల మీఁద పరుండి రెండవదానిని మెల్లగా తనమీఁదినుండి దాటి పొమ్మని చెప్పెను. అట్లుచేసి రెండును సుఖముగా కాలువ దాటి తమదారిని తాము పోయెను.

గీ. గర్వమున నొండొరులతోడఁ గలహమాడు
నల్పబుద్ధులు చెడిపోదు రవనియందు ;
గర్వపడ కొండొరులతోడఁ గలసి మెలసి
బ్రతుకు బుద్ధిమంతులు బాగుపడుదు రెపుడు



147. పిల్లి, గబ్బిలము

ఇంటనున్న పెంపుడు చిలుకను చంపినందున యజమానుఁడు ఖేదపడి యీసారి కంటఁబడిన పక్షమున తన్ను చావఁగొట్టుదనని

మహాకోపముతో బ్రతిజ్ఞ పట్టుట విని, పిల్లి భయపడి పాఱిపోయి యొక మూలను దాగి దేవుని ధ్యానించి "స్వామీ! ఈసారి నన్నీ యాపదనుండి తప్పించిన పక్షమున నేనికమున్ దెప్పుడును నా జీవితకాలములో పక్షులను భక్షింపను" అని ప్రొక్కుకొనెను. యజమానుని కోపము శాంతపడి తనకు మరణశిక్ష తప్పిపోయిన తరువాత నొకనాడు పిల్లి గదిలో పెట్టెవద్ద గూరుచుండియుండగా గబ్బిల మొకటి వచ్చి పెట్టెమీదవాలెను. అప్పు డాకలియొక మూలను వెనుక తాను ప్రొక్కుకొన్న ప్రొక్కుబడి యొకమూలను మనస్సును బాధింపగా పిల్లి కొంతసే పేమిచేయుటకును తోచక యాలోచించి, తుదకు రక్షణమార్గమొకటి కనిపెట్టి సందేహ నివారణము చేసికొని నోటిలోపం డ్లున్న హేతువులను బట్టి గబ్బిలము పూర్ణముగా పక్షి కానందున దానిని వధించుట దోషము కాదని నిశ్చయించి తత్క్షణమే యెగిరి పట్టుకొని దానిని భక్షణము చేసెను.

గీ. స్వార్థపరతను ధర్మబాహ్యు పుణ్యులు
చేయుగాక తాము జనులు వాంఛించునపుడు
ధర్మసూక్ష్మతలంచు వ్యర్థంబు లైన
భేదములు పెట్టి చొత్తురు విపథమందు.

---

148. బాలుడు-భూతదేవత

ఒకనాడు బాలుడొకడు నూతియంచుపైని పరుండి నిద్ర పోవుచుండెను. అదృష్టదేవత వానిని దూరము నుండి చూచి దాపునకు వచ్చి యా చిన్నవానిని కొట్టి లేపి "ఓబాలుడా! నీవీ యపాయకరమైన స్థలమును విడిచి నిరపాయమైన నుతియొక చోటికి బోయి హాయిగా నిద్రింపుము. ప్రమాదవశమున నీ నిప్పు డీనూతిలో

గూలిన పడ్డమున, లోకులు నీతప్పిదమును కనిపెట్టలేక యీ యాపదను నిష్కారణముగా నా కారోపించి నామీఁద లేనినింద మోపుదురు. కాఁబట్టి నాయం దనుగ్రహించి శీఘ్రముగా లేచి పొమ్ము." అని వాని నక్కడనుండి పంపివేసెను.

గీ. ప్రజలు తమదోషమునఁ నె విపత్తు లొంది
నిలుపుదు రదృష్ట దేవతలను దప్పు
ధరణిఁ దమకీడు మేళ్ళకుఁ దాఁ మె కాని
కాదు భాగ్యదేవత యెందుఁ గారణంబు.


---

149. తపస్వి, భల్లూకము

ఒకానొక తాపసుఁ డొకయెలుఁగుబంటి కుపకారముచేయుఁగా ఉపకార స్మృతి కలదయి యాభల్లూక మాతనియొద్ద నివసించి సేవ చేయుచుండుటకయి సెలవు వేఁడుకొనెను. ఆతపస్వి దాని ప్రార్థన నంగీకరింపఁగా, ఎలుఁగుబంటి ప్రతిదినము నాతని కుపచారము చేయుచు నతఁ డున్న గుహలోనే యుండెను. కొంతకాల మీ ప్రకారముగా నుండఁగా నతఁ డొకనాఁటి మధ్యాహ్నమున నెండబడలిక చేత తన గుహలో నిద్రపోవుచున్నప్పు డెలుఁగుబంటి దాపునఁ గూరుచుండి యీఁగలు మొగమునీఁద వాలకుండ తోలుచుండెను. అద యెన్నివిధముల తోలినను పోవక యొక యీఁగ మరలమరల వచ్చి యాతని మొగమునీఁద వాలుచువచ్చెను. "ఈసారి నిన్ను తప్పకచంపెదను చూఁడు." అని పలికి యెలుఁగుగొడ్డు ముక్కునీఁద వాలియున్న యీఁగనీఁది కోపముచేత నాతనిముక్కునీఁద తనచేతికొలఁదిని మంచి యుద్దేశముతోనే యొక్క చఱపు చఱచెను. ఈఁగ యాచఱపుతో చచ్చెను గాని గోళ్ళ గ్రుచ్చు

కొనుట చేత తపస్వియొక్క మొగము గాయపడి యాతనికి మిక్కిలి బాధ కలిగించెను.

గీ. చెలులఁ గా బుద్ధిహీనులఁ జేర్చుకొన్న
మంచియుద్దేశములతోనె మనకు వారు
తెలివిలేమిని సహితంబు సలుపవచ్చుఁ
గాన, మూర్ఖులతో మైత్రి పూనరాదు.




150. బీదవాడు. కొడుకు, గాడిద

ఒక బీదవాఁడుఁ వానికొడుకును విక్రయించుటకయి తమగాడిదను సంతకు తోలుకొనిపోవుచుండిరి. ఇట్లు పోవుచుండఁగా దారిలో నూతివద్ద నీళ్ళు తోడుకొనుచున్న కొందఱు స్త్రీలు వారిని జూచి తమలోఁ దాము నవ్వుకొని "అక్కలారా! ఇటువంటి బలిసిన గాడిదను వెంటఁబెట్టుకొని తాము దానిమీఁద నెక్కక కాళ్ళీడ్చుకొనుచు క్రింద నడుచుచున్న యీబుద్ధిహీనులవంటివారిని మీ రెప్పుఁ డైనఁ జూచిరారా?" అని ముక్కులమీఁద వ్రేళ్ళువైచుకొని యాశ్చర్యపడసాగిరి. ముసలివాఁడా యమ్మలక్కలమాటలువిని వెంటనే తనకొడుకును గాడిదమీఁద నెక్కించి తాను దానిప్రక్కను నడిచి పోవు

చుండెను. అటుతరువాత గొందఱు ముసలివాండ్రు వారి కెదురు పడి "ఈకాలములో పెద్దలయెడ నెవ్వరికిని గౌరవములేదు. నడువ సత్తువలేని తనతండ్రిని ముసలివాఁడని చూడక క్రింద నడపించుచు తానుమాత్రము సుఖముగా గాడిదమీఁద నెక్కి యీసోమరికుట్టివాఁ డెట్లు నిర్విచారముగాఁ బోవుచున్నాఁడో చూడుఁడు. ఓబుద్ధిమాలిన బాలుఁడా! పిక్కబలముగల నీ వింతట నైనను గాడిదమీఁదినుండి దిగి శోషిల్లుచున్న యీవృద్ధునికొంతసేపు దానిమీఁద నెక్కనిమ్ము" అని మందలించిరి. అటుపిమ్మట ముసలివాఁడు తనకొడుకును గాడిద మీఁదినుండి పిండి తాను దానిపై నెక్కిపోవ మొదలుపెట్టెను. ఇంతలోఁ గొందఱు బాలురు వారి కెదురుగావచ్చి "ఓ నిర్దయుఁడా! ఈపసివానికి కాళ్ళకు నెత్తురు దిగునట్లుగా క్రింద నడిపించుచు తుండు లాగున నీవు గాడిదమీఁద నెక్కిపోవుటకు నీకెట్లు మనసు వచ్చినది?" అని కేకలువేసిరి. అంతట ముసలివాఁడు తనకొడుకును గూడ గాడిద మీఁద నెక్కించుకొని యూరివఁకఁ బోవుచుండెను. ఈవిధముగా వా రూరుచేరువకుఁ బోవునప్పటికి మఱియొకగుంపు వారిని గలిసికొని "ఈగాడిద యెవరిది?" అని యడిగెను. "మాదే" అని వారుచెప్పిరి. "మీదే యయినపక్షమున మీ రిద్దఱు దీనిమీఁద నెక్కియుండరు. ఈబక్కగాడిదమీఁద మీ రిద్ద ఱెక్కి మోపించుకొని పోవుటకంటె మీరిద్దఱును జేరి యీగాడిదను మోచుకొనిపోవుట మా బుద్ధికియుక్తముగాఁ గనుపట్టుచున్నది." అని వా రాతండ్రికొడుకులను పరిహాసము చేసిరి. అందఱిని సంతోషపెట్టవలెనన్న నూశచేత నాముసలి వాఁడు తోడనే తాను గాడిదమీఁదినుండి దిగి కొడుకును దింపి త్రాళ్ళు తెచ్చి యీగాడిదకాళ్ళంటఁగట్టి నడుమ నొకగడ తగిలించి యిరువురును చెఱియొక కొనను బుజములమీఁదఁ బెట్టుకొని యూరి బయలనున్న వంతెనమీఁదినుండి యీగాడిదను తలక్రిందుగా మోచు

కొనిపోవుచుండిరి. అప్పుడు జను లావింతనుజూచి యద్భుతపడి చప్పటలు చఱచి యఱవసాగిరి. ఆకేకలకు బెదరి యూగాడిద కాళ్ళనిగుడఁదన్ని కట్లు త్రెంచుకొని క్రింది కాలువలోఁబడి చచ్చెను: అది చూచి యావృద్ధుఁడు తన బుద్ధిహీనతకు పశ్చాత్తాప పడి, స్వబుద్ధి ననుసరించి నడవక యెల్లవారిని మెప్పింపవలెనని ప్రయత్నించుట కంటె వెట్టి వేఱొకటిలేదని తెలిసికొని, గాడిద పోయినందున ఖేద పడుచుఁ గొడుకుతోడఁగూడ నింటికి నడిచెను.

గీ. ప్రజల నందఱి సంతోష పఱుపఁ గోరి
యెల్లరకు నింపుగ మెలంగ నెంచువాఁడు
పిదప నెవ్వరి సంతోష పెట్టలేక
యన్నిటికిఁ జెడ్డమతిహీనుఁ డగును జుమ్ము.



151. తోడేలు, మేకపిల్ల

కావలికుక్కలు చెట్లక్రింద శయనించి యుండఁగా, మేకల మంద యొకటి దొడ్డిలో మేయుచుండెను. అం దొకమేకపిల్ల యాటలసందడిని మందను విడిచి దూరముగాఁ బోయికంచెవద్ద నిలు

చుండెను. అప్పు డొక్క బక్కతోడేలు కుక్కల భయముచేత లోపలికిఁ బోవుటకు సాహసింపలేక వెలుపలనుండి తొంగిచూచుచుండెను. దానిని జూచి మేఁకపిల్ల "నీ వికడ నేమి వెదకుచున్నావు?" అని యడిగెను. "మఱేమియు లేదు. నాలుగు గఱికిపోఁచలు గొనిపోవుటకు వచ్చి చూచుచున్నాను. సంతుష్టి గలవానికి స్వచ్ఛందముగా మొలచినగడ్డిపరకలు నాలుగు నోటవేసికొని యేగుంటనీ రయినను పుడిసెడు శ్రాగిన కడుపు నిండదా? జేనెడు పొట్టకయి యేల యాయాసపడవలెను? నే నిప్పుడు చెప్పినటునంటి యల్పాహార ముతో తృప్తిపొంది యుండెడు మీ జాతిని జూడఁగా నా కత్యంత సంతోషము కలుగుచున్నది." అని తోడేలుచెప్పెను. "నీవు మాంస భక్షణము చేయుదు వని మా పెద్దలు చెప్పుచుందురే! అది సత్యము కాదా?" అని మేఁకపిల్ల మరల నడిగెను. "మీవారు చెప్పినట్లు పూర్వము నేను మాంసాహారము గొనువాఁడనే కాని యీనడుమ వేదాంతోపదేశము పొంది యుదరపోషణమునకయి హింసాకర్మము చేయుట పాపమని రోసి జలపర్ణమాత్ర భక్షణముచేత దేహయాత్ర చేయుచు నాకుఁ గలిగినదానిలో నింత నీవంటి యతిథ్యభాగ్యము లకుఁ బెట్టుచు సంతుష్టుఁడ నయి వనవాసమున కాలము గడపుచున్నాను. నీ వొక్కపారి యీవలికి వచ్చి నావలన నతిథిసత్కారమును బొంది మరలఁ బొమ్ము. నీవంటివానికుక్షిలో నాచేతి దొక్క తృణము పడినపక్షమున నేను కృతార్థుఁడ నగుదును." అని తోడేలు దాని నాతిథ్యమునకుఁ బిలిచెను. లోకానుభవము లేకపోవుటచే మేఁకపిల్ల దాని మాయమాటలు నమ్మి మోసపోయి యీవలికివచ్చి యా మాయవేదాంతిచేత భక్షింపఁబడెను.

గీ. పూని లోకానుభవశూన్యుఁ లైనవారి
మోస మొనరించి తమపొట్ట పోసికొనఁగ

వెదకుచుందురు వంచకుల్ వ్యకము లట్లు ;
కావున మనీషు లవ్వారి గదియరాదు.

---

152. నౌకాధికారి, యాత్రికుడు

ఒకడు సముద్రయాత్ర చేయుచుండగా నొకకొంతదూరము పోయినతరువాత నడిసముద్రములో గొప్ప గాలివాన పట్టెను. అప్పుడు తరంగములు పర్వతోపమానములుగా లేచి సముద్రము నల్లకల్లోలము చేయగా మహావాయుపథమందలి గాలిపటమువలె నావ యల్లలనాడుచుండుట చూచి యెల్లవారును ప్రాణములమీది యాశ వదలుకొని యోడ పగులు నని నిశ్చయించుకొని యుండిరి. అయినను దానాసమయమునందు భయపడక నౌకాధికారియు నావికులును మహోత్సాహముతో బని చేయుచుండిరి. ఇట్లు కొంతసేపు జరిగినపిమ్మట నీశ్వరానుగ్రహమువలన గాలి చల్లారగా నెల్లవారికిని మరల ప్రాణములమీదియాశ కలుగ నారంభించెను. గాలి శాంతి పొందినతరువాత నోడలోనున్న యాత్రికుడు మెల్లగా నౌకాధికారి యొద్దకు పోయి "అయ్యా! మీతండ్రిగా రేమి పనిలోనుండిరి?" అని యడిగెను. ఈయోడ కధికారిగానుండెనని యతడు త్తరము చెప్పెను. ఆయన యెక్కడమృతినొందిరని మరలయాత్రికుడడిగెను. మాతండ్రి మాత్రమేకాక మాతాతకూడ సముద్రమునీదనేకొలువుచేసి యోడ మీదనే మృతినొంది రని యతడు చెప్పెను. "మీ తండ్రితాతలకు ప్రాణోపద్రవము దెచ్చిన యీ సముద్రమునీద వాసము చేయు టకు మీకు భయమగుచుండలేదా?" అని యాత్రికుడడిగెను. "నా కణుమాత్రమును భయములేదు. మీ తండ్రిమాత్రము చావ లేదా?" అత డెక్కడ మృతినొందినాడు?" అని యా యోడ యధికారి యాత్రికునకు ప్రశ్న వేసెను. "అతడుమాయింట పాన్పు

మీఁద సుఖముగ ప్రాణములు విడిచినాఁడు" అని యాత్రికుఁడు ఉత్తర మిచ్చెను. "మీతండ్రి పాన్పుమీఁద పోయినప్పుడు పాన్పుమీఁద పవ్వళించుటకు నీవుభయపడుచున్నావా? సముద్రముమీఁద వాసము చేసినను భూమిమీఁద వాసముచేసినను పుట్టినవాఁడెల్ల నవశ్యముగా గిట్ట వలసినదే. ఈశ్వరప్రసాద మున్నయెడల నెక్కడ నున్నను భయము లేదు." అని యాసౌకాధికారి చెప్పెను.

గీ. అవనియం దున్న సాగరమందు నున్న
జనుల సమముగా రక్షించు సర్వభర్త,
ఎచట నున్నను భయమించుకేని పడక
యెల్లరు స్వధర్మమును నిర్వహింప వలయు.




153. కొండచిలువ మరియు గొఱ్ఱెపోతులు

తిన్నఁగా బై కెదిగియున్న మద్దిచెట్టొకటి తనచుట్టుపట్లనున్న పొదలను నిక్కిచూచి 'గర్వముతో "ఓచిఱుపొదలారా! నే నీ యడవిలోఁ గలవృక్షము లన్నిటిలోను చక్కనిదాన నయి యెట్టిమహో న్నతస్థితి నొందియున్నానో చూచితిరా? నాకొమ్మలాకాశమునంటి యేజంతువునకును ముట్టరా కున్నవి. నేనిట్టి శ్లాఘ్యపదవి ననుభవించు చుండఁగా, మీరు భూమినుండి నిలువెడ త్తయినను తలయెత్తుకొని లేవలేక దురవస్థ పడుచున్నారు. ఈ ప్రాంతములఁ దిరుగుగొఱ్ఱెలును

మేఁకలును మీ యాకులను మేసి మిమ్మఁ దలయెత్తనీ కున్నవి. మీదురవస్థను జూడఁగా నాకు పరితాపము గలుగుచున్నది." అని పరిహాసము చేయఁ జొచ్చెను. దానిగర్వోక్తులు విని యొకముండ్లపొద "ఓ వృక్షమా! మాస్థితి నీకు నేఁడు పరిహాసాస్పదముగా కనఁబడుచున్నది. రేపు బోయవాఁడు గొడ్డలిచేతఁబూని వచ్చి కట్టెలు కయి నీ మొదలు నఱక నారంభించినప్పుడు మనయిరువురిలో నెవ్వరి స్థితి కెవ్వరు పరితాప పడవలయునో నీవే తెలిసికొందువు. వేగిరపడక రెండుదినము లోపిక పెట్టుము." అని ప్రత్యుత్తరము చెప్పి దానికి గర్వభఁగము కలిగించెను.

గీ. కొలఁదివారలకునుబోలె గొప్పవారి
కాపదలు వచ్చుఁజూమ్మ కాలాంతరమున
కావునను లోకమునఁ దామె ఘనుల మనుచుఁ
బదులదుస్థితిఁ గని తూలఁబలుకరాదు.



154. గాడిద, తోడేలు

గాడిదయొకటి యొక పొలములో మేయుచు తన్ను పట్టుకో వలెనని తోడేలొకటి చేరువను తనవంక వచ్చుచుండుటచూచి తప్పిం

చుకొనుట కొకయుపాయ మాలోచించి కాలెత్తి తివేయుచు వెంటనే తాను కుంటిదయినట్లు నటింపసాగెను. అంతట తోడేలు దాపునకు వచ్చి యది యిఁక పాఱిపోలేదని తలఁచి యేలకుంటుచున్నావని కుశల ప్రశ్నము వేసెను. తానొక కంచె దాఁటిపోవునప్పుడు కాలిలో నొకమోడు విఱిగె సని చెప్పి, తన్ను భక్షించునపుడు గొంతులో గ్రుచ్చికొని బాధపెట్టకుండుటకయి యామోడును ముందుగాఁ నూడ దీయవలసినదని యా గాడిద తోడేలును వేఁడుకొనెను. తినఁజేమము నిమిత్తమని చెప్పిన యాపనికి తోడే లొప్పుకొని దానికా లెత్తి చూపుమనిచూచి తలవంచి మోడెక్కడ గ్రుచ్చుకొన్నదో శోధించు చుండఁగా, గాడిద వెనుకటికాళ్ళతో మూతిపం డ్లూడునట్లుగా దాని నొక్కతన్ను తన్ని క్రిందఁబడవైచి పరుగెత్తెను. తోడే లాదెబ్బతో సొమ్మసిల్లి వెనుక కొఱగి మరలలేచి కూరుచుండి నోటినుండి నెత్తురు కాఱ బాధపడుచు "ఇఁకముం దెప్పుడును జోలిమాలిన పనులకు పోకుండు నట్లుగా నాకీగాడిద మంచిబుద్ధి చెప్పినది. నాతండ్రి నా కొక్కఁడంతమాత్రవిద్యనుమాత్రమే నేర్పినప్పుడు నాకు తెలియని వ్రణ వైద్యములో నేనేలబ్రవేశింపవలెను?" అని తలపోయు చుండెను.

గీ. తనకుఁ గర్తవ్య మైనట్టిపనినెఱాను
జూచుకొనక యాధిక్యంబుఁ జూపఁ గోరి
జోలిమాలిన పనులకుఁ జొచ్చె నేని
నరుఁడు లాభంబు గోల్పోయి నష్ట మొందు.

---

155. కోతి, దానిపిలలు

ఒక కోఁతికి రెండుపిల్లలు పుట్టెను. తల్లి యూరెంటిలో నొక దానియం దధికప్రేమ గల దయి దానిని మిక్కిలి గారాబముతోఁ బెంచుచు రెండవదానిని తిన్నగాఁ జూడక యాదరము చేయుచుం

డెను. ఇట్లుండఁగా నొకనాఁ డకస్మికముగాఁ గొందఱు వేఁటగాండ్రు కుక్కలను వెంటబెట్టుకొని యా స్థలమునకు వేఁటకురాఁగా, కోతి వారినిజూచి భయపడి తత్క్షణమే పాఱిపోవలసిన వచ్చెను. అట్లాత్మ రక్షణార్థము పరుగెత్తునప్పుడు సహితము తనముద్దులబిడ్డను మఱచి పోక యాకోఁతి దానిని పదిలముగాఁ దనవీపుమీఁద నెక్కించుకొనెను. నిరాకరింపఁబడిన రెండవపిల్లకూడ స్వాభావికమైన ప్రాణభీతిచేత పరుగెత్తుకొని వచ్చి యప్పుడే వెనుకనుండి తల్లివీపుమీఁద దుమికెను. ప్రాణార్థియై పరుగెత్తుచున్న వేగిరపాటుచేత కన్నుగానక తల్లివీపు మీఁద నున్న తనబిడ్డలలో నొకదాని నింకొకదానినిగా భ్రమించి మహాకోపముతో తనకూరిమిబిడ్డనే చేతులతో నందుకొని నేలమీఁద వేసి కొట్టిచంపెను. అందుచేత తల్లిచేత ద్వేషింపఁబడుచు వచ్చిన పిల్లయే తల్లివీపును గట్టిగా నంటిపెట్టుకొని యుండి సర్వాపాయములను తప్పించుకొని కుక్కలవాతఁ బడక బ్రతుకఁగలిగెను.

గీ. ప్రియసుతుల గొందఱం దతిప్రేమ చూపి
భ్రష్టులను జేయుదురు కన్నవారె వారి
అధికముగఁ గూర్మి చూపనియట్టి సుతులె
బాగుపడుదురు తలుచు సద్వర్తనమున.

---

156 జంబుకము, మార్జాలము

కాలము గడపిన నక్కయు పిల్లియు కలిసి యాత్రచేయుచు త్రోవలో ప్రొద్దుజరుగుట కయి నీతివిషయమయిన సంభాషణ మారంభించెను. "సమస్తసద్గుణములలోను భూతదయ మహోత్కృష్టమయినది. మిత్రుఁడా! ఈ విషయమున నీ యభిప్రాయమేమి" అని

నక్క యడిగెను. "నిస్సందేహముగా భూతదయ సర్వోత్తమమైనది. లోకములో భూతదయను మించినధర్మము వేఱొకటిలేదు. దయా విహీనుని జన్మము నిరర్థకము" అని పిల్లి గంభీరభాషణములతో దన అభిప్రాయమును వ్యక్తీకరించెను. ఈవిధముగా నక్కయుపిల్లియుతమ పాండిత్యప్రకర్షమును గనఁబఱచి యహింసను ప్రశంసించుచుండఁగా చేరువ పొదలోనుండి యొక తోడేలువచ్చి పచ్చికబయలున మేయుచున్న గొఱ్ఱెల మందమీఁదఁ బడి యొక గొఱ్ఱెపిల్ల మెడపట్టుకొని యది యెంత యేడ్చుచున్నను జాలిపడక చంపి వాని కన్నులయెదుటనే దానిని భక్షించెను. "ఇది కేవల ఘోరకృత్యము ఈ పాడు పొట్ట కయి సాధుజంతువులను హింసించు రాక్షసకృత్యమును మాని కందమూలఫలాదులతో కడుపునింపుకోరాదా." అని పిల్లి వేదాంతవాక్యములు పలికెను. "ఇది నిశ్చయముగా మహాదారుణ కార్యము. జీవహింస యెవ్వరికిని కూడదు. అడవిలో మొలచినయేఱ్ఱ ణముతో నైనను జేనెడుపొట్ట పూడ్చుకోవచ్చును." అని నక్కమ ఱింత యుత్సాహముతో పరమార్థవిషయమునగుఱ్ఱించుచుండెను. ఈ రీతిని నిరర్గళధారగాజంబుకమార్జాలవదన గుహలలోనుండి ధర్మో పన్యాసఝరములు ప్రవహించుచుండఁగా నింతలో దయార్ద్రహృద యమునగల యానక్కయొక్క దృష్టి దారిప్రక్క కొక్కగుడిసెముందు నూక లేఱుకొని తినుచున్న కోడిమీఁదికి ప్రసరించెను. కోడి నేత్రగో చరముకాఁగానే నక్క భూతదయకు సెలవిచ్చి తనహృదయమునుండి దూరముగాఁ బంపివేసి తాను కోడిమీఁది కుఱికి కన్నుమూసి తెఱ చునంత కాలములోదానిని తనగర్భములోనికిఁ బంపివేసెను. ఆనిమి షమందే బలిసినయెలుక యొకటి గుడిసెలోనుండి యావలికిరాఁగా జాలిగుండెగల మార్జాలము దానిమీఁది కెగిరి పట్టుకొని తనలోపలి జీవదయాపరత్వమును వెంటనే పైకి సాగనంపి దానిస్థానమున మూష కమును ప్రవేశపెట్టెను.

గీ. పయికి వేదాంతవాక్యముల్ పలుకుచున్న
జంబుకములట్లు నడుతు రసాధుజనులు
నరుఁ డెపుడుఁ జెప్పనట్లై తా నడుచుకొనుచుఁ
బిల్లిశీలంబు విడిచి వర్తించ వలయు.

---

157. వాగస్థలుఁ, పట్టిచెట్టు

ఇద్దఱుమార్గస్థులు మధ్యాహ్నసమయమునం దొకయూరికిఁ బోవుచు నెండఁబడి డస్సినత్రోవలో నొకమట్టిచెట్టునీడను విశ్రమించి యలపు తీర్చుకొనుచు నొండొరులతో మాటాడుకొనుచుండిరి. కొంతసేపు సంభాషణ జరిగినతరువాత వారిలో నొకఁడు మట్టిచెట్టువంకఁ జూచి రెండవవానింతో "ఇదిచెట్లలోనెల్లను మిక్కిలినిష్ఫలమయినది సుమా! జిహ్వ కింపుగా తినుట కొక్కపండయినను లభింపని యిటువంటి పనికిమాలిన చెట్లవలన లోకమున కేమిప్రయోజనము? " అని యాచెట్టును తిరస్కరించి మాటాడ మొదలుపెట్టెను. రెండవవాఁడామాటల కొనాఁగాని తలయూఁచుచుండెను. అప్పుడాచెట్టు వారిమాటల కడ్డమువచ్చి "ఓకృతఘ్నులారా! మీరిప్పుడు నానీడలో హాయిగా విశ్రమించి సుఖమనుభవించుచుండియు నిష్ఫలమయినదానినని నన్నే నిష్కారణముగా నిందించు చున్నారు. మీ రిప్పు డనుభవించుచున్న దానికంటెను నావలన మీకధికప్రయోజన మేమికావలెను!' అని పలికి వారి నో రడఁచెను.

గీ. పుడమిఁ బలువుడు తమయల్పబుద్ధిచేతఁ
దెలియుడు స్వలాభకరవస్తువులనె తాము.
అయిన, నుపయోగ పడుచుండు నవనిఁ గలుగు
వస్తుతతియెల్ల నొక్కొక్కపస్కిఁ బ్రజకు

---

158. సింహమును, ప్రతిధ్వని

అరణ్యములో సింహ మొక మృగమును జూచి గర్జించుచు దాని వెంటఁబడెను. ఇట్లు వెంబడించుచుఁ గొంతదూరము పరుగెత్తి యొకపర్వతగుహాను సమీపించు నప్పటికి మఱియొకసింహ మఱచి నట్లు ప్రతిశబ్దము వైలుదేఱెను. ఆశబ్దమువిని సింహమాశ్చర్యపడినిలు చుండి "నాగర్జనమునకు ప్రతిగర్జనము చేయువాఁడెవఁడు?" అని కేక వేసెను. "నాగర్జనకు ప్రతిగర్జనము చేయువాఁడెవఁడు?" అని మాఱు ప్రతిధ్వని వినఁబడెను. "నేనుమృగరాజును" అని సింహము గంభీరస్వర ముతోఁ బలికెను. "నేనుమృగరాజును." అని మరల గంభీరనాదము వినవచ్చెను. "ఓరిమూర్ఖుఁడా! చాటుననుండి యఱవక నీవు నిజమైన పౌరుషశాలి వగుదువేని నాయెదుటఁబడి పోరుము." అని మహోగ్ర హముతో సింహము బిగ్గరగా నఱచెను. "ఓరిమూర్ఖుడా! చాటున నుండి యఱవక నీవు నిజమైనపౌరుషశాలి వగుదవేని నాయెదుటఁ బడి పోరుము." అని మరల బిగ్గరగా ప్రతిధ్వానము వినఁబడెను. అసూటలకు జంకి ధైర్యము విడనాడి జీచ్చువడి సింహము దిక్కులు చూడ మొదలుపెట్టెను. ఇదియంతయు దూరమునుండి వినుచుండిన నక్కయొకటి యప్పుడుచేరువకువచ్చి నమస్కరించి "ఓమృగకులసార్వ భౌమా! దేవరవారిహృదయములో భీతిగలిగించినది తమశత్రువు కాదు. ఇప్పుడు వినఁబడిన యాసింహనాద మాపర్వతగుహానుండి వెలువడిన యేలినవారివాక్యములప్రతిశబ్దము గాని వేఱు గాదు." అని విన్నవించెను.

గీ. భావనాస్పృష్టములగు నాపత్తులకును
ధీరులును భయంపడుదురు భీరు లట్లు;
కావునను భీతిహేతువు కనఁబడుటనె
దిగులు పొందక సత్యంబు తెలియవలయు.

బోయవాడు. పృక్షములు

గీ. వనచరుఁ డొకండు తన కేదో వలసినట్లు
విపినమును జొచ్చి యెల్లెడ వెదకుచుండ,
వృక్షములు వానిఁ గని "యేమివెత కే" దనుచు
నాదరముతోడ నడిగిననాతఁ డనియె.

గీ. "ఎక్కఁ వేమియు లేదు. నా కొక్కచిన్న
కఱ్ఱి కావలె గొడ్డలికామకొఱకు.
అంత" యన, వానిప్రార్థన యల్ప మగుటఁ
దలఁచి వృక్షం బొకకఱ్ఱి దాన మొసఁగె.

గీ. కఱ్ఱఁ గైకొని వెడలి యాక్షణమె వాఁడు
దానిఁ దనగొడ్డలికిఁ గామగా నమర్చి,
తనకు దయచూపినట్టి యాతరుల నెల్లఁ
గొట్టి కట్టెలకై నేలఁ గూల్పఁజొచ్చె.

గీ. చెట్టొకటి యప్పు తక్కినచెట్లఁ జూచి
"మనము, సఖులార పాత్రవిమర్శ లేక
యీకిరాతునకును దాన మిచ్చినట్టి
పాపఫలమెసుఁ డిది" యని పలికి కూలె.

గీ. ఇతరు లొగిఁ దన్ను యాచించు నెడ వివేకి
పాత్ర మెఱిఁగి దానము చేయవలయు నెవ్వఁడు.
ఈవి యరయ కపాత్రున కిచ్చునేని,
తనకుఁ దనవారికిని ముప్పు దాన వచ్చు.

గరుత్మంతుడు, కాకి

గీ. పర్వతాగ్రంబునందుండి పక్షిరాజు
తుత్తుచేఁ దూలి పసిగొట్రేఁ జూచి క్రింద
గొళ్ళసందున నిటికించుకొనుచు దాని
గగనవీధికి నెగసెను గ్రమ్మఱంగ.

గీ. చేరువమహీరుహాముమీఁదఁ గూరుచుండి
చూచుచుండిన యొక కాకి చోద్య మంది
తాను నటుచేయఁగా నెంచి తత్క్షణంబు
మేయుచుండిన యొక గొట్రెమీఁద వ్రాలె.

గీ. వ్రాలినంతనె బొచ్చులో వడిగఁ గాళ్ళు
తగులుకొని యూడి రాకున్న నెగర లేక
గిజగిజను గొట్టుకొనుచుండె గింజుకొనుచు;
గొల్లవాఁడును జరగిన దెల్లఁ జూచి.

గీ. చెంత కరుదెంచి కాకంబుఁ జేయి సాఁచి
పట్టుకొని మెల్లగా గోళ్ళపట్టు తిగిచి,
గుడిసెకును గొంచుఁ జని యాడుకొనెడుకొఱకు
వాయసంబును దనపిల్ల వాండ్రకిచ్చె.

గీ. ఆత్మపరశక్తు లరయక స్వాతిశయతఁ
జేత కానట్టిపనులకుఁ జేయి చాఁపి
యధికునట్లు నటించెడి యధమజనుఁడు
ధాత్రిలోపలఁ బరిహాసపాత్రుఁడగును.

జంబుకము, మార్జాలము

గీ. వృద్ధజంబుకమును ముదిపిల్లి కలిసి
యాత్రచేయుచు దారి నన్యోన్య మిట్లు
నీతివిషయంబులనుగూర్చి నిపుణమతిని
బుణ్యసంభాషణ మొనర్ప మొదలుపెట్టె.

గీ. "కోవిదోత్తమ! సర్వసద్గుణములందు
భూతదయ మహోత్కృష్ట మీపుడమివీఁద.
నీయభిప్రాయ మేమియొ నిక్కముగను
జెప్పు" మని నక్క వేఁడినఁ జీలి పలికె.

గీ. "జంబుకోత్తమ యీప్రపంచంబునందు
నొక్కభూతదయయె యుత్తమోత్తమంబు.
దానిసరిపోల్పఁ గలదె సద్ధర్మ మొకటి?
వ్యర్థము దయావిహీనునిబ్రతుకు తలఁప."

గీ. ఇటు సృగాలమార్జాలంబు లేపుమీఱి
సాధుసల్లాప మొక్కింత సలుపు చుండ,
దండపొదనుండి తోడే లొకండు దుమికి
గొబ్బునపై బడి వడి దానిగొంతు కొఱికె.

గీ. కాంచి మార్జాలపతి "కటకట! యిదెంత
ఘోరకృత్యము! చెడుపొట్టకొఱకు సాధు
జంతువులఁ జంపు టుచితంబె? నాకమాత్ర
మునను నుదరంబు పూరించుకొనఁగరాదె?"


గీ. అనవుడు సృగాలపతి యిట్లు లనియె "నకట
యెంత దారుణకార్య మీవృకము చేసె !
నెవ్వరికిని గూడదిటు జీవహింస చేయ ;
పొట్ట నేగడ్డితో నైనఁ బూడ్పవచ్చు."

గీ. ఉభయులును ధర్మములు పల్కుచుండఁగానె
కొంతదూరంబునను నొక్కగుడిసెముందు
గోచరం బయ్యె దృష్టికిఁ గోడియొకటి
ముక్కుతో నూక లేఱుచు నక్క కపుడు.

గీ. కుక్కుటము కంటఁ బడఁగానె నక్కతబిసి
దయను హృదయాంతరమునుండి తటిమి వేసి
మెఱుఁగుమెఱసినగతిఁ గోడిమీఁది కుఱికి
పట్టి దానిని దనమగర్భమునఁ బెట్టె.

గీ. కలుగులోనుండి యొకమూషికంబు వెలికి
వచ్చుడు నహింస నవలికిఁ బాఱుఁడోలి
దానితావున నెలుకను లోన నపుడె
దానుఁజొనిపె భూతదయార్ద్ర మైనపిల్లి.

గీ. పయికి వేదాంతవాక్యముల్ పలుకు చున్న
డంబుకములుల్లు నడుతు రసాధుజనులు
నరుఁ డెపుడుఁ జెప్పనట్లె తా నడుచుకొనుచుఁ
బిలిశీలంబు విడిచి వ రిల వలయు.



మానలివాడ. కొడుకులు

గీ. ఒక్కవృద్ధునిపుత్రు లొండొరులలోన
దగవు లాడంగ గనుగొని తండ్రివగచి
వారలకు బుద్ధిచెప్ప నుపాయ మొకటి
చిత్తమున నెంచి యందఱ జేర బిలిచి

గీ. వడిగ గట్టెమో పొక్కటి వారియెదుట
బెట్టి వేర్వేర దానిని విఱువు డనుచు
నాజ్ఞ యిచ్చెను; వారును హర్ష మొంది
వచ్చి తమతమ శక్తి చూపెదువాంఛతోడ.

గీ. కట్టెమో సిరు కేలను గదియబట్టి
బిట్టుమోకాలికిని బెట్టి విఱువ జూచి
దాని భేదింప జాలక తలలు వంచి
యొక్కొకరు సిగ్గుచే వెన్క కొదిగి చనిరి.

గీ. మరల జనకుండు తనయుల దరికి బిలిచి
మోపు విడదీసి కట్టెలు ముందు పెట్టి
వీని నొక్కొకటిని విరు విఱువు డనిన
గడగి యువలీల విఱిచిరి కట్టెలెల్ల.

గీ. తండ్రి యపుడాత్మజులఁ జూచి "తనయులార
తెలియఁబడెనె సంస్థిభావబలము మీకు ?
ప్రేమపాశానుబద్ధులై పెంపుగన్న
నెట్టివారు భేదింపలే రిట్టి మిమ్ము.

గీ. ఒండొరులఁగూడ కొంటిగా నుండు రేని
యన్యులకు నిట్లు సుఖసాధ్య లగుదు రీరు"
అనుచుఁ జెప్పినబుద్ధి గైకొనుచు వారు
తగవు లాడక యైకమత్యంబుఁ గనిరి.

గీ. వసుధ నేకకుటుంబమువార లెపుడుఁ
గలసి యన్యోన్యమైత్రితో మెలఁగవలయు.
ఒండొరులతోడఁ బోరాడు చుండు రేని,
యహితులకు వారు సుఖసాధ్య లగుదు రొకట.

సంపూర్ణము

దేహారోగ్యధర్మబోధిని

547

విషయసూచిక

మొదటి ప్రకరణము

వాయువు ... 555

రెండవ ప్రకరణము

జలము ... 566

మూడవ ప్రకరణము

భోజనము ... 576

నాలవ ప్రకరణము

దేహ గేహ పరిశుద్ధతలు ... 585

అయిదవ ప్రకరణము

దేహపరిశ్రమ విశ్రాంతులు ... 598

పీఠిక

మొదటి కూర్పు

దేహారోగ్యధర్మములను బోధించెడుగ్రంథములు తెలుఁగుభాష లోనంతగా లేవు. ఉన్నవానిలో సహితము కొన్ని మిక్కిలిపెద్దవిగాను, కొన్ని మిక్కిలి చిన్నవిగానుండి బాలురకును బాలికలకును సుబోధ ములు కాకున్నవి. కాఁబట్టి యెల్లవారికి నుపయోగపడునట్లుగామిక్కిలి సులభశైలితో నే నీగ్రంథమును రచియించితిని. ఇది మొట్టమొదట స్త్రీలయుపయోగము నిమిత్తమయి "సతీహితబోధిని" లోఁ బ్రక టింపఁబడినను, ఇది పాఠశాలలలోని బాలురకును బాలికలకును సమస్త జనులకును గూడ నుపయోగకరముగా నుండు ననుటకు సందేహముండదు. పరీక్షలకుం బోవువారు దీనిని జదివి సులభముగా గ్రహించి పరీక్షలలోఁ గృతార్థులు కావచ్చును. ఇట్టి గ్రంథములు ప్రతికుటుంబములోను ప్రతిగృహిణియొద్దను ఉండఁదగినవి. మహాజను లును విద్యాశాఖవారును దీనినాదరించి గ్రంథకర్తకు ప్రోత్సాహ మును గలుగింతురని నమ్మ్మచున్నాను.

రాజమహేంద్రవరము
10 వ మెయి 1889 సం॥

కందుకూరి వీరేశలింగము.

550

ఉపోద్ఘాతము.

ప్రపంచములోని సుఖము లన్నిటిలోను దేహారోగ్యమువలనఁ గలుగు సుఖముతో సమానమయినదిమఱియొకటియేదియు లేదు. కావు ననే మనపూర్వులు "శరీరమాద్యంఖలు ధర్మసాధన" మ్మనిశరీరమునే మొదటిధర్మసాధనముగాఁ జెప్పియున్నారు. కోట్లకొలఁదిధన మున్న ను, లక్షలకొలఁది వస్త్రాలంకారము లున్నను, వేలకొలఁది పరిచారిక లున్నను, నూఱులకొలఁది దివ్యభవనము లున్నను, ఈలోకములోనివి మఱియేవి యెన్నియున్నను, అనుభవించుట కొక్కఁ దేహారోగ్యములేని యెడల దేనివలనను సుఖముకలుగదు. మనము రోగమువచ్చి మంచ మెక్కినప్పుడు కానిఁ తిన్నగా తిరుగుచున్నంతవఱకును దేహారోగ్యము వలనిసౌఖ్యలాభములను దెలిసికోలేము. గృహయజమానునకో, అతని భార్యకో, కుటుంబములోనిమఱియెవ్వరికో వ్యాధివచ్చి వారిని నిరుప యుక్తులను గాఁ జేసెనేని మన మప్పు డారోగ్యహీనతవలనినష్టములను పూర్ణముగాఁ దెలిసికోఁగలుగుదుము. ఆరోగ్యము చెడుటచే గృహయజ మానుఁ డిల్లువిడిచిపోయి పనిచేయలేక సంపాదించి తెచ్చి కుటుంబపోష ణముచేయుటకశక్తుఁడగుటయే కాక మందులకొఱకును వైద్యులనిమి త్తమును ఋణములపాలుకూడ కావలసివచ్చి నప్పటికంకె కుటుంబమున కెక్కువకష్టము మఱి యేముండును? ఒకవేళ సంపాదించుగృహకర్త తిన్నగాతిరుగుచున్ననుగృహపత్నియారోగ్యముతప్పినదయినపక్షమున, బిడ్డలపథ్యపానములు విచారించువారు లేకయు వంట మొదలయినగృహ కృత్యములను నిర్వహించువారు లేకయు కుటుంబములోనివా రెంత శ్రమపడవలసి యుండును? రోగులు పడెడిశ్రమయటుండఁగా వారికుప చారములు చేయవలసినవారు నిద్రాహారములు తిన్నగా లేక మనో వ్యాధిచేత నెంత చింతపడ వలసియుండును? కాఁబట్టి యివి యన్నియు

విచారింపఁగా లోకములో దేహారోగ్యము గలవారిభాగ్యమే భాగ్యము కాని యితరులదికాదు. దేహఁరోగ్యము లేనియాగర్భశ్రీమంతునికన్నను దేహారోగ్యము గల గర్భదరిద్రుఁడే సౌఖ్యవంతుఁడు. మన శరీరావయవము లన్నియు వేనిపనియం దవి తిన్నగా ప్రవర్తిల్లు చున్నంతవఅకును మనకు సుఖముకలుగ వలెనని యీశ్వర నిర్ణయము ; ఏయేయవయవము లేయేపనులను జేయుచుండవలయునో యాయవయవము లాయాపనులను జేయుచున్నస్థితి కారోగ్య మని పేరు. మన తెలివిలేమి వలననో, అశ్రద్ధవలననో, ఇతరలోపములవలననో, అవయవములలో నొక్కటిగాని యనేకములుగాని స్వకృత్యమును క్రమముగా నిర్వహింపక మనకాయాసమును గలిగించెడుస్థితికే రోగమని పేరు. కాఁబట్టి మనల నాశ్రయించెడిజ్వరాదు లయినసమస్తరోగములకును కారణమేదో యుండునుగాని నిష్కారణముగా రోగ మెప్పుడును రాదు. ఆకారణమును కనిపెట్టలేక మూఢులు రోగములు దైవతంత్రమువలనఁ గలిగినవని చెప్పుచు, కొన్నిరోగములకు పిశాచములును మఱికొన్నిరోగములకు దేవతలును కర్తలని భ్రమించుచు, పనికిమాలినపనులనుజేయుచుందురు. వమనవిరేచనములుగాని స్ఫోటకముగాని వచ్చినప్పుడుతగిన చికిత్సలను జేయింపఁజూడక మరిడిదేవతయనియు పొక్కులమ్మయనియు జాతరలు చేయించుచు మేకలను కోడిపిట్టలనుబలియిచ్చుచువృథాధన వ్యయముచేసి రోగములను మఱింత హెచ్చుచేయించుచుందురు. ఇటువంటియంటురోగములు వచ్చినప్పుడు మాత్రమేకాక యితరరోగములు వచ్చినప్పుడు సహితము మూఢులయినసామాన్యజనులు వైద్యుల యింటికి పరుగెత్తుటకు మాఱుగా సోదె చెప్పువారియిండ్లకు పరుగు లెత్తుచు, ఔషధములను సంపాదించుటకుమాఱుగా విభూతులను రక్షలను సంపాదింప యత్నించుచు, పథ్యపానములను విచారించుటకు మాఱుగా బలులను దిగుడుపులను విచారించుచు, రోగములుపెరుగునట్లుగా వ్యర్థముగా కాలహరణము చేయుచుందురు. ఇట్టివెఱ్ఱిపనులను

జేయించుటకుమాఱుగా స్ఫోటకము రాకుండఁ జేయుట కయి ముందు
గానే టీకాలువేయించి జాగ్రత్తపఱచు, దైవికముగా స్ఫోటకమువచ్చి
నపుడు రోగ నివారణమునకుఁ గావలసిన సాధనములను జేయించుచు
వచ్చినపక్షమున, ఎంతమంది ముఖములమీఁద గుంటలుపడివికారరూప
మును పొందకయు కన్నులను కాళ్ళను పోగొట్టుకొనకయు తాము బలి
యిచ్చెడుజంతువులకు తోడుపాటుగా రోగభూతములకు తమబిడ్డలను
గూడ బలియియ్యకయు సుఖపడుచుందురు! గృహశాంతులనుగ్రొక్కు-
బడులను జేయనక్కఱలేక యేయూరోగ్యధర్మములను దెలిసికొని యవ
లంబించుటవలన, ఎన్ని దేశములయందు జనులు కొన్ని వ్యాధులను తమ
దేశమునుండి పాఱఁదోలి యారోగ్యసంపద ననుభవింపుచున్నారుకారు!
మనము తెలివిగలవార మయి యారోగ్యధర్మములను దెలిసికొని శరీర
తత్వమును గనిపెట్టి ప్రవర్తించుచుందుమేని, పెక్కురోగములు మన
వద్దకు వచ్చుటకే భయపడుచు సాహసించి వచ్చిన కొన్నిరోగములును
విస్తారముగాహానిచేయ వెనుకతీయుచు నుండుటకు సందేహముండునా?
కాఁబట్టి యాశ్వరనిర్ణయము లయినయారోగ్య ధర్మములను మీఱి
వర్తించుటవలన రోగములువచ్చుటయేగాని వైవత్రముగాని రోగవిషయ
మున దైవత్రము మఱియొకటిలేదు. రోగములువచ్చుట యాశ్వర
నిర్ణయము కాదనియు రోగములకు మనమాహ్యమోదుష్పవర్తనమో
కారణమనియు మనమెప్పుడు తెలిసికొందుమో యప్పుడే యారోగ్య
ధర్మములను దెలిసికొని యవలంబించుటకుఁ బ్రయత్నించుచు రోగనివా
రణమునకును రోగశాంతికినిదగినసాధనములరుబూనివర్తించుచు దృఢ
గాత్రుల మయి సుఖపడుచుందుము. కాఁబట్టి మనమిప్పుడు విచారింప
వలసిన దేహారోగ్యధర్మములేవి, వేనిని మీఱుటవలన మనకు రోగ
ములువచ్చును, అనునంశము లయియున్నవి. అన్నవస్త్రములకు లోప
ము లేకున్నయెడల సుఖముకలుగునని యెల్లవారును జెప్పుదురు. కాని
మనశరీరసుఖమున కీరెండునుమాత్రిముచాలవు. కడుపునిండ భోజనము

చేసి మంచిబట్టలుకట్టుకొన్నను మనము కొంచెముసేపు గాలిలేనిగదిలో కూరుచున్నను మనలోపలికి గాలిపోకుండ నెవ్వరైన నిమిషకాలము మనముక్కును నోరును మూసినను మన మెంతో యాయాసపడుచు సుఖహీనుల మగుదుము—ఇందువలనగాలిమనసుఖమున కాధారమయి నట్లు స్పష్టమగుచున్నది. ఒక్కదినము మంచినీళ్ళుత్రాగకపోయినయెడల నాలుకయెండి పరితాపపడుచుముగాన, జలమును మనసుఖమున కావశ్యకమయిన దే.కడుపుపట్టినంతనీరు త్రాగినను రెండుమూడు దినము లాహారము తినకపోయినపక్షమున లేవసత్తువలేక బలహీనపడి మనము శ్రమపడుదుము. కాబట్టిభోజనముకూడమనసుఖమునకు ముఖ్యముగా కావలసియుండును. మనదేహముశుచిగానుండకుటకికిగానున్ననుమన గృహములు శుచిగానుండక ముఱికినీరు మొదలయినవానిచేత దుర్గంధ సహితములుగానున్నను గజ్జి మొదలయినవి పట్టియు తలనొప్పులు మొద లయినవి వచ్చియు మనము బాధపడుదుము. కాబట్టి మనసుఖమునకు దేహపరిశుద్ధతయు, గృహపరిశుద్ధతయు కూడ నత్యావశ్యకములు. ఈ పయినిజెప్పినవేకాక మనము పనిపాటులను దేహపరిశ్రమమునుచేయక పోయినను యుక్తకాలములోనిద్రపోవుచువిశ్రాంతినిపొందకపోయినను మనము సుఖము పొందఁజాలము. కాబట్టి శరీరసుఖమునకు దేహపరి శ్రమము విశ్రాంతియు తప్పక కావలసియుండును. ఇప్పుడు చెప్పిన దానినిబట్టి చూడఁగా దేహారోగ్యమున కావశ్యకము లయినవి —

1. వాయువు.
2. జలము.
3. భోజనము.
4. దేహ గృహ పరిశుద్ధతలు.
5. దేహపరిశ్రమ విశ్రాంతులు.

ఈయైదు విషయములనుగూర్చియు ఈగ్రంథమునందుసంగ్రహముగాఁ జెప్పఁబడును.

దేహారోగ్యధర్మబోధిని

మొదటి ప్రకరణము.

వా యు వు.

అన్న పానములు లేక కొన్ని దినములవఱకయిననుబ్రతుకఁగలము గాని గాలిలేకకొన్ని నిమిషములయినను జీవింపలేము. తల్లిగర్భము నుండిజాఱి భూమిమీఁద పడినతోడనే మనము మొట్టమొదట చేయు పని పయిగాలిని లోపలికి పీల్చుటయు, మన మీభూమిని విడిచిపోవు నప్పుడు కట్టకడపట చేయుపని లోపలిగాలినిపయికివిడుచుటయు, అయి యున్నది. పుట్టినదిమొదలుకొని చచ్చువఱకును మేలుకొనియున్నను నిద్ర పోవుచున్నను మనమీానడుమ నెల్లప్పుడును చేయుచుండువ్యాపారము గాలిని పీల్చుచు విడుచుచు నుండుటయే. కాఁబట్టి వాయువే మనబ్రతుకునకు ముఖ్యాధారము.

గాలి మనకన్నుల కగపడక పోయినను మహావాయువు పయికేఁబదిమయిళ్ళవఱకును భూమిచుట్టును వ్యాపించి యున్నది. మనము పరుగెత్తునపుడుగాని, విసనకఱ్ఱమొదలయినవానితోవిసరుకొను నప్పుడు గాని, ఇతరకారణములచేత కదలి వీచునపుడుగాని, స్పర్శేంద్రియము వలన మనము గాలిని తాఁకి తెలిసికోఁగలము. సముద్రములో చేప లున్నట్లుగానే మన మీ మహావాయుసముద్రములో ఉండి తిరుగు చున్నాము. గాలిలో నాలుగువిధము లయినవాయువిశేషములు చేరి యున్నవి. ప్రాణవాయువు, లవణవాయువు(ఉప్పుగాలి),అంగారక్షార వాయువు (బొగ్గుపులుసుగాలి),జలవాయువు (లేక జలధూమమనెడినీటి

యూవిరి), అను నాలుగుభాగములలోను మొదటి రెండును పరిధానము లయినవి. తక్కిన రెండుభాగములునుగాలిలోమిక్కిలి తక్కువగా చేరి యున్నందున, సామాన్యముగాగాలిప్రాణవాయువునులవణవాయువును మాత్రమే కలిగియున్నదని చెప్పవచ్చును. ఈరెంటిలోనుప్రాణవాయువు జంతుకోటిజీవించుటకునునిప్పనిప్పమండుటకునుముఖ్యాధారమయినది. అదిలేకపోయినయెడల, జీవజంతువు లేవియుబ్రతుకవు;దీపములు మొదలయిన వేవియు వెలుగవు. గాలియంతయు నొక్కప్రాణవాయువునే కలిగియున్న యెడల, అదిమిక్కిలి వడి గల దగుటచేతజీవజంతువులతి వేగముగా శ్వాసించి చచ్చిపోవును. ఒకచోట ని ప్పంటుకొన్నప్పుడు ప్రపంచ మంతయు వ్యాపించి యొక్కసారిగా దహించుకొని పోవును. కాబట్టి దానివడినడంచిబలమునుతగ్గించుటకయిజీవదయాపరుడయిన పరమేశ్వరుండు ప్రాణవాయు వొకభాగముతో నాలుగుభాగములు లవణవాయువును చేర్చి, జీవజంతువులసుఖజీవమునకును నిప్పతగినట్లు గా మండుటకును అనుకూలపఱచి, దానినత్యంతోపయుక్తముగాచేసి యున్నాడు. మనము శ్వాసమూలమున గాలిని లోపలికి పీల్చునపుడు గాలియందలిప్రాణవాయువు శ్వాసకోశములవద్దకు పోయి రక్తమును పరిశుద్ధ పఱచి దేహమునందలి యపరిశుద్ధము లయినపదార్థములను దహించుటవలన దేహమునసుష్ణత్వముకలుగుటయేకాక అంగారశ్వార వాయువనునొకవిషవాయువు పుట్టి శ్వాసమువిడుచునప్పుడు పయికివచ్చి గాలిలో చేరుచుండును.ఇదిగాకకట్టెలు మొదలయిన వస్తువులుకాలుట వలనను దీపములు వెలుగుటవలనను జీవజంతువులునువృక్షాదులును కుళ్లుటవలనను అంగారశ్వారవాయువుకల్గి గాలిఅందుకలియుచుండును. ప్రాణవాయువును బొగ్గునుచేరియంగారశ్వారవాయు వుత్పత్తియగును. ఇది సామాన్యవాయువుకంటె మిక్కిలి బరువు గనుక కొన్నిసమయ ములయందు లోతునూతులలో అడుగుతట్టున నిలిచియుండును. అది

యెఱుఁగక చటుక్కునఁ నూతులలోఁ దిగినవారు మృతినొందుదురు. కాఁబట్టి యీవిషవాయువు నూతిలోనున్నదో లేదో తెలిసికోవలెనన్నపక్షమున ముందుగా దీపము నొకదానిని వెలిఁగించి దానికి త్రాడుకట్టి నూతిలోఁ దింపి చూడవలెను. దీప మాఱిపోయినయెడల, అంగారక్షారవాయువున్నట్లే. ప్రాణవాయువు జీవజంతువులప్రాణసంరక్షణమునకును నిప్పుమండుటకును సహాయముగా నున్నట్లే యీయంగారక్షారవాయువు ప్రాణమునకును నిప్పునకును హాని చేయునదియైనను, వృక్షాదులకాహారముగా నుండి వానిని జీవింపఁజేయుచుండును. కాఁబట్టి చెట్లు మొదలయినవి పగలంతయు ఈవిషవాయువును పీల్చుచుండును. శుద్ధవాయువునందు దీబొగ్గులుసుగాలి రెండువేలయైదువందల పాళ్ళలో నొకపాలుగానుండును. ఈవిషవాయువింతమాత్రముగాలిలోఁ కలిసియుండుటవలన నేహానియు కలుగదు; ఇంతకంటెనధికముగానున్నయెడల మనముబలహీనులమయి రోగిష్ఠులమగుదుము. గాలిలోఁచేరియున్న నాలవపదార్థముజలవాయువు. భూమిలోనుండి సదా యావిరిరూపమున నీరు పయికి లేచుచు కొంత భాగము గాలిలో చేరియుండును, గాలిలో జలభూమము చేరియుండని పక్షమున మనదేహము లెండిపోయి బీటలు వాఱుటయెకాక సారము లేక చెట్లు మొదలయినవికూడ చచ్చిపోవును. ఈనాలుగును తగినభాగములుగాచేరి వాయువు శుద్ధముగా నున్నయెడల దేహ మారోగ్యదశయం దుండును.

మనము భూమివిూఁదజన్మించినది మొదలుకొనిమరణమునొందువఱకును వాయువే మనకు ప్రాణాధారమయినను, మనసుఖజీవనము నకు నిర్మలవాయు వుండవలెనుగాని యేదో యొకవిధమయినవాయువు పనికిరాదు. కల్మషవాయువును మన మాఘ్రాణించుచు వచ్చినయెడల అది మనకుప్రాణాధారమగుటకుమాఱుగా ప్రాణనాశనమునకే కారణమగును, బహుకారణములచేత మనచుట్టును వ్యాపించి యుండుగాలి

యెప్పుడును విషమిళిత మగుచుండును. లోకములో జీవకోటికి హాని చేసెడువిషపదార్థములు గణనాతీతములుగా నున్నను, వానిలోనెల్లను బహుజనులకు రోగాదిబాధలు తెచ్చిపెట్టి విశేషప్రాణహానిని కలిగించు చుండునది విషవాయువేయని చెప్పవచ్చును. 1756 వ సంవత్సరము నందిసురాజదౌలా యనుమహమ్మదీయప్రభువు నూటనలువదియాఱు గుర నిగ్లీషువాండ్రను కలకత్తానగరమునందలి పదునెనిమిదియడు గులు చదరము గలయిఱుకు చెఱసాలయందుత్రోయించినప్పుడు, వారి కందఱికిని విదాహముపుట్టించి చెమ్మట వెల్లువలుకట్ట దేహములకు తాప ము కొలిపి భయంకరమయిననానావిధవేదనలను కలుగఁజేసి యొక్క రాత్రికాలములో నూటయిరువదిముగ్గురప్రాణములు గొన్నది విష సహిత మయినదుర్వాయువు గాక మఱియేదియున్నది? చావునకుఁదప్పి ప్రాణమాత్రావశిష్టు లయి జీవచ్ఛవములవలె మిగిలి యున్నయిరువది ముగ్గు రయినను తెల్లవాఱి తలుపు తెఱచునప్పటికి తమలోత బయటికి వచ్చుటకుకూడ నశక్తులయి తమయవయవములు తమయధీనము గాక కొట్టుకొనుచుండిరి. ఈప్రకారముగా ప్రతిస్థలమునందును దుర్వాయువు వలన నొక్కరాత్రిలో నిట్టిసంఘమరణములు కలుగకపోయినను, బహు స్థలములయందు శుద్ధవాయువు లేకపోవుటవలన లక్షలకొలఁదిజనులు రోగిష్టులయిబలహీనపడి బ్రతికియున్నంతకాలమునుగూడ నెందునకుం బనికిరానివారయి పోవుచున్నారు. కాఁబట్టి మనము వాయువునందు ప్రాణాపాయకరము లయిన విషపదార్థములు చేరువిధమును కనిపెట్టి వానికి తగినప్రతిక్రియలు చేయుచు సాధ్య మయినంతవఱకు వాని క్రౌర్యమును తగ్గించుచు రావలయును.

జీవజంతువులు శ్వాసముపీడుచుటనలనను, కట్టలు మొదలయినవి కాలుటవలనను, అంగారక్షారవాయు వనుపేరు గలయొకవిషపదార్థ ముత్పన్నమగు నని యీవఱకే చెప్పియున్నాము. మన మూపిరివిడుచు

నప్పు డొక్కయంగారక్షారవాయువునుమాత్రమే కాకకొంతచుర్జలమును కొన్నియితరమప్పదార్థములను గూడ బైటవిడుచుచుందుము. దానికి నిదర్శనముగా మనము నాలుగయిదుసారు లొకయద్దమువూదనూపిరి విడిచి యాభాగమునువ్రేలితోస్పృశించినపక్షమునకొంచెముతడిగాను జిగురుగాను కనఁబడును. ఈపదార్థము లన్నియు మన మాఘ్రాణించెడు ప్రాణవాయువు లోపలికి పోయి యక్కడిరక్తము మొదలయినవానిని శుద్ధపఱుచుటవలన పయికివచ్చెడుపనికిమాలినపదార్థములేగనుకముఱికి కుండ్లనుగాని యిండ్లనుగాని శుద్ధపఱుచుటవలన పయికి వచ్చెడుచెడునీరు మొదలయినవానివలెనే యివియుప్రాణమున కపాయకరముగా నున్నవి. దేహసంబంధముచెడి శ్వాసమూలమున పయికివచ్చెడియీజంతుపదార్థములనుశరీరములోనట్లెయుండనిచ్చినయెడల, అవి యక్కడకుళ్ళిమురిగి కంపెత్తిశరీరమున కురుపులు మొదలైనవి బయలుదేఁజేసి పెక్కువ్యాధులు కలుగుటకుకారణమగును. ఈప్రకారముగా ప్రతిస్థలమునందును ప్రతిక్షణమునందును మనుష్యులశ్వాసములవలననేకాకపశువులుపక్షులు మొదలయిన సమస్త జీవజంతువులశ్వాసములవలనను పయిని చెప్పినమూడు విధములయినచెడ్డపదార్థములును బయలుదేఱి గాలిని పాడుచేయుచుండును.ఇదిగాక మండెడు ప్రతిపదార్థమును ప్రాణవాయువుయొక్కసాహాయ్యముచేత రూపు చెడి, అంగారక్షారవాయువుగా మాఱుచుండును. ఈవిధముగాప్రాణవాయువుతఱిగిపోయి యంగారక్షారవాయువు హెచ్చి నపక్షమున, నిప్పు మండక పోవుటయేకాక జీవజంతువులుసహిత మరనిమిష మయినను బ్రతుకఁజాలవు. అందుచేతనే మన మొకదీపమును పెట్టెలోపెట్టి తాళము వేసినయెడల చమురెంతయున్నను ప్రాణవాయువు నశించుటవలన కొంచెముసేపటికెల్లను దీప మాఱిపోవును;ఆపెట్టెలోనే యొకపిట్టను బెట్టి మూఁత వేసినయెడల శ్వాసమువలన ప్రాణవాయువు నశించి యంగారక్షారవాయువు వ్యాపించును గనుక కొంచెమునేపటి

కెల్లను పక్షి గిజగిజ కొట్టుకొని ప్రాణములు విడుచును. ఇంతకుముందు చెప్పిన చెఱసాలయొక్క పయిగోడకు రెండుచిన్న కిటికీలున్ననురాత్రియైని మిదిగంటలు మొదలుకొని సూర్యోదయ మగులోపల నొక్కసారిగా నూటయిరువదిముగ్గురు ప్రాణములుపోగొట్టుకొనుటయు, అందలొక్క గదిలోచేరి శ్వాసమువిడుచుటచేత గలిగినయంగారక్తవాయువువల ననే విశేషజనసమ్మర్దము కలిగి విశేషదీపములు వెలుగుచుండు సభలు మొదలైనస్థలములయందున్నవారి కాయాసమును తలనొప్పియుకలుగు చుండుటయు వారాస్థలమునువిడిచిబయటికివచ్చి కొంచెముసేపు మంచి గాలిలోనుండగానేహాయిగానుండుటయు పలువురకనుభవమునలనఁ దెలిసియుండును. ఈయంగారక్తవాయువునకు కంపేమియులేదు.

ఒక్కచెట్టు గాని జీవజంతువు గాని చచ్చినతరువాత కొంచెము కాలములోనేకుళ్ళిపోవుట కారంభించి వస్తునాశము చెందునపుడు దాని లోనుండి నుర్గంధసహితమైన విషవాయువులు పుట్టి పయికిలేచి నున మాఘ్రాణించుమహావాయువులోఁ జేరి పలువిధము లైననష్టములు కలుగఁ జేయును. శీతదేశములకంటె నుష్ణదేశములో వస్తువు లతిశీఘ్రు ముగా కుళ్ళి మురిగిపోయి కంపెత్తనారంభించును. దొడ్లలోతీసివేసిన కలుపుమొక్కలును, గడ్డియు, చెట్లకొమ్మలును, అరటిమట్టలు మొదలయి నవియు, కూరలు తరిగినతరువాత వానితొక్కులు మొదలయినవియు, ఇండ్లసమీపమున పాఱవేసి యుపేక్ష చేసినయెడల, అవి యక్కడనే కుళ్ళ నారంభించి నానావిధమర్గంధములు బయలుదేఱి వాయువునందు వ్యాపించి యిండ్లయందు కాపుర మున్నవారికి వ్యాధులు కలిగించును. ఈకుళ్ళెడువస్తువులు తేమగలచోటులయందు వేసినయెడల దానివలన మఱింత చెఱుపు కలుగును. సాధారణముగా మనకువచ్చెడుజ్వరములు చెట్లు చేమలు కుళ్ళుటచేత సంభవించినవిషవాయువులవలననే కలుగు చున్నవని వైద్యశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. మనుష్యులు స్నానము

చేయుటకును పాత్రములు మొదలయినవి శుద్ధిచేయుటకును వాడిన కలుషజలము నిలుచుముట్టికికుండ్లయందును ముట్టికికాలువలయందును చెడువాసనతో గూడినవాయువులు పుట్టిశరీరారోగ్యమునకు మిక్కిలి చెఱుపుకలుగ జేయును. దుర్వాసనలతో నిండియున్నయీవిషవాయువు నకు గంధకజలవాయువనిపేరు. తూముకాలువలు, ముట్టికికుండ్లు, స్నాన ముచేయుస్థలములు, అంట్లుతోముచోట్లు, మొదలయినవియెప్పటికప్పుడు శుభ్రపఱుపక యొచ్చుపడునట్లు చేసి పురుగులు పడి కంపెత్తునట్లుగావిడి చినపక్కమున, ఆసమీపమున వాసముచేయువారికి తలనొప్పి, వాంతి, ఆంకలితప్పుట మొదలయిన తెగుళ్ళు కలుగును. ఈవిషవాయువు భూమి లోనుండి దిగికాని మఱియొకవిధముగాగాని పోయిమనుష్యులు పశువులు చేసెడుజలములో ప్రవేశించినయెడల, అనీరు త్రాగువారికి సెత్తుడ గడ్డలు, రక్తవిరేచనములు మొదలయినవి కలుగును.

ఇవిగాక తేమగానున్నస్థలములనుండియు వర్షపునీరు మొదలగు నవి నిలుకడగానుండి పాకుడుపట్టియివకగానుండు చోట్లనుండియు, మన వులను కట్టినచోట్లనుండియు, వెంటనే శుద్ధి చేయని మఱుగు పెరళ్ళ నుండియు, నిలువ చేసెడు పేడకుప్పలు మొదలయిన యెరువువస్తువుల నుండియు, పందిపెంటలు మొదలయినవి యున్నపరిదేశములనుండియు, తోళ్ళుబాగుచేయుస్థలములనుండియు, రంగులు వేయుశాలలనుండియు, మాంసవిక్రయముచేయుకొట్లనుండియు, ఆముదమువండిపిప్పి పాఱవేయు చోట్లనుండియు, బహువిధములయినదుర్వాసనలునుదుర్వాయువులును కలిగి దేహసుఖమునకు భంగము కలిగించును. కాఁబట్టియివిసాధ్యమై నంతవఱకు కిండ్ల సమీపమున లేకుండునట్లును, అనివార్యముగా నున్న వానిని తఱుచుగా శుభ్రము చేయునట్లును, చేయవలయును. ఇవియు పయిని చెప్పిన కుళ్ళెడుచెట్లుచేమలును, శవములను పూడ్చెడు కాల్చెడు స్మశానవాటికలును, గృహసమీపములయందుండి విషవాయువులధిక

మయినయెడల వమనవిరేచనరోగములు మొద లయినయంటురోగ ములు పుట్టి మంచిచోట్లగూడ వ్యాపించి విస్తారముగా ప్రాణనాశనము కలుగజేయును. మనుష్యులమూత్రాదులనుండినవాచారవాయువనెడి యొకవిషవాయువు పుట్టి కొంతచెఱుపు కలుగజేయును. కాబట్టి మనము మూత్రవిసర్జనమునకు దొడ్లలో దూరముగా పోవలయును.

ఇంతవఱకు చెప్పినదానిచేత సాధారణముగా జీవజంతువులు శ్వాసము విడుచుటవలనను, నిప్ప మండుటవలనను, కాయగసురులును జంతుపదార్థములునుకుళ్ళుటవలనను, ముఱికికాల్వలు మొదలయినవాని వలనను, మురుగుడుమఱుగుదొడ్లు మొదలయిన వానివలనను, ఇవక భూములవలనను, చెడిపోయి వాయువు రోగహేతువగుచుండునని తేలుచున్నది.

ఇప్పుడు వివరించినపలుకారణములచేత లోకమునందలిశుద్ధ వాయువంతయు ప్రతిదినమును ప్రతినిమిషమును చెడిపోవుచుండి విష పూరిత మగుచున్నయెడల లోకములోనివారందఱును నీవఱు కేనశించి ప్రపంచము నిర్మానుష్యమైయుండవలసియుండును. కాని జీవదయాపరుడయినపరమేశ్వరుడుకలుషవాయువునుశుద్ధపఱుచుటకై తగినసాధనములనుకూడ కల్పించియుండుటచేత ప్రజానాశనము కలుగక జనులు వివేకులయి యారోగ్యధర్మముల నెఱిగి నడుచుకొన్నయెడల ప్రజా వృద్ధియే కలుగుచుండును.

గాలివ్యాపనస్వభావము కలదిగనుక శ్వాసమువిడుచుట మొద లయినపనులవలన పుట్టువిషపదార్థములు మహావాయువులోఁ గలిసి విశేషజలములో కొంచెముపాలుపోసినయెడల నంతటనువ్యాపించి కనఁ బడకపోయినట్లే సర్వత్రవ్యాపించి చెదరిపోయి వానివలననంతగా హాని కలుగకుండును. ఇదిగాకఝుంఝూమారుతముబలముగావీచివిషవాయు వులను నిమిషములో దూరప్రదేశములకుఁ గొనిపోయి వాయువును

శుద్ధపఱుచు చుండును. ఓరుగాలివలన మనకు కొన్ని సమయముల యందుకొన్ని నష్టములుకలిగినను మొత్తముమీద గాలికొట్టుచుండుట వలననే విశేషలాభము కలుగును. ఇప్పుడు చెప్పిన రెండుపద్ధతులును గాక వాయువును శుద్ధపఱిచెడి ముఖ్యమయిన ప్రకృతిసాధనము మఱి యొకటి యున్నది. లోకములోని సమస్తజీవజంతువులును సదా శ్వాసము విడుచుచుండుటవలన పుట్టుచుండెడి యపరిమిత మయినయంగార ఔారవాయువు పగలు సూర్యకిరణములసాహాయ్యముచేత వృక్షములు లతలు మొక్కలు గడ్డి మొదలయినవి తమలోనికి పీల్చుకొని ప్రాణ వాయువును బయట విడిచి మహావాయువును శుద్ధపఱిచి ప్రాణికోటి యాఘ్రాణించుటకు యోగ్యముగా చేయుచుండును. అంగారఔార వాయువు వృక్షాదుల కాహారముగా నుపయోగపడును. వృక్షాదుల యందువలెనే మనదేహములయందును అంగారపదార్థమే విశేషముగా నుండును; అదియేమనశరీరములకు పోషకమును వుష్టికరమునుగా నున్న ది.అందుచేతనే శ్వాసకార్యమునందుమనము ప్రాణవాయువును లోపలికి పీల్చుకొనిమాంసాదులలోనుండి చెడిపోయినయంగారఔారవాయువును పయికి పంపివేయుచున్నాము. పరీక్షతో చూడనప్పుడు మనము లోపలికి పీల్చుగాలికిని పయికి విడుచుగాలికిని వ్యత్యాస మేమియు కనఁబడక పోయినను, ఒకసీసాలో మూడవవంతు తేటయైనసున్నపునీళ్ళను పోసి అందులో మంచిగాలి నొకపర్యాయమును శ్వాసమువిడిచినగాలి నొక పర్యాయమును విడిచి చూచినయెడల భేదము తక్షణ మగపడును. బాహ్యవాయువు సీసాలో ప్రవేశించునప్పుడు సున్నపునీళ్ళు మాఱక యథాప్రకారముగానేయుండును. ఆసీసాలోనే శ్వాసమువిడిచినగాలిని ప్రవేశ పెట్టినయెడలసున్నపునీళ్ళు చిక్కపడిపాలవలెనగును.ప్రత్యేకము గానున్నప్పుడుప్రాణవాయువును, అంగారపదార్థమును,మనకుపోషకము లేయుయినను, అవియొండొంటితోచేరియంగారఔారవాయువుగామాఱి

నప్పుడుమాత్రము ప్రయోజనకరముగాకనష్టకరముగానగును. ఊప్పును పంచదారయు ప్రత్యేకముగా నున్నప్పు డెంతయుపయుక్తములయినను రెంటిని కలిపినప్పుడు నిష్ప్రయోజనమగునట్లే యివియుచేరియనుకూలమగును. కలిసిపోయినయుప్పును పంచదారను ప్రత్యేకింపఁ గలిగిన యెడల అవి రెండును నిరలప్రయోజనకరములగునట్లే యంగారపదార్థమును ప్రాణవాయువును విడఁదీయఁ గలిగినయెడల, అవి రెండును మనకు పరమప్రయోజనకరము లగును. ఈమహాకార్యమునే వృక్షాదులు సర్వదా నిర్వహించుచు ప్రాణవాయువును మనకు శ్వాసయోగ్యముగాను, అంగారపదార్థమును ఫలశాకాదిరూపమునఆహారయోగ్యముగాను, చేయుచున్నవి. రాత్రులు వృక్షాదులుకూడఅంగారవాయువునుకొంతవిడుచునుగనుక వృక్షసమీపములయందు రాత్రివేళనిద్రింపఁగూడదు. అయినను దొడ్లయందును గ్రామసమీపములయందును వృక్షాదులనుబొత్తిగానఱికివేయక పెరుగునట్లుచేయవలెను. ఈమూడు సాధనములునుగాక వానకురియునప్పుడువిషవాయువు లనేకములువర్షజలముతో కలిసి భూమియందు ప్రవేశించి యడఁగిపోవుచున్నవి.

మనుష్యుఁడు వాయువులో లేనియపరిశుద్ధతలను తాను తెచ్చిపెట్టనియెడల వాయువును శుద్ధపఱిచి యారోగ్యప్రదముగాఁ జేయుటకిపరికృతిసాధనములే చాలియుండును. అయినను మనుష్యుఁడుతనయవివేకమువలననుకొన్నియపాయకరములయినవృత్తులవలననువాయువును కలుషపఱిచి విషయుక్తముగాఁ జేయునుగనుక దానిని శుద్ధపఱుచుటకయి మనమును కొన్నిసాధనముల నాలోచింప వలయును. శుద్ధవాయువు లోపల ధారాళముగా ప్రవేశించుటకయి యిండ్లకుముందును వెనుకను కొంతస్థలము విడిచియుంచవలెను. పదుఁడుగదులొకొకమనుష్యునకు పదియడుగులపొడుగునుపదియడుగులవెడల్పునుపదియడుగుల యెత్తును గలస్థల ముండులాగునవిశాలముగాకట్టించియిరుప్రక

లను పయిని గవాక్షముల నుంచవలెను. సాధారణముగా విషవాయు వులు తేలికగనుక చెక్కుగాలికిటికీలగుండ బయటికిపోయిమంచిగాలిలోపల ప్రవేశించు చుండును. రోగుల దేహమునుండియు శ్వాసములనుండియు కలుషపదార్థములు మఱింతయధికముగాబయలవెడలుచుండునుగనుక వారికిశుద్ధవాయువు వచ్చెడివిశాలమయినగదు లుండవలెను. సాధారణముగామనదేశమున పురిటింట్లలో శిశువులుమరణము నొందుచుండుట లోపల నిర్మలవాయువు కావలసినంత లేకపోవుటచేతనే మనముప్రొసి కొను నప్పుడును పనిచేయునప్పుడునువంగియుండక తిన్నగానుండిశ్వాస కోశములలోనికి గాలి యథేచ్ఛముగా ప్రవేశించునట్లు చేయవలెను. గాలిని శుద్ధపరచుటకయి గోడల కప్పుడప్పుడు సున్నపుపూత వేయు చుండవలెను. క్రొత్తబొగ్గులయందు విషవాయులను నశింపఁజేయు శక్తియున్నదిగనుక, బొగ్గు పొడుముచేసి గుడ్డసంచులలో పోసికాని బొగ్గుతునకలను సందులుగలవెదురుపేళ్ళబుట్టలలో వేసికాని పయిని ప్రవేలాడ కట్టవలయును. గంధకపుపొగకూడ బహువిధములయినవిష వాయులను నివర్తింపఁ జేయునుగనుక, మసూచికము మొదలయినవి వచ్చి వ్యాధిగ్రస్తులున్న చోట్ల మనుష్యులు లేనప్పుడు తలుపులుమూసి సిప్పులమీఁద గంధకపుపొడుము వేసి పొగఁ బెట్టి తలుపులు తెఱచి మంచిగాలి లోపల ప్రవేశించినతరువాతగదులనువాడుకొనుచుండవల యును. మన మీవిషయములలో శ్రద్ధవహించియిందు చెప్పినప్రకార ముగానడుచుకొనుచు వచ్చినపక్షమునమనకిప్పుడుసాధారణముగాసంభ వించు జలుబులునుపడిసెములునుతలనొప్పులునుజ్వరములునులేక దేహ బలము గలవారమయి సుఖజీవనము చేయఁగలిగియుందుము.

రెండవ పరిచ్ఛేదము.

జలము.

మనవాడు రోగము వచ్చినప్పుడు తమకు నీళ్ళుపడలేదనిసాధారణముగా చెప్పుచున్నను, జలమే బహుతరముగా రోగములకుకారణమని తెలిసికొని దానిని శుద్ధపఱుచుటకును దానియందు కాలుష్యములు చేరకుండుసదుపాయములనుజూచుటకునుమాత్ర మంతగాప్రయత్నింపరు. కాఁబట్టి జలమునారోగ్యప్రదముగాఁ జేయుటనుగూర్చియు దాని నుపయోగింపవలసినక్రమమునుగూర్చియు కొంత యిచ్చట వివరింపుచున్నాము. వాయువుతరువాత మనబ్రతుకున కుదకమే ముఖ్యాధారము. నీరులేక యేజీవజంతువుగాని చెట్టుకాని బ్రతుకదు. మనమాహారములేక యిరువదిదినములకంటె నధికకాలముజీవింపవచ్చును గాని నీరులేక వారముదినములయినను బ్రతుకలేము. ఇది మనజీవనమునకు ప్రధానాధార మగుటచేతనే జీవదయాపరుఁడయినపరమేశ్వరుఁడు వాయువుతరువాత జలమునే విశేషముగా సృజించియున్నాఁడు. నదులలోఁగాని, చెఱువులలోఁగాని; బావులలోఁగాని,ఎక్కడనేజలమున్నను, అదియంతయు వర్షమూలమునసే వచ్చును. ఒక్కసంవత్సరము వర్షములు కొంతయూలస్యమయినపక్షముననదులుసన్నగించును; చెఱువు లెండిపోవును; నూతులమగంటును.వర్షమునకుముఖ్యముగాసముద్రమాధారము. సూర్యకిరణములవేఁడిమిచేత సముద్రజల మావిరిరూపమున పయికిలేచి మేఘములై దేశమంతటనువ్యాపించియెల్లచోటులను వాన కురియును. వర్షకాలములోనదులు వెల్లువపాఱి గట్టుపొరలిప్రవహించును; తటాకములునిండి జలసమృద్ధము లయియుండును; బావులు నిండి నీరుపయికివచ్చును.వర్షజలసూత్రప్రకారముకొంతభాగము నదులు

మొదలైనవాని కుపయోగపడఁగా మిగిలినభాగము భూమిలో నింకి యూడలుగా నేర్పడి నూతులకును నదులకును సదాజలమునిచ్చుచుండును. ఆవిరిరూపమున సముద్రజలము నిత్యమును పైకిఁబోవుచుండును గనుకనే దానిలో నెన్నినదులువచ్చి పడినను సముద్ర మెప్పుడును మేర మీఱి పయికి రాదు. ఈప్రకారముగా నదు లన్నియుఁబోయి సముద్ర మున చేరుచుండఁగా సముద్రజల మావిరిరూపమునపయికెగసివానగా కురియుచుండును. ఈవాననీరు సాధారణముగా శుద్ధమయినది. అది పైనుండి పడెడునప్పు డంగారకామ్లవాయువును ప్రాణవాయువునుదాని లోచేరును గనుక వర్షజలము మిక్కిలి మధురముగా నుండును. అయి నను వాననీళ్లిండ్లకప్పులమీఁదనుండిపడునప్పుడు పైనున్నదుమ్ములతోను కాకిరెట్టలు మొదలైనయపరిశుద్ధపదార్థములతోను కలియును గనుక అట్టికలుషోదక మెంతమాత్రమును పానయోగ్యము కాదు. నీరుభూమి మీఁద పడినతరువాత నేలమీఁది యపరిశుద్ధపదార్థములతోఁ జేరును గనుక ఆజలము నదులలోనో నూతులలోనో చేరి శుద్ధ మగువఱకును ప్రాఁగుట కర్హమయినది కాదు. మనముత్రాగెడునీరు సామాన్యముగా నదులనుండియు, చెఱువులనుండియు, నూతులనుండియు, లభించును:—

1. నదులు—ఏళ్ళలో నానావిధము లయినవఱదలును వాగులును వచ్చి చేరునుగనుక నీరు బహువిధములైన భూములమీఁదుగా ప్రవహించునుగనుకను నదీజలము కలుష మగుచుండును. అయినను నదులలోనినీరు గాలివలనను పాఱుదలవలనను నిర్మల మగుచుండును గనుక సాధారణముగా పెద్దనదులలోనియుదక మారోగ్యకరముగానే యుండును. మనుష్యుఁడు స్వదోషమువలన దానిని చెఱుపక పోయిన పక్షమున, దానివలన నే చెఱుపును కలుగదు. కానియీ దేశపుజనులు సాధారణముగా జలమునొక్కయుపయోగమును దానిని శుద్ధముగా నుంచవలసిన యావశ్యకమును తెలియనివారుగనుక త్రాగుటకు మంచి

నీరు తెచ్చుకొను రేవులలోనే మురికిబట్ట లుదుకుట, కొయ్యలువెదుళ్లు జనుపనార మొదలైనవాని నూర వేయుట, పశువులను కడుగుట, స్నానములుచేసి దేహములు తోముకొనుట, అంట్లు తోముట, ఇండ్లలోని ముఱికినీళ్లు చెత్త మొదలైనవానిని తెచ్చి వేయుట, దంతధావనములు చేసి నీటిలో పుక్కిలించి యుమియుట, నువ్వులుధాన్యము మొదలైనవి కడుగుట, మొదలైన యపాయకరము లగుపనులను చేసి నీరు పాడుచేసి రోగమునకు కారణ మగునట్లు చేయుచుందురు. స్నానములుచేయునప్పు డు కొందఱు పురుషులును జలస్పర్శ చేసికొనుటకుసమీపమునమఱుగు స్థలము లుండవుగనుక సాధారణముగా స్త్రీలును జలములోనేమూత్ర విసర్జనముకూడ చేయుచుందురు. అంతేకాక బహుజనులు నదులగట్లనే మఱుగుపెరళ్ళుగా నుపయోగించుకొని యచ్చట దేహబాధతీర్చుకొను చుండుటవలన గాలిచేతను ముఖ్యముగా వర్షముచేతను దుష్టమయిన యాయశుద్ధపదార్థములు నీటిలోపడి నీటిని వ్యాధిజనకముగాఁ జేయు చుండును. కాబట్టి వివేకులయినవారుసాధ్యమైనంతవఱకుపామరజనుల కారోగ్యధర్మములను బోధించి బట్ట లుతుకుట మొదలైనపనులు నీళ్ళు ముంచుకొను రేవులలో జరపకుండునట్లు చేయవలయును. నీళ్లు తెచ్చు కొను రేవున కెగువను చాకి రేవులను తియించి ప్రవాహమునకు దిగువను పెట్టించవలయును, ఆప్రకారముగానే అంట్లుతోముట మొదలయినపనుల నెల్లను నీరు తెచ్చుకొను రేవులకుదూరముగా వాలునకుదిగువనుచేయింప వలయును. స్ఫోటకము మొదలయిన రోగములచేత చచ్చినవారిశవము లను ఏటిలో విడిచిపెట్టకుండ మానుపుటయే కాక దహనముచేసిన శవ ములబూడిదను కూడ నీటిలోపోయకుండునట్లు వారింపవలయును. ఈ

విషయములయందు శ్రద్ధవహించినపక్షమున వర్షకాలమునం దేళ్లు పొంగినప్పుమతప్ప నదులలోనినీరు శుద్ధముగానే యుండును. వర్షములు కురిసియు వఱదలు వచ్చియు పెంటలు మొదలయినవిచేరికలగఁ బాటికలు

షముగా నున్నప్పుడు, దానిని చక్కగా శుద్ధపఱుపక ప్రాగినపక్షమున రక్తవికేచనములు మొదలయినవ్యాధులు వచ్చును. ఒక్కవఱదలవల ననే కాక నది ప్రవహించెడిభూస్థితినిపట్టికూడ జలముయొక్క గుణము వ్యత్యాసముగా నుండును. ఒకానొకప్పుడు నదియొక్కయొడ్డున నున్నజలము మంచిదిగానున్నను దాని కెదుటప్రక్కనున్నజలమే చెడ్డదిగా నుండవచ్చును. కొండయేళ్ళనుండి వచ్చెడునీరు పయికి తేటగానే కనఁబడు చున్నను దానిలో చెట్లు చేమలు మొదలయినవి కుళ్ళినవిష పదార్థములుండి తాపజ్వరములు మొదలయిన వ్యాధులనుకలిగించును. కాఁబట్టి సాధ్యమయినంతవఱకు జలమును కాచి తేర్చి వుచ్చుకొనుట మంచిది. అట్లు కాచుటవలన జలముతోఁ జేరియున్న కొన్నివిషవాయువులు పయి కెగిరిపోవుటయేకాక మిగిలినపదార్థము లడుగునకు పోవును. కాచి తేర్చిననీరు రుచి తక్కువయయినను దానినికొంచెము సేపు మంచిగాలి వచ్చెడిచోట మూతతీసిపెట్టెడుపక్షమున దానికెప్పటి రుచి వచ్చును. కలఁగిపోయిననీళ్ళలో కొంచెము పటికపొడుముగాని యిండుపుగింజగంధముగాని వేసి కలిపినయెడల కొంచెముసేపటి కెల్లను నీరు శుద్ధమయినకలుషపదార్థముగుననినిలుచును. ఆప్రకారముగా జల మొక్కదినముండనిచ్చి పయి తేటనీటి నొక్కపాత్రములోవంచిత్రాగుట యారోగ్యప్రదము. గొప్పప్రవాహము గల పెద్దనదులలోని నీరు పయినిచెప్పిన బట్టలుతుకుట మొదలయిన చెడుపనులవలనవిస్తారముగా చెడకపోయినను ప్రవాహమంతగాలేక యించుమించుగా నీరు నిలుకడ గానుండు చిన్నయేళ్ళలోనినీళ్ళు బొత్తిగానే చెడిపోవును గనుకవానివిష యమయి యెక్కువజాగ్రత్తకలిగియుండవలెను. నదులలోనీటికిసమీపమున నొడ్డున నిసుకలో నూతులుగాని చెలమలుగాని త్రవ్వినయెడల వానియందూరెడుజలము నిర్మలముగాను సుఖప్రదముగాను ఉండును.

2 చెఱువులు—నదులలోచేసెడి యట్లుతోముట బట్టలుతుకు

కుట మొదలయినజలమును కలుషపఱుచుపనుల నన్నిటిని మనవారు చెఱువులలో సహితము చేయుదురు. అంతేకాక చెఱువులలోపందులు గేదెలు మొదలయినవి పడి పొరలాడుటకూడ తఱుచుగా సంభవించు చుండును. చెఱువులయందు ప్రవాహములేక నీరు నిలుకడగానుండును గనుక నదీజలమునకంటె నిట్టిచెఱువునీరు మఱింత యపాయకరముగా నుండును. కొన్ని చోట్ల ఆకులు మొదలయినవి పడి కుళ్ళి నీరు పాకుడు కూడ పట్టియుండును; మఱి కొన్ని చోట్ల ముఱికికాల్వలనీరు చెఱువుల లోనికి పాఱుటకూడ గలదు. ఇట్లిన్ని విధములనీరు పాడగుచున్ననుమన వారాజలము నేతీసికొనిపోయి పానముచేయుదురు. చెఱువుగట్లమీద నుండు చెట్లవలనను నీటిలోనుండు చేపలవలననునీటికిహాని లేదుసరిక దా వానివలన నీటికి మేలుకూడకలుగును. అయినను చెట్లయాకులునుకొమ్మ లును నీటిలోపడి నీరు మురిగి కంపెత్తినయెడల జలము త్రాగినవారికి మాత్రమేకాక చుట్టుపట్లగాలికూడపాడగునుగనుకదాని నాఘ్రాణించు చేరువగ్రామములవారికిసహితము వ్యాధులువచ్చును. కాబట్టి నీటిలో పడినయాకులు మొదలయినవాని నెప్పటివప్పుతీసివేయవలెను. వేసవి కాలములో నీళ్ళింకి యడుగంటియున్న చెఱువులలోనినీరు మిక్కిలియనా రోగ్యకరము. కాబట్టి యట్టి చెఱువులలోనినీరు త్రాగక లోతుగా నుండు పెద్ద చెఱువులను త్రవ్వించుకొని యందలిజలమునే పానముచేయ వలెను. అప్పుడుసహితము త్రాగుటకు నీళ్ళు తెచ్చుకొను చెఱువులలోనే బట్ట లుతుకుట మొదలయినపనులు చేయక స్నానములనిమిత్తమును బట్ట లుతుకుటనిమిత్తమును పశువులకు నీరు పెట్టునిమిత్తమును వేఱుగా చెఱువులను వాడుకొనవలయును. పానముచేయుటకువలె స్నానము చేయుట కంతమంచినీ రక్కఱలేదనియు, బట్టలు మొదలైనవేనీటిలో నయిన నుతుకవచ్చుననియు, పశువులకు బురదనీ రయినను సరిపోవు ననియు, పలువురు తలతురుగాని వారియభిప్రాయము సరియయినది

కాదు. ముతికికినీటిలో స్నానముచేయుటవలనను చిడుము మొదలయిన చర్మరోగములుపుట్టును ; ముతికికినీటిలోనుతికినబట్టలు కట్టుకొనుటవల నను గజ్జిమొదలయినవికలుగును ; ముతికికినీరుపశువులకు పెట్టుటవలనను వానిదేహములు ముడుతలుపడి శుష్కించి బుడ్డపుణుదులతో నిండి యుండును. కాబట్టి మనుష్యులకుగాని పశువులకుగాని నిర్మలజలమే యవశ్యముగా కావలెను. సర్వప్రయత్నములను చేసి చెఱువులనుసదా పరిశుద్ధముగా నుంచుటయేకాక ముతికికినీరు మొదలయినవి భూమిలో నుండికాని పయినుండికాని చెఱువులలో ప్రవేశింపకుండులాగునను, వర్ష ముచేత పెంటలు మొదలయినవి నీటిలోనికి కొట్టుకొని రాకుండులాగు నను జాగ్రత్త పెట్టవలయును. నదులయందువలెనే చెఱువులలోను నూతులుగాని చెలమలుకాని తీసినయెడల శుద్ధమయినజలమూరిప్రాగు టకు మిక్కిలి యనుకూలముగా నుండును.

3.నూతులు—బావులలో మిక్కిలిలోతుగా నూరెడు జలము ప్రాగుటకు మంచిది. భూమికి సమీపముగా నూతులలో పడెడునీరు పయి కలుషపదార్థములతో చేరియుండును గనుక సాధారణముగా మంచిదికాదు. నల్లరాతిబండలనుండి కాని యిసుక తెరరాళ్ళనుండిగాని యూరెడుజలము సాధారణముగా శ్రేష్ఠమయినది. మనవారునూతుల ననుకూలమయినస్థలములయందు ప్రవ్వింపక యింటికిపై పునసే నయ్యి యుండవలయునన్న మూఢవిశ్వాసముచేతసులభముగానీరూరనిచోట్లను కూడ ప్రవ్వుదురు. భూమి సమముగా నున్నయెడల వర్షము కురిసి నప్పుడు నీటివాలేప్రక్కనుండి నేలపల్లముగానుండునోయక్కడప్రవ్విన యెడల నీరు సమీపమునపడును; చెట్టుచేమలును గడ్డియు విశేషముగా మొలిచియుండుతావులను జలము సమీపమునసే యుండును;గడ్డిమొల వనియిసుకభూమియందు పుడుగు లేప్రక్క చేరి యుండునో యక్కడ నీరు చేరువను పడును.మనవారుబావులనుశుద్ధముగానుంచి కాపాడరు.

కొందఱు నూతులకుచుట్టును గట్టి యుంచరు గనుక నీళ్ళుతోడునప్పుడు పయిన పడెడునీరు ముట్టికి కాల్వవలె నూతిలోనికిప్రవహించుచు నేయుండును. సాధారణముగా నూతులకు గట్టున్నను చుట్టును కాళ్లుపఱిపించి గచ్చు చేయకపోవుటవలన నీరు నిలిచి కొచ్చుపడి, ఆకలుషజలమే నూతులలోనికి దిగుచుండును గనుక దానిని త్రాగువారిసుఖమునకు తఱుచుగా భంగము కలుగు చుండును. కొందఱు నూతులయొద్దనే స్నానముచేసి దేహాములు తోముకొనుటవలనను బట్టలుతుకుటవలనను నీళ్లు నూతిలోనికిచింది జలము కలుష మగును. నూతియంచుమీఁదనే బట్ట లుప్పళించుప్రబుద్ధులును పలువు రుందురు. నూతిచుట్టును కొచ్చు పడి దుర్గంధసహిత మయి యున్న యెడల, ఆదుర్జలము బీటలగుండలోప లికిదిగి త్రాగెడువారి కషాయము కలుగఁజేయుటయేకాక నీళ్ళు తోడు కొనుటకయి వచ్చి దానిని త్రొక్కువారికిసహితము కాళ్ళలో దురద పొక్కులు నారికురుపులు మొదలయినవి లేచి బాధపెట్టును. కాఁబట్టి నూతిచుట్టును నీళ్ళుపడి కొచ్చుపడకుండునట్లుగా రెండునూఁడుగజముల వెడల్పున నేటవాలుగా నూతితట్టున నెత్తుగాను అంతకంతకు పల్లము గాను ఉండులాగున రాళ్ళుగాని యిటుకలుగానిపఱిపించి పయినిగచ్చు చేయించి పళ్ళెముకట్టించి పడిననీ రంతయు నొకకాలువదారిని దూర ముగాపోవునట్లు చేయవలయును. నూతిసమీపమున పందులు గేదెలు మొదలయినవిపడి పొరలునట్టిగానిమురిగిపురుగులుపడికంపెత్తునట్టిగాని గుంటలు లేకుండ చేయవలెను. నూతియొద్దున నెవ్వరిని స్నానములు చేయనియ్యఁగూడదు; బట్ట లుతుకనియ్యరాదు. గాలిచేత నెగరఁగొట్టు కొనివచ్చి పడినట్టికాని పయినుండి కొమ్మలనుండి పడినట్టికానియాకులు మొదలయినవానిని, తోడునప్పుడు తెగిపడినచేదలు మొదలయినవానిని తఱుచుగా తీసివేయించవలెను, నూతియడుగునఁ జేరినమంటిని కుండ ముక్కలు మొదలయినవానిని కూడ నప్పు డప్పుడు తీసివేయించుచు

రావలెను. ఈప్రకారముగా చేయనియెడల నూతులలోని కలుషజల మును త్రాగినవారి కషాయకరము లయిన యనేకవ్యాధులువచ్చును గనుక బహుజాగ్రత్తగా నుండవలయును.

పానయోగ్య మయినమంచినీరు వాసనగాని రుచిగాని వర్ణము కానిలేక యద్దమువలెస్వచ్ఛమయినదిగానుండవలెను. సున్నము మొద లయిన ఖనిజము లధికముగానుండునప్పుడు నీరుబరువుగా నుండును; ఆ ఖనిజములు లేనప్పుడుగాని తక్కువగానుండునప్పుడుగాని నీరు తేలికగా నుండును. బరువునీటిచే పప్పునుకూరగాయలునుసులభముగా నుడకవు గనుక పాకముచేయుటకును త్రాగుటకునుకూడ తేలికనీరేమంచిది.అడు గున నేవిధమయినకసుమును లేకుండ ప్రతిదినమును తోమిమంచినీళ్ళ త్రాగుపాత్రములను శుచిగా నుంచవలయును. మనవా రనేకులు మూతులు సన్నగానుండి లోపల చేయిపెట్టి తోముటకనుకూలముగా నుండనిచెంబులను మంచినీరుత్రాగుటకుపయోగింతురు. అట్టివానిలో మయిల తిన్నగాపోక చెరుపు కలుగును కనుక సాధ్యమయినంతవఱకు మూతి వెడల్పుగా నుండుపాత్రములనే జలపానార్థముపయోగించుకొన వలెను. సున్నపురాళ్ళలో నూరినజలమునుగాని యపరిశుద్ధ మయినజల మునుగానిత్రాగినయెడలకడుపులో నెమిడికలుపలుపడుట,ఆఁకలితప్పుట జిగటవిరేచనము లగుట మొదలయినవ్యాధులుకలుగుటయేకాక కొన్ని సమయములయందు దుష్టజలపానమువలన వాంతిభేది మొదలయిన ప్రజానాశనకరములయినరోగములుకూడ కలుగును. కాఁబట్టి యెల్ల వారును శుద్ధజలమును సంపాదించుటయందును దొరకినజలమును శుద్ధ పఱుచుటయందును మిక్కిలి శ్రద్ధ వహించ వలెను. మొట్టమొదట నిర్మల మయినజలమునేసంపాదించి దానినికలఁకపాటికుండునట్లు తెచ్చి శుద్ధపాత్రములయందుపోసి పైనిమూత వేసి శుచిగానుంచి పదిలముగా కాపాడుకొనుటయే యుత్తమమైన పద్ధతి. అంతస్వచ్ఛోదకములభింపని

యెడల పయిని చెప్పినట్లు నీళ్ళు కాచికానియిండుపుగంధముపటికారపు పొడుముమూమిడి కొంకలోనిపప్పుగంధము మొదలైనయొగరుపదార్థము లను నీళ్ళలోకలిపికాని జలమును శుద్ధముచేసికొనవలెను. వడియబోత యంత్రము దొరకినయెడల దానితో నీటిని శుద్ధపఱుచుకొనుట శ్రేష్ఠ మయినపని. మంచిక్రొత్తబొగ్గులను తెచ్చి కలుషజలములో నుంచినట్ట యిన నీటిలోనిమయిల నవి లాగుకొని జలమును శుద్ధపఱుచును. మసి బొగ్గులుముఱికినీటినిమఱింతమలినముగాచేయునని కొందఱనుకోవచ్చు నుగాని బొగ్గు నీటిని మలినపఱుచుటకుమాఱుగాదానియందలిసూక్ష్మ ములైనమలినపదార్థముల నన్నిటినితనప్రక్కకడుగుతట్టున కాకర్షించి పయిని నిర్మలమయిన తేటనీరు నిలుచునట్లుచేయును. సాధారణముగా గృహములయందు జలమును శుద్ధపఱుచుటకై సులభోపాయ మొకటి గలదు. మూడు పెద్దకుండలను తెప్పించివానిని మూడు వెదురుకాళ్ళను గానికట్టుకాళ్ళనుగానికలచట్రమునం దొకదానిమీఁద నొకటి కొంచె మెడముగా నిలిపి, వానిలో పయిరెండుకుండలకును అడుగు తట్టున రెండుమూడు చిన్నరంధ్రములుచేసి పయికుండలో సగమువఱకుక్రొత్త బొగ్గులను శుద్ధమైనయేటియిసుకను పోసి, నడిమికుండలో సగమువఱ కును మంచియిసుకనుమాత్రమేపోసి, దొరకినంతమంచిజలమునుపయి కుండలో మెల్లగా పోసినపక్షమున జలము పై రెండుకుండల నుండియు క్రమముగా బొట్టుబొట్టుగా చిల్లులులేనియడుగుకుండలోపడి త్రాగుట కర్హమయి యారోగ్యప్రదమై నిర్మల మయినదిగా నుండును. ఇంత కంటెను సులభముగా రెండుకుండలను మాత్రమే పెట్టిపైకుండకు రెండు మూడుచిన్నచిల్లులు పొడిచి దానిలో మొదట నొకవరుస మంచియిసు కను దానిపైవరుసను మంచిబొగ్గులను వేసినీరు మెల్లగా చేర్చినయెడల అడుగుకుండలోనికి మంచినీరు దిగును. అడుగుకుండలోపైనుండిదుమ్ము మొదలైనవి పడకుండునట్లుగా రంధ్రములుగలమూకుడుపయినియూత

వేసి గాలికొట్టనిస్థలమునందీకుండల నుంచవలెను.కుండలోని బొగ్గు
లను, ఇసుకను, కొన్నిదినముల కొకపర్యాయము మార్చి కుండలను
శుద్ధపఱిచి మరల క్రొత్తవానిని వేయుచుండవలయును. ప్రయాణము
లలో ఇట్లుచేయుట తటస్థింపదుగనుక, ఒకపాత్రమునొక్క మూతికి
బొగ్గుతునుకలుగల దట్టమయినగుడ్డసంచిని కుట్టి కట్టి తెచ్చిననీరునుదాని
గుండ పాత్రలో పోసినయెడల జలముశుద్ధమగును; అట్లుకాక యిండు
పుగింజ మొదలయినవానివలన నీరు శుద్ధపఱిచి యంనీటినికాచి తేటిన
పైనీటినుపయోగించుచున్నను ఉపయోగించుకోవచ్చును. ఇట్లుచేయుట
వలన నీటిపల్లడి చేయక సుఖము కలుగును. మంచినీళ్లు దొరకనిచోట్ల
దొరకినసముద్రజలమును గాని మఱి యేనీటిని గాని కుండలో పోసి
దానికి దిట్టముగా సందు లేకుండమూత వేసి యామూతమధ్యనుండి వంక
రగానుండుగొట్టము నొకదానినిమఱియొకపాత్రలోనికిపెట్టి మొదటి
కుండనుపొయివిూదనుంచి క్రిందమంటపెట్టినయెడల, ఆవిరిరూపముగా
గొట్టముగుండ రెండవపాత్రలోనికి దిగిననీరు శుద్ధమై పైగాలిసోకిన
తరువాత తియ్యపడి త్రాగుటకు యోగ్యమైనదిగా నుండును. మంచి
నీరుత్రాగుటవలనదాహశాంతిగలిగి, ఆరోగ్యప్రదమగును.సారాయము
మొదలైనవిత్రాగినకొలఁదిని దాహమధికమయిశరీరతత్వము చెడి వివిధ
వ్యాధులు సంభవించును గనుక, ఎల్లవారును సురాపానాదులను మాని
నిర్మలోదకమునేసదాపానముచేయుటకుప్రయత్నింపవలయును. రోగుల
గదులలో నుంచినమంచినీటివిూఁద నెప్పుడును మూఁత వేసి యుంచ
వలెను. అట్లు మూఁత వేయనియెడల రోగుల దేహమునుండి సదా విష
పదార్థము లధికముగా పయికి లేచుచుండును గనుక, గాలిమూలమున
ఆవిష.పదార్థములుజలములో ప్రవేశించి త్రాగెడువారికి హానిచేయును.

మూడవ ప్రకరణము

—)o(—

భోజనము.

వాయు జలముల తరువాత భోజనమే మనబ్రతుకునకు ముఖ్యాధారము. ఆహారములేక సాధారణముగా మనమిరువదిదినములకంటె నధిక కాలముజీవింపము. ఒక్కదినమన్నములేకపోయినపక్షమునకాళ్ళులాగ లేవ సత్తువులేక బలహీనపడుదుము. రాత్రిబొమ్మలవలెగాకపని చేయుటవలన మనశరీరముల కలుగుదలవిశేషముగా నుండును.మనము నడుచుటవలనను, మాటాడుటవలనను, తక్కినపనులు చేయుటవలనను దేహములో కొంతభాగము తఱుగుచుండును. కొన్నిపనులు మనము తెలిసిచేయుచున్నను, శ్వాసమువిడుచుట గుండెలుకొట్టుకొనుట మొదలయిన మఱికొన్నివ్యాపారములు మన ప్రయత్న మక్కఱ లేకయే రాత్రులు మనము నిద్రపోవునపుడు సహితము మనదేహములో సదా విరామములేక జరుగుచు కొంతభాగమును వ్యర్థము చేయుచుండును. శ్వాసమువలనను, చెమటవలనను, మలమూత్రాదులవలనను శరీరములోనిపనికిమాలినపదార్థములు పయికి వచ్చుచుండుటయందఱికిను తెలియును. ప్రాతఃకాలముననిద్రలేవఁగానే తూచుకొని పనిచేసివచ్చి మరల భోజనముచేయుటకుముందుతూచుకొన్నపక్షమున మనుష్యుఁడు బరువు తక్కువగానుండును. ఈప్రకారముగా ప్రతినిమిషమును మనము పనిచేత క్షీణించుచున్నపక్షమునకొంచెముకాలములో మనము శుష్కించి నశింపవచ్చును. కాఁబట్టి పనివలన శరీరములో పోయినభాగములు పూర్తిపడుటకయి యేదోసాధనము కావలసియుండును. మనము భుజించెడియాహారమే యీపనిని చేసి మనదేహములు సన్నగిల్లి శిథిలము కాకుండ కాపాడుచుండును. ప్రతిదినమును మనదేహమునుండి చెడిన

పదార్థ మెంత పయికిపోవునో యంతయాహారము శోపలికి పోవుచుండ వలెను. మనము తినెడియన్నము, కూరలు, పప్పు, పండ్లు మొదల యినవిమనశరీరమునకంటెవిజాతీయములుగా కనఁబడుచుండునుగనుక, అవి యెట్లు మాంసములోను, చర్మములోను, ఎముకలలోనుసరముల లోను ప్రవేశించి వాని కెట్లు పుష్టికలుగఁ జేయునాయని సంశయము కలుగవచ్చును. అవి రక్తరూపమును పొంది శరీరమంతటనువ్యాపించి తలలోను, కాళ్ళలోను, చేతులలోను,గోళ్ళలోను,వ్రేళ్ళలోను,తక్కిన సమస్తావయవములలోను జొచ్చి వాని కెల్లను బలము కలుగఁజేయును. ఈనెత్తురు తలవెండ్రుకల కంటెను సన్నముగానుండుర క్తవాహికలనఁ బడు సూక్ష్మము లయినగొట్టములగుండ సూదిమొన మోపినంతమేర మైన నెడము లేకుండ శరీరముసం దంతటను వ్యాపించును గనుకమన దేహముమీఁద నెక్కడ కొంచెము సూదితో పొడిచినను,ఏదోయొక రక్తవాహిక పగిలి పయికినెత్తురు రాకమానదు.ఇటువంటిసూక్ష్మనాళ ములగుండ నిరాతంకముగా పోవునట్లు చేయుటకయి నునముభుజించెడి యాహారమును పలుకులు లేకుండ మెత్తగా కాటుకవలెనూరిపలచగా నీటిలోకలిపి చిక్కనిపాలవలెఁ జేయవలెననుట యెల్లవారికిని తెలిసిన సంగతియేకదా ? ఉప్పు పంచదార మొదలయినవి కొన్నిసులభముగా నీటిలోకరఁగికలిసిపోయినను, మెత్తుకులు,రొట్టె,కూరలుమొదలయినవి విశేషప్రయత్నముచేసి పనిచేసినంగాని నీటిలో కలిసిపోవు. కాఁబట్టి మనము ముద్ద నోటిలో వేసికొన్నతోడనేచక్కఁగానమలియుమ్మితో కలిసినతరువాత మటి ర్మింగవలయును. అట్లు చేయక తొందరపడి ర్మింగినపక్షమున తిన్నయన్నము జీర్ణమయి బలమియ్యక పోవుటయే కాక, అజీర్ణాదిరోగములుకూడ పుట్టును. మనయుమ్మి నమలినపదా ర్థములను పలచపడునట్లు చేయుటయేకాక వానిలో కొన్నిటిని కరఁగిం చెడిగుణమునుకూడ కలిగియున్నది. కాఁబట్టి మన మేదితిన్నను సావ

కాశముగా నమలి యుమ్మితో చక్కగా కలిసినతరువాతనేమ్రింగవల
యును. ఇట్లుమ్రింగినపదార్థములు గొంతుక్రోవికి వెనుకతట్టున నుండు
గొట్టముగుండపోయి జీర్ణకోశములో పడును. ఈజీర్ణకోశము వీని నన్ని
టిని కలియఁగలిపి, అక్కడ నూరుచుండెడుజఠరాగ్నిరసముతో చేర్చఁ
గా, ఆజీర్ణరసబలముచేత తిన్నవస్తువులు పక్వమై గంజివంటి యన్న
రసముగా మాఱును. ఆయన్నరసములో కొంతభాగము జీర్ణకోశము
యొక్కప్రక్కలనుండుసూక్ష్మరంధ్రములగుండ దేహములోప్రవేశించి
కొంతభాగము వస్తువులను జీర్ణముచేయు పైత్యరసముతోచేరి ప్రేగుల
గుండ పోవుచు ప్రేగులపొడుగున నుండుసూక్ష్మరంధ్రములదారిని శరీర
ములో ప్రవేశించుచు రాఁగా, మిగిలిన పనికిమాలినజీర్ణముకానిపదా
ర్థము మలరూపమున పయికి వెడలిపోవును. ఈప్రకారముగా దేహ
ములోప్రవేశించినయన్నరసము కండరములు, నరములు, ఎముకలు,
చర్మము, గోళ్లు, వెండ్రుకలు మొదలయినవానితోచేరి వాని కన్నిటికిని
పుష్టిని కలుగఁజేయును.

ఆహారయు దేహమునందు ప్రవేశించి పుష్టిని కలుగఁజేయుక్రమ
మును కొంత గ్రహించితిమి గనుక, ఇఁక నెటువంటియాహారము బల
ప్రదమో యెటువంటిదానిచేత శరీరము పెరుగునో యెన్నిసారులెప్పుడు
భుజింపవలయునో కొంత తెలిసికోవలసి యున్నది. మనము పుట్టఁగానే
మనము పెరుగుటకయిభగవంతుఁడుపాలాహారముగాకల్పించియున్నాఁ
డు.మనదేహపోషణమునకయి కావలసినపదార్థము లన్నియు పాలయం
దిమిడియున్నవి. పాలలో మాంససారమును, క్రొవ్వును, పిష్టసారము
(పిండి) తోఁగూడినపంచదారయు, ఉప్పును,జలమును కలిసియున్నవి.
కాఁబట్టి మానవదేహముల కీయయిదుపదార్థములు నావశ్యకములు.

3. మాంససారము.—కండ పట్టఁ దగినమాంససారమువలన
శరీరబలమును దృఢత్వమును మనోబలమును కలుగును. ఈమాంస

సారము పాలతోఁజేసెడుజున్ననందును మాంసాహారములయందును విస్తారముగా నుండును. ఈపదార్థము కొంచెముగానో గొప్పగానో బియ్యము మొదలయినవానియందును కాయధాన్యముల యందును దుంపలయందును కూరగాయలయందును కూడనుండును. ఇది యెంత మనముభుజించి జీర్ణముచేసికొందుమో మన దేహబుద్ధిబలములంతయధికముగా నుండును.

2. క్రొవ్వు—మెదడును నరములను వృద్ధిచేయఁదగిన యీ క్రొవ్వు మనదేహమునందు వెట్టను పుట్టించి కాపాడును. పాలలోని వెన్నయును నేయియు క్రొవ్వుపదార్థములే. ఈపదార్థము నువ్వులు మొదలయిన ధాన్యాదులయందుకూడ నుండును.

3. పిష్టసారమును పంచదారయు—ఇవి దేహములో నేభాగమునుపోషింపక పోయినను వెట్టనుపుట్టించి శరీరసుఖమునురక్షించును. పాలుతియ్యగా నుండుటచేతనే యందులో పంచదార కలిసియున్నదని యందఱును తెలిసికోవచ్చును. ఇది యొక్కచెఱుకుగడలలోమాత్రమే కాక చిరగడము మొదలయిన దుంపలయందును ద్రాక్షపండ్లు మొద లయిన ఫలములయందుగోధుమలు మొదలయిన ధాన్యములయందును గూడనుండును. వీనికో పిండియున్నదని వేఱేచెప్పనక్కఱలేదు.

4. ఉప్పు—మనకు పయికి తెలియకపోయినను పాలలోకొంచె ముప్పుచేరియుండును. ఉప్పు, సున్నము, మొదలయిన ఖనిజపదార్థము లనేకములు పండ్లయందును మనము ప్రత్యేకముగా భక్షించులవణము నందును చేరి యుండును. ఇవి యెముకలు మొదలయినవానిని వృద్ధి పొందించుట కుపయోగించును. ఉప్పుతగినంత తిననియెడల పేగులలో పురుగులును పెక్కువ్యాధులును పుట్టును.

5 జలము—మనముతినెడు ప్రతివస్తువునందును పయినిచెప్పిన నాలుగువిధములయిన పదార్థములను వేఱుచేయఁగా మిగిలెడిదంతయు

జలమే. ఇది పాలు పెరుగు మొదలయినవానిలో విస్తారముగానుండును. మనము భుజించెడి యాహారములో నొక్కపాలు పయిని చెప్పినగట్టి పదార్థమును రెండుపాళ్ళు జలపదార్థమును చేరియుండవలెను.

పయిని చెప్పిన పదార్థములయందు దేహపుష్టికేదియెంతెంత కావలయునో అంతంత పాలలోచేరియున్నదిగనుక, పాలు సుఖముగా జీర్ణమయి శిశువులకు మంచిశరీరపోషణమును జేయును. ఆవుపాలు మనుష్యులపాలకంటె చిక్కనివిగాను పంచదారతక్కువకలవిగాను ఉండును గనుక, శిశువులకుపోసెడునప్పుడు వానిలో నీళ్ళుకలిపి కొంచెముపంచదార వేసిమరిపోయవలెను. పులిసిపోయినపాలనుగాని, మిక్కిలివేడిగానున్నపాలనుగాని, బొత్తిగాచల్లారిపోయినపాలనుగాని, శుచిగానుండని పాత్రములలోపోసిన పాలనుగాని, పిల్లలకుంబోసినయెడల దేహారోగ్యమునకు భంగముకలుగజేయును. కాబట్టి తల్లులుశిశువులకుపోతపాలు పోయుటలో మిక్కిలిజాగరూకతగలిగియుండవలెను. శిశువులకన్నము మొదలయిన గట్టియాహారమును విస్తారముగాపెట్టగూడదు. అట్లుపెట్టెడుపక్షమున తిన్నయన్నము బలమునుకలుగజేయక యజీర్ణమగుటయేకాక బలప్రదమయిన పాలయందు దరుచినికలిగించును. శిశువులతి గించుకోలేనిపదార్థములను పెట్టుటచేతనే, సాధారణముగా నెగుపులును బాల (పాప) రోగములునువచ్చును; ఎగుపులు మొదలయిన యీకవేళ రాకపోయినను శిశువులు వ్యాధిగ్రస్తులును బలహీనులునయియావజ్జీవమును రోగిష్ఠులుకావచ్చును. శిశువులుపెరిగి పెద్దవారయ్యెడుకొలందిని గట్టిగూహార మధికముగా కావలసియుండును. అయినను పిన్నలుగాని పెద్దలుగాని బలముకావలసినయెడల పాలు తగినన్ని పుచ్చుకొనుచుండవలెను. పాలను చక్కగాకాచి, అందులో కొంచెము చక్కెరవేసి, ఆవిరిలేచుచున్నప్పుడే యావేడిపాలను సందులేకుండ సీసానిండపోసి, వెంటనే బిగువైన మూతనువేసి లోపలికి గాలిపోకుండ దానిచుట్టును

మైనమంటించి యుంచినపక్షమున, పాలు చెడిపోకుండ నెలలకొలఁది నిలువయుండును. కొన్ని దేశములలో పాలెండఁబెట్టి గడ్డచేసి, కావలసినప్పుడు నీరుకలిపి వాడుకొందురు. పాలలో కొంచెము పంచదార వేసి సన్ననిసెగమీఁద విడువక కాచఁగాకాచఁగా తుదకాపాలు గడ్డకట్టును. తరువాతదాని నెండలోఁబెట్టి చక్కఁగా నెండనిచ్చిగాలిప్రవేశింపనిపాత్రములో నిలువచేసి కావలసినప్పుడెల్ల పాలగడ్డలో కొంచెముతీసి దానిని వేఁడినీటిలోవేసినయెడల, మంచిపాలయి త్రాగుటకర్హముగానుండును. ఈదేశములో వివిధములయిన ధాన్యములు మనుష్యులకు ముఖ్యాహార ముగానున్నవి. వానిలో నెల్లను బియ్యముతక్కువసారముగలదిగానున్న ది. గోధుమలు, జొన్నలు, చోళ్ళు మొదలయినవి బియ్యమునకంటె నెక్కువసారముగలవి. వరియన్నము తినువారికంటె జొన్నయన్నమును గాని చోడియంబలినిగాని తినువారెక్కువబలమునుగలిగియుందురు. వరి యన్నములో పప్పుకలిపి భుజించినయెడల నెక్కువబలము చేయును. అన్నముతోఁగూడ మాంసాహారమును జేర్చినయెడల మిక్కిలిబలప్రద మైనను, మాంసభక్షణముచేయనివారుపాలువిస్తారముగా త్రాగినయెడల దానితోసమానమైన బలమునేచేయును. ఒకరికిబలముచేసెడియాహార మొకరికి బలముచేయదు. బలముకలిగియారోగ్యదశలోనున్నవారుతిని యతిగించుకొనిపుష్టినిపొందదగినపదార్థములను బలహీనులును బాలు రును వృద్ధులును జీర్ణింపఁజేసికోలేకపోవుదురు. ఇంట తినికూరుచుండెడి భోగులకన్న దేహపరిశ్రమముగలిగి పాటుపడెడివారి కధికసారముగల యాహార మెక్కువగా కావలెను. కాఁబట్టి యెల్లవారునుతమదేహస్థితి కనుకూలమయినయాహారమునే పుచ్చుకొనుచుండవలెను.

వరియన్నము గంటలోజీర్ణమగును; పప్పు మొదలయిన యుడికిన కాయధాన్యములుమూఁడుగంటలలోజీర్ణమగును. గోధుమరొట్టె, నేయి జున్ను మొదలయినవి మూఁడుగంటలముప్పదినిమిషములలో జీర్ణమగును.

కండపుష్టిచేసెడు దుంపకూరలును కొన్ని కాయకూరలునునాలుగుగంట లకుఁగాని జీర్ణములుకావు. కాచినపాలు రెండుగంటలలో జీర్ణమగును. మాంసాహారము తగినంతలేని యాహారమును తినువారు దేహబలమును చుఱుకుఁదనమును తక్కువగలవారుగా నుందురు; వారిలో కొందఱికి బుద్ధిసూక్ష్మతయున్నను, వారు చాలసేపు కఠినమయిన దేహపరిశ్రమ మునకోర్చియుండఁజాలరు. కాఁబట్టిమాంసాదులుతిననివారు సెనగలు, కందులు, పెసలు, మినుములు, చిక్కుళ్లు మొదలయిన కాయధాన్యము లను పాలను సాధ్యమయినంత యధికముగా భుజించుచుండవలెను. మాంససారము పాలలోకన్నను కాయధాన్యములలో నధికముగానుం డును. అయినను కాయధాన్యములఱుగుట కష్టముగనుక, బలహీను లును బాలురును తగినంత శరీరపరిశ్రమము లేనివారునువానినితక్కువగా తినవలెను. కాయధాన్యములు నూతినీళ్ళయందు వేగముగా నుడుకవు కాఁబట్టి పప్పేటినీళ్ళతో వండుటమంచిది. వరియన్నమును, మధురా హారములును, నేయియు, విస్తారముగా తినువారు స్థూలకాయులయి కఠినమయినపనిని చేయుటకు శక్తులుగాక, ముసలితనమురాకమునుపే తలతెల్లపడినవారగుదురు. బాలురు మధురాహారములనతివిస్తారముగా తినెడుపక్షమున, పండ్లకుజబ్బుచేయుటయేకాకయితరపదార్థములనుతిను టకు వారికాఁకలిలేకపోవును. వరియన్నమునకంటెజొన్నలు మొదలయిన వానియన్నమెంతోయధికసారవంతమయినను, దానినివిడిచిపనిపాటులు లేనిధనికులనుజూచి పాటుపడెడుబీదవాండ్రుకూడనాగరికు లనిపించుకో వలెనని వారినలెవరియన్నమునుసంపాదించుకొని తినుటకయి ప్రయాస పడుట మిక్కిలి యవివేకకార్యము. చక్కఁగాపండిన పండ్లనుంచియా హారము. పచ్చికాయలను మిగులమాగినపండ్లనుమాత్రముతినకూడదు. వండినయన్నమును చాలసే పట్టెయుంచినయెడల పాడయి తినుటకన ర్హమగును. ఏలకులు, లవంగములు, మిరియములు, జాజికాయ,

జూపత్రి, మొదలయినసంబారములుమితముగాతిన్న యెడల, ఆహారమును జీర్ణింపఁజేయునుగాని, మితముతప్పితినియెడలజీర్ణాశయమును పాడు చేయును. వట్టిపోక చెక్కలతో తమలపాకులనునమలుట నిష్ప్రయోజన మగుటయేగాక దానివలన పండ్లకు జబ్బుకూడ కలుగును.

మనకాకలి తీఱినట్టుకనఁబడఁగానే యన్నముతినుటమాని వేయ వలెను. పదార్థముల యందలియభిరుచినిబట్టి యెక్కువగాతిన్నపట్టున పలువిధములైన చెఱుపులుగలుగును. మితివిూఱితినుటవలనతిన్నయాహా రములో కొంతజీర్ణముగాక ప్రేగులలో నిలిచియుండి రోగమునుపుట్టిం చుటయేగాక క్రిమక్రమముగా జీర్ణసాధనములను దుర్బలపఱిచిమిక్కిలి చెఱుపుచేయును. కొన్నిపదార్థము లాలస్యముగాను కొన్ని పదార్థ ములువేగముగానుజీర్ణమయినను మొత్తముమీఁదనాహారముజీర్ణమగు టకు మూఁడుగంటలసేపుపట్టును. జీర్ణరసము చక్కఁగా నూఱుటకు జీర్ణాశయమున కటుతరువాత రెండుగంటలైనను విశ్రాంతి కావలెను. కాఁబట్టి యొకసారి భోజనమైనతరువాత అయిదుగంటలలోపల మరల భోజనముచేయకుండుటమంచిది. మధ్యమధ్య గడియగడియకునేదైనను తినుచుండెడుపక్షమున, ఉడుకుచున్నబియ్యములో నడుమునడుమబియ్య ము సోయుచువచ్చినచోనన్నము పాడగునట్లే తిన్నపదార్థములుతిన్నగా నజీర్ణక వ్యాధులు కలుగును. సాధారణముగా ప్రాతఃకాలమున తొమ్మిదిగంటలకనఁగా జాముప్రొద్దెక్కి భోజనముచేసి, మరల మధ్యా హ్నము రెండుగంటలకును, సాయంకాల మేడుగంటలకును, భోజనము చేయుట యారోగ్యప్రదము. దేహపరిశ్రమము విశేషముగా లేనివారు ప్రాతఃకాలమున పదిగంటల కొకసారియు, రాత్రి యేడుగంటల కొక సారియు, రెండుభోజనములు చేసినఁజాలును. పనిపాటులుచేయువారు ప్రాతఃకాలమున పనికిపోకముందు కొంచెమన్నముతినిపోయి, మధ్యా హ్నమువచ్చితృప్తిగాభోజనముచేయవలెనుఎల్ల వారికినిరాత్రిభోజనము

లఘువుగానుండవలెను. రాత్రి మిక్కిలి ప్రొద్దుపోయి భోజనముచేయ గూడదు. భోజనమునకునునిద్రకునుమధ్య రెండుమూడుగంటలసేపవకాశ ముండవలెను గనుక, రాత్రియేడుగంటలకు భోజనముచేసిపదిగంటలకు పరుండుట మిక్కిలి సుఖకరము. దినమునకొకసారియే వెక్కసముగా భుజించుటకంటె మితముగా రెండుసారులు భోజనముచేయుట మంచిది. కాయగూరలు మొదలయిన భోజనపదార్థములనుప్రతిదినమునొక్కటి గానేచేయక మార్చి పలువిధములుగా పాకముచేసి తినుట యారోగ్య ప్రదము. నోటిలోని యన్నమంతయు చక్కగా ఉమ్మినీటితో కలియు నట్లుగా బాగుగ నమలిమఱీమ్రింగవలెను. తిన్నగానమలనియెడలనజీర్ణ వ్యాధికలుగును. భోజనమయినతరువాత కఠినమైన దేహపరిశ్రమము చేయగూడదు; మెల్లగా కొంచెముసేపు నడుచుట మంచిది. ఇత్తడి రాగి మొదలయిన చిలుముపట్టిన పాత్రలలోని భోజనపదార్థములు మాత్రమేకాక సీసపుపాత్రములలోని పదార్థములును విషమెక్కి రోగ హేతువులగును. తగరపు గిన్నెలలో పోసెడు మజ్జిగ మొదలయినవి చెఱుపుచేయవుగనుక, తిండివస్తువులు పెట్టెడు రాగియిత్తడిపాత్రములకు తగరపుపూత పూయించి మఱివాడుకోవలెను. బాలురకు కారపువస్తు వులు విస్తారముగా పెట్టగూడదు. బాలురయొక్కయు వృద్ధులయొక్కయు భోజనము సులభముగా జీర్ణముకాదగినదిగా నుండవలెను. పదునాఱు సంవత్సరములు వచ్చువఱకును బాలురు మూడుసారులకు తక్కువగా భోజనముచేయగూడదు. ఇతరసమయములయందుకంటె వాంతి భేది వ్యాపించియున్నకాలములో భోజనవిషయమయి యెక్కువశ్రద్ధను వహింపవలెను. ఆకాలమునందు పచ్చికాయలను, ఆకుకూరలను, సుల భముగా జీర్ణముకానిసమస్తవిధములయిన పదార్థములను, తినకుండ వలెను.

నాలవ ప్రకరణము.

—:0:—

దేహ గేహ పరిశుద్ధతలు

—:0:—

దేహారోగ్యమునకుభోజనపదార్థములు మొదలయినవిమాత్రమే కాక మనయాత్మకువాసస్థానమయిన దేహమును, దేహములకు వాస స్థానములయిన గృహములను, కూడ సదా శుచిగానుంచుట యత్యం తావశ్యకము. దేహమునుశుచిగానుంచుటకయినిత్యస్నానమును,దంత ధావనాదులును, ధౌతవస్త్రధారణమును, అనివార్య ధర్మములయి యున్నవి. వీనిలోవేనిని మనమునిరాదరముచేసినను దానిఫలమువెంట నే కానఁబడి శరీరారోగ్యమున కనేకవిధములయిన చెఱుపులుకలుగును భూతదర్పణమునుబెట్టి పరీక్షించి చూచినయెడల మనచర్మమునిండను సంఖ్యాతీతములయిన రంధ్రములున్నట్లు కానవచ్చును. సూక్ష్మాతి సూక్ష్మములైనయారంధ్రములదారినిమనశరీరములోనుండిమురికలమును పనికిమాలిన యితరకలుష పదార్థములునుసదాపయికివెడలుచుండును. అకలుషపదార్థములతోఁగూడినజలమునేమనము స్వేదమనియుచెమ్మట యనియు వాడుదుము. అది యెప్పటిదప్పుడు పయికిరానియెడల, శరీర మునందిలిచి యనేకవిధములైన యపాయములనుగలుగఁజేయును. దాని వలన నొకానొకప్పుడు ప్రాణాపాయము సంభవించును. కాఁబట్టి యమూర్ధములు కప్పుపడిపోకుండునట్లును ధారాళముగా స్వేదజలము పయికివెడలిపోవుట కేప్రతిబంధమును కలుగకుండునట్లును

చేయుచుండవలెను. చెమ్మట పయికి వెడలుటకయి యేర్పఱిచిన రంధ్రములు మనయఱచేతిచర్మములో చదరపుటంగుళమునకు మూడువేలయేనూఱుచొప్పుననుండును.మనదేహముయొక్కయితరభాగములయందీరంధ్రము లింతవిస్తారముగా లేకపోయినను, మొత్తముమీఁదచదరపుటంగుళమునకు రెండువేల యెనిమిదివందలచొప్పున నుండునని శారీరశాస్త్రజ్ఞులు చెప్పియున్నారు. ఈరంధ్రములు చర్మముయొక్కయడుగుభాగమునందుండెడుస్వేదగ్రంథులలోనుండివచ్చినస్వేదనాళములయొక్కముఖద్వారములయి యున్నవి. ఇవిగాక చర్మములో స్వేదోత్పాదక గ్రంథులనఁబడెడి యొకవిధమయిన క్రొవ్వును గలిగించెడి మాంసగోళములుండి వానిలోనుండి చముఱుసదాపయికి వెడలిచర్మమును తడుపుచుండును. ఈచముఱుమూలమునఁ మనచర్మము గాలిచేతను వేఁడిచేతను బీటలువాఱి యెండి పగులక మృదువుగానుండును.మనము ప్రతిదినమును స్నానముచేసి దేహమునుతోముకొనిశుచిగానుంచనిపక్షమున లోపలినుండి చెమ్మటతోవచ్చి దేహమునంటుకొనెడి సూక్ష్మములయిన కలుషపదార్థములవలనను పయినుండి గాలికెగిరివచ్చిపడెడు సూక్ష్మములయిన భూరేణువులవలనను పయినిజెప్పిన రెండువిధములయినరంధ్రములునుపూడిపోయి దేహారోగ్యమునకుభంగముకలుగును.రంధ్రములు మనగృహములోఁగలముఱికినీటినివెలుపలికిఁగొనిపోవుతూములవంటివి. వీధులలోని ముఱికికాలువలలోనికి గృహమునుండి ముఱికినీటిని గొనిపోయెడు తూములను వీధివైపున మూసివేసినపక్షమున, లోపలకలుషజలము నిలువయుండి కంపెత్తియెంతనష్టము కలుగఁజేయునో యనుభవముగలవారికి స్వేదనాళాదుల రంధ్రములు మూతపడుటచేత పయికి రావలసినమురజాదులు దేహములోపలనె నిలిచిపోయి యెంత చెఱుపును గలుగఁజేయునో సులభముగా తెలియవచ్చును.

స్నానము—మనము నిత్యమును శరీరముచక్కఁగాతోముకొని

స్నానముచేయుచున్నపట్టున, స్వేదనాళములు మొదలైనవానియొక్క
ద్వారములు మస్సుచేత పూడిపోక తెఱచుకొనియుండి లోపలినుండి
కలుషపదార్థములతోఁ గూడిన చెమ్మటధారాళముగాపయికిపోవుచుం
డును: గజ్జిమొదలయిన చర్మరోగములు రాకుండును; శరీరమునకు బల
మునుసుఖమునుకలుగును.మనదేహమునుతిన్నగాతోముకొనిస్నానము
చేయనియెడల, బలోత్సాహములు తగ్గుటయేకాక దేహమున మురికి
యంటుకొనియుండి కలుషజలము తిన్నగా పయికిపోవుట కవకాశము
లేక చిడుము మొదలయినవి పట్టును. చెమటరూపమునసొక్కదినములో
నొక్కశరీరమునుండి బయలువెడలెడు కలుషజలము పెద్దసారాబుడ్డెడు
కంటె నధికముగానుండును; ఆజలములోకలిసి పయికివచ్చెడి యితర
కలుషపదార్థములు దినమునకరతులముకంటె హెచ్చుగానుండును.ఇవి
యన్నియు నెప్పటివప్పుడు పైకిపోవుచు దేహమారోగ్యదశలోనుండుటకు
స్నాన మత్యంతావశ్యకము. పానమునకువలెనే స్నానమునకును శుద్ధ
జలమే కావలయునుగాని యేదోయొకనీరు పనికిరాదు.ముట్టికినీరు పోసి
కొనుటవలన గజ్జిలేచును. ఉదయకాలమున స్నానముచేయుట మిక్కిలి
మంచిది. అయినను కూలినాలిచేసికొని పాటుపడువారుసాయంకాలము
స్నానముచేయవలెను. అన్నము తిన్నతోడనేగాని తిన్నయన్నముజీర్ణ
మగుచున్న సమయమునందుఁగాని స్నానముచేయరాదు. ప్రాతఃకాల
మున స్నానము చేయలేనివారు భోజనమునకు ముందు చేయవచ్చును.
దేహపరిశ్రమము చేయుటచేత చెమ్మట పట్టియున్నప్పుడు నీళ్ళుపోసి
కొన్నపట్టున జలుబుచేసిజ్వరాదులుసంభవించును. కాఁబట్టిచెమ్మట
యాఱి చర్మము పొడిగానున్నతరువాతనే యట్టివారు స్నానముచేయు
వలెను. గాలికొట్టుచున్న స్థలములో బట్టబయలను స్నానముచేయుక
సాధ్యమయినంతవఱకు పయినికప్పున్న గాలికొట్టని స్థలములో నీళ్ళు
పోసికొనుచుండవలెను.ఒడలిముఱికి తిన్నగాపోవుటకయినీళ్ళుపోసికొను

నప్పుడు సబ్బుతోగాని కుంకుడుకాయలరసముతోగాని రుద్దుకోవలెను. సబ్బు తటుచుగారాచుకొనుట మంచిదికాదు. అటుగంట సేపటికంటె నెక్కువకాలమునీళ్ళలోనుండగూడదు. చన్నీళ్ళలోనై నపక్షమునపావు గంటకు లోపలనెస్నానము ముగింపవలెను. వయసులోనున్నవారును బలముగలవారును చన్నీళ్ళలోస్నానముచేయవలెను. చన్నీళ్లుపోసికొన్న తోడనే శరీరముజివ్వుమనిచల్లగానున్ననుతరువాత దేహయంత్రములకు ప్రోత్సాహముకలిగి రక్తప్రసారము చుటుకుదనమునుపొంది సుఖము కలుగును. చన్నీళ్ళుపడనివారును బాలురును బలహీనులును వ్యాధిగ్రస్తులును గోరువెచ్చనినీళ్ళుపోసికోవలెను. శీతాకాలములోబలముగలవారు సహితము నులివెచ్చనినీళ్ళుపయోగించవచ్చును. మిక్కిలివేడిగానుండు నీళ్ళెప్పుడును పోసికొనగూడదు. మిక్కిలి శరీరప్రయాసముపడినవారును, ఎండకాలములోబహుదూరమునడిచివచ్చినవారును, కండలకుదెబ్బలుతగిలినవారును, వేడినీళ్ళుపోసికోవలెను. మిక్కిలివేడినీళ్ళుపోసికొనుటవలన దేహపటుత్వము చెడిపోవును. ఈదేశములోపసిబిడ్డలకుడుకునీళ్ళుపోసెడు దురాచారము విస్తారముగానున్నది. వేడినీళ్ళుపోయుటవలన శరీరముకంది బహువిధములయిన చెఱుపులుకలుగును. కాబట్టి పసిబిడ్డలకుగోరువెచ్చనినీళ్లనేపోయుచుండవలెను. ఎల్లవారునుస్నానముకాగానేమొట్టమొదట సన్నబట్టలతోతడియంతయు పోవునట్లుగాశరీరమంతయు చక్కగాతుడుచుకొని తరువాత వెట్టపుట్టుటకయిముదుగుబట్టతో దేహమును కందునట్లు గట్టిగా రాచుకొనవలెను.

దంతధావనము—స్నానముచేసి దేహమునన్నముటికిపోగొట్టుకొనుట యారోగ్యమున కెట్లావశ్యకమో యట్లే ప్రతిదినమును దంతములను శుద్ధిజేసికొని పండ్లపాచిని పోగొట్టుకొనుట యత్యంతావశ్యకము. నోరు కంపుపోవునట్లుగా పండ్లుతోముకోనిపక్షమున శ్వాసవాయువు దుర్గంధముతోగలిసి పెక్కుచెఱుపులను గలుగజేయును.

కాఁబట్టి యెల్లవారును ప్రతిదినమును ప్రాతఃకాలమున శుద్ధముగాపండ్లు తోముకొని పుక్కిలించియుమిసితాటాకుతోనాలుకగీచుకొని మొగము కడుగుకొనవలెను. నల్లకచ్చికతోఁగాని, ఇసుకతోఁగాని ఇటుకపొడుముతోఁగాని, మోటుగానుండు పుల్లలతోఁగాని, పండ్లు తోముకొనఁగూడదు. అట్లు తోముకొనుటవలన దంతములఱిగి కొంతకాలమునకు పండ్లనొప్పులు మొదలయినవి కలుగును. బొగ్గునుగాని కాల్చిన పోక చెక్కనుగాని మెత్తగానూరి దానిలో కొంచెముప్పుపొడుముకలిపి యా మెత్తనిపొడుముతో కొంచెముసేపు పండ్లతోముకొనిముఖప్రక్షాళనము చేసికొనవలెను. విస్తారముసేపు దంతధావనము చేయఁగూడదు. అప్పుడప్పుడు పటికపొడుముకలిపిన నీళ్ళను కొంచెముసేపునోటఁబట్టి పుక్కిలించి యుమియుటవలన పండ్లచిగుళ్ళకు బలముకలుగును.

వస్త్రధారణము—మన దేహములోపలినుండి సదా పయికి వచ్చుచుండెడి చెమ్మట, మన్ను మొదలయినవెప్పుడును మనముధరించుకొనెడు బట్టలకు పట్టుకొనుచుండును; అంతేకాక పయినుండి గాలిలోఁ జేరివచ్చెడు దుమ్ము మొదలయిన కలుషపదార్థములుగూడ కొంతవఱకు పయిబట్టలకంటుచుండును. ఈరెండుకారణములచేతను మాసిపోయిన బట్టలను వెంటనేవిడిచి, చక్కగానుతికిన శుద్ధవస్త్రములను కట్టుకొనుచుండవలెను. అట్లుచేయక మాసినబట్టలనుగాని మాసినట్లు కనఁబడని రంగుబట్టలనుగాని మరలమరల కట్టుకొన్నపక్షమున, స్నానముచేసిశుచిగానున్న ప్రయోజనములేక బట్టలనంటుకొన్న యపరిశుద్ధతలు మరల దేహమునఁజేరిగజ్జి, చిడుము మొదలయినచర్మరోగములను పుట్టించుటకు హేతువులగును. కాఁబట్టి దేహారోగ్యమును కోరువారందఱునుమాసిన బట్టలెప్పటివప్పుడు తీసివేసి యుతికినబట్టలను కట్టుకొనుచుండవలెను. మడిబట్టలని పేరుపెట్టి చిరకాలముతుకకుండిన పట్టుబట్టలు మొదలయిన ముతుకిఁబట్టలను నెలలకొలఁదిదినములు కట్టుకొనుచుండెడు దురాచార

మా తెలుఁగు దేశమునందు వ్యాపించియున్నది. ఈమడిబట్టలుజిడ్డుతోను చెమట ముఁతకి మొదలయినవానితోను గలిసి కంపెత్తుటయుఁ గలదు. వివేకులయినవారీదురాచారమునుమానిభోజనసమయమునందు చక్కఁగా నుతికి వెచ్చిన ముఁతికిలేనిబట్టలనుకట్టుకొనెడిసదాచారమును నేర్చికొనవలెను. మృగాదులకు దేహములమీఁదబొచ్చు మొదలైనవున్నట్లుగా మనమృదుదేహములయొక్క సంరక్షణమునకై యేమియులేదుగనుక, మనము దేశకాలానుగుణముగా నూలుబట్టలుబొచ్చుబట్టలు మొదలైన వానిని ధరించుకొని శరీరమునుకాపాడుకొనుచుండవలెను. చలిదేశములయందుండువారును, చలికాలమునందుష్ణదేశములయందుండువారును, బొచ్చుబట్టలనుధరించుకొనవలెను; ఉష్ణదేశములయందుండువారికిప్రత్తి వస్త్రములు చాలియుండును. శీతకాలమునందు వెట్టచేయుబట్టలు లేకపోవుటవలన బీదలనేకులు జ్వరాదులచేత బాధపడుచుండును.అట్టివారు నగలకును వైద్యులకును వ్యయముచేయుటకుమాఱుగా దానిలోకొంత సొమ్మును కంబళ్ళుమొదలయిన వెట్టచేయుబట్టలక్రింద నుపయోగించిన నెంతో ప్రయోజనకరముగానుండును. మనయవయవములలోనెల్లను ముఖ్యములయిన శిరస్సును కడుపును మనముముఖ్యముగాకాపాడుకొనవలెను. ఎండలోనడుచునప్పుడు మనతలమీఁదపాగానుగానిటోపీనిగాని తప్పకయుంచుకొనవలెను. తలగుడ్డ మిక్కిలి బరువైనదయిన పక్షమున రక్తప్రసారణము సరిగాజరగక శిరోవేదనము మొదలయినవికలుగును గాన సాధ్యమయినంతవఱకు మిక్కిలి తేలికయినతలగుడ్డనే పెట్టుకొనుచుండవలెను. మిక్కిలిబిగువుగా బట్టలు కట్టుకొనుటవలన రక్తవ్యాపనమునకు భంగముకలిగి పెక్కుకీళ్ళుసంభవించును. కాఁబట్టి యెవ్వరును బట్టలను మిక్కిలి బిగువుగా నేభాగమునందును కట్టుకొనకుండవలెను. మనలోననేకులకు మొలగజ్జిమొదలయినవి కలుగుటకు బట్టబిగించికట్టుకొనుటయేకారణము. ప్లేగులు, శ్వాసాశయములు, మొదలయినవాని

సంరక్షణమునిమిత్తము సదాబట్టయుండుటయావశ్యకముగానెప్పుడును కడుపుపయిని చొక్కాతొడిగియుండుట మంచిది. ఱొమ్మురొక్క సంరక్షణనిమిత్తము వెట్టచేసెడు స్థానలు మొదలయిన బొచ్చుబట్ట లవశ్యముగానుండవలెను. చెమ్మటతోతడిసినబట్టలను వెంటనేతీసి వేయవలెను. తీసివేయుటకువీలులేనిపక్షమున, అవియూఆవఱకునిటునటు తిరుగుచుండవలెను. లేనియెడల తడిబట్టవలన మిక్కిలి చెఱుపుకలుగును. నదుల లోను చెఱువులలోనుస్నానముచేసితడిబట్టలతోవచ్చుచుండుటయుమడిపేరుచెప్పివిధవలు మొదలైనవారుతడిబట్టలతో వంట మొదలైనవిచేయుచుండుటయు మనదేశములో గొప్పదురాచారములుగా నున్నవి. తడిబట్టను తడవుగా ధరించుటవలన శరీరమునందలి యుష్ణము తగ్గిపోయి పలువిధములయిన వ్యాధులు సంభవించును. పెద్దవారికంటె బిడ్డలకు మంచిబట్ట లెక్కువయావశ్యకము. వారిదేహములుమిక్కిలికోమలములుగనుక శీతోష్ణములనంతగా సహింపలేవు. కాబట్టి పసిబిడ్డలదేహముల యందెప్పుడును మంచిబట్టలుండునట్లు చేయనలెను. మంచిబట్టలనగా పరిశుద్ధమయినవిగాని విలువబట్టలని యర్థముకాదు. శీతకాలమునందు పిల్లలకులోపలనూలుబట్టలుతొడిగిపైనిబొచ్చుబట్టలు వేసి యుంచవలెను మనదేశమునందు బట్టలుతిన్నగాతొడుగకపోవుటచేతనే పసిబిడ్డలకువిరేచనములు మొదలైనపెక్కువ్యాధులునువానిమూలమునమరణములును హెచ్చుగా సంభవించుచున్నవి. పిల్లలకుపక్కవేసెడుబట్టలను కప్పెడు బట్టలనుకూడతఱుచుగామార్చుచుగానుంచవలెను. ఒక్కపిల్లలవిమాత్రమేకాక పెద్దవాండ్రప్రక్కదుప్పట్లనుకూడ మాసినతోడనేతీసివేసి క్రొత్తవిమార్చుచుండవలెను. మార్చకమాసినవానినే పెక్కుదినములుంచెడుపక్షమున, వానినంటుకొన్న కాలుష్యములు దేహమునంటుకొని వ్యాధిజనకములగును. తెల్లబట్టవలన దేహమునకుష్ణమధికముగాసోకదుగనుక, వేసవికాలములో తెల్లబట్టలుధరించుకొనుటమంచిది. రంగుబట్టల

లోనల్ల వానివలన దేహమునకుష్ణమధికముగాగలుగునుపయి బట్టలకంటె లోపలతొడుగుకొన్న బట్టలనుపలుమాఱుమార్చుచుండవలెను.కొందఱు ముతికిచొక్కాలను లోపలతొడుగుకొని పయినిమంచివానిని వేసికొనుటయు, మాసినదుప్పట్లు మొదలైనవానిని పక్కయడుగున వేయుటయు కలదుకాని యట్టిమాయలవలన నష్టమేకాని లాభమేదియులేదు.

ఇండ్లు—మనదేహారోగ్యమునకయి శరీరమునెట్లుపరిశుద్ధముగానుంచుకొనవలయునో యాప్రకారముగానే మనము వాసముచేసెడు గృహములనుగూడ మిక్కిలిపరిశుద్ధముగానుంచుకొనవలయును.ముందుగాగృహములను తిన్నగాకట్టించుకొనుటయందు శ్రద్ధవహించినంగాని, ఆరోగ్యమునకనుకూలమగునట్లువానినిశుద్ధముగానుంచుకొనుటశక్యముకాదు. ఇండ్లు కట్టుకొనునప్పుడు వానిచుట్టును విడిగా కొంతస్థలమును విడిచిపెట్టి మధ్యభాగమునం దిండ్లుకట్టుకొనుట మంచిది. ఇంటిచుట్టును స్థలమున్నపక్షమున; ఇంటిలోనికి శుద్ధవాయువు నిరాతంకముగా ప్రవేశించుటయేకాక లోపలఁగలిగెడు దుష్టవాయువులన్నియు పూర్ణముగా పయికిపోవుట కవకాశముకలుగును. మధ్యను వట్టిస్థలములేకుండ నిండ్లు నొకదానిమీఁద నొకటి యిటుకుగాఁ గట్టినపక్షమున, మంచిగాలి తిన్నఁగా లోపలికి రాకయు చెడుగాలి పయికిపోకయు లోపల వసించువారి యారోగ్యమునకు భంగము కలుగును. నదులసమీప మునఁగాని, చెఱువులసమీపమునఁగాని, నీరునిలిచియుండెడు గుంటల సమీపమునఁగాని, ఇండ్లెప్పుడునుగట్టక సాధ్యమయినంతవఱకెత్తయిన ప్రదేశములయందే గృహములనుకట్టుచురావలయును.ఎత్తయినచోట్ల కట్టునప్పుడుసహాత మిండ్లనుకట్టెడు భాగమును భూమికంటె రెండు మూఁడడుగుల యెత్తుచేయుటవలన వర్షాకాలమునందునీరుసిలువక నట్టి ళ్ళనుగోడలును, తేమయొక్కకపొడిగానుండియారోగ్యప్రదములగును. సాధారణముగా మనవారికివచ్చెడు జ్వరములలో విశేషభాగమిండ్లు

తేమగానుండుటచేతను, చుట్టుపట్లనీరునిలిచెడు పల్లపునేలలుండి యా
కలములుకుళ్ళుచుండుటచేతనుకలుగుచుండును. ఇండ్లలోనివసించువారికి
గాలివిసారముగా గావలిసియుండునుగాన, గోడలను కుఱుచుగా నుం
చక సాధ్యమయినంతవఱ కెత్తుగాపెట్టించవలెను. వెలుపలిగాలిధారా
ళముగావచ్చుటకయి యొడ్డియావరణపు గోడలనుమాత్రముపొట్టిగానే
యుంచవలెను. లోపలికి కావలిసినంతగాలియును వెలుతురును వచ్చు
చుండుటకై వాసముచేయుగృహములకు తగినన్ని ద్వారములనుగవా
క్షములను పెట్టవలెను. గాలియు వెలుతురును తిన్నగారానియిఱుకుసం
దులలోసహితముగృహములను గట్టరాదు. మనదేశమునందనేకగృహ
ములలోని గదులు తిన్నగా వెలుతురువచ్చుటకు వీళ్ళు లేనివై పగలు
సహితము చాలవఱకు చీఁకటిగానుండును. అట్టిగదులు వసించుటకుఁ
గాని శయనించుటకుఁగాని యర్హమయినవికావు. దేహసుఖమునకు
గాలివలెనే వెలుతురునుమిక్కిలియావశ్యకమయినదే. వెలుతురుచొరని
ప్రదేశమునందు నాటఁబడినమొక్కలు వెల్లపడి బలహీనముగానుండు
నట్లే వెలుతురురాని గృహములయందు వసించుజనులును పాలిపోయి
బలహీనులయిరోగిష్ఠులయి దేహమనస్సౌఖ్యములుతిన్నగాలేనివారయి
యుందురు. వెలుతురు చక్కఁగావచ్చెడు గదులలో నుంచఁబడెడు రో
గులు చీఁకటిగదులలో నుంచఁబడినవారికంటె శీఘ్రముగా స్వస్థతను
బొందుదురు. వెలుతురువలన గాలి శుద్ధతనుబొందును. గదులలోపుడు
గులు మొదలయినవి చేరవు; గదులలోనుండుగోడలమీఁకి మొదలయినవి
మనకన్నులకు స్పష్టముగాకనఁబడుటచేతమనమువానినిశుభ్రముచేయు
దుము. అంతేకాక వెలుతురువలనమనమనస్సులకుత్సాహముకలుగును.
కాఁబట్టి వాసగృహములయందు సదా వెలుతురుప్రవేశించునట్లుచేయ
వలెను. వాసగృహములయందు శుద్ధవాయువుండుట యావశ్యకమని
యిదివఱకే పలుమాఱు చెప్పఁబడినది. మంచిగాలిచాలినంతయుండుట

కయి యొక్కొక్క మనుష్యునకు పదియడుగులయెత్తుగల గదిలోనలు వదియెనిమిది చదరపుటడుగుల స్థలము కావలసియుండును. గాలిస్వేచ్ఛ గా వచ్చుటకును పోవుటకునుగల మార్గములున్న యెడల తక్కువస్థల మయిననుసరిపోవును. కాబట్టిగదులలోగోడలకెదురుప్రక్కలనుపయిగా కిటికీలనుంచవలెను. ఎదురుపక్కలగోడలకుగవాక్షములుండుటవలన, ఒకపక్కనుండి గాలిలోపలికి వచ్చుచుండుటయు మఱియొక పక్క నుండిపోవుచుండుటయు సంభవించుచుండును. నడికప్పునకుసమీపమున గాని వీలులేనియెడల గోడలకొనలనుగాని సందులుండునట్లు విడుచుట మంచిది. అట్లుండుటవలన మనముశ్వాసముడిచినచెడుగాలిపయికిలేచి యాసందులలోనుండివెలుపలికిపోవుచుండును.మనవారుపడకయిండ్లలో పెట్టెలును బియ్యపుబండెలు మొదలయినవియు పెట్టి గాలిమఱీంత తక్కువగునట్లు చేయుదురు.పడకగదులను పెట్టెలు మొదలయినవానితో నింపుట సుఖమునకు భంగకరము.గవాక్షములులేకపోవుటవలననుగదు లను వస్తువులతో నిండించుటవలననుగాలిచెడిపోవుచుండుటయాగదుల లో పరుండువారికితెలియదు. క్రొత్తగాపయినుండివచ్చువారికి గుప్పున దుర్గంధముకొట్టి గాలిచెడుచున్నట్లు తెలియవచ్చును. కాబట్టి శుద్ధ వాయువు రాకపోకలుచేయుటకుదగినగవాక్షములులేనిగదులలోనిద్రిం పగూడదు. గవాక్షములులేని పెద్దగదులకంటె గవాక్షములున్నచిన్న గదులే యెక్కువయారోగ్యప్రదములు.గవాక్షములునుద్వారములును వెలుతురునిమిత్తమునుగాలినిమిత్తమునుఉద్దేశింపబడినను, మనవారనే కులు గవాక్షములను సదామూసియుంచి వానిలో వస్తువులను పెట్టి యుంచుట యీదేశమునం దొకగొప్పదురాచారమయియున్నది. ఇట్టి గోడలయందు సందులు మొదలయినవియుండనీయక గచ్చుపూతనుగాని బీదలైనయెడల మట్టిపూతనుగానియవశ్యముగాచేయించవలెను.అంతే కాక గోడలను తఱుచుగా తుడిపించుచు సాలెగూండ్లు మొదలయినవి

లేకుండఁ జేయవలెను. సంవత్సరమునకు రెండుపర్యాయములు వెల్ల
యనఁగా గోడలకు సున్నపునీళ్ళపూత వేయించవలెను. సుద్దనీళ్ళతో
వెల్ల వేయించుటవలన నేమియుప్రయోజనము లేదు. గోడలకప్పుడప్పుడు
నుట్టిపూత పెట్టించవచ్చునుగాని పేడపూతమాత్రమారోగ్యమునకను
కూలమయినదికాదు. దానివలనదుర్గంధంకలిగి శరీరసుఖమునకు చెఱుపు
కలుగఁజేయును. నట్టిళ్ళు మొదలయినవి విస్తారముగా నీళ్ళుపోసి ప్రతి
దినమునుఅలుకుచుండుటవలనఁగూడ నేల తేమయెక్కి, అందుతిరుగుచుం
డెడువారికి సుఖహీనత కలుగును. పొగవలనఁగూడశరీరారోగ్యమునకు
చెఱుపుసంభవించునుగనుక వంటయిండ్లు వాసగృహములకు చేరకప్రత్యే
కముగా నుండునట్లుచేసి వానియందు పొగ పయికిపోవుటకై పొగగొట్ట
ములను పెట్టింపవలెను. గాలి తేమయెక్కి జబ్బుచేయునుగాన, పడక
గదులలోఁగాని తఱుచుగాకూరుచుండు గదులలోఁగాని యెప్పుడునుతడి
బట్టల నాఱఁగట్టఁగూడదు. పనికిరాని కాయగూరలను, తినఁగామిగిలిన
భోజనపదార్థములను, అరటాకులు మొదలయిన పచ్చియెంగిలాకులను,
అరటికాయలు గుమ్మడికాయలుపనసకాయలు మొదలయినకాయలును
కంద చేమ పెండలము మొదలయిన దుంపలును చెక్కినపై పెచ్చులను
ఇండ్లకుసమీపమున పాఱవేయుట మనలో సర్వసాధారణమైయున్నది.
ఇట్టిపదార్థములను నివాసగృహములకుసమీపమునఁబాఱ వేయుటవలన
ఆపదార్థములుకుళ్ళివానినుండినానావిధములైన విషవాయువులుబయలు
దేఱి, బహువిధములయిన రోగములను పుట్టించును. కాఁబట్టి పెంటలు
మొదలయిన యపరిశుద్ధ పదార్థములను వేనిని గృహములసమీపమున
బోయక, ఇండ్లకుసాధ్యమయినంతదూరమునగోతులుత్రవ్వించివానిలో
పోయుచురావలెను. మనస్త్రీలు కొన్నియడుగుల దూరమైనను గృహ
మునుదాటి నడుచుటకుబద్ధకించి వీధిగుమ్మములలోనిలుచుండియేయెంగి
లాకులు మొదలయినవానిని వీధిలోవిసరివేసెదరు. పెరిట్లు మొదలైన

వెప్పటివప్పుడు దూరముగా దీసికొనిపోవుటకు వల్లపడనియెడల వాని నెల్ల నొకకుండలో వేసి మూత వేయుచుతీసికైనప్పుడు తామయినను దూరముగా గొనిపోయి గోతులలో వేయవలెను; లేదా పనికత్తెలచేత నైనను వేయించవలెను. ఈ ప్రాంతములయందు సాధారణముగా గృహములమధ్య కుండ్లుండుటయు, వానిలో స్నానములు మొదలయినవిచేయుచుండుటయు, ఆచారముగానున్నది. అట్టికుండ్లలోను ముతికికాల్వాల లోను ముతికిగాని ముతికినీరుగాని యెంతమాత్రమును నిలువనీయక వానిని ప్రతిదినమునుమంచినీటితోకడుగుచు, ముతికినీరు మొదలయిన వానినిఎ తిదూరముగా పాఱబోయించుచురావలెను. ముతికినీరు మొదలయినవి నిలువయున్నపక్షమున కంపెత్తి దుర్గంధసహితమయిన విష వాయువులుబయలు వెడలినానావిధములయినజ్వరాదులనుకలిగించును. రాత్రులయందు కుండ్లలోనుండి ముతికినీటిని గొనిపోయెడు తూము కాల్వాలయొక్క ద్వారములనుమూసియుంచవలెను. దొడ్లలోమఱుగు పెరళ్ళున్నను, అక్కడకుపోవుటకు పాలుమాలి బిడ్డలను వీధులలోను గుమ్మములముందను రెంటికి కూర్చుండబెట్టెడి మిక్కిలి గొప్పదురాచారము మనస్త్రీలలో విశేషముగానున్నది. అంతేకాక పెద్దవారుసహితము రాత్రివేళ వీధులలో మలబాధకుపోవుదురు. వివేకము గలవారు మహానర్థదాయకమైన యీ చెడ్డయలవాటునుతాముమానివేయుటయే కాక సాధ్యమయినంతవఱ కితరులచేతఁగూడ మాన్పవలెను. మఱుఁగు పెరళ్లు సాధ్యమయినంతవఱకు దొడ్లలో దూరముగాకట్టించి వానిని ప్రతిదినమునుపరిశుభ్రముచేయించుచుండవలెనుగృహసమీపమునందు నీడనిమిత్తమయి చెట్లుండవచ్చునుగాని మంచిగాలి లోపలికివచ్చుటకు ప్రతిబంధము కలుగునట్లు మిక్కిలివిస్తారముగానుండఁగూడదు. చెట్లు ఎత్తుగా పెరిగి గాలిగాని వెలుతురుగానివచ్చుటకడ్డముగానున్నపక్షమున, అడ్డముగానున్నకొమ్మలను చెట్లను కొట్టివేయుచురావలెను. దొడ్లలో

చికిలింత కసిందమొదలయినచెట్లు పెరుగకుండ తీసివేయుచుండవలెను. చెట్లనుండిరాలిన ఆకులు మొదలైనవానినూడ్పించి గోతులలోపోయించి కాల్పించుచుండవలెను. ఇండ్లలోఁగాని యిండ్లకు మిక్కిలిసమీపమునఁ గాని పశువులు మేఁకలు మొదలయినవానినికట్టనియ్యఁగూడదు. ఒకవేళ కట్టతటస్థించినయెడల, రొచ్చుకానియ్యక పేడమొదలైనవానిని వెంటనే తోలఁగించుచు వచ్చుటయేకాక నొడ్లలో పేడ కుప్పలు నిలువ యుండనియ్యను సహితముకూడదు. గోడలకు పిడకలు చఱచుటయు మంచిదికాదు. ఇటువంటివన్నియు నధమపక్షి మింటికి మూఁడుగజముల కన్న తక్కువ దూరములో నుండఁగూడదు.

అయిదవ ప్రకరణము

దేహపరిశ్రమ విశ్రాంతులు

దేహపరిశ్రమము—పయిప్రకరణములయందుఁ జెప్పఁబడినసుఖసాధనములనన్నిటినిమనమనుసరించినను, దేహపరిశ్రమము నొక్కఁడానినినాదరముచేసినపక్షమున మనకుచక్కనిశరీరారోగ్యమెన్నటికినికలుగనేరదు; కాఁబట్టి దృఢగాత్రులయి యారోగ్యమనుభవింపవలెననికోరువారందఱును దప్పకయేదోయొకవిధమున నిత్యమునుశరీరపరిశ్రమమును జేయుచుండవలెను. పనిలేకుండ నొకమూలవ్యర్థముగాపడవేసియుంచఁబడినయెడల సంవత్సరములోపలనె చక్రములు మొదలయినవిత్రుప్పపట్టి గడియారములు మొదలయినయంత్రము లెట్లుపాడగునోయట్లేమన దేహయంత్రమును పనిపాటులులేకుండ నిరుపయుక్తముగా నుంచినయెడల శీఘ్రకాలములోనే యవయవపటుత్వముచెడిపోయి దుర్బలమయియెందునకుం బనికిరానిదగును. ఒకమూల పాఱవేయఁబడిన తాళముచెవి త్రుప్పపట్టి చెడిపోవుటయు నిత్యమును వాడుకలోనుండెడు తాళముచెవి మెఱుఁగెక్కి గట్టిగానుండుటయు నెఱిఁగినవారికి, పనిచేయనిశరీరములుగుల్లపాఱిలావయి దుర్బలములగుననియు పనిచేసెడుశరీరములు గట్టిపడి బలిష్ఠములయియుండుననియు చెప్పవలసినయక్కఱయుండదు. మనలోని ధనికులభార్యలు మొదలయినవారు సాధారణముగా బలహీనురాండ్రై యడిగెడుదూరము వడిగానడిచినను రోఁజుచు నాయాసపడుచుండుటకు తగినపాటులేకపోవుటయేముఖ్యకారణము. ఏయవయవములకుచక్కగా పనియుండునో యా యవయవములు కండపెరిగి బలిష్ఠములయి పనిచే

యుటకు సమర్థులయియుండును; ఏయవయవములకు చక్కఁగా పని
యుండదో యాయవయవములుచిక్కిదుర్బలములై పనిచేయుటకసమర్థ
ములయియుండును. సుస్థితోనిత్యమును పనిచేయుచుండెడు కంచరులు
మొదలైనవాండ్రకుడిచేతులుదిట్టముగాకండబలిసి యెట్టికఠినమైనపనిని
చేయుటకైన నన్వర్థములయియుండుటయు, పనిలేక దేహపునికిచేతులుమీదు
కట్టెడు యోగులు మొదలైనవారికుడిచేతులు శుష్కించిబిట్టుబిగిసికొని
పోయి యన్నముతినుటకైన నన్వర్థములుకాకుండుటయు, అనేకులు కని
పెట్టియుండవచ్చును. ఈహేతువుచేతనేమనమేయవయవమునుగదల్పక
రాత్రియును పగలును పోతగొమ్మలవలె కూరుచున్నపక్షమున, సమస్తా
వయవపటుత్వమును తప్పిపోయి మనకుతప్పక వ్యాధివచ్చును. కాఁబట్టి
సమస్తావయవములకును పనికలుగునట్లుగా మనమునిత్యమును దేహపరి
శ్రమముచేయుచుండవలయును. భాగ్యవంతులలోవ్యాధులువిశేషముగా
నుండుటకు కారణమువారికిపని లేకుండుటయేయనియు, వారిపని లేమియే
వారినిమెల్లమెల్లఁగాతినివేయుచున్నదనియు, వారిపాలిటికిదీర్ఘములుగా
కానఁబడెడుదినములను వారెట్లుగడపవలయునో తెలియకరోగములలో
గడపెదరనియు, ఒకఘనవైద్యుఁడు వ్రాసియున్నాఁడు.

చక్కని దేహపరిశ్రమమువలనశుద్ధరక్తముశరీరమునందలిసమ
స్తావయవములకును వేగముగా ప్రవహించి వారికిబలోత్సాహములను
సుఖమును కలుగఁజేయును. అందువలనశ్వాససాధనములునుజీర్ణసాధన
ములును క్రమమయినస్థితియందుండి సుఖప్రదములగును. నడుచుటపరు
గెత్తుట మొదలయిన పరిశ్రమమువలన మఱింత వేగముగా శ్వాసమును
విడుచుచుండుముగనుక శుద్ధవాయువు లోపలికధికముగాపోయి రక్త
మునుమఱింతఅధికముగాశుద్ధపఱుచును చెమ్మటవిస్తారముగాపట్టి లోపల
నున్న యపాయకరములయిన కలుషపదార్థములు మఱింత వేగముగా
పైకివెడలిపోవును. దేహపరిశ్రమములేనివారికి బలప్రదములయినమంచి

పదార్థములను భుజింపవలెనని కొండంతయాస క్తియున్నను, తిన్నవస్తువులుతిన్నగా జీర్ణముగాకయు వానిసారమంతయు శరీరమునఁబట్టకయు అవి బలప్రదములుకాకుండును. దేహపరిశ్రమమునకు ప్రాతఃకాలమును సాయంకాలమును మిక్కిలి యనుకూలములైనవి. ఈరెండువేళలలోను ప్రాతఃకాలమునందలి వాయువు మిక్కిలి శుద్ధముగా నుండును గనుకి, సాయంకాలమునకంటెనుదయకాలమునందలి దేహపరిశ్రమ మెక్కువ యారోగ్యదాయకముగానుండును. శీతకాలములోప్రాతఃకాలమునందు మంచధికముగా నుండెడు పశ్చిమున నుదయకాలమునందు శరీరపరిశ్రమమునుమాని సాయంకాలమునందే చేయవలెను. దేహపరిశ్రమము లనేకవిధములుగానున్నను, వానిలోనెల్లను మంచి గాలిలోవేగముగా నడుచుటయు పరుగెత్తుటయు మిక్కిలిశ్రేష్ఠములయినవి. మంచిగాలిలోనని చెప్పుటచేత జనసంఘము విస్తారముగాఁగల పట్టణ వీధులలో నడువక యూరిబయలను పొలములును మనోహరములయిన వృక్షాదులునుగలచోట్లనడువవలెననిమాత్రమే తెలిసికోవచ్చును. భోజనముచేయగానేగాని, తిన్నయన్నము జీర్ణమగుచుండఁగాగాని శరీరపరిశ్రమమును జేయక భోజనము చేసినతరువాత నధమముజాముసేపుతాళియే దేహపరిశ్రమమారంభింపవలెను. ప్రాతఃకాలమునను నడుచుటకు బయలుదేఱక ముందుకొంచెముపాలనుగాని తేయాకునీళ్ళనుగాని పుచ్చుకొనుట మంచిది. నడచుటయు పరుగెత్తుటయుఁగాక యీఁదులాడుట, బంతులాట, తోఁటలలోత్రవ్వుట, సాముచేయుట, గుఱ్ఱములనెక్కి సవారిచేయుట, మొదలైన పరిశ్రమలను శక్త్యనుసారముగా చేయవచ్చును. ఒకమను ష్యుఁడధమము ప్రతిదినమును నాలుగుక్రోసులదూరమయినను నడువవలెను. కాని యంతదూరమును నొక్కసారియే నడువవలసిన యావశ్యములేదు. ప్రొద్దుననొకక్రోశము నడిచివచ్చి మరల సాయంకాలమంతదూరము పోయిరావచ్చును. మిక్కిలియలసిపోయినట్టుకనఁబడఁ

గానే నడకనుమాని వేయవలెను. బొత్తిగా దేహపరిశ్రమము లేకపోవుట వలన నెట్లో యట్లే అతి దేహపరిశ్రమమువలనఁగూడపలువిధములయిన చెఱుపులుగలుగును. కాఁబట్టియెల్లవారునుతమశక్తికితగినట్లుగాపరిమితమైన దేహపరిశ్రమమునే చేయుచుండవలెను. సాధారణముగానుదయకాలమున నొకగంటసేపును సాయంకాలమున నొకగంటసేపును దినమునకు రెండుగంటలకాలము దేహపరిశ్రమముచాలును. దేహపరిశ్రమముచేయువారు మొట్టమొదటనేయొక్కసారిగాకఠినములయినవ్యాయామాదులకుపూనక కొంచెముగానారంభించి క్రమక్రమముగాహెచ్చుచేయుచురావలెను. అటుతరువాతసహితమల్పకాలమతికఠినమయినపరిశ్రమమును జేయక కొంచెమెక్కువసేవు సామాన్యపరిశ్రమమును జేయుచుండుటమిక్కిలిశ్రేయస్కరము. అట్టిపరిశ్రమమునుసరిగానిత్యమును జేయుచుండవలయునేకాని కొంతకాలము చేయుచు కొంతకాలము మానుచునుండరాదు. దేహపరిశ్రమముచేత విస్తారముగా చెమ్మటపట్టియున్నప్పుడు దేహమునుమీఁద చల్లనిగాలిసోఁకనిచ్చినను వెంటనేస్నానముచేసినను జలుబుచేసిజ్వరాదులుసంభవింపవచ్చును. కాఁబట్టిచెమ్మటయాఱిన తరువాతనే గాలిలోనికిపోవుటగాని స్నానముచేయుటకాని జరపవలసినది. నడుచుట మొదలయిన దేహపరిశ్రమములను జేయునప్పుడేవిషయమునుగుఱించియైనఆలోచించుచునున్నకార్యాసక్తికలిగింపకమిత్రులతో మాటాడుచుఁగాని వృక్షములు మొదలయినవానినిజూచుచుఁగాని యుల్లాసముగానుండవలయును. దేహపరిశ్రమమును జేయునప్పుడునున్నను, మనఃపరిశ్రమమును జేయునప్పుడు దేహమును విశ్రాంతిపొందుట యారోగ్యప్రదముగాన, గదులలోఁగూరుచుండి వ్రాయుట చదువుట యాలోచించుట మొదలయిన మనఃపరిశ్రమమును చేయుటచే విసుగు కలిగినప్పుడు వెంటనే యీవలికివచ్చి కొంతసేపుమంచిగాలిలో బయలు నిలువనటుతిరుగవలెను. ఈప్రకారముగానే కార్యస్థానములయందుపగ

లెల్లను గూడుచుండిపనిచేసి యాయాసపడివచ్చినవారువెంట నేయింటికి వచ్చి యుస్సురని కూలబడక బయలను కొంచెముసేపుశుద్ధవాయువులో తిరిగివచ్చినయెడల, మునుపున్న యాయాసమంతయు పోయి దేహము హాయిగా నుండుటయే కాక మంచి యాకలియయి రాత్రిసుఖనిద్రయు కలుగును.

ఇట్టిపరమప్రయోజన కరమయిన దేహపరిశ్రమము జేయక యుపేక్షచేసినపక్షమున, శరీరమునందుజవసత్త్వములులేకక్రొవ్వధికమై దేహములు స్థూలములైనిస్సారములునుబలహీనములునగును. శరీరము పూర్ణముగా పెరిగిన కాలమునకంటె పెరుగుచున్న కాలములో దేహపరిశ్రమమధికముగా కావలయును. కాబట్టి పెద్దవారికంటె బాలురధికముగా శరీరపరిశ్రమమును చేయుచురావలెను. బాలురుగాని బాలికలు గాని యుత్సాహముతో గంతులువేయుట పరుగెత్తుట కేకలువేయుట మొదలైనపనులుజరుపుచు నాటలాడుచున్నప్పుడు వృథాగా వారియాటలకు భంగముకలిగించి వారిసంతోషమును చెఱుపరాదు. బాలికలుయ్యాలలూగుటయు వారికిమంచిసాధకమే. దేహమునందలికీళ్ళుకదులునట్లుగా వారాడెడి యేవిధమయిన యాటలను మాన్పక యట్టియాటలయందు వారికుల్లాసమును నుత్సాహమును కలుగునట్లుచేయవలెను. ఈదేశము నందలి విద్యార్థులుసామాన్యముగా తమకాలమునంతను పాఠములను జదువుటయందేవినియోగపఱుచుచు దేహపరిశ్రమము నెంతమాత్రము ను పాటింపక పరీక్షాకాలములయందురోగపడియు గూవజ్జీవమునుబల హీనులయ్యెను చెడిపోవుచున్నారు. ఎంతయెక్కువసేపు చదివిన నంత యెక్కువచదువు వచ్చుననుకొనుట భ్రమయేకాని సత్యముకాదు. ఎల్ల కాలమును చదువునందే గడపెడివానికంటె కొంతసేపాటలాడి కొంత సేపు చదువుకొనువానికే యధికవిద్య వచ్చును. కాబట్టి విద్యార్థులు సూర్యాస్తమయ సమయమునందు బంతులాడుట మొదలయిన దేహపరి

శ్రమమును నిత్యమునుతప్పకచేయుచుండవలెను. విద్యార్థులకుచదువుట పలన నాయాసము కలిగినప్పుడు వెంటనేలేచి బయలను కొంతసేపు తిరిగివచ్చుటయేవారికి విశ్రాంతిగానుండును. విస్తారముగాతిరుగుటవలన బడలిక కలిగినప్పుడొకచోట కూరుచుండి చదువుటయేవిశ్రాంతిగానుండును. చదువునప్పుడు మనస్సునకును నేత్రములకును పనికలిగితక్కినకర చరణాద్యవయవములకు విశ్రాంతికలుగును.నడుచునప్పుడుకరచరణాదులకు పనికలిగి మనస్సునకును నేత్రములకునువిశ్రాంతికలుగును. దృఢగాత్రులకు పనికివచ్చెడు పరిశ్రమముబలహీనులకునురోగబాధితులకును పనికిరాదు. అట్టివారు కఠినమయిన దేహపరిశ్రమములేవియు చేయక తేలికయైన పరిశ్రమములను కొంచెముసేపు చేయుచురావలెను. తేలికయైన సాధకమునుసహితము వారొక్కసారిగా చేయక నడుమనడుమ కొంచెముసేపాగుచువచ్చి యలపుతీర్చుకొను చుండవలెను. మంచిగాలి కొఱకు వారు బండ్లలోనెక్కి యూరిబయలను తిరుగవచ్చును.

విశ్రాంతి—మనశరీరమునకువిశ్రాంతి రెండువిధములుగా గలుగును. అందు మొదటిది యొకవిధమయినపనినిచేయుటవలనబడలికకలిగినప్పుడాపనిని విడిచిపెట్టి మఱియొకవిధమయినపనినిగాని యాటనుగాని చేయుట. చాలసేపు కూరుచుండి చదువుటవలన నాయాసముకలిగినప్పుడు కొంచెముసేపు లేచి తిరిగివచ్చుట విశ్రాంతిగానుండుననియు, చాలదూరము నడిచివచ్చుటవలన నాయాసముకలిగినప్పుడు కొంచెముసేపు కూరుచుండి చదువుట విశ్రాంతిగానుండుననియు, ఈవఱకొకచోట జెప్పఁబడినది. ఒకపనినిచేయునప్పుడు శ్రమపడుచుండిన యవయవములు వేఱొకపనినిచేయునప్పుడు విశ్రాంతిపొందును గనుక ఇది యొకవిధమయిన విశ్రాంతియేయైననుపూర్ణమయినవిశ్రాంతిమాత్రము కానేరదు. ఇటువంటి విశ్రాంతివలనను వేడుకలవలనను మనకు కొంత సుఖము కలిగినను, మనకు పూర్ణమయిన యలసటగలిగి మనమనస్సు

గాని శరీరముగాని యేపనిని చేయుటకును నేవేడుకననుభవించుటకును సమర్థముగాక సంపూర్ణ విశ్రాంతిని పొందనపేక్షించెడి కాలమొకటి ప్రతిదినమునుండునని యనుభవముచేత నెల్లవారికిని దెలియును. ఆ సంపూర్ణవిశ్రాంతికే నిద్రయనిపేరు. అదిమనప్రయత్నమక్కఅలేకయే దేవదూతవలె తనంతనేవచ్చి, పనిచేసియలసిన యవయవములనుమరల బలపఱిచి, సుఖమును పుష్టిని కలిగించి, మరల మనలను పనిచేయుట కర్హులనుగాఁజేసి మనలను విడిచిపోవును. అదియెట్లువచ్చునో,ఎట్లుపని చేయునో, శాస్త్రవేత్తలకు సహితము పూర్ణముగా తెలియదు. నిద్ర లేక మనముచిరకాలము జీవింపనేరము. మనమేపనిచేసిననుదానివలన మనదేహము కొంతయఱుగుదలకలుగుచుండును. ఆ యఱుగుదలవలన పోయినపదార్థములకు మాఱుగాఁ గొత్త పదార్థములువచ్చిచేరియవ యవములు మరల పూర్తిపఱుచువచ్చినంగానియవయవ పటుత్వమును స్వకృత్యమును నిర్వహించుటకు సామర్థ్యమునుగలుగవు.పగలుచేసెడు పనులవలనఁగలిగెడునట్టము రాత్రులు నిద్రలో పూర్తియగుచుండును. పగలెల్లను జనులుతోడుకొనుటవలన నూతిలోనుండి తగ్గిపోయిననీరు రాత్రిపూర్తియగుచు వచ్చునట్లే పగలు పనివలన శరీరములోగలిగెడు లోపములునురాత్రిపూర్తి యగుచుండునుగాన, రాత్రివేళతగినంతసేపు నిద్రపోవుట మనదేహారోగ్యమున కత్యంతావశ్యకము. పగలు పనిచేయుట కనుకూలముగా వెలుతురుండుటయు రాత్రిపనిచేయుటకు ప్రతికూలముగాను విశ్రాంతికనుకూలముగాను చీఁకటియుండుటయుచూడఁగా, మనముపగలుపనిచేసి రాత్రివిశ్రాంతిననుభవింపవలయుటయాశ్వరోద్దేశమని స్పష్టపడుచున్నది. అయినను కొంద అపూర్వబుద్ధిమంతులు పగలెల్లను నిద్రపోయి రాత్రులు పనిచేయుచున్నారు. అదిమంచిపద్ధతి కాదు, పగలు పదిగంటలసేపు నిద్రపోయినను, అదిరాత్రిరెండుగంటల కాలమ్ము పోయెడునిద్రతో సమానముకాదు, రాత్రి నిద్రపోవునప్పుడు

విస్తారముగా చెమ్మటపట్టి దానిమూలమునశరీరములోనికాలుష్యములు పోయెడు లాభములు మొదలయినవి పగటినిద్రయందుండవు. కాబట్టి రాత్రినిద్రతోసమానమయిన యమూల్యలాభము మనకుమఱియొకటి దొరకదు. అందుచే నెల్లవారును రాత్రివేళయు క్తకాలములోతగినంత నిద్రను పొందుచుండుటకయి సమస్తప్రయత్నములు చేయవలెను.

మనయారోగ్యమున కనివార్యముగాఁ గానలసిన నిద్రకుశత్రువులయిన ప్రతిబంధములురెండువిధములయినవిగానున్నవి. అందు మొదటివి మనకు నిద్రరాకుండఁ జేయునవి; రెండవవి పట్టిననిద్రకుభంగమునుకలిగించునవి. ఈద్వివిధములయిన ప్రతిబంధములకును మనము తగిన ప్రతిక్రియలనాలోచించుచుండవలెను. చిన్నవాండ్రకు పరుండిపరుండఁగానే గాఢముగా నిద్రపట్టినను, పెద్దవాండ్రకనేకులకు పగలెంతపనిచేసియలసినను రాత్రి పడకచేరినతరువాత నెంతసేపటికిని నిద్రపట్టదు. నిద్రపట్టకుండుటకుఁగలకారణములలో నొకటి పరుండఁబోవునప్పుడు దేనివిషయమయినను నాలోచించుచుండుట. మనకేదయిన కష్టము సంభవించి దానివిషయమయి యాలోచించునప్పుడుమాత్రమేకాకసంతోషకార్యవిషయమయి యాలోచించునప్పుడుకూడనిద్రపట్టదు. కాఁబట్టిపరుండఁబోవునప్పుడు దేనివిషయమునను నాలోచింపకుండవలెను. కొందఱు మంచిపుస్తకము దొరకినప్పుడుదానినంతను శీఘ్రముగాముగింపవలెనని చదువుచుండియు, ముగించినతరువాత దానిలోని విషయములనుగూర్చి యాలోచించుచుండియు, రాత్రులు నిద్రను చెడఁగొట్టుకొందురు. అటుతరువాత నిద్రపోవలెనన్నను వారికిపట్టదు. అటువంటిసనుయములందు కొంచెము సేపావలికిపోయి యఱగంటసేపు గాలిలోతిరిగివచ్చి మరలపరున్నచో సామాన్యముగా నిద్రపట్టును. బయలపోయితిరుగుటకువీలు పడనియెడల రుచిలేనిపుస్తకము నొకదానిని ముందుపెట్టుకొని చదువనారంభించినచో సాధారణముగా కొంచెము సేపునకు నిద్రపట్టును.

ఇట్లు దేనివల్లను నిద్రపట్టక మనస్సునకారాటము విస్తారముగా నున్న పక్షమునమంచముమీఁదపరుండిదానివిషయమే యాలోచించుచు డక వెంటనే లేచివచ్చి వ్రాసికొనుట మొదలయిన పనులుచేయ నారంభించి మఱునాఁడుపగలునిద్రపోకుండు రేనినాటిరాత్రిగాఢమయిన నిద్రపట్టును.

నిద్రకు భంగముకలుగునట్లుగా విచారములకెప్పుడును మనస్సున నెడ మియ్యఁగూడదు.మనకేకార్యముపిషయమైనను విచారముకలిగినప్పుడు దానినిచక్కఁబెట్టుటకయి చేతనయినంతప్రయత్నముచేయవలెను;అప్ప టికిని సాధ్యముకాక కార్యము చక్కఁపడనిపక్షమున, ఇఁకదానివిషయ మైన యాలోచనను మానుకొనవలయు నేకాని దానినిగుఱించియేసదా విచారించుచు బెంగపెట్టుకొని మనస్సునకును దేహమునకునుసుఖహీనత తెచ్చుకొనరాదు. నిద్రపట్టకపోవుటకు మఱియొకకారణము చేయవల సినదానికంటె నెక్కువపనిచేయుచు నతికష్టపడుట అతికష్టమువలన నిద్రపట్టనిపక్షమున మఱునాఁడు విస్తారముగా పనిచేయక యాయా సము తగ్గునట్లుగా తక్కువపనిచేసి నిద్రపట్టించుకొనవలెను.


నిద్రాభంగముకూడ ననేకవిధములచేతఁగలుగును. రాత్రియతి విస్తారముగా భుజించుట నిద్రాభంగమునకొకకారణమయి యున్నది. మితిమీఱిభుజించిపడుకొన్నపక్షమునమంచినిద్రపట్టక రాత్రియంతయు పీడకలలువచ్చుచుండును. బలమైనయాహారమునుజీర్ణింపఁజేయుటకయి జీర్ణాశయమతికష్టపడుచున్నప్పుడు మేదస్సునకు విశ్రాంతి కలుగనేరదు. కాఁబట్టి రాత్రులయందు కొంచెము లఘువుగా భోజనముచేసి, భోజన మయినతరువాత రెండుగంటలసేపువఱకునునిద్రపోవకతరువాతనేపాన్పు చేరవలెను. రాత్రులు భోజనసమయమునందు సులభముగా జీర్ణము కానిపదార్థములను వేనినితినఁగూడదు. కలఁతనిద్రకింకొకకారణముమన పడకగదులుశుచిగానుండకపోవుట. మనచెమటచేతతడిసిమాసినప్రక్క

దుప్పట్లు నెప్పటివానినప్పుడు తీసియుతికిన క్రొత్తదుప్పట్లను వేయుచుండ వలెను. కప్పుకొ నెడుబట్టలనుకూడ తఱుచుగా గాలిపాఱబెట్టిశుభ్రము చేయుచుండవలెను. పగలెల్లను మనపడకగదులతలుపులనుగవాక్షము లను తెఱచియుంచి మంచిగాలి లోపలికివచ్చునట్లుచేయవలెను.పగలు మాత్రమేకాక రాత్రులు పరున్నప్పుడుకూడ పడకగదులోనికి తగినంత మంచిగాలి వచ్చునట్లుచేయవలెను. శుద్ధవాయువుతగినంత ప్రవేశింపని యిరుకుగదులలోపరుండుట ఆరోగ్యమునకు భంగము కలుగఁ జేయును. కాఁబట్టి రాత్రులయందు సహితము గాలి ధారాళముగా సంచారము చేయునట్లుగా పడకగదుల గవాక్షములు తెఱచియుంచవలెను. ఐనను గాలికెదురుగా పరుండినిద్రపోఁగూడదు. చలిగాలినిద్రించెడువారి దేహ ములమీఁదకొట్టుచుండెడుపట్టుమున, దేహములోని వేఁడితగ్గిపోయివ్యా ధులాశ్రయించును. వేసవికాలములో మాత్రము బయలను గాలిసోకు నట్లుగా పరుండవచ్చునుగాని, అప్పుడుసహితము మంచుమొదలయినవి మీఁదపడిజ్వరాదులురాకుండునట్లుగా పయిసికప్పున్నచోట్లనేశయనింప వలెను. విషవాయువులు భూమికి సమీపముగా నుండునుగాన వట్టి నేలనుపరుండక సాధ్యమయినంతవఱకు మంచములమీఁదనే పరుండు చుండవలెను. మంచములులేనప్పుడైనను కటికినేలనుచాపలమీఁదనుప రుండుటకంటె పరుపులమీఁదపరుండుట శ్రేయస్కరము. నేలతేమగానుం డనప్పుడంతహానికలుగకపోయినను, నేలమీఁదపరుండుచువచ్చినయెడల సాధారణముగా దేహములకునొప్పులును వాతజ్వరములును గలుగును. అంతేకాక క్రిందపరుండుటవలన రాత్రులయందాహారార్థము సంచరిం చెడుపాములు మొదలయినవానివలనియుపద్రవముకూడఁగలుగవచ్చును భూమి తేమగానుండి పరుపులు మొదలయినవిలభింపనియెడల వట్టిగడ్డిని గాని యెండాకులనుగాని వేసికొని దానిమీఁద పరుండవలెను. పగలు చక్కఁగా పనిచేయుటవలననుతగినంత దేహపరిశ్రమమును జేయుటవల

నను పగటిపూటనిద్రింపకుండుటవలననను రాత్రులు మంచినిద్రపట్టును. రాత్రితొమ్మిది పది గంటలకు లోపలనె నిద్రపోయి తెల్లవాఱుజామున తప్పకనిద్రలేవవలయును. సూర్యోదయ మయినతరువాత నెప్పుడునిద్ర పోఁగూడదు. రాత్రి పండ్రెండుగంటలకులోపల పోయెడునిద్ర మిక్కిలి యారోగ్యప్రదమయినది. వయస్సును దేహస్థితినిఅనుసరించి నిద్రపో వలసిన కాలముయొక్కపరిమితివ్యత్యాసపడియుండును.కృషి మొదలైన కఠినములయిన పనులుచేయువారికికొంతయధికనిద్రకావలసియుండును. అయినను మంచియారోగ్యదశలోనున్న పెద్దవాండ్రకు దినమున కాఱేడు గంటలనిద్రచాలియుండును. శరీరకష్టపడువారికివలెనేచదువు మొదలైన మనఃకష్టమును పొందువారికిని నిద్రహెచ్చుగానేయుండవలయును.శరీర పరిశ్రమమునకంటె మనఃపరిశ్రమమేయధికాయాసముకలుగఁజేయును. కాఁబట్టి, అతిమనఃక్లేశమునుపొందినిద్ర చెడఁగొట్టుకొనకయట్టివారుమిత ముగా పనిచేసి తగినయారోగ్యమును నిద్రయు కలుగునట్లు చేసికొన వలెను. శిశువుల కధికనిద్రకావలసియుండును గనుక వారు పగటిపూట సహితము నిద్రపోవచ్చును. ఆఱేడుసంవత్సరముల ప్రాయము వచ్చు వఱకును బిడ్డలు దినమునకు పండ్రెండుగంటలసేపు నిద్రపోవలెను. అటు తరువాత పదియాఱుసంవత్సరములు వచ్చువఱకునుదినమునకుతొమ్మిది పదిగంటలసేపు నిద్రపోవలెను. శరీర స్థితియొక్క తారతమ్యమునుబట్టి నిద్రయొక్క పరిమాణములోఁగూడ తారతమ్యము లుండవలసినను, మొత్తముమీఁద పెద్దవాండ్రు రాత్రిపదిగంటలకుపరుండి తెల్లవారుజాము న నయిదుగంటలకునిద్ర లేచుటకుప్రయత్నింపవలెను. రాత్రిపరున్నప్పుడు మొగముమీఁద బట్టకప్పుకొనరాదు.ఒకానొకప్పుడు వేడుకసమయముల యందాటపాటలతో రాత్రిమిక్కిలి ప్రొద్దుపోయిన దాఁక గడపినను, ఆరోగ్యముగోరువారెవ్వరును రాత్రివిస్తారముసేపు మేలుకొననలవాటు చేయఁగూడదు. పనిపాటులులేక కాలమునువ్యర్థముగా గడపెడు భాగ్య

వంతులు విస్తారకాలము మంచములమీఁద పరుండియున్నను కష్టపడు వారికివలె వారికిసుఖనిద్రకలుగదుగాన ధనికులై ననుబీదలైనను, సేవకులున్నను లేకపోయిననుగూడ నెల్లవారును తగినంత దేహపరిశ్రమమును జేసి సుఖనిద్రకలిగించుకొనుటకును దానివలన నారోగ్యమునుపొందుటకును దానివలన మంచికార్యములు చేయసమర్థులు కాఁగలుగుటకును శక్తివంచనలేక ప్రయత్నము చేయవలెను.

సంపూర్ణము.



కీ॥ శే॥ కందుకూరి వీరేశలింగంపంతులుగారి గ్రంథములు

మొదటి సంపుటము-ప్రహసనములు 17.

రెండవ సంపుటము-నాటకములు 8.

మూడవ సంపుటము-భాషాంతరీకృత నాటకములు 8.

నాల్గవ సంపుటము-వచన ప్రబంధములు, పద్యకావ్యములు 10

అయిదవ సంపుటము-స్త్రీలకుపయోగించు కథలు 19.

ఆఱవ సంపుటము-స్త్రీలకుపయోగంచు పుస్తకములు 8.

ఏడవ సంపుటము-ఉపన్యాసములు 24.

ఎనిమిదవ సంపుటము-ఉపన్యాసములు, జీవచరిత్రలు 9.

తొమ్మిదవ సంపుటము-సాహిత్యగ్రంథములు 9.

పదియవ సంపుటము-ఆంధ్రకవుల చరిత్ర (1, 2, 3, భాగములు
వేరు వేరుగా)

పదకొండవ సంపుటము-స్వీయచరిత్రము (1, 2, భాగములు
ఒకేపుస్తకము)

షరా:- పైన ఉదహరించిన పదకొండు సంపుటములు వాల్యూములు గాను, విడిపుస్తకములుగాను దొరకును. పుస్తక వ్యాపారస్థులకు, గ్రంథాలయములకు కమీషను యివ్వబడును. నేడే ధరలపట్టికకు వ్రాసి, కావలసిన పుస్తకములకు ఆర్డరు యిప్పింపుము.

వలయువారు :

హితకారిణీసమాజము
రాజమహేంద్రవరము

అని వ్రాసిన బడయగలరు.

బాక్స ముద్రాక్షరశాల, రాజమహేంద్రవరము—1951.

610

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B106
పుస్తకం పేరు	కందుకూరి వీరేశలింగకవికృత గ్రంథములు06
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	625
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	[illegible]
లేని పేజీలు	[illegible]
తయారు చేసినది	M. Poji
పేజీలు విరిచినది	M. Poji
స్కాన్ చేసినది	[illegible]
పరీక్ష చేసినది	anusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	good